ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 7, 2002

11శా. స. **VII** స. వాల్యూం -- **II** నంబరు -- 5

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 16

*THURSDAY, THE 7th MARCH, 2002*

11 L.A. VII S. VOL-- II No. - 5
16- PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి  బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ  కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ  ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి  వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( ఏడవ సమావేశము : పదకొండవరోజు )
**గురువారము, మార్చి 7, 2002**
**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. ప్రభుత్వ ప్రతిపాదన
   రైల్వే యూజర్స్ కన్సల్‌టేటివ్ కమిటీలలో సభ్యులుగా శాసన సభ్యుల నియామకం గురించి

7. ప్రకటన
   రైల్వే యూజర్స్ కన్సల్‌టేటివ్ కమిటీలలో సభ్యులుగా నియమింపబడే శాసన సభ్యుల ఎన్నికకు నామినేషన్ల దాఖలు గురించి

8. ప్రభుత్వ బిల్లు
   **2002,** ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు

   ( ప్రవేశపెట్టబడినది )

9. హోం శాఖామంత్రి స్టేట్‌మెంట్లు
   **1. 24-2-2002**వ తేదీన సినీనటి కుమారి ప్రత్యూష మరణం గురించి
   **2. 6-3-2002**వ తేదీన కరీంనగర్‌జిల్లా వేములవాడ మండలంలోని కొడుముంజ గ్రామంలో సంభవించిన ప్రేలుడు సంఘటన గురించి

10. **2002 – 2003**వ సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

    1. సాధారణ చర్చ (ఆఖరిరోజు )
    2. ఆర్థిక శాఖామంత్రిచే ప్రత్యుత్తరం

12. **2002 – 2003**వ సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

    అభ్యర్థన నెం . **LI** - శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
    అభ్యర్థన నెం . **VLVIII** _ చిన్నతరహా నీటిపారుదల
    అభ్యర్థన నెం . **XLVI** - పెద్ద తరహా నీటిపారుదల, డ్రైనేజీ మరియు వరద నియంత్రణ
    అభ్యర్థన నెం . **XLVII** - మధ్యతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం . **XLIX** – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

( ప్రతిపాదించబడినవి)

-------

## సభాకార్యక్రమము

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి(బాల్కొండ): అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో జరిగిన సంఘటనకు సంబంధించి మేము ఒక ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం .

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding failure of police and Intelligence leading to killing of 12 persons and several grievously injured when a truck loaded with detonators and gelatine sticks exploded in Vemulawada Mandal, Karimnagar District on 6-3-2002 has been disallowed.

SRI K.R.SURESH REDDY: This has become a regular feature. Madam Speaker, a serious incident has happened.

SRI D.SRIDHAR BABU (Montheni): A very big incident has occurred. The Government should come forward with a statement.

DR.Y.S.RAJASEKHARA REDDY(Pulivendla): ***Suo motu,*** the Government should have come forward.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడమ్ స్పీకర్ ఒక టైమ్ పెట్టండి. ఈవిషయానికి సంబంధించి స్టేట్‌మెంటు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. క్వశ్చన్ అవర్ కాగానే మీరు టైమ్ ఫిక్స్ చేయండి, హౌస్‌లో స్టేట్‌మెంటు ఇవ్వడానికి మేము రెడీగా వున్నాం .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: Question No.97(3810 -W) is postponed at the request of the Member.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): మేడమ్, ఈవిధంగా చాలా క్వశ్చన్స్ పోస్ట్‌పోన్ అవుతున్నాయి కాని మళ్లీ అవి రావడం లేదు. వీటి విషయానికి సంబంధించి ఒక స్పెసిఫిక్ డేటును ఫిక్స్ చేయండి. నెక్స్ట్ వాళ్ల గ్రూప్ డే వున్న రోజున లేకపోతే ఎల్లుండి వేయండి. మేడమ్ స్పీకర్, ఇవి చాలా ముఖ్యమైన క్వశ్చన్స్. ఎల్లుండి వేయండి.

మేడమ్ స్పీకర్: ఓ.కె. , నేను ఎగ్జామిన్ చేస్తాను. Question No.98 (4297) is postponed at the request of the Member.

## కల్తీ ఆహార పదార్థాల విక్రయాన్ని నిరోధించుట

ప్రశ్న నెం.99 (3927)

Sri Challa Ramakrishna Reddy (Koilakuntla) - Will the Minister for Medical and Health be pleased to state:

a) whether it is a fact that manufacture and sales of adulterated food items has increased enormously effecting the consumers both financially and health-wise in the State.
b) the stringent action taken against the manufacturers and the sellers of the adulterated food items along with those corrupt officials who are encouraging them.
c) whether there is any proposal to make Prevention of Adulteration Act more effective in order to check adulteration efficiently; and
d) if so, the steps taken in the matter?

MINISTER FOR HEALTH AND MEDICAL (DR.N.JANARDHANA REDDY):

a) It is not true that manufacturing and sales of adulterated food items has increased enormously. In fact, there has been no marked variation in the over all percentage of the samples found adulterated.
b) All cases of Food Adulteration are being prosecuted. Prosecution Orders have been issued in 809 cases in 2001-2002 as against 243 cases in 1997-98, 234 cases in 1998-99, 247 cases in 1999-2000 and 199 cases in 2000-2001.
c) Vide G.O.Ms.No.351, HM&FW Department, Dt.10-9-2001 Government has issued instructions that the Food Inspectors / Local (Health) Authority of civil / Local Bodies shall exercise their statutory functions relating to enforcement of the P.F.A.Act and Rules under over all supervision and operational

control of Director, Institute of Preventive Medicine Public Health Labs & Food (Health) Administration, Hyderabad.

d) Officers of the Vigilance & Enforcement and Food (Health) Administration are conducting frequent joint raids on food establishments in and around twin cities and in the Districts. 290 samples have been collected in Joint raids conducted in Hyderabad City (on 01-10-2001, 10-01-2002 & 29-01-2002) Visakhapatnam (11-12-2001) Warangal (18-01-2002) Nalgonda (05-02-2002) Ranga Reddy District (14-02-2002).

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః మేడమ్, all eatable food items, edible oils, mineral water, total consumable items కూడా కల్తీ చేయబడుతున్నాయి. మరి మినిస్టర్‌గారు మొదటి క్వశ్చన్‌కు ఆన్సర్ చేస్తూ, రాష్ట్రంలో కల్తీ ఆహార పదార్థాల తయారీ, అమ్మకాలు విపరీతంగా పెరిగిపోతున్నందున వినియోగదార్లు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్న విషయం వాస్తవం కాదని చెప్పారు. సరే, ఇది కేవలం సత్య దూరమని మీద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా కొన్ని విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. అవైలబుల్‌గా వున్న లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో కేవలం ఒక్క నెలకు ఈ కల్తీ నూనెల విక్రయం 50 వేల మెట్రిక్ టన్నులుంటే, ఈ జంట నగరాలలో 4వేల మెట్రిక్ టన్నులుంటోంది. ఈ ఫిగర్స్‌ను చూసుకుని ఇది వాస్తవమా? కాదా? మినిస్టర్‌గారు ఆలోచన చేయమని కోరుతున్నాను. మీకు ఫిగర్స్ కూడా ఇస్తున్నాను, అందులో 70శాతం లూజ్‌గా విక్రయం చేయబడుతోంది, కేవలం 30 శాతం మాత్రమే సీల్డ్ టిన్స్, ప్యాకేజీల ద్వారా విక్రయిస్తున్నారు. ఇవన్నీ వాస్తవం కాదు, చాలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రిగారు చెబుతున్నారు. మంచిదే, అటువంటి చర్యలు తీసుకోవాలని మేము కూడా కోరుకుంటున్నాం . కాని ఈ నకిలీ వ్యాపారం జోరుగా జరుగుతూ, రాష్ట్ర వ్యాప్తంగా విశ్వరూపం దాల్చిన విషయం వాస్తవమా? కాదా? మంత్రిగారు చెప్పాలి. కల్తీ నిరోధక చట్టం యొక్క నియంత్రణ సరిగా లేకపోవడం వల్ల నూనె వంటి నిత్యావసర వస్తువులు, ఆఖరుకు మినరల్ వాటర్ కూడా ఏవిధంగా కల్తీ చేయబడుతోందో ఒకసారి చూడండి. ఈ కల్తీ విధానం ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఎంతో దెబ్బతీస్తోందన్న విషయాన్ని మంత్రిగారు వాస్తవం కాదని చెబితే ఇక మేము ఏమి చేయాలో మీరే ఆలోచన చేయండి.

సెంట్రల్ గవర్నమెంట్, పబ్లిక్ హెల్త్, వెల్ఫేర్ డిపార్టుమెంట్ వాళ్లే చెబుతున్నారు. మంత్రిగారు కూడా ఆలోచన చేయమని చెప్పండి. అతి తక్కువ ఖరీదుండే సోయాబీన్ ఆయిల్‌ను సన్‌ఫ్లవర్ ఆయిల్ అని చెబుతూ విక్రయిస్తున్న విషయం వాస్తవమా? కాదా? ఒక లీటర్ ప్యాకేజీ యాక్చువల్‌గా అయితే 916 గ్రాముల బరువుండాలి. అయితే అది కేవలం 820 గ్రాములు మాత్రమే వుంటోంది. ఆవిధంగా ప్యాకెట్లలో తక్కువ ఆయిల్‌ను ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. కావాలంటే నేను రేపు ఆ ప్యాకెట్లను మంత్రిగారికి తెచ్చిస్తానని తెలియజేస్తున్నాను. వీటి తయారీ, నాణ్యత, ఖరీదు ఆఖరుకు ప్యాకేజీలను తనిఖీ చేసే యంత్రాంగం నిద్రావస్థలో వుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈనాడు మూడు డిపార్టుమెంట్లు వున్నాయి, అసలు ఏ డిపార్టుమెంటు కంట్రోల్ చేస్తున్నదో మాకు తెలియడం లేదు. పంచాయితీరాజ్ చూస్తోంది, మున్సిపాలిటీ చూస్తోంది, జనరల్‌గా హెల్త్ డిపార్టుమెంటు కూడా చూస్తోంది. ఇన్ని వున్నప్పటికీ ఏది నియంత్రణ చేస్తుందో తెలియడం లేదు. విలేజెస్‌లో మేజర్ పంచాయితీ అయితే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చూస్తున్నారు, మున్సిపల్ టౌన్స్‌లో అయితే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వాళ్లు చూస్తున్నారు, జనరల్‌గా హెల్త్ డిపార్టుమెంటు కూడా చూస్తోంది. ఈ నిత్యావసర వస్తువులకు సంబంధించి క్వాలిటీ, క్వాంటిటీ అనేవి వుంటాయి. క్వాలిటీ అన్నది నాణ్యతకు సంబంధించింది. క్వాంటిటీ అంటే.----------

మేడమ్ స్పీకర్ః త్వరగా పూర్తి చేయండి. క్వశ్చన్ అడగండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః   మేడమ్, మేము ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చే ప్రజా ప్రతినిధులమని బయట బాహాటంగా చెప్పుకుంటుంటే, ఇక్కడేమో కాన్వెంట్ బాయ్స్ లాగా స్టాండ్ అండ్ సిట్ అనే పరిస్థితి వుంటే ఎలా? సనత్‌నగర్, జీడిమెట్ల తదితర ప్రాంతాలలో ఈ కల్తీ కి సంబంధించిన లేబుల్స్, పౌచెస్, ప్యాకెట్లు, బాటిల్స్ తయారుచేసే కొన్ని కంపెనీలు వున్నాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. జంటనగరాలు కాకుండా మన రాష్ట్రంలో 25 పట్టణాలలో ఈ కల్తీ వ్యాపారం జోరుగా సాగుతోంది, పేర్లు కూడా నేను ఇస్తాను. మినరల్ వాటర్ బాటిల్స్ విషయానికి వస్తే, సెంట్రల్ గవర్నమెంటు మన స్టేట్ మీద ఒక రిమార్క్ చేసింది. అది కూడా చెబుతాను.
ఉ.8.40

మినరల్ వాటర్ విషయానికి వస్తే కల్తీ నిరోధక చట్టం క్రిందకు తెచ్చేట్లుగా కేంద్రం చట్టం చేసింది. 2001 సంవత్సరంలో 297 మినరల్ వాటర్ శాంపిల్స్ తీస్తే, 209 కల్తీ అని తేలింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖ వారు ప్రకటించడం జరిగింది.ఇది మన రాష్ట్రానికే పెద్ద రిమార్క్.. మంత్రిగారు వాస్తవం కాదు అని సమాధానం ఇచ్చారు. ఇవన్నీ నేను చెప్పిన ఫిగర్స్ కావు. దీనిలో దేశంలోనే రాష్ట్రం ఫస్ట్ అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది వాస్తవం కాదా?

మేడమ్ స్పీకర్ః త్వరగా ముగించండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః మినరల్ వాటర్‌ని ఐ.ఎస్.ఐ పరిధిలోకి కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. చట్టం చేసింది. మన రాష్ట్రంలో మినరల్ వాటర్‌ను తయారు చేసే కంపెనీలు 650 ఉంటే వాటిలో 40 మాత్రమే ఐ.ఎస్.ఐ ముద్ర కలిగి ఉన్న మాట వాస్తవం కాదా? మినరల్ వాటర్ అడ్వర్టయిజ్‌మెంట్ ఏ రకంగా చేస్తున్నారో చూడండి. ఇది త్రాగితే ప్రజలకు ఆరోగ్యంట. ఔషధాలు ఉన్నాయట. ఈ రకంగా ప్రజలను మోసం చేస్తున్నారు. క్వాలిటీ, క్వాంటిటీ, వెయిట్స్ అండ్ మెజర్స్ అన్ని అంశాలను ఒక గొడుగు క్రిందకు తెచ్చి, ఫుడ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ క్రింద ఏదయినా ఏర్పాటు చేస్తారా? ఇది ప్రజల యొక్క ఆరోగ్య సమస్య. రెండవ విషయం ఏమంటే, ఈ కల్తీని నిరోధించడానికి వినియోగదారుల మంచి కోసం లాలూచీ పడే అధికారుల మీద చర్య తీసుకుంటారా? కంపెనీల మీద, అమ్మకందారుల మీద ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు.? ఇంకా ఎటువంటి కఠిన చర్యలు రూపొందించే ప్రతిపాదనలు ఉన్నాయి? మంత్రిగారు నిర్దుష్టమైన సమాచారం ఇవ్వాలి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః అధ్యక్షా,పొరుగు రాష్ట్రమైన కర్నాటకలో కూడా ఈ విషయం గమనించి సర్వే చేసి రిపోర్టు ఇచ్చారు. మన వద్ద కూడా ఆ రకంగా జరుగుతోంది. ఫుడ్ అడల్ట్రేషన్ కేసులలో 75 శాతం కేసులు ప్రధానంగా బయట హోటళ్లలో, దాబాలలో భోజనం చెయ్యడం వల్ల ఈ పరిస్థితి వస్తోంది అని గమనించి ఆ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా చెక్ చెయ్యడానికి ఏదయినా ఫుడ్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. చెక్ మాత్రమే, కాకుండా చెకింగ్ పేరుతో వేధించడం కూడా జరుగుతుంది కనుక అటువంటిది లేకుండా సరైన అవగాహన కలిగించడానికి కమిషన్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా?

డా. ఎం.ఎస్. పార్థసారథి (కదిరి) ః మేడమ్, మినరల్ వాటర్‌కు ఐ.ఎస్.ఐ మార్క్ కావాలనుకుంటున్నాము. దాని కోసం ప్రయత్నం చేసేటప్పుడు ప్రొసీజర్‌లో చాలా ల్యాప్సెస్ ఉంటున్నాయి. సామాన్యులకు అందుబాటులో లేదు కనుక సరళతరమైన విధంగా నియమ నిబంధనలు పెడితే, అందరూ కూడా ఆ పరిధిలోకి వచ్చే అవకాశం ఉంటుంది. రూల్స్ విషయంలోకూడా డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్ ఉన్నందున ఎవరూ ముందుకు రావడం లేదు. కనుక అన్నిటినీ ఒకే గొడుగు క్రిందకు తెస్తే ఖచ్చితంగా అందరూ నియమాలు పాటిస్తారు. రూల్స్ సరళతరం చేస్తారా?

డా. గోగినేని ఉమ(తెనాలి) : మేడమ్, శాంపిల్ టెస్టింగ్ చాలా సక్రమంగా జరుగుతోందన్నారు. వాస్తవంగా శాంపిల్ టెస్ట్ కోసం ఏదయినా క్రైటీరియాను ఫిక్స్ చేశారా? స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీలకు, ముఖ్యంగా మా తెనాలిలో ఫుడ్ ఇన్స్పెక్టర్స్ లేక రికార్డ్స్ కోసం జిల్లా హెడ్‌క్వార్టర్స్ నుంచి రెండు నెలలకు ఒకసారి వచ్చి, శాంపిల్ సర్వే చేస్తున్నారు. లేని పోని తప్పు రిపోర్ట్స్ ఇస్తున్నారు. లైసెన్సింగ్ సిస్టమ్ కూడా సక్రమంగా జరగడం లేదు కనుక ప్రభుత్వపరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు): అధ్యక్షా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్ అండ్ ఫుడ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరేట్ నుంచి ఎన్ని కేసులు బుక్ అయ్యాయనే విషయం చెప్పారు. ఎంత మందికి శిక్షలు పడ్డాయి అనేది కూడా మనం గట్టిగా చూడాలి. మునిసిపాలిటీలలో ఉండే ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పట్టుకుని, శాంపిల్స్ హైదరాబాదుకు పంపిన తరువాత, శాంపిల్స్ వెనకే షాప్ యజమానులు కూడా హైదరాబాదుకు వచ్చేస్తారు. చాలా తేలికగా మేనేజ్ చేస్తారు. నూనెలలో, పిండిలో, పప్పులలో కల్తీ చేస్తున్నారు. చివరకు పిల్లలు తీసుకునే ఫలహారాలలో కూడా అడల్ట్రేషన్ చేస్తున్నారు. అదీ, ఇదీ అనేం లేదు. కాఫీ పొడిలో రంగు కలుపుతారు. టీ పొడిలో కల్తీ. పాలలో నీళ్లు కలపడం – ఇవన్నీ కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పట్టుకుంటూ ఉంటారు. కానీ ఒక్క కేసు కూడా బుక్ అయినట్లు కానీ శిక్షలు పడినట్లు కానీ, ఫైన్ వేసినట్లు కానీ మనకు సాదృశ్యాలు లేవు. వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలి. ఎన్ని కేసులు పెట్టారు? ఎంత మందిని ప్రాసిక్యూట్ చేశారు?

డా. ఎన్. జనార్ధన రెడ్డి: మేడమ్ స్పీకర్, రామకృష్ణా రెడ్డిగారు ఎనార్మస్‌గా ఇంక్రీజ్ అయిందా అంటే కాలేదు అని చెప్పాను. మా సర్వే లోనే కొంత మా రికార్డ్స్ ప్రకారంగా కొన్నిటిలో ఇంక్రీజ్ అయింది, కొన్నిటిలో తగ్గింది. ఆల్కహాలిక్ బెవరేజెస్, మినరల్ వాటర్, ఐస్‌క్రీమ్స్, బటర్, ఘీ, పప్పులు వీటన్నిటిలో కొన్నిటిలో తగ్గింది, కొన్నిటిలో పెరిగింది.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి: లాస్ట్ ఇయర్ 199 కేసులు, ఈ సారి 809 కేసులు అంటే పెరిగినట్లా? తగ్గినట్లా?

డా. ఎన్. జనార్ధన రెడ్డి: ఈ సంవత్సరం మేము చాలా రెయిడ్స్ చేశాము. అందుకే సంఖ్య పెరిగింది. కేసులు బుక్ చేశాము. ఫుడ్ అండ్ అడల్ట్రేషన్ విషయం లోకల్ బాడీస్, మునిసిపాలిటీలు, గ్రామ పంచాయితీల బాధ్యత. మేము జిల్లాకు ఒకరిని కానీ ఇద్దరిని కానీ ఫుడ్ ఇన్స్పెక్టర్స్‌ను ఇస్తున్నాము. వారే కాదు, మేము కూడా బాధ్యత వహించి, రెయిడ్స్ చేసి శాంపిల్స్ కలెక్ట్ చేయడం, పరీక్షించడం చేయిస్తున్నాము. మునిసిపాలిటీలలో శానిటరీ ఇన్స్పెక్టర్స్ చూస్తున్నారు. గ్రామ పంచాయతీలయితే మేజర్ గ్రామ పంచాయతీలలో ఇ.వొలు చూస్తున్నారు. మా ఫుడ్ ఇన్స్పెక్టర్స్ ఎక్కడ సమాచారం వచ్చినా రెగ్యులర్‌గా రెయిడ్స్ చేయడం జరుగుతోంది. జీడిమెట్ల, సనత్‌నగర్‌లలో బాటిల్స్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. వారి నుంచి సమాచారం తీసుకుని వెంటనే చర్య తీసుకోవడం జరుగుతోంది. 25 పట్టణాల సమాచారం ఇస్తామన్నారు. ఇచ్చినట్లయితే ఖచ్చితంగా రెయిడ్స్ చేయించి,చర్య తీసుకుంటాము. మినరల్ వాటర్ ఐ.ఎస్.ఐ అన్నారు కానీ ఇది బి.ఐ.ఎస్. 29.3.01న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ క్రింద కంపెనీలు అన్నీ కూడా ఏర్పాటు కావాలి. వాటికి మాత్రమే మినరల్ వాటర్ తయారుచేసే లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: ఐ.ఎస్.ఐ అనేది ఉందా?

డా. ఎన్. జనార్ధన రెడ్డి: ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: ఎక్కడుంది?

డా. ఎన్. జనార్ధన రెడ్డిః సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారిని అడిగితే చెబుతారు. నేను హెల్త్ మినిస్టర్‌ను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మంత్రిగారు సభను తప్పుదోవ పట్టించడానికి కుదరదు. ఐ.ఎస్.ఐ అనేది ఇప్పుడు బి.ఐ.ఎస్‌గా ఛేంజ్ అయింది.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఛేంజ్ చేశారనే చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అది లేదు, ఇది ఉంది అంటున్నారు.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఐ.ఎస్.ఐ ఛేంజ్ అయింది బి.ఎస్.ఐ క్రిందకు వచ్చిందనే చెప్పాను.

(అంతరాయం)

ఉ.8.50

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిబంధనల ప్రకారం ఫ్యాక్టరీల్లో మినరల్ వాటర్ తయారుచేసేందుకు అనుమతించడం జరిగింది. ఈ సంవత్సరం దాదాపు 42 ఫ్యాక్టరీల మీద కేసులు పెట్టడం జరిగింది. అందులో కొన్ని ఫ్యాక్టరీల వాళ్లు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొన్నారు. కొన్నింటిని ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. కొన్ని ఫ్యాక్టరీలు ఇంటెరిమ్ రిలీఫ్ తెచ్చుకున్నాయి. 38 ఫ్యాక్టరీల ఇన్‌ఫర్మేషన్ I have. I will send the entire information.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- అన్నిటిని మీరు సమర్థించుకొంటున్నారు.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి :- సమర్థించుకోవలసిన అవసరం లేదు. There is adulteration in the mineral water. Mineral water available is not actually upto the standards. That is why we have booked cases. కొన్నింటి విషయంలో ఇంటెరిమ్ రిలీఫ్ తీసుకొని వచ్చారు. కొన్నింటిలో స్టే తెచ్చుకున్నారు. కొన్నింటి విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్‌కు విరుద్ధంగా ఉన్నట్లుగా సస్పెక్ట్ చేయడమయింది. కల్తీ మినరల్ వాటర్ తయారుచేసే కంపెనీల మీద ఖచ్చితంగా రేయిడ్స్ కండక్టు చేసి, వాటి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- మీరు తప్పు చెపుతున్నారు. మొత్తం అన్నిటిలోనూ అడల్ట్రేషన్ జరుగుతున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- స్టాండర్డ్స్ ప్రకారం మినరల్ వాటర్ ఉంటున్నదా అది కాస్త క్లారిఫై చేయండి.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి :- ఇంద్రసేనారెడ్డిగారు అవగాహన చేసుకోవాలి. మినరల్‌వాటర్‌లో ఉండవలసిన ఇన్‌గ్రేడియంట్స్ కాకుండా వేరే ఇన్‌గ్రేడియంట్స్ ఉంటే అది కల్తీ క్రిందకు వస్తుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు తన ఆన్సర్‌ను కూడ కల్తీ చేస్తే ఎట్లా అధ్యక్షా?

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి :- అధ్యకా, నేను చాల స్పష్టంగా చెప్పాను. కొన్ని కేసులు హైకోర్టులో ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. We will approach the High Court and we will request the High Court. వెంటనే ఈ కేసుల్ని త్వరగా

పరిష్కరించవలసిందిగా హైకోర్టుకు విజ్ఞప్తి చేస్తాం . తరువాత, చల్లా రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, వేయిట్స్ అండ్స్ మెజర్స్ గురించి అడిగారు. అది సివిల్ సప్లాయిస్ డిపార్టుమెంట్ క్రిందకు వస్తుంది. ఆ శాఖ మంత్రిని అడిగితే కరెక్టుగా సమాధానం వస్తుంది, నన్ను అడిగితే ఎట్లా వస్తుంది? అదే విధంగా ఉమగారు మాట్లాడుతూ, లైసెన్సింగ్ సిస్టమ్ గురించి అడిగారు. పంచాయితీ, మున్సిపాల్టీలు లైసెన్సులు ఇస్తాయి. హెల్త్ డిపార్టుమెంట్ ఇవ్వడం లేదు. అది కూడ ఆలోచిస్తామని తెలియచేస్తున్నాను. సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, మొత్తం ఈ వ్యవహారాలన్నింటిని హెల్త్ డిపార్టుమెంట్ పరిధి క్రిందకు తీసుకొని వచ్చి, ఫుడ్ అండ్ అడల్ట్రేషన్ విభాగాన్ని స్ట్రెంథన్ చేయమన్నారు. దానిని కూడ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా వేయిట్స్ అండ్ మెజర్స్ విషయం , లేబిలింగ్ మొదలైన విషయాలను కూడ కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద పరిగణలోకి తీసుకోవలసిందిగా కన్స్యూమర్ ఫోరమ్‌ల దృష్టికి కూడ తీసుకొని వెళ్లి, ఈ అడల్ట్రేషన్‌ను కంట్రోల్ చేసేందుకు చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

## సార్వజనిక ప్రదేశాలకు విద్యుత్ ఛార్జీలు

ప్రశ్న నెం. 100 (3812-ఓ)

శ్రీ టి.జి. వెంకటేష్ (కర్నూలు)- గౌ. ఇంధనం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ. కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్‌లోని పబ్లిక్ పార్కులు, కిడ్స్ వరల్డ్ స్టేడియంలు వంటి బహిరంగ ప్రదేశాలను గృహసంబంధేతరమైన ప్రాంతాలుగా పరిగణిస్తు, ట్రాన్స్‌కో యూనిట్‌కు రూ.7.45 లను ఛార్జ్ చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. పౌరులు ముఖ్యంగా పిల్లల ప్రయోజనం కోసం ఉద్దేశించిన ఆ ప్రదేశాలకు అట్టి అధిక రేట్లను ఛార్జీ చేయడం సరికాదనే విషయం కూడ వాస్తవమేనా?
ఇ. పైన పేర్కొన్న సదరు విధానాన్ని సరిదిద్దడానికి, అట్టి ప్రదేశాలకు వ్యవసాయరంగంతో సమానంగా విద్యుత్ ఛార్జీలను వసూలు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందా?

**ఇంధన శాఖ మంత్రి (శ్రీ కె.సుబ్బారాయుడు ):-**

అ,ఆ మరియు ఇ. లేదండీ, జెయింట్ వీల్ ఆపరేషన్ వంటి వాణిజ్యపరమైన కార్యకలాపాలకు విద్యుత్‌ను వినియోగిస్తున్నటి కిడ్స్ వరల్డ్‌కు, టిక్కెట్లను విక్రయించడం ద్వారా ప్రవేశాన్ని అనుమతిస్తున్నందున దానిని గృహసంబంధేతర వర్గంగా పరిగణిస్తూ, ఆ విధంగా ఛార్జ్ చేయడం జరుగుతున్నది.

శ్రీ టి . జి. వెంకటేష్ :- అధ్యక్షా, కర్నూలు పట్టణంలో కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా కిడ్స్ వరల్డ్ ఆర్గనైజ్ చేయబడుతున్నది. రెగ్యులేటరీ కమీషన్ టారిఫ్ ఆర్డర్స్ పేజి నంబర్ 26 ఆఫ్ 39 లో ఏ ట్రస్టు ప్రాపర్టీ అయినా టారిఫ్ 7 గా నిర్ణయించాలని క్లియర్‌గా పేర్కొనబడింది. దానికి విరుద్ధంగా యూనిట్‌కు రూ.7.45 ఛార్జ్ చేస్తున్నారు. ట్రస్ట్ ప్రాపర్టీని మరి క్యాటగిరి 7 గా ఎందుకు ట్రీట్ చేయడం లేదు అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. అట్లాగే స్పోర్ట్స్ అథారిటీ క్రింద స్విమింగ్ పూల్, ఇండోర్ స్టేడియం ను నిర్వహిస్తున్నారు. వాటిని కూడ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌గా ట్రీట్ చేయాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఆర్డర్స్ పేజి నంబరు 26 ఆఫ్ 39 లోస్పష్టంగా చెప్పబడింది. అయితే వాటికి కూడ యూనిట్‌కు రూ. 4.30 లకు బదులుగా 7.45 ఛార్జ్‌చేస్తున్నారు. దాని వల్ల స్పోర్ట్స్ యాక్టివిటీస్ దెబ్బ తింటున్నాయి. ఈ విధంగా అధిక రేట్లు వసూలు చేస్తే స్విమింగ్ నేర్చుకోవడానికి వెళ్లే వాళ్లు ఆ నీటిలో మునిగిపోవలసిందే.. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌ను డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ

సంవత్సరం మన ఛీఫ్ మినిస్టర్‌గారు హైదరాబాద్‌లో నేషనల్ స్పోర్ట్స్ కండక్టు చేయబోతున్నారు. బడ్జెట్‌లో కొంత మొత్తాన్ని కూడ ఏర్పాటు చేయడమయింది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మినిస్టర్‌గారు టారిఫ్‌ను సవరించాలని కోరుతున్నాను. కొంత మంది అధికారులు పొరపాటుగా చిత్రించి రాంగ్ బిల్స్ వేస్తున్నారు. ఎక్కడయినా పొరపాట్లు ఉంటే ట్రాన్స్‌కో సరిదిద్దుకోవాలని, అట్లాగే వినియెగదారుల తరఫున తప్పులుంటే, వాటిని వారు కూడ సరిదిద్దుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశ్యం . ఆ సూచనలను ఆసరాగా చేసుకొని ట్రాన్స్‌కో అధికారులు బిల్లులు పెంచడం వల్ల జిల్లాలో ట్రస్ట్ యాక్టివిటీస్, స్పోర్ట్స్ యాక్టివిటీస్ దెబ్బతింటున్నాయి. ఇందుకు బాధ్యులైన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

ఉ. 9.00

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, ఈ రోజున బిల్లింగ్ అంతా కరెక్టుగానే జరుగుతున్నది. ప్రధానంగా, పెద్ద పెద్ద పార్కుల్లో నిర్వహించేటటువంటి జెయింట్ వీల్ ఆపరేషన్స్ గాని, కిడ్స్ వరల్డ్‌ల్లో గాని టిక్కెట్లు అమ్మి, డబ్బు వసూలు చేస్తున్నందు వల్ల దానిని కమర్షియల్ యాక్టివిటీ క్రింద పరిగణిస్తూ, క్యాటగిరి 2 గా ట్రీట్ చేయడం జరుగుతున్నది. అయితే గౌ.సభ్యులు కోరారు కాబట్టి దానిని క్యాటగిరి 6 గా మార్చడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొంటాం .

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- మేడమ్ స్పీకర్, మంత్రిగారు బిల్లింగ్ సిస్టమ్ కరెక్టుగా ఉందన్నారు. బిల్లింగ్ సిస్టమ్ కరెక్టుగా ఉందంటే, మంత్రిగారు కరెక్టుగా లేరని అర్థమవుతున్నది. గతంలో మనం అనేకసార్లు చర్చించుకున్నాం . హైదరాబాద్‌లో చాల టెంపుల్స్ ఉన్నాయి. వాటికి వినియోగించే విద్యుత్‌కు గాను యూనిట్‌కు రూ.7.45 ఛార్జ్ చేస్తున్నారు. టెంపుల్స్‌ను కమర్షియల్ క్యాటగిరిగా ట్రీట్ చేస్తున్నారు. బిల్లులు కట్టకపోతే టెంపుల్‌కు విద్యుత్ సప్లయ్‌ను ఆపేస్తున్నారు. ఆ విధంగా ఎందుకు డిస్‌కనెక్టు చేయవలసి వస్తున్నది? రెండవది, పార్కుల్లో కిడ్స్ గేమ్స్, ఇతర గేమ్స్ కండక్టు చేసుకోవడానికి అఫీషియల్‌గా అనుమతి ఇచ్చినవి ఎన్ని ఉన్నాయి? అన్‌అఫీషియల్‌గా ఎన్ని ఉన్నాయి? ఎందుకంటే అన్‌అఫీషియల్‌గా ఎక్కడపడితే అక్కడ పార్కుల్లో , గవర్నమెంట్ ప్లేసెస్‌లో నిర్వహిస్తున్నారు. వాటికి మీరు ఏమైనా ప్రత్యేకంగా ఎంగ్జంప్షన్ ఇచ్చారా? ఇవ్వకపోతే వారు ఏ విధంగా కరెంటు తీసుకొంటున్నారు?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ కిడ్స్ గేమ్స్, జెయింట్ వీల్ ఆపరేషన్స్ మొదలైనవి కమర్షియల్ క్యాటగిరి క్రిందకు వస్తాయని చెపుతున్నారు. ఈ రోజున, మున్సిపాలిటీల్లో పబ్లిక్ స్ట్రీట్ లైట్స్ ఉన్నాయి. అదే విధంగా పబ్లిక్ వాటర్ పంపింగ్ కొరకు మున్సిపాల్టీలు కరెంట్‌ను వాడుకుంటున్నాయి. వాటికి కూడ కమర్షియల్ ఛార్జెస్ వేయడం వల్ల ఈ రోజున చాల మున్సిపాల్టీలు బిల్లులు పే చేయలేని పరిస్థితి ఉంది. కాబట్టి వాటిని కమర్షియల్ క్రింద కాకుండా మిగతా వాటి కింద కన్వర్ట్ చేయాలని ఛాంబర్స్ ఆఫ్ మున్సిపాల్టీ వారు రిక్వెస్టు చేశారు. దాని మీద ఇంతవరకు యాక్షన్ లేదు. కాబట్టి దానిని మీరు మారుస్తారా? ఆ రకంగా మున్సిపాల్టీలను ఆదుకొంటారా? లేకపోయినట్లయతే, మున్సిపాల్టీ వారు కూడ కమర్షియల్‌గా ఆలోచించి, మున్సిపాల్టీ స్థలాల్లో మీరు వేసే పోల్స్ మీద, మీరు కట్టే ట్రాన్స్‌ఫార్మర్స్ స్థలాల మీద కూడ కమర్షియల్ ఛార్జెస్ వేయమంటారా? రెండింట్లో ఏది న్యాయమైతే అది చేయండి. అదయినా సరే, ఇదయినే సరే, మేము యాక్సెప్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం .

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్):- తమరి ద్వారా రెండు విషయాలకు క్లారిఫికేషన్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. మీరు సప్లయ్ చేస్తున్న కరెంట్‌కు, మీకు వస్తున్న అమౌంట్‌కు సంబంధించి మీటర్ బిల్లింగ్ ఎంత వస్తున్నది? దాని గురించి వివరాలు ఇస్తూ శ్వేత పత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారా? రెండవది, కొంత మంది సభ్యులు టెంపుల్స్ గురించి, మున్సిపాల్టీల గురించి చెప్పారు. టెంపుల్స్‌కు సంబంధించి సుబ్బారాయుడిగారి డిపార్టుమెంట్ అన్ని రకాలుగా

పీడిస్తున్న పరిస్థితి ఉంది. యాదగిరిగుట్ట దేవస్థానం ఉపయోగించే కరెంట్‌కు యూనిట్‌కు 15 రూ.లు వసూలు చేస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడయినా ఉందా? మీరు ఒకసారి వెరిఫై చేసుకోండి. దేవాలయాల మీద అంత కోపం ఎందుకండీ? మీరేమైనా మా వైపు వచ్చారా? హాస్టల్స్ విషయంలో కూడ ఇదే విధంగా ఉంది పరిస్థితి. ఎస్.సి. హాస్టల్స్‌కు స్వంత బిల్డింగ్స్ లేవు. చాల వరకు ప్రయివేట్ బిల్డింగ్స్‌లో ఉంటున్నాయి. అయితే వాళ్లు కరెంట్ బిల్లులు కట్టకపోవడం వల్ల డిస్‌కనెక్టు చేస్తున్నారు. పిల్లలు ఎట్లా చదువుకొంటారు?

శ్రీమతి బి.శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ):- అధ్యక్షా, ప్రస్తుతం విద్యా సంస్థలను కూడ కమర్షియల్ క్యాటగిరిగా లెక్కించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలను ప్రోత్సహిస్తున్నది. కాబట్టి విద్యా సంస్థలను నాన్ కమర్షియల్ క్యాటగిరి క్రింద ట్రీట్ చేసి , విద్యుత్ ఛార్జీలను తగ్గించే అవకాశం ఉందా? గతంలో జూనియర్ కాలేజీల ప్రతినిధులు దీని గురించి ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. ఆరోజున వారికి ముఖ్యమంత్రిగారు అస్యూరెన్స్ ఇచ్చారని చెపుతున్నారు.

శ్రీ కె . సుబ్బారాయుడు :- అధ్యక్షా, టెంపుల్స్ జనరల్ పర్పెసెస్ క్యాటగిరి క్రింద ఉన్నాయి. యూనిట్‌కు రూ.4.30 వసూలు చేయడమవుతున్నది. ఆ విధంగానే చేస్తున్నాం . పబ్లిక్ డ్రికింగ్ వాటర్ గురించి చెప్పారు. ఎపిఇఆర్‌సి నిబంధనలకు లోబడి ట్రాన్స్‌కో టారిఫ్ క లెక్కు చేస్తున్నది. వారి నిబంధనల ప్రకారం వాటర్ వర్క్స్ ఇండస్ట్రీ క్రిందకు వస్తుంది. కాబట్టి, దానిని మనం ఛేంజ్ చేయడానికి అవకాశం లేదనే విషయం తెలియపరుస్తున్నాను. .......

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- అటువంటప్పుడు మీరు ఎందుకు సమాధానం చెపుతున్నారు? ఎవ్రి థింగ్ ఈజ్ కరెక్టు అని చెప్పండి.

శ్రీ కె. సుబ్బారాయుడు :- అట్లాగే విద్యా సంస్థలకు సంబంధించి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలన్నారు. దాని గురించి అవకాశం ఉన్నంత మేరకు ప్రభుత్వ పరంగా పరిశీలన చేసి అందుకు చర్యలు తీసుకొంటాం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా వేము అడిగిన దానికి సమాధానవం రాలేదు. మున్సిపాల్టీల్లో మీరు స్ట్రీట్ లైట్స్ కు ఏ విధంగా ఛార్జ్ చేస్తున్నారు? అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి.

శ్రీ డి . నాగేందర్ :- అధ్యక్షా, మేము ప్రొటెస్టు చేస్తాం .

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, డ్రికింగ్ వాటర్ సప్లయకు సంబంధించి రెగ్యులేటరీ కమీషనర్ సూచించిన రేట్ల ప్రకారమే వసూలు చేస్తున్నాం . దాంట్లో ఎటువంటి తేడా లేదు. అయితే సభ్యుల సూచనల్ని రె గ్యులేటరీ కమీషన్ దృష్టికి తీసనుకొని వెళ్లడానికి మేము తప్పకుండా ప్రయత్నం చేస్తాం .

శ్రీ డి . నాగేందర్ :- మేడమ్, టెంపుల్స్‌కి, మాస్క్‌కి రూ. 4.30 వసూలు చేస్తున్నామని మంత్రిగారు అంటున్నారు. నేను తమరి ద్వారా కోరేదేమిటంటే,.....

మేడమ్ స్పీకర్ :- ఇదేనా మీ ప్రొటెస్టు?

శ్రీ డి. నాగేందర్ :- చెపుతున్నాను మేడమ్. ఎందుకు ప్రొటెస్టు చేస్తున్నామో ప్రజలకు కూడ తెలియాలి కదా! ఎపిఇఆర్‌సి నిబంధనల మేరకే టెంపుల్స్, మాస్క్‌ల్లో రేట్లు వసూలు చేస్తున్నామని మంత్రిగారు సమాధానం చెపుతూ, పప్పులో కాలు వేశారు. ఎపిఇఆర్‌సి చెప్పిందంటే, మీకు అధికారం లేదా? పవర్ మినిస్టర్‌కు నో పవర్. మంత్రిగారికి గతంలో కూడ నేను చాల సార్లు చెప్పడం జరిగింది. అయినప్పటికీ మీరు యాక్షన్ తీసుకోలేదు. ప్రాపర్‌గా యాక్షన్ తీసుకోనందుకు నేను ప్రొటెస్టు చేసి కూర్చొంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, ఒకదానికి సరే మేము చేస్తాం, మేము ఆలోచిస్తాం అని చెప్పారు. ఇంకొక దానికి మాత్రం రెగ్యులేటరీ కమీషన్ దృష్టికి తీసుకొని వెళ్లతాం అన్నారు. ఈ రోజున మున్సిపాల్టీలు, టెంపుల్స్, కమ్యూనిటీ హాల్స్ మూతపడుతున్నాయి మీరు విధిస్తున్న అధిక విద్యుత్ రేట్లు వల్ల. కాబట్టి మంత్రిగారి యాటిట్యూడ్‌కు, వారు చెప్పిన సమాధానానికి నేను నిరశన తెలియచేస్తూ కూర్చొంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మీటర్ బిల్లింగ్‌కు సంబంధించి శ్వేత పత్రం విడుదల చేయమంటే దానికి మంత్రిగారి ఆన్సర్ లేదు. ఎక్కడ లోపం ఉందో చూద్దాం విడుదల చేయండంటే, చేయడం లేదు. హాస్టల్స్‌కు సంబంధించి డిస్‌కనెక్టు చేస్తున్నారు. విద్యార్థుల చదువు పోతున్నది. దానిని పరిశీలిస్తామన్నారు. వారి యొక్క సమాధానానికి నిరశన వ్యక్తం చేస్తున్నాను. ఈ నిరశన కూడ వారి యొక్క యాక్టివిటీస్ వల్లే జరుగుతున్నదని మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె . సుబ్బారాయుడు :- అధ్యక్షా, నాగేందర్‌గారు మాట్లాడుతూ ......

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మేము నిరశన తెలిపిన తరువాత వారు సమాధానం చెప్పకూడదు.

శ్రీ డి . నాగేందర్ :- అధ్యక్షా, మంత్రిగారు రికార్డుల్లోకి పోతున్నారు.

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, ఎపిఇఆర్‌సి బిల్లును ఈ శాసనసభలో పాస్ చేసుకొనేటప్పుడు ఆ రోజున నాగేందర్‌గారు కూడ సభలో ఉన్నారు. అప్పుడు ఆయన ఏమీ చెప్పలేదు.

శ్రీ డి . నాగేందర్ : - మంత్రిగారు రికార్డుల్లోకి పోతున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారు ఇలా మళ్లీ సమాధానం చెపితే, మేము వాకౌట్ చేయవలసి వస్తుంది.

MADAM SPEAKER: If you want detailed discussion, please come in another form.

## ఫ్లై ఓవర్ల నుండి ఆదాయాన్ని పొందుట

ప్రశ్న నెం. 101(4003)

డా.కె. లక్ష్మన్ (ముషీరాబాద్)- గౌ. మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. నగరంలోని ఫ్లై ఓవర్ల నిర్వహణ కోసం హుడా లక్షలాది రూపాయాలను ఖర్చు చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఫ్లై –ఓవర్ల నుండి ఆదాయాన్ని పొందేందుకు ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?
ఇ. అయితే, ఆదాయ మార్గాల వివరాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎండి. ఫరూక్):-**

అ. హైదరాబాద్ పట్టణాభివృద్ధి సంస్థ నిర్మించిన అన్ని ఫ్లై ఓవర్ల స్ట్రీట్ లైట్లు క్రింద పచ్చదనం నిర్వహణ కోసం సంవత్సరానికి సగటున రూ. 20-25 లక్షలు ఖర్చవుతున్నది.
ఆ. అవునండి
ఇ. ఫ్లై ఓవర్లపై అడ్వర్టయిజ్‌మెంట్ల కోసం స్థలాన్ని కౌలుకివ్వడం పచ్చదనం నిర్వహణకు కార్పోరేటు రంగాన్ని అనుమతించడం ద్వారా ఆదాయం పొందాలని హైదరాబాద్ పట్టణాభివృద్ధి సంస్థ ప్రతిపాదించింది.
ఉ. 9-10

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఫ్లై ఓవర్లు నిర్మించడం సమంజసమే అయినప్పటికి మెయిన్‌టెనెన్స్ విషయానికి వచ్చేసరికి ప్రత్యేకంగా విద్యుత్ ఛార్జీలు, అదే విధంగా అక్కడవుండే గ్రీనరీ మెయిన్‌టెనెన్స్ పేరు మీద ప్రశ్న వేసినప్పుడు దాదాపు ఏడాదికి రూ. 20 నుంచి 25 లక్షలు ఖర్చవుతున్నదని మంత్రిగారు జవాబులో చెప్పారు. ఆ మేరకు చూసుకున్నట్లయితే ఇప్పటి వరకు నగరంలో నిర్మితమైన ఫ్లై ఓవర్లను అంచనా వేసినట్లయితే మెయిన్‌టెనెన్స్ పేరు మీదనే కోట్లాది రూపాయలు వెచ్చించడం జరుగుతూ వున్నది. ఇప్పటి వరకు ఒకటి, రెండు ఫ్లై ఓవర్లు మినహాయిస్తే ఎక్కడ కూడా అడ్వటైజ్‌మెంట్స్‌కు కానీ మిగతా గ్రీనరీ మెయిన్‌టెనెన్స్ కోసం కానీ ఇవ్వకుండా ఆ విధంగా లక్షలాది రూపాయలు వెచ్చించడం అనేది ఎంతవరకు సమంజసం? వాస్తవంగా ఒకసారి ఫ్లై ఓవర్ నిర్మాణమైన తరువాత లోకల్ బాడీస్ పరిధిలోకి రావాలి. దానిని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం వున్నది. దానిని స్వాధీనం చేసుకోకపోవడానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఏమైనా ఉత్తర్వులు జారీ చేసిందా? హుడాకు మాత్రమే దానిని మెయిన్‌టైన్ చేసే అధికారం ప్రభుత్వం ఏమైనా ఇచ్చిందా? అదే గాకుండా ఈ రోజు హుడా వాళ్లు టెండర్స్ కాల్‌ఫర్ చేసినారో వాళ్లు కోట్ చేసిన రేట్లు సమంజసంగా లేవనే నెపంతో ఎవ్వరు కూడా అడ్వటైజ్‌మెంట్స్‌కు ముందుకు రాలేదనే విషయం ఈ రోజు తేటతెల్లమవుతున్నది. ఆ విధంగా గాకుండా ఒకటి, రెండు ఫ్లై ఓవర్స్‌కు ఈ రోజు వరకు గ్రీనరీ మెయిన్‌టెనెన్స్ కోసం ఇచ్చారో మిగతా వాటి కోసం కూడా ఆ విధంగా సమంజసంగా వుండే రేట్లు ఫిక్స్ చేసి ఇవ్వడానికి ప్రభుత్వం ఈ రోజు సిద్ధంగా వున్నదా, లేదా? ఇప్పటి వరకు ఎన్ని ఫ్లై ఓవర్స్ మీద అడ్వటైజ్‌మెంట్స్ కోసం కట్టడాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు? ఎంత మేరకు ఏడాదికి మీ యొక్క ఆదాయం దాని ద్వారా వస్తుందనేది మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ ఎస్.ఎండి. ఫరూఖ్:- మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు లక్ష్మణ్‌గారు ఎన్ని ఫ్లై ఓవర్ల మీద ఎంత ఆదాయం వస్తుందని అడిగారు. మొత్తం ఏడు ఫ్లై ఓవర్లు హైదరాబాద్‌లో నిర్మించడం జరిగింది. అందులో నారాయణగూడ, మాసబ్‌ట్యాంక్, మరియు

బషీర్‌బాగ్ ఫ్లై ఓవర్ల మీద అడ్వటైజ్‌మెంట్ కోసం కానీ, గ్రీనరీ కోసం కానీ మేము టెండర్లు కాల్‌ఫర్ చేయడం జరిగింది. టెండర్లు రింగ్ కావడం వలన మూడు సార్లు, నాలుగు సార్లు దానిని పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. మరల సాధ్యమైనంత త్వరలో టెండర్లు రీకాల్ చేసి ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. జంట నగరాలలో ఫ్లై ఓవర్స్ వున్నాయి కాబట్టి వాటిని హుడా వాళ్లు మెయిన్‌టైన్ చేస్తున్నారు. లోకల్ బాడీకు ఎన్నికలు జరిగాయి కాబట్టి వారు దానిని మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇవ్వాలనే ప్రతిపాదన చేశారా అని అడిగారు. అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్:- నారాయణగూడ ఫ్లై ఓవర్ ఆల్‌రడీ అడ్వటైజ్‌మెంట్ ఈ రోజు కొనసాగుతున్నది. ఇంకా వారి దృష్టికి రాలేదంటే అది విచారకరం . బషీర్‌బాగ్ నిర్మాణం అయిపోయి సంవత్సరం పైన అయింది. ఇప్పటి వరకు అక్కడ ఎలాంటి అడ్వటైజ్‌మెంట్స్ కోసం ప్రభుత్వం చొరవ తీసుకోలేదు. ప్రభుత్వం కోట్ చేసిన రేటు ఏ మాత్రం సమంజసంగా లేదని ఎవ్వరు ముందుకు రావడం లేదు. హుడా వెంటనే కార్పొరేషన్‌కు హాండోవర్ చేయవలసిన అవసరం వున్నది. పార్కులు కానీ, ప్లే గ్రౌండ్స్ కానీ లేదా ఇతరత్రా నగరాభివృద్ధి సంస్థలు ఏవీ కూడా ఆస్తులు తమ ఆధీనంలో పెట్టుకోవు. లోకల్ బాడీస్‌కు హాండోవర్ చేయవలసిన అవసరం వున్నది. ఇక్కడకు వచ్చేసరికి హుడా ఎందుకు మెయిన్‌టైన్ చేయవలసి వస్తుంది? కార్పొరేషన్‌కు ఎందుకు హాండోవర్ చేయడం లేదనేది మంత్రిగారు సూటిగా జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్:- అధ్యక్షా, ఈ ఏడు ఫ్లై ఓవర్లు కూడా 50 శాతం గవర్నమెంట్ కాంట్రిబ్యూషన్‌తోను, 50 శాతం హుడా కాంట్రిబ్యూషన్‌తోను కన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. కాబట్టి మెయిన్‌టెనెన్స్ హుడావారి దగ్గర వుంటేనే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఇంతవరకు ఎం.సి.హెచ్.కి ఇవ్వలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా బషీర్‌బాగ్ కానీ, నారాయణ్‌గూడ కానీ, మాసబ్‌ట్యాంక్ కానీ కాల్‌ఫార్ చేశాము. కాంట్రాక్టర్లు రింగ్ కావడం వలన మరల పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో దీనిని రీకాల్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి):- ఫ్లై ఓవర్లు నగర అవసరాలకు మించి కడుతున్నారనే మాట వాస్తవమేనా? ఇది నిజమైనప్పుడు అలాంటి ఫ్లై ఓవర్ల మెయిన్‌టెనెన్స్ కొరకు ఆదాయ మార్గాలను అన్వేషించడం ఎంతవరకు సమంజసం?

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి(అలంపూర్):- అధ్యక్షా, ఫ్లై ఓవర్స్ ఇప్పటి వరకు కట్టారో దాని డిజైన్‌లో కానీ, మిగతా లోపాలు కానీ వుండడం వలన ట్రాఫిక్ ఫ్రీ ఫ్లో అయ్యే బదులు కన్జెషన్ వున్నదని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. అధికారులను పంపించి డిజైన్ అంతా చూచి ఇక్కడ ఇంప్లిమెంట్ చేయవచ్చు అన్న అధికారులే సరిగ్గా దీనిని ఇంప్లిమెంట్ చేయలేదు. దాని వలన ట్రాఫిక్ కన్జెషన్ పెరిగింది కానీ ట్రాఫిక్ ఫ్రీ ఫ్లో కావడం లేదని చెబుతున్నారు. ఎందుకంటే గతంలో ఎన్నో కంట్రీస్ తిరిగారు. సింగపూర్ మిగతా ప్రాంతాలు తిరిగి ఇక్కడ ఆ ఫ్లై ఓవర్స్‌ను కట్టడం జరిగింది. ఛైనీస్ ఫ్లై ఓవర్స్ చాలా బాగా వున్నాయని చెప్పడం జరిగింది. అవి ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారు?

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్:- మేడమ్ స్పీకర్ ఫ్లై ఓవర్లు కట్టడం వలన ట్రాఫిక్ కన్జెషన్ చాలా తగ్గింది. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే ట్రాఫిక్ రద్దీ చాలా పెరిగిపోయింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఫ్లై ఓవర్స్ కట్టడం జరిగింది. అవి కూడా చాలడం లేదు. ఇంకా ఫ్లై ఓవర్లు కట్టాలని ప్రభుత్వం ఒక నిర్ణయం కూడా తీసుకోవడం జరుగుతున్నది. రవీంద్రనాథరెడ్డిగారు మాట్లాడుతూ ఫ్లై ఓవర్స్ చాలా చిన్నగా, విడ్త్ బాగా తక్కువగా వున్నదని, సబ్ స్టాండర్డ్‌గా కట్టారని, చైనీస్ ఫ్లై ఓవర్స్‌ను తీసుకురమ్మని సలహా ఇచ్చారు. వారి సలహాను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్:- ప్రశ్న నెం. 102 (3946) సభ్యుని అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

ఉ. 9-20

## మహిళలపై నేరాల రేటు

ప్రశ్న నెం. 103 (3897)

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు)- గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ఆంధ్ర ప్రదేశ్‌లో మహిళలపై నేరాల రేటు పెరిగిన మాట వాస్తవమేనా?
ఆ. అయితే, 2001 నవంబరు, డిసెంబరు, 2002 జనవరి మాసాలలో నమోదైన వరకట్న మరణాలు, ఆత్మహత్యలు, మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించి నమోదైన నేరాల సంఖ్య ఎంత?
ఇ. అయితే, అట్టి దురాచారాలను అరికట్టడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్)**

అ. అవునండీ. మహిళలపై 10 వివిధ రకాల నేరాలకు గాను 3 రకాల నేరాలు స్వల్పంగా పెరిగాయి.
ఆ. ఆ వివరాలు క్రింద తెలియజేయడమయినది.

| | నవంబరు-2001 | డిసెంబరు-2001 | జనవరి-2002 |
|---|---|---|---|
| వరకట్న మరణాలు | 30 | 35 | 32 |
| ఆత్మహత్యలు | 74 | 86 | 69 |
| లైంగిక వేధింపులు | 269 | 276 | 254 |

ఇ. నిందితులను అరెస్టు చేసి కేసులను ఛార్జ్ చేయడం ద్వారా వారిపై కఠిన చర్యలను తీసుక్తోవడం జరుగుతుంది.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, మహిళలపై అత్యాచారాలు ప్రభుత్వం ఎంత చెప్పినా పెరుగుతున్న సంఖ్యతోనే వారి పని తీరు అర్థం అవుతున్నది. ఈ రోజు మన రాష్ట్రంలో స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకుంటున్నామనే మాట మంత్రిగారు చెబుతున్నారు. "Stringent action is being taken against the accused by arresting and charging them", whereas on the other hand is it not a fact that almost 22000 cases are pending? మహిళా అత్యాచారాలకు సంబంధించిన కేసులు సుమారు 22,000 పెండింగ్‌లో వున్న మాట వాస్తవమేనా? ఈ విధంగా పెరుగుతున్న కేసుల సంఖ్య చూస్తూ వుంటే it calls for most stringent laws. దీనికి ఏదైనా చట్టాలలో ఇంకా మార్పులు తీసుకురావడాకి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేడమ్ స్పీకర్, పోలీసులు తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఇంపార్టెంట్ కేసులు చాలా వరకు తగ్గు ముఖం పడుతున్నాయి. హరాస్మెంట్స్, ఇంకా జనరల్గా ఇచ్చే కంప్లయింట్స్ విషయాలలో మాత్రం ఆ పర్టిక్యులర్ ఏరియాలలో వచ్చిన డౌరీ డెత్స్లో కానీ, ఆత్మహత్యలు కానీ ఒక సారి చూసినట్లయితే.....because there is a big statement... అందులో చాలా వరకు తగ్గు ముఖం పట్టాయి. గత రెండు సంవత్సరాల నుంచి స్పెషల్గా తీసుకుంటున్న ఎఫర్ట్స్ మూలంగా చాలా తగ్గు ముఖం పట్టాయని తెలియజేస్తున్నాను. అయితే కేసులకు సంబంధించినంతవరకు ఏడు మహిళా కోర్టులు వున్నాయి. అదే విధంగా ఫ్యామిలీ కోర్టులు కూడా వున్నాయి. వీటి పైన త్వరగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవడం జరుగుతూ వున్నది. ప్రస్తుతం చాలా వరకు చట్టాలు వున్నాయి. ఆ చట్టాల ద్వారా వీటన్నిటని కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

డా. గోగినేని ఉమ:- అధ్యక్షా, మహిళల మీద అత్యాచారాలు రోజు, రోజుకు పెరిగిపోతున్నాయి. ఈనాడు మహిళ పోలీసు స్టేషన్కు వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేయడానికి అవకాశం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. అందుచేత ప్రతి పోలీసు స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం వద్ద వున్నదా? ఇప్పుడు రాష్ట్రంలో మహిళా పోలీసు స్టేషన్ల సంఖ్య చాలా తక్కువగా వున్నందున వాటిని కూడా పెంచవలసిన అవసరం వున్నది. ఎందుకంటే నమోదవుతున్న కేసుల సంఖ్య చాలా తక్కువ. వీటి మీద తీసుకున్న చర్యల విషయంలో చాలా జాప్యం జరుగుతున్నది కాబట్టి ప్రభుత్వ పరంగా అవకాశాలు కల్పిస్తున్నారా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, మహిళల డౌరీ హరాస్మెంట్కు సంబంధించి మహిళా పోలీసు ఆఫీసర్లే ఎంత నిర్లిప్తంగా మాట్లాడుతున్నారంటే వాళ్ల భర్తలు ఒప్పుకోవడం లేదు. భర్తలు ఒప్పుకోకపోతే భార్య ఆ ఇంటిలో సంసారం చేయడం చాలా కష్టం గదా, ఏదో ఒక విధంగా సెటిల్ చేసుకోవడం మంచిదనే పద్ధతిలో పోలీసులే స్వయంగా నాతో మాట్లాడడం జరిగింది. చట్టాన్ని గౌరవించే అట్మాస్ఫియర్ లేకపోతే వాళ్లు ఎన్ని చేసినా లాభం లేకుండా వున్నది. చట్టం మేరకు మహిళలకు వున్న కనీస హక్కులను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. అలాంటి అట్మాస్ఫియర్ను డెవలప్ చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. డా. ఉమగారు మహిళా పోలీసులను ప్రతి స్టేషన్లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. మహిళా పోలీసులపై కూడా సంబంధించిన పోలీసులే అత్యాచారాలకు పాల్పడుతున్నారు కాబట్టి మొత్తం మీద అన్యాయాలు జరిగిన చోట, అత్యాచారాలు జరిగిన చోట చాలా స్ట్రింజెంట్ మెజర్స్ తీసుకుంటున్నామనే ఫీలింగ్స్ తీసుకురావలసిన అవసరం వున్నదని, దాని గురించి ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి :- అధ్యక్షా, లైంగిక వేధింపులు నవంబర్ నెలలో 269, డిసెంబర్ నెలలో 276, జనవరి నెలలో 254 అని మంత్రిగారు సమాధానంలో ఇచ్చారు. దీనిల్లో పెద్దగా తేడా లేదు. కారణం తగినంతగా కఠినమైన చర్య లేనందువల్ల తగ్గినట్లు కనిపించలేదు. ఈ రోజు మాకు ఆందోళ కలిగించే విషయం ముఖ్యంగా బాలికల మీద అత్యాగారాలు జరుగుతున్నాయి. ఏదో రకంగా చిన్న పిల్లలు కూడా అత్యాచారాలకు గురవుతున్నారు. అలాంటి కార్యక్రమాలకు పాల్పడిన వారి మీద తీసుకునే చర్య ఎలా వుండాలంటే భవిష్యత్తులో ఇలాంటి తప్పులు చేయాలంటే గతంలోని శిక్ష గుర్తుకు వచ్చే విధంగా చట్టాలలో మార్పులు తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను. నిజామాబాద్ జిల్లాలో ఒక బాలిక మీద అరగంటలో రెండుసార్లు అత్యాచారం జరిగిందనే విషయం ఈరోజు పేపర్లో చూసాము. ఇది చాలా బాధాకరమైన విషయంగా తెలియజేస్తున్నాను. అందుచేతి ప్రతి నియోజక వర్గంల్లో ఒక మహిళా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్):- అధ్యక్షా, మహిళలపైన రోజు రోజుకు అత్యాచారాలు, వేధింపులు పెరిగిపోతున్నాయి. వేధింపులకు గురైన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు చేసుకునే విధంగా వేధించిన వారి

పైన ఎలాంటి కఠినమైన శిక్షలు విధించకపోవడం వలన ఇవి రోజు, రోజుకు పెరిగిపోతున్నాయి కాబట్టి వేధింపులకు గురి చేసిన వారిని శిక్షించే విధంగా చట్టాలలో ఏమైనా మార్పులు తెస్తున్నారా?

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మహిళల పైన జరిగే అత్యాచారాల మీద మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఒకసారి పరిశీలిస్తే అత్యాచారాలేమో 'నిత్య కళ్యాణం పచ్చ తోరణం ' లాగా వున్నది. యు.పి.సి. కేంద్రాలలోను, హైదరాబాద్‌కు సంబంధించి ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ సరౌండింగ్స్‌లోను పోలీసులు ఎప్పుడైనా గమనించారా? గమనించి వుంటే ఎన్ని కేంద్రాలలో గమనించారు? వాటిని ప్రివెంట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? పై పోలీసు అధికారులే ఒకటికి రెండు విధాలుగా మాట్లాడుతూ వుంటే ఇక క్రింది పోలీసు అధికారులు ఆత్మహత్యలు, హత్యల విషయంలో ఏమి మాట్లాడుతారు? ఫోరెన్సిక్‌కు సంబంధించిన కంట్రోలింగ్ డాక్టర్స్ పరిధిలో లేకుండా పోలీసుల పరిధిలోవుండడం వలన టాంపరింగ్ అవుతుందనేది అందరు అంటున్న మాట వాస్తవమా, కాదా? హత్యలను ఆత్మహత్యలని, ఆత్మహత్యలను, హత్యలని అంటున్నారు. దీనికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా, లేదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఇప్పుడు మాట్లాడిన గౌరవ సభ్యులు మహిళా పోలీసు స్టేషన్స్ గురించి అడిగారు. ప్రత్యేకించి మహిళలకే ఈ రోజు రాష్ట్రంలో 27 పోలీసు స్టేషన్స్ వున్నాయి. ఒక్క వరంగల్‌లో తప్ప ఇంచుమించు మిగతా అన్ని జిల్లాల్లో వున్నాయి. మిగతా టౌన్స్‌లో కూడా వీటిని పెట్టాలని అనుకుంటున్నాము. అదే విదంగా మహిళా పోలీసుల సంఖ్య 1250 మాత్రమే రాష్ట్రంలో వున్నది. ఆ సంఖ్యను పెంచడానికి వచ్చే రిక్రూట్‌మెంట్‌లో చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఇప్పుడున్న కేసుల విషయంలో యాక్ట్ గురించి మరీ ముఖ్యంగా డా. ఉమ అదే విధంగా శోభా నాగిరెడ్డిగారు, రాజశేఖరరెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు కూడా మాట్లాడారు. ఇప్పుడున్న యాక్ట్ మనకు వివిధ క్రైమ్‌లలో సుప్రీం కోర్టు డైరక్షన్స్ ఇవన్నీ పగడ్బందీగా చాలా వరకు వున్నాయి. అయినా అవసరం అనుకుంటే యాక్ట్‌లో ఇంకా ఏదైనా మార్పు చేయాలన్న అది కూడా పరిశీలిస్తాము. అయితే చాలా వరకు వేరియస్ రీజన్స్ కూడా దీనికి యాడ్ అవుతున్నాయి. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ బాగా దెబ్బతినిపోవడం, అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా ఉమ్మడి కుంటుంబాలలో చాలా వరకు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యే పరిస్థితి ఇంతకు ముందు వుండేది. ఇప్పుడు ప్రతి చిన్న దానికి కూడా ఇమీడియట్‌గా పోలీసు స్టేషన్‌కు రావడం జరుగుతున్నది. ముఖ్యంగా పోలీసులే దీనిని డీల్ చేయడం కంటే కౌన్సిలింగ్ సెంటర్స్ పెడితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని రెవిన్యూ డివిజన్స్‌లో కౌన్సిలింగ్ సెంటర్స్ ఎన్.జి.ఓ.లతో పెడితే డైరెక్ట్‌గా ఇమీడియట్‌గా ముందు అక్కడనే పరిష్కారం అవుతాయి కానీ పోలీసు స్టేషన్‌కు రావడం, పోలీసులు కేసు బుక్ చేయడంతో రకరకాలైన కంప్లెయింట్స్ వస్తున్నాయి. ఇంతకు ముందు డా. రాజశేఖరరెడ్డిగారు చెప్పినది నేను కాదని అనను. ఇలాంటివి వస్తూ వుంటాయి. ముందు కౌన్సిలింగ్ సెంటర్స్ వుంటే కౌన్సిలింగ్ సెంటర్స్‌లో చాలా వరకు పరిష్కారం అయ్యే అవకాశం వుంటుంది. విశాఖపట్టణంలోని కౌన్సిలింగ్ సెంటర్‌లో ఒక ప్రొఫెసర్, ఒక అమ్మాయి వాళ్లందరు కూర్చుని సమస్యలు విని పరిష్కారం చేస్తున్నారు. వచ్చిన వాళ్లలో చాలా కుంటుంబాలు మొదట్లో విడిపోతామనకున్న వాళ్లు కూడా మరల కలిసి వుంటున్నారు. మధ్య, మధ్యలో వస్తూ వుంటారు. మనం కూడా ఎప్పుడైనా ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు పలకరిస్తూ వుంటాము. ఆ విధంగా కౌన్సిలింగ్ సెంటర్స్‌లో చాలా కేసులను విజయవంతంగా చేయగలుగుతున్నారు. ఈ విధంగా అన్ని రెవిన్యూ డివిజన్స్‌లో కౌన్సిలింగ్ సెంటర్స్ పెట్టినట్లయితే చాలా వరకు కేసులు పరిష్కారం అవుతాయి. వాళ్లకు ఇంటరెస్ట్ వుంటుంది. ఇటు పోలీసులకు కూడా భయం వుంటుంది. ఇమీడియట్‌గా కౌన్సిలింగ్ సెంటర్ నుంచి వాళ్లు రెఫర్ చేస్తూ వుంటారు. ఇమీడియట్‌గా వాళ్లు కేసు రిజిస్ట్రేషన్ చేయడం, ఏమి జరుగుతూ వున్నదనేది కూడా కొంత వాచ్ వుంటుంది. ఈ విధంగా కౌన్సిలింగ్ సెంటర్స్‌లో క్రూషియల్ రోల్స్ ప్లే చేయడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా కౌన్సిలింగ్ సెంటర్స్ అన్ని రెవిన్యూ డివిజన్స్‌లో పెట్టమని మేము మొన్న జరిగిన రివ్యూ మీటింగ్‌లో చెప్పాము. ఎరుకంటే గ్రాడ్యువల్‌గా ఒక్కొక్క పోలీసు స్టెషన్ లిమిట్స్‌లో పోలీసు స్టేషన్ ప్రెమిసెస్‌లో గాకుండా ఇంకో ప్రదేశంలో పెట్టినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని అనుకుంటున్నాము. ఆ విధంగా పెట్టాలని అనుకోవడం జయగుతున్నది. ఇది మొత్తం ఓవరాల్‌గా ట్రెండ్

అనేది మాత్రమే. ఎందుకంటే ఇప్పుడు చాలా మందిలో ఇంతకు ముందులాగా గాకుండా వివిధ రకాలైన యాక్టివిటీస్ పెరిగిపోయాయి. చాలా మంది మహిళలు బైటకు వస్తున్నారు. దానితో మనకు ఈ సమస్యలతో బాటు సమాజంలో వున్న ఇతర సమస్యలు యాడ్ అవుతున్నాయి కనుక దానిపైన ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి అకుంటున్నాము. తప్పనిసరిగా యాక్ట్‌కు సంబంధించి ప్రస్తుతం వున్న యాక్ట్ సరిపోతుందా లేక ఇంకా దానిలో ఏమైనా కొన్ని మార్పులు, చేర్పులు తీసుకురావలసిన అవసరం వున్నదా అనేది తప్పనిసరిగా పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, పోలీసు కంట్రోల్ వుండడం వల్ల కేసులు టాంపరవుతున్నాయి.

(జవాబు లేదు.)

మేడమ్ స్పీకర్:- మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తారు. ఇప్పుడు గం.9-30 అయిపోయింది. కూర్చోండి.

**ఉ 9 . 30**

## జిల్లాలలో ఎలక్ట్రికల్ స్టోర్లను ఏర్పాటు చేయుట

ప్రశ్న నెం . 104 ( 4203 )

శ్రీ జి అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) -గౌరవనీయులైన ఇంధనశామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పనులను చేపట్టడానికి అత్యవసరమైన విద్యుత్ పరికరాలను సరఫరా చేసేందుకు ఎలక్ట్రికల్ స్టోర్సు ఉన్న జిల్లాలు ఎన్ని ?
ఆ. అట్టి స్టోర్సు లేని జిల్లాల్లో ఎలక్ట్రికల్ స్టోర్సును ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర విద్యుత్ మండలి ఏవైనా చర్యలను తీసుకుంటున్నదా ?

**శ్రీ కె సుబ్బారాయుడు :-**

అ. శ్రీ కాకుళం జిల్లా మినహా ఎలక్ట్రికల్ పరికరాలను సరఫరా చేయడానికి అన్ని ఇతర జిల్లాలలో ఎలక్ట్రికల్ స్టోర్సు ఉన్నాయి .
ఆ. శ్రీకాకుళం జిల్లాలో ఎలక్ట్రికల్ స్టోర్సును ప్రారంభించవలసిందిగా 18 . 02 . 2002న ఎ పి ట్రాన్స్‌కోకు ఆదేశాలను జారీచేయడం జరిగింది .

శ్రీ జి అప్పల సూర్యనారాయణ : అధ్యక్షా, మినిస్టరుగారు చాలా పాజిటివ్‌గా ఆన్సర్ చేశారు . ఇష్యూ సెటిల్ చేశారు . అందుకు వారిని కంగ్రాచులేట్ చేస్తున్నాను . 18 . 02 . 2002న ఇనస్ట్రక్షన్స్ ఇచ్చానని అన్నారు . ఎప్పుడు ఓపెనింగ్ చేస్తారు ? ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారు ?

శ్రీ కె సుబ్బారాయుడు : దీనిని ఓపెన్ చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చాము . చేస్తున్నారు .

## మెడికల్ బిల్లుల పరిశీలన

ప్రశ్న నెం.**105 ( 4369)**

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, will the Minister for Medical and health be pleased to state :

a) Whether it is a fact that the Government have issued orders authorising Civil Surgeon of Secretariat Dispensary to scrutinise / certification of medical bills for reimbursement upto Rs.10,000/- without referring to Director of Medcal Education vide G.O.MsNo. 471, Health, Medical Family Welfare Department, dated 19-12-2001;
b) if so, whether it is also a fact that the employees of Legislature including MLAs and Ex- MLAs are denied of the same facility on par with the Secretariat employees ;
c) if so, whether the civil surgeons of MLAs Quarters Dispensaries ( New and Old) may also be authorised to scrutinize / certification upto Rs.10,000/- without any dispariy
d) whether the Government consider to extend such benefis to all State Government employees inservice and retired by authorising the District Medical Officer of the rank of civil surgeon without insisting scrutiny / certification by Director of Medical Education upto Rs.10,000/, and
e) if so, when ?

**Dr. SRI N. JANARDHANA REDDY :**

Madam Speaker, my answers to the questions :

a) Yes Sir
b) This facility is restricted to the employees of Secretariat which includes the employees of he Legislature Department.
c) No such proposals have been received by the Government.
d) No Sir.
e) Does not arise.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, first of all, when the G.O. Ms No.471 was issued on 19-12-01, the employees of Legislature Department were not included in that. Even I had a copy of the said G.O. which was issued initially, wherein the employees of Legislature Department were not included.

Secondly Madam, the G.O. gives an impression that only bills pertaining to Allopathic Treatment are eligible to get reimbursement. If that is the case, what about bills pertaining to Unani, Auyurvedic and Homeopathic treatments. I want to know from the Hon'ble Minister with regard to this point.

Thirdly Madam Speaker, what about the MLAs and Ex-MLAs. I request there should not any discrimination. We got dispensaries in both the New and Old MLAs Quarters and several other Government Hospitals in Hyderabad and Secunderabad cities and they should also be included in the list.

Moreover, for the benefit of employees, who are working in various districts, district hospials should also be included, so that such of the employees would also get the facility extended by the Government.

డా ఎన్ జనార్థన రెడ్డి ః అధ్యక్షా, ఇది ఎన్‌జివోలతో ఈ కో ఆర్డినేషన్ కమిటీ, సబ్‌కమిటీ కూర్చున్నప్పుడు వారు ఒక ఒప్పందానికి వచ్చి రు 10 వేల లోపు వచ్చే బిల్స్ సెక్రటేరియట్ ఎంప్లాయిస్‌కు సివిల్ సర్జన్ స్క్రూటినీ ఉంటే సరిపోతుందని చెప్పారు . దానికి అంగీకరించి జివో ఇస్యూ చేశాము . అందులో లెజిస్లేచర్ సెక్రటేరియట్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేశాము . If need be, we will also give a clarification on this point. The above facility was exteded to all types of medicines, including Allopathic, Unani, Auyurvedic and Homeopathy. With regard last point put forward by the Hon'ble Member, I am to say it is not possible to extend the facility to employees working in various districts.

## జూరాల ప్రాజెక్టు విద్యుదుత్పాదన కేంద్రాల ప్రయివేటీకరణ

ప్రశ్న నెం . **106 ( 4053 )**

సర్వశ్రీ జి చిన్నారెడ్డి(వనపర్తి) , కె . వెంకట రెడ్డి(నల్గొండ), యూనిస్ సుల్తాన్(ఖమ్మం), గురునాధ రావు(కొడంగల్), జె కృష్ణారెడ్డి (కొల్లాపూర్)– గౌరవనీయులైన ఇంధనం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ ప్రధాన కాలువలపై ఎలక్ట్రిసిటీ జనరేషన్ కేంద్రాలను స్థాపించుటకు ప్రయివేటు పార్టీలను అనుమతించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ?

ఆ. అయితే, కుడి, ఎడమ కాలువల రెండింటిపై ఎన్ని మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు ?

ఇ. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం ఎంత ?

ఈ. ఈ విషయంలో ప్రభుత్వం ఏదైనా టెండర్లను కోరిందా ?

శ్రీ కె సుబ్బారాయుడుః-

అ. అవునండీ .

ఆ. మరియు ఇ . కుడి,ఎడమ ప్రధనకాలువల రెండింటిపై రు 40 . 65 కోట్ల అంచనావ్యయంతో 9.8 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ఉద్దేశించడమయింది .

ఈ. లేదండీ, చిన్నతరహా జల విద్యుత్ ప్లాంట్ల కేటాయింపునకు సంబంధించిన కార్య విధానాన్ని అనుసరించి, డెవలపర్స్ స్వయంగా స్థలాలను గుర్తించి, దర్ఖాస్తులను చేపట్టినపుడు ముందు వచ్చినవారికి ముందుగా అనే ప్రాతిపదికపై ప్రాజెక్టులను కేటాయించడమవుతుంది .

డా జి చిన్నా రెడ్డి ః అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండే జూరాల ప్రాజెక్టు రెండు కెనాల్స్‌పై విద్యుదుత్పాదనకు గతంలో బాగా ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది . ప్రైవేటురంగం నుండి విద్యుదుత్పాదన చేయడానికి ప్రతిపాదన ఉందని గౌరవ మంత్రివర్యులు తెలియజేయడం జరిగింది . ఎడమకాలుపై ఎంత, కుడి కాలువపై ఎంత ఎంవి విద్యుదుత్పాదన చేయాలని నిర్ణయించారు ? ఎడమకాలువ నందిమళ్ల గ్రామం దగ్గర నుండి ప్రాజెక్టు 2 . 23 కిలోమీటర్ల దగ్గరలో సైట్ ఐడెంటిఫై చేసిన విషయం వాస్తవమా ? కుడికాలువ కు 2 . 05 దూరంలో ఉన్న రేవులపల్లి వద్ద కూడా స్థలం ఐడెంటిఫై చేసినవిషయం వాస్తవమా ? గతంలో ఈ ప్రాజెక్టు శాంక్షన్ చేయడానికి ఎలక్ట్రిసిటి బోర్డు నుండి అధికారులను తీసివేసి నెట్‌క్యాప్‌ను నోడల్ ఏజెన్సీగా చేసిన విషయం వాస్తవమా ? కుడిఎడమ కాలువలపై గతంలో ఎస్‌ఇ, ప్రియదర్శిని ప్రాజెక్టు సర్కిల్ నెం II నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇచ్చిన విషయం కూడా వాస్తవమా ? దానిపై నెట్‌క్యాప్ శాంక్షన్ చేసిన విషయం వాస్తవమా ? నెట్‌క్యాప్ చేసిన శాంక్షన్ ఆధారంగా ఇరెడా రు 10 కోట్లు లోన్ శాంక్షన్ చేసిన విషయం వాస్తవమా ? శాంక్షన్ చేసిన తరువాత ప్రాజెక్టు ప్రారంభించడానికి ప్రభుత్వ అనుమతి రాకపోవడం వలన ఇరెడా తదుపరి 5 సార్లు రిమైండర్లు ఇచ్చి 10 . 4 . 2001 న ఇచ్చిన లోన్‌ను క్యాన్సిల్ చేసిన విషయం కూడా వాస్తవమేనా ? ప్రస్తుతం విద్యుత్ అవసరాలు పెరుగుతున్నాయి . మా మహబూబ్‌నగర్ కరువుపీడిత ప్రాంతం . బోరుబావుల పై ఆధారపడిన జిల్లా, లో వోల్టేజి సమస్య సివియర్‌గా ఉందని బాధపడుతున్న పరిస్థితిలో, హైడల్ ద్వారా కేవలం యూనిట్‌కు రు 1 కంటే విద్యుదుత్పాదనకు ఎక్కువ కాదు . ఒకవేళ మనం తీసుకున్న లోన్లు తీర్చగలిగితే . ఇలాంటి సందర్భంలో అవకాశం ఉన్నచోట ఎందుకు మంజూరు ఇవ్వడంలేదు అనే విషయం తమద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను . దీనిపై ప్రభుత్వపాలసీ చెప్పాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను .

శ్రీ కె సుబ్బారాయుడు ః అధ్యక్షా, గౌరవసభ్యులు కోరినట్లుగా 2 . 5 ఎంవి సామర్థ్యం కల లెఫ్ట్‌బ్యాంకు కెనాల్‌కు రు 12 . 27 కోట్లతో, లెఫ్ట్‌బ్యాంకు రెగ్యులేటర్‌కు రు . 14 . 20 కోట్లతో 2/3 వద్ద 4 . 30 ఎంవి సామర్థ్యం కల ప్రాజెక్టుకు అంచనా వేయడం జరిగింది . అదేవిధంగా కుడికాలువ రెగ్యులేటర్ 1 . 30 ఎంవి కి రు 7 . 13 కోట్లు, రెగ్యులేటర్‌కు 2వ కిలోమీటరు వద్ద 1 . 70 ఎంవి కిగాను రు 7 . 05 కోట్లు అంచనా వేయడం జరిగింది .

ఉ.9.40

ఇందులో రెండు ప్రాజక్టలను డవలపర్స్‌కు ఇవ్వడానికి 'నెడ్‌క్యాప్' వారు పర్మిషన్ కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ నుంచి ఒక అభ్యంతరం రావడం మూలంగా దానిని తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది. తిరిగి ఎప్పుడైతే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు వాటికి పర్మిషన్ ఇవ్వమని నెడ్‌క్యాప్‌కు తెలియపరుస్తారో తక్షణమే పర్మిషన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలియజేస్తున్నాను. ఈ విధంగా టోటల్‌గా ఎక్కడ అవకాశం వున్నా ......

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎక్కడ వుందండీ? వేరే రాష్ట్రమా, లేక వేరే దేశమా?

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారు అడుగుతున్నారు, మనం గత అసెంబ్లీలో కూడా చూసాము. గతంలో కూడా ఈ ప్రాజక్ట్స్ మీద రైతుల నుంచి అభ్యంతరాలు వచ్చాయి. వాటిని నిర్దిష్టంగా పరిశీలన చేసి రైతులకు ఇబ్బంది లేకుండా పవర్ జనరేషన్ చేయడానికి అవకాశం వుండే విధంగా టెక్నికల్‌గా అన్నిటినీ ఆలోచన చేసి, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారిని మనకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఈ ప్రాజక్ట్‌లకు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు కొద్దిపాటి అనుమానాలు వ్యక్తం చేయడంవల్ల, ఆ డిపార్ట్‌మెంట్‌కు పంపించి త్వరగా నివేదిక ఇవ్వమని చెప్పాము. వారి దగ్గర నుంచి వీలైనంత త్వరగా నివేదికను తెప్పించి వెంటనే అనుమతి ఇవ్వడానికి అన్ని రకాలుగా ఏర్పాటు చెస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో కొంతమంది అబ్జెక్ట్ చేయడంవల్ల ఇవి ఆగిపోయాయని చెప్పడం జరిగింది. దాదాపుగా 3 సంవత్సరాలైంది దీనికి మంజూరు ఇచ్చి. ఇదేమంటే, ఎస్.ఇ.గారు మంజూరు ఇచ్చారని సి.ఇ.గారు అడ్డం పడుతున్నారు. కేవలం 'ఇగో' ప్రాబ్లమ్ తప్ప మరొకటి కాదు. ఆ రోజు సి.ఇ. ఇన్‌ఛార్జ్‌గా వున్న ఎస్.ఇ.గారు పర్మిషన్ ఇచ్చారు. ఆ తరువాత వచ్చిన సి.ఇ., నన్ను కాదని ఎస్.ఇ. ఎందుకు పర్మిషన్ ఇచ్చారని దీనిని ఆపారు.

ఈ జూరాల ప్రాజక్ట్ అప్లయ్ చేసుకుని అనుమతి కూడా తెచ్చుకోవడం జరిగింది. రైట్ కైనాల్ పైన, గద్వాల్ కెనాల్ పైన పవర్ ప్రాజక్ట్‌లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తెచ్చుకోవడం జరిగింది. నేను అనుకోవడం ఏమిటంటే, 1999 ఎన్నికల కంటె ముందు ఇవి వచ్చాయి కాబట్టి, అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పర్మిషన్ ఇచ్చిన వాటిని ఆనర్ చేయకూడదనే ఆలోచనలో ప్రభుత్వం వున్నట్లుగా కనపడుతోంది. అటువంటి ఆలోచన లేకుండా విద్యుదుత్పత్తి చేయాలనే సదుద్దేశ్యంతో ముందుకు వెళితే బాగుంటుంది.

చైనా లాంటి దేశంలో 1.75 లక్షల మె.వా. విద్యుదుత్పత్తిని మినీ హైడల్ ప్రాజక్ట్‌ల ద్వారా చేస్తున్నారు. యూనిట్ కాస్ట్ రు.1.00 కంటె తక్కువ పడుతుంది. కాబట్టి లో ఓల్టేజ్ లేకుండా విద్యుదుత్పత్తిని చేయవచ్చు. కాబట్టి మన రాష్ట్రంలో కూడా మినీ హైడల్ ప్రాజక్ట్‌లను ఎంకరేజ్ చేయాలి. లెఫ్ట్ కెనాల్‌లో 40 క్యూసెక్స్ నీరు పారుతోంది. కెనాల్‌ను ఆ విధంగా డిజైన్ చేసారు. మనం మినీ హైడల్ ప్రాజక్ట్‌లకు పర్మిషన్ ఇస్తే, 80 క్యూసెక్కుల నీరు పారే విధంగా చేయాలి, ఆ విధంగా చేయడానికి అవకాశం వుంది. అందుచేత 80 క్యూసెక్కుల నీరు పారే విధంగా ప్రభుత్వం పర్మిషన్ ఇస్తుందా అనేది మంత్రిగారు చెప్పాలి.

అదే విధంగా కుడి కాలువకు కూడా ఈ రోజు కేవలం 20 క్యూసెక్కుల నీరు పారే అవకాశం వుంది. హైడల్ ప్రాజక్ట్‌లకు అవకాశం ఇస్తే, అది 40 క్యూసెక్కుల నీరు పారే విధంగా ప్రయత్నాలు చేయవలసి వుంది. అది ప్రభుత్వం చేస్తుందా? లేకపోతే వేరే వారికెవరికైనా ఇస్తుందా అనేది చెప్పాలి.

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, మొత్తం మన రాష్ట్రంలో ఈ మినీ హైడల్ పవర్ ప్రాజక్ట్‌ల ద్వారా 500 మె.వా. విద్యుత్‌ను జనరేట్ చేసుకోడానికి అవకాశం వుంది. ఇప్పటి వరకు మనం 69 మె.వా. పవర్‌ను ఆల్‌రెడీ జనరేట్ చేస్తున్నాము. 30 మె.వా. వరకు త్వరలోనే పవర్‌ను జనరేట్ చేసే పరిస్థితులలో వున్నాము. రైట్, లెఫ్ట్ బ్యాంక్‌లు కలుపుకుని ఇంకా 390 మె.వా. వరకు ఈ ప్రాజక్ట్‌లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశాలు వున్నాయి. ఈ రోజున 113 ప్రాజక్ట్‌లకు సంబంధించి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారికి నెడ్‌కాప్ నుంచి పంపించడం జరిగింది. గతంలో గుంటూరు వంటి జిల్లాలలో రైతుల నుంచి కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

ఈ ప్రాజక్టుల మూలంగా రైతులకు నీటి సరఫరాకు కొన్ని ఇబ్బందులు వస్తాయి, లోపాలు ఏర్పడతాయని చెప్పిన మూలంగా, టెక్నికాలిటీస్ విషయంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారిని స్పెసిఫికేషన్స్‌ను కరెక్ట్‌గా ఇవ్వమని, ప్రాజక్ట్ స్టార్ట్ చేసిన తరువాత మళ్లీ రైతులకు ఇరిగేషన్‌కు ఇబ్బంది లేకుండా వుండాలనే మంచి ఆలోచనతో ఆ విధంగా చేస్తున్నాము. అంతే కాని, వేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం అనే వ్యత్యాసం లేదు. ఆర్డర్ ఇచ్చింది 1999లో. అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వమే వుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు మన డా.కోడెల శివప్రసాద్ గారు కూడా నాగార్జునసాగర్ కెనాల్‌కు సంబంధించి కొన్ని అబ్జెక్షన్స్ రెయిజ్ చేయడం జరిగింది. కొన్ని చోట్ల రైతులకు కష్టాలు వచ్చిన పరిస్థితులు ఏర్పడ్డాయి, లేదని కాదు. లాస్ట్ 3 ఇయర్స్ నుంచి టోటల్‌గా ప్రోగ్రామ్‌ను ప్రక్కన పెట్టడం తప్పే. రైతులకు ఏ విధంగా ఇబ్బంది లేకుండా ఇరిగేషన్‌కు సంబంధించిన సమస్యలు రాకుండా వుండేటట్లుగా, అన్ని రకాలుగా ప్రికాషన్స్ తీసుకుని ప్రోగ్రామ్‌ను ఆపకుండా చూసుకోవలసిన అవసరం వుంది. 3 సంవత్సరాల నుండి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు ఫైల్స్‌ను ప్రక్కన పెట్టుకుని కూర్చున్నారు, ఏదీ కూడా కదలడం లేదు, నాకు తెలుసు. Some sort of policy has to be evolved. మంత్రిగారు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారి దగ్గర వుందని అంటున్నారు, అదేదో వేరే చోట వున్నట్లు. అట్లా కాకుండా, see that the programme continues with proper safeguards.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ప్రభుత్వ పరంగా హైడల్ ప్రాజక్టులను గురించి డిసైడ్ చేయడటనికి ఒక హై లెవెల్ కమిటీని కొందరు మినిస్టర్స్‌తో ప్రభుత్వం కాన్స్టిట్యూట్ చేసింది. ప్రభుత్వ పాలసీని తరలోనే డిసైడ్ చేయబోతున్నాము. ఇక రెండోది, రైతుల దగ్గర నుంచి చాలా వ్యతిరేకత వచ్చింది. కెనాల్స్ మీద హైడల్ ప్రాజక్టులు పెట్టడం వల్ల కెనాల్స్ మెయిన్టెనెన్స్ విషయంలో కాని, వాటర్ ఫ్లో విషయంలో కాని ఇబ్బందులు వున్నాయని రైతుల నుంచి వ్యతిరేకత వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకుని, వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లుగాను, ప్రోగ్రామ్‌ను ఆపకుండా పాలసీని డిసైడ్ చేస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వం పాలసీని డిసైడ్ చేసి అసెంబ్లీ ముందు పెడతాము.

## కదిరి నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలంలో గల జిల్లేడు బండవాగుపై చిన్నతరహా నీటిపారుదల ప్రాజెక్టు నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.106-ఎడ(4545-ఆర్)

సర్వశ్రీ ఎం.ఎస్.పార్థ సారథి(కదిరి), కె.హరిబాబు(విశాఖపట్నం-1), టి.వెంకట రమణా రెడ్డి(మెట్‌పల్లి), అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం) - గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. కదిరి నియోజక వర్గం, ముడిగుబ్బ (మండలం) లోని జిల్లేడుబండ వాగుపై ఒక చిన్న తరహా సాగునీటిప్రాజక్ట్‌ను నిర్మించినట్లయితే 3000 ఎకరాల భూమి సాగుబడి క్రిందకు వస్తుందన్న విషయం వాస్తవమేనా?
ఆ. సదరు ప్రాజక్ట్‌ను నిర్మించినట్లయితే, ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలలో భూగర్భ జలాల మట్టాలు పెరగగలవని ఫ్లోరైడ్ నుండి ప్రజలను రక్షించవచ్చున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ.అయితే, ఆ ప్రాజక్ట్‌ను ఎప్పుడు ప్రారంభించి పూర్తి చేస్తారు?

**చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కె.ఇ.ప్రభాకర్)**

అ. అవునండి
ఆ. అవునండి
ఇ.ఈ పథకాన్ని ఆర్.ఐ.డి.ఎఫ్. కార్యక్రమం క్రింద నాబార్డు సహాయం కోసం పంపాలని ప్రతిపాదించడమైంది.

శ్రీ ఎం.ఎస్. పార్థసారధి : అధ్యక్షా, రాయలసీమ ప్రాంతం, అందులోనూ అనంతపురం జిల్లా, ప్రత్యేకించి అందులోనూ కదిరి నియోజకవర్గం ఎగువన వున్న కారణంగా అక్కడ పడ్డ వర్షపు నీరు తప్ప ఎటువంటి నదులు, ఎటువంటి ప్రాజక్టులూ వచ్చే అవకాశాలు లేవు. ఈ రోజు ఆర్.ఐ.డి.ఎఫ్.లో టేకప్ చేస్తామని మంత్రిగారు అంటున్నారు, అది సంతోషకరమైన వార్త. కాని ఈ జిల్లేడుబండ వాగు యొక్క సర్వే 1961-64 లోనే పూర్తయింది. అంతే కాకుండా 1976లో ఐ.ఎన్.డి.పి. మైనర్ చీఫ్ ఇంజనీర్ వారు 21-8-76నాడు మెమో నెం. 65787 ద్వారా ప్రతిపాదనలు తయారు చేయమని పంపించారు. అయితే అది 1976 నుంచి ఈ రోజు వరకు పూర్తి నిర్లక్ష్యానికి గురైంది. దీని కారణంగా నేరుగా 2500 ఎకరాల భూమి సాగులోకి వస్తుంది.

గోపాలపురం, సంకేపల్లి, గుంజేపల్లి, జొన్నల కొత్తపల్లి, రాళ్ల అనంతపురం, ఉప్పలపాడు, ముక్తాపురం ప్రాంతాలలో 4 చెరువులకు అదనంగా నీరు అందించడం ద్వారా దాదాపుగా 500 ఎకరాలు ఇరిగేషన్‌లోకి వస్తాయి. ఆ విధంగా అది మంచి ప్రాజక్ట్. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఈ వాగు యొక్క ఉధృతికి ఇద్దరు ముగ్గురు వరదల్లో కొట్టుకుపోవడం కూడా జరుగుతోంది. ఎందుకంటే, నీటి సదుపాయం, నీటి వనరులు వున్నాయనే విషయాన్ని ఇది తెలియజేస్తోంది. లోయర్, అప్పర్ రైపేరియన్ రైట్స్‌కు భంగం లేదు కాబట్టి రు.10.00 కోట్ల నిర్మాణంతో చేసే ఈ జిల్లేడుబండ వాగు ప్రాజక్ట్‌ను ఎప్పుడు ప్రారంభించబోతున్నారు అనే విషయాన్ని త్వరగా తెలియజేయాలి. ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద ఈ ప్రాజక్ట్‌ను ప్రభుత్వం సత్వరమే టేకప్ చేసి తమ యొక్క నిధుల ద్వారా అయినా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ : అధ్యక్షా, జిల్లేడుబండ వాగు అనంతపురం జిల్లాలో పెనుకొండ దగ్గర పుట్టి పడమర్తి, గాజువారిపల్లి, గంజిపల్లి గ్రామాల ప్రక్కగా ప్రవహిస్తోంది. ఈ వాగుపై రెండు కొండల నడుమ చెరువును నిర్మాణం చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఇది 1961-64 లో సర్వే పూర్తయింది. మా దగ్గరకు లైన్ ఎస్టిమేషన్‌తో ఇప్పుడు రావడం జరిగింది. అయితే అది రు.10.00 కోట్లతో కాకుండా రు.16.00 కోట్లతో నిర్మించవలసిన అవసరం వుంది.
ఉ.9.50

దాదాపు నాలుగు చెరువులకు నీరు అందించాలనే ప్రతిపాదన, దాని ద్వారా కూడా 7 గ్రామాలకు 2,095 ఎకరాలకు ఆయకట్టు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వంవద్ద ఉంది. త్వరలో ఆర్ఐడిఎఫ్ 8వ ఫేస్‌లో ఈ ప్రోగ్రామ్ టేకప్ చేయాలని ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## మారుమూల, చేరుకోలేని ప్రాంతాలలో గిరిజనుల కోసం సంచార వైద్య శిబిరాలు

ప్రశ్న నెం **. 106-B(4540-L)**

S/Sri Sunnam Rajaiah (Bhadrachalam) and Nomula Narasimhaiah Will the Minister for Medical and Health be pleased to state:

a) Whether the Government are aware of the difficulties of tribals in remote and inaccessible areas with health problems like Malaria, gastroenterities, thyphoid, tuberculosis;
b) If so, whether any action has been taken to operate mobile health camps in the above areas to extend medical relief in strategic locations to improve health coverage; and
c) If not, whether the Government will consider the same atleast now?

**DR. N. JANARDHAN REDDY:-**

a) Yes Sir.
b) Yes Sir.
c) Does not arise.

శ్రీ సున్నం రాజయ్య: ఆరోగ్య శాఖామంత్రిగారు అవునండి, అవునండి అంటూ దీనిని పూర్తిగా దాటవేశారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గ్రామాలలో ఇప్పటికే వైద్యం అందక అనేక మంది గిరిజనులు మలేరియా, డయేరియాతో చనిపోతున్నారు. గడచిన ఈ సంవత్సర కాలంలో మా ఖమ్మం జిల్లా అటవీ ప్రాంతమయిన గిరిజన ప్రాంతాలలో కొండలలో ఉన్న గిరిజనులు వైద్యం అందక నా నియోజకవర్గం జీడిగుప్పలో గతంలో మొబైల్ సర్వీస్ ఉండేది. దానికి డాక్టర్ లేక సరయిన చెకప్ లేక కొండారెడ్డి గ్రామంలో తుమ్మలేరు, కొల్లురు, కొందూరులలో ముగ్గురు గిరిజన కొండరెడ్లు చనిపోయారు. వాజేరు, వెంకటాపురం, చెర్లలాంటి చోట్ల మలేరియాతో, కొండాపురం మండలంలో తల్లి, పిల్ల ఇద్దరూ సరయిన వైద్యం లేక మరణించారు. మారుమూల ప్రాంతాల నుండి దాదాపు 30 కి.మీ నడచివస్తూ ఉంటారు. దమ్ముగూడెం మండలంలో ఆసుపత్రి ఒక చోట గ్రామం ఒక చోట ఉంది. దాదాపు 50 కి.మీ. వరకూ నడచినా వైద్యం అందడం లేదు. మందులు ఉండవు. వారంతా నడవాలి. 10, 15 గిరిజన గ్రామాలు కేంద్రంగా ఒక సెంటర్‌ను పెట్టమనండి. అక్కడ గిరిజన ఆశ్రమ పాఠశాలలు కూడా ఉన్నాయి. చెకప్‌లేక అనేక మంది మృత్యువాతపడే పరిస్థితి ఉంది. సరయిన చెకప్‌చేసి మందులు ఇవ్వడానికి శిబిరాలు నిర్వహించడం లేదు. అసలు ఎక్కడ ఎన్ని పెట్టారో చెప్పమనండి. వేసవి కాలం వచ్చింది. అనేక మంది నీళ్ల లేక బాధ పడుతున్నారు. వారిని ఆదుకోండని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డి: ఈ ప్రభుత్వం మొట్టమొదటగా ట్రైబల్ హెల్త్ సోర్సెస్‌ని క్రియేట్ చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో 184 మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో 113 ప్రైమరి హెల్త్ సెంటర్స్ ఉన్నాయి. ఈ ట్రైబల్ ఏరియాలలో ట్రైబల్స్‌కి ఆయా సర్వీసులను ప్రొవైడ్ చేస్తున్నాము. 792 సబ్‌సెంటర్స్ ఈ ట్రైబల్ ఏరియాస్‌లో ఉన్నాయి. ఈ ట్రైబల్స్ ఇటువంటి ఇబ్బందులు పడుతున్నారని దాదాపు 8,000 కమ్యూనిటి హెల్త్ లింక్ వర్కర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు ప్రతీ గ్రామంలో కమ్యూనిటి హెల్త్ వర్కర్స్ పని చేస్తున్నారు. మొబైల్ హెల్త్ సెంటర్స్ కూడా ఈనాడు పని చేస్తున్నాయి. గౌరవసభ్యులు చెప్పినట్లు జీడిగుప్పలో డాక్టర్ లేరన్నారు. డాక్టర్ లేకుంటే డాక్టర్‌ని నియమించి అక్కడ గిరిజనులకు వైద్య సదుపాయాన్ని కల్పిస్తాము.

కొండరెడ్డి గ్రామంలో, కొండాపూర్, వెంకటాపూర్‌లలో వెంటనే అధికారులను పంపించి యం.ఎల్.ఏగారిని కలిసి సమాచారాన్ని సేకరించి వారికి వైద్య సహాయాన్ని అందచేయడం జరుగుతుంది. మలేరియా ఆపరేషన్ష్ అన్నీ కూడా చేపట్టి ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు వైద్యం సజావుగా ఉందంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వైద్యసేవల కార్యక్రమాలకు పీపుల్స్‌వార్ శ్రీకారంఅని అంటున్నారు. 790 సబ్‌సెంటర్స్, 115 సెంటర్స్ పెట్టిన తరువాత వీరు ఎక్కడ చేస్తున్నారు. వారు, వీరు కలిసి చేస్తున్నారా? నల్గొండ జిల్లాలో కందంపేట మండలంలో కోలకొండ తాండాలో 15 రోజులు అక్టోబరు నెలలో విలవిలలాడారు. అక్కడ వచ్చిన జబ్బు ఎవరికీ ఏమి అనేది అంతు పట్టలేదు. మంత్రిగారిని కోరేదేమంటే, వారి అధికారులు అక్కడకు వెళ్లే ప్రోగ్రామ్ షీట్ ఇవ్వమనండి. గిరిజన ప్రాంతాలలో ఒక ప్రోగ్రామ్‌షీట్‌ను పెట్టమనండి. ఆఖరుకు మైదాన ప్రాంతాలలో కూడా లేదు. ఏ రోజు ఏ డాక్టర్ ఎక్కడ వెళుతున్నారో ఆ షీట్‌ను పెట్టమనండి. మంత్రిగారు సమాధానం దాటవేయడం కాదు. వారు అంతో ఇంతో సేవ చేయాలనే ఉన్నారని నేను అనుకుంటున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః ఆదిలాబాద్‌లో ఎవరు ముందుకువచ్చి వైద్యం చేస్తామన్నా మాకు అభ్యంతరం లేదు. గతంలో ఆదిలాబాద్‌లో గ్యాస్ట్రోఎంట్రైటిస్, మలేరియాకి సంబంధించి నేను దాదాపు వారం రోజులు అక్కడుండి గిరిజనులకు వైద్యం అందించి శాయశక్తులా ప్రయత్నం చేయడం జరిగింది. ఆదిలాబాద్ ప్రతి పిఏసికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాము. మందులన్నీ అందుబాటులో ఉండేటట్లు చేస్తున్నాము. కమ్యూనిటి హెల్త్ వర్కర్స్‌ని ఆనాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పెట్టాము. మందులకు ఎటువంటి కొరత లేకుండా ప్రతి పిఏసిలో కమ్యునిటి హెల్త్ వర్కర్ దగ్గర మందులు ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాము. నల్గొండలో ఈనాడు వారు చెప్పారు. గిరిజన ప్రాంతాలలో డిటేల్‌గా కంప్లీట్ రెవ్యూ చేసి డియం అండ్ హెచ్‌వొని ఆ ప్రాంతాలను తిరిగి ఆయా సర్వీసెస్‌ని సక్రమంగా అమలుచేసే విధంగా అన్ని చర్యలు చేపడతామని మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః టైమ్ టేబుల్‌ని పెట్టమనండి. వారంలో ఏ రోజు వారి అధికారులు వెళతారో ఏ తాండాకి వెళతారో ఆ వివరాలు ఇవ్వమనండి.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః సబ్ సెంటర్స్ అన్నీ ఉన్నాయి. అవన్నీ నోట్ చేసుకున్నాము. ఏఎన్ఎంస్ ఆ గ్రామాలలో తిరుగుతూ ఉంటారు. ఆ సమాచారాన్నంతా గౌరవసభ్యులకు తెలియచేస్తాము. మొన్న జన్మభూమిలో దాదాపు 10,347 క్యాంప్స్ కండక్ట్ చేసి ఈ గిరిజన ప్రాంతాలలో ఈ సర్వీసెస్‌ను అందచేయడం జరిగింది.

**MADAM SPEAKER:** The question hour is over. Now, zero hour.

## జీరో అవర్

శ్రీ డి. శ్రీధర్‌బాబుః ఆగష్టు, 2000 సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో భారీ వర్షాలవల్లఅప్పుడు మా ప్రాంతంలో చాలా ఇళ్లు కూలిపోవడం జరిగింది. అదేవిధంగా, అక్కడ మీడియం, మైనర్, పంచాయితీరాజ్ సోర్సెస్ అన్నీకూడా బ్రీచ్ కావడం జరిగింది. రైతులకు చాలావరకు నష్టం వాటిల్లింది. ఇప్పటివరకు ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేదు. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు, అప్పుడున్న గౌరవమంత్రి పెద్దిరెడ్డిగారు మేము కలిసి ఫ్లడ్ ఎఫెక్టెడ ఏరియాస్‌కి వెళ్లి వారిని పరామర్శించాము. ఇప్పటివరకూ ఏ చర్యా చేపట్టలేదు. ఇప్పటికే రైతులు రెండు సంవత్సరాల నుండి పంట నష్టపోతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు

విన్నవించినా ఇప్పటివరకూ ఈ బ్రీచ్ సోర్సెస్ రిపేరు కాలేదు. చాలాముఖ్యమయిన సోర్సెస్. ఆరెండ గ్రామంలో పెద్దచెరువు , కాటక మండలంలో వీరాపూర్, గూడూర్ చెరువులు ఉన్నాయి . మహదేవ్‌పూర్, మంథని మెట్టప్రాంతాలు, ఆ మెట్టప్రాంతాలకు మీడియం, మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌తప్ప వేరేవి లేవు. దీనికి ప్రత్యేకంగా మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. రాబోయే సీజన్‌లో రైతులకు ఇబ్బంది కూడా ఉంది. రెండవ విషయం అదే పరిస్థితిలోనెల రోజుల క్రితం కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో రాళ్లవర్షం వల్ల రైతులకు అధిక మొత్తంలో పంట నష్టం వాటిల్లింది. ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటివరకూ నష్టపరిహారం ఇవ్వలేదు. ప్రత్యేకంగా కరీంనగర్ పలు ప్రాంతాలలో నిజామాబాద్‌లో బాలకొండ, ముధోల్, నిర్మల్‌లో పంటలకు చాలా నష్టం వాటిల్లింది.

ఉ.10.00

ఆ ప్రాంత రైతులకు నష్టపరిహారం చెల్లించడం లేదు. అధికార్లు చొరవతీసుకొని నష్టపరిహారం ఇప్పించి ఆదుకోడానికి ప్రయత్నం చేయాలి. రెండు వేల సంవత్సరంలో జరిగినా, ఇప్పటి వరకు రైతులను ఆదుకోకపోతే ఎట్లా ? తెలంగాణా ప్రాంత రైతులను నిజంగా ఆదుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రతి విషయమ్పై స్పందిస్తూ హెలీక్యాప్టర్‌లో వెళ్లి పర్యవేక్షిస్తుంటారు. అలాగే అధికార్లు, మంత్రులు కుడా స్పందించి ఆ ప్రాంత అభివృద్ధిని చేయాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిపైన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం )

**SRI D.SRIDHAR BABU:** For the past two years there is no assurance from the Government.

**SRI K.R. SURESH REDDY:** The Hon'ble Chief Minister has visited the area.

**MADAM SPEAKER:** You cannot get answer in zero hour. Please come in another form, I will allow you.

శ్రీ ఎమ్.ధర్మారావు(హన్మకొండ) :- అధ్యక్షా, ఈ సమస్య మేజర్ ఇరిగేషన్ మంత్రి గార్కి సంబంధించింది. వారు సభలో నుండి బయటకు వెళుతున్నారు. జీరో అవర్ సమయంలోనైనా మంత్రులందరూ సభలో ఉండేట్లు ఆదేశించాల్సినదిగా మిమ్మల్ని కోరుతున్నాను. లేకపోతే సమాధానము వచ్చే పరిస్థితి లేదు.

**MADAM SPEAKER:** You cannot get answer in zero hour.

శ్రీ ఎమ్.ధర్మారావు :- అధ్యక్షా, గత సంవత్సరం లో తీవ్రమైన వర్షాలవల్లనూ, ప్రస్తుత సంవత్సరంలో తీవ్రమైన కరవు పరిస్థితుల వల్ల పంటలు ఆలస్యముగా వేయడం వల్ల వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో వరినాట్లు ఆలస్యమయ్యాయి. వరి వేసిన రైతులకు తీవ్రమైన దోమకాటు వల్ల నష్టానికి గురైనారు. రైతులు రెండవ పంట వేసుకోవడం కూడా ఆలస్యం జరిగింది. పెట్టుబడి పెట్టి, జనవరి చివరికి రెండవ పంట వేసే పరిస్థితి ఏర్పడినది. వీటికి గాను అదనంగా 15,20 రోజుల పాటు నీరు అవసరమౌతుంది. కరెంటు పరిస్థితి చూస్తే అధ్వాన్నంగా ఉంది. కాకతీయ కెనాల్ ద్వారా రెండవ పంటకు నీరు ఎప్పటి నుండి ఇస్తారో దానికి డేట్ నిర్ణయించలేదు. ఆ డేట్‌ని మార్చి 31 నుండి ఏప్రియల్ 15వరకు పొడిగించాలని కోరుతున్నాను. కాకతీయ కెనాల్ ద్వారా వరంగల్ పట్టణానికి మంచినీరు సరఫరా, వరంగల్ జిల్లాలో, 85వేల ఎకరాల్లో వేసిన పంట పొలాలను

ఆదుకోవాలంటే నీరు ఇవ్వాలి. కాకతీయ కెనాల్ నీటిని ఏప్రియల్ 15వరకు ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. కాకతీయ కెనాల్‌కి సంబంధించి, మేజర్ ఇరిగేషన్ మంత్రికి సమాచారం చెప్పి తగు చర్యలు తీసుకొవడం జరుగుతుంది.

**SRI ASADUDDIN OWAISI:** Madam Speaker, this issue pertains to the Hon'ble Minister for Minorities Welfare. The issue relates to issuing of scholarships to the Muslim minority candidates who are undertaking courses in M.C.A. The applications for issuing scholarships have been received in respect of Hyderabad and Rangareddy districts. However, in respect of other districts no such applications have been received so far. In fact, the concerned District Minorities Officer has not received the candidates who came forward to submit their applications for grant of scholarships.

Secondly, the admission for M.C.A. in Kakatiya University started very late and hence the candidates belonging to minorities could not submit their applications in time.

I request the Minister for Minorities Welfare to please issue general order so that Muslim candidates who are undertaking courses in M.C.A., and M.B.A., may get their scholarships not only in Hyderabad and Rangareddy districts but also throughout Andhra Pradesh. Let the Minister be specific in his reply.

جناب این محمد فاروق ۔ اسد الدین اویسی نے جو کہا ہے اُسکو میں نوٹ کرلیاہوں ۔ ایم ۔ سی ۔ اے ۔ اور ایم ۔ بی ۔ اے ۔ کے لڑکوں کی اسکالر شپ کے تعلق سے میں اسمبلی میں ایک بیان دیا تھا ۔ میں آپ لوگوں کے ساتھ ایک میٹنگ طلب کروں گا ' اس پر کوئی مثبت اقدام کیا جائے گا۔

---

శ్రీ నోముల నర్శింహయ్య :- అధ్యక్షా, ఇది వ్యవసాయశాఖ మంత్రి గార్కి సంబంధించిన అంశం. ఆత్మహత్యలే శరణ్యమైన ప్రత్తి రైతులకు సంబంధించిన అంశం. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాకి సంబంధించి కొనుగోలు చేస్తున్న ప్రత్తి విషయంలో చాలా నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారు. కనీసం ఖరీదు చేయడానికి కూడా తగిన మద్దతు ధర ఇవ్వడానికి సిద్ధంగా లేరు. క్వింటాల్‌కి పందొమ్మిది వందల రూపాయలకు పైచిలుకు ఇవ్వాలి. నకిరేకల్ కేంద్రంలో 15 రోజుల నుండి ఖరీదు చేస్తున్నారు. ఏ ఒక్క రైతుకి డబ్బు ఇవ్వడం లేదు. ఖరీదు చేయడంలో జాప్యం చేస్తున్నారు. రైతాంగాన్ని నిర్లక్ష్యం చేసి ఇంబ్బందులకు గురిచేస్తున్నారు. నిన్న అక్కడ సి.సి.ఐ. వారు ఆరు నుండి ఎనిమిది లక్షల రూపాయల విలువ చేసి ఖరీదు చేసిన ప్రత్తి కాలిపోయింది. ఇది సి.సి.ఐ. వారి నిర్వాకమని తెలియజేస్తున్నాను. ఖరీదు చేసే దగ్గర, సి.సి.ఐ. అధికారులు, స్థానికంగా ఉన్న వ్యాపారస్థులతో కుమ్మక్కై, రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారు. రైతులు మళ్లీ ఇతర వ్యాపారస్థులకు అమ్ముకొంటున్నారు. ఈ విషయం పరిశీలించండి. స్థానికంగా కొన్న ప్రత్తిని చేరవేయడానికి తగిన పరిష్కార మార్గాలు లేవు. దళారులు క్వింటాలుకి రెండువందల నుండి మూడు వందల రూపాయల వరకు లాభం కొట్టేస్తున్నారు. రైతుల కంటే వారే మేలౌతున్నారు. ఇది ఏ విధంగా ఉందంటే, 'అడుక్కున్న అమ్మకు అన్ని కూరలు, వండుకొన్న అమ్మకు ఒక్క కూరే' అన్న చందంగా తయారైంది. రైతాంగం పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. మీరు ఈ విషయమై ఆలోచించండి. సి.సి.ఐ. ని నియంత్రించడానికి తగిన సూచనలను మీరు చేస్తారా ? చెప్పాలి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, ఇది జీరో అవర్. అందువల్ల గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. తగిన చర్యలు తీసుకొంటాను.

శ్రీ బి. సత్యానందరావు(కొత్తపేట) :- అధ్యక్షా, ఇది భారీ నీటిపారుదల శాఖ మంత్రి గార్కి సంబంధించిన అంశం. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని సెంట్రల్ డెల్టా, వెస్టన్ డెల్టా, ఈస్టన్ డెల్టా లకు సంబంధించి పది లక్షల ఎకరాల రైతాంగం రబీ పంట కాలంలో తీవ్రమైన నీటి కొరతని ఎదుర్కొంటున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ ఎగువ భాగంలో ఇసుక మేటలు ఏర్పడడం వల్ల, ఆ మేటల వల్ల రిజర్వాయర్ మెరకపోవడం వల్ల, నీటి సామర్ధ్యం తక్కువై నీరు సరఫరా కావడంలేదు. దానివల్ల సక్రమంగా అందడం లేదని అధికారులు కూడా చెప్పడం జరిగింది. గతంలో కూడా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తెచ్చాము. ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. పూర్వం ఇసుక మేటలను నాగళ్లతో దున్నించి తీయించేవారు. ఈ మధ్య కాలంలో ఆ రకమైన చర్యలు తసుకోకపోవడం వల్ల రిజర్వాయర్‌లో నీటి నిలువ ఎక్కువ పరిణామంలో ఉండకపోవడం వల్ల రబీ కాలంలో నీటి సరఫరా జరగకపోవడం వల్ల చాలా ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

కుమారి అరుణతార (జుక్కల్):- అధ్యక్షా, ప్రభుత్వం హౌసింగ్ ప్రోగ్రామ్‌ని యింప్లిమెంట్ చేస్తున్నది. అయితే, నిజామాబాద్ జిల్లాలో 1999వ సంవత్సరం వరకు ఈ కార్యక్రమం యింప్లిమెంటేషన్ బాగా జరిగింది. అయితే, 2000-01వ సంవత్సరం నుండి కొద్దిగా ఇబ్బందులెదురౌతున్నాయి.
ఉ. 10.10

తరువాతి సంవత్సరంలో ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐతే హౌసింగ్ 1000 బిల్డింగ్ ప్రాసెస్‌లో చాలా పెద్ద ప్రాజెక్ట్‌లు పెట్టారు. దీనివలన లబ్ధిదారులు చాలా ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. నా నియోజక వర్గంలో దాదాపు 85 శాతం మంది వీకర్ సెక్షన్స్ వారు, క్రింది స్థాయి వారు ఉన్నారు. కాబట్టి ఈ ప్రాసెస్‌ని తగ్గించి , ప్రాసెస్‌ని షార్ట్‌కట్ చేసి వారికి బిల్స్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ బ్యాక్‌వర్డ్ నియోజక వర్గాలను రెప్రజెంట్ చేస్తున్న లెజిస్లేటర్స్ చాలా దురదృష్టవంతులు. ఆ దురదృష్టానికి కారణం ఏమంటే , పని చేయని అధికారులు ఎక్కడయితే వుంటారో వారిని ఇక్కడ వేయడం జరుగుతున్నది. అంటే దీనిని పనిష్మెంట్ ఏరియాగా గుర్తించి, పని చేయని వారిని ఈ ప్రాంతాలలో వేయడం జరుగుతున్నది. ప్రత్యేకంగా పనిష్మెంట్ ఏరియాగా ఈ నియోజక వర్గాలను గుర్తించి ఇలా చేస్తున్నట్లుగా వుంది. కనుక ఈ విషయాన్ని తమరు దృష్టిలో పెట్టుకుని బ్యాక్ వర్డ్ ఏరియాలను డెవలప్ చేసేందుకుగాను తగు చర్యలను తీసుకోవాలనీ, అక్కడ మంచి అఫిషియల్స్‌ను వేయవలసిందిగాను తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. రామసుబ్బారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, నల్గొండ జిల్లా, చింతపల్లి మండలంలోని వెంకటేశ్వర నగర్‌లో తూనికలు కొలతల శాఖ వారు జంబ్లింగ్ పద్ధతిని అమలు చేయడం జరుగుతుందని మంత్రి గారు ప్రకటించడం జరిగింది. ఆ విధంగా మంత్రి గారు ప్రకటించిన తరువాత కూడా , ఆర్డర్ రాలేదని అక్కడి అధికారులు చెపుతున్నారు. ఈ విషయమై పరిశీలించవలసిందిగాను, జంబ్లింగ్ పద్ధతిని అమలు చేయవలసిందిగా అక్కడి అధికారులను ఆదేశించ వలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో పరిశ్రమల శాఖ అధికారైన జనరల్ మేనేజర్ మహిళా ఉద్యోగులను , ఇతరులను వేధిస్తున్నారు. అదే విధంగా హైదరాబాద్ ఆల్విన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు వారి సమస్యలను గురించి తెలియజేస్తూ పిటిషన్ పంపించడం జరిగిందని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

## ప్రభుత్వ ప్రతిపాదన

## రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలలో సభ్యులుగా శాసన సభ్యుల నియామకం గురించి

SRI Y. RAMAKRISHUNUDU (DEPUTISING THE CHIEF MINISTER): Madam, I beg to move:

'That the Railway Administration at South Central Railway/South Central Railway/South Eastern Railway/Southern Railway proposed to re-constitute the Zonal Railway Users Consultative Committees/Divisional Railway Users Consultative Committees and requested the Government to communicate the name of the one member of State Legislature for each Committee to serve on the re-constituted Committees of ZRUCC/DRUCC at the respective places. The Assembly do recommend to the Government the name of one member to each Committee elected by this Assembly to serve on the ZRUCCs/DRUCCs at the places detailed below:

ZRUCC, SC Railway, Secunderabad
ZRUCC, Southern Railway, Chennai
DRUCC, SE Railway, Kurdha Road
DRUCC, SC Railway, Secunderabad
DRUCC, SC Railway, Hyderabad
DRUCC, SC Railway, Vijayawada
DRUCC, SC Railway, Guntakal
DRUCC, Southern Railway, Chennai
DRUCC, Southern Railway, Bangalore'

MADAM SPEAKER: Motion moved.

## ప్రకటన

## రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలలో సభ్యులుగా నియమింపబడే శాసన సభ్యుల ఎన్నికకు నామినేషన్ల దాఖలు గురించి

MADAM SPEAKER:I am to announce to the House that for the conduct of election of Nine Members of Andhra Pradesh Legislative Assembly to serve on the following re-constituted Zonal

Railway Users Consultative Committees/Divisional Railway Users Consultative Committees of South Eastern, South Central Railway and Southern Railways viz., ZRUCC, SC Railway, Secunderabad, ZRUCC, Southern Railway, Chennai, DRUCC, SE Railway, Kurdha Road, DRUCC, SC Railway, Secunderabad, DRUCC, SC Railway, Hyderabad, DRUCC, SC Railway, Vijayawada, DRUCC, SC Railway, Guntakal, DRUCC, Southern Railway, Chennai, DRUCC, Southern Railway, Bangalore. I fix the following programme:

The Last date for filing of nominations: 5.00 PM on 11-03-2002, Monday.
The Last date for scrutiny of nominations: 11.00 AM on 13-03-2002, Wednesday.
The Last date for withdrawal of candidates: 5.00 PM on 15-03-2002, Friday.
The date on which a poll shall, if necessary, be held: 9.00 AM to 2-00 PM on 20- 03-2002, Wednesday.

## ప్రభుత్వ బిల్లు

## 2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు

SRI N.Md.FAROOK (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Madam, I beg to move:

'That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill,2002.'

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

'That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill,2002.'

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## ప్రకటన

I am to announce to the House that Working Lunch has been arranged for

Members at 1.00 PM beside Committee Room No.1. Press is also invited for the lunch.

Now, Tea break for ten minutes.

(The House then adjourned at 10.16 AM.)

(సభ తిరిగి ఉ.10.28 ని.లకు సమావేశమైనది)

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## హోం శాఖామంత్రి స్టేట్‌మెంట్లు

## (1) 24-2-2002వ తేదీన  సినీనటి కుమారి ప్రత్యూష మరణం గురించి

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, 2302 2002 తేదీ రాత్రి సుమారు 7.50 గంటలకు, కుమారి ప్రత్యూష, సిద్ధార్థరెడ్డి మారుతి జెన్‌కారులో బంజారా హిల్స్, రోడ్డు నెం .1లోని కేర్ ఆసుపత్రికి వచ్చారు. ఆ కారును సిద్ధార్థరెడ్డి నడిపారు. ప్రత్యూష, సిద్ధార్థరెడ్డి, తాము విషం త్రాగామని ఆసుపత్రి సిబ్బందికి తెలిపారు. కేర్ ఆసుపత్రిలోని డాక్టర్లు , వారిని ఆసుపత్రిలో చేర్చుకుని, చికిత్స ప్రారంభించారు.

సిద్ధార్థరెడ్డితో పాటు తన కూతురు ఆసుపత్రిలో చేరడానికి సంబంధించి రాత్రి సుమారు 8.30 గంటలకు కేర్ ఆసుపత్రి నుండి ఫోన్‌కాల్ అందిన ప్రత్యూష తల్లి, కీర్తిశేషులు ఎన్.లక్ష్మీనారాయణ భార్య, శ్రీమతి ఎన్. సరోజినీదేవి వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. 24.02.2002 తేదీ ఉదయం సుమారు 11.45 గంటలకు,ఆసుపత్రిలో ప్రత్యూష మరణించింది.
ఉ.10.30

ప్రత్యూష తల్లి శ్రీమతి ఎన్.సరోజినీ దేవి 24-02-2002 తేదీన 15.00 గంటలకు ఈ క్రింది విషయాలను పేర్కొంటూ పంజగుట్ట పోలీసు స్టేషనులో ఒక ఫిర్యాదును ఇచ్చింది.

నా కూతురు ఎన్. ప్రత్యూష విషం త్రాగి ఆసుపత్రిలో చేరిందని బంజారాహిల్స్ లోని కేర్ ఆసుపత్రి సిబ్బంది నుండి 23వ తేది రాత్రి 8.30 గంటలకు నాకు ఫోన్‌కాల్ వచ్చింది. వెంటనే నేను నా కొడుకుతోపాటు ఆసుపత్రికి వెళ్లాను. అక్కడ నా కూతురు చాలా ప్రాణాపాయ పరిస్థితిలో వుండగా చూశాను. నా కూతురు, బంజారాహిల్స్ నివాసి సిద్ధార్థ రెడ్డి అనే యువకుడితో పాటు మారుతి జెన్ కారులో కొద్దిగా అపస్మారక స్థితిలో వచ్చి ఆసుపత్రిలో చేరిందని విచారణలో నాకు తెలిపారు.

సిద్ధార్థ రెడ్డి, నా కూతురు ప్రత్యూష కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం నా దృష్టికి రాగానే వారి వివాహానికి నేను అంగీకరించాను. ఈ వివాహ ప్రతిపాదనకు అబ్బాయి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ప్రత్యూషను పెండ్లి చేసుకున్నట్లయితే తాను చచ్చిపోతానని తన తల్లి బెదిరించిందని నిన్న సిద్ధార్థ నా కూతురుకు ఫోన్ చేసి చెప్పాడు. నా కూతురు నిరుత్సాహపడింది. ఆమె ఫోన్‌లో జరిగిన సంభాషణ గురించి తెలియజేసింది. ఆ అబ్బాయి బి.ఇ. ఫైనల్ చదువుతున్నాడు. కాబట్టి ఆయన పరీక్షలైన తరువాత ఈ విషయం గురించి ఆలోచించవచ్చని, బాధపడవద్దని నా కూతురును ఓదార్చాను. అందుకు ఆమె ఒప్పుకొని సాయంత్రం బంజారాహిల్స్‌లోని బ్యూటీ పార్లర్‌కు వెళ్లింది. అక్కడ ఆమె సిద్ధార్థ రెడ్డిని కలిసి వుండవచ్చును. సాయంత్రం 7.00 గంటల సమయంలో ఆమె సెల్ ఫోన్‌లో ఆమె ఎక్కడ వున్నది తెలుసుకున్నాను. తాను సిద్ధార్థతో వున్నానని ఇంటికి తిరిగి వస్తున్నానని ఆమె తెలియజేసింది. అయితే రాత్రి 8.30 గంటలకు కేర్ ఆసుపత్రి నుండి నాకు ఫోన్ వచ్చింది.

విషం వల్ల నా కుమార్తె చనిపోయినందున న్యాయం చేయవలసిందిగా కోరుతూ ఈ వాస్తవ విషయాలను సమర్పిస్తున్నాను. పై ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు పంజాగుట్ట పోలీసు స్టేషనులో సిఆర్.పి.సి. 174 సెక్షన్ క్రింద నేరం 144/2002గా ఒక కేసును రిజిస్టర్ చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు చట్ట ప్రకారం గాంధీ ఆసుపత్రిలో శవ పంచాయతి జరిపి పోస్టుమార్టం కోసం శవాన్ని అప్పగించారు. 26-2-2002 తేదీన దర్యాప్తు అధికారికి పోస్ట్‌మార్టం రిపోర్టు అందింది. ఆ నివేదికలో "మెడ మీద ఒత్తిడి, గొంతు పిసకడం వల్ల శ్వాస ఆగిపోయి మరణం సంభవించింది. ఏదేని విషం వుందేమో కనిపెట్టడానికి ''విసరాను'' రసాయన విశ్లేషణ కోసం భద్రపరచడమయింది గ్రూపింగ్, డి.ఎన్.ఎ., ఫింగర్ ప్రింటింగ్ టెస్ట్ కోసం వజీనా నుండి సెమన్‌ను సేకరించడమైంది" అని పేర్కొన్నారు. కనుగొన్న సమాచారం ఆధారంగా 26-2-2002 వ తేదీన ఈ కేసును సిఆర్.పి.సి. 174 సెక్షన్ నుండి ఐ.పి.సి. 302 సెక్షన్‌కు మార్చడం జరిగింది. పోస్ట్‌మార్టంలో సేకరించిన సాంపిల్స్‌ను 27-2-2002వ తేదీన పరీక్షల కోసం ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీకి పంపడం జరిగింది. అదే సమయంలో సిద్ధార్థరెడ్డికి చెందిన రక్త నమూనాలను, గోళ్ల క్లిప్పింగ్‌లను కూడా డి.ఎన్.ఎ. పరీక్ష కోసం ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీకి పంపడం జరిగింది. లైఫ్ సపోర్ట్ సిస్టంతో వున్న సిద్ధార్థరెడ్డి 3-3-2002వ తేదీన సాయంత్రం స్పృహలోకి వచ్చారు. తక్షణమే దర్యాప్తు అధికారి ఆయనను విచారించారు.

సిద్ధార్థరెడ్డి స్టేట్‌మెంటును హైదరాబాదులోని 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రికార్డు చేశారు. దర్యాప్తు సందర్భంగా ఇప్పటివరకు 30 మంది సాక్షులను విచారించి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేయడం జరిగింది. ఆసుపత్రి నుండి సంబంధిత

డాక్యుమెంట్లను, ఇతర అవసరమయిన సాక్ష్యాలను సేకరించడం జరిగింది. ఈ కేసులో గల మెడికో లీగల్ ప్రొఫెసర్ల ప్యానెల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కేసు సి.ఐ.డి. దర్యాప్తులో వుంది.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, హోమ్ మంత్రి గారి స్టేట్‌మెంటు చూశాము. సి.ఐ.డి. దర్యాప్తు చేయిస్తున్నామన్నారు. సి.ఐ.డి. దర్యాప్తు అంటేనే బేసిగ్గా కేసును నీరు గార్చే ప్రయత్నం చేయడమని అందరికీ తెలుసు. ఇది మేము చేస్తున్న విమర్శ కాదు. సాక్షాత్తు హోమ్‌శాఖామాత్యులే ఇచ్చిన స్టేట్‌మెంట్లే తెలుపుతున్నాయి. ఆ స్టేట్‌మెంట్ల ప్రకారం ప్రజల నమ్మకం కోల్పోతున్న సి.ఐ.డి. అని ఆయనే ఆవేదన చెందుతూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. పోలీసు శాఖకు సి.ఐ.డి. పై నమ్మకం పోయిందని ఆ స్టేటమెంట్లు చెబుతున్నాయి.అంటే సి.ఐ.డి.కి అప్పజెప్పారంటే కథ కంచికేననే విషయం ప్రజల్లో ప్రబలిపోయింది. అటువంటప్పుడు మీరు ఈ కేసును సి.ఐ.డి. ఎంక్వయిరీ చేస్తుందంటే ఒప్పుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అసలు ఈ కేసుకు సంబంధించి ప్రతిరోజూ రకరకాలైన సందేహాలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయి.Right from the day one సిటీ పోలీసు కమీషనర్ ఒక స్టేట్‌మెంట్ ఇస్తే రెండవ రోజు సిటీ పోలీసు కమీషనర్‌తో సంబంధం లేకుండా పోలీసు డైరెక్టర్ జనరల్ మరొక స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీనికి సంబంధించి ఎన్నో రకాలైన అనుమానాలు ప్రజల్లో ఏర్పడుతున్నాయి. ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్ మునుస్వామి గారిని త్రెటెన్ చేశారు. He has been threatened. గవర్నమెంటు ఆయనకు మెమో ఇచ్చింది. మళ్లీ అసలు విషయం తెలిసేసరికి విత్‌డ్రా చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఈనాడు పేపర్లో దాదాపు పది ముఖ్యమైన క్వశ్చనీర్స్ ఇచ్చారు. ఈ క్వశ్చన్స్‌కు సంబంధించి ఇంతవరకు సరియైన జవాబు చెప్పడం లేదు. గాంధీ ఆసుపత్రిఫోరెన్సిక్ టీమ్ అసలు సెమెన్ ఆధారాలు లేవన్నారు. అంటే అక్కడి నుండి వచ్చింది సెమెన్ కాదా? సెమెన్ కాపోతే మరి ఏమిటి? అసలు కేర్ ఆసుపత్రిలో సిద్ధార్థరెడ్డి బంధువులను తప్ప ఎవరినీ అనుమతించడం లేదు. చివరికి మృతురాలు ప్రత్యూష తల్లిని కూడా అనుమతించకపోవడానికి కారణమేమిటి? మెడికో లీగల్ కేసు అని తెలిసికూడా సాక్ష్యంగా ఉపయోగపడే మృతురాలి దుస్తులను మాయం చేయడమన్నది ఏ ఉద్దేశంతో చేశారు? This will have to be informed to the concerned Police Station and the Police should immediately rush to the spot and record the statement. ఆ స్టేట్‌మెంటును పోలీసులు రికార్డ్ చేయలేదు. కనీసం మెజిస్ట్రేట్‌తో నైనా రికార్డ్ చేయించే ప్రయత్నం కూడా చేయలేదు. అసలు ఎందుకు డయ్యింగ్ డిక్లరేషన్ తీసుకోలేదు? He has come to the CARE Hospital along with the girl. ఇద్దరూ విషం తీసుకునివుంటే కేవలం ప్రత్యూష పైనే ఆ విషం అధిక ప్రభావం చూపడానికి కారణమేమిటి? నాంపల్లి హజ్ హౌస్ వద్ద పోలీసు కమీషనర్ ఆవిధంగా ఎలా చెప్పగలిగారు? నెక్లెస్ రోడ్డు దగ్గర నుండి సాయంత్రం 7 గంటల పది నిమిషాలప్పుడు ఫోన్ చేసినప్పటి నుండి రాత్రి ఎనిమిదిన్నర గంటలకు కేర్ ఆసుపత్రికి వెళ్లి అడ్మిట్ అయ్యేవరకు వాళ్లద్దరు ఎక్కడున్నారు? అంతవరకు ఏమి చేస్తున్నారు? అసలు ఈ సంఘటన జరిగి పది రోజులైపోయినా ఈ విషయాలు ఇంతవరకు ఎందుకు వెలుగులోకి రాలేదు? ఈ కేసులో గవర్నమెంటుకు సంబంధించిన సీనియర్ మంత్రి గారి యొక్క కుమారునికి కూడా సంబంధముందని వార్తలు కూడా వస్తున్నాయి. మరి వాటిలో ఎంతవరకు నిజాలున్నాయి? ఇవన్నీ చూస్తుంటే పోలీసుల పాత్ర కాంప్లసెంట్‌గా ఉంది. కాబట్టి ఇందులో ఒక సీనియర్ మంత్రి గారి కుమారునికి ఉన్న సంబంధం గురించి ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వారు చేస్తున్న దానిలో ఎంతవాస్తవముంది? ... ఇలాంటివన్నీ బయటపడాలంటే ఈ కేసును సి.ఐ.డి. ఎంక్వయిరీకి అప్పగించడం వల్ల నిజానిజాలు బయటపడే అవకాశాలు చాలా తక్కువ. ఎందుకంటే ఆమధ్య సంస్థాన్ నారాయణపూర్‌లో ఒక గిరిజన మహిళపై సి.ఆర్.పి.ఎఫ్. జవానులే అత్యాచారం చేస్తే ఆ కేసులో డి.ఎన్.ఎ.రిపోర్టులనే తారుమారు చేసి ఆమె భర్తనే ఆమెపై అత్యాచారం చేశాడని నిరూపించారు. కాబట్టి ఈ కేసులో వాస్తవాలు బయటకు రావాలంటే ఇమ్మీడియట్‌గా న్యాయవిచారణ చేయించాలని మేము గట్టిగా అడుగుతున్నాము.

ఉ 10.40

మొత్తం మీద దీనికి సంబంధించిన విషయాలను బయటకు తీసుకరావలసిన బాధ్యత అందరికీ, ముఖ్యంగా ప్రభుత్వం మీద వుంటుంది. ఈ విషయంలో తప్పు చేసిన ఏ ఒక్కరినీ కూడా ప్రభుత్వం షీల్డ్ చేస్తుందని నేను అనుకోవడం లేదు. కాబట్టి the Government should come forward for a CBI enquiry and also for a judicial probe over this incident.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు(సిద్ధిపేట): అధ్యక్షా, ఈ ప్రత్యూష కేసుకు సంబంధించి బయట చాలా రకాలుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పుడే ప్రతిపక్ష నాయకులు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు కూడా చెప్పారు. పత్రికలే కాకుండా బయట ప్రజలు కూడా అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఒక సీనియర్ మినిస్టర్ గారి కుమారుడు ఇన్వాల్వ్ అయ్యాడని ఒక పత్రిక వ్రాసింది గాని బయట అయితే ఇద్దరు మినిస్టర్ల కొడుకులు ఇన్వాల్వ్ అయ్యారని హైదరాబాదు నగరమంతా కోడై కూస్తోంది. ఇందులో ఏదో జరగకూడనిది జరిగిందనే అనుమానాలు బయట వ్యక్తం అవుతున్నపుడు, అదేమిటో బయటకు లాగవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంటుంది. అందువల్ల ప్రభుత్వం ప్రిస్టేజీకి పోకుండా ఏ సంస్థ అయినా విచారణ సంస్థే కాబట్టి ఈ కేసును సిబిఐ కు అప్పగిస్తే there is no wrong in it. ఈ కేసును సిబిఐ కు అప్పగించడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, కచ్చితంగా ఈ ప్రత్యూష కేసును సిబిఐ కు అప్పగించాలని మేము డిమాండు చేస్తున్నాము .

శ్రీ కోట శ్రీనివాస రావు(విజయవాడ-2): అధ్యక్షా, కుమారి ప్రత్యూష మరణం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇన్ని రకాలైన అనుమానాలున్నాయనే విషయం మనవి చేయాలన్నదే నా ఉద్దేశ్యం . ఏ రోడ్డు మీదో, లేక ఏ కుగ్రామంలో ఏదైనా యాక్సిడెంటు జరగవచ్చు, ఒక మర్డర్ జరగవచ్చు, లేకపోతే ఇలాంటి రేప్‌లూ జరుగవచ్చు. కాని వెంటనే వైద్య సౌకర్యాలకు అవకాశం లేని గవర్నమెంటు హాస్పిటల్స్ అక్కడ లేనపుడు, ఈరోజు కొత్తగా వచ్చిన రికగ్నైజ్డ్ హాస్పిటల్స్‌లో ఇలాంటి యాక్సిడెంటు కేసులకు ఇమ్మీడియేట్‌గా వైద్య సహాయం చేయబడుతుందని బోర్డులు కూడా పెట్టుకుంటున్నటువంటి ఈ రోజుల్లో, దగ్గర్లో ఇటువంటి హాస్పిటల్స్ సిద్దార్థరెడ్డి గారికి ఏమీ దొరక్క కేర్ హాస్పిటల్‌కు తీసుకరావడం జరిగిందని పత్రికల ద్వారా, ఇతరత్రా మార్గాల ద్వారా నాకు తెలిసిన సమాచారం.

నేను కూడా ఒక డాక్టర్ కుటుంబం నుంచి వచ్చిన వాణ్ణి. మరణించే పొజిషన్‌లో వున్న వ్యక్తిని ఒక హాస్పిటల్‌కు తీసుకెళ్లినపుడు నాకు తెలిసినంతవరకూ, ఈ బాడీ యొక్క వెయిట్, హైట్ ఇంత, ఒంటి మీద ఇన్ని గాజులున్నాయి, ఇదిగో ఒక చెయిన్ మెడలో వుంది, కట్టుకున్న శారీ కలర్ ఇలా వుంది, ఈ దుస్తులు ధరించిందనే తదితర విషయాలు రికార్డు చేయబడుతాయి. ఆవిధంగా ముందు వివరాలు రికార్డు చేసి, ఆ తర్వాత వైద్య సహాయం చేయడం జరుగుతుంది. ఒక్కొక్కసారి సైమల్‌టేనియస్‌గా అంటే వివరాలను రికార్డు చేయడం , వైద్యం చేయడం రెండూ కూడా ఒకేసారి జరుగుతాయి. ఇంతకుముందు పెద్దలు రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, ఆ తర్వాత కంప్లెయింట్ ఇస్తారు, పోలీసులు వచ్చి పంచనామా చేస్తారు. అది తర్వాతి విషయం . వైద్యం జరిగింది, కుర్రాడు స్పృహలో వుండి ఆ అమ్మాయిని భుజం మీద వేసుకుని తీసుకొచ్చాడని ఓపెన్‌గా అందరికీ తెలిసిన సత్యమే . ఆ పరిస్థితులున్నపుడు తన దగ్గర ఆ టైములో ఇది జరిగిందని వాంగ్మూలం తీసుకోడంలో తప్పు లేదు, అది ఎందుకు జరుగులేదని ప్రజల అనుమానం . రెండవ ప్రశ్న ఏమంటే, వైద్యం చేశారు, చేసిన తర్వాత they declared that Pratyusha was dead. ఆ డెడ్ బాడీని గవర్నమెంటు వాళ్లకు, పోలీసులకు హ్యాండోవర్ చేసేటపుడు, ఇదిగో ఈ డెడ్ బాడీని ఈ పరిస్థితుల్లో, ఈ కొలతలతో , ఈ దుస్తులతో, ఇంత వెయిట్, హైట్‌తో హ్యాండోవర్ చేస్తున్నామని ఆవిధంగా చేస్తారు. అధ్యక్షా, సంఘటన జరిగింది, గవర్నమెంట్ హాస్పిటల్‌కు వెళ్లారు, పోస్ట్‌మార్టం జరిగింది. ఇక్కడ హోంమినిస్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంటులోనే క్లియర్‌గా వ్రాశారు. 26.2.2002 నాడు దర్యాప్తు అధికారి పోస్ట్‌మార్టం రిపోర్టును అందించారు. మెడ మీద ఒత్తిడి, గొంతు పిసకడం వల్ల శాశ్వతంగా శ్వాస ఆగిపోయి మరణం సంభవించిందని క్లియర్‌గా పోలీసులు ఇచ్చిన రిపోర్టు వుంది . ప్రజలకు వున్న పెద్ద అనుమానం ఏమంటే ఏ కేసైనా పోస్టుమార్టం జరిగిన తర్వాత పోలీసులు ఇచ్చిన రిపోర్టును బట్టి దర్యాప్తు జరుగుతుంది. అయితే దాన్ని ప్రక్కన బెట్టి మళ్లీ కేర్ హాస్పిటల్‌కు తీసుకవచ్చి వారు ఇచ్చిన సాక్ష్యాలను బట్టి దర్యాప్తు

జరుగుతోందా? కేర్ ఆసుపత్రి వారు ఇచ్చిన సమాచారాన్ని బట్టి కేసు నడిచేటట్లయితే ఆ బాడీని పోస్టుమార్టంకు పంపించివలసిన అవసరం ఏమిటి? గవర్నమెంట్ పోస్టుమార్టంకు ఎందుకు పంపించాలి? పోలీసులు ఎందుకు ఇన్వాల్వ్ కావాలి? ఈ కేసుకు సంబంధించి వ్యక్తిగతంగా న్యూస్ పేపర్లలో వచ్చిన న్యూస్‌ను మీరు కూడా చదువుతున్నారు, ఇప్పుడు ఆ వివరాల గురించి నేను మాట్లాడడం లేదండీ. ముఖ్యమంత్రిగారు, హోంమంత్రిగారు వాటి మీద చక్కగా దర్యాప్తు చేసుకుంటారు. కేర్ హాస్పిటల్ కేవలం ఒక ఫస్ట్ ఎయిడ్ లా చేయాలే తప్ప లీగల్‌గా ఇంటర్‌ఫియర్ కావడానికి, వారు ఇచ్చిన స్టేటుమెంటును లీగల్‌గా తీసుకోవడానికి వీలు లేదు. గవర్నమెంటు హాస్పిటల్‌లో పోస్టుమార్టం జరిగిన తర్వాత పోలీసు వారు ఇచ్చిన రిపోర్టును బట్టే ఈ కేసు నడవాలి. మళ్లీ కేర్ హాస్పిటల్‌కు ఎందుకు వెళుతోంది? పోలీసు వారు ఇచ్చిన రిపోర్టు మీద ఈ కేసును ఎందుకు నడపడం లేదు? కాబట్టి ఇందులో కొద్దో గొప్పో వ్యవహారం జరుగుతోంది, ఆ పిల్ల తల్లికి అన్యాయం జరుగుతోందని ప్రజలకు అనుమానం వుంది. ప్రజా నాయకుడిగా, ప్రజా సేవకుడిగా నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్‌ను మీముందు, చీఫ్ మినిష్టర్‌గారి ముందు, హోం మినిష్టర్‌గారి ముందు, ఈ సభలో పెట్టాను. దానికి వారు ప్రజలకు ఏమి చెబుతారో చెప్పాలని, చెప్పవలసిన బాధ్యత వారికి వుందని భావిస్తూ, ఈ విషయాన్ని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

**SRI ASADUDDIN OWAISI:** Mr. Chairman, Sir, since incident took place, no clear cut information has come out. More over, according to newspapers that the sons of some Cabinet Ministers in the Government are involved in it. I cannot stoop down to the level of Ruling Party wherein that they targeted the son of the Hon'ble the Leader of the Opposition some time back, which is against the parliamentary practices. I request through you, Sir, what is the real thing in it. the Hon'ble Minister for Home has defended this issue. Now, after going through the statement of the Home Minister, on page 3, he says that the cause of death of Ms. Pratyusha was that due to "pressure over the neck, asphyxia due to manual strangulation". In this case, what was the statement of Mr. Siddartha Reddy? Can the Minister read out that? Apart from that, according to the Law of Evidence, it has to be made clear as to whether the death took place due to murder or due to suicide. A lot of weight is given to the Post Mortem Report and that the concerned Doctor is called over. Why is that different persons have given statements over the incident on the same day? The City Commissioner of Police has given one statement while the Director General of Police has given some other kind of statement. The very Police Department itself is not sure about that the nature of the incident. Are they trying to protect anybody in this issue? What steps are being initiated by this Government to unearth the real facts? More over, day before yesterday, the police took away the negatives of the photographs of the dead body of Ms. Pratyusha which were belonged to a Doctor in Gandhi Medical College. How can they take them? It is against the rules of procedure. The Department of Police has already made up their mind on this issue. The City Commissioner of Police has stated that it was a murder while the the Doctors of Gandhi Medical College has stated that it was a rape. We are not casting any aspersions against anybody. Therefore, I request the Government, through you, Mr. Chairman, Sir, to kindly entrust this issue to the **Central Bureau of Investigation (CBI)** so that real facts would come out, justice could be done to the deceased's parents and the culprits could be punished according to the law. Otherwise, people do not know as to what is happening over this issue on that fateful day.

ఉ. 10.50

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ విషయం ఒక్కసారి పరిశీలిస్తే, దానిలో అనేక రకాల అనుమానాలు, లీగల్ సైడ్‌నుంచి ఆలోచించినా కూడా వస్తున్నాయి. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో 23.2.02 వతేదీ రాత్రి 7.50 నిమిషాలకు ఆ అమ్మాయి హాస్పటల్‌లో చేరినట్లు ఉంది. 24.2.02న ఉదయం గం. 11.45 కు హాస్పటల్‌లో మరణించినట్లు ఉంది. దానిని ధృవీకరించారు. ఈ సమయం అంతా ఏం చేసినట్లు? కనీసం స్పృహలో ఉందా, లేదా అనే క్లారిటీ కూడా లేదు. ఒక వేళ స్పృహలో ఉంటే సంబంధిత పోలీసులు – అసలు పోలీసుల వరకూ అవసరం లేదు, పోలీసులు రికార్డ్ చేసే డైయింగ్ డిక్లరేషన్‌కి చట్టం కానీ కోర్టు కానీ తక్కువ వేల్యూ ఇస్తుంది. డాక్టర్ చేసే డిక్లరేషన్‌కు వేల్యూ ఉంటుంది. డాక్టర్స్ ఆ రకమైన ప్రయత్నం చేశారా? లేకపోతే మేజిస్ట్రేట్ ద్వారా డైయింగ్ డిక్లరేషన్ రికార్డ్ చేయించేందుకు వర్తమానం పంపడానికి ప్రయత్నం చేసిన రికార్డ్

దాఖలా ఉందా? మరొక విషయం. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో లాస్ట్ పేరాలో ఇచ్చారు. '' దర్యాప్తు సందర్భంగా ఇప్పటి వరకు 30 మంది సాక్షులను విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేయడం జరిగింది. ఆసుపత్రి నుండి సంబంధిత డాక్యుమెంట్లను, ఇతర అవసరమయిన సాక్ష్యాలను సేకరించడం జరిగింది. '' అన్నారు. నేను స్వయంగా ఎలక్ట్రానిక్ మీడియాలో చూశాను. కేర్ హాస్పటల్ డాక్టర్స్ ఆ అమ్మాయి ఇంటి నుంచి వెళ్లినప్పుడు వేసుకున్న బట్టలను డిస్‌పోజ్ చేశామని అన్నారు. ఇదంతా ప్రెస్ మీట్ తరువాత లోపల నుంచి బయటకు పరిగెత్తుకుని వచ్చి చెప్పారు. అసలు వారు ఏ అధికారంతో బట్టలను డిస్‌పోజ్ చేశారు? డైయింగ్ డిక్లరేషన్ తీసుకునే ప్రయత్నం కూడా చెయ్యలేదు. బట్టలకు సంబంధించి, వాటిని ప్రిజర్వ్ చేసి, సంబంధిత ఏజెన్సీకి అప్పగించలేదు. ఇది సాక్ష్యాలను సప్రెస్ చెయ్యడం కాదా? కేర్ హాస్పటల్ మీద కేసు పెట్టాము అన్నారు. పెడితే ఏ క్రైమ్ నెంబరు క్రింద నమోదు చేశారు? ఏ సెక్షన్ క్రింద చేశారు? అసలు వాస్తవాలు మభ్యపెట్టి, ఈ కేసుకు సంబంధించి సాక్ష్యాధారాలు బయటకు రాకుండా చేసిన వారు కేర్ హాస్పటల్ వారని ప్రజలు అనుకుంటున్నారు. ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఏం చెబుతోందో తెలీదు. ఒక్క విషయం మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా చెప్పాలి. నెగిటివ్స్, ఫోరెన్సిక్ ల్యాబ్‌కు సంబంధించినవి పోలీసు వారు తీసుకున్న విషయం నిజమా, కాదా? అవి ఉన్నాయా, లేదా? దుస్తులకు సంబంధించి – ఆ అమ్మాయి ధరించినవి కావాలి కానీ ఏదో ఒకటి కాదు. ఇదెట్లా ఉందంటే మా ఆంబోతి లక్ష్మి కేసులో ఏవో బట్టలు పంపినట్లు ఉంది. ఏవి పంపితే వాటినే ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ పరీక్ష చేస్తారు. ఆ బట్టలు ఆమెవా, కాదా అనేది వారు నిర్ధారణ చెయ్యరు. జీవం గల ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ దానిని నిర్ధారణ చెయ్యాలి. ఆ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి జీవం ఉందా, లేదా? ఇన్వెస్టిగేట్ చేసి నిర్ధారణ చేశారా? జవాబు ఉందా,చి లేదా? ఏ పంచనామా ద్వారా ఇచ్చారు? పంచనామా అనేది తప్పనిసరిగా ఉండాలి. పోలీసులే తప్పనిసరిగా పంచనామా చెయ్యాలి. ఏ పంచనామా చేసి, ఆ దుస్తులను సీజ్ చేసుకున్నారు? వివరాలు చెప్పాలి. నొవొక్రాన్ చావుకి కారణం అన్నారు. దానికి సంబంధించి విపరీతమైన వాసన ఉంటుంది. నేను రైతును. నాకు తెలుసు. డాక్టర్స్ చెబుతున్నారు, వాసన రాలేదని. అసలు అది నొవొక్రాన్ అవునా, కాదా? ఆత్మహత్య చేసుకోడానికి తాగింది అనుకుంటే ఆ టిన్‌ను సేకరించడానికిఆ ఏజెన్సీ ప్రయ్నం చేసిందా? దానిని పోలీసులు ఇన్వెస్టిగేట్ చేశారా? దాని విషయం తేటతెల్లం చెయ్యాలి. ఇప్పుడయినా సరే ఆ ఫోరెన్సిక్ విభా గం నుంచి వచ్చిన స్టేట్‌మెంట్, పోలీసు వైపు నుంచి వచ్చిన స్టేట్‌మెంట్ ఒకటి రాగానే వెంటనే తరువాతి రోజే మరొక స్టేట్‌మెంట్ వచ్చింది – ఈ ఆతృతకు కారణం ఏమిటి? తొందరపాటు చర్యకు కారణం ఏమిటి? ఫోరెన్సిక్ సైన్స్ నుంచి వచ్చిన ఆయనకు మెమొ ఇచ్చారట. తెలంగాణా ప్రాంతంలో నటులే తక్కువ. అందులో వెనుకబడిన నల్గొండ జిల్లా నుంచి ఆ అమ్మాయి వచ్చింది. ఆయన ఒక యాంగిల్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరు ఎందుకు స్టేట్‌మెంట్స్ ఇవ్వడంలో తొందర పడ్డారు? ఏ రకమైన చర్య పోలీసు అధికారి మీద తీసుకున్నారు? ఆ అమ్మాయి హైదర్‌గుడా వరకు వచ్చి నొవొక్రాన్ పర్చేజ్ చేసినట్లు చెప్పారు. ఏ షాప్‌లో పర్చేజ్ చేశారనేది తెలుసుకున్నారా? ముఖ్యమంత్రిగారికి మా సి.పి.ఐ (ఎం) తరఫున మా కార్యదర్శిగారు లెటర్ వ్రాయడం జరిగింది. వారు వెంటనే రెస్పాండ్ అయినారు. లెటర్ వ్రాసి, మెటీరియల్ ఏదయినా ఉంటే ఇవ్వమని అడిగారు. తరువాత తల్లిని పిలిచి అడిగారు. వామ్టింగ్ వాటర్ ప్రిజర్వ్ చేసినది వాస్తవమేనా? అది అ వాటరేనా? మరొకటా? ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిన దుస్తులు ఆమెవేనా? మైనర్ ఇంజ్యూరీస్ ఉన్నట్లు చెప్పారు. భౌతికంగా చూసిన డాక్టర్స్ సర్టిఫై చేస్తున్నారు. ఇది పరిగణనకు రాదా? కేర్ హాస్పటల్ చాలా ఆధునికమైన హాస్పటల్. నాకు తెలిసిన డాక్టర్స్‌ను అడిగాను. గాయాలు కాకుండా విషాన్ని విరుగుడు చేసే విధానం ఉంది. కట్ చెయ్యవలసిన అవసరం లేదు. గాయాలు కాకుండా చెయ్యవచ్చు. తొడకి కాట్లు పెడతారా? ఈ రకంగా అనాగరికమైన విధానంలో ట్రీట్‌మెంట్ జరిగిందా? చివరకు మంత్రిగారికి చెబుతున్నాను, వారి స్టేట్‌మెంట్ మీద ఆధారపడితే న్యాయం జరగదు. దానిని తయారు చేసిన వారు సక్రమంగా చెయ్యలేదు. ఇప్పటికయినా మేము కోరేది, ప్రాపర్‌గా జరగాలంటే, న్యాయం జరగాలంటే ఖచ్చితంగా సి.బి.ఐ ఎంక్వయిరీతో పాటు న్యాయవిచారణకు ఆదేశించండి. వేరియస్ ఫ్యాక్ట్స్ బయటకు రావాలి. దుస్తులు ఏమయినాయి? పంచనామా అదేనా, కాదా అనేది నిర్ధారణ కావాలి. వాంప్టింగ్ అయిన వాటర్ అసలుదేనా, ల్యాబ్‌కి పంపింది ఏది అనేది తెలియాలి. ఫోరెన్సిక్ వారికి ఏది పంపితే అదే టెస్ట చేస్తారు. అదేనంటే న్యాయం ఎట్లా అవుతుంది? మంత్రిగారిని కోరుతున్నాను. పెద్దల పిల్లలు ఉన్నట్లు, మాజీ ఎం.ఎల్.ఎ పిల్లలు ఉన్నట్లు పత్రికలలో వస్తోంది. ఎవరయినా కానీ తేలాలి. సంబంధిత పెద్దలు ఎంకరేజ్ చేస్తే జరిగిందని ఎవరూ అనరు. నిజాయితీగా నిరూపించాలంటే ప్రభుత్వం వెంటనే రియాక్ట్ కావాలి.సి.బి. ఐకి

కేసు అప్పగించాలి. న్యాయ విచారణ చెయ్యాలి. మహిళల ఆత్మహత్యలు జరుగుతూ ఉంటాయి. వాటి ప్రేరణకు కారణం ఏమిటి? మననుంచే ఇన్ని రకాలుగా కాంట్రడిక్షన్స్ ఉంటే ఎవరు చేస్తారు? తల్లి విషం పెట్టినట్లు లేదా ఈ ఇన్వెస్టిగేషన్? ఏ మహిళలు అధికారం మీకు ఇచ్చారని అంటున్నారో ఆ మహిళలు ఉద్రిక్త వాతావరణంలో ఉన్నారు. వారి ఉద్రిక్తతకు బలి కావద్దు. వాస్తవ పరిస్థితి తీసుకురాకపోతే, న్యాయం జరగకపోతే,తప్పకుండా వారి ఉద్రేగానికి బలి అవుతారు.

ఉ. 11.00

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఈ వాస్తవాలు అన్నీ బయటకు తీసుకురావాలి అన్నారు. ఒవైసీగారు మాట్లాడుతూ ఆ అబ్బాయి స్టేట్‌మెంట్ చదవాలి అన్నారు. నేను స్టేట్‌మెంట్‌లో చాలా క్లియర్‌గా ఇచ్చాను. ఏ విధంగా ఇన్సిడెంట్ జరిగింది అనేది చెప్పాను. తల్లి ఎఫ్.ఐ.ఆర్ ఇచ్చింది. దాని మీద ఫాలో అప్ యాక్షన్ ఏం తీసుకున్నామనేది మెన్షన్ చేశాను. దానికి పోయే ముందు స్టేట్‌మెంట్ చదివి, తరువాత నోముల నర్సింహయ్య, ఇతర సభ్యుల అంశాలకు క్లారిఫికేషన్ ఇస్తాను.

"Statement of Siddartha Reddy recorded by XIV Metropolitan Magistrate, Hyderabad on 03-02-2002 from 10.20 P.M. to 11.00 P.M. at CARE Hospital, Banjara Hills, Hyderabad - On 23.02.2002, at about 5.30 or 6.00 P.M., I picked Pratyusha in my car at Amrutha mall, Somajiguda. We roamed in the car, driven by me, for about one hour discussing about our marraige since her mother agreed to the proposal whereas my parents were against it. One Siri, cousin of Prathyusha had dropped Pratyusha at Amrutha mall and went away. For the last (6) Six years, myself and Pratyusha had been in love. After discussion, as stated above roaming in the car, both of us decided to die. Then we went to a pesticide shop in Himayatnagar and bought one pesticide bottle and also a bottle of coke to mix the pesticide in the coke. We also bought a knife at Food World, Himayathnagar and opened the pesticide bottle with it. Then we went to Blue Fox Hotel lane and thrown down half the coke drink and then I had it. Then suddenly we thought we did not want to die. Therefore, both of us came to this hospital and drove the car. As soon as we arrived, Pratyusha vomited outside at the parking place and fainted. She was taken into the hospital on a wheel chair. I walked in and vomited in the I.C.U. Ward"

ఈ కేసులో ఒకసారి చూస్తే, రకరకాలైన స్టేట్‌మెంట్స్ పత్రికలలో వస్తున్నాయి. అనేక రకాలైన వార్తల మూలంగా రకరకాలైన అనుమానాలు వస్తున్నాయి. ఈ కేసు ఇన్వెస్టిగేషన్‌లో ఉంది. ఈ కేసు విషయంలో నార్మల్‌గా ఫోన్ చెయ్యగానే పంజగుట్ట పోలీసులు సూసైడ్ అనుకున్నారు.పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ వచ్చి, అనుమానం వస్తే, గొంతు పిసికి చంపారు అంటే మర్డర్ లాగా ఉందని, ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. హైదరాబాద్ సిటీలోను, అదే విధంగా అన్ని ప్రాంతాలలోను సమస్యలున్నాయి. సీరియెస్‌గా మేము ఆలోచిస్తున్నాము. ఏం చెయ్యాలని చూస్తున్నాము. లా అండ్ ఆర్డర్ డ్యూటీ చేసే వారు ఈ ఇన్వెస్టిగేషన్ చేస్తారు. దీని వల్ల మరొక ప్రాబ్లం వస్తుంది. They will run away. తరువాత తీసుకోవడం, ఇవన్నీ నార్మల్‌గా జరుగుతాయి. క్రైమ్ ఇన్వెస్టిగేషన్, లా అండ్ ఆర్డర్ సెపరేట్ చెయ్యాలని ఉంది. అది తరువాత చేద్దాము. చార్మినార్ బ్యాంక్ ఛైర్మన్ అప్పుడే చనిపోయారు. దాని వెనక పడ్డాము. అదే జ్యూరిస్‌డిక్షన్. దాంతో ఇది డిలే అయింది. ఈ అబ్బాయి, అమ్మాయి కూడా బ్యూటీ పార్లర్ నుంచి వెళ్లారు. హిమయత్‌నగర్‌లో మా వాళ్లు ఇన్వెస్టిగేట్ చేశారు. వారు తిరుగుతూ, తిరుగుతూ హిమయత్‌నగర్ వెళ్లారు. హైదర్‌గుడాలో రేవతీ ఏజెన్సీ నుంచి నొవాక్రాన్ తీసుకున్నట్లుగా గుర్తించారు. అమ్మిన వ్యక్తిని గుర్తించారు. షాపులోరికార్డు ఉంది. One bottle of pesticide in a plastic tin was sold on 23rd February, 2002 by the Sales Boy, Mr. Anil Kumar S/o. Ravi Kumar and when the latter was brought to the hospital, సిద్ధార్ధ రెడ్డి కూడా అతనిని ఐడింటిఫై చేశారు. హాస్పటల్ వద్దకు తీసుకువస్తే, గుర్తించడం జరిగింది. శివ మెడికల్ అండ్ జనరల్ స్టోర్, స్ట్రీట్ నెం.15 హిమయత్‌నగర్ నుండి కోక్ తెచ్చారు.. అది కూడా ఐడింటిఫై చెయ్యడం జరిగింది. బ్లూఫాక్స్ హోటల్ లేన్ వద్ద కారు పార్క్ చేశారు. ఫుడ్ వరల్డ్ నుంచి రెండు క్యాడ్‌బరీ చాక్లెట్స్, నైఫ్ కొన్నారు. ఏ టైంలో కొన్నారో రిసీట్ కూడా ఉంది. కత్తి దొరికింది. ఇంకా ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. మొత్తం స్నేహితులను, సంబంధిత వ్యక్తులను, పోలీసులను, డాక్టర్ల నుండి స్టేట్‌మెంట్ తీసుకుని రికార్డ్ చెయ్యడం జరిగింది. సుమారు 30

మందిని ఇన్వెస్టిగేట్ చేసి స్టేట్‌మెంట్ తీసుకున్నాము. మొత్తం ఈ సంఘటన మీద ఒక ఐ.పి.ఎస్ అధికారిని వేశాము. సి.సి.ఎస్ నుంచి వారి ఆధ్వర్యంలో ఎంక్వయిరీ జరుగుతోంది. ఆ మధ్యన వారి మదర్ ముఖ్యమంత్రిగారిని కలుసుకున్నారు. సి.ఐ.డికి ఇస్తే బాగా జరుగుతుందని అంటే సి.ఐ.డికి కేసు ఇచ్చాము. డి.జి లెవెల్‌లో డీటెయిల్డ్‌గా ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. అంతే కాకుండా సి.ఐ.డి డిపార్ట్‌మెంట్ అంటే కొంత చెప్పాలి. We had a open discussion in which we had discussed on various aspects viz., strenghening of the department, rectifying defects and loopholes. అప్పుడు చెప్పాను. సి.ఐ.డి మీద చాలా విమర్శలు వస్తున్నాయి. దీనిని స్ట్రెంగ్తెన్ చెయ్యాలి, చాలా వేకెన్సీలున్నాయి, చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి , స్టాఫ్ కావాలి. వీక్‌నెసెస్ ఏమిటి, క్రెడిబిలిటీ ఏ రకంగా పెరగాలి అనేది చెప్పాము. అది వాస్తవం. అది పత్రికలలో వచ్చింది. Credibility of the Department has to be strengthened. ఆర్గనైజేషన్‌ను ఇంకా బాగా, సైంటిఫిక్‌గా చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాము. Already we are doing that job. రకరకాల ఎలిగేన్స్ వస్తున్నాయి. ఈ ఇష్యూలో రకరకాలుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇన్వెస్టిగేషన్‌లో ఇంకా అనుమానాలు వస్తున్నాయి. ప్రతి దాని మీద కూడా వెంటనే చెప్పాలంటే సాధ్యం కాదు. ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. ఈ స్టేజ్‌లో పత్రికలలో వస్తున్న ప్రతి వార్తకు జవాబు చెప్పాలంటే సాధ్యం కాదు. ఆ విషయం మనం కూడా అర్థం చేసుకోవాలి. పత్రికలలో చూస్తున్నాము. ఎన్నో రకాలుగా చెబుతున్నారు. మంత్రులున్నారని, మంత్రుల పిల్లలున్నారని అన్నారు. ఎవరు అని చెప్పడం లేదు. అది కూడా వస్తే ఇన్వెస్టిగేట్ చేయడానికి అభ్యంతరం లేదు. చాలా స్పష్టంగా ఉంది. మా పిల్లలు బయట ఉన్నారు. ఎవరూ కూడా ఇక్కడ లేరు. తెలంగాణాలో సీనియర్ మంత్రులు అన్నారు. శ్రీహరి గారికి ఆడపిల్లలే. జనార్ధన రెడ్డిగారి పిల్లలు బయట ఉన్నారు. ఇక్కడ లేరు. ఆ అమ్మాయిని గొంతు నులిమి చంపారు అని, పొలిటీషియన్స్ ఉన్నట్లున్నారు అంటూ ఊహాగానాలు రాస్తూ పోతే అనుమానాలు వస్తున్నాయి. అనుమానాలు చెబుతూ పోతుంటే అంతం ఉండదు. ఇటువంటి అనుమానాలకు ఎవరూ జవాబు ఇవ్వలేరు. ఫ్యాక్ట్స్ ఉంటే, రియలిస్టిక్‌గా ఉంటే చెయ్యవచ్చు. లేకపోతే పతి అనుమానం ఉంటుంది. '' మా పిల్లలు లేరు'' అని మేము చెప్పుకోవలసిన పరిస్థితి వస్తోందంటే ఏ స్థితికి దిగజారిపోతున్నామో ఒక్కసారి మనమంతా ఆలోచించుకోవాలి. దీని మీద సభ్యులంతా అడిగారు. సభ్యులే కాక బయట కూడా మీడియాలో రకరకాలుగా రావడం, రకరకాల ఇన్వెస్టిగేషన్స్‌తో,స్టోరీస్‌తో కన్‌ఫ్యూజన్ వచ్చింది. గవర్నమెంట్ ఏ మాత్రం ఇబ్బంది పడే పరిస్థితి లేదు. సి.బి.ఐ, జ్యుడిషియల్ ఎంక్వయిరీకి అంగీకరిస్తాము. దీనికి సంబంధించి ఎటువంటి సమాచారం గౌరవ సభ్యుల వద్ద ఉన్నా, బయట వారి వద్ద ఉన్నా, ఇవ్వాలని కోరుతున్నాను. ఎంక్వయిరీలో ఎటువంటి వ్యక్తులు బయట పడినా, రియలిస్టిక్‌గా, నేను ప్రామిస్ చేస్తున్నాను – జూబ్లీ హిల్స్ బాంబ్ ప్రేలుడు కేసులో దోషులను బయటకు ఏ విధంగా తెచ్చామో అ మాదిరిగా ఖచ్చితంగా కఠినంగా శిక్షించడం జరుగుతుంది. ఏ కార్నర్‌లో కూడా వదిలిపెట్టము అని హామీ ఇస్తున్నాను. స్పెషల్ కోర్ట్ కాన్‌స్టిట్యూట్ చేస్తాము. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి, సి.బి.ఐ ఎంక్వయిరీకీ ఒప్పుకుంటాము. వెంటనే కేసు ట్రాన్స్‌ఫర్ చేస్తాము. సభ్యుల వద్ద కానీ, పత్రికల వారి వద్ద కానీ బయట ఎవరి వద్దనయినా సమాచారం ఉంటే దయచేసి మాకు పంపవలసినదిగా కోరుతున్నాను.

ఉ 11.10

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగ్త్యాల):– స్మాల్ సజెషన్ సర్.

ఛైర్మన్:– జుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకున్నారు. ఇంకా ఏమిటి?

శ్రీ టి. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ హోమ్ మినిస్టర్ గారు సిబిఐకి కాని , జుడిషయల్ కాని అంగీకరిస్తాము అన్నారు. సిబిఐ కాని, జుడిషయరీ కాని ఎవిడెన్సు ప్రకారం పోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానో లేక అవగాహన లోపం వల్లో పోలీసు యంత్రాంగం కేస్ నీరుగారుస్తున్నారని చెప్పక తప్పదు.

(అంతరాయం)

174 సిఆర్‌పి క్రింద కేసు నమోదు చేసి విచారణ చేయడం సహజమే. ఇక్కడ కూడా 174 సిఆర్‌పిసి క్రింద నమోదు చేసి విచారణ చేపట్టడం చేయాలి. 174 సిఆర్‌పి క్రింద విచారణ చేపట్టిన తరువాతనే వాస్తవంగా మృతికి కారణం ఏమిటి అన్నది నిర్ధారణ చేయాలి. నిర్ధారణ చేసుకుని అప్పుడు సెక్షన్ 174 క్రింద నమోదు చేసిన కేసును మన పోలీసు యంత్రాంగం 302 ఐపిసి కి మార్చడం జరిగింది. గౌరవ హోంమినిస్టర్ గారు చెప్పిన విచారణ వివరాలు పూర్తి గా ఇది హత్య కాదు ఆత్మహత్య అన్న విధంగా వారి ఇన్వెస్టిగేషన్ కొనసాగుతున్నది. Even if we believe it to be suicide also. 306 ఐపిసి క్రింద దోషులకు సిద్ధార్థ రెడ్డికి వారి తలిదండ్రులకు శిక్ష వేయించడానికి అవకాశం ఉంది. కాని పోలీసు ఉద్దేశపూర్వకంగా దానిని 302 అని కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేసి చేయడం వల్ల జుడీషియరీ ఏదైతే ఉన్నదో బెనిఫిట్ ఆఫ్ డౌట్ క్రింద దొరకడానికి అవకాశం ఉంది. 302 క్రింద ఆల్టర్ చేయకుండా 174 సెక్షన్ సిఆర్‌పి లోనే ఇన్వెస్టిగేషన్ కొనసాగించి తదుపరి విచారణ ప్రారంభమైన తరువాత పెదర్ ఇటీజ్ 302 ఆర్ 306 మీరు ఛార్జి చేసినట్లయితే అక్యూజ్డ్‌కు తప్పక శిక్ష పడుతుంది. మీరు ఒక వైపు 302 లో ఐపిసి క్రింద కేసు నమోదు చేసి విచారణ చేస్తే ఇంకో వైపు Total evidence you are leaving it to 306 IPC. Even if you charge at Section 302 they will be at benefit of doubt.

చైర్మన్:- జీవన్ రెడ్డి గారు, ప్లీజ్ మీరు కూర్చోండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- దయచేసి సిబిఐ కి అప్పచెప్పడం అని కాదు. పొరపాటు జరిగింది. ఆ పొరపాటు జరిగిన దానిని పోలీసు యంత్రాంగం పైన చర్య తీసుకోవాలి. కేర్ హాస్పిటల్ యాజమాన్యం పైన చర్య తీసుకోవాలి.

చైర్మన్:- అవన్నీ వారు చూస్తారు. జుడిషియరీ ఎంక్వయిరీకి ఆర్డర్ చేస్తామన్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, స్మాల్ టెక్నికాలిటీ ఇస్యూ. జీవన్ రెడ్డి గారు లాయర్. ఆయనకు అన్ని సెక్షన్స్ తెలుసు. నేను కూడా అదే అడిగాను. దానిని ఇమీడియట్లీ ఆల్టర్ చేశారు.

(జీవనరెడ్డి గారిని ఉద్దేశించి ) మీరు కూర్చోండి సార్. దిసీజ్ నాట్ ఎ కోర్ట్. ఇటీజ్ అసెంబ్లీ.

174 నుంచి ఎందుకు ఇమీడియట్‌గా ఆల్టర్ చేశారని నేను అడిగాను. మీకు వచ్చిన డౌటే నాకు కూడా వచ్చింది. విత్ ఎ లిటిల్ నాలెడ్జ్. ఒరిజినల్‌గా 174 వేసిన తరువాత In the meanwhile there is a preliminary enquiry. పోస్టుమార్టం రిపోర్టులో గొంతు పిసికి చంపేశారని ఏదైతే వచ్చిందో ఇమీడియట్‌గా సెక్షన్ ఆల్టర్ చేశారు. సెక్షన్ ఆల్టర్ చేసి they are investigating from that angle also. కనుక మీరు అన్నట్లుగా ఫైనల్ ఇన్వెస్టిగేషన్‌లో ఏ విధంగా అన్నది తేలుతుంది. తేలిన తరువాత సెక్షన్స్ చేస్తారు. ఆ విధమైన సెక్షన్స్ పెట్టి ఫైనల్‌గా ఛార్జిషీట్ చేయడం జరుగుతుంది. ఇన్వెస్టిగేషన్‌లో ఉంది కనుక అది జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- నాది ఒక సజెషన్. ఐ యామ్ జస్ట్ సజెస్టింగ్.

చైర్మన్:- ఏమిటండీ? We are not discussing. It is only clarification. ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– ఒక్క సజెషన్. Let my views be taken into consideration. అధ్యక్షా, హోమ్ మినిస్టర్ గారు చెప్పినట్లు మృతికి కారణం గొంతు నులిమి చంపబడింది అని నిర్ధారణకు వచ్చిన తరువాత మీరు 302 ఐపిసి క్రింద సెక్షన్ ఆల్టర్ చేశారు. విచారణ మొత్తం సెక్షన్ 306 కి పట్టుకుపోతున్నారు. ఇది ఆత్మహత్య అనే విధంగా విచారణ కొనసాగుతుంది. ఆ విధంగా అధారాలు లభ్యం అవుతాయి. మీరు కేసు 302 క్రింద రిజిస్టర్ చేసి 306 క్రింద ఛార్జ్ చేసినా కూడా definitely, it is leading to suspicion. వారికి బెనిఫిట్ ఆఫ్ డౌట్ దొరికే అవకాశం ఉంది. ఇక్కడ మన పోలీసు యంత్రాంగం పొరపాటు చేసింది.

చైర్మన్:– జీవన్ రెడ్డి గారూ కూర్చోండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– విచారణ ప్రారంభమైన తరువాత సెక్షన్ ఆల్టర్ చేశారు.

బెల్

నేను వాల్యుబుల్ సజెషన్స్ ఇస్తున్నాను. ఎలా చేయకపోతే ఎలా?

CHAIRMAN: You are adding to the confusion. You are not giving any points.

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడడానికి తయారుగా ఉన్నారు. అందుకని దాని కంటే ముందు నాకు చిన్న క్లారిఫికేషన్ కావాలి. సరే ఆల్టర్ చేశారు. లీగల్లీ దే ఆర్ కరక్ట్. మా మిత్రుడు ఏ విధంగా అనుకున్నారో నాకు అర్థం కావడం లేదు. ఒక్కటైతే నిజం. మంత్రి గారు చెప్పినప్పుడు ఆ అమ్మాయి ఆరోజు ఇంటిలో నుంచి వచ్చిన బట్టల విషయం ప్రస్తావించలేదు. కేర్ హాస్పిటల్ వారు ఆ బట్టలు అవన్ని కూడా డిస్పోజ్ చేశారు. రెండవ విషయం. వాటర్. ఆ అమ్మాయితో వాంప్టింగ్ చేయించిన వాటర్ గురించి ఎలా Under what Panchanama they have seized it? దానికి సంబంధించి రెండు విషయాలు తేలాలి. తరువాత ఫొటోగ్రాఫర్ ఏదైతే ఎక్స్టర్నల్ ఇంజురీస్ నెగటివ్స్ తీసుకున్నాము అన్నారో దాని విషయం కూడా ముఖ్యమంత్రి గారి సమాధానంలో రావాలి. హోం మినిష్టర్ గారు చెప్పలేదు. ఏసిపి లీవ్‌లో వెళ్లాడు అన్నారు. మాకు తెలియదు. మాకు తెలిసింది అది. ఇది నిజమో, కాదో కాస్త నివృత్తి చేయండి. నేను తమరిని కోరేది సిబిఐ టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి ఇమీడియట్‌గా చేయించండి. కొంత సమయం తరువాత వేస్తే దాని వల్ల ఉపయోగం ఉండదు.

శ్రీమతి జి. అరుణ కుమారి(చంద్రగిరి):– అధ్యక్షా, లేడీస్‌కు అవకాశం ఇవ్వరా?

CHAIRMAN: No. I am going to close the issue.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఏమైనా డౌట్ ఉంటే మళ్లీ క్లారిఫికేషన్ అడగండి. మినిస్టర్ గారు చాలా క్లియర్‌గా చెప్పారు. ఈ కేసు పేపర్లో రావడం కానీ, కొంతమంది స్టేట్‌మెంట్స్ ఇవ్వడం కానీ , కొంతమంది రూమర్స్ క్రియేట్ చేయడం కానీ సీరియస్ థింగ్స్ చూసినప్పుడు చాలా బాధాకరంగా ఉంది. కొన్ని చోట్ల తప్పులు జరిగాయి అన్నారు. అంతలో తొందరపాటుగా కొన్ని స్టేట్స్‌మెంట్స్ వచ్చాయి. ఫస్టఫాల్ నాకు ఈ కేసు గురించి వచ్చినప్పుడు సిద్ధార్థ రెడ్డి గారు మైసూరా రెడ్డి గారి మేనల్లుడు అన్నారు. నాకు డౌట్ వచ్చి వెరిఫై చేస్తే ఆయన మేనల్లుడు కాదని, ఆయనకు సంబంధం లేదని తెలిసింది. అది అయిన తరువాత ఎంత బాధ్యతా రహితంగా ఉంటుందంటే – సిపిఎమ్ స్వరాజ్యలక్ష్మి గారు మా పార్టీ ఆఫీసులో నేను కనుక్కుంటే మా వాళ్లు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ దూరదర్శన్‌లో మాట్లాడుతూ సీనియర్ మంత్రి, పోలీసులను కంట్రోలు చేసే మంత్రి ఆయన

అబ్బాయిలు ఇన్వాల్వ్ అయ్యారు అన్నారు. ఫర్దర్‌గా ప్రెస్ వారిని అడిగాము. ఆయన అబ్బాయిలు ఇక్కడ లేరు అంటున్నారు మరి ఎవరు అంటే ఇన్ని చెప్పినా మీకు అర్థం కాలేదా, పోలీసులను కంట్రోలు చేస్తారు అని చెప్పినా తెలియలేదా, హోమ్ మినిస్టర్ గారిఅబ్బాయిలు అంటున్నారు – మీకు తెలియదా, మీరు అలాగే మాట్లాడతారు అన్నారు. వారి అబ్బాయిలలో ఒకరు పూనాలో ఉన్నారు. ఇద్దరు అబ్బాయిలు ఇండియాలో లేరు. అమెరికాలో చదువుకుంటున్నారు. ఎంత బాధ్యతా రహితంగా ఉందో చూడండి. ఏదో ఒక రకంగా బురద చల్లాలనే ఉద్దేశం. ఇప్పుడు అందరూ ఉన్నారని చెప్పి కాంగ్రెస్ శాసన సభ్యులు మాట్లాడుతూ మంత్రుల కొడుకులున్నారని, స్నేహితులు ఉన్నారని అంటున్నారు. ఒవైసీ గారు అదే చెబుతున్నారు. ఎక్కడా, పేరు ఎవరూ చెప్పడం లేదు. కొంతమంది పేర్లు రాయమని చెబుతున్నారు కానీ పేర్లు చెప్పడం లేదు. అందుకని ప్రెస్ వారు రాయడం లేదు. ఎంతో బాధాకరం . అధికారంలో ఉంటే ఇదంతా చేయడం మంచిది కాదు. కరక్టు కాదు. నా దగ్గరకు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది.

(అంతరాయం)

ఉ.11.20

అట్లా బాధ్యతా రహితంగా ప్రవర్తించడం కాదు. ఎన్నో విషయాలు చూస్తున్నాము. నేను ఎక్కడా అభ్యంతరం చెప్పడం లేదు. చాలా సీరియస్‌గా వున్నాను. ఎవరయినా సరే యిప్పుడు మాట్లాడిన వ్యక్తులు కొంత యిన్ఫర్మేషన్ యిస్తే చాలా సంతోషపడేవాడిని. " ఇలా జరిగింది. నా దగ్గర యిన్ఫర్మేషన్ వుంది " అంటే చాలా సంతోషపడే వాడిని. అది యిన్వెస్టిగేషన్‌కు ఉపయోగపడేది. సినిమా అసోసియేషన్ వారు నా దగ్గరకు వచ్చారు. డిటెయిల్స్ నాకు చెబితే యిమీడియేట్‌గా సిపికి ఫోన్ చేసి ఎట్టి పరిస్థితుల్లోను కేస్ ఎస్టాబ్లిష్ చేయాలని వారికి చెప్పి డే టు డే ఫోన్‌లో మాట్లాడడం రెండు మూడు మీటింగ్స్ పెట్టడం జరిగింది. ఫర్‌దర్‌గా ఆమె తల్లి నుండి ఎక్కువ సమాచారం వస్తుందని – బిఫోర్ టేకింగ్ ద మీటింగ్ – ఆమెను రమ్మని, " ఎవరి మీద అనుమానం వుంది? ఎట్లా ఎట్లా జరిగింది? అన్నీ క్రోనలాజికల్ ఆర్డర్‌లో చెప్పండి" అని అడిగితే " అమ్మాయికి అంతకుమునుపే సిద్ధార్థ రెడ్డితో ప్రేమ వ్యవహారాలు వున్నాయి . అమ్మాయి బ్యూటీ పార్లర్‌కు పోయింది. మార్నింగ్ ఫోన్ వచ్చింది. అమ్మాయి, అబ్బాయి యిద్దరూ మాట్లాడుకున్నారు. గొడవపడ్డారు. వాళ్ల మదర్ నుండి ఫోన్ వచ్చిందని, వాళ్ల మదర్ ఒప్పుకోలేదని అతను చెప్పాడు" అని ఆమె చెప్పడం జరిగింది. సాయంత్రం నాలుగున్నర గంటలకు అమ్మాయి సోమాజీగూడాలోని ఫ్రెడిస్ బ్యూటీ పార్లర్‌కు వెళ్లింది. సాయంత్రం 4. 46 నిముషాలకు సిద్ధార్థ రెడ్డి నుండి మొబైల్ టెల్ ఫోన్ వచ్చింది. సాయంత్రం 5.45 నిముషాలకు ఆ అమ్మాయి రెడీ అవుతూ వుంటే, " సిద్ధార్థ బైట వున్నాడు " అని ఆ అమ్మాయితో వచ్చిన సిరి అనే అమ్మాయి చెప్పడం జరిగింది. ఆ అమ్మాయి" బయటకు వెళ్లి పలకరిస్తూ వుండు. నేను వస్తాను " అని సిరిని బయటకు పంపించడం, సాయంత్రం 6.15 నిముషాలకు ప్రత్యూష బయటకు రావడం, తరువాత వారిరువురు ఒకరిని ఒకరు చూసుకొని ఏడవడం, ఏడ్చిన తరువాత " ఇక్కడ ఏడుస్తే బాగుండదు. ఇప్పుడే వస్తాము, యిక్కడే వుండు " అని సిరితో చెప్పి యిద్దరూ కలిసి ఆయన కారులో బయటకు పోవడం జరిగింది. ఇవన్నీ కూడా సాయంత్రం 6.20 నుండి రాత్రి 7.50 నిముషాల లోపల, అంటే హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యే లోపల జరిగాయి అధ్యక్షా. రాత్రి 7.50 నిముషాలకు జరుగుతే, సెల్ ఫోన్స్ సీజ్ చేయవలసిందిగా చెప్పాను. మినిట్ టు మినిట్ క్రోనలాజికల్‌గా హోం మినిస్టర్ గారు కొన్ని ఎవిడెన్సెస్ యిచ్చారు. ఎక్కడ పాయిజన్ తెచ్చుకున్నారో, ఎక్కడ కోక్ తెచ్చుకున్నారో, నైఫ్ ఎక్కడ తెచ్చుకున్నారో, ఆ డిటెయిల్స్ అన్నీ యిచ్చారు. అదే మాదిరిగా ఇవన్నీ అవుతూ వుంటే ఆ మధ్యలో అతను తన ఫ్రెండ్స్‌తో సెల్ ఫోన్‌లో మాట్లాడారు. అవి కూడా ట్యాప్ చేసి సీజ్ చేశాము. సాయంత్రం 6.32 నిముషాలకు సిద్ధార్థ, భాస్కర్, రాఘవ, రంగ, సూరజ్‌లతో ఫోన్‌లో మాట్లాడడం, ట్యాంక్ బండ్ దగ్గర వున్నట్లు చెప్పడం జరిగింది. ఇన్ఫర్మేషన్ , ఎక్కడ మాట్లాడింది టెలిఫోన్ డిటెయిల్స్ కన్‌ఫర్ చేస్తే వారు చెప్పిన విషయాలు , సాయంత్రం 6.35 నిముషాలకు ఇంటికి ఫోన్ – అంటే సిద్ధార్థ మొబైల్ నుండి ప్రత్యూష తన ఇంటికి ఫోన్ చేయడం – జరిగింది. సాయంత్రం 6.32 నిముషాలకు నైఫ్, చాకొలేట్స్ కొనడం అన్ని క్రోనలాజికల్ ఆర్డర్‌లో ఎనలైజ్ చేయడం జరిగింది. రాత్రి 7. 45 నిముషాలకు

అక్కడకు వచ్చినప్పుడు జరిగింది, అంతా చూస్తే, అక్కడకు రావడం, తరువాత హాస్పిటల్‌లో అడ్మిట్ కావడం, కేర్ హాస్పిటల్ వారు యిచ్చిన రిపోర్టు, ఇలాంటి కేసుల విషయంలో బట్టలు హ్యాండ్‌ఓవర్ చేయవలసి వుండగా, బట్టలు యివ్వకపోవడం, వీటన్నింటికి సంబంధించి యిన్వెస్టిగేషన్ చేయండి అన్నాము. అమ్మాయికి మూడుసార్లు కార్డియాక్ అరెస్ట్ రావడం, చనిపోయిన తరువాత పోస్ట్‌మార్టం కొరకు గవర్నమెంట్ హాస్పిటల్‌కు పంపడం, అక్కడ రిపోర్ట్ డిఫరెంట్‌గా రావడం, అంతకుముందు కమిషనర్ గారు మాట్లాడినప్పుడు వచ్చిన డిఫరెంట్ వెర్షన్ రావడం జరిగింది. ఇంతకుమునుపే జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ " ముందుగా సూయిసైడ్ కేస్ బుక్ చేశారు. తరువాత ఎందుకు మర్డర్ కేసుగా బుక్ చేశారు? " అని అడిగారు. అలా చేయనట్లయితే మీరే " మర్డర్ జరుగుతే కావాలని, హైడ్ చేయడం కోసం హత్య క్రింద బుక్ చేయలేదు " అని అంటారు. ఆయన, మీరు కూడా లా చేశారు. తరువాత మర్డర్ క్రింద బుక్ చేశారు. ఛార్జ్‌షీట్ వేసేటప్పుడు వాస్తవాలు వస్తే , దానిమీద కేస్ బుక్ చేస్తాము. డిటెయిల్డ్ యిన్వెస్టిగేషన్ అయిన తరువాత బుక్ చేసే విధంగా కేసు బుక్ చేస్తారు. నేను కూడా కన్ఫరెంట్ చేసినప్పుడు పోలీసులను ఒకటి అడిగాను. ఈ కేసులో మర్డర్ చేసి వుంటే ఎవరు ఏవిధంగా చేశారు? పాయిజన్ జరిగివుంటే, ఆ అబ్బాయే యిన్వెస్టిగేషన్‌లో చెప్పారు. సెక్షన్ 306 క్రింద కంపల్సరీ అతనికి పనిష్‌మెంట్ యివ్వవలసి వుంటుంది. అది కూడా జాగ్రత్తగా చేయండి అని చెప్పాను. ఇది కామన్‌సెన్స్‌కు సంబంధించింది. నేను లాయర్‌ను కాదు. ఇక్కడ మనం ఆలోచించవలసింది ఒకటి వుంది. ఈ కేసును ఎట్టి పరిస్థితుల్లోను ఎస్టాబ్లిష్ చేయాలి. ఎవరు తప్పు చేసినా పనిష్ చేయాలి. ఆమె మదర్ నా దగ్గరకు వచ్చినప్పుడు చాలా బాధపడుతూ వున్నారు. ఆమె టీచర్. ఆమె భర్త చనిపోయారు. ఈ అమ్మాయిని పైకి తేవాలని, డ్యాన్స్ నేర్పించడం కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డారు. కాళ్లు పుళ్లు పడ్డా, డివోషన్‌తో డిటర్మినేషన్‌తో, యివన్నీ నేర్పించి తన కుమార్తెను పైకి తెచ్చారు. అమ్మాయి మంచి అప్ కమింగ్‌లో వుంది. అంతలో, దురదృష్టం యిలా జరిగింది. ఈ కేసులో గవర్నమెంట్ ఈజ్ వెరీ కీన్ అధ్యక్షా. ఎట్టి పరిస్థితుల్లోను ఎస్టాబ్లిష్ చేయాలని అనుకుంటున్నాము. ఇప్పుడే మనం కన్‌క్లూజన్‌కు రావడం మంచిది కాదు. నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను. వన్ అండ్ హాఫ్ అవర్స్‌లో అంటే సాయంత్రం 6. 20 నిముషాల నుండి రాత్రి 7. 50 నిముషాల లోపల గంటన్నర కాలంలో యివన్నీ జరిగాయి. అతను ఏవేవి కొన్నాడో, రిసీట్స్ వున్నాయి. పెస్టిసైడ్ కొనడం, నైఫ్ కొనడం, ఫుడ్ వరల్డ్‌కు పోయి చాకొలేట్లు, కోక్ తీసుకోవడం, ఇవన్నీ రిసీట్స్ వున్నాయి. హాస్పిటల్‌కు వచ్చినప్పుడు ఇద్దరు కలిసి వచ్చినట్లుగా ఎవిడెన్స్ వుంది. ఇన్ బిట్వీన్ ఏమి జరిగిందనేది క్రూషియల్. దాన్ని ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. మినిట్ టు మినిట్ అవి కూడా రికార్డ్ చేశాము. మినిట్ టు మినిట్ ఎవరెవరితో ఫోనులో మాట్లాడారో , ఆరున్నర గంటల నుండి, తరువాత 6 . 35 నిముషాలకు నైఫ్ కొనడం, సాయంత్రం 6.45 నిముషాలకు మినెర్వా కేఫ్ నుండి ప్రత్యూష సెల్ నుండి సిరికి ఫోన్ చేసి మాట్లాడడం, " ఇప్పుడు రాలేకపోతున్నాను. లేట్‌గా వస్తాను " అని చెప్పడం, వినయ్ సాయంత్రం 6.56 రాత్రి 7.00 గంటల మధ్య ఫోన్ చేయడం, రాత్రి 7. 00 గంటలకు సిద్దార్థరెడ్డి భాస్కర్‌కు సెల్‌ఫోన్ చేయడం, రాత్రి 7.08 నిముషాలకు సిరి ప్రత్యూషకు ఫోన్ చేస్తే " త్వరగా వస్తాను . అక్కడ కాకుండా మిడ్‌వే బేకరీ దగ్గర వుండండి" అని చెప్పడం, ఈ విధంగా రాత్రి 7. 29 నిముషాలకు Siddhardha spoke to Bhaskar and Ranga. వారందరినీ కేర్ హాస్పిటల్‌కు రమ్మనడం, కేర్ హాస్పిటల్ ఎక్కడ వుంది అని వీళ్లు సిద్దార్థ రెడ్డికి ఫోన్ చేయడం, మరలా ఈయన ఫలానా చోట అని ఫోన్ చేయడం, యివన్నీ మినిట్ టు మినిట్ వున్నాయి. ఏవిధంగా యిన్సిడెంట్ జరిగిందో మన దగ్గర సమాచారం లేదు. వారు యిద్దరు వున్నారు. ఫార్చునేట్లీ అతను బ్రతికాడు. అతని నుండి యిన్వెస్టిగేషన్ చేయవలసిన అవసరం వుంది. అతను చనిపోతే కేసు యింకా కాంప్లికేటెడ్ అయిపోయేది. మనిషి బ్రతికి వుంటే యిన్వెస్టిగేషన్ ఈజీ అవుతుంది. మనంతట మనం కొన్ని కన్‌క్లూజన్స్‌కు రావడం మంచిది కాదు. మీరు అన్నారు, బయట కొన్ని అనుమానాలు వున్నాయి అని. మీడియా వారు కొన్ని వ్రాశారు. ప్రతి యిన్సిడెంట్‌ను తీసుకొని ఎవరి యాంగిల్‌లో వారు పర్‌స్యూ చేశారు. అందులో చిన్న చిన్న లోటుపాట్లు వున్నాయి. కేర్ హాస్పిటల్ వారు బట్టలు యివ్వలేదు. మెడికో లీగల్ కేసులో కంపల్సరీ బట్టలు హ్యాండ్‌ఓవర్ చేయవలసి వుండగా హ్యాండ్‌ఓవర్ చేయలేదు. ఈ రిపోర్టుకు డిఎన్ఎ ఫింగర్ ప్రింట్స్‌కు వేరియేషన్ వచ్చింది. మూడు రిపోర్టులలో వేరియేషన్ వస్తే సీనియర్ డాక్టర్స్ ముగ్గురిని పెట్టి, మీరు ఎస్టాబ్లిష్ చేయండి అన్నాను. కేర్ హాస్పిటల్ రిపోర్ట్, మునుస్వామి రిపోర్ట్, డిఎన్ఎ ఫింగర్ ప్రింట్స్ ఈ మూడు ఎనలైజ్ చేయండని ముగ్గురు డాక్టర్లతో మెడికల్ టీమ్ వేశాము.

ఉ.11.30

అనుమానాలకు తావు లేకుండా ఈ కేసును సిబిఐకి యిద్దాము. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేద్దాము. ఇక్కడ ఏదో చెబితే కేసు అయిపోతుందని కాకుండా మీ లెవెల్‌లో యిన్ఫర్మేషన్ దొరుకుతే ఆ యిన్ఫర్మేషన్ సప్లిమెంట్ చేయండి. ఆ విధంగా సప్లిమెంట్ చేసి సహకరించండి. అలా కాకుండా మేము చెప్పవలసింది చెప్పాము. మా పని అయిపోయింది. ఒక రాయి వేయడం తప్ప మాకు సంబంధం లేదు అనడం మంచిది కాదు. సిబిఐకి అప్పగిస్తామంటే మాకు నమ్మకం లేదు అని హోం మినిస్టర్ గారు చెప్పారు అని అన్నారు. కృషి బ్యాంక్ యిస్యూకి సంబంధించి ఇదే రకంగా మాట్లాడారు. మొన్న సునీత గారిని పట్టుకున్నాము. చైర్మన్ వస్తారు. మనిషి చనిపోవడం లేదా సరండర్ కావడం, ఇంతకంటే వేరే మార్గం లేదు. వొదిలిపెట్టే సమస్య లేదు. ఇంటర్‌నేషనల్‌గా వున్న పెద్ద పెద్ద ఏజన్సీస్ ఒక వ్యక్తిని పట్టుకోవాలంటే ఎన్నో సంవత్సరాలు పడుతూ వుంటుంది. సమయం పడుతుంది తప్ప తప్పించుకునే పరిస్థితి వుండదని తెలియజేసుకుంటున్నాను. ఆ యాంగిల్‌లో ఆలోచించాలి. రాజశేఖరరెడ్డిగారు చెబుతున్నారు. ఇదే అసెంబ్లీలో రాజశేఖరరెడ్డిగారు లేరు. ఒవైసి వున్నారు. నర్సింహయ్య గారు లేరు. మిగతావారు వున్నారు. ఇంద్రసేనారెడ్డిగారు లేరు. ఈదన్న కేసు, హుసేన్‌బీ కేసు గురించి నర్సింహయ్యగారు చెప్పారు. నర్సింహయ్యగారూ, మీ పార్టీ వారు పెద్ద యిస్యూ చేశారు ఈ కేసు విషయంలో. నా దగ్గరకు ఆ అమ్మాయి వచ్చింది. తరువాత ఆ అమ్మాయిని చంపారు. ఎట్లా చంపారో అర్థం కాలేదు. నయిం అనే అతను గొడవ చేస్తే , ఎక్స్‌ట్రీమిస్ట్ అని చంపుతే, పోలీసులే చంపారని మనమంతా అభియోగాలు చేశాము. వాస్తవాలను వాస్తవాలుగా చూడకుండా రాజకీయాలు ఆపాదించడం మంచిది కాదు. ఈ కేసు విషయంలో చాలా స్పష్టంగా వున్నాము. డిటర్మైండ్‌గా వున్నాము. సిబిఐకి యివ్వండన్నారు. ఈరోజు యిస్తాము. ఇమీడియేట్‌గా యాక్షన్ తీసుకోమని అంటాము. ఈ కేసును ఆ రోజు యిస్తే తీసుకోలేదు.

SRI ASADUDDIN OWAISI: Who sent Kathula Sammaiah to Srilanka?

SRI N. CHANDRABABU NAIDU: What I am saying is... I am saying police....పోలీసులు ఎక్కడ తప్పులు చేసినా ఐ యాం నాట్ సపోర్టింగ్. కావాలని మడ్ సిల్టింగ్ చేయడం మంచిది కాదు. ఈ కేసు విషయంలో సిబిఐకి అప్పగించడానికి, జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఈ ప్రభుత్వానికి ఏమాత్రం అభ్యంతరం లేదు. ఆ రకంగా అప్పగించడం జరుగుతుంది. ఇన్ఫర్మేషన్ సప్లిమెంట్ చేయండని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

// అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు //

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, సిద్ధార్థ రెడ్డి బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? చెప్పమనండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: బ్యాక్‌గ్రౌండ్ ఇక్కడ అవసరం లేదని అనుకుంటున్నాను. మీరు అడిగారు కనుక చెబుతున్నాను. అతను స్టూడెంట్. నాకు వచ్చిన సమాచారం ప్రకారం అతని తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబం . వాళ్ల గ్రాండ్ మదర్ వాళ్లది కాంట్రాక్టర్స్ ఫ్యామిలీ. వారు ఇతన్ని సాకుతున్నట్లు సమాచారం వచ్చింది. అతనిది పొలిటికల్ ఫ్యామిలీ కాదు. వారితో సంబంధాలు లేవు. అటువంటి యిన్ఫర్మేషన్ ఏదయినా వుంటే ఆ ఇన్ఫర్మేషన్ ఎస్టాబ్లిష్ చేయవలసిన పని మీది. మీకు, మీకు డిఫరెన్సెస్ వుండి చెబుతారో, మా వారి మీద ఎలిగేషన్ పెడతారో తెలియదు, ఆ పని చేయవలసింది మీరు.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మొత్తంమీద ప్రత్యూష కేసులో సిబిఐ ఎంక్వయిరీ వేయించడం, జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఒప్పుకోవడం, చాలా సంతోషం అధ్యక్షా. హోం శాఖ మంత్రిగారు దీన్ని గురించి ప్రత్యేక కోర్టు వేసి, జూబ్లీహిల్స్ బాంబ్ బ్లాస్ట్ కేసులో న్యాయ విచారణ త్వరగా జరిపించిన విధంగా జరిపిస్తాము అని అన్నారు. వుయ్ ఆర్ థ్యాంక్‌ఫుల్ టు ది గవర్నమెంట్. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మేము రాళ్లు వేసే కార్యక్రమం చేస్తున్నట్లుగా అభియోగం మోపారు. It is totally uncalled for, Sir. విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందండీ. అధ్యక్షా, ఆయన మాట్లాడుతూ మేమేదో యిక్కడ నాలుగు మాటలు చెబుతామని, తరువాత పట్టించుకోమని అన్నారు. పట్టించుకోవడానికి మీరు, మీ ముఖ్యమంత్రి మాకు పోలీసు ఉద్యోగాలు యిచ్చారా? మేము ఈ రాష్ట్రంలో పోలీసు అధికారులం కాదండీ. మేము మా దృష్టికి వచ్చిన అంశాలను ప్రపంచం దృష్టికి, ప్రజల దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ప్రభుత్వం ఆ విషయాల్లో సరిగా స్పందించవలసిన అవసరం వుంది. మీరు మీలో తప్పు లేదు అనుకుంటే సరి కాదు. ఒకవేళ ప్రభుత్వంలో తప్పు వుంటే వాటిని వెలుగులోకి తేవడానికి అభ్యంతరం లేదని, పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు అనిపించుకునే బాధ్యత మీ మీద వుంది. ప్రత్యూష కేసు విషయం అసెంబ్లీలో మాట్లాడితే తప్పు అని మీరు వ్యవహరించడం అనేది ప్రజాస్వామ్యాన్ని పరిఢవిల్లజేయడం అనిపించుకోదు. We are supposed to do what we have done today. అది తప్పు అన్నట్లు మాట్లాడడం, ముఖ్యమంత్రిగా వారి లెవెల్‌లో చేయవలసిన పని కాదు అధ్యక్షా. మేము మంత్రుల పేర్లు, వారి పిల్లల పేర్లు చెప్పే ప్రయత్నం చేయలేదు. గమనించవలసిందిగా తమరిని కోరుతున్నాను. చాలావరకు లేనిపోని కేసులలో , తప్పుడు కేసులలో మా పిల్లలు వున్నా, లేకపోయినా , వారి పేర్లు యిరికిస్తారు. మీకు అది తప్పుగా అనిపించదు. ఇదే సభలో ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తెస్తారు. మీకు తప్పు అనిపించదు. పేపర్లో వచ్చిన దాని గురించి ఒక్క ముక్క చెబితే '' బురద చల్లుతున్నారు, బురదచల్లుతున్నారు'' అని అంటారు. ఈదన్న కేసు విషయం ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇదే పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎంత వివిఐపి ట్రీట్‌మెంట్ యిచ్చిందో he has been treated like a V.V.I.P. ఓవైసి గారు అన్నట్లుగా మీరు చేసిన కార్యక్రమాలలోని తప్పులు బయటకు తేవడానికి ఏకొంచెం కూడా ప్రయత్నం చేయరు. కత్తుల సమ్మయ్యకు సిలోన్‌లో పాస్‌పోర్ట్ ఎలా వచ్చింది? సీనియర్ డిజిపి కొడుకులు ఇందులో వున్నట్లు తెలుస్తోంది. మీకు అనుకూలమైన విషయాలకు సభను వాడుకొని మాట్లాడతారు. ఇబ్బందికరమైన విషయాలను మాట్లాడడానికి కష్టపడతారు. మా దృష్టికి వచ్చిన అంశాలను మేము సభ దృష్టికి తీసుకువస్తాము. మీరు పారదర్శకతతో వ్యవహరిస్తున్నట్లుగా అనిపించుకోవడానికైనా ఎంక్వయిరీ వేయండి. సమస్య అక్కడికి అయిపోతుంది. మీరు ముఖ్యమంత్రి లెవెల్‌లో ఆ రకంగా మాట్లాడకూడదు. విత్‌డ్రా చేసుకుంటే మంచిదని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, 174 సిఆర్‌పిసి, నాట్ సూయిసైడ్ . గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ముందుగా కేసును సూయిసైడ్ క్రింద రిజిస్టర్ చేయడం జరిగిందని, తరువాత మర్డర్ క్రింద కన్వర్ట్ చేయడం జరిగిందని అన్నారు, అది వాస్తవం కాదు. 174 సిఆర్‌పిసి క్రింద అనుమానాస్పద పరిస్థితిలో మృతి చెందితే రిజిస్టర్ చేస్తారు. దాన్ని 302 సెక్షన్ క్రింద హేస్టీగా కన్వర్ట్ చేశారు. ఇన్వెస్టిగేషన్ మొత్తం పూర్తయిన తరువాత 302 క్రింద రిజిస్టర్ చేయాలా, లేక 306 క్రింద రిజిస్టర్ చేయాలా అనేది చేస్తే బాగుంటుంది. త్వరపడి 302 సెక్షన్ క్రింద చేశారు. రేపు 306 క్రింద ఛార్జ్ షీట్ చేస్తే దె విల్ టేక్ బెనిఫిట్ ఆఫ్ డౌట్. అది దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: జీవన్‌రెడ్డిగారూ, యిన్వెస్టిగేషన్ ఫైనల్ అయినప్పుడు కేసు ఏది అనేది ఎస్టాబ్లిష్ అవుతుంది. ఛార్జ్‌షీట్ చేసినప్పుడు మీరు చెప్పిన పాయింట్స్‌ను దృష్టిలో పెట్టుకొని వుయ్ విల్ యాక్ట్ ఆన్ దట్. సిబిఐకి యిస్తున్నాము. వారు కూడా అవన్నీ దృష్టిలో పెట్టుకొని యాక్ట్ చేస్తారు. కేసు ఈ విధంగా వున్నప్పుడు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ కన్‌క్లూజన్‌కు రావడం సరికాదు. న్యాయం చేద్దామని చెప్పాను. చాలామంది మాట్లాడారు. మరొక అంశం, యిద్దరు ముగ్గురు మా పార్టీ వారు కూడా సజెస్ట్ చేశారు. రెండు ఎంక్వయిరీలు అవుతే బాగుంటుందా, లేక సిబిఐ ఎంక్వయిరీ చాలా అనేది ఆలోచించండి. ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ దాని వల్ల కేస్ డైల్యూట్ అవుతుందేమో చూడండి. మాకు

అభ్యంతరం లేదు. హోం మినిష్టర్ చెప్పిన దానికి ఒప్పుకున్నాము. సిబిఐ ఎంక్వయిరీ సరిపోతుందా లేక, జ్యుడిషియల్ ఎంక్వయిరీ కూడా కావాలా అనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. రెండూ పెడితే ఆయన చేస్తారని ఈయన, ఈయన చేస్తారని ఆయన కాంట్రడిక్షన్‌కు రావడం, కేస్ డైల్యూట్ కావడం మంచిది కాదని చెబుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జ్యుడిషియల్ ప్రోబ్‌కు, సిబిఐ ఎంక్వయిరీకి ఆదేశించడాన్ని మేమందరం సమ్మతిస్తాము, సంతోషిస్తాము. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అట్రిబ్యూట్ చేసింది ఏమంటే '' సిపిఐ –యం– కు సంబంధించిన వారు తప్పు త్రోవ పట్టిస్తున్నారు'' అన్నారు. నేను ఒకటే చెప్పదలచుకున్నాను. దయచేసి మీరు గతాన్ని గురించి ఆలోచించండి. ప్రజలకు సంబంధించి మేము మీకు యిచ్చిన సలహాలు మర్చిపోతే నేను ఏమీ చెప్పలేను.

ఉ. 11.40

కాని ఒక విషయం నేను అడుగుతున్నాను. పురుషోత్తం పౌర హక్కుల నాయకుడు చచ్చిపోయాడు. ఎవరు ఎవరిని హైడ్ చేశారు? బెల్లి లలిత హత్య చేయబడింది. ఎవరు ఎవరిని హైడ్ చేశారు? నేను ఒక్కటే అడుగుతున్నాను. కత్తుల సమ్మయ్య ఎక్కడకు పోయాడు? ఎవరు హైడ్ చేశారు? మీడియా ప్రచారం చేసింది అంటే ఒకటీ, అరా కొన్ని తప్పులు ఉన్నాయెమో? నేను చూడలేదు కాబట్టి నేను చెప్పలేను. కాని ఒక్కటి ప్రతి విషయంలో కూడ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలు, ఒక మహిళ మీద జరిగిన అన్యాయం. దోషికి శిక్ష పడాలి. భువనగిరికి సంబంధించిన మునిసిపల్ చైర్మన్ గారు వారి పార్టీకి సంబంధించిన వారే. ఆ అమ్మాయికి మేనుమామ. ఆ అమ్మాయి తల్లి స్వయంగా నా దగ్గరకు వచ్చింది. మా ఆఫీసుకు వచ్చారు. మా పార్టీ వారి దగ్గరకు వెళ్లారు. వారి ఆందోళనను మీరు అర్థం చేసుకోకుండా ఒక జాతీయ పార్టీగా, స్పృహ కలిగిన పార్టీగా ప్రజల యెడల మేము మా ప్రయత్నం చేయకుండా ఉండడం అంటే మేము మీలాగా ఉండడం అన్నది కాదు. ఒక విషయం మాత్రం దయచేసి గమనించండి. కమ్యూనిష్టులు చెప్పే దానిలో అవి అభూత కల్పనలు అనుకోకండి. ఈదన్న కేసు. ఇంతకు ముందు జరిగిన కేసులో ఏమి జరిగిందో మీకు తెలుసు. మంది మీద బురద చల్లి బయటపడడం కాదు. బట్టలు సప్రెస్ చేసినట్లు ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. నిపుణులైన డాక్టర్ల దగ్గర నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. యాజ్ పర్ మెడికల్ అప్రైజల్, కన్ఫెషన్ ఎవిడెన్స్ చెప్పిన తరువాత గాంధీ హాస్పిటల్‌లో పోస్ట్‌మార్టమ్ రిపోర్టు తరవాతనే ఆఫ్టర్ థాట్ క్రింద వస్తాయి. దానిని పరిగణనలోకి తీసుకోవాలి. కనీసం నెగటివ్స్ విషయంలో మీరు ఇమీడియట్‌గా ఎంక్వయిరీ చేయించి మెడికల్ ఎవిడెన్స్ సప్రెస్ కాకుండా చూస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. గతంలో ఒకామే గాజుల కొంపలో ఉంటూ మంది మీద రాళ్లు వేయాలనుకుందిట. ఆ పరిస్థితి చేయకండి. కమ్యూనిస్టు పార్టీ మీద చేసిన అభియోగం దయచేసి విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, నేను ఒకటి చెప్తాను. ఒవైసీ గారు, చంద్రశేఖర్ రావు, అపోజిషన్ పార్టీ వారు, బిజెపి వారిని అడుగుతున్నాను. రెండు ఎంక్వయిరీస్ కావాలా? ఒకటి సరిపోతుందా? రెండూ పారలల్‌గా జరిగితే కల్‌ప్రిట్స్ తప్పించుకోవడానికి అవకాశం ఉంది. నేను అందుకే మిమ్ములను ఆలోచించుకోమని చెబుతున్నాను. ఓన్లీ సిబిఐ సరిపోతుంది. లేదా జుడిషియరీ ఎంక్వయిరీ ఒక్కటైనా సరిపోతుంది. ఏదో ఒకటి సరిపోతుంది. ఇక్కడ ఒక ఎంక్వయిరీ, అక్కడొక ఎంక్వయిరీ రెండూ అంటే కేసు డైల్యూట్ అవుతుంది. అందుకే ఆలోచన చేసుకుని చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– సర్, రెండూ ప్యారలల్‌గా జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. సక్రమంగా జరిగాయి. మాకు ఏమీ అభ్యంతరం లేదు. దీనిలోనే కాక మిగిలిన ఇంక వేరే సమస్యలు వచ్చినప్పుడు మమ్ములను అడిగి మేము వేయమన్నవి వేయండి. ఒక మంచి పారదర్శకతను ఎస్టాబ్లిష్ చేసినట్లు అవుతుంది. మిగతావి కూడా అలాగే అడిగి వేయండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– మా పార్టీ తరపున నేను చెప్పేది ఏమంటే ఇవి రెండూ ఉండడం వల్ల కాంట్రవర్సీ వచ్చి ప్రాబ్లమ్ కావచ్చు. జనరల్‌గా క్రిమినల్ టైప్ ఆఫ్ కేసుల విషయంలో సిబిఐని ఎక్కువ విశ్వసిస్తాము. మిగతా పొలిటికల్ దానికి సంబంధించి ఉన్నప్పుడు మాత్రం జుడిషియరీకి ఎక్కువ వెళ్తాము. కాబట్టి ఇది సిబిఐ కి అప్పచెబితే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, తమరి ద్వారా నేను ముఖ్యమంత్రి గారిని కోరేది – మెటీరియల్ ఫ్యాక్ట్స్ విషయంలో చర్య తీసుకోవాలి. ఆంబోతు లక్ష్మి విషయంలో బట్టలు మార్చిన తరువాత మాత్రం రిపోర్టు రాలేదు. ట్యాంపరింగ్ ఆఫ్ ది – మీరు తీసిన మెడికల్‌గా వాంతి చేసినది కాని, క్లోత్స్ కాని , ఇతర మెటీరియల్స్ కాని ట్యాంపర్ చేస్తే ఇది ఔనా కాదా అని తెలుస్తుంది. పంచనామా చేసిన మెటీరియల్ ఉంటే ఔనో కాదో తేలుతుంది. సిబిఐ చేసినా, న్యాయ విచారణ చేసినా రెండూ ఒకటే ఉంటాయి. కాబట్టి రెండూ ఉండడంలో తప్పు లేదు. మన నీతినిజాయతీలు ఆ కేసు విషయంలో చూపడం కోసం ప్రయత్నం చేయండి. నేను అనేది మెటీరియల్ డిఫెక్ట్స్ ఉన్నాయి. మెటీరియల్ డిఫెక్ట్స్ ఉన్నప్పుడు దాని కోసం న్యాయ విచారణ చేయడంలో తప్పు లేదు. సిబిఐ ఉన్నా తప్పు లేదు. మెటీరియల్ డిఫెక్ట్స్ సరి చేయడానికి నేను అడుగుతున్నాను. మెటీరియల్ డిఫెక్ట్స్ విషయంలో ప్యారలల్‌గా పోయినా ఒకే రిపోర్టు వస్తుంది. కాంట్రడిక్షన్ ఎందుకు వస్తుంది? కాంట్రడిక్షన్ వస్తుంది అన్న ఆలోచన ముందే చేస్తే ఇంక చేయగలిగింది ఏమీ లేదు. మెటీరియల్ ఫ్యాక్ట్స్ విషయంలో ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు:– అధ్యక్షా, సిబిఐ చాలా అత్యున్నతమైన దర్యాప్తు సంస్థ. ప్యారలల్ ఎంక్వయిరీ జరిగితే దట్ లీడ్స్ టు కన్‌ఫ్యూజన్. సిబిఐకి అప్పచెప్పండి. నెలల తరబడి చేయకుండా టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ ఫిక్స్ చేస్తే ఇమీడియెట్‌గా రిప్లయ్ రావడానికి అవకాశం ఉంటుంది. జుడీషియరీ ఎంక్వయిరీ, సిబిఐ ఎంక్వయిరీ అంటే అధికారుల హెరాస్‌మెంట్‌కు అవకాశం ఉంటుంది. ఈయనకు రిపోర్టు ఇచ్చి, ఆయనకు రిపోర్టు ఇచ్చి కన్‌ఫ్యూజన్ ఉంటుంది. సిబిఐ చాలా అత్యున్నతమైన దర్యాప్తు సంస్థ. దానిని కూడా నమ్మలేని పరిస్థితి మంచిది కాదు. సిబిఐ ద్వారా ఎంక్వయిరీ చేయించడానికి ప్రభుత్వం ముందుకు రావడం చాలా ఆశావహం. టైమ్ ఫిక్స్ చేయండి.

SRI ASADUDDIN OWAISI: Sir, our party's opinion is that it is better to have a CBI enquiry.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అందరూ సిబిఐ అడుగుతన్నారు. ఈ హౌస్ ద్వారా సిబిఐ ఎంక్వయిరీకి పంపించి అదే విధంగా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ఫిక్స్ చేసి కేసు డిస్పోజ్ చేయమని రిక్వెస్ట్ చేస్తాము. ఇమీడియట్‌గా ఈ రోజే వారికి ఒక లెటరు పంపిస్తామని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సిబిఐ మటుకే అంటున్నారు. మాకు అభ్యంతరం లేదు. అలాగే కానివ్వండి. ఇంతకు ముందు సెషన్‌లో నర్సింహయ్య గారు చెప్పినట్లు గిరిజన మహిళ ఆబోతు లక్ష్మికి సంబంధించిన రేప్ విషయంలో ఇదే హౌస్‌లో ఇంతకు ముందు జుడిషియరీ ఎంక్వయిరీకి సిద్ధంగా ఉన్నామని అన్నారు. నర్సింహయ్య గారు చెప్పినట్లు ఫ్యాక్ట్స్ విపరీతంగా మారిపోయాయి. డిఎన్ఏ పరీక్ష నిమిత్తం తాత్సారం చేసి చివరకు ఆమె భర్త ఆమెపై అత్యాచారం చేసినట్లు వెల్లడించారు. చివరకు డిఎన్ఏ పరీక్షలకు పంపిన మహిళ దుస్తులను కూడా మార్చినట్లు వెల్లడైంది. దీని మీద ప్రత్యేకంగా విచారణ చేయిస్తామన్నారు. ఆ యాంగిల్ నుంచి చూసినా ఎటు తిరిగి ఇది జుడిషయల్‌కు పోవద్దు అనుకుంటున్నాము. కనీసం దీనిలో జుడిషయరీ ప్రోబ్ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– సర్ మనం లాస్ట్ టైమ్ డిబేట్ చేశాము.

SRI P.GOVARDHAN REDDY (Mungodu): ఆల్ పార్టీ మీటింగ్‌లో జుడీషియరీ ఎంక్వైరీ వేస్తాము అన్నారు. ఇక్కడ హౌస్‌లో కూడా చెప్పారు. Till today no judicial enqury has been conducted. No action has been taken against the police. A group of police raped her. Everybody knows it. Why are you protecting the police officers?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, మాకు ఎవరినీ కూడా అందులో ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం లేదు. నేను ఆల్ పార్టీ మీటింగ్ పిలిచాను. అప్పుడు కూడా మేము డిస్కస్ చేశాము. నర్సింహయ్య గారు అందరూ ఉన్నారు. హౌస్ కమిటీ వేస్తే కనుక బాగుంటుంది అనుకున్నాము. మీన్‌వైల్ నేను ఇమీడియట్‌గా స్పీకర్ గారికి లెటర్ వ్రాశాను. సెక్రటరీ గారితో మాట్లాడాను. ఔట్‌సైడ్ డిస్కషన్‌లో హౌస్ కమిటీ డిసైడ్ చేయడం కాదు హౌసులో దీనిని డిస్కస్ చేసినప్పుడు డిసైడ్ చేసుకుంటే బాగుంటుంది అని చెప్పారు. ఈ రోజుకూ నేను స్టికాన్ అయి ఉన్నాను. ఎందుకంటే ఆ కేసులో కూడా ఎవరినీ దాచిపెట్టాలని లేదు. ఎవరు తప్పు చేశారని చెప్పినా తప్పు చేసిన వారిని వెనకేసుకు రావలసిన అవసరం లేదు. ఆ రోజే డిబేట్‌లో చెప్పాను. ఈ రోజు కూడా అదే చెబుతున్నాను. ఆ కేసులో కూడా మీరు కావాలంటే ఈ రోజుకూ మీరు హౌస్ కమిటీ వేయమంటే ఎంక్వయిరీ రిపోర్టులు తెప్పించుకుని చేయవచ్చు. నర్సింహయ్య గారికి విషయాలు తెలుసు అంటున్నారు. మాకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. నేను అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నాను. హౌస్ కమిటీకి రిఫర్ చేద్దాము. కొంత పిరియడ్ కూర్చుంటారు. లేకపోతే ఏదైనా సిటింగ్ హౌస్ కమిటీ ఉంటే ట్యాగ్ ఆన్ చేయమని కూడా చెప్పాను. మాకు అభ్యంతరం లేదు. వాస్తవాలు ఏమి ఉన్నా అవి కూడా బయటకు రావాలి. మీరు వేసుకోవచ్చు. అది మీకే వదిలేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- ప్రభుత్వం హౌస్ కమిటీకి ఒప్పుకుంది అనుకోవాలా?

SRI T.DEVENDER GOUD: We are ready. Let a House Committee be constituted.

Dr. Y.S.RAJASEKHARA REDDY: Do you agree for House Committee? ట్రైబల్ లేడీకి మీరు ఎక్స్‌గ్రేషియా కూడా ఇంతవరకు ఇవ్వలేదు. అది కూడా ఇవ్వండి.

SRI T.DEVENDER GOUD: Yes.

ఉ 11 . 50

శ్రీ నోముల నర్సింహయ్య : బెనిఫిట్స్ ఏమన్నా ప్రకటించారా ? ప్రకటించిన బెనిఫిట్స్ ఇంతవరకు ఇవ్వలేదు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఎజెండాలో వేరే ఉంటే మాట్లాడవచ్చు గాని మొత్తం పాతవి అన్నీ తెచ్చి ఒకేసారి చెప్పాలంటే ఎట్లా ?

శ్రీ పి గోవర్ధన్ రెడ్డి : ఆల్‌పార్టీ మీటింగ్ పెడతామన్నారు . ఇంతవరకు దానిపై చెప్పలేదు . అది కూడా చెప్పండి .

## (2) 6-3-2002వ తేదీన కరీంనగర్‌జిల్లా వేములవాడ మండలంలోని కొడుముంజ గ్రామంలో సంభవించిన ప్రేలుడు సంఘటన గురించి

SRI T. DEVENDER GOUD : On 6-3-2002 at about 11-30 AM while a DCM van carrying explosves were being unloaded by Mogili Devaiah at his house in Kodumunja village of Vemulvada Mandal, Karimnagar District, suddenly the van exploded. In the explosion the van was blown into piecs, 12 persons died, 9 received injuries and 59 houses were damaged. The dead includes 7 male, 3 female and two female children Eight bodies have been identified. Four bodies are yet to be identified.

On information, Revenue and Police Officials rushed to the spot and organised rescue operations by securing local doctors and ambulance and pressing the service of Fire Engine and shifted the injured to the hospital for treatment. A case in Cr.No. 22/2002, u/s.304 IPC and 3 and 5 of E.S. Act was registered and investigation taken up. Explosives and Forensic experts also visited the scene.

Mogili Devaiah, R/o. Kodumunja is doing contract work of digging agricultural bore wells by engaging tractor mounted compressor. The DCM truck belongs to one Dasari Hanumaiah of Hanumakonda, Warangal.

The Chief Minister visited the scene on 6-3-2002 and consoled the victims families and announced exgratia of Rs.1.00 lakh to the families of the deceased and total medicare for the injured persons. Financial assistance of Rs.25,000/- to the seriously injured and Rs.5,000/- to other injured was also announced. Immediate relief of Rs.500/- and 25 Kgs. of rice and ten litres of kerosene provided to the 59 families whose houses were damaged. Permanent housing under I.A.Y. to all the 59 affeted families has been announced. A Magisterial Enquiry by the Joint Collector has also been ordered.

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల) ః అధ్యక్షా, నిన్నటిరోజు నా నియోజకవర్గంలోని మేములవాడ మండలం, కోడుముంజు గ్రామంలో సంభవించిన ఘోర సంఘటన వలన చాలా పెద్దఎత్తున అక్కడ 12 మంది చనిపోవడం, దాదాపు 59 ఇండ్లు కూలిపోవడం, సంఘటన జరిగిన తరువాత , విషయం తెలిసిన తరువాత నేను జిల్లా కలక్టరుగారితో, ఎస్‌పి గారితో మాట్లాడడం జరిగింది . నేను గత 15 రోజుల నుండి హాస్పిటల్లో పేషెంటుగా ఉండి, పోలేని పరిస్థితిలో అక్కడకు వెళ్లిరావడం జరిగింది . నాకంటె మొద్దమొదట ముఖ్యమంత్రిగారు పరిస్థితి బాగాలేనప్పటికీ, అంత్యక్రియల వత్తిడిలో ఉన్నా సకాలంలో స్పందించి అక్కడకు వెళ్లి ఆ కుటుంబాలను పరామర్శించి ఎక్స్‌గ్రేషియా, ఇతర ఏర్పాట్లు చూచినందుకు నేను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . ముఖ్యంగా ఎక్స్‌గ్రేషియా ఆపద్బంధు ద్వారా ఇస్తున్నారని విన్నాను . దానితో పాటు ప్రభుత్వపరంగా ఒక్కొక్క కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను . రు 25 వేలు సీరియస్‌గా ఇంజూర్ అయినవారికి ఏ మాత్రం సరిపోదు కాబట్టి ఒక్కొక్కరికీ రు 50 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . రు 5 వేలు కూడా ఇంజూర్డ్ పర్సన్స్‌కు సరిపోదు కాబట్టి దీనిని రు 25 వేలకు పెంచేవిధంగా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి . ఐఏవై నుండి వచ్చే ఎమౌంటు కూడా ఇండ్ల నిర్మాణానికి సరిపోదు కాబట్టి, దానిని కూడా పెంచడానికి ముఖ్యమంత్రిగారు తగుచర్యలు తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను . ముఖ్యంగా తెలంగాణాలో ఈ సమస్య ఎందుకు వస్తుందనేది ప్రభుత్వం కూలంకషంగా ఆలోచించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది . ముఖ్యంగా తెలంగాణాలో ఉండే భూమిలో మెట్టసేద్యం ఎక్కువ, వర్షాధార పంటలు, లేక బోరువావులపై, అధారపడి వ్యవసాయం చేసే పరిస్థితి ఉంది . అటువంటి పరిస్థితిలో బావులు లోతుచేసుకోడానికి , వచ్చినబండలు పగులగొట్టడానికి జిలెటిన్ స్టిక్స్ ఉపయోగించడం, దీనివలన ఇటువంటి ప్రమాదం రావడం జరుగుతోంది . కాబట్టి ప్రభుత్వం పకడ్‌బందీగా ఇటువంటి ఆపరేషన్ జరిగేప్పుడు, రోడ్ కనస్ట్రక్షన్, కెనాల్ కనస్ట్రక్షన్ సమయంలో ప్రమాదకర ఎక్స్‌ప్లోజివ్స్ వాడేప్పుడు తగినవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కఠినంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను . ముఖ్యమైన,

మూలమైన అసలు సమస్యను ప్రభుత్వం అర్థం చేసుకుని బావులు లోతు చేసుకునే పరిస్థితి రైతాంగానికి ఎందుకు దాపురించింది అనేది ప్రభుత్వం ఆలోచించవలసి ఉంది. తెలంగాణా ప్రాంతానికి సంవత్సరాలుగా, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయాని గుర్తించి నిధులు ఎక్కువ కేటాయించాలని ఈ సందర్భంగా కోరుకుంటూ ఇక ముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ, ఇన్‌జూర్డ్ పర్సన్స్‌ను హాస్పిటల్‌కు పఠారు. కరీంనగర్ హాస్పిటల్ నుండి ఉస్మానియా హాస్పిటల్‌కు ప్రవీణ్‌కుమార్ అనే అతనిని తీసుకుని వస్తే డాక్టర్లు పట్టించుకునే పరిస్థితి లేదు. ఎంఎల్‌ఏ లెటరు రాసినా హాస్పిటల్లో పట్టించుకోని పరిస్థితి ఉంది. వారు పట్టించుకోకపోతే నాకు టెలిఫోన్ రావడం జరిగింది. ముఖ్య మంత్రిగారు, ఆరోగ్య శాఖ మంత్రిగార్లకు ఒక విషయం మనవిచేస్తున్నారు. రోడ్ యాక్సిడెంట్స్ గానీ, ఇటువంటి సంఘటనలు జరిగనప్పుడు హాసిటల్ వర్గాలు గానీ, డాక్టర్లు గానీ వారిని ఒక చోట పడవేసి ఎటువంటి వైద్య సదుపాయం కల్పించకుండా మా దగ్గర బడ్జెట్ లేదని చెప్పే పరిస్థితి ఉంది. మమ్ములను ఏమి చేయమంటారు అనే సమాధానం వారి దగ్గర నుండి సమాధానం వస్తున్నది. ఈ దశలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఎమర్జన్సీ కేసులలో బిల్డింగు గొప్పగా వుందని వస్తే వారిదగ్గర మందులు లేకుండా, తగిన ఎక్విప్‌మెంటు లేకుండా ఉంచడం, పేషెంటును హాస్పిటల్లో చేర్పించామని చెప్పడానికి తప్ప ట్రీట్‌మెంటుపై ఎటవంటి ఫాలో అప్ యాక్షన్ ఉండడంలేదు కాబట్టి దీనిపై ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన .....

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, స్టేట్‌మెంటు మీద అవకాశం ఇస్తే ముందు మా దగ్గర నుండి మొదలవుతుంది. సిరిసిల్ల కాబట్టి ఆయనకు సంబంధించిన కానిస్టిట్యుయెన్సీ కాబట్టి ఆయనకు ఇచ్చారు. మామూలు పద్ధతి ఇక్కడ నుండి మొదలుకావాలి.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, లాస్ట్‌టైం నేను చెప్పాను. ఈ అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌కు సంబంధించినంతవరకు పాపారావుగారు సిఎల్‌పి మెంబరుగా వున్నారు. కాంగ్రెస్ కోటా దానిలో ఐపోయింది. నెక్స్ట్‌కు రావాలి.

శ్రీ టి వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, గత సంవత్సరం 25వ తేదీన కరీంనగర్ పట్టణంలో ఇటువంటి ప్రేలుడు పదార్థాలతో ఒక సంఘటన జరిగింది. జరిగిన తరువాత అందులో చిన్న, పెద్ద సుమారు 12 మంది మరణించారు. ఇప్పుడు ఇక్కడ శాసనసభ జరుగుతూ ఉంటే కూడా అందరం వెళ్లి పరామర్శించి వచ్చాము. అప్పుడు ముఖ్య మంత్రిగారు ఇటువంటి సంఘటన జరగకుండా చూస్తామని చెప్పడం జరిగింది. ఈరోజు కోడుముంజు గ్రామంలో నిన్నటి సంఘటనలో 12 మంది చనిపోవడం, 50 ఇండ్లవరకు కూలిపోవడం జరిగింది. వ్యాన్‌లో ఈ పేలుడు పదార్థాలు తీసుకునిరావడం జరిగిందని చెప్పడం చూస్తుంటే, పోలీసు యంత్రాంగం ఈ విషయంలో సరైన శ్రద్ధ చూపించడంలేదు.

మ.12.00

కరీంనగర్ జిల్లా కల్లోలిత ప్రాంతంగా అందరికీ తెలుసు. నక్సలైట్లు హింసకు పాల్పడేటటువంటి సంఘటనలను గురించి ముందరే తెలుసుకునే పోలీసు యంత్రాంగం ఈ వ్యాన్‌లో జిలెటిన్ స్టిక్స్ ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్న విషయం గురించి గుర్తించకపోవడం చాలా దురదృష్టకరం. ఇటువంటి సంఘటనలు కరీంనగర్ జిల్లాలో జరుగుతూనే వున్నాయి. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు సరియైన రీతిలో స్పందించవలసిన అవసరం వుంది. మరణించిన లోక్‌సభ స్పీకర్ బాలయోగి గారి అంతిమ యాత్రలో పాల్గొని, విషయం తెలిసిన వెంటనే కరీంనగర్‌కు రావడాన్ని కరీంనగర్ ప్రజలు హర్షిస్తున్నారు. కేంద్ర మంత్రి విద్యాసాగర రావు గారు రాత్రి

10.00 గంటలు అయినా కాని, పిలిచిన వెంటనే వచ్చి వారిని పరామర్శించడం పట్ల అక్కడి ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అలాగే ముఖ్యమంత్రిగారు రు.1.00 లక్ష ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పడం జరిగింది. మరి ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరిన వారికి కూడా రు.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఐ.ఎ.వై. క్రింద ఇళ్లు ఇస్తామని అన్నారు కాని రు.20,000 లతో ఇళ్లు పూర్తి కావు. అందుకని వారికి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలి. ప్రేలుడు పదార్థాలకు సంబంధించిన అవకతవకలు ఎన్నో ఇంతకు ముందు కరీంనగర్ జిల్లాలో జరిగాయి, ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. పోలీసు యంత్రాంగం సరియైన రీతిలో నడిచే విధంగా సరియైన చర్యలు తీసుకోవాలని, ఆ విధంగా హామీ ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి): అధ్యక్షా, దీనికి మూలం ఎక్కడ వుందో మంత్రిగారు ఆలోచన చేయాలి. I am not going into the incident. ఈ వాళ వ్యవసాయం చేసుకునే వారు ..

(శ్రీ అసదుద్దీన్ ఒవైసీచే అంతరాయం)

Mr. Owaisi, it is only an advice. I will only confine to that. అధ్యక్షా, ఏ బావి త్రవ్వాలన్నా, చిన్న చిన్న రోడ్డు పనులు చేసుకోవాలన్నా మైనింగ్ కార్యక్రమం చేసుకోవాలన్నా, మైనింగ్ లీజు వున్న వారికి ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చి ఒక కె.జి. జిలెటిన్ స్టిక్స్ తెచ్చుకోవడానికి అవకాశం ఇస్తారు. కాని నిజం చెప్పాల్సి వస్తే, ఒక కె.జి.కి సుమారు 10 జిలెటిన్ స్టిక్స్ వస్తాయి. ఎవరు వర్క్ చేసినా, 10 కంటె తక్కువే ఉపయోగిస్తారు తప్ప ఎక్కువ కాదు. ఒకే ఒక కె.జి. తెచ్చుకునేందుకు అవకాశం ఇస్తారు కాబట్టి, అవి చాలనప్పుడు బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కోవడం ప్రతి చోటా జరుగుతున్న విషయం.

అందువల్ల మీరు లైసెన్స్ ఇచ్చే విధానాన్ని లిబరలైజ్ చేసి లైసెన్స్‌లు ఇస్తే ఎవరూ ఇటువంటి పనులకు పాల్పడే ప్రయత్నం చెయ్యరు. మీరు లిబరలైజ్ చేస్తే, సరియైన పరిస్థితులలో, సరియైన చోట నిల్వ చేసుకుంటే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా వుండడానికి అవకాశం వుంది కాబట్టి మీరు ఈ విధమైన పద్ధతిలో ఆలోచన చేయాలి. లేనట్లయితే, రైతులకు ఇబ్బందికరంగా వుంది, అందువల్ల బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోంది, స్మగ్లింగ్ జరుగుతోంది కాబట్టి ఆ విధంగా గాకుండా ఒక డీలర్‌కు లైసెన్స్ ఇచ్చి, ఇతను నిజంగా యూజర్, ఏ విధమైన విధ్వంసానికి ఉపయోగించడం, సరియైన పనులకే వాడుతున్నాడు అని డీలర్ సంతృప్తి చెందిన తరువాత అతనికి అవసరమైన మేరకు సప్లయ్ చేస్తాడు. అటువంటపుడు ఈ విధమైన దుర్ఘటనలు జరగవు. అందుకని మీరు రూల్స్‌ను లిబరలైజ్ చేసి, జిల్లాలోకాని, లేక తాలూకాలో కాని ఒకటి రెండు చోట డీలర్స్‌కు డీలర్‌షిప్‌లు ఇచ్చే ఏర్పాటు చేస్తే, ఇండివిడ్యువల్స్ తమ వ్యవసాయం కోసం కాని, తమ మైనింగ్ కోసం కాని వాడుకునే సందర్భంలో వారికి అవసరమైన మేరకు వాటిని సరఫరా చేసే పరిస్థితి వుంటుంది కాబట్టి, అప్పుడు ఇటువంటి దుర్ఘటనలు జరగవు కాబట్టి ఆ విధంగా చేయాలని ప్రభుత్వానికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ASADUDDIN OWAISI : Sir, it is a known fact that all these explosives are being transported and being used without licence. Especially, in Bhongir area where explosive factories are there, such incidents have taken place every now and then. This is an open secret. Many labourers have died in the explosive factories located at Bhongir. Sir, yesterday's incident is a clear-cut case in this direction.

Sir, Explosive Substance Act 1884 or Explosives Rules Act of 1983 clearly states that factories should take prior permission while exporting the material, local police should be informed in advance

and local fire service should be given prior intimation. But, unfortunately, none of these rules are being followed during these days.

Next Sir, Rule - 13 of 1983 Act clearly says that no person should handle or called upon to handle any kind explosive between hours of Sun-set and Sun-rise. Sir, now what were the police doing when this act was violated ? What was the management of the factory doing ? Sir, there is every need to know such things.

Sir, through you, I want to know from the Hon'le Chief Minister certain important things. Whether this particular person Sri Devaiah had obtained permission from Chief Comptroller of Explosives? Secondly, why does he require such huge quantity of explosives ? Next Sir, who had delivered him these gelatines ? Whether he is an holder of licence or not ? Whether these explosives were stored and proper care was taken under Section-8 of the Explosives Act? Moreover, these explosives fall under "Z" category and because of that there was a huge explosion, due to which many people have lost their lives.

Sir, whether the transportation aspect should also be looked into. This is the responsibility of the local police, concerned District Collector. They should regulate this thing. I would like to remind the House that after the assassination of Rajiv Gandhi, the Inquiry Commission which had submitted its report had clearly stated that the explosives have come from Andhra Pradesh. This incident clearly depicts the fact that we should evolve some effective mechanism to regulate transportation of explosives.

Sir, every body knows for obvious reasons, the area in which the incident had occurred is a sensitive one. Sir, similar such incident had took place in Karimnagar, where a police constable tried to break up an explosive pack, which triggered off a huge explosion killing 9 children on the spot. Sir, unfortunately, the Chief Minister and the Home Minister are here only to give condolence messages. What about poor and innocent people who are dying in these incidents ? What about the houses that are being damaged ? What the administration is doing ?

Sir, giving an house under IAY is not enough. The Government have to ensure that similar such incidents should not take place in future. It is high time that the Government should woke up to the occasion and ensure that henceforth explosives would be dealt with in the proper way and should only be transported according to the norms prescribed in the Explosives Act. There is every need to evolve a regulatory mechanism with regard to explosives. I would request the Government to help the poor families residing in those 59 houses which were destroyed due to explosion. Every care should be taken to see that poor and innocent people do not suffer due to this incident.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఎక్స్‌ప్లోజివ్స్‌కు సంబంధించి, హోమ్ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై నేను చెప్పడం కాదు కాని, జనరల్‌గా ఒక విషయం తమరి ద్వారా వారికి గుర్తు చేస్తున్నాను. ఎక్స్‌పోజివ్స్ అనేవి కొన్ని ప్రాంతాలలో అవసరం. క్రషింగ్ యూనిట్లకు కాని, ఇతరత్రా వర్క్ చేసే చోట్ల కాని వాటి అవసరం ఏర్పడుతుంది. వాటికి లైసెన్సులు ఇచ్చే చోట్ల నిబంధనలు చాలా కఠినంగా వుంటాయి. అందువల్ల ఇల్లీగల్‌గా కార్యకలాపాలు నిర్వహించుకునే వారికి చాలా ఈజీగా దొరుకుతాయి. లీగల్‌గా చేసుకోవాలంటే, ఫ్యాక్టరీని టార్గెట్‌గా చేస్తారనే ఉద్దేశ్యంతో ఇవ్వడం లేదు. ఆ విషయాన్ని గమనిస్తే, మొట్టమొదట అది రెగ్యులేట్ చేసుకోవడానికి వీలు వుంటుంది.

ఇంకొక విషయం, ఎక్స్ప్లోజివ్స్ సబ్స్టెన్స్ యాక్ట్‌కు సంబంధించిన నేరాలు నాన్ బెయిలబుల్, అండ్ ట్రైడ్ బై సెషన్స్ కోర్ట్. అందువల్ల పోలీసులు సందర్భాన్ని బట్టి తమ పవర్స్‌ను విచక్షణా రహితంగా వినియోగిస్తున్నారు. వారికి ఇష్టం వుంటే ఒక విధంగాను, ఇష్టం లేకపోతే మరొక విధంగాను వ్యవహరిస్తున్నారు. దీనివల్ల కూడా ఇబ్బంది వస్తోంది. అందువల్ల దానిని పరిశీలించండి. అందుచేత తగిన విధంగా చట్టాన్ని అమలు జరిపే విధంగా వుండవలసిన పరిస్థితి వుంది. ఇది చూడకుండా కంట్రోల్ చేయాలంటే కంట్రోల్ చేయలేరు.

మ . 12 . 10

ఏ రకంగా అయినా సరే ఈ బాంబు పేలుళ్లు జరుగుతున్నాయి . అనేక రకాల పేలుళ్లు జరుగుతున్నాయి . దీని వెనకాల వున్న మూలం ఏమిటి ? దీనికి ఏ రకమైన పరిష్కారమార్గం కనుగొనాలనేది చూడడంలేదు . కాబట్టి దీనిని ఆ వైపునుండి కూడా చూచి పునరావృతం కాకుండా చూడండి . ఎక్స్‌గ్రేషియా అన్నారు . ముఖ్యమంత్రిగారు వెళ్లి పరామర్శించారు సంతోషం . ఎక్స్‌గ్రేషియా, ఐఏపై విషయం గాని మా ఆంబోతు లక్ష్మి విషయంలో చేసినట్లుగా రానివ్వకండి . ముఖ్యమంత్రి వంటి ఉన్నతస్థానం నుండి వచ్చిన ఆదేశాలు అమలుకావడంలేదు . అమలులో వెనుకబాటుతనం కనిపిస్తున్నది . కాబట్టి వెంటనే అమలుచేయడానికి ప్రయత్నం చేయండి . ఇకముందు ఇటువంటి ఎక్స్‌ప్లోజివ్స్ జరకకుండా వుండడానికి ప్రభుత్వం కృషిచేయాలని కోరుతున్నాను .

శ్రీ ఆర్ ప్రకాష్ రెడ్డి (నర్సంపేట): అధ్యక్షా, కోడుముంజు గ్రామంలో ఎక్స్‌ప్లోజివ్స్ బ్లాస్టింగ్ ద్వారా ఏ పాపం తెలియని 12 మంది మరణించడం, 9 మంది గాయపడడం చాలా దురదృష్టకరమైన సంఘటన . గతంలో కూడా ఇటువంటి 1, 2 సంఘటనలు మన దృష్టికి వచ్చాయి . ఇంత బిజీ షెడ్యూల్ ఉన్నా కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే అక్కడకు వెళ్లి క్షతగాత్రులయిన కుటుంబసభ్యులను పరామర్శించడమే కాకుండా, ప్రభుత్వపరంగా అన్ని సహాయసహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో చనిపోయినవారి కుటుంబాలకు 1 లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా, సీరియస్‌గా ఇన్‌జూర్ అయినవారికి 25 వేల రూపాయలు, చిన్న దెబ్బలకు గురైనవారికి 5 వేల రూపాయలు ఇవ్వడం సంతోషకరం . వాస్తవంగా ఎక్స్‌ప్లోజివ్స్, కెనాల్ పనులు, బావుల త్రవ్వకం దగ్గర కూడా కొంత జరగడం వలన ఇటువంటి పరిస్థితి వస్తున్నది . దీనిని ప్రభుత్వపరంగా అరికట్టడానికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకున్నప్పటికీ దళారుల వలన ఇటువంటి ఇబ్బంది వస్తున్నది . ఇంతకుముందు కొంతమంది మిత్రులు కూడా మాట్లాడుతూ ఇది ప్రభుత్వ వైఫల్యం అంటున్నారు . జని చాలా దురదృష్టకరం . కొన్ని ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం ఫెయిల్యూర్, పోలీసు ఫెయిల్యూర్ అనడం భావ్యం కాదు . ఎక్స్‌ప్లోజివ్స్‌కు సంబంధించిన లైసెన్సు విధానంలో ఇటువంటి చిన్న చిన్న పనులు చేసుకునే వారికి అనుకూలంగా వుండే దానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటే, ఇటువంటి వాటిని అరికట్టడానికి అవకాశం ఉంటుందని మీద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను .

శ్రీ కె చంద్రశేఖర రావు : అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన దురదృష్టకరం . విచారకరమైనది . వెంటనే ముఖ్యమంత్రిగారు స్పందించి వెళ్లి సహాయం ప్రకటించడం సంతోషం . ఆపద్బంధు అని చెబుతున్నారు . అది కాకుండా గవర్నమెంట్ ఎక్స్‌గ్రేషియా ఇస్తే వెంటనే మెటీరియలైజ్ కావడానికి అవకాశం ఉంది . ఇటువంటి ఎక్స్‌ప్లోజివ్స్‌కు సంబంధించి కొంత సెంట్రల్ యాక్ట్, కొంత జిల్లా పోలీసు యాక్ట్ క్రింద ఉంది. There is some confusion in this. ప్రకాష్‌రెడ్డిగారు చెప్పినట్లు బావులు త్రవ్వే ప్రాంతం ఇంకా మూడు నాలుగుచోట్ల వాడుతారు . కెనాల్ త్రవ్వకం, స్టోన్ క్రషింగ్ యూనిట్స్‌లో వాడుతారు, రైతాంగం వాడుతారు . ఆరోపణ అనుకోవద్దు . పెద్ద పెద్ద చోట్ల నుండి టన్నులు సరఫరా అయ్యే వారి దగ్గర మానిటరింగ్ లేదు . పోలీసులు చిన్న బావులు, కంప్రెషర్స్ వాడుకునేప్పుడు వారిని రోజుల తరబడి ఇబ్బందికి గురిచేస్తారు తప్ప ఒక టన్ను అంటే ఇంత హ్యూజ్ క్వాంటిటీలో రవాణా అవుతుంటే దానికి తనిఖీ లేకపోతే ఎట్లా ? My

advice to the Government is that the movement of explosives from place to place has to be monitored. గతంలో పెద్దపల్లిలో కూడా ఇటువంటి సంఘటన జరిగింది. ఈ రకంగా జరుగుతూనే వుంటే దీనిపై ప్రాపర్ చెకింగ్ లేకపోతే ఇంకా జరిగే అవకాశం ఉంది కాబట్టి దీనిపై ఒక రెగ్యులేషన్ చేస్తే బాగుంటుందని నా సలహా.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి మా కాంగ్రెస్‌పార్టీ తరపున బొమ్మా వెంకటేశ్వర్‌గారు, శ్రీధర్ గారు వెళ్లారు. వారు ఆ జిల్లావారు కాబట్టి దీనిపై మాట్లాడేందుకు 1 నిముషం అనుమతి ఇవ్వండి.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి): అధ్యక్షా, ఇటువంటి దురదృష్టకరమైన సంఘటన రాష్ట్రంలో గాని, కరీంనగర్ జిల్లాలో కొత్త కాదు. గతంలో గుండ్లపల్లి గ్రామంలో, బెజ్జంకి మండలంలో, తిరిగి కరీంనగర్ మండలం చింతకుంట గ్రామంలో కూడా జరిగింది. కొంతమంది చనిపోయారు. కరీంనగర్ పట్టణంలో చనిపోయారు. గుడుముంత గ్రామంలో కూడా చనిపోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు సంఘటన జరిగిన వెంటనే స్పందించి రావడం మంచిదే. చనిపోయిన కుటుంబాలకు సహాయం చేయడం ఎంతో అవసరం. కాని ప్రివెన్షన్ ఈజ్ బెటర్ ద్యాన్ క్యూర్ అన్నట్లుగా ఈ సంఘటన గురించి ఆలోచించాలి. ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ ప్రకారం, ఇండియన్ ఆర్మ్స్ అండ్ ఆమ్యునేషన్ యాక్ట్ ప్రకారం చూస్తే లైసెన్సు లేని అనాధరైజ్డు పర్సన్స్ సప్లయి చేయడం గానీ, కొనడం కానీ, సరఫరా చేయడం గానీ అఫెన్స్ అవుతుంది. గతంలో ఇటువంటి సంఘటన జరిగినప్పుడు దానిపై చర్యలు తీసుకొనబడలేదు. జిల్లావ్యాప్తంగా పెద్ద పెద్ద కెనాల్స్ వున్నాయి. ఎక్స్‌ట్రీమిస్ట్స్ ఎఫెక్టెడ్ ఏరియా. ఎక్కడ అగ్రికల్చర్ ఏరియాకు వాడుతున్నారో, బావులకు వాడుతున్నారో తెలియదు గానీ దీనిని సరైన విధానంగా మానీటర్ చేయడంలేదు. జనావాసాల మధ్య, మామూలు గృహాలలో పెట్టడానికి వ్యాన్‌నుండి అన్‌లోడ్ చేస్తున్నారు అన్నారు. వ్యాన్ నంబరు కూడా ఇవ్వలేదు. దాసరి హనుమంత రావు అనే ఆయన ఆథరైజ్డు సప్లయర్ అవునో కాదో చెప్పడంలేదు. ఇది చాలా సున్నితమైన విషయం ....... ఒక్క నిముషం చెప్పనివ్వండి. మాపార్టీకి అవకాశం ఇవ్వలేదు. గతంలో నేను అడిగితే కూడా ఇవ్వలేదు. దయచేసి కొద్దిసేపు వినాలి. యాక్టివిటీస్ ఎక్కువగా వరంగల్ జిల్లా, సిద్ధిపేట, హుజూరాబాదు, భువనగిరి, వంటి ఏరియాలలో ప్రభుత్వం కంటే ఎక్కువ పవర్‌ఫుల్ ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. వాటిద్వారా ప్రతి పోలీసుస్టేషన్‌కు మామూళ్లు ఇవ్వడం జరుగుతోంది. కోడుముంజు గ్రామానికి కరీంనగర్ పట్టం నుండి 40 కిలోమీటర్లు దూరం హైవేపై పోవాలి. మధ్యలో 5, 6 పోలీసుస్టేషన్లు జూరిస్‌డిక్షన్ దాటి పోవలసిన పరిస్థితిలో ఆ వాహనం ఎట్లా వెళ్లింది. పోలీసు అధికారుల సహాయం ఇందులో ఉందా లేదా అనేది విచారించాలి. మా జిల్లా ఎస్‌పి కెపాసిటీ మీద మాకు అవిశ్వాసం లేదు. ఆయన పనిచేస్తున్నారు గానీ ఈ పరిస్థితిలో మనం అనుమానపడవలసిన పరిస్థితి ఉంది. వారి దృష్టికి రాలేదా ? ఈ రకంగా ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ పెట్టినా అది సరిపోవడంలేదు. అయితే టాడా క్రిందకు కూడా దీనిని తీసుకుని రావలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

ప్రస్తుతం వారికి ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సరిపోదు. దాదాపు 15 కిలోమీటర్ల మేర భూమి దద్దరిల్లింది. ఆ గ్రామంలో 60, ఇండ్లు కూలిపోవడం జరిగింది. వారికి ఐఏవై క్రింద కాకుండా పక్కా ఇండ్లు కట్టించాలి. ఎక్స్‌గ్రేషియా ఇంకా పెంచాలి.

మ.12.20

శ్రీ డి.శ్రీధర్‌బాబు(మంథని):- అధ్యక్షా, నిన్న మా కరీంనగర్ జిల్లాలో కొడుముంజ గ్రామంలో దురదృష్టకర సంఘటన జరిగింది. గత సంవత్సరం కరీంనగర్ జిల్లాలో ఒక ఎ.ఆర్. కానిస్టేబుల్ ఇంటిముందు జరిగిన సంఘటన పట్ల ముఖ్యమంత్రిగారు స్పందించిన తీరు చూసి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కావని అనుకొన్నాము. మళ్లీ సంవత్సరం ఆరు రోజుల తరువాత తిరిగి అలాంటి సంఘటనే జరగడం దురదృష్టకరం. ముఖ్యమంత్రి గారు వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి, బాధితులను

పరామర్శించి ఒక లక్ష రూపాయలను ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించినట్లు చెప్పారు. రూ.5 లక్షలు ప్రకటించాల్సినదిగా ప్రభుత్వాన్ని మా పార్టీ తరఫున కోరుతున్నాను. గతంలో ఆనాడు జరిగిన సంఘటన విషయమై ముఖ్యమంత్రి గారు చేసిన స్టేట్‌మెంట్ తరువాత పోలీసు యంత్రాంగం కానీ, అధికార యంత్రాంగం కానీ, ఇలా ఇల్లీగల్ అనఫీషియల్ జిలెటిన్‌స్టిక్స్ ఎవరైతే ట్రాన్స్‌పోర్టు చేస్తున్నారో, ఆ విధంగా చేసే కాంట్రాక్టర్లు ఎవరైతే ఉన్నారో వారిపైన పోలీసు యంత్రాంగం కానీ, అధికార యంత్రాంగం కానీ చర్యలు తీసుకొందా ? గౌరవ హోం శాఖ మంత్రి గారు సమాధానం చెప్పాలి. మా ప్రాంతములో ఒక స్టోన్ క్రషర్‌లో ఇల్లీగల్ జెలి టిన్ స్టిక్స్ దొరికితే, సంబంధిత పోలీసు స్టేషన్ సి.ఐ. కేసు నమోదుచేస్తే ప్రక్క జిల్లాలో ఉన్న ఒక పెద్ద నాయకుడు పోలీసు యంత్రాంగం పై లేనిపోని ఫోర్సు తెచ్చి వారి విధి పరంగా ఇబ్బందులను పెడుతున్నారు. అధికారంలో ఉన్న తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

(అంతరాయం )

CHAIRMAN: Please confine to the subject. You are not allowed to discuss it.

SRI D. SRIDHAR BABU: I am stressing the points.

CHAIRMAN: What does it mean? You are simply wasting the time. It has been repeated. Please close it.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- పోలీసు యంత్రంగాన్ని ఇబ్బందులు కలిగించే విధంగా నేడు సి.ఐ.ని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. మంచిగా పనిచేస్తు న్న సి.ఐ.ని ట్రాన్స్‌ఫర్ చేస్తే ఎట్లా? మా పి.సి.సి. అధ్యక్షులు కూడా సంఘటనా స్థలానికి వెళ్లి చూసి వచ్చారు. రైతుల పరంగా ఉపయోగపతాయి. ఈ ఇల్లీగల్ యాక్టివిటీల వల్ల రాజకీయ నాయకులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. మేము జుడీషియల్ యింక్వయిరీకి ఆర్డర్ చేయాలని మా పార్టీ తరఫున కోరుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నిన్న నేను అమలాపురంలో బాలయోగి గారి ఫ్యునరల్‌కి అటెండైన సందర్భంలో కరీంనగర్ జిల్లాలోని వేములవాడ మండలంలో కొడుముంజ గ్రామంలో జరిగిన సంఘటన తెలిసింది. డైరెక్టుగా అక్కడకి వెళ్లి వద్దామని అనుకొన్నాను. కాకపోతే హెలీక్యాప్టర్‌లో ఫ్యూయల్ లేకపోవడం వల్ల హైదరాబాద్‌కి వచ్చి అక్కడకి వెళ్లాను. అక్కడ 59 ఇళ్లు దెబ్బతిన్నాయి. ప్రమాదం జరిగిన స్థలం ఊరు మధ్యలో ఉంది. ఆ ప్రక్క, ఈ ప్రక్క ఇళ్లు ఉన్నాయి. మట్టి రోడ్డు ఉంది. అక్కడ వ్యాన్‌ని నిలిపి అన్‌లోడ్ చేయడం జరిగింది. అనఫీషియల్‌గా తెలుసుకొంటే ఆ వ్యాన్‌లో రెండు టన్నుల ప్రేలుడు పదార్థాలు, ఇంట్లో ఒక టన్ను ఉన్నట్లు తెలిసింది. అక్కడ సర్పంచ్, ఎమ్.పి.టి.సి. జడ్.పి.టి.సి. ఎమ్.పి.పి. ఉన్నారు. అక్కడ ఉన్న ప్రజలను అడిగితే, ఫస్ట్ టైమ్ ఆ విధంగా ఆ ఇంట్లోకి ఆ పదార్థాలను అన్‌లోడ్ చేస్తున్నారని, ఇంతకు ముందు తాము చూడలేదని, తెలిపారు. ఆ విధంగా వారికి తెలిసినా చెప్పడానికి ఇష్టపడలేదేమో నాకు తెలియదుకానీ, ఫస్ట్‌టైమ్ ఇట్లా జరిగిందని తెలిపారు. ప్రేలుడు సంభవించిన తరువాత మూడు నాలుగు అడుగుల లోతు భూమి కుంగిపోయింది. చూసిన వారు చెప్పిన ప్రకారంగా రెండు, మూడు మీటర్లపైకి పెంగులు ఎగిరిపడ్డాయని చెప్పారు. ఇళ్లు కాలిపోయాయి. 60 పెంకుటిళ్లు లేచిపోయాయి. ఎవరి ఇంట్లోనైతే ప్రేలుడు పదార్థాలు ఉన్నాయో, ఆ ఇంటాయన, ఆయన భార్య కూడా చనిపోయారు. ఆ ఇంటి ముందు ఉన్న వారు కూడా చనిపోయారు. ఎంత బాధాకరమంటే, ఆ చనిపోయిన వారందరి శరీరాలు నుజ్జు నుజ్జు అయిపోయాయి. నాతోపాటు ఇక్కడ ఉన్న ఇద్దరు ఎమ్.ఎల్.ఏ.లు కూడా వచ్చి చూశారు. మనిషి కనిపించే పరిస్థితి లేదు. కొంత మంది పిల్లలు ఆడుకోడానికి అక్కడకి వచ్చారు. ఆ సమయంలో ప్రేలుడు సంభవించడంవల్ల వారు చనిపోవడం జరిగింది. ఒకతను గడ్డి కోసుకొని ఆ దారి వెంట వెళుతూ ఆ సంఘటన జరిగి చనిపోవడం జరిగింది. మొత్తం 12 మంది చనిపోయారు. డెడ్‌బాడీస్‌ని రికవర్ చేశారు. నేను వెళ్లే ముందు ప్రోక్లేనర్స్‌ని, ఫైర్ ఇంజన్‌ని తెప్పించారు. ఒక్క డెడ్‌బాడీ తప్ప మిగిలిన వన్ని దొరికాయి. ముగ్గురు సీరియస్‌గా ఇన్‌జ్యూరైనారు. ఆరుగురికి లైట్‌గా ఇన్‌జురీస్ అయ్యాయి. వీరందర్ని ఆసుపత్రికి

పంపించాము. ఇప్పుడు పాపారావు గారు చెప్పినట్లు ఎవర్నైతే నిమ్స్‌కి పంపించారో వారి విషయం కనుక్కొంటాను. నేను కమీషనర్, మెడికల్ అండ్ హెల్త్ శ్రీ అంజిరెడ్డి గార్కి స్పష్టంగా చెప్పాను. మైనర్ ఇంజురీసైన వార్ని కరీంనగర్ ఆసుపత్రిలోనూ, మేజర్ ఇంజురీసైన వారిని ఇక్కడకు తెచ్చి పర్సనల్‌గా చూడమని నిన్న సాయంత్రం చెప్పడం జరిగింది. ఆ తరువాత మీరు చెప్పినట్లు జరిగి ఉంటే, నేను చాలా సీరియస్‌గా తీసుకొంటాను. మీరు ఇప్పుడు కంప్లయింట్ చేశారు. దాని విషయమై ఇప్పుడే పరిశీలించి యాక్షన్ తీసుకొంటాను. మైనర్ ఇంజురీసైన వారికి 5 వేల రూపాయలు, మేజర్ ఇంజురీసైన వారికి రూ.25వేలు ఇచ్చాము. ప్రతి ఇంటికి యుటెన్సిల్స్ తదితర ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఇచ్చాము. 25 కిలోల బియ్యము, పది లీటర్ల కిరోసిన్‌ని కూడా ఇవ్వమన్నాము. ప్రమాదంలో చనిపోయిన వారికి, డైరెక్టుగా ఇన్‌వాల్వు అయిన వారికి కాకుండా మిగతా అందరికి ఒక లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని అన్నాము. రూ.50వేలు ఆపద్బంధు పథకం క్రింద మరో 50వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నది. ఆ విధంగా ఇవ్వమని నిన్ననే కలెక్టర్స్‌కి డైరెక్షన్స్ కూడా ఇచము. ఐ.ఎ.వై. క్రింద ఇళ్లను మంజూరు చేశాము. పర్మనెంట్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని చెప్పాము. కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, పోలీసులను తప్పు పట్టారు. మరి కొంత మంది వేరే కారణాలు చెప్పారు. ఒక విధంగా ఆలోచిస్తే గ్రామస్థులు బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ ఇంట్లోకి ఎక్స్‌ప్లోజీవ్‌లు తెచ్చి వ్యాపారం నిర్వహిస్తున్నప్పుడు ప్రక్కన ఉన్న ఇళ్లవాళ్లు చెప్పాల్సిన అవసరం ఉందా లేదా అంటే, ఎందుకు బాధ్యత తీసుకోలేదంటే వారు తాము ఊహించలేదని, ఇప్పుడు బాధపడుతున్నామని అన్నారు. అప్పుడు చెప్పలేదని వారు ఒప్పుకొన్నారు. కొంత మంది పోలీసుల ఫైల్యూర్ అని అన్నారు. పోలీసుకు ఎంత వరకు ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవాలో తెప్పించుకొంటారు. ఎప్పటికప్పుడు ప్రతి మారుమూల ప్రాంతంలో జరిగే ఇల్లీగల్ యాక్టివిటీల గురించి తెప్పించుకోవాలంటే తెప్పించుకోవచ్చు కానీ, కొంత కష్టమౌతుంది. కొన్ని తెలుస్తాయి కొన్ని తెలియకపోయే పరిస్థితి ఉంది. దీనిని స్ట్రీమ్‌లైన్ చేయాలని ఇంతకు ముందు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. లైసెన్సులన్న స్ట్రీమ్‌లైన్ చేస్తే కొంతవరకు తగ్గవచ్చని చెప్పారు. నేను డి.జి.ని సి.ఎస్. తో రెగ్యులర్‌గా మానీటర్ చేస్తాను. జిల్లాలో కలక్టర్, ఎస్.పి. మానీటర్ చేస్తారు, వేరియస్ లెవల్స్‌లో పోలీస్ మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి లైజాన్ పెట్టుకొని లైసెన్సులు సరిగా ఉన్నాయా, ఇంకేవిధంగా చేసి వెరిఫై చేస్తే బాగుంటుందని అనుకొంటున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, తీవ్రవాదులు వీటిని పెద్దఎత్తున వాడే అవకాశం ఉంది. జె.సి. దివాకరరెడ్డి గారు కె.జీ. జిలెటిన్‌స్టిక్స్ వరకు అలో ఉందని, దీని వల్ల కూడా ఇబ్బందులు వస్తున్నాయని అనానరు. వీటన్నిటిని స్ట్రీమ్‌లైన్ చేయాలని అన్నారు. తప్పకుండా మరోసారి అనలైజ్ చేసి, యాక్టులో ఉన్న లొసుగులు ఏమైన ఉంటే రిపోర్టు తెప్పించుకొని చేస్తాను. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, దేవయ్య గార్కి పర్మిషన్ ఉందా అని అడిగారు. యనకు పర్మిషన్ లేదు. ఇల్లీగల్‌గా ఆయన ఆపరేట్ చేశారు. వాహనం కూడా హనుమకొండ నుండి ఇల్లీగల్‌గా ఆపరేట్ చేశారు. ఆ వెహికల్ గుర్తుపట్టలేని విధంగా పీసెస్ పీసెస్‌గా అయిపోయింది. నంబరు ప్లేటు కూడా దొరకలేదు. ఇప్పుడేమైనా లభ్యమయ్యిందేమో చూడాలి. ఆ విధంగా మొత్తం వ్యవహారంలో యింక్వయిరీ చేయాలని అనుకొంటున్నాము.

మ. 12.30

ఎంక్వయిరి చేసిన దానిని ఏవిధంగా చేయాలో, రాబోయే రోజులలో ఏవిధంగా చేయాలో గమనించి ఆ విధంగా యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. బొమ్మ వెంకన్న గారు పవర్‌ఫుల్ ఆర్గనైజేషన్స్ వున్నాయని, డిఫరెంట్ ప్లేసెస్‌ని వారు కోట్ చేశారు. ఇందులో పోలీసులు కన్వేయర్స్ లాలూచీ పడ్డారని అంటున్నారు. నేను మళ్లీ వీటిని ఎంక్వయిరీ చేయిస్తాను. ఎందుకంటే ఇది మనకే కాకుండా పోలీసులకు కూడా ప్రమాదకరమయిన విషయం . ఎందుకంటే ఇదే మెటీరియల్‌ను పోలీసులపై వాడుతున్నారు. ల్యాండ్ మైన్స్ పెడుతున్నారు. లేకపోతే ఈ విధంగా జరిగే పరిస్థితి వస్తున్నది. దీనిపైన మీరు చెప్పినట్లుగా నేను ఎంక్వయిరీ వేయించి, పకడ్బందీగా ఏ విధంగా యాక్షను తీసుకోవాలో , ఆ విధంగా యాక్షను తీసుకోవడం జరుగుతుందని, అలాగే రెగ్యులేషన్‌ను మళ్లీ ఏవిధంగా స్ట్రీమ్ లైన్ చేయాలో ఆ విధంగా స్ట్రీమ్ లైన్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఎక్కడెక్కడ ట్రాన్స్‌పోర్ట్ వుందో, దానిని బట్టి ఆ విధంగా యాక్షన్ తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజలలో మార్పు రావలసిన అవసరం వుంది.

ఈ విషయాలను మనం చూసినట్లయితే, ఇది ఊరిలో సెంటర్లో పెట్టారు. అలా పెట్టి ఏదో మామూలు లోడ్ లాగా దానిని ఇంటికి తీసుకు వస్తున్నప్పటికి అక్కడి వారు ఎవరూ కూడా మాట్లాడడంలేదు అంటే అది చాలా బాధాకరమైన విషయం . ఆ వ్యక్తి యొక్క అత్యాశే ఈ ప్రమాదం తెచ్చిపెట్టింది. కరీంనగర్‌లో జరిగిన సంఘటనను ఒకసారి మనం చూసినట్లయితే తెలుస్తుంది. మెటీరియల్ తీసుకు రావడం మధ్యలో యిది పెట్టి ఈ విషయాన్ని బ్లాస్టింగ్ చేయడం జరిగింది. ఆ విషయం మీకూ తెలుసు. కనుక వీటన్నింటినీ మనం స్ట్రీమ్ లైన్ చేసుకుంటున్నాము. ప్రభుత్వం తప్పకుండా ఒకసారి రెవ్యూ చేసుకుని స్పష్టమైన ఆదేశాలు యిచ్చి ఏవిధంగా వీటిని కంట్రోలు చేయాలో చూస్తుందని నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధ్యక్షా, ముఖ్య మంత్రి గారికి నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇలాంటి ఇల్లీగల్ వ్యాపారాలు ఎందుకు జరుగుతున్నాయి? ఎందుకు జరుగుతున్నాయంటే డబ్బు ఆర్జించడానికి దీనిని ఒక మార్గంగా వారు తీసుకున్నారు. కారణం అగ్రికల్చరిస్టులు వున్నారు. వారు ఎస్‌పిలను, కలెక్టర్స్‌ను, పోలీసు ఆఫీసర్లను, రెవెన్యూ అధికారులను, ఫైర్ అధికారులను అందరినీ అప్రోచ్ కావాలంటే వీలయ్యే పరిస్థితి వుండదు. అందులోనూ బావి త్రవ్వుకోవాలంటే లైసెన్స్‌లను సంపాదించుకోవడానికిగాను ఒకటి రెండు సంవత్సరాలు పడుతుంది . అంత కాలం వెయిట్ చేసి, బావి తవ్వించుకునే పరిస్థితులు లేవు. కాబట్టి అతను తనకు కావలసిన విధంగా బావిని తవ్వించుకొనేందుకు గాను ఇలాంటి వారి వద్దకు వెళ్లి 5 లేక 10 రూపాయలు చెల్లించడం _జరుగుతోంది. ఆ విధంగా లాభం వుంది కనుక వాళ్లు అలాంటి వక్ర మార్గాన్ని కూడా అనుసరిస్తున్నారు. రైతుకు కూడా యిది సులభమైన మార్గం . ఇందులో ఎక్కడైనా వెరిఫికేషన్ వుండాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- దివాకర రెడ్డి గారూ, మీ జిల్లాలో దేనికి వాడుతున్నారు? రైతులు బావులు త్రవ్వడానికి కాదు. మామూలుగా బాంబులు తయిరు చేయడానికి వాడుతున్నారు. అన్నీ అవుతున్నాయి. ఒక ప్రక్క రాయల సీమ ప్రాంతంలో ఫ్యాక్షనిస్ట్ లీడర్స్ అందరూ దీనిని వాడుతున్నారు. ఇంకో ప్రక్క ఎక్స్‌ట్రీమిస్ట్‌లు దీనిని వాడుతున్నారు. ల్యాండ్ మైనింగ్‌కు పెడుతున్నారు. మీరు చెప్పినట్లుగా 5 కెజిలు, 10 కెజిలు పెడితే చాలా సమస్యలు వస్తాయి. దీనిని ఏవిధంగా స్ట్రీమ్ లైన్ చేయాలో మీరు చెప్పండి. మనం మాట్లాడదాం . అంతేగానీ మీరు చెప్పినట్లు 5 , 10 కెజిలు యివ్వడం కాదు. ఇది ఏమీ ఎసెన్షియల్ కమోడిటీ కాదు. ఆ విషయాలను మీరు ఆలోచించుకోవాలి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధ్యక్షా, నేనడిగింది 5 కెజిలు, 10 కెజిలు రైతులకు యివ్వమని కాదు. రైతుకు అవసరమైనపుడు ఈ బాధలు పడలేక పోతున్నారు, కాబట్టి రూపాయో, పది రూపాయలో ఏదో, ఎంతో కొంత యిచ్చి అతని వద్దకు వెళ్లి తమ అవసరాన్ని తీర్చుకుంటున్నారు. అందువల్ల ఆ మార్గానికి వస్తున్నారు. కనుక నేను అనేది రైతు జీనియన్‌గా దీనిని వాడే విధంగా అవసరం అయితే నాలుగయిదు స్టిక్‌లు కొని యివ్వడానికి మీరు అవకాశం కలిగించినట్లయితే యిలాంటివి సంభవించవు. ఆ విధంగా దీనిని మనం అదుపు చేసేందుకు అవకాశం వుంటుంది. కనుక రైతుల విషయంలో కొంత కన్సిడర్ చేయండని నేను చెబుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావు :- అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు చెప్పిన ఈ ఇష్యూలో ఈ రేష్యోను రూ. 50 వేలు, ఆపద్భంధులో రూ. 50 వేలు అని చెప్పారు. కానీ హోం మినిస్టరు గారి స్టేట్‌మెంట్‌లో ఎక్స్‌గ్రేషియా ఒక లక్ష రూపాయలని చెప్పడం జరిగింది. నేను రూ. 5 లక్షలని చెప్పడం లేదు. కనీసం స్టేట్‌మెంట్ ప్రకారం ఎక్స్‌గ్రేషియా రూ. లక్ష యిచ్చి, ఆపద్బంధు పథకం కింద రూ. 50 వేలయినా కనీసం కవర్ చేయమని నేను మంత్రి గారిని కోరుతున్నాను. దీని కంట్రోలు విషయంలో స్పెసిఫిక్‌గా ఏదయినా డిపార్ట్‌మెంట్స్‌కు ఇటువంటి డిస్పోజర్స్‌ను రెగ్యులరైజ్ చేసి మూవ్‌మెంట్ చేయాలని నా సజెషన్. అలాగే రూ. 5 వేలు ఏదైతే

ట్రీట్‌మెంట్‌కు అనౌన్స్ చేశారో,  అలాగే రూ. 25 వేలు సీరియస్ ఇంజ్యూరీస్ అయిన వారికి  యివ్వవలసిందిగా మరొకమారు ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :– అధ్యక్షా, మేము వాస్తవంగా యివ్వకూడదు అనుకున్నాము. కానీ మానవతా దృక్పథంతో ఆలోచించాము.  అందువలన యివ్వడం జరిగింది.  ప్రజలలో ఒక బాధ్యత రావాలి.  ప్రక్కింటిలో ఉంటారు.  బాంబులు అవి వున్నా ఏమీ మాట్లాడరు.  ఈ విధంగా జరిగినప్పుడు మాత్రం ప్రభుత్వాన్ని యివ్వమని అంటారు. కానీ అక్కడికి పోయినపుడు చూస్తే చాలా భయంకరమైన పరిస్థితి వుంది.  పేద వారు అందరూ వున్నారు.  కాబట్టి రూ. 50 వేలు మనము, రూ. 50 వేలు ఆపద్బంధు  ఇంకొక రూ. 50 వేలు యివ్వడంజరిగింది.  రూ.20  వేలు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే నేను నిన్న  కలెక్టరుకు ఆదేశాలు యిచ్చి , అక్కడ యివ్వమని చెప్పాను.  అదేవిధంగా రూరల్ డెవలప్‌మెంట్‌కు ఏదైనా కావాలంటే యిస్తాము.  కానీ మీరు యింకా ఎంకరేజ్ చేసే పరిస్థితి కాదు.  మేము మాగ్జిమం చేశాము.  మనం రూ. 50 వేలు ఇచ్చి, దానిని డబుల్ చేసి యిచ్చాము.  కాబట్టి దయచేసి దీనిని ఇంతటితో క్లోజ్ చేద్దాము.  ఇంకా ఏమైనా డెవలప్‌మెంట్స్ వుంటే చెప్పండి.  అవి చేయిస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :–  అధ్యక్షా, ఇప్పుడు  ఇదేదో ఒకసారి జరిగి మళ్లీ మళ్లీ జరగకుండా వుండే పరిస్థితి కాదు. ప్రతి రోజు  జరుగుతూనే వున్నాయి.  అదే విధంగా  సమస్య అయిపోకుండా ....

(ట్రెజరీ బెంచీల నుద్దేశించి)

ఇలా వెళ్లిపోవడం ఏమిటండీ?  సభా సంప్రదాయాలను  అయినా పాటించాలని  చెప్పండి.  ఈ ప్రభుత్వం టోటల్‌గా బాధ్యతను విస్మరించింది.  కనీసం సమస్య పూర్తి కాకుండా ఈ విధంగా  వాకౌట్ చేయడం మంచిది కాదు.  వాకౌట్ చేయడం చేసే పద్ధతులు మా అపోజిషన్ లో వుండే వాళ్లము చేయాలి.  అలా కాకుండా  మీరు మా కంటే ముందుగా వాకౌట్ చేయడం మొదలు పెడితే ఎలా?

అధ్యక్షా, ఇదేదో ఒకసారి జరిగి, తరువాత తరువాత జరగకుండా పోయే సమస్య కాదు.  మా  సభ్యులు  శ్రీధర్ చెప్పినట్లు పోయిన సంవత్సరం కరీంనగర్‌లో జరిగిన పరిస్థితిని చూస్తే , అప్పుడు ముఖ్య మంత్రి గారి స్పందన చూస్తే తప్పకుండా గట్టి చర్యలు తీసుకుంటారనీ,  ఇలా మళ్లీ మళ్లీ జరగకుండా  చర్యలు తీసుకుంటారనీ చాలా గట్టి నమ్మకం మాకు కలిగింది.  కాని ఇప్పుడు షరా మామూలే. మళ్లీ  అదేవిధమైన వ్యవహారాలు జరుగుతూ ఉన్నాయి.

అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, సిరిసిల్లా అసెంబ్లీ సెగ్మెంట్‌లో  నక్సల్స్ వుండే చోట్ల డిసిఎమ్ వ్యాన్ల కొద్దీ ప్రేలుడు పదార్థాలు ఇల్లీగల్‌గా  రవాణా అవుతున్నాయి.  అలాగే స్టోరేజ్ కూడా చేయబడుతున్నాయి.  ఇంత భయానకమైన పరిస్థితులు మళ్లీ మళ్లీ జరుగ కుండా వుండేలా చూడమని మేము అడుగుతున్నాము.  ఒక జ్యుడిషియల్ ప్రోబ్ వేయమని , ఏర్పాటు చేయమని కోరుతున్నాము.  ఈ ఇష్యూలో డెప్త్‌లోకి పోయే కార్యక్రమాన్ని చేయించండి.  మొత్తం మీద  పూర్తిగా అమాయకమైన వారు ప్రాణాలు కోల్పోతున్నారు. కనుక ఇలాంటివి మళ్లీ మళ్లీ  జరుగకుండా  చూడండి అని అంటే  స్ట్రీమ్ లైన్ చేస్తాము, స్ట్రీమ్ లైన్ చేస్తామని అంటున్నారు.  మీరు అది చేయడమేమోగానీ  పదులు, వందల సంఖ్యలో అమాయకులు చచ్చిపోతున్నారు.  అది జరుగకుండా వుండటానికి  జ్యుడిషియల్ ప్రోబ్ వేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :– స్పీకర్ మేడమ్, ఇది క్లోజ్ అయిపోయింది , జనరల్ బడ్జెట్ డిబేట్‌కు రావడం జరిగింది అన్న ఉద్దేశ్యంతో మేము బయటకు వెళ్లాము. ఎందుకంటే నల్గొండలో ఒక ఫంక్షన్‌లో ముఖ్య మంత్రి గారితోబాటు మేము కూడా వెళ్లాలన్న ఉద్దేశ్యంతో వెళుతున్నాము తప్ప, అది మా బాధ్యత కాదని కాదు. నల్గొండలో పబ్లిక్ మీటింగ్స్ వున్నాయని చెప్పి ముఖ్య మంత్రి గారితో కలసి వెళ్లవలసిన అవసరం వుందని చెప్పి వెళ్ల బోతూ ఉన్నాము తప్ప మాకు దీనిపైన ఎటువంటి యిది లేదు. నిన్న బాలయోగి గారి అంత్యక్రియలకు వెళ్లడం వల్ల ఆలస్యం అయింది. నేను ఫ్లైట్‌లో వచ్చాను. ముఖ్య మంత్రి గారు హెలికాప్టర్‌లో వచ్చారు. వారు అక్కడకు స్వయంగా వెళ్లారు కనుక వారు కూడా జవాబు చెప్పడం జరిగింది. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ కూడా ఇందులో కొనసాగుతోంది. భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా ఏమిచేయాల్సి వుందో చూడాలి. ఎక్స్‌ప్లోజివ్స్‌తో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి కొద్దిగా ఇన్వాల్వ్‌మెంట్ వుంది. వారందరితో కూర్చుని రెగ్యులేట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, బేసిక్‌గా ప్రభుత్వం ద్వారా మీరు ఎటువంటి సిగ్నల్స్ పంపిస్తున్నారు? ఇటువంటి దుశ్చర్యలు, దుర్మార్గం జరిగినపుడు మీరు చేసిన కార్యక్రమాలేమిటి? ఏవిధంగా రెస్పాండ్ అయ్యారు? మళ్లీ మళ్లీ ఇలాంటివి జరుగకుండా చేయాలన్న ఆలోచనలు చేయాలి. రెండు , మూడు సంవత్సరాల క్రితం వనపర్తి అసెంబ్లీ సెగ్మెంటులో ఇదే విషయమై పరిస్థితులు చూస్తే, ఒక పెద్ద బావి త్రవ్వే రైతు ఈ విధంగా ఇల్లీగల్‌గా స్టోర్ చేస్తే, ఆ ఇల్లీగల్‌గా స్టోర్ చేసినపుడు, ఆ ఎక్స్‌ప్లోజన్ బ్లాస్టింగ్ కార్యక్రమాలు ఇల్లీగల్‌గా స్టోర్ చేసిన మెటీరియల్ , బావి త్రవ్వడం కోసం బ్లాస్ట్ చేసే కార్యక్రమాలలో నలుగురు చనిపోయారు.

మ.12.40

అక్కడ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు రికమెండు చేశారు కాబట్టి అప్పుడు ఇల్లీగల్‌గా స్టోరు చేసిన వ్యక్తికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. దేవయ్య చచ్చిపోకుండా వుంటే తెలుగుదేశం పార్టీ సభ్యుడు అయితే ఇతనికి కూడా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వుండేదేమో? ప్రభుత్వం పంపించే సిగ్నల్స్ సరిగా పంపించడం లేదు. కనీసం జుడిషియల్ ప్రోబ్ వేయండి, జడ్జి చెప్పిన మేరకైనా కొన్ని రికమెండేషన్సు పాటిస్తే మేలైన విధంగా ప్రభుత్వం ఎదుర్కోడానికి అవకాశం ఉంటుంది. We are not asking anything irregular. ఇర్రెగ్యులరగా ఏమి అడగడం లేదు. జుడిషయల్ ప్రోబ్ అడిగితే, దయచేసి ఒప్పుకోండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఓపెన్ అయిన ఒక ఇష్యూ , ఇందులో దాపరికం ఏమి లేదు. ఆయన ఎక్స్‌ప్లోజన్ తీసుకొని వెళ్లారు. ఎక్స్‌ప్లోడ్ అయినది, ఆ మనిషి కూడా అందులోనే చచ్చిపోయాడని చెబుతున్నారు. మెజిస్ట్రేరియల్ ఎంక్వైరీ ఆర్డర్ వేశాము. చాలా కరెక్టివ్ మెజర్సు తీసుకొన్న విషయం నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. దీనిని సరిగా చేయాలనే ఉద్దేశ్యంతోటి మేము చేయడం జరుగుతుంది. మెజిస్ట్రేరియల్ ఎంక్వైరీకి జాయింట్ కలెక్టరు గారు వెళతారు రిపోర్టు ప్రభుత్వానికి పంపుతారు దట్ ఈజ్ సఫిషియంట్. కావలసినటువంటి కరెక్టివ్ మెజర్సు అన్నీ తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం జుడిషయల్ ఎంక్వైరీకి ముందుకు రానంటుంది. ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు కాకుండా కొంచెము పెంచమంటే దానికి ముందుకు రావడం లేదు. ప్రభుత్వంయొక్క క్యాలస్ యాటిట్యూడ్‌కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రొటెస్టు చేస్తున్నాము.

శ్రీ ఎన్.నరసింహయ్య: అధ్యక్షా, నేను మంత్రిగారిని ఏమీ తప్పుపట్టడం లేదు. మేము క్యాటగారికల్‌గా ఏరకమైన చర్యలు తీసుకుంటారు అని అడిగాము. స్ట్రీమ్‌లైన్ చేస్తాము, స్ట్రీమ్‌లైన్ చేస్తాము అంటే , ఏమి స్ట్రీమ్ లైన్ అంటే మొత్తం బాయిల్డి

అయిపోతావుంటే , అప్పుడప్పుడు కంటితుడుపుగా అంటున్నారు మర్చిపోతున్నారు. అందుకని మేము నిరశిస్తున్నాను. మేము నిరసన తెలియచేస్తామంటే నిరసన తెలియచేయనీయరా?

## 2002 – 2003వ సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
## (1) సాధారణ చర్చ (ఆఖరిరోజు )

శ్రీ కె.చంద్రశేఖరరావు:అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు లో అనేక పథకాలు, విషయాలు గురించి బాగానే చెప్పారు. గత అనేక సంవత్సరాలుగా ప్రవేశపెట్టిన బడ్జెట్లు , కేటాయింపులు ఫైనల్‌గా వాటి గ్రౌండ్ యాలకేషన్సుకు వచ్చే సరికి ఆకాశానికి భూమికి మధ్య ఉన్నటువంటి తేడా వున్నది. పేద ప్రజలకు, దళిత ,బలహీనవర్గాల సంక్షేమం రోజు, రోజుకు తగ్గిపోతావుంది. ఈ ప్రభుత్వం దళిత, బలహీన, మైనారిటీ వర్గాల ప్రజల ఎడల చాలా నిర్లక్ష్యం వహిస్తుంది. ఇంచుమించు చాలావరకు ప్యారగ్రాఫ్‌లలో విజన్ 2020 లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెటు రూపకల్పన చేశామని ఆర్థిక మంత్రిగారు చెప్పడానికి ప్రయత్నం చేశారు. వాస్తవానికి విజన్ 2020 లాంటి ఒక ఎంబిసియస్ ప్లాన్ ఇంప్లిమెంటు చేయాలంటే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నటువంటి తీరుతెన్నులు, అవలంబిస్తున్న వ్యూహం కాని ఏ మాత్రం కూడా సరిపోదు. విజన్‌ను వ్రాసి ప్రచురించి ప్రజలకు చెప్పడం వేరు. విజన్ డాక్యుమెంటులో చెప్ప బడినటువంటి స్ఫూర్తితో దానిని అమలు చేయడం వేరు. ఇటువంటి విజన్‌ను ఎన్స్యూర్ చేయాలంటే, రియలైజ్ చేయాలంటే ఆశించిన ప్రగతి ఫలాలు సాధించాలంటే మొట్టమొదలు ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి. ప్రభుత్వం తన అధికారాలను వదులుకోడానికి సిద్ధంగా ఉండాలి. అవినీతి నిర్మూలనకు రాజీలేని పోరాటం చేయాలి ప్రభుత్వానికి సహనశీల విధానం ఉండాలి. ప్రచారానికి ఆర్బాటం చేయడం కంటే ఆచరణ మీద శ్రద్ధ ఎక్కువ వుండాలి. కాని ప్రభుత్వానికి నేను చెప్పిన దానిలో ఒక్క లక్షణం కూడా లేదు. ప్రభుత్వం అటువైపు ప్రయాణం చేయడం లేదు. నిజంగా విజన్ ఎన్స్యూర్ కావాలంటే రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఈ విజన్‌లో షేర్ చేసుకుంటే తప్ప ఏ లక్ష్యాన్ని కూడా ప్రభుత్వం సాధించలేదు. ఈ విజన్ డాక్యుమెంటులో ఏమి ఉన్నదో ఆంధ్రప్రదేశ్‌లో ఎంతశాతం మందికి తెలుసు అని చెప్పి నేను అడుగుతున్నాను. ప్రజలకు తెలియచేయడానికి ఈ ప్రభుత్వం చేపట్టిన కనీస చర్యలు ఏమైనా ఉన్నాయా? ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు చెబుతావున్నారు, ప్రభుత్వం డ్రామా చేసిన పద్ధతిలో జన్మభూమి కార్యక్రమంలో ఇది పెట్టాము ప్రజలందరు ఒప్పుకున్నారు అని ప్రభుత్వం తనకు తాను ప్రకటించుకొంది తప్ప, ప్రజలతో చర్చించడం జరిగిందా? ప్రజలకు విజనకు సంబంధించిన కనీస స్పృహ కలిగించే చర్యలు కూడా ఈ ప్రభుత్వం చేపట్టలేదు. It is a fact on the ground. ఈరోజు ఎక్కడకు వెళ్లినా జిల్లాలో, మండలంలో కాని ఎండిఒలు, ఎంఆర్ఒ., కటింగ్ ఎడ్జిలో పనిచేసే ఏ ఆఫీసరును అయినా అయ్యా ఈ విజన్‌లో ఏమి వుందో చెప్పమని అడిగితే వాళ్లకి కూడా దీనికి సంబంధించిన స్పృహ రాలేదు. తమరు సీనియర్ సభ్యులు అనేక సంవత్సరాలుగా ప్రజా రంగంలో ఉన్నారు. ఈ రోజు సర్పంచులకు వచ్చే నిధులు వారి దారి వాళ్లదే, మండలంలో వారి దారి వాళ్లదే, శాసన సభ్యులది ఒక దారి, పార్లమెంటు సభ్యుల ఫంక్షన్సు, వాళ్లకు వచ్చే నిధులు , వాళ్ల ప్రయారిటీస్ వేరే, వాళ్ల దారి వాళ్లదే . ఈ విధంగా డిజ్ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో ఒక ఉద్వేగభరితమైన వాతావరణం లేకుండా ఉద్యమ స్ఫూర్తితో పనిచేసే అవకాశం లేకుండా డిజ్ఇంటిగ్రేటెడ్ ఉంటే ఈ వ్యవస్థలో విజన్ 2020 అని చెప్పి దానిమీద ఎన్స్యూర్ చేస్తామని ప్రజలకు చెప్పడం అనేది పూర్తి స్థాయిలో ఇది దురాశ తప్ప ప్రజలకు భ్ర మలు, భ్రాంతులకు గురిచేయడం తప్ప ఇంకొకటి కాదు. నేను రాశాను కాబట్టే చెబుతున్నాను గోపాలకృష్ణారెడ్డిగారు I am feeling very sad because I am party to it. I will agree. I want to go on record also. దాని అమలు చేసే తీరుతిన్నులు, ప్రచారం తప్ప, పనులు ఆచరణలో లేదు. మొట్టమొదట ఈ ప్రభుత్వం అధికారాలు వదులుకోవడానికి సిద్దంగా లేరు,రాజ్యాంగాన్ని కూడా ఉల్లంఘిస్తున్నారు. 73 రాజ్యాంగం సవరణ ప్రకారం 29 అంశాలు మీద అజమాయిషి పరిపాలన విధానాన్ని స్థానికసంస్థలకు బదిలీ చేయమని చెబితే ఎందుకు చేయడం లేదని నేనుఅడుగుతున్నాను. ప్రభుత్వం వారి యొక్క

అధికారాలను కోల్పోవడానికి సిద్ధంగా లేదు. వాస్తవంగా ప్రజలకు ప్రగతి ఫలాలు అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. 73 రాజ్యాంగం సవరణ ద్వారా స్థానిక సంస్థలకు సంక్రమించిన అధికారాలు తొక్కిపెట్టడం అంటే వారు కేవలం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు తప్ప ఇంకా వేరొకటికాదు. దీనిని వారు కాదనలేరు. ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో ఇతర రాష్ట్రాల కంటే 5,6 సార్లు ఎక్కువ ఇచ్చామని చెబుతూవుంటారు. బడ్జెటులో కూడా అధికారాలు ఇవ్వడానికి ఇంకా ఆలోచిస్తున్నామని చెబుతూవున్నారు. ఏమిటి ఆటంకం? ప్రభుత్వం విజన్ 2020 ఎన్స్యూర్ చేయాలంటే అధికారాలు బదిలీ చేయడంలో ప్రభుత్వానికి వస్తున్నటువంటి అభ్యంతరం ఏమిటి? ఆటంకాలు ఏమిటి? వారు అధికారాన్ని వదులుకోడానికి సిద్ధంగా లేరు అనేది అందరికి కూడా తెలిసినటువంటి సత్యం .

మ.12.50

మీరు అవినీతిని తగ్గించగలిగారా? లేదు. ఈనాడు ఎక్కడ చూసినా ఈ అవినీతి అనేది జడలు విప్పి నాట్యమాడుతున్నదని అందరికీ తెలుసు. ఈ అవినీతిని తగ్గించడానికి మీరు కఠినంగా వ్యవహరించలేకపోయారు. అవినీతిని నిర్మూలన చేయడానికి మీరు అనుసరించిన పద్ధతులు కాని, విధానాలు కాని ఎలా వున్నాయంటే అస్మదీయులకు ఒక న్యాయం ..... అన్యులకు ఒక న్యాయం ... ఈవిధంగా అవినీతి నిర్మూలనలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. మీరు అధికారం కోసం ఎటువంటి అడ్డదార్లయినా తొక్కుతారు. అధికార సముపార్జన కోసం ఎటువంటి నీచమైన కార్యక్రమాలకు అయినా సిద్ధపడతారని ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారు. అదేవిధంగా మీకు ఇతర రాజకీయ పక్షాల పట్ల సహనశీలత అనేది లేదు. ఇటీవల జరిగిన పంచాయతిరాజ్ ఎలక్షన్లలో ప్రజలు తెలుగుదేశాన్ని తిరస్కరించినప్పటికీ రంగారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్తులను కైవసం చేసుకోవడానికి మీరు చేసిన కుటిల ప్రయత్నాలను ప్రజలు మరచిపోలేదు. అదేవిధంగా నిన్న గాక మొన్న జరిగిన హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ ఎలక్షన్లలో కూడా మేయర్‌తో తృప్తి చెందకుండా డిప్యూటీ మేయర్ పదవిని సైతం దక్కించుకోవడానికి ఎటువంటి కుటిల ప్రయత్నాలు చేశారో అందరికీ తెలిసిందే. మీ మిత్రపక్షాలకు కేవలం 37, 38 మాత్రమే వచ్చి ప్రతిపక్షాలకు 62 వరకు వచ్చినప్పటికీ, మీకు మేయర్ పదవి దక్కినప్పటికీ అంతటితో సంతృప్తి చెందకుండా ఇంకా మీఅధికార దాహం తీరక డెప్యూటీ మేయర్ పదవిని ప్రతిపక్షాలకు దక్కనివ్వకుండా చేయడానికి, మీ అధికార దాహం తీర్చుకోవడానికి ఎన్నో అక్రమాలకుఅన్యాయాలకు పాల్పడి డెప్యూటీ మేయర్ పదవిని కూడా కైవసం చేసుకున్నారు. అటువంటి మీకు విజన్ గురించి గాని విజన్-2020 గురించి కాని అసలు అలాంటి యాంబిషస్ ప్లాన్స్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. మీ విజన్-2020 అనేది కేవలం ప్రజలను గోల్‌మాల్ చేయడం తప్ప మరొకటి కాదు.మీ షార్ట్ సైటెడ్‌నెస్‌తో మీరు చెప్పిన లక్ష్యాలలో ఒకటి కూడా సాధించలేకపోతున్నారు. సరియైన పంథాలో మీరు ముందుకుపోలేక పోతున్నారు. అనేక విషయాలలోఅనేక సందర్భాలలో మీరు విఫలమవుతున్నారు. భాగస్వామ్య సదస్సు జరిపి దాని ద్వారా అనేక ఇండస్ట్రీలు మన రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. ఈ విజన్ -2020 ప్రకారం మేము పనిచేస్తున్నామని ఆ దిశలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని మీరు చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు చూసినట్లయితే దానికి పూర్తి భిన్నంగా ఉన్నాయి. రాష్ట్రంలోపరిశ్రమల స్థాపన గాని పరిశ్రమల ప్రగతి గాని లేనందువల్ల ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఆశించిన స్థాయిలో లేకుండా పోయింది. మీరు చెబుతున్న దానిలో కనీసం పదవ వంతు కూడా మీ ఆచరణ లేదు. ఇది వాస్తవం కాదా చెప్పండి. మీరు ఇటీవల పార్టిసిపేటరీ సమిట్ పెట్టి దాని కోసం మీరు చేసిన ఆర్భాటం, హడావిడి ఎలాంటిది? మీరు ఎన్ని విదేశీ పర్యటనలు చేసినా, సి.డి.లు పెట్టి పంచరంగుల ప్రచారం ద్వారా బ్రహ్మాండమైన పద్ధతుల ద్వారా వారిని ఆకర్షించడానికి ఎన్ని రకాలుగా చేయాలో, ఎన్ని రకాలుగా ఆకర్షించాలో అన్ని రకాల పద్ధతులను అవలంబించినా, మీరు ఒక లక్షా 30 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని ఆశించి అవి రాబోతున్నాయని బ్రహ్మాండమైన ప్రచారం కూడా చేశారు. కాని ఏమయ్యింది? ఆ సమిట్ జరిగి కరెక్ట్‌గా ఒక సంవత్సరం అయినప్పటికీ రు.658 కోట్ల పెట్టుబడులు మాత్రమే ఫైనలైజ్ అయ్యాయి. అంటే మీరు చెబుతున్న దానిలో కనీసం పదవ వంతు కూడా మీరు సాధించలేకపోతున్నారు. ఇటువంటి పరిస్థితులో మీరు ఈ రాష్ట్రానికి ఏవిధంగా పెట్టుబడులను ఆకర్షిస్తారో అర్థం చేసుకోవచ్చు. గతంలో కూడా ఎన్నోసార్లు చాలా ప్రచారం చేశారు. మలేషియా వారి ప్రొటాన్ కార్ల ఫ్యాక్టరీ అదేవిధంగా టొయోటా కార్ల ఫ్యాక్టరీ

కంపెనీలు ఇక్కడ తమ ఫ్యాక్టరీలను నెలకొల్పబోతున్నారని చాలా ఊదర గొట్టారు. కాని వాళ్లు ఇక్కడ తగిన మౌలిక సదుపాయాలు లేవని ప్రక్క రాష్ట్రాలకు పారిపోయారు తప్ప ఇక్కడ పెట్టడానికి ముందుకు రాలేదు. ఇక్కడ పరిశ్రమల స్థాపనకు కావలసిన మౌలిక సదుపాయాలు లేకపోవడమే కాకుండా ఎవరైనా పరిశ్రమలు పెట్టడానికి ముందుకొచ్చినప్పటికీ అధికార్లలో ఉన్న అలసత్వం కానివ్వండి ఇక్కడున్న అవినీతి కానివ్వండి వాళ్లకు అవసరమైన అనుమతులు, మంజూర్లు సకాలంలో రాకపోవడం వల్ల ఎవరూ ముందుకురావడం లేదు. ఇది మీ అసమర్థతకు నిదర్శనం కాదా అని అడుగుతున్నాను. ఒకసారి CMIE మౌలిక సదుపాయాల అభివృద్ధిసూచిక లెక్కల ప్రకారం చూసినట్లయితే మహారాష్ట్రలో 107 శాతం, కర్నాటకలో 96.9 శాతం, గుజరాత్‌లో 122.4 శాతం, తమిళనాడులో 144 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 96 శాతం మాత్రమే ఉంది. ఈ రకమైన పరిస్థితుల్లో మీరు రాష్ట్రంలో పెట్టుబడులను ఏవిధంగా ఆకర్షిస్తారని అడుగుతున్నాను. అదేవిధంగా ఒకసారి ఎ.పి.ఐ.డి.సి. పెర్ఫార్మెన్స్ చూసినట్లయితే ఇది ప్రోత్సహించిన మొత్తం యూనిట్స్ 759, ఇందులో ఖాయిలా పడినవి 55 యూనిట్లు అయితే, అమ్ముడు పోయినవి 35 యూనిట్లు, వివాదాల్లో చిక్కుకున్నవి 105, బి.ఐ.ఎఫ్.ఆర్.కు నివేదించినవి మరియు మూసివేయాలనుకున్నవి349 ఉంటే అందులో ఇంకా అమలులోకి రావలసినవి 37. కాగా ప్రారంభం కావలసినవి 5, నడుస్తున్నవి కేవలం 173. ఇది మీరు సాధిస్తున్న ప్రగతి. ఇవి నేను చెబుతున్న లెక్కలు కావు. ఇవి గవర్నమెంటు చెప్పిన లెక్కలే. ఈ రకమైన పరిస్థితుల్లో మీరు విజన్-2020 అనే పంచరంగుల ప్రపంచం గురించి ప్రచారం తప్ప సరియైన పంథాలో ప్రజల సంక్షేమం పట్ల గాని అభివృద్ధి పట్ల గాని చర్యలు తీసుకోకపోవడంలేదు. మీరు పదే పదే వర్ణిస్తున్న స్వర్ణాంధ్రప్రదేశ్ గురించి ఆర్థిక మంత్రి గారిని అడుగుతున్నాను. దళిత అట్టడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం స్పెషల్ ఇంజిన్ లేకుండా మీరు ఏవిధంగా సాధించాలనుకుంటున్నారు? గత నాలుగైదు సంవత్సరాలుగా 15 శాతం ఎస్.సి.కాంపోనెంటు క్రింద ఎంత మాత్రం ఖర్చుపెడుతున్నారు? ఇది కేవలం మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తుల్లో కాస్తో కూస్తో అమలు జరుగుతుంది తప్ప కనీసం అక్కడయినా ఆ డిసిప్లిన్ ఉంది తప్ప గవర్నమెంటు స్థాయిలో ఆ డిసిప్లిన్ ఎక్కడుందని అడుగుతున్నాను. ఏ ఒక్క సంవత్సరంలో కూడా గవర్నమెంటు స్థాయిలో ఆ పదిహేను శాతంఎస్.సి.కాంపోనెంటు ఖర్చుపెట్టలేదు. ఇది కేవలం 3.9 శాతానికి ఎప్పుడూ మించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో మీరు స్వర్ణాంధ్రప్రదేశ్‌ను ఏవిధంగా సాధిస్తారని అడుగుతున్నాను. 2000-2001 సంవత్సరానికి మీరు హౌస్‌సైట్స్‌కు సంబంధించి ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. ఈవిధంగా సంక్షేమ రాజ్యం నుండి మీరు సంక్షోభ రాజ్యం వైపు దృష్టి మళ్లిస్తున్నారు తప్ప అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా వదిలేస్తున్నారు. అటువంటప్పుడు మీరు పదే పదే స్వర్ణాంధ్రప్రదేశ్ అని వల్లించడం ఏరకంగా సమంజసం, సబబు అని అడుగుతున్నాను. ఇక వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ఒక పేరాగ్రాఫ్ చెప్పారు. ఆర్థిక మంత్రి గారి బడ్జెట్ స్పీచ్‌లో రెండు పేరాగ్రాఫులలో కేవలం రెండు మాటలు మాత్రం వాడారు. అది కూడా ఏదో పాసింగ్ రిమార్క్స్‌లాగా కామెంట్ చేశారు తప్ప వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి తీసుకోబోయే చర్యల గురించి ఒక పటిష్టమైన వ్యూహం కాని ప్రణాళిక గాని అందులో లేవు. ఏదో జనరలైజ్డ్ మ్యానర్‌లో గత నాలుగైదు సంవత్సరాలుగా మీరు చెబుతున్న దానినే మళ్లీ చెప్పారు తప్పితే అందులో కొత్తగా చెప్పింది ఏదీ లేదు. సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడం ద్వారా సర్వనాశనమైన తెలంగాణా అన్ని రకాలుగాను, అన్ని రంగాలలోనూ వెనుకబడిపోయిందని అందరూ అన్ని సందర్భాలలో చెప్పడం జరిగింది. స్వయంగా ముఖ్యమంత్రి గారే ఇదే నిండు సభలో ఎన్నో పర్యాయాలు చెప్పడం జరిగింది. కాని దాని అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు మాత్రం శూన్యం. తెలంగాణాలో ఒక్క ఇరిగేషన్ ప్రాజక్టును కూడా టేకప్ చేయలేదు. తెలంగాణా ప్రజల మనోభావాలను గౌరవించలేదు. గతంలో ప్రతిపాదించిన ఏ ఒక్క ప్రాజక్టును కూడా ఈ సుదీర్ఘమైన 45 సంవత్సరాల కాలంలో పూర్తి చేయలేదు.గోదావరి ప్రాజెక్టుల ద్వారా తెలంగాణాను సస్యశ్యామల చేస్తామని చెప్పి కేవలం ప్రచారం ద్వారా ప్రజలను కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు తప్పితే ఆచరణలో మీరు చేసింది ఏమీలేదు. తెలంగాణా ప్రాంతం అప్ ఏరియాలో ఉన్నదని, నదులు డౌన్ ఏరియాలోనూ, లోయర్ కాంటూర్లలోనూ ఉన్నందున అక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు తప్ప మరొకటి చేపట్టలేమని దుష్ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారు.

మ 1.00

ఈ ప్రభుత్వం , ముఖ్యమంత్రిగారు కూడా తెలంగాణా ప్రజలను గోల్‌మాల్ చేస్తూ అదే వరసలో పోతున్నారే తప్ప ప్రభుత్వ పని తీరులో ఏమాత్రం తేడా లేదు. గత ప్రభుత్వాల వైఖరికి, నీళ్ల వైఖరికి ఏమీ తేడా లేదు. నిజంగా చిత్తశుద్ధి వుంటే, చేయాలనే సిన్సియారిటీ వుంటే ఇవన్నీ కార్యరూపం దాల్చలేవా? తెలంగాణాలో ఈరోజు ఎక్కడ చెప్పినా దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చెబుతున్నారు. ఈరోజు ఏ ఎస్ఎల్‌బిసి కైతే ముఖ్యమంత్రిగారు పోతున్నారో, ఆ ఎస్ఎల్‌బిసి లో బ్రహ్మాండంగా టన్నెల్ ద్వారా, గ్రావిటీ ద్వారా సాగునీటి అవకాశం వున్నప్పటికీ గోల్‌మాల్ చేసి, గందరగోళం సృష్టించి దాన్ని ఈరోజు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము క్రింద తీసుకొస్తున్నారు. తెలంగాణాలో పెట్టబడిన వందలాది లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ మీద గాని, అనేక ప్రాంతాలలో ఇతరత్రా పెట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు దాదాపు 90 శాతం వరకు క్లోజ్ అయ్యాయి. మిత్రులు మండవ వెంకటేశ్వర రావుగారు అప్పుడు ఇరిగేషన్ మినిస్టర్‌గా వున్నారు, వారు వెళ్లి లేదు, లేదు, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వం టేకప్ చేస్తుందని చెప్పారు. రైట్ బ్రాంచ్ కెనాల్ మీద వున్న లిఫ్టులన్నీ కూడా కంప్లీట్‌గా ఇరిగేషన్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో వుంటే, వీటికి ప్రతి సంవత్సరం బడ్జెట్ అలోకేషన్స్ జరిగి నిర్వహిస్తుంటే, లెఫ్ట్ కెనాల్ మీద వున్న లిఫ్టులన్నింటినీ, ఇతర ప్రాంతాలలో వున్న లిఫ్టులను మాత్రం ఎపిఐడిసి ద్వారా నిర్వహణ చేయించి, వాటిని ఈరోజు రైతులే చేసుకోవాలని చెబితే, అవి ఈరోజు మూతపడిపోయే అవకాశం వుంది. ఇప్పటికే 90శాతం క్లోజ్ అయ్యాయి. అనేక ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రావలసిన ఆయకట్టు రాక, ఖమ్మం జిల్లా రెంతూరు మండలంలో, నల్గొండ జిల్లాలో అవి మూతపడితే, బిల్లులు కట్టమని రైతాంగం ఆందోళనలో వున్నారు. ఈ రకంగా --------

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: రైట్ కెనాల్‌కు ప్యారలల్‌గా వున్న వాటికి సంబంధించి ఒప్పించుకుని వాటికి రిపేర్సుకు కావలసిన నిధులను ఇచ్చి, స్ట్రీమ్‌లైన్ చేసిన విషయాన్ని చంద్రశేఖర్‌రావు గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి: నో ఇరిగేషన్, ఏమీ జరుగలేదు. 60శాతం పైనే మూతపడ్డాయి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: గోవర్ధన్‌రెడ్డిగారూ, వాటికి కావలసిన రూ. 4కోట్లు రిలీజ్ అయింది, రిపేర్స్ అయిపోయాయి. ఈ సంవత్సరం నీరు కూడా తీసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కూడా రిలీజ్ చేయించిన విషయాన్ని మీదృష్టికి తీసువస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, నేను ఈరోజు ఒక్కటే మాట సూటిగా అడుగుతున్నాను. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఒరిజినల్‌గా దానికి ముందు పెట్టిన పేరు పోచంపాడు ప్రాజెక్టు . it was contemplated with the capacity of 333 tmc. ultimateగా దాన్ని 200, 210, 250 అని నానా బీభత్సం చేసి brought down to 190 టిఎంసి. దీనికి సంబంధించి 35 సంవత్సరాల నుంచి ఈనాటి వరకు స్టేజ్ -1దాటలేదు. is it not a fact? పోచంపల్లి ప్రాజెక్టును అంతర్రాష్ట్ర వివాదంలో ఇరికించి ఈరోజు వరకు దానికి సంబంధించిన ఫైళ్ల దుమ్ము వదిలే పరిస్థితి లేదు. దుమ్ముగూడెం ప్రాజెక్టు దుమ్ము కొట్టుకుని పోయింది. అన్ని అనుమతులున్నటువంటి, గ్రావిటీ ద్వారా తెలంగాణా ప్రాంతంలో నీరు ఇవ్వగలిగిన ఫ్లడ్‌ఫ్లో కెనాల్, ఆరు సంవత్సరాల క్రితమే ప్రధానమంత్రి స్థాయి గల వ్యక్తులు వచ్చి ఫౌండేషన్ వేసిన దీనికి ఆరు రూపాయలైనా కేటాయించారా? ఆరు తట్టల మన్ను అయినా త్రవ్వారా? is it not a fact? it is a fact. ఈవిధంగా వుంది గోదావరి మీద వున్న ప్రాజెక్టుల పరిస్థితి.

ఇక కృష్ణా నది మీద వున్న ప్రాజెక్టుల విషయానికి వస్తే, ఆనాడు 1951లో Planning Commission of India has allocated 447 tmc of water to Telangana State Projects. దానికి సంబంధించి రికార్డుల్లో వున్న సత్యం ఇది . సంయుక్త రాష్ట్రంలో కలిసిన తర్వాత అప్పర్ కృష్ణా ప్రాజెక్టు గాని, భీమా ప్రాజెక్టు గాని మొత్తం గంగంలో కలిసిపోయాయి. ఇవేమీ రావా మహబూబ్ నగర్ జిల్లాకు? 1982 నుంచి ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలో వున్న తంగడి గ్రామం వద్ద ఉమ్మడి ప్రాజెక్టుకు

కర్ణాటక ప్రభుత్వం సిద్ధంగా వుంది. సిన్సియారిటీ, చిత్తశుద్ధి వుంటే అది రాదా? కల్వకుర్తే కావాల్నా? నెట్టెంపాడే కావాల్నా? భీమానే కావాల్నా? నిజంగా తెలంగాణాకు నీటిని తీసుకరావాలంటే అసాధ్యమేమీ కాదు. బ్రహ్మపుత్ర మీద మనకు బంగ్లాదేశ్‌కు సంబంధించిన ప్రాజెక్టు వుంది, అలాగే సట్లెయిజ్ రివర్ పాకిస్తాన్‌తో వుంది, ఈవిధంగా inter - nation water distribution వుంది. అలాంటపుడు, మీకు సిన్సియారిటీ వుంటే , తెలంగాణాకు నీళ్లు ఇవ్వాలని చిత్త శుద్ధి వుంటే ఈనాడు మీరు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడలేరా? వాళ్లకు మనకు సంబంధించి ఈనాడు తుంగభద్ర ఉమ్మడి ప్రాజెక్టు లేదా? రాజోలిబండ డైవర్షన్ స్కీము లేదా? తెలంగాణా అనగానే అదేదో ఎత్తైన ప్రాంతంలో వుందని దుష్ప్రచారం చేసి , ఈ ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తప్ప నీరు రాదని ఒక పెద్ద confusion create చేసి, గందరగోళ పరిస్థితి క్రియేట్ చేసి ఇక్కడ ప్రాజెక్టులు రాకుండా చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈరోజు ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు, మొన్న కూడా చెప్పారు. తెలంగాణాకు లిఫ్ట్ ఇరిగేషన్ తప్ప మరొక మార్గం లేదని, మరో మార్గం ద్వారా నీళ్లు వచ్చే పరిస్థితి లేదని చెబుతున్నారు. లేదా? నీళ్లు తీసుకొచ్చే అవకాశం లేక కాదు, తెలంగాణాక నీళ్లు తేవడంలో గవర్నమెంటుకు సిన్సియారిటీ లేదు, ఆవిధంగా చెబుతున్నది సరైనది కాదని మీద్వారా మనవి చేస్తున్నాను.

ఈనాడు కృష్ణా నది ప్రాజెక్టుల సంగతేమిటి? ప్రతి దాంట్లో తీవ్రమైన వివక్ష, అన్యాయం, అడగడుగునా దర్శనమిస్తోంది. రాజోలిబండ డైవర్షన్ స్కీము ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు ఒరిజినల్‌గా 15.8 టిఎంసిల నీటి ఎలోకేషన్ వుంది. ఆ ప్రాజెక్టు మీద జరుగుతున్న వివక్ష ప్రపంచంలో మరెక్కడా జరగడం లేదు. 1958లో commence అయిన రాజోలిబండ డైవర్షన్ స్కీముకు 2002 సంవత్సరం వరకు ఇన్ని సంవత్సరాలలో దాని రిపేర్స్ కోసం, మెయిన్‌టెనెన్స్ కోసం ప్రభుత్వం కేవలం ఒకే ఒక సంవత్సరంలో డబ్బులు ఇచ్చారు. 1984వ సంవత్సరంలో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్న టైములో రూ. 30లక్షలు ఇచ్చారు. మిగతా అన్ని సంవత్సరాలలో ఆ ప్రాజెక్టు కోసం మన గవర్నమెంటు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దురదృష్టకరమైన విషయమేమంటే, గత ఆరున్నర సంవత్సరాల నుంచీ మహబూబ్‌నగర్ జిల్లా మన ముఖ్యమంత్రిగారి దత్తతలో వుంది. ఒకప్పుడు 25 సంవత్సరాలు సుభిక్షంగా 87400 ఎకరాలకు నీరు ఇచ్చిన రాజోళిబండ డైవర్షన్ స్కీము ఈనాడు అది 25, 26వేల ఎకరాలకు పడిపోయింది. దానికి సంబంధించి మెయిన్‌టెనెన్స్ లేదు, అడిగే నాధుడు లేడు. కర్ణాటక ప్రభుత్వం వ్రాసిన లెటర్స్ ఇంతింత లావు ఫైల్స్ అయిపోయాయి. రూ. 13కోట్ల బకాయిలున్నాయి. ఒక్క రూపాయి కూడా కేటాయించే పరిస్థితి లేదు. ఇది తెలంగాణా ప్రాజెక్టులకు సంబంధించి జరుగుతున్నది. ఈరోజు రాజోలి బండ డైవర్షన్ స్కీము క్రింద తగ్గిపోతున్న ఆయకట్టులో, ముఖ్యమంత్రిగారు ఆ జిల్లాను దత్తత తీసుకోక ముందు 30వేల ఎకరాలు పోతే, చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆ జిల్లాను దత్తత తీసుకున్న పుణ్యమా అని వారు ఆ జిల్లాకు ఇచ్చిన కానుక ఏమంటే, 20వేల ఆయకట్టు తగ్గిపోయింది. 87400 ఎకరాల అయకట్టున్న ప్రాజెక్టు మెయిన్‌టెనెన్స్‌కు నోచుకోక, కెనాల్ లైనింగుకు నోచుకోక, ఒక్క రూపాయి ఎలోకేషన్‌కు కూడా నోచుకోక, ఈరోజు అక్కడ గందరగోళ పరిస్థితి తయారైంది. ఆ ప్రాజెక్టుకు ఇతర ప్రాంతాల నాయకులు వచ్చి డ్రిల్లింగ్ చేసి బాంబులు పెట్టి బద్దలు కొడతామంటే అడిగే దిక్కే లేదు. ఇది తెలంగాణా పరిస్థితి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని ఒక మాట అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారూ, మీరు తీసుకున్న దత్తత ఫలితం ఇది కాదా? ఆరున్నర సంవత్సరాల నుంచి మీదత్తతలో వున్న మహబూబ్‌నగర్ జిల్లాకు కనీసం ఆరు రూపాయలైనా ఇచ్చారా? అధ్యక్షా, నేను ఇటీవల కర్ణాటకకు వెళ్లాను, స్వయంగా నేను ఇంజినీర్లను కలుసుకున్నాను, సైట్‌లో వున్న ఇంజినీర్లు పాపం వివరాలన్నీ నాకు ఇచ్చారు. మొత్తం సిల్ట్ కూడుకపోయింది. గేట్లు పని చేయడం లేదు, రబ్బర్ వాచర్లు లేవు. మీగవర్నమెంటే నిధులు ఇవ్వాలి, మాది అయిదువేల ఎకరాలే, మీది 87వేల ఎకరాలు వుంది, వాస్తవానికి ప్రాజెక్టు మీది, భౌగోళికంగా మాత్రమే ప్రాజెక్టు మా రాష్ట్రంలో వుందని వారు నవ్వుతూ చెప్పారు. వాళ్లు సానుభూతి చూపించారు. తెలంగాణా ప్రాంత మీద పొరుగున వున్న రాష్ట్రాలకు సానుభూతి వుంది గాని ఈప్రభుత్వానికి లేదు. ఇది వాస్తవమా కాదా? ఆరున్నర సంవత్సరాలు డైరెక్ట్‌గా ముఖ్యమంత్రిగారే దత్తత తీసుకున్న జిల్లాకు పది పైసలు కూడా మీరు ఇవ్వలేదంటే తీసుకున్న దత్తతకు ఇదేనా మీరు చేసే న్యాయం? దీనికి దయచేసి ఆర్థిక శాఖామంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. అక్కడ ఒక లింక్

పెట్టారు. జూరాల ప్రాజెక్టుకు ఒరిజినల్‌గా 17.87 టిఎంసి ల ఎలోకేషన్ వుంది. దీనికి ముప్పై సంవత్సరాల క్రితం అన్ని రకాల అనుమతులు, క్లియరెన్స్‌లు వచ్చాయి. దాన్ని అక్కడ త్రిప్పి, ఇక్కడ త్రిప్పి, క్రిందేసి మీదేసి చివరికి 11 టిఎంసి లకు తెచ్చారు. ముప్పై సంవత్సరాల క్రితం అనుమతి వచ్చి, ఇరవై సంవత్సరాల క్రితం ఫౌండేషన్ వేసినప్పటికీ ఈనాటికీ 30వేల ఎకరాలు దాటలేదు సాగు. నేను అక్కడ ప్రాక్టికల్‌గా చూశాను, 30వేల ఎకరాలు దాటలేదు. ముఖ్యమంత్రిగారేమో ఈ శాసనసభలో మాట్లాడుతూ 41వేలని చెబుతున్నారు. ఆవిధంగా చెప్పడం ఏరకంగా న్యాయమని అడుగుతున్నాను. దీనికి ఎందుకు కేటాయింపులు చేయలేకపోతున్నారు?

మ. 1.10

6 సంవత్సరాల నుంచీ మీరు అనుకుని ఉంటే చెయ్యలేకపోయేవారా? ఇంత డైనమిక్ చీఫ్ మినిస్టర్ అంటారే. ఆన్‌లైన్ కనెక్టివిటీ, వీడియో కాన్ఫరెన్స్‌లు పెడతారు, నిమిష నిమిషానికీ కంప్యూటర్‌లో మానిటరింగ్ చేస్తామంటారే. మీ కంప్యూటర్‌లో ఆర్.డి.ఎస్ కనిపించలేదా? జూరాల కనిపించలేదా? చెయ్యాలనుకుంటే ఏం అభ్యంతరాలున్నాయి? అన్ని క్లియరెన్స్‌లు ఉన్నాయి. మీ మనసే అభ్యంతరం. ప్రవర్తనే అభ్యంతరం. మీరు ఇవ్వాలంటే వివక్షతే అభ్యంతరం. అంతకంటే ఏమీ లేదు. చెయ్యాలనుకుంటే చెయ్యలేరా జూరాలను? ఆర్.డి.ఎస్ క్రింద ఆయకట్టు తగ్గిందని, మధ్యలో కొత్త కథ ప్రారంభించారు. జూరాల లింక్ కెనాల్ అని పుట్టించారు. జూరాల ద్వారా దాని వాటర్ ఆర్.డి.ఎస్‌కు సప్లిమెంట్ చేస్తామంటారు. అంటే తెలంగాణా ప్రజలు పర్మనెంట్‌గా హక్కును కోల్పోవడమే. క్రింద కె.సి కెనాల్‌కి రు. 1200 కోట్లు పెట్టారు. దాని మోడ్రనైజేషన్ బ్రహ్మాండంగా జరుగుతోంది. సుంకేశుల వద్ద కట్టే బ్యారేజ్ బ్రహ్మాండంగా వైష్ణవాలయంలాగా నిర్మాణం జరుగుతుంటే, ఆర్.డి.ఎస్ పని శివాలయం మాదిరిగా సింక్ అయి, ఇసుక మేటలు పడి, సారం బద్దలయి, ఏ అభివృద్ధికీ నోచుకోక, కళ్ల ముందే వివక్షతకు గురి అయినట్లు క్లియర్‌గా కనిపిస్తోంది. ఇంతకు ముందు ఇర్రిగేషన్ మినిస్టర్‌గారు చెప్పారు. కెసి కెనాల్‌లో 3 లక్షల ఎకరాలకు నీరు ఉంటుంది.తుంగభద్ర పైన గల ఆర్.డి.ఎస్‌కు నీరు ఉండదా? 100 కి.మి పైన గల జూరాల నుంచి సప్లిమెంట్ చేస్తామంటే కుట్ర కాదా, వివక్షత కాదా? ఎంత కాలం ఊరుకోవాలి ఈ వివక్షతను? ఊరుకోము. ఇది వాస్తవంగా తెలంగాణా రైట్‌ను ఎక్స్‌ప్లాయిట్ చెయ్యడం కాదా? దీని మీద ప్రభుత్వ స్ట్రాటజీ ఏమిటి? ఖచ్చితంగా ఇటువంటి పరిస్థితులలో డిమాండ్ చేస్తున్నాను. 87,400 ఎకరాలకు ఆర్.డి.ఎస్ ద్వారా ఉండే మా హక్కును మాకు రెస్టోర్ చెయ్యాలని కోరుతున్నాను. వెనుకబడి, నలిగిపోయి, నాశనం అయిపోయి, ప్రతి సంవత్సరం 10 లక్షల మంది జనం మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వలసపోతున్నారు. జూరాల నుంచి ఇవ్వవలసి ఉన్న 1,10,000 ఎకరాలకు నీరు ఇవ్వాలి. అదే విధంగా ఆర్.డి.ఎస్ పై ఎట్టి పరిస్థితిలోను ఊరుకోము. ఈ ప్రభుత్వం కలిసి రాకపోతే, ప్రత్యక్ష ప్రజా పోరాటం చేసయినా, ఎటువంటి త్యాగాలయినా చేసి, మా హక్కులను మేము కాపాడుకుంటాము. ప్రభుత్వం స్పందించి, 87,400 ఎకరాల ఆయకట్టును ఆర్.డి.ఎస్ క్రింద రెస్టోర్ చెయ్యాలి. నిన్నా, మొన్నా బ్రహ్మాండమైన అడ్వర్టయిజ్‌మెంట్. కొన్ని లక్షల రూపాయలు అడ్వర్టయిజ్‌మెంట్స్‌కు ఖర్చు చేస్తున్నారు. ఈ రోజు సి.ఎం గారు మంత్రులు నల్గొండ జిల్లాకు వెడుతున్నారు. నల్గొండలో సుజలాం, సుఫలాం అవుతుందంటున్నారు. ఎస్.ఎల్.బి.సి అని అదేదో బ్రహ్మాండం బద్దలవుతుంది అన్నట్లు, తెలంగాణా ప్రజలకు ఇవ్వకూడనిదేదో ఇచ్చేస్తున్నట్లు, ప్రపంచంలో ఎక్కడ లేని గౌరవం ఇచ్చినట్లు మెహర్బానీ చేసినట్లు, మిషన్ పెట్టి నీరు పోసి, ఎస్.ఎల్.బి.సి గురించి మాట్లాడుతున్నారు. ఎస్.ఎల్.బి.సి తరువాత వచ్చింది తెలుగు గంగ. తెలుగు గంగ తరువాత పుట్టిన ప్రాజెక్ట్. ఒక్క మాట అడుగుతున్నాను. తెలుగు గంగ మీద పెట్టిన ఖర్చెంత? ఎస్.ఎల్.బి.సి మీద పెట్టిన ఖర్చెంత? నలిగి, నాశనమయి, ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న తెలంగాణా జిల్లాలను ఆదుకోవాలంటే, తెలుగు గంగకు పెట్టిన దానిలో సగం డబ్బు పెట్టినా చెయ్యవచ్చు. అనుమతులు లేని తెలుగుగంగను ప్రారంభించి, బ్రహ్మాండంగా రు. 2000 కోట్లకు పైగా ఖర్చు చేశారు. ఎస్.ఎల్.బి. సికి పోయిన సంవత్సరం రు. 250 కోట్లు పెట్టాము, రు. 300 కోట్లు పెట్టాము, ఏదేదో జరిగిపోయిందని చంకలు గుద్దుకుని, సంబరపడి, అబ్బో ఏదో జరిగిపోయిందని అనుకుంటే, ఇది వివక్షత చూపడం కాదా అని అడుగుతున్నాను.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఉంది. వెంకటేశ్వర రావుగారు ఇర్రిగేషన్ మంత్రిగా ఉండగా ప్రకటన చేశారు. వారికి ధన్యవాదాలు. వారి స్టేట్‌మెంట్ చూశాను. హుజూర్‌నగర్‌లో వచ్చింది. లెఫ్ట్ కెనాల్ మీద లిఫ్ట్స్ అన్నీ కూడా గవర్నమెంట్ టేకప్ చేస్తుందని చెప్పారు. అక్కడే కాదు. మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా లిఫ్ట్స్ ఉన్నాయి. మంథెనలో ఉన్నాయి. వారి జిల్లా, నిజామాబాదులో ఉన్నాయి. చాగలమడుగు లిఫ్ట్ ఇర్రిగేషన్ స్కీము ఉంది. ఆంధ్ర ప్రాంతంలో టేకప్ చేసిన లిఫ్ట్ ఇర్రిగేషన్ స్కీములను ఇర్రిగేషన్ శాఖ వారు టేకప్ చేశారు. వాటికి ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను ఇస్తున్నారు. ఆటోమేటిక్‌గా పవర్ బిల్స్ గవర్నమెంటే బేర్ చేస్తుంది. మెయిన్‌టెనెన్స్ గవర్నమెంట్ చూస్తుంది. మా దురదృష్టం ఏమిటో కానీ తెలంగాణాలో మహబూబ్‌నగర్ జిల్లాలో పెదమర్రూర్ అనే లిఫ్ట్ తప్ప మిగతావి 99 శాతం ఐ.డి.సితో చేయించారు. వారు చేయడమూ, రైతుల మీద తోయడమూ. లక్షల రూపాయలు కరెంటు బిల్లులు కట్టలేక లిఫ్ట్స్ అన్నీ పనిచెయ్యడం లేదు. వెంటనే వాటన్నిటికీ కూడా బడ్జెటును కేటాయించి, ఆంధ్ర ప్రాంతంలో ఏ రకంగా ప్రభుత్వమే చూస్తున్నదో, తెలంగాణాలోని లిఫ్ట్స్‌కు కూడా అదే విధంగా నిర్వహణ చెయ్యాలని నేను డిమాండ్ చేస్తున్నాను. నాగార్జునసాగర్‌లో 132 టి.ఎం.సి తెలంగాణాకు, 132 టి.ఎం.సిలు ఆంధ్రకు అని అనుకున్నారు. ఏ ఒక్క సంవత్సరం అయినా ఆ రకంగా ఇచ్చారా? ముఖ్యమంత్రిగారు, మంత్రులు చెబుతున్నారు. '' మేము వెనుకబడిన జిల్లాలను బాగు చేస్తాము, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తాము'' అంటారు. '' వివక్షత, అన్యాయం ఉంటే తొలగిస్తాము'' అంటారు. నేను డిమాండ్ చేస్తున్నాను. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ కేవలం నల్గొండ, ఖమ్మం జిల్లాలకు త్రవ్వారు. గార్ల వరకూ పోయే కెనాల్‌ని అక్కడకు పోనివ్వకుండా పాలేరు వద్ద ఆపేశారు. దాదాపు 1,50,000 నుండి 2,00,000 ఎకరాల వరకూ ఖమ్మంలో రావలసిన ఆయకట్టు రాకుండా పోయింది. సిన్సియారిటీ ఉంటే, నిజంగా అన్యాయాన్ని సరిచెయ్యాలనేది ఉంటే , నిజంగా రేషనలైజ్ చెయ్యాలనుకుంటే, వెంటనే గార్ల వరకూ లెఫ్ట్ కెనాల్‌ను పొడిగించండి. మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి. లేని ఆయకట్టుని చాలా దూరం తీసుకున్నారు. ఇది వెనుకబడిన ప్రాంతం. ఖమ్మంలో గిరిజనులు ఎక్కువ ఉంటారు. పేద వారు. వారి మీద దయ ఉంటే, బడ్జెట్ ప్రసంగంలో కానీ, విజన్–2020లో కానీ, బయట చేస్తున్న ప్రచార ఆర్భాటాలు అన్నీ నిజమే అని రుజువు చేసుకోవాలంటే లెఫ్ట్ కెనాల్‌ను గార్ల వరకూ పొడిగిస్తారా? మేము డిమాండ్ చేశాము. మైనర్ ఇర్రిగేషన్ సిస్టమ్ సర్వనాశనం అయింది. ఎట్లాగూ కృష్ణ నుంచో గోదావరి నుంచో ఇవ్వరు. ఇస్తారనే విశ్వాసం మాకు లేదు. ప్రచార ఆర్భాటం తప్ప బడ్జెట్ లేదు. కనీసం మైనర్ ఇర్రిగేషన్‌కు గాను జిల్లాకు రు. 40 కోట్లో, రు. 50 కోట్లో ఇవ్వండి, బ్రహ్మాండంగా వర్షపాతం ఆపుకుంటాము అంటే దానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. తెలంగాణా ప్రాజెక్టులు పూర్తి కావాలంటే, అక్కడి వెనుకబాటుతనం పోవాలంటే, వెంటనే రు. 50 వేల కోట్లకు పైగా పెట్టుబడులు కావాలి. ఇస్తుందా ఈ ప్రభుత్వం? నమ్ముతారా? ఈ రోజు చేసిన కేటాయింపులు చూస్తే, పెర్‌ఫామెన్స్ చూస్తే, ఎప్పటికి పూర్తి కావాలి? ఒకటీ కరెక్ట్‌గా లేదు. ఎస్.ఆర్.ఎస్.పి క్రింద 15 లక్షల ఎకరాలకు ఇస్తారన్న ప్రచారం బయట ఉంది. నిన్నా, మొన్నా చెప్పాము. అందులో వాటర్ లేదు అంటే సప్లిమెంట్ చేస్తామంటారు. ఎల్లంపల్లి బ్యారేజ్ నుంచి సప్లిమెంట్ చేస్తామంటారు. మంచిర్యాలకు పైకి రెండు, మూడు కిలోమీటర్ల పైన కట్టాలనే ప్రపోజల్ వచ్చింది. దానిని తెచ్చి, లిఫ్ట్ ద్వారా, పైప్స్ ద్వారా, ఎల్.ఎం.డిలో వేసి, అక్కడ నుంచి మళ్లీ క్రిందకు పోతారట. ముక్కెక్కడ అంటే చుట్టూ తిప్పి చూపినట్లు ఉంది. అంతా కన్‌ఫ్యూజన్. అర్థం కాదు. ఏ విధంగా చేస్తారు? నిజంగా వరంగల్ జిల్లాకు పోవాలంటే, ఎల్లంపల్లి నుంచి పైప్‌లైన్ స్ట్రెయిట్‌గా రాదా? వర్ధన్నపేటలో రిజర్వాయర్ కట్టరాదా? అక్కడ నుంచి కెనాల్‌లో వాటర్ ఇవ్వలేరా? అట్లా కాకుండా ఏదేదో చెప్పి, కన్‌ఫ్యూజ్ చేసి, గోల్‌మాల్ చెయ్యడం. లోయర్ మానేరు మధ్యన మిడ్‌మానేరు ప్రాజెక్ట్ అని పెట్టి, దానికి గాను మళ్లీ 10,15 గ్రామాలను ముంచేసి, ఈ రకంగా కన్‌ఫ్యూజ్ చేసి, ప్రజలను గందరగోళంలో పెట్టి, తెలంగాణా ప్రజాప్రతినిధులను కన్‌ఫ్యూజ్ చేసి, డిఫరెంట్ టర్మినాలజీస్ పెట్టడం ఎందుకు? వాస్తవంగా, సిన్సియర్‌గా, మంచి విధానంలో చెయ్యాలను కుంటే '' ఇదుగో ఇంత వాటర్ కృష్ణలో ఉంది, మీ వాటా ఇంత, గోదావరిలో ఇంత ఉంది, మీ వాటా ఇంత, ఫలానా ప్రాజెక్టు ద్వారా మీకు ఇంత ఇస్తాము, దీని ద్వారా అభివృద్ధి చేసుకోండి'' అని చెప్పే సద్బుద్ధి కానీ ఆదరణ కానీ, ప్రేమ కానీ ఈ ప్రభుత్వానికి లేదని తీవ్రమైన ఆరోపణ నేను చేస్తున్నాను. క్లారిఫై చెయ్యండి. ఇవన్నీ వాస్తవాలు కాదా? ఈ రకంగా వివక్షత కొనసాగిస్తున్నారా, లేదా? సమాధానం చెప్పాలి. ఇదే కాదు. ఏ రకమైన పరిస్థితులు చూసినా ఇదే రకంగా ఉంది.

కరెంటు విషయం చూస్తే, గవర్నమెంట్ చెబుతోంది. సంస్కరణలు పెట్టాము, బాగు పడతాము అన్నారు. విద్యుత్ సంస్కరణలు ప్రవేశపెట్టి అమెరికాలో కాలిఫోర్నియా రాష్ట్రంలో అమలు కాక రివర్ట్ అయ్యారు. ఒరిస్సాలో పతనం అయ్యారు. దబోల్ ఎన్రాన్ ప్రాజెక్టుతో మహారాష్ట్రలో ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పు వస్తే, దానిని సరిచేసుకుంటున్నారు. ఎన్ని చెప్పినా వినకుండా, సంస్కరణలు, సంస్కరణలు అంటూ, ఎవరు చెప్పినా వినకుండా, ఎంత మంది మేధావులు, ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పినా, ఎన్ని ఆర్టికల్స్ పుంఖానుపుంఖాలుగా వ్రాసినా లెక్కచెయ్యకుండా విద్యుత్ సంస్కరణకు పోతున్నారు. చివరకు ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చెయ్యబోతున్నారు. మీరు చెబుతున్న ఫలితాలు వస్తున్నాయా? లైన్ లాసెస్ తగ్గాయా? పిల్ఫరేజ్ తగ్గిందా? అవినీతి తగ్గుతోందా? ఎన్ని జిల్లాలలో సిన్సియర్‌గా 9గంటలు పవర్ సప్లయ్ చెయ్యగలుగుతున్నారు? ఎండిన పంటలు ఉన్నాయి. వరి చేలు కోసి పశువులకు తీసుకుపోతున్నారు. అనేక జిల్లాలలో క్రాప్ లాస్ జరుగుతోంది. వాస్తవాలు ఈ విధంగా ఉంటే, ఎవరు చెప్పినా వినడం లేదు. ముఖ్యమంత్రి గారు అంటారు, ఎవరు చెప్పినా వినము, మేము చేసేది చేస్తాము అంటారు. ప్రతిపక్ష పార్టీల వారు ఏం చెప్పినా ముఖ్యమంత్రిగారికి రాజకీయాలు మాట్లాడినట్లే ఉంటుంది. రాజకీయం చేస్తారని అంటారు. మంచి మాటలు చెప్పినా, మంచి సలహాలు ఇచ్చినా వినే ఓపిక కానీ, ఆ స్థైర్యం కానీ, స్ఫూర్తి కానీ లేవు. విద్యుత్ సంస్కరణలతో గట్టెక్కుతారా? ఆ విశ్వాసం ఉందా? ఒరిస్సాలో దెబ్బతిన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో మళ్లీ ఒకసారి తెలంగాణా రైతులను పీనలైజ్ చేస్తారు. తెలంగాణా ప్రజలు మీరు ప్రాజెక్టులు ఇస్తామంటే కాదంటారా? నీరు ఇస్తామంటే వద్దన్నారా? తెలంగాణాకు నాగార్జున సాగర్ రైట్ బ్రాంచ్ కెనాల్ విషయంలో అది మా డిమాండ్, బిక్షం కాదు. 60 టి.ఎం.సిలు లిఫ్ట్ చేసి, అక్కడ ఫ్రీగా ఇస్తున్నారే. ఇది ద్వంద్వ నీతి కాదా? అక్కడ పవర్ ఫ్రీగా ఎట్లా ఇస్తారు?

మ1.20

ఓన్లీ నీటి తీరువా మాత్రం వసూలు చేస్తారు అక్కడ. ఇక్కడ మేము తీసుకునేది నీళ్లు కాదా? Is it not your dual policy? ఒక ప్రాంతానికి, ఇంకో ప్రాంతానికి వివక్ష కాదా? What is the answer for this? అక్కడ వాడేది వ్యవసాయం కోసం వాడుతున్నారు కాబట్టి కేవలం నీటితీరువా తీసుకుంటున్నారు. ఇక్క వాడే కరెంటు వ్యవసాయం కోసం కాకపోతే దేని కోసం వాడుతున్నారు? ఇప్పటి వరకు సంస్కరణల పేరు మీద తెలంగాణా రెతాంగం నలిగిపోతున్నది. ఎంత చెప్పినా మొండి వైఖరి విడనాడరు. చలో అసెంబ్లీ పెట్టి వస్తే బషీర్‌బాగ్‌లో పట్టపగలు కాల్చేశారు. ప్రజల కోర్కెలను, న్యాయమైన డిమాండ్లను మీరు పరిరక్షించే పరిస్థితిలో లేరు. ఎన్నో వేల కోట్ల రూపాయలు తెలంగాణా రైతలు పెట్టుబడులు పెడుతున్నారు. ఆంధ్రలో ప్రాజెక్టులకు పెట్టుబడులు మొత్తం గవర్నమెంటు పెడుతుంది. దాని మీద పెట్టే అప్పులు అందరూ సమానంగా షేర్ చేసుకోవాలి. దాని ద్వారా వచ్చే ఆర్థిక వత్తిడులు రాష్ట్ర ప్రజల మీద పడతాయి. గవర్నమెంట్ ఇచ్చే లెక్కల ప్రకారం తెలంగాణాలో ఈ రోజు 12, 15 లక్షల ఆథరైజ్డ్, అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉంటాయి. ఈ రోజు ఉన్న లెక్కల ప్రకారం బావికి లక్ష రూపాయలు అనుకున్నా రు. 15 వేల కోట్ల పెట్టుబడులు రైతులు పెట్టుకున్నారు. నిరుపేద తెలంగాణా రైతాంగం, దిక్కులేక, గతి లేక గత్యంతరం లేక రు. 15 వేల కోట్లు పెట్టుబడి పెట్టింది. అయితే ఈ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన నజరానాలు, శిక్షలు ఏమంటే లైన్ కాస్ట్ రైతుకు ఎన్ని పోల్స్ అవసరం అవుతాయో, ఎంత కండక్టర్ అవసరం అవుతుందో దాని ఛార్జి రైతు కట్టాలి. ఈ మధ్యన నేను అడిగినప్పుడు ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెబుతూ లేదు, లేదు వసూలు చేయడం లేదు అన్నారు. నేను ఎంక్వయిరీ చేస్తే కటాఫ్ డేట్స్ పెట్టి, మైకులు పెట్టి డిఇ లు, ఎస్ఇ లు అంతా కూడా అక్కడ రైతులను భయభ్రాంతులను చేస్తున్నారు. ఫలానా డేట్‌లో లైన్ కాస్ట్ కట్టకపోతే మీవన్ని తీసి వేస్తాము అంటున్నారు. దీని మీద ఈ రోజు కూడా ఆర్థిక మంత్రి గారిని రిక్వెస్టు చేశాను. మొన్న ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఒప్పుకున్నారు. క్రిందన మాట్లాడలేదు. ఈ రోజు లైనాఫ్ కాస్ట్ అంటే బావి తవ్వడానికి, మోటారు తెచ్చుకోవడానికి లక్ష

రూపాయలు ఖర్చు అవుతుంది. లైన్ కాస్ట్ రు.40, 50, 60 వేలు కావాలి. తెలంగాణా రైతు కాని లేక వెనుకబడిన రాయలసీమ రైతులు కాని ఎక్కడ నుంచి వస్తాయి? రైతులకు ఈ పరిస్థితి ఉంది. లైనాఫ్ కాస్ట్ అంటే కరెంటు కనెక్షన్ ఇచ్చే ఉద్దేశ్యం లేదు. మీ ఉద్దేశ్యం వేరే ఉంది. అగ్రికల్చర్‌కు కనెక్షన్స్ ఇవ్వవద్దన్నది మీ ఉద్దేశం అంతర్గతంగా ఉంది. కాని బయటకు చెప్పడం లేదు. లైన్ కాస్ట్ పేరు పెట్టి ఇంకో పేరు పెట్టి ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారు తప్ప సిన్సియారిటీ లేదు. సిన్సియారిటీ ఉంటే మొన్న ముఖ్యమంత్రి గారు సభలో హామీ ఇచ్చిన విధంగా ఇమీడియట్‌గా ఈ యొక్క లైన్ కాస్ట్ ఛార్జీలను విరమించండి. అదే విధంగా మీరు విన్నా, వినకపోయినా మీరు ఎంత మొండి వైఖరి ఉన్నా మా యొక్క డిమాండ్ కాబట్టి ప్రాజెక్టులు వచ్చేవరకైనా ఐ యామ్ వెరీ స్పెసిఫిక్. తెలంగాణా ప్రాంతాలకు ప్రాజెక్టులు వచ్చేవరకూ, తెలంగాణా రైతులకు కరెంటు ఫ్రీగా ఇవ్వాలి. తెలంగాణా ప్రాంతాలకు ప్రాజెక్టులు కడతాము అంటున్నారు. వారి న్యాయమైన కోర్కె, వారి హక్కు – ప్రాజెక్టులు వచ్చేవరకైనా తెలంగాణా ప్రాంత రైతాంగానికి ఫ్రీగా కరెంటు ఇవ్వాలని మా డిమాండ్.

విద్యా, ఉద్యోగాలలో వివక్ష కొనసాగుతోంది. దానిలో చిత్ర విచిత్రమైన వివక్ష ఉంది. విద్యకు సంబంధించి గవర్నమెంట్ పాలసీ కొద్దిగా మార్చుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా వైద్య రంగంలో, విద్యా రంగంలో బాగా ప్రైవేటు పెట్టుబడులు వచ్చాయి. నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ చిన్న చిన్న గ్రామాల నుంచి మొదలు పెట్టుకుంటే పట్టణాల వరకు ప్రైవేటు పాఠశాలలు నడుపుతున్నారు. 100 పర్సెంట్ లిటరసీ మీద చాలా పెద్ద మాటలు ప్రభుత్వం చెబుతున్నది. ఈ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ఏ రకమైన సహాయం అందించకపోయినా, నిరుద్యోగ యువకులు పెట్టుకుని నడుపుకుంటుంటే ఎన్నో వేధింపులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్లేగ్రౌండ్స్ ఉండవు. మన అందరికీ తెలుసు. అయినా అది మామూలుగా జరుగుతుంది. ప్రైవేటు పాఠశాలలో ప్లేగ్రౌండ్ ఉందా, ఆ గ్రౌండ్ ఉందా, ఇది ఉందా, అని అడుగుతూ రికగ్నిషన్ ఇవ్వరు. రెన్యుయల్ చేయడానికి భయంకరమైన వేధింపులు జరుగుతున్నాయి. ప్రాథమిక విద్యకు బ్రహ్మాండంగా ప్రమోట్ చేయాలన్నప్పుడు ఎందుకు లిబరల్‌గా ఉండరు? ఎందుకు వేధిస్తున్నారు. వారు గొప్పగా పని చేస్తున్నారు. నిరుద్యోగులు. సోషల్ సర్వీస్ చేస్తున్నారు. ఎందుకు వేధింపులకు గురి చేస్తున్నారు? ఎందుకు వారికి అన్యాయం చేస్తున్నారు? మీరు చేయవలసిన బాధ్యతను నిష్పక్షపాతంగా పాపం వారు పెట్టుబడులు పెట్టుకుని చేస్తున్నారు. సింగరేణీ కాలరీస్‌లో 154 ప్రైవేటు పాఠశాలలున్నాయి. గవర్నమెంట్ స్కూల్స్ కాని, సింగరేణీ యాజమాన్యం పెట్టిన స్కూల్స్ కాని 15 నుంచి 20 వేల మందికి విద్య చెబుతున్నారు. ప్రైవేటు నిరుద్యోగ యువకులు దగ్గర, దగ్గర 80 వేల మంది విద్యార్థులకు విద్య చెబుతున్నారు. గత 15, 16 సంవత్సరాల నుంచి సింగరేణీ కాలరీస్ కార్మికుల పిల్లలకు ఆ ప్రాంతంలో చిన్న షెల్టర్స్ వేసుకుని, సెమీ స్ట్రక్చర్స్ వేసుకుని పాఠశాలలు జరిపిస్తున్నారు. ఈ రోజు వారి మీద ఎన్నో వేధింపులు చేస్తున్నారు. ఎక్కడా లేని విధంగా కిరాయిలు వసూలు చేస్తున్నారు సింగరేణీ యాజమాన్యం. స్క్వేర్ ఫీట్‌కు రెండు రూపాయల చొప్పున కట్టమంటున్నారు. అంటే వచ్చే ఫీజులలో కిరాయి కడితే ఇంటి దగ్గర ఉన్న స్థలం అమ్ముకుని తెచ్చి స్కూలు నడపాలి. ఈ రకమైన వేధింపులు చేస్తున్నారు. అక్కడ కూడా వివక్ష. ఈ మాట చెప్పవలసి వస్తున్నందుకు ఎంతో బాధ పడుతున్నాను. సింగరేణీ ప్రాంతంలో – నా దగ్గర వివరాలు ఉన్నాయి. తెలంగాణా యువకులు పెట్టుకున్న స్కూల్స్‌కు స్క్వేర్ ఫీట్‌కు రెండు రూపాయలు. అక్కడ నిర్మల సొసైటీ అని ఒక పాఠశాల, కృష్ణా జిల్లా, అవుకుపేట నుంచి వచ్చిన వారికి 10 ఎకరాలు సింగరేణీ కాలరీస్ యాజమాన్యం ఇచ్చింది. పాఠశాల యాజమాన్యం వారికి, వారికి ఉన్న అగ్రిమెంట్ పేపర్స్ నా దగ్గరున్నాయి. తమరికి పంపుతాను. తమరు ప్రభుత్వానికి పంపించండి. కేవలం 10 ఎకరాలకు నెలకు ఒక రూపాయి కిరాయి వసూలు చేస్తున్నారు. వారు కృష్ణా జిల్లా వారు కాబట్టి. ఈ 154 ప్రైవేటు పాఠశాలలు వరంగల్ జిల్లా, భూపాలపల్లె , ఖమ్మం జిల్లా కొత్తగూడెం, కరీంనగర్ జిల్లా, గోదావరి ఖని ఆదిలాబాద్‌లో మంచిర్యాల కాని తెలంగాణా నిరుపేద నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ పాఠశాలలు పెట్టుకుంటే స్క్వేర్ ఫీట్‌కు రెండు రూపాయలు కట్టమంటున్నారు. నెలకు రు. 60, 70 వేలు కట్టమని నోటీసులు ఇచ్చి వేధించారు. ఇప్పుడు ఆ పాఠశాలలు మూసి వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది వివక్ష కాదా? ఇది ఏ రకమైన న్యాయం? వారు చేస్తున్నది మంచి పని . మీ బాధ్యత వారు తీసుకుని చేస్తుంటే వేధింపులకు గురి చేస్తుంటే ఏమి న్యాయం? దీని మీద ఆర్థిక మంత్రి గారు దయచేసి స్పందించి ఈ వివక్షను తక్షణమే దూరం చేయాలి. వారు

పాపం అక్కడ స్కూలు పెట్టుకుని నడుపుకుంటున్నారు కాబట్టి రేటు ఫిక్స్ చేయండి. ఎకరానికి ఇంత, స్క్వేర్‌ఫీట్‌కు ఇంత అని పెడితే ఆ పాఠశాలల వారు బ్రతుకుతారు. దాదాపు 5 వేల మంది నిరుద్యోగ ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. 80 వేల మంది పిల్లలకు చదువు చెబుతున్నారు. అన్ని రంగాలలో అంతులేని వివక్ష కొనసాగుతున్నది.

ఈ రోజు ఉదయం శ్రీహరి గారికి చెప్పాను. ఉద్యోగాలలో లోకల్–నాన్‌లోకల్ వర్గీకరణకు సంబంధించిన రాష్ట్రం జిఓ 610 కు సంబంధించి సభా సంఘం వేసింది. కాని వివక్ష ఆగడం లేదు. సభా సంఘం తన పని ప్రారంభించింది. అనేక ప్రాంతాలలో వివక్ష జరుగుతోంది. ఈ రోజు ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో మొత్తం హైదరాబాదులో ఉన్న అనేక రకాల ఆఫీసులలో పోస్టులు ఉన్నా కూడా జోన్ 1 నుంచి జోన్ 2 నుంచి ఇక్కడకు వచ్చి దాదాపు 50 వేల మంది పని చేస్తున్నారు. నా దగ్గర వివరాలున్నాయి. మంత్రి గారికి పంపిస్తాను. వారికి ప్రమోషన్స్ ఇస్తున్నారు. ఇరిగేషన్ శాఖలో ఏఇల నుంచి డిఇలు గా ప్రమోషన్స్ ఇస్తున్నారు. అక్కడ పోస్టులు ఖాళీగా పెట్టి ఖాళీ చూపించారు. ఇక్కడ ప్రమోషన్స్ ఇవ్వడం జరుగుతోంది. ఇక్కడ పోస్టులలో ఉండడం వల్ల నింపినట్లు చూపించి ప్రమోషన్స్ రాకుండా చేస్తున్నారు. నేను ఇరిగేషన్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. మీరు సిన్సియర్‌గా ఉంటామని చెప్పారు. మేము కమిటెడ్‌గా ఉంటామని చెప్పారు. ఏ ఆఫీసులో ఎంతమంది ఉన్నారో ఏ రకంగా ఉన్నారో నా దగ్గర వివరాలున్నాయి. దానిని మీరు చాలా ఈజీగా కనిపెట్టగలుగుతారు. ఏఇల నుంచి డిఇలుగా ప్రమోషన్స్ ఇచ్చే దానిలో తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతున్నది. వారి హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణా సమస్యలు ఎన్ని ఉన్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు.

బీడి కార్మికులు మొత్తం ఈ రాష్ట్రంలో 7.50 లక్షల మంది ఉంటే అందులో తెలంగాణాకు సంబంధించి 7 లక్షల మంది ఉన్నారు. మిగతా 40, 50 వేల మంది బయటవారు. ఈ బీడీ కార్మికులకు యాజమాన్యం వారు అన్యాయం చేస్తున్నారు. ఒకటిన్నర సంవత్సరాల నుంచీ వేజ్ అగ్రిమెంట్ పెండింగ్‌లో ఉంది. అడిగే నాధుడు లేడు. పట్టించుకునే వారు లేరు. కార్మికులకు రావలసిన వేలాది ఇళ్లు తీసుకు రావాలంటే సంవత్సరాలు పడుతున్నాయి.
మ. 1–30

ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లినప్పుడు ఈ సమస్య మీద ఈ మంత్రితో మాట్లాడారు, ఆ సమస్య మీద ఆ మంత్రితో మాట్లాడారని మాట్లాడినప్పుడు ఫోటోలు చూస్తాము కానీ బీడీ కార్మికుల గురించి మాట్లాడినట్లు ఎక్కడా రాదు. మాట్లాడరు అధ్యక్షా. ఎందుకంటే తెలంగాణా ప్రాంతంలో తప్ప వేరే ప్రాంతంలో వీరు వుండరు కాబట్టి తెలంగాణా ప్రజలకు దిక్కు, మొక్కు వుండదు కాబట్టి మాట్లాడరు. కార్మిక శాఖా మంత్రిగారు వెంటనే చొరవ తీసుకుని పెండింగ్‌లో వున్న ఈ బీడీ కార్మికుల వేతన సవరణ ఒప్పందాన్ని ఇమీడియట్‌గా టేకప్ చేయాలని తద్వారా బీడీ కార్మికులకు న్యాయం చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

అదే విధంగా నిర్వాసితులకు సంబంధించి అనేక ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు వచ్చినప్పుడు ప్రజలు తమ, తమ ప్రాంతాలు, భూములు విడిచి పెడుతూ వుంటారు. తెలంగాణా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో కానీ, ఇచ్చిన హామీలను అమలు జరిపే దానిలో కానీ సంవత్సరాలు, దశాబ్దాలు గడచినా దిక్కు మొక్కు లేదు. శ్రీశైలం ప్రాజెక్టు కట్టినప్పుడు మహబూబ్ నగర్ జిల్లాలో కొంత మంది నిర్వాసితులయ్యారు. 98 జిఓ ఇష్యూ చేశారు. 1990–98 సంవత్సరము వరకు ప్రక్కనే వున్న కర్నూల్ జిల్లా నిర్వాసితులకు వంద శాతం ఉద్యోగాలు ఇచ్చారు. తెలంగాణాలో వున్న మహబూబ్‌నగర్ జిల్లాలో అర్హులైన నిర్వాసితులు దాదాపు వంద పై చిలుకు మంది వుండి ధరఖాస్తులు పెట్టుకుంటే ఒక్క నలుగురికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారు. 98 జిఓ అమలు కాదు. ప్రక్కన వున్న కర్నూల్ జిల్లా నదికి అవతలి వైపున వున్న జిల్లావారికి ఉద్యోగాలు వస్తాయి, నదికి ఇవతలి వైపున వున్న వారికి ఉద్యోగాలు రావు. అందుచేత 98 జి.ఓ.ను ఇమీడియట్‌గా ఇంప్లిమెంట్ చేయాలని, తద్వారా మహబూబ్‌నగర్ జిల్లా శ్రీ శైలం ప్రాజెక్టు నిర్మాసితులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా అనేక ప్రాజెక్టుల క్రింద తెలంగాణా

ప్రాంతాలలో నిధులు రావు. చిన్న, చిన్న కేసులకు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెడుతున్నది. సింగూరు, లోయర్ మానేరు, ఖమ్మం జిల్లా మణుగూర్ భార జలం కర్మాగారం నిర్వాసితులకు ఈ రోజు వరకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు కానీ , జి.ఓ.లు కానీ, నష్ట పరిహారం కానీ పూర్తి స్థాయిలో అందడం లేదు. దీని మీద కూడా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ప్రత్యూష కేసు విషయం ఈ రోజు ప్రొద్దున్నే చర్చకు వచ్చింది. ఈనాడు తెలంగాణా ప్రాంతం నుంచి లేక, లేక ఒక ఆఫీసరు డి.జి.పి. అయితే ఆయనను తీసి వేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అతనిని కొనసాగించాలని, ప్రభుత్వం ఆ విషయంలో స్పష్టంగా వ్యవహరించాలని మనవిచేస్తున్నాను.

మైనారిటీల విషయానికి వస్తే తెలంగాణా ప్రాంతంలో ముస్లిం మైనారిటీస్ ఎక్కువగా వున్నారు. మిత్రులు ఓవైసీగారు మొన్ననే చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో చాలా ఎక్కువ మంది ఉర్దూ భాషను మాట్లాడుతారు. రెం డవ అధికారిక భాషగా ప్రకటించినా కుడా అందుకు తగు చర్యలు సరిగ్గా చేపట్టడం లేదు. ఇక్కడ కూడా ప్రధానమైన కార్యాలయంలో ఉర్దూ ట్రాన్స్‌లేటర్స్ లేరు. ప్రధానమైన కార్యాలయంలో ఉర్దూలో దరఖాస్తు ఇచ్చినా తీసుకునే పరిస్థితి లేదు. ఊరికే తమాషా కోసం ఒక మనిషిని సంతోష పెట్టడం కోసం రెండవ అధికారిక భాష ప్రకటించడం గాకుండా దాని మీద పటిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. తక్షణమే ఉర్దూ భాష ప్రాధాన్యతను పెంపొందించడానికి, ఆ ఉర్దూ మాట్లాడే ప్రజల హక్కులను కాపాడడం కోసం ముందుకు రావాలని కోరుతున్నాను. ఈ రోజు ప్రభుత్వ బడ్జెట్‌లో 250 కోట్ల రూపాయలను, విలువైన భూముల అమ్మకం ద్వారా సమకూర్చుకుంటామని అన్నారు. మేము అనేక పర్యాయాలు డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణా ప్రజలు నిరసన తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ఎక్కువ అమ్మకాలు చేస్తున్నది. పరిశ్రమలు కానీ, భూములు కానీ, విలువైన తెలంగాణా ఆస్తులు అమ్మకాలు జరుగుతున్నాయి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, అజంజాహీ మిల్లు, అంతర్గా మిల్లు, శ్వేత స్పిన్నింగ్ మిల్లు వీటన్నిటిని క్రమంగా అమ్మివేస్తున్నారు. అదే విధంగా ఈ రోజున 250 కోట్ల రూపాయల విలువ చేసే సమీకృత భూముల అమ్మకం అందులో ఎక్కువ శాతం తెలంగాణా భూములు అమ్ముతున్నారు. దీనిని సవరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. ఇది ధర్మమైన పద్ధతి కాదు. విలువైన తెలంగాణా ప్రజల ఆస్తులను ఈ విధంగా వారి ఇష్టమైన రీతిలో అమ్మే అధికారం వారికి లేదు. దానిలో కోర్టు జడ్జిమెంట్ వచ్చింది. అందువలన తెలంగాణా భూముల అమ్మకాన్ని, వారు బడ్జెట్‌లో చూపించిన, 250 కోట్ల రూపాయలు సేకరిస్తామన్నారో వారికి ఇష్టమైతే వేరే చోట అమ్ముకోండి కానీ తెలంగాణా భూములను అమ్మితే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు వస్తాయి. ప్రజలు వారిని శిక్షిస్తారు. ఆ రకంగా ఇబ్బందులు వారికి వుంటాయి కాబట్టి తెలంగాణా ఆస్తుల అమ్మకాన్ని ఆపవలసిందిగా కోరుతున్నాను. వెనుకబడిన ప్రాంతాల మీద వారు ఈ నాడు చూపిస్తున్న కపట ప్రేమలు త్వరలోనే బయటకు వస్తాయి. వారు చెబుతున్న దానిలో పదవవంతు పనులైనా అమలు చేయడం లేదు. ఆ రకంగా ఈ బడ్జెట్ ఏ మాత్రం వెనుకబడ్డ ప్రాంతాల ప్రజలకు కానీ, రైతాంగానికి కానీ, కార్మిక వర్గానికి కానీ, ఎవ్వరికి కూడా సంతోషం కలిగించేదిగా ఈ బడ్జెట్ లేదు. దళిత , బలహీన వర్గాల ప్రజలు కూడా ఫణంగా పెట్టి ఈనాడు వారు కేటాయింపులు తగ్గిస్తూ వున్నారు. కేటాయింపులు బడ్జెట్ స్పీచ్‌లలో, బడ్జెట్ బుక్కులలో చూపించినా ఫైనల్‌కు వచ్చేసరికి రిలీజెస్‌ను తగ్గిస్తున్నారు. ఏ ఒక్క సంవత్సరం కూడా బలహీన వర్గాలకు, దళిత వర్గాలకు వంద శాతం రిలీజెస్ చేయలేకపోతున్నారు. ఈ రకమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి ప్రజలను గోల్‌మాల్ చేయడం కోసం ప్రయత్నం చేశారు. మూడు నెలలకొక స్కీము మారుతూ వుంటుంది. సంవత్సరానికి ఒక పాలసీ మారుతూ వుంటుంది. ముఖ్య మంత్రిగారు ఏ దేశానికి వెడితే ఆ దేశంలో ఆయనకు పంచ రంగుల కలలు వస్తాయి. చైనా వెడితే అక్కడి మోడల్ బ్రహ్మాండంగా వున్నదంటారు. జపాను వెడితే అక్కడి మోడల్ బ్రహ్మాండం అన్నారు. అదే విధంగా మొన్న ఐర్లాండ్ వెడితే ఐర్లాండ్ మనకు ఆదర్శం అంటారు. మరి అసలు మనది ఏ మోడల్? కన్‌ఫ్యూజన్‌లో వున్నాము. సరైన మోడల్‌లో వుంటే మంచిది. ప్రాజెక్టుల కలలు చెదిరిపోతున్నాయి. ప్రజలకు వారి నిజస్వరూపం తెలుస్తున్నది. థాట్ పాలసీ సిస్టం ద్వారా ప్రజల ఆలోచనలు ఒక క్రమంలో చేయడం ద్వారా వారు ఇంకా పరిపాలన కొనసాగిస్తామనే పద్ధతిలో వారు వున్నారు తప్ప వెనుకబడ్డ

ప్రాంతాల గురించి నిజంగా అట్టడుగు వర్గాల ప్రజల గురించి ప్రేరణ కలిగించే విషయాలు చెప్పలేదని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జయరాం(శింగనమల):-అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న ప్రయత్నాలకు అద్దం పట్టే విధంగా ఈ రోజు ఈ రాష్ట్ర బడ్జెట్ వున్నదని నా అభిప్రాయం. ప్రజల మనోభావాలను ప్రతిబింబింపజేస్తూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని, అభివృద్ధి పనులు రెండింటిని దృష్టిలో పెట్టుకుని ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఏ విధంగా కృషి చేయలనే ముఖ్యమంత్రిగారి తలంపుకు అనుగుణంగా ఈ బడ్జెట్ వున్నదని నేను భావిస్తున్నాను. వార్షిక, ఆర్థిక ప్రణాళికలతో బాటు, పదహారు కీలక శాఖల గతి వార్షిక బడ్జెట్‌లో అద్దం పట్టే విధంగా చూపించారు. బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టడానికి ముందు ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికి డ్రాఫ్ట్ బడ్జెట్‌ను ప్రజల ముందు పెట్టి వారి అభిప్రాయాలను తెలుసుకుని సాధ్యమైనంత వరకు డ్రాఫ్ట్ బడ్జెట్‌ను ఈ వార్షిక బడ్జెట్‌లో ప్రతిబింబింపజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రతిబింబింపజేసే ముఖ్యమైన అంశాలు నాలుగైదు వున్నాయి. అందులో పేదరిక నిర్మూలన అంశాలు మనకు తెలిసినవే. ఏ అంశాన్ని చూసినా కానీ ముందు సంవత్సరం కంటే ఈ సంవత్సరం అభివృద్ధి సాధించిందని చెప్పడానికి ఈ అంశాలు ఉపయోగపడుతున్నాయి. మనకు జిఎస్‌డిపి తీసుకుంటే గత సంవత్సరం 1999-2000 సంవత్సరం 4.52 శాతం వుంటే 2000-2001 సంవత్సరం 6.57 శాతం వున్నది. అదే విధంగా తలసరి ఆదాయం 1999-2000 సంవత్సరములో రూ. 9,457 వుంటే 2001-2002 సంవత్సరానికి రూ.9,982 ఈ విధంగా పెరుగుతూ వచ్చింది. ఇది విజన్ 2020 వైపు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పయనించడానికి ప్రయత్నం చేస్తూ నాలుగు సంవత్సరాల జి.ఎస్.డి.పి. 70 శాతం సమకూర్చుకోడానికి ప్రయత్నం చేస్తుందని తెలియజేసుకుంటున్నాను. ఈ విధంగా పర్ క్యాపిటా ఇన్‌కం చూస్తే 1993-94వ సంవత్సరంలో రూ. 30.86 పైసలు వుంటే 1997-98వ సంవత్సరంలో రూ. 390 ఆ తరువాత ఇంకా మనం పెంచిన విషయం అంటే 1999-2000 సంవత్సరములో రూ. 9,457, 2000-2001 సంవత్సరం రూ. 9,982 అంటే ఆ ఒక్క సంవత్సరం దీని అభివృద్ధి 5. 55శాతం. ఈ విదంగా అనేక కార్యక్రమాలు చేపట్టి ఈ రాష్ట్రంలో వున్న ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకుని దీనిని రూపొందించడం జరిగింది.
మ. 1.40

ప్రతి సంవత్సరం గత సంవత్సరం కంటే ఎక్కువగా అభివృద్ధిని సాధించడం జరిగింది తప్ప ఎక్కడా వెనుకబడలేదు. ఈ విషయాలను మనకున్న గణాంక వివరాలు చెబుతున్నాయి. మనకున్న సహజవనరులు అన్నింటిని సమర్థవంతంగా వినియోగించుకొని , నీరు, భూమి అన్నింటిని సమన్వయం చేసుకొని మన ప్రభుత్వం అభివృద్ధిని సాధించింది. ఈనాడు దారిద్ర్య రేఖకు దిగువన వున్నవారు జాతీయ స్థాయిలో 26.11 శాతం కాగా మన రాష్ట్రంలో 15.77 శాతం వున్నారు. 1993-94 సంవత్సరంలో పావర్టీ పర్సెంటేజ్ మన రాష్ట్రంలో 22.198 కాగా ఈనాడు 5. 7 శాతం వుందని తెలియజేస్తున్నాను. కేంద్రప్రభుత్వం చేసిన ఎకనమిక్ సర్వే ప్రకారం '' ఆంధ్రప్రదేశ్‌లో చాలా అభివృద్ధి జరిగింది. అభివృద్ధి చెందనివి వేరే రాష్ట్రాలు వున్నాయి. ఈ రాష్ట్రానికి యిచ్చే గ్రాంట్ తగ్గిస్తాము'' అన్నప్పుడు ముఖ్యమంత్రిగారు కేంద్రంతో పోరాడి గతంలో వలెనే గ్రాంట్స్ వచ్చే విధంగా ప్రయత్నం చేయడం జరిగింది. వివిధ రంగాలలో ప్రతి సంవత్సరం మనం ఈ విధంగా అభివృద్ధిని సాధిస్తున్నామని దీని ద్వారా గ్రహించవలసి వుంటుంది.

అన్నిటికీ మూలం విద్య. విద్యావంతులు అధికంగా వున్న రాష్ట్రం చైతన్యవంతంగా వుంటుంది. అక్కడ అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు చక్కటి అవగాహన వుంటుంది. విద్యావంతులు అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడతారనేది మనందరికీ తెలిసిన సత్యం . స్వాతంత్ర్యానంతరం కూడా విద్యను అలక్ష్యం చేయడం జరిగింది. గతంలో విద్య అనేది అందరికీ అందని మానిపండులాగా వుండేది. నిరక్షరాశ్యతా నిర్మూలనకు ఒక చట్టం తేవాలని మేము అంటే, ప్రతిపక్ష నాయకులు అంటారు కదా '' భారత రాజ్యాంగంలోనే వుంది. మీరే మీ కొత్తగా చట్టం తేవడం లేదు. ఇది గొప్పలు చెప్పుకోవడానికి మాత్రమే

ఉపయోగపడుతుంది '' అని. నిజమే అధ్యక్షా. In our Constitution there is Article 45 which provides for free and compulsory education for children. Article 45 says like this: "The State shall endeavour to provide within ten years from the commencement of this Constitution for free and compulsory education for all the children until they complete the age of fourteen years." అని చెప్పడం జరిగింది. కానీ మనం సాధించిన అభివృద్ధి ఏమయినా వుందా అనేది చెప్పవలసి వుంటుంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిననాడు విద్యావంతుల సంఖ్య 14 శాతం మాత్రమే. పది సంవత్సరాలకు ఒకసారి ఈ లెక్కలు తీయడం జరుగుతోంది. 1991 నాటికి మనం సాధించిన విద్య శాతం 44 మాత్రమే. 1991 నుండి 2002 నాటికి ఆ శాతం 61కి పెరిగింది. అంటే విద్యావంతుల శాతం 17.2 కి పెరిగింది. దీనికి కారణం ''సాక్షరాశ్యతా కార్యక్రమం'' అంటే టోటల్ లిటరసీ ప్రోగ్రామ్‌ను చేపట్టడమే. అందరికీ విద్య, అక్షర సంక్రాంతి, 2005 నాటికి అందరికీ సంపూర్ణ అక్షరాశ్యత మొదలైన కార్యక్రమాలు మొదలయిన తరువాత విద్యలో అభివృద్ధి సాధించగలిగాము. ఒక్క అక్షరసంక్రాంతి కార్యక్రమం వల్లనే సుమారు 20 లక్షలమంది అక్షరాశ్యులైనారు. ఇది సామాన్యమైన ప్రగతా? ఎంతో ప్రగతిని సాధించామనేది అందరూ అంగీకరించాలి. సాక్షరాశ్యతా కార్యక్రమం క్రింద మనం చాలామందికి విద్యను అందించడం జరిగింది. అదేవిధంగా అక్షరసంక్రాంతి కార్యక్రమాన్ని గురించి రెవ్యూ చేయడం కోసం కాన్‌స్టిట్యుయేన్సీ లెవెల్ కమిటీలను పెట్టడం జరిగింది. ఆ కమిటీకి ఎంఎల్‌ఏ అధ్యక్షుడుగా వుంటారు. రెండు నెలలకు ఒకసారి కమిటీ సమావేశమై ఎక్కడెక్కడ ఏరకమైన అభివృద్ధి జరిగిందనేది రెవ్యూ చేయాలని చెప్పడం జరిగింది. ఆవిధంగా ఎంఎల్ఏ, అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని ప్రభుత్వ పనులకు మద్దతు యివ్వాలని చెప్పడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమం ఇంతకుముందెప్పుడూ మనం చూడలేదు. ప్రతి కిలోమీటర్‌కు ఒక ప్రాథమిక పాఠశాల, 3 కిలోమీటర్లకు ఒక ప్రాథమికోన్నత పాఠశాల, 5 కిలోమీటర్లకు ఒక ఉన్నత పాఠశాల యివ్వాలని, ఈ రకంగా ఒక కార్యక్రమం పెట్టుకొని చేయడం జరుగుతోంది. అక్షరాశ్యత వుంటేనే ప్రజలు చైతన్యవంతులై, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకొని, రాష్ట్రాభ్యున్నతికి సహాయపడగలుగుతారు. మనకు 55,901 ప్రాథమిక పాఠశాలలు, 9804 ప్రాథమికోన్నత పాఠశాలలు, 10,277 ఉన్నత పాఠశాలలు వున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ అవసరమో అక్కడ స్థాపించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఎన్నడూ లేని విధంగా 46,782 మంది విద్యా వాలంటీర్స్‌తో సహా ఈ ప్రభుత్వం 3,80,913 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. అధ్యక్షా, నేను ముందే చెప్పాను, మనకు 1951లో జనాభా 3,11,15,259 వుండేది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 45 ద్వారా , 10 సంవత్సరాల కాలం ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ ఇవ్వాలన్నారు. ఆనాడు ఆ రకంగా స్ట్రిక్ట్‌గా యింప్లిమెంట్ చేసి వుండినట్లయితే ఈనాడు నిరక్షరాశ్యత అనేది వుండేదే కాదు. ఈ రాష్ట్రమే కాదు, దేశం మొత్తం చైతన్యవంతమైన సమాజంగా వుండి, అనేక లాభాలను పొందివుండే వారము. కానీ విద్యారంగం అలక్ష్యం చేయబడడం వల్ల నిరక్షరాశ్యత అనేది ఈనాటికీ పాదుకొని వుంది. కానీ నిరక్షరాశ్యతను, అజ్ఞానాన్ని కొందరు నేతలు తమ ఏలుబడికి పెట్టుబడిగా వాడుకున్నారు. అందువల్ల ఈనాడు అనేక సమస్యలను మనం ఎదుర్కొనవలసి వస్తోంది.

ఆహారధాన్యాల ఉత్పత్తికి సంబంధించి 1982-83 సంవత్సరంలో 111.73 లక్షల టన్నులు ఉత్పత్తి కాగా, 2000- 01 నాటికి 160.27 లక్షల టన్నుల రికార్డు స్థాయికి ఉత్పత్తి చేరుకుంది. ఇంతకుముందెప్పుడూ ఈరకంగా జరగలేదు. 1995-96లో 90.14 లక్షల బియ్యం ఉత్పత్తికాగా, 2000- 01 నాటికి 124.57 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రొడ్యూస్ చేయడం జరిగింది. మనం స్పోర్ట్స్‌కు సంబంధించి ఆటగాళ్లు తాము అంతకుముందు సాధించిన రికార్డులను తామే బద్దలు కొట్టడం చూస్తూవుంటాము. ఈ రాష్ట్రప్రభుత్వం కూడా తాను అంతకుముందు సాధించిన ప్రగతిని తానే బద్దలుకొట్టుకొని యింకా ముందుకు సాగిపోతున్నదనే విషయం తెలియజేస్తున్నాను. 1994-95 సంవత్సరంలో 51.85 లక్షల హెక్టార్ల భూమి సాగుబడిలోకి రాగా, 2000- 01 నాటికి 59.16 లక్షల హెక్టార్ల భూమిని కొత్తగా సాగులోకి తీసుకురావడం జరిగింది.

పాలు, కోడిగుడ్లు, పాడిపంటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకొని ఎక్కడా రాజీపడకుండా అభివృద్ధిపథంలో ప్రభుత్వం పయనిస్తోందనడానికి చాలా తార్కాణాలున్నాయి. 1979-80 సంవత్సరంలో 18 లక్షల 9వేల మెట్రిక్ టన్నుల పాలు ఉత్పత్తి కాగా,

2001-02 నాటికి అది 54 లక్షల 60 వేల మెట్రిక్ టన్నులకు చేరుకోవడం జరిగింది. అదే విధంగా పౌల్ట్రీరంగంలో కూడా అభివృ ద్ధిని సాధించడం జరిగింది.

పల్లెప్రాంతాలలో చాలావరకు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్న రంగం సెరీకల్చర్. సెరీకల్చర్ దినదినాభివృద్ధి చెందుతోంది. మా అనంతపురం జిల్లాలో సెరీకల్చర్ ద్వారా చాలామందికి ఉపాధి లభిస్తోంది. 1993-94 సంవత్సరంలో 245.11 లక్షల కిలోల కకూన్స్ ఉత్పత్తి కాగా, 2001 నాటికి ఆ ఉత్పత్తి 376.511 లక్షల కకూన్స్‌కు పెరిగింది.ఇదంతా అభివృద్ధికి నిదర్శనం కాదా అని అడుగుతున్నాను.

// బెల్ //

మ.1.50

పేదరిక నిర్మూలన, బడుగు వర్గాల అభివృద్ధి విషయానికి వచ్చినప్పుడు సాంఘిక సంక్షేమం ముఖ్యమైన అంశం . ఈరోజు ఈ రాష్ట్రంలో 2 లక్షల20 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ ఉపకార వేతనాలు పొందుతూ చదువుతున్నారు. '' మళ్లీ బడికి'' పథకం క్రింద 47,780 మందికి కోచింగ్ యివ్వడం జరుగుతోంది. ఎపి స్టడీ సర్కిల్‌లో చాలామందికి కోచింగ్ యివ్వడం జరుగుతోంది. 30,819 మందికి వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించి, పునరావాసం కల్పించడం జరిగింది. 1998 నుండి యిప్పటివరకు యస్‌సి, యస్‌టి, ఇతం బ్యాక్‌వార్డ్‌క్లాసెస్ వారికి , 10 లక్షల 52 వేల 444 ఇళ్ల స్థలాలకు పట్టాలు యివ్వడం జరిగింది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 అస్పృశ్యతను గురించి చెబుతోంది. "Untouchability is abolished and its practice in any form is forbidden. The enforcement of any disability arising out of untouchability shall be an offence punishable in accordance with the law" అని చెబుతోంది అధ్యక్షా. కానీ ఆ చట్టాన్ని తేవడానికి ప్రభుత్వానికి యించుమించుట ఆరుసంవత్సరాల కాలం పట్టింది. మొట్టమొదట 1955లో ఇది అమలులోకి వచ్చింది. ఆతరువాత ఎట్రాసిటీస్ ఆన్ యస్‌సి, యస్‌టి ప్రివెన్షన్ యాక్ట్ 1989లో చేయబడింది. ఇవి చాలా మంచి చట్టాలు. ఎవరయినా యస్‌సి, యస్‌టిలను కించపరచే విధంగా మాట్లాడడం, వారికి అన్యాయం జరిగితే ప్రొటెక్షన్ యిచ్చే యాక్ట్స్ యివి. మన దేశంలో ఎంతమంది విద్యావంతులు వున్నారనేది మనందరికీ తెలుసు. యాక్ట్స్ మంచి వుద్దేశంతో తెచ్చినా అమలుకు నోచుకోలేదు. మన ముఖ్యమంత్రిగారు నవంబర్ 1 నుండి 3 వరకు పల్లెపల్లెకు ఆఫీసర్స్‌ను పంపించి ఈ రెండు చట్టాలను గురించి చెప్పించడం, ఏవేవి నేరాలు, దళితులకు ప్రొటెక్షన్ ఎలా యివ్వాలనేది చాటిచెప్పించడం జరిగింది.

// బెల్ //

వేరే వ్యక్తులపై అనవసరంగా కేసులు పెట్టమని నేను చెప్పడం లేదు. ఈ చట్టాల ద్వారా సంక్రమించిన ప్రొవిజన్స్‌ను ఏవిధంగా ఉపయోగించుకోవచ్చుననేది, తమను తాము ఎలా కాపాడుకోవాలనే ఎవేర్‌నెస్ దళితులలో క్రియేట్ చేయడం జరిగింది. మానవులంతా సమానమే అనే వాదాన్ని పెంపొందించడం కోసం చేపట్టిన ప్రప్రథమ చర్యగా దీనిని నేను అభివర్ణిస్తున్నాను. ఈ చట్టాలకు సంబంధించి అనేక దళిత సంఘాలు తమ హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ ప్రయత్నాలను గతంలోనే చేసి వుంటే ఎంతో బాగుండేది అని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఆర్థిక ప్రగతిని సాధించడం కోసం అనేక మహిళా గ్రూప్స్, సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ ప్రారంభించడం జరిగింది. తద్వారా పల్లెలలోని మహిళలకు జీవనోపాధిని కల్పించడం జరిగింది. అధ్యక్షా, మీరు టైమ్ చాలా తక్కువ యిస్తున్నారు. అందుకని డిటెయిల్స్ లోకి పోవడంలేదు.

అధ్యక్షా, ఏరంగం ముందుకు పోవాలన్నా విద్యుచ్ఛక్తి అత్యవసరం . తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఈ రంగంలో ఎంతో ప్రగతిని సాధించడం జరిగింది. అంతకుముందున్న వారు ఏమీ ప్రయత్నం చేయలేదు.

// బెల్ //

అధ్యక్షా, 5 నిముషాలు టైమ్ యివ్వండి,ముగిస్తాను. 1983 వరకు 3957 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికాగా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 3445 మెగావాట్లు అదనంగా ఉత్పత్తి చేయడం జరిగింది. సబ్‌స్టేషన్స్ విషయంలో 400 కెవి సబ్‌స్టేషన్స్ వారి కాలంలో ఎక్కడా లేవు. ఇప్పుడు మూడు 400 కెవి సబ్‌స్టేషన్స్ వున్నాయి. గతంలో, అంటే 1995-96లో పెర్ క్యాపిటా కంజమ్షన్ 386 యూనిట్స్ కాగా ఇప్పుడు అది 489 యూనిట్స్‌కు పెరిగింది. ఎగ్రికల్చర్ కరెంట్ కనెక్షన్స్ గత 40 సంవత్సరాల కాలంలో 10 లక్షల 86 వేల 199 యివ్వగా, తెలుగుదేశం ప్రభుత్వం 14 సంవత్సరాల కాలంలో 11 లక్షల 11 వేల 7 యివ్వడం జరిగింది. మొన్న యన్‌టిపిసి వారు వైజాగ్ దగ్గర సింహాద్రిలో పవర్ ప్లాంట్‌ను ఓపెన్ చేయడం జరిగింది. దాని కెపాసిటీ 1000 మెగావాట్లు. దీనినుండి 33.5 శాతం మాత్రమే మన రాష్ట్రానికి రావలసి వుండగా, మన ముఖ్యమంత్రిగారి కృషివల్ల అక్కడ ఉత్పత్తి అయ్యే మొత్తం కరెంట్ ఈ రాష్ట్రానికి యివ్వడానికి వారు ఒప్పుకొని , ఆ రకంగా యివ్వడం జరిగింది. 200 మెగావాట్ల పవర్ స్టేషన్స్ మరొక రెండు మన రాష్ట్రానికి వస్తే , పల్లెలకు కూడా ఏప్రిల్ నుండి 24 గంటలూ అన్‌ఇంటరప్టెడ్‌గా కరెంట్ యివ్వగలుగుతాము. ఇప్పుడు పట్టణాలకు యివ్వగలుగుతున్నాము. అధ్యక్షా, ఎన్నికల రణరంగం గురించి మనందరికీ తెలుసు. ప్రతిపక్షనాయకుడు ఆనాడు ప్రచారం చేస్తూ పల్లెపల్లెకు ఫ్రీగా విద్యుత్తును యిస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు తమ ప్రచారంలో యిప్పుడున్న పరిస్థితుల్లో ఆ రకంగా యివ్వడం సాధ్యం కాదు అని చెప్పడం జరిగింది. ఎన్నికల సందర్భంగా కూడా ఈ ముఖ్యమంత్రిగారు నిజం మాత్రమే చెప్పారు. '' అమలు కాని విషయాలను నేను ఏ పరిస్థితుల్లోను ఆచరించను '' అని వారు ధైర్యంగా ఎన్నికల్లో కూడా చెప్పడం జరిగింది. ఈ రకంగా ధైర్యంగా చెప్పిన ఒకే ఒక వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అని చెబుతున్నాను.

అధ్యక్షా, జన్మభూమి కార్యక్రమంలో రు. 1819.27 కోట్లతో 1.25 లక్షల సామాజిరాభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీవారు దీన్ని అపహాస్యం చేస్తున్నారు. '' మీ జన్మభూమి '' అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమం అందరి జన్మభూమి . వారు రెండు సార్లుమాత్రమే జన్మభూమి కార్యక్రమంలో కనబడ్డారు, అదీ ఆ కార్యక్రమాన్ని అడ్డగించడం కోసం . వారు జన్మభూమి కార్యక్రమంలో ఎప్పుడూ పాలుపంచుకోలే దని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి కష్టపడి పనిచేస్తూ వుంటే, వారు తమ బట్టలు నలక్కుండా క్రాఫ్‌లు చెదరకుండా నిలబడి విమర్శలు చేయడం జరుగుతోంది. అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే శ్రద్ధ వారికి లేదు. ఒక సభ్యుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలోట ఎంతో అభివృద్ధి చేసినట్లు, డ్యాములు నిర్మించినట్లు చెప్పారు. మేము డ్యాములు కట్టిన విషయం కాదనడం లేదు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో పట్టణాలతోబాటు గ్రామసీమలు కూడా అభివృద్ధి చెందాలని గాంధీజీ ఆశించారు. ఎక్కడికి పోయింది అభివృద్ధి? జన్మభూమి కార్యక్రమం సందర్భంగా గ్రామీణ ప్రజలు ఎన్నో అవసరాలతో ముందుకు వస్తున్నారు. అప్పుడు గ్రామసీమలను నిర్లక్ష్యం చేయబట్టే ఈనాడు ఎన్నో అవసరాలు ఏర్పడుతున్నాయి. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలనే విషయం ఆనాటి పాలకులు మర్చిపోయారు కాబట్టే పల్లెలలో నేటికీ సమస్యలు ఎక్కువగా వున్నాయి.

ఈనాడు అనంతపురం జిల్లాలో శాశ్వతంగా కరువు వస్తూ వుంది. 1995 లోను, 1999లోను ఈ జిల్లాను ఆదుకోవడానికి మొట్టమొదటిసారి రైతులకు పంట నష్టాన్ని యివ్వడం జరిగింది. ఈనాడు రు. 363 కోట్లతో అనంతపురం జిల్లాను ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రిగారు ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు టెంపరరీ రిలీఫ్ మెజర్స్ మాత్రమే చేపట్టడం జరిగింది. పర్మనెంట్ రిలీఫ్ యివ్వాలనే వుద్దేశంతో , ఆ జిల్లాను ఆదుకోవాలనే వుద్దేశంతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఆశయం, ముఖ్యమంత్రిగారి ఆశయం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం . తదనుగుణంగా కార్యక్రమాలను చేపడుతున్న విషయం మనందరికీ తెలుసు .

మ . 2 .00

ప్రతిపక్షం వారు కార్యక్రమాలన్నింటిని కేవలం విమర్శనా దృష్టితో చూడకుండా ఈ విధంగా జరిగే కార్యక్రమాలు, జరుగుతున్న కార్యక్రమాలు పరిశీలించి తగు సూచనలు చేయాలని కోరుకుంటూ, రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గత మూడు సంవత్సరాలుగా కేటాయింపులు పెరుగుతూనే వున్న విషయాన్ని పేర్కొంటూ, ఇది ప్రజలకు హితమైన , ప్రజల సంక్షేమానికి ఉద్దేశించబడిందని వివరించుతూ సెలవు తీసుకుంటున్నాను .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : పురుషోత్తమ రెడ్డిగారూ, కన్‌క్లూడ్ చేయండి .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి (రామన్నపేట): ఆర్థికమంత్రిగారు లేరండీ . అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టరుగారు వస్తే బాగుంటుంది .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు మాట్లాడండి, మిగతా మంత్రులు ఉన్నారు లెండి

.

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : బడ్జెట్ మీద మీతో చర్చించడం ఏమిటండీ ? మీతో చెప్పడం ఏమిటి ? లేకపోతే టీ బ్రేక్ ఇవ్వండి .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు మాట్లాడండి, వారు వస్తున్నారు .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : అధ్యక్షా, ఈ బడ్జెట్‌కు పెద్ద చరిత్ర ఉంది . ఒక్క పది నిముషాలలో వారిని రప్పించండి . అప్పటివరకు టీ బ్రేక్ ఇవ్వండి . మేము కూడా టీ త్రాగుతాము .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు మాట్లాడండి . మినిస్టర్స్ అంతా ఉన్నారు .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : అధ్యక్షా, షణ్ముగంశెట్టి గారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వుండేవారు . ఎవరు బడ్జెట్ ప్రజెంట్ చేసినా ముందు పేపర్లు బ్యాగ్‌లో పెట్టుకుని వస్తారు . ఆయన బ్యాగ్ తీసుకుని వస్తుంటే చూచి చిత్రగుప్తుడు వస్తున్నాడు అనేవారు . బడ్జెట్ అనుకున్నపుడు పన్నుపోటు తప్పదు . మనకు ప్రమాదం తప్పదు అనుకునే వారు . ఇప్పుడు చిత్రగుప్తుడు సరిపోక యముడె స్వయంగా వస్తున్నాడు . ఎందుకో, ఇంత, అంత అనడానికి లేదు . ఎంతైనా వేయవచ్చు . దానికి రకరకాల పేర్లు పెడుతున్నారు .

అధ్యక్షా, ఈ బడ్జెట్ అనేది గౌరవప్రదమయిన శబ్దం కాదు . ఇది బ్రిటన్‌లో మొట్టమొదట ఒక తోలుసంచిలో పేపర్లు పెట్టుకుని వచ్చి బడ్జెట్ ప్రెజెంట్ చేసేవారు . 'బోగుట్టా ' అనేవారు దానిని లాటిన్‌లో . ఆ బోగుట్టా తరువాత బడ్జెట్ అయింది . ఇప్పుడు ఏదన్నా సమాచారం వస్తే, ఏమి భోగట్టా తెచ్చావు అంటారు . భోగట్టా ఆ రకంగా ఉద్భవించింది . బడ్జెట్ వచ్చిన తరువాత ఇప్పటికి కూడా చాలామంది తోలుసంచిలో తెస్తారు . మనకు ఆ ఆనవాయితీ పోయింది . అది తెలుసుకుని చేస్తే బాగుంటుంది . ఏదైనా సంప్రదాయం ప్రకారం చేస్తే బాగుంటుంది . మా సురేష్‌రెడ్డిగారి దగ్గర వున్న తోలుసంచి, ఇదన్నా మంత్రిగారికి ఇవ్వండి .

వాల్‌పోల్, బ్రిటిష్ ప్రధానమంత్రి, ఆయనకు బాగా తెలుసు . అప్పటినుండి ఇప్పటికీ అదే టెక్నిక్స్ . ఇప్పటి ముఖ్యమంత్రి కేవలం వారి వారసులే . ఆయన ఏమి అన్నారు ''Every man has his price." ఆయన ఆ రోజులలో చెప్పారు . అట్లాగే ఇక్కడకూడా ఎవరిని ఎట్లా ఆకట్టుకోవాలో, ఏ ప్లేసులో పెట్టాలో, ఎవరిని తిట్టాలో, ఎవరిని పెట్టాలో ఆ చతురత బాగా మన ముఖ్యమంత్రికి కూడా బాగానే ఉంది . ''Let sleeping dogs lie." గొడవలు చేసేవారిని మంత్రిగా తీసుకోవడం, అవసరం లేనివాడిని అట్లాగే వుంచడం, మా కోళ్ల అప్పల నాయుడుగారి లాంటి వారిని అలాగే పెట్టడం . ఆయన ఏప్పటి నుండో చాలా సీనియరు . కాబట్టి బ్రిటిష్ పార్లమెంటులో ఆ రోజుల్లో ......

శ్రీ డి నరేంద్రకుమార్ (పొన్నూరు): మీరు కాంగ్రెస్‌పార్టీలో అలాగే వున్నారు కదా

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : నేను చాలా చేశాను . మీరు చూడలేదు లెండి . నేను 1956 నుండి ఉన్నాను . బ్రిటిష్ పార్లమెంటులో చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ పెడతారు . మన దగ్గర లేదు . పోయింది .

అధ్యక్షా, వాళ్లకు ఎందుకో స్మార్ట్ అని వాళ్లకు వాళ్లు అనుకుని చాలా సంతోషపడుతున్నారు . ఇప్పుడు కూడా బడ్జెట్‌లో స్మార్ట్ , గవర్నరు స్పీచ్‌లో స్మార్ట్, స్మార్ట్‌కు అర్థం సింపుల్, మోరల్, ఎకౌంటబిలిటీ, రెస్పాన్సిబిలిటీ, ట్రాన్స్‌పరెంట్ అన్నారు . ఆ అర్థం వేరే ఉంది . దీనికి అర్థం ఏమిటంటే, స్మార్ట్‌లో సింపుల్ బదులు సినిస్టర్, మోరల్ బదులు మార్బిడ్, ఎకౌంటబిలిటీ బదులు ఆర్బిట్రరీ, రెస్పాన్సిబిలిటి బదులు రిప్రెసివ్, ట్రాన్సపరెన్సీ బదులు టార్డీ పెట్టుకుంటే బాగుంటుంది కానీ మీ అంతట మీరే ట్రాన్సపరెంట్ పెట్టుకున్నాము, స్మార్ట్, స్మార్ట్ అంటే ఎవరూ నమ్మే పరిస్థితి లేదు . ... ఇంకా మంత్రిగారు రాలేదండీ .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇంకొక మంత్రిగారు వున్నారు . మీరు కానివ్వండి .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : ఏమిటి కానిచ్చేది ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వచ్చారండీ .

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, పెద్దలు పురుషోత్తమ రెడ్డిగారు పదే పదే ఫైనాన్స్ మినిస్టరుగారి ప్రజన్స్ కావాలని అడుగుతున్నారు . మాకు సంతోషమే . ఏమీ ఇబ్బంది లేదు . వారు ఇంట్రడక్షన్‌లో అప్పటి ఫైనాన్స్ మినిస్టరు చిత్రగుప్తుడుగా, ఇప్పటి ఫైనాన్స్ మినిస్టరుగారు స్వయంగా యముడే అన్నారు . ఆయనకు యముడు ఎందుకు గుర్తుకు వచ్చాడు అనిపిస్తున్నది . ఆయన యుముడు కావాలని ఎందుకు కోరుకుంటున్నాడో నాకు అర్థం కావడంలేదు .

యముడు వస్తే ఆయన చేసే పని వేరే ఉంటుంది . పురుషోత్తమ రెడ్డిగారు యముడు కావాలని ఎందుకు కోరుకుంటున్నారో నాకు అర్థం కాడంలేదు .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : మీకు యముడు అంటున్నాను . పన్నులు వేసి మంత్రులుగా చేసే మిమ్ములను అప్రతిష్టపాలు చేసి ఈ ప్రభుత్వాన్ని పూర్తిగా అన్ పాప్యులర్ చేయడానికి వచ్చినట్లుగా ఉంది . వీళ్లకు ఎంత ధైర్యం అంటే .....

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, పురుషోత్తమ రెడ్డిగారు పేరు చెప్పారుగానీ, ఫైనాన్స్ మంత్రిగారు ఏ పార్టీవారో చెప్పలేదు .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : ఏ పార్టీ వాళ్లు ఏమిటి అధ్యక్షా, అందరూ ఇక్కడ నుండి వెళ్లినవాళ్లే . కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు . వీళ్లకు ఎంత ధైర్యం అంటే, అభివృద్ధి కొరకు అప్పులు తెచ్చాము, తెస్తాము, అప్పులు తేవడానికి కూడా ఎంత ధైర్యం . ఎక్కడ ఉండి అభివృద్ధి, అంతా అంకెల గారడీనే . అభివృద్ధి జరిగితే, వూరి సంగతి గోడలు చెబుతాయని ఎక్కడకు వెళ్లినా, హైదరాబాదు సిటీలోకి వెళ్లినా అక్కడి పరిస్థితి చూస్తే మన అభివృద్ధి ఎంతో తెలుస్తుంది . ముక్కుపచ్చలారని పసికందులు, పండు ముసలులు, చంటిపాపలను ఎత్తుకుని తల్లులు, కుంటి, గుడ్డి, మూగ, చెవుడు, కుష్టు వ్యాధిగ్రస్థులు, చేతులు లేనివారు, దీనాతిదీనంగా బిక్షం అడగడం ఎన్ని రెట్లు పెరిగింది ? తగ్గిందా మీ సంస్కరణలు వచ్చిన తరువాత, చంద్రబాబు నాయుడు వచ్చిన తరువాత తగ్గిందా ? క్లింటన్‌గారు వచ్చినపుడు పట్టుకెళ్లి నాలుగురోజులు ఎక్కడ దాచారోగానీ, వీరు పెరిగిపోతున్నారు . పసిపిల్లల అమ్మకం, బీదతనంతో ఆకలి బాధలకు తట్టుకోలేక వ్యభిచారకూపంలో చిక్కుకుపోవడం, వృద్ధాప్య పెన్షన్ కోసం దేవిరించడం, విపరీతమైన నిరుద్యోగం, 32 లక్షల మంది నిరుద్యోగులుండడం నిజమా కాదా ? నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటడం నిజమా కాదా ? పరిశ్రమలు మూతపడడం , పత్తిరైతుల ఆత్మహత్యలు, మిర్చిరైతుల ఆత్మహత్యలు, వేరుశనగ రైతుల ఆత్మహత్యలు, పొగాకు రైతుల ఆత్మహత్యలు మొత్తం 648 ఆత్మహత్యలు .

మ. 2.10

దేశంలో గత 2 సంవత్సరాలలో 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, అందులో మన రాష్ట్రవాటా 385 మంది. ఎంత గొప్ప విషయం రామకృష్ణుడు గారూ. ముఖ్యమంత్రిగారు వుంటే నేను చాలా సంతోషించేవాడిని కాని, వారికి ముఖ్యమైన వాటికి లీజర్ వుండదు. వీటిని అన్నిటినీ కప్పి పుచ్చుకోడానికి మీరు స్టాటిస్టిక్స్ ఉపయోగిస్తున్నారు. అది ఎక్కడి స్టాటిస్టిక్సో మాకు తెలియదు కాని, దాని గురించి ప్రధాన మంత్రి డిజ్రేల్ ఏమన్నాడంటే, There are three kinds of lies - lies, dam lies and statistics. అంటే ఈ రెండింటి కంటే కూడా పెద్ద 'లై' అది. ఇవి మనం అన్నది కాదు విజయ రామారావు గారూ, డిజ్రేల్ అన్నాడు. ఇంకొకాయన మార్వెల్ అనే పెద్ద మనిషి ఏమన్నాడంటే, " statistics are like bikaneys. What they reveal is suggestive and what they conceal is vital."

మనం చెప్పేది ఊరికే తెలపడానికే కాని అసలు విషయం వేరే వుంటుంది అన్నట్లుగా చెప్పారు ఆయన.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

ఎందుకు, ఊరికే తొందరపడకండి, అక్కడ నుంచి వస్తోంది గాలి, పంజాబ్, ఉత్తరాంచల్ కొట్టుకు వస్తోంది, మనకు దగ్గరకు వచ్చేసింది, మీరేమీ తొందర పడకండి.

రాజశేఖర రెడ్డి గారు అర్జంటైనా దిశగా ఆంధ్ర ప్రదేశ్ అనే ఒక కరపత్రాన్ని విడుదల చేసారు. ఎంత కోపం వచ్చింది మన వాళ్లకు, అర్జంటైనా అంటారా ఆంధ్ర ప్రదేశ్ను, మా నాయకుడు తీసుకుపోయి విజన్-2020 లో కలుపుతున్నాడు, ఏమనుకుంటున్నారు మీరు అన్నాడు. కాని పాపం ఆయన అనడం కాదు, 'స్టేట్స్‌మెన్' అనే పత్రిక ఒకటుంది, విజయరామారావుగారు ఢిల్లీలో వుండి వచ్చారు, వారికి బాగా తెలుసు. చాలా బాగా పేరున్న పత్రిక. ఇది నేషనల్ పేపర్.

అందులో స్టేన్లీ థియోడర్ అనే ఆయన ఒక వ్యాసం వ్రాసాడు. ఆయన వ్రాసిందేమిటంటే, గవర్నర్ బడ్జెట్ స్పీచ్‌లో అన్నది ఏమిటంటే, " Governor's Addsress and Budget Speech are sacred documents. Mention of this scheme without contributing to the Centre ".... ఏదీ, దీని గురించి. వాల్మీకి అంబేద్కర్ ఆవాస యోజన కార్యక్రమం గురించి ఇక్కడ గవర్నర్ గారు ప్రసంగిస్తూ 'మన రాష్ట్రంలో గృహ నిర్మాణ కార్యక్రమం జరుగుతుందని, మరియు ఆ కార్యక్రమం తొందరలోనే జరుగుతుందని' సెలవిచ్చారు. ఈ కార్యక్రమం పేరు 'వాల్మీకి అంబేద్కర్ ఆవాస యోజన కార్యక్రమం' . నిజానికి ఈ కార్యక్రమం కేంద్ర పథకం. కేంద్ర పథకాన్ని కేవలం తన పథకంగా చిత్రీకరించి, తన పథకంగా ప్రకటించి ప్రజలను తప్పుదోవ పట్టించారు. Sir, I will read it again.

" Governor's Address and Budget Speech are sacred policy documents. Mention of this scheme without contributing it to the Centre could not have been done by oversight. Prima Facie the Telugu Desam Party Government wants to present the scheme to the people as its own. If this is cheating, it attracts the provision of Section-420 of the Indian Penal Code. "

ఎవరండీ? స్టేన్లీ థియోడర్ అన్నాడు, మేము అనలేదు, రాజశేఖర రెడ్డి అనలేదు. రాజశేఖర రెడ్డిగారంటే మీకు కోపం రావచ్చు. కాని స్టేన్లీ థియోడర్ అన్నాడు. పాపం, బి.జె.పి. మిత్రులు ఇక్కడున్నారు కాని, వారికి ఎందుకు పౌరుషం రాదో అర్థం కాదు. మాకైనా బాధ వస్తోంది కాని, వారికి మాత్రం రావడం లేదు. వారు అక్కడ నుంచి డబ్బులు పంపిస్తూంటే వీరిక్కడ జబ్బలు చరుచుకుంటూ వుంటే మేము చెప్పలేక బాధ పడుతున్నాము. వీరు ఒక్క మాట మాట్లాడరు. పూర్వం ఒక గ్రామంలో ......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సబ్జెక్ట్‌లోకి రండి, లేకపోతే కథలతోటే టైమ్ అయిపోతుంది.

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి : ఇది సబ్జక్టే. పూర్వం ఒక గ్రామంలో ఎంకమ్మ అనే ఆవిడ వుండేది. ఆమె ప్రతి రోజూ పోస్ట్‌మాన్ వెళుతూ వుంటే తొందరగా వచ్చేసి అతని కాళ్లు పట్టుకునేది. ఇట్లా రోజూ జరుగుతోంది. ఒక రోజు ఆమె మేనల్లుడు చూసి ఏమిటే ఇది, అట్లా చేస్తున్నావు, రోజూ వాడి కాళ్లు పట్టుకుంటావు, ఏమి సంగతి, మా మామ ఇక్కడ లేడు, బొంబాయిలో వున్నాడు, నీకేమైనా మతి చలించిందా, లేక కన్ను చెదిరిందా వాడి కాళ్లు పట్టుకుంటావని అన్నాడు. దానికి ఆమె, అది కాదు, నెల అయిపోగానే ఠంచన్‌గా రు.500.00 తెచ్చి నాకు ఇస్తున్నాడు అన్నదట. దానికి ఆమె మేనల్లుడు 'ఓసి పిచ్చి ముండా, మా మామ పొట్ట కట్టుకుని, బస్తాలు మోసి నీకు నెలకు రు.500/- ఇస్తుంటే, వీడు జీతం పుచ్చుకుని రు.500.00 ఇస్తూ, డబ్బు ఇచ్చినందుకు రు.2/-, 3/- అడుక్కుంటున్నాడు అన్నాడట.

అట్లానే కేంద్రం నుంచి డబ్బు వస్తోంది, మీరు డప్పు వాయించుకుంటున్నారు. వారు చెప్పింది చెప్పకుండా ఇందాక మిత్రుడు చాలా అవస్థలు పడుతున్నాడు. కాంగ్రెస్ రోజులలో ఇవన్నీ జరిగాయా అని అడిగాడు.

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, నేను అబ్‌స్ట్రక్ట్ చేయకూడదని అనుకున్నాను. పురుషోత్తమ రావు గారు చాలా పెద్ద మనిషి, బడ్జెట్‌లో వున్న దానిని రాంగ్‌గా ఇంటర్‌ప్రెట్ చేయడం మంచిది కాదు. ఈ స్కీమ్‌లో 50% గ్రాంట్, 50% లోన్ వుంటుంది. We have to also bear the interest burden. అందుచేత స్టేట్ గవర్నమెంట్‌కు కూడా దీంట్లో పాలుంది. The same was quoted in my budget speech and I would qoute for that.

" In addition, IAY Programme, Prime Minister Grameena Yojana (PMGY) and Valmiki Ambedkar Awaas Yojana (VAMBAY) have also been proposed for implementation in he State. The Unit cost under Valmiki Ambedkar Yojana varies from Rs.40,000/- to Rs.60,000/- with Government of India subsidy at 50% of the cost and remaining 50% will be loan. "

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి ః దీంట్లో ఏమైనా చెబుతున్నారా, 50% స్టేట్ గవర్నమెంట్‌ది వుందని?

SRI Y. RAMAKRISHNUDU : It is very clearly mentioned in that.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి ః తరువాత ఆయన ఏమన్నాడంటే, ….. " Any politician worth his salt in an agro-based economy inherently understands that agriculture is the key. The State's performance in the irrigation sector has been pathetic and it will be worst this year with a third of its earlier allocation to Rs.2,100 crores . Even if the Rs.250 crore watershed management is added, it is less than 2001. That is one third of the previous year. "

ఈ రకంగా బయట వాళ్లు అంటూ వుంటే కూడా మనకు చీమ కుట్టినట్లు లేదు. మనం ఎంతైనా చెప్పిందే చెబుతున్నాము. మనం చేసేది కరెక్ట్, కరెక్ట్ అని అనుకుంటున్నాము. చంద్రబాబు నాయుడుగారికి ప్రస్తుతం బయో టెక్నాలజీ పైన పడింది. ఇప్పుడు ఇన్‌ఫో టెక్ పోయింది, సైబర్ సిటీ ఇవ్నీ ఎక్కడికి పోయాయో తెలియదు. అది వుందా, లేదా?

అయ్యా ప్రభుత్వం యొక్క మెయిన్ విధి ఇప్పుడే కాదు, పూర్వ కాలం నుండి కూడా వుంది అది లా అండ్ ఆర్డర్. మన ప్రభుత్వమే ఇప్పుడు కొత్తగా పరిపాలన చేయడం లేదు, చంద్రబాబు నాయుడే కాదు, ఇంతకు ముందు చాలా మంది వచ్చారు, అంతకంటే పూర్వం రాజులు కూడా వున్నారు. శాంతి భద్రతలు కాపాడడం ప్రభుత్వం యొక్క ప్రధాన కర్తవ్యం. ఇప్పుడే కాదు ఎప్పటినుంచో వున్నదే ఇది. అవి పోగా ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు కొన్ని వేల సంవత్సరాల నుంచీ వస్తోంది. చంద్రగుప్తుడు, అశోకుడు, అక్బర్, శ్రీకృష్ణ దేవరాయలు ఇలా అనేక మంది రాజులు పరిపాలించారు. వారేమి చేసారంటే మారు వేషాలలో వెళ్లే వారు. వారు స్వయంగా వెళ్లేవారు. ఇప్పటి మాదిరిగా హెలికాప్టర్‌లో అక్కడకు వెళ్లి సర్‌ప్రైజ్ ఇన్‌స్పెక్షన్స్ అని పెద్ద గోల చేసేస్తూ హడావిడి చేయడం, తరువాత మళ్లీ అక్కడకు వెళ్లి చూస్తే పరిస్థితి అట్లానే వుంటుంది. దాంతో వచ్చేది ఏమీ లేదు. దీనివల్ల ఏమైనా మంచి జరుగుతోందా అనేది మనం ఆలోచించడం లేదు.
మ.2.20

పాపం మీకు చెప్పే ధైర్యం లేదు. మేము చెపితే ఆయన వినడు. ....

శ్రీ కడియం శ్రీహరి :- మీరు చెపుతుంటే మీ వాళ్లు కూడ వినడం లేదు కదా !

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- పురుషోత్తమరెడ్డిగారూ, కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ యు . పురుషోత్తమరెడ్డి :- అప్పుడు చేసిన మంచి పనులు ఇప్పుడు జరగడం లేదు. మీరు ఏ రంగం తీసుకున్నా. ఒక్కటి కూడ సక్రమంగా జరగడం లేదు. మీరు వినండి. మేము చెప్పేది మీరు స్పోర్టివ్‌గా తీసుకోండి. సుహృద్భావంతో తీసుకోండి. మేము ఏదో మిమ్మల్ని విమర్శించడం లేదు. మీరు ఏ రంగం తీసుకొన్నా, మేము అది అభివృద్ధి చేశాం, ఇది అభివృద్ధి చేశామనడమే తప్ప ఎక్కడా లేదు. ఉందేమో ఋజువు చూపించండి. వారిని సంతోష పెట్టడానికి మీ వాళ్లు అంటున్నారు తప్ప ప్రాక్టికల్‌గా ఏమి లేదు. రష్యాలో చెప్పారు. ఒకసారి జార్ చక్రవర్తి ఈస్టర్ పండుగ సందర్భంగా అందరినీ భోజనానికి పిలిచారు. పిలిచిన తరువాత, డ్రింక్స్ అరెంజ్ చేశారు. చక్రవర్తిగారి డ్రింక్ కదా కాస్త బాగా ఉంటుంది, చాల కాస్ట్‌లీగా ఉంటుంది. తరువాత లెనిన్ వచ్చాడు. వచ్చిన తరువాత అక్టోబరు రెవెల్యూషన్ వచ్చింది. మళ్లీ అదే డిన్నర్, అదే డ్రింక్ వచ్చింది. మళ్లీ ఆయనతో .....

శ్రీ కడియం శ్రీహరి : పురుషోత్తమరెడ్డి గారి దావతులు కూడ అట్లాగే ఉంటాయి కదా!

శ్రీ యు పురుషోత్తమరెడ్డి :- నేను దావతులు ఇవ్వనని మీకు తెలియదు. మీరు జనరలైజ్ చేయకండి. అయితే, ఆ పార్టీలో కూర్చొన్న కొంత మంది పెద్దలు అనుకొన్నారు ఇదేమిట్రా మన కామ్రేడ్ జార్ తీసుకొనే డ్రింక్ తీసుకొన్నారు అని అంటే, .... You bloody fool, earlier the Czar was drinking for his own pleasure and now our Comrade is drinking for our pleasure.

ఆ మధ్య మన హైదరాబాద్‌కు కొంత మంది స్కూల్ పిల్లలు ఎక్స్‌కర్షన్‌కని ఇక్కడకు వచ్చి వెళ్లారు. వెళ్లాక వాళ్ల పెద్దలు అడిగారు మీరు ఏమేమి చూశారని. వాళ్లు చెప్పారు--సార్, ఎక్కడ చూసినా హోర్డింగ్స్ హోర్డింగ్సే కనిపించాయి. టి.వి.లోనూ, సినిమాల్లోనూ, పేపర్లు ఎక్కడ చూసిన కూడ వాళ్లయే కనిపించాయి అని చెప్పారు. అంటే ఎవరెవరి కనిపించాయరా అని తిరిగి అడిగితే, ప్రచారంలో ఇద్దరే ఇద్దరివి కనిపించాయి, మిగతా వారంతా దండుగ అని చెప్పారు. ఎవరు వాళ్లిద్దరు అని అడిగితే, ఒకటి **' చందన'** , రెండవది **'చంద్రన్న'**. ఇంకొక పేరు లేదు. చంద్రన్న అంటే మన చంద్రన్నే. మన ముఖ్యమంత్రే. ఆ రెండు హోర్డింగ్స్ మాత్రమే కనిపిస్తాయి. ......

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) :- ఎడ్యుకేషన్ గురించి చెప్పండి. ఎడ్యుకేషన్ పరంగా మనం ఎంత డెవలప్ అయ్యామో చెప్పండి. మేము ఎం.ఎల్.ఏ.లు అయిన కొత్తలో చెట్ల క్రింద స్కూల్స్ ఉండేవి.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- ఎక్కడండీ? ఎక్కడ చెట్ల క్రింద స్కూల్స్ ఉండేవో చెప్పండి.

తరువాత, ముఖ్యమంత్రిగారు ఎప్పుడు విదేశీ పర్యటన చేసి వచ్చినా, ఆ దేశం గురించి గొప్పగా చెప్పే వాళ్లు. మలేషియా ఎంతో బ్రహ్మాండంగా ఉంది, మన రాష్ట్రాన్ని కూడ మలేషియాలాగా చేసేస్తానంటారు. తరువాత సింగపూర్ వెళ్లి వస్తే, సింగపూర్‌లాగా చేసేస్తానంటారు. జపాన్ వెళ్లి వస్తే జపాన్, చైనా వెళ్లి వస్తే చైనా, ఆఖరకు మొన్న ఐర్లాండ్ వెళ్లి వస్తే ఐర్లాండ్ అంటున్నారు. అమెరికా వెళ్లి వస్తే అమెరికా. ఎక్కడకు వెళ్లి వస్తే అక్కడిలాగా చేసేస్తానంటారు. ....

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మీరు నేర్చుకొనేది లేదు , ఇతరులకు చెప్పేది లేదు. ఒకసారి, చర్చిల్ కొందరి గురించి మాట్లాడ.తూ, he told they learn nothing and teach nothing. పాపం ఇప్పుడున్న ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారి గురించి చెప్పవలసిన పనిలేదు. మిగతా వాళ్ల గురించి చెపుతున్నాను. మీరు నేర్చుకొనేది లేదు, ఇతరులకు నేర్పించేది లేదు. తరువాత Nani Palkivala ఒకసారి చెప్పారు ... There are two kinds of fools, the one who gives advises and the other who do not take them.

శ్రీ కడియం శ్రీహరి :– మీరు ఏ క్యాటగిరి క్రిందకు వస్తారు?

శ్రీ యు పురుషోత్తమరెడ్డి :- మేము ఇచ్చేది లేదు, మీరు తీసుకొనేది లేదు. మేము మంచి సూచనలు ఇచ్చినా తీసుకోవడం లేదు. ఐర్లాండ్‌కు వెళ్లి వచ్చిన తరువాత మనం ఏమి చేయాలన్నది ముఖ్యమంత్రిగారి ప్రశ్న. మన దగ్గర కమ్యూనికేషన్‌లోనే అసలు సమస్య. దానిని అధిగమించాలి . టెలికమ్ ఛార్జీలు అంతర్జాతీయ స్థాయిలో తగ్గాలన్నారు. ఆరేళ్లుగా నేను పోరాడటం వల్లనే ఇటీవల ఛార్జీలు కొంతవరకు తగ్గాయన్నారు. బి.జె.పి. వాళ్లు కొంత వినాలి. ఆయన పోరాడితే తగ్గాయంటున్నారు. ఇక్కడ ఎవరు చేయాలండీ కరెంట్ ఛార్జీలు తగ్గించమని? మనం తగ్గించకూడదా, బయట వాళ్లు తగ్గించాలా? మొన్న మున్సిపల్ ఎన్నికలు వచ్చినందున, గ్యాస్ సిలిండర్ ధరలు ఎట్లా పెంచుతారు, చూస్తాం అని , అది కరెక్టు కాదు అని గట్టిగా అన్నారు. ......

శ్రీ కె . విజయరామారావు :– అలా అనలేదు.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- అనలేదా? విజయరామారావుగారూ, మీరు కూడ ఇట్లా మాట్లాడితే ఎట్లా చెప్పండి. నాలుగు రోజులు ఆగండి ఎలక్షన్స్ అయ్యే వరకు అని మీ వాళ్లు చెప్పారా లేదా?

శ్రీ కె. విజయరామారావు :– క్లారిఫికేషన్ ఇస్తున్నాను అధ్యక్షా . గ్యాస్ విషయం వచ్చినపుడు, గ్యాస్ ధరలు పెంచకుండా చేస్తామని ఎక్కడా చెప్పలేదు. కేంద్రప్రభుత్వం గ్యాస్ ధర పెంచకుండా ఉండేందుకు ప్రయత్నిస్తామని మాత్రమే చెప్పారు. మన చేతిలో లేని దాని గురించి ఎట్లా చెపుతాం?

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :– కరెంట్ ఛార్జీలు కూడ పెంచమన్నారు. నా విదేశీ పర్యటనల వల్ల ఆంధ్రకు పెట్టుబడులు రావటం లేదని విమర్శిస్తారు, కాని ఆర్థిక మాంద్యం వల్లే పెట్టుబడులు రావడం లేదని సమాధానం చెపుతున్నారు. దేశంలోకి వచ్చే ఎఫ్.డి.ఐ.ల్లో ఎక్కువ భాగం మన రాష్ట్రానికే వచ్చాయంటున్నారు. మాట్లాడితే అక్కడ కన్నా ఇక్కడి పరిస్థితులే బాగున్నాయంటారు. అక్కడ ఎట్లా ఉందో మాకేమి తెలుసు? అక్కడకు పంపిస్తే కదా తెలిసేది. అడిగన వెంటనే ఎవరూ పెట్టుబడులతో ముందుకు రారు అని వారే స్పష్టంగా అంటున్నారు. మీరే స్పష్టంగా చెప్పడం లేదు .
మ. 2.30

అన్నీ ఆలోచించాకే పారిశ్రామికవేత్తలు నిర్ణయం తీసుకొంటారు. పారిశ్రామిక వేత్తలకు నేను, మీరు చెపితే కాదు వారే మంచి చెడులు ఆలోచించుకొంటారని చెప్పారు. ఐర్లాండు దేశం అభివృద్ధిరేటు చైనా దేశం కంటే మించిపోయిందని, దాని నుండి నేర్చుకోవాల్సినది చాలా ఉందని చెప్పారు. ఇది, మనం ఐర్లాండ్ వెళ్లి మనం చూసి సంతోషించాల్సినది.

(అంతరాయం )

ధైర్యంగా చెప్పండి (తెలుగుదేశం సభ్యులను ఉద్దేశించి) ఇప్పుడు సభలో ముఖ్యమంత్రి గారు లేరు. మీరు భయపడాల్సిన పనిలేదు. మన రామకృష్ణుడు గారు చాలా బాధలు పడుతూ, మొత్తం మీద బండిని నెట్టుకు వస్తున్నారు. ఇది నడిచే బండీ కాదు. దానికి అతులకు బతుకులు వేస్తూ నడిపిస్తున్నారు. బడ్జెటుకు సంవత్సరానికి ఒక పేరు చొప్పున పెడుతున్నారు. పర్ఫామెన్స్ బడ్జెటని, జీరోబేస్డ్ బడ్జెటనీ, ఓపెన్ బడ్జెటనీ, డిమిస్టిఫైడ్ బడ్జెటని, అంటున్నారు. ఈ బడ్జెటులో ఏముందో ఎవరికీ అర్థం కావడం లేదు. మాయాబజారులో ఘటోత్కచుడు చూపించినట్లు చూపిస్తునారు. దీంట్లో ఒక్క పని జరగడం లేదు. వీరేమి చేస్తున్నారో, వీరిని ఏమడగాలో ఏమో మాకు బోధ పడడం లేదు. ఆదరణ, ముందడుగు, సుఖీభవ, ఆపద్భందు, స్కూటర్ల పంపిణీ, పాల బకెట్ల పంపిణీ, సుత్తులు, బడిసెలు, గ్యాస్ కనెక్షన్స్, మగ్గాలు ఇచ్చారు. ఇవన్నీ ఎక్కడున్నాయి? ఏమీ లేవు. ఇంతా చూస్తే జాతీయ తలసరి ఆదాయం 4.8 అయితే, మనది 3.9 శాతం. ఈ విధంగా ఉంది మన ఘనకార్యమని తెలియజేస్తున్నాను. బ్యాంకులకు కొంత చరిత్ర ఉంది. బ్యాంకులు పుట్టినప్పటి నుంచి ఇప్పుడు మనం చేసే పనులన్నీ అప్పుడే వారు చేశారు. బ్యాంకు అనేది 'బ్యాంకో' అనే శబ్దం నుండి వచ్చింది. బ్యాంకో అంటే బెంచీ. ఇటలీలో ఏమి చేసేవారంటే, ఈ బెంచిపైన డబ్బు పెట్టి బిజినెస్ చేసేవారు. ఎవరైతే దివాళా తీశారో, ఆ డబ్బు అయిపోగానే ఆ బెంచిని విరగ్గొట్టేవారు. అది లెక్క. అంటే బ్యాంకరప్ట్ అయినట్టు. అలా వచ్చింది బ్యాంకరప్ట్. మొట్టమొదట ఇటలీలో జెనీవా పట్టణంలో 1470వ సంవత్సరంలో బ్యాంకు ప్రారంభించబడింది. 1544వ సంవత్సంలో మూసేశారు. కారణమేమంటే అప్పటి రాజులే డబ్బు తీసుకొని కట్టకుండా ఎగ్గొట్టారు. ఆ రోజుల్లో రాజులు ఎగ్గొట్టారు. నేడు పెద్ద పెద్ద వారు ఎగ్గొడుతున్నారు. ఈ ఎగ్గొట్టే ఆనవాయితీ పూర్వీకుల నుండి వస్తోంది. ప్రజలను ముంచేది కో–ఆపరేటీవ్ బ్యాంకు. నేషనలైజ్డ్ బ్యాంకులను ముంచేది హర్షద్ మెహతా లాంటి బడా బ్రోకర్లు, దేశాలను ముంచేది ప్రపంచ బ్యాంకు నాయకులు. నాయనలారా, కొంచెం జాగ్రత్తగా ఉండండి. చాలా మంది మోసపోయారు. మనం కూడా చివరలో ఉన్నాము. చార్మినార్ బ్యాంకు ఎమ్.డి. సయ్యద్ అలందార్ హుస్సేన్ సజ్జాద్ ఆగా. నాలుగు వందల కోట్ల పైన జమ చేశారు. ఆ డబ్బు ఎవరెవరికి ఇచ్చారు. ఏమి చేశారు. 165 కో–ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకులు మన దగ్గర ఉన్నాయి. దీంట్లో 30 బ్యాంకులు కొంచెం బలహీనముగా ఉన్నాయి. మిగిలినవి ఎట్లా ఉన్నాయంటే వాటిని చూసే దిక్కే లేదు. చార్మినార్ బ్యాంకులో 124 మంది తీసుకొంది రూ.180 కోట్లు. దీని కోసం 15 శాతం వరకు మాత్రమే కమీషన్స్‌గా వారు, వీరు పంచుకోవడం జరిగింది. వాళ్లు దర్జాగా ఉంటున్నారు. కృషి బ్యాంకు వెంకటేశ్వరరావు గారు కాల కృత్యాలకు మినరల్ వాటర్ వాడారుట. బ్రేక్‌ఫాస్ట్ ఫైస్టార్ హోటల్ నుంచి తెప్పించుకొన్నారుట. ఏమి వై భోగం అండి వారిది. మన ప్రభుత్వం ఏమి చేస్తోంది. మన ముఖ్యమంత్రి గారు ఎంతటివారినైనా వదిలే ప్రశ్నే లేదు అని అంటుంటారు. నీవు పట్టుకొంటేే కదా వదిలి పెట్టేది. ఇప్పటి వరకు వారు దొరకలేదు. ఎక్కడికి వెళ్లినట్లు. కాబట్టి ఈ విషయాలన్నీ ఆలోచించండి. హోం శాఖ మంత్రి గారు సభలో లేరు. ఆయనైతే ఇంకా స్ట్రాంగ్‌గా చెపుతారు. ఏమీ ఫర్వాలేదు, మాకేమీ కాదని అంటుంటారు. కానీ జరిగేవన్నీ జరిగి పోతున్నాయి. ఈ పరిస్థితి ఏమిటో నాకర్థం కావడం లేదు. ఒక మాజీ ఎం.ఎల్.ఏ గారు, ఒక మాజీ ఎం.పి. తోడల్లుడు వంటి బడా బాబులు ఉన్నట్లు భోగట్టా. ఒక్కరే ఈ చార్మినార్ బ్యాంకు నుండి రూ.30 కోట్లు తీసుకొన్నారు. ఒక హోటల్ యజమాని రూ.17 కోట్లు తీసుకొన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన, మా పార్టీ వారి గురించి కూడా చెపుతున్నాను. ఎవరో పట్టుకోండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక మాజీ ఎం.పి. తోడల్లుడు రూ. 7 కోట్లు తీసుకొన్నారు. బహుశా ఆయన ఇప్పుడు మీ పార్టీలో చేరి ఉండి ఉంటారు. మాజీ అని అన్నారు.

( సభలో నవ్వులు )

నగరానికి చెందిన ఒక మాజీ ఎమ్.ఎల్.ఏ. రూ. 4 కోట్లు తీసుకొన్నారు. ఒక టెక్స్‌టైల్ యజమాని రూ.5 కోట్లు తీసుకొన్నారు. ఏమిటండి ఇది. ఈ రకంగా ఇంత డబ్బు కొల్లగొడుతుంటే మీరేమి చేస్తున్నారని అడుగుతున్నాను. బోడకొండని చూపించి

డబ్బు తీసుకొన్నారు. ముఖ్యమంత్రి గారు అంటారు అది ఏమీ లేదు, అతనిది ఇంటర్ స్టేట్ రిజిస్ట్రేటషన్ అయింది కాబట్టి ఇచ్చారని అంటున్నారు. అది 2001వ సంవత్సరంలో రిజిస్టరయ్యింది. మీరు 1984లో అయిన దానిని వదిలి పెట్టి, 2001లో వస్తే ఇది చేయబట్టే మేము ఏమి చేయలేకపోతున్నామని అంటున్నారు. ఇది ఎక్కడి న్యాయం. ఇది వేల కోట్ల రూపాయలు ఒకవైపు ప్రభుత్వం దోచుకొంటుంటే ఎవర్ని ఎక్కడ పట్టుకొంటున్నారు.

నీటి పారుదల విషయం గురించి చంద్రశేఖర రావు గారు చాలా చెప్పారు. తెలంగాణా గురించి చెప్పారు. వాటి గురించి ఇప్పుడు మళ్లా నేను చెప్పాల్సిన పని లేదు. వరి పంటలో మనం నాల్గవ స్థానంలో ఉన్నాము. మీరు మాట్లాడితే అన్నిటిలోనూ మనం ముందున్నామని లెఖ్ఖలు చెపుతారు. మొక్కజొన్నలో మనం మూడవ స్థానంలో ఉన్నాము. వేరు శెనగలో మనం తొమ్మిదవ స్థానంలో ఉన్నాము.

(అంతరాయం)

మీ ప్రభుత్వం వచ్చిన తరువాత రెండెకరాలకు కూడా క్రొత్తగా నీరు ఇచ్చింది లేదు. ప్రత్తి విషయంలో మనం 5వ స్థానంలో ఉన్నాము. కర్నాటక, హర్యానా, గుజరాత్, తమిళనాడులు ముందున్నాయి. చెరకులో నాల్గవ స్థానంలో ఉన్నాము. పొగాకులో 5వ స్థానములో ఉన్నాము.

(అంతరాయం)

ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పోరేషన్‌ని మూసేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి పునర్నిర్మాణ కార్పోరేషన్ పని కూడా అయిపోయింది.
మ.2.40

ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్ పునర్నిర్మాణం అయిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ జౌళి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ మూసి వేత అయిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల అభివృద్ధి మార్చి, 2002లో నిర్ణయం అయితే, అల్విన్ బిఐఎఫ్ఆర్, నిజామ్ షుగర్స్, సాగర్‌లు డిస్టిలరీ, షక్కర్ నగర్ మిల్, మధునగర్ మిల్, మోజం జాహీ డిస్టిలరీ , మెట్పల్లి మిల్, లచ్చయ్య పేట మిల్, రాజమండ్రి సహకార స్పిన్నింగ్ మిల్, నెల్లూరు స్పిన్నింగ్ మిల్, అయ్యా, వీటన్నింటి పని అయిపోయింది. ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్ ప్రైవేట్ పరం, నంద్యాల సహకార మిల్ మార్చిలో అమ్మకం ఐపోయింది. పర్చూరి వారి సహకార మిల్, చీరాల సహకార స్పిన్నింగ్ మిల్, చిలకలూరిపేట సహకార మిల్, హనుమాన్ సహకార చక్కెర మిల్ ఆస్తులన్నీ మార్చిలో బదిలీ. హ నుమాన్ చక్కెర మిల్ ప్రైవేట్ పరం, నాగార్జున, నంద్యాల సహకార చక్కెర మిల్స్ ఆస్తులన్నీ మార్చిలో బదిలీ, నంద్యాల సహకార మిల్ ప్రైవేట్ పరం .

అంతకు ముందు మూసి వేతకు, ప్రైవేటీకరణకు గురైన ఆస్తులు. ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ ఎసెన్షియలి కమోడిటీస్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్ర ప్రదేశ్ కృష్ణా సహకార సంస్థ, రిపబ్లిక్‌ఫోర్జ్, ఆల్విన్ రెఫ్రిజిరేటర్స్, ఆల్విన్ ఆటోస్ . ఏమిటండీ యివి?

మీరు ఒకటయినా సంపాదించింది ఉందా? మీరు సంపాదించింది మీరు అమ్ముకుంటే బాగుంటుంది. మీరు సంపాదించింది మీరు అమ్మితే బాగుంటుంది. ఇప్పుడసలు మీకు అమ్మే హక్కు ఎక్కడుంది? ఎవరో చేసిన దానిని అమ్ముకుంటూ

పోయి, ఇంకా మేము అభివృద్ధి చేశాం అంటున్నారు. అభివృద్ధి అంటే , ఏమిటో? అంటే, ఇదెక్కడి న్యాయం? తండ్రి సంపాదించిన ఆస్తి నిలుపుకోలేక అమ్ముకుంటే అదేమైనా గొప్పతనమా? కాదు.

ఇక ప్రధాన రాష్ట్రాలలో నిరుద్యోగం రేటు. ఈ విషయంలో చూస్తే అయ్యా మనది నిరుద్యోగంలో ప్రథమస్థానం . ఈ నిరుద్యోగంలో అన్ని రాష్ట్రాలలోనూ ఆంధ్ర ప్రదేశ్ నంబర్ వన్ స్థానంలో ఉంది. అఖిల భారత్‌లో సగటు 6.67 అంటే మనది అన్నింటి కంటే ఎక్కువ. ఎందుకంటే, మీకు తెలియదు, మీకు తెలియడానికి అవకాశం ఎక్కడుంది? మీకు ఎప్పుడూ వీడియో కాన్ఫెరెన్స్‌లు, సెట్ కాన్ఫెరెన్స్‌లు, అవీ ఇవీ అంటూ వాటితోనే మీకు సరిపోతుంది. మరి ఈ విషయాలను మీరు ఎలా చూడగలుగుతారు. మీకు కాన్ఫెరెన్స్‌లతో ఊదర తప్ప మరోటి లేదు. మీకు ఇదంతా ఏమీ తెలియడం లేదు. ఒకసారి ఈ విషయాలన్నీ తెలుసుకోండి. అప్పుడు మీరు అడగగలుగుతారు. మీరంతా మంత్రులు. మేమూ మంత్రులుగా ఉన్నాము. కానీ మరీ మీ ఇంత ఇదిగా వుండేవారం కాదు. ధైర్యంగా అడిగేవారము.

ఇక పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మొదలైన వాటికి యిచ్చింది ఎంత? ఖర్చు పెట్టింది ఎంత? ప్రతి దానిలోనూ మిగులు, ప్రతిదానిలోనూ తక్కువ. పశు సంవర్ధక శాఖ, మత్స్య సంపద అన్నీ కలిసి మొత్తం వ్యయం ఎంతంటే, గత 5 ఏళ్లలో బడ్జెట్ 1996-97 లో రూ. 19.19 కోట్లు కేటాయిస్తే, రూ. 15.16 కోట్లు వ్యయం చూపారు. పోయిన సంవత్సరం రూ. 24.32 కోట్లు కేటాయిస్తే, ఈ సారి అది 20.75 కోట్లు . అంటే ప్రతి దానిలో కోత వుంది. దేనికీ మీరు సరిగా ఖర్చు పెట్టింది లేదు. మరి ఏమిచేశారో చెప్పండి.

అయ్యా, మీరు రూ. 30 వేల కోట్లు రుణం తెచ్చారు. అదీ మొన్న ఎలక్ట్ అయిన తర్వాత. నేను పెద్దవాడిని మరచిపోతాను. అవును, వారన్నట్లుగా నేను పాత కాలం వాడిని . మా కాలంలో ఓల్డ్ టెక్నాలజీ కాదు. అది ఎలా వుందంటే. బసి రెడ్డి నయం అని మీరు వినలేదా?( సభలో నవ్వులు ). సరే లెండి అదేదో వుంది. మీకెందుకుగానీ, మొట్టమొదట మన ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పుడు , ఆంధ్ర బడ్జెట్ రూ.33 కోట్లు వచ్చింది. మీరు ఇప్పుడు రూ. 33 వేల కోట్లు అప్పుతెచ్చారు. అంతకు ముందు రూ. 12 వేల కోట్లు వుండేది . అందులో మీ భాగమూ వుంది. 1983-89 వరకూ మీదే రాజ్యం . కొంచెం ఫైనాన్స్ మినిస్టర్ గారు ఎంతుందో అది కూడా లెక్కలు తీయించండి. దాదాపు ఓ వంద కోట్లో , వేయి కోట్లో మీరు పన్నులు వేశారు. మొత్తం రూ. 1 లక్షా ,30 వేల కోట్లు మీరు ఏమిచేశారు ? జవాబు చెప్పండి . దేనికి పెట్టారో చెప్పండి?

ఇరిగేషన్ ప్లాన్‌కి పెట్టామనిగానీ, ఇంకా దేనికైనా పెట్టామని గాని చెప్పండి. ఏదైనా వుండాలి కదా? ఏదో నాలాటి సామాన్యుడికి లెక్కలు రావు. మీరు ఈ విధంగా ఏదో స్టాటిస్టిక్స్ చెప్పి, తిమ్మిని బమ్మిని చేయడం కాదు. నేను సామాన్య పౌరునిగా అడుగుతున్నాను. మీరు దేనికి పెట్టారు? ఎంత పెట్టారు చెప్పండి . ఇక వేరే విషయాలు అవసరం లేదు. వ్యవసాయంలో గాని, అటవీ సంపదలో గానీ, ఎక్కడా మీరు ఏదీ సరిగా చేయలేదు. ప్రతి దానిలో ఇచ్చింది కొంచెం, మిగుల్చుకోవడం జరుగుతోంది.

అయ్యా, ఎపిఐడిసి నిర్వహణ విషయమై కూడా ఒకసారి చూడండి. ఎపిఐడిసి ప్రారంభించిన మొత్తం యూనిట్స్ 759 . ఖాయిలా పడినవి 55, ఫైనాన్స్ మినిస్టరు గారూ, మీరు కొంచెం వినాలండీ. ఎందుకంటే అల్టిమేట్‌గా మీరే చేయాలి. అమ్ముకున్నవి 35, బిఐఎఫ్ఆర్ 150 , పెట్టుబడుల ఉపసంహరణ, మూసి వేయబడినవి 349, అమలు కావలసినవి 37, ఇంకా ప్రారంభం కానివి 5 , నడుస్తున్నవి 173. అంటే మొత్తం 759 యూనిట్స్‌లో నడుస్తున్నవి 173 మాత్రమే.

ఇదెలా వుందంటే పంచపాండవులు ఎందరంటే, ఒకడు ఉపమానం చెబుతూ, పంచపాండవులు మంచం కోళ్ల మాదిరిగా ముగ్గురంటూ రెండు వేళ్లు చూపించాడట. ఇప్పుడు ఇది అలా వుంది.

మీరు యూజర్స్ చార్జీలని హాస్పటల్స్ లో పెట్టారు. అవి పెట్టిన తర్వాత మొన్న నల్గొండ హాస్పటల్ లో రోజూ చూపించుకునేందుకు వచ్చే రోగుల సంఖ్య 470 నుంచి 100 కి తగ్గింది. పలమనేరులో రోజూ అది వరకు 400 మంది వచ్చే వారు , ఇప్పుడు 300 లకు తగ్గింది. అలాగే బాన్స్‌వాడ లో రోజూ అది వరకు 600 మంది వస్తే, ఇప్పుడు 300 మంది వస్తున్నారు. నల్గొండలో ఈ మధ్య ఒకామె భర్తను చికిత్స నిమిత్తం తీసుకు వచ్చి అతను చనిపోతే , ఆమె కూడా అనారోగ్యంతో అదే ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ వుండగా యూజర్స్ ఛార్జీలు వసూలు చేయాలని ఆదేశించడం వల్ల , ఆమె చెల్లించ లేకపోవడంతో ఆమెను ఆసుపత్రి నుంచి గెంటివేయడం జరిగిందట. ధర్మాసుపత్రులు ధనాసుపత్రులుగా మారిపోయాయి. ఇదయ్యా మీ యూజర్స్ చార్జీల కథ. మీరు దీన్ని గూర్చి ఆలోచించాలి. మనిషికి ఎప్పుడయితే అవసరం వుంటుందో అప్పుడు వారు చెప్పేది వింటారు. కాబట్టి ఏదయినా మనం పన్నులు వసూలు చేయడానికి అవకాశం వుంటుంది. ఎవరిదో కొంప తగలబడుతూ వుంటే, వారు అగ్ని మాపక దళం వారిని ఆశ్రయిస్తే అప్పుడు యూజర్స్ చార్జీలను వసూలు చేస్తారా? మీరు చేసేదెలా వుందంటే వారు యూజర్స్ చార్జీలు చెల్లించక పోతే రారు, ఈ లోపు మరో పది ఇళ్లు తగలబడిపోతాయి. ఇదీ మన ప్లాన్. ఈ ప్లాన్ మీకు ఎవరు చెబుతున్నారు? ఈ విషయాలను మీరు ఆలోచించారా? అగ్ని మాపక దళం వారు యూజర్స్ చార్జీలను ఎప్పుడు ఉపయోగిస్తారు? బూడిద చేస్తారా? కనుక మీరు ఈ విషయాన్ని ఆలోచించండి.
మ.2.50

ఈ రోజు ప్రత్యూష మరణంపై కేసును హోం మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు సిబిఐకి అప్పగించడానికి అంగీకరించడం చాలా సంతోషం . ఈ ప్రత్యూష తాత భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్‌గా పనిచేశారు, చాలా పెద్ద మనిషి, దీని మీద మాట్లాడదామని అనుకున్నాను, ముందరే జరిగిపోయింది, ఫలితం అయితే బాగానే వచ్చింది. ఈ విషయంలో పాల్గొన్న అందరికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. కుటుంబం బీద వాళ్లు కాబట్టి వాళ్లకి వీలైనంత సహాయం ప్రభుత్వం అందచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

విద్యుచ్ఛక్తి గురించి , దాని గురించి ఏమి చెప్పేది వుంది, విద్యుచ్ఛక్తి గురించి ఏమి చెప్పినా కూడా ఏమి లాభం లేదు. సుబ్బారాయుడుగారు ఎప్పుడు నవ్వుతూవుంటారు, అది గొప్ప విషయం . 1994లో మీకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించినప్పు డు 87 కోట్ల రూపాయల లాభంతో అప్పగించడం జరిగింది.

(అంతరాయం)

బుక్ ఎడ్జెష్టుమెంటు అంటే తెలియదా మీకు? ఆ రోజుల్లో ప్రతి సంవత్సరం 50 వేల విద్యుత్ కనక్షన్లు ఫ్రీగా ఇచ్చాము. ట్రాన్స్‌ఫార్మర్స్ ఫ్రీగా ఇచ్చాము. ఇప్పుడు మేము కొనుకుంటున్నాము .ఒక్కొక ట్రాన్స్‌ఫార్మర్స్ 85 వేల రూపాయలకు కొనుక్కుంటున్నాము, ఇప్పుడు సుబ్బారాయుడు పుణ్యమా అంటూ ఒక్కొక ట్రాన్స్‌ఫార్మర్స్ 71 వేల రూపాయలు చేశారు. ఇప్పుడు ఏది కావాలన్నా కొనుక్కోవడమే, కొత్తగా ఏమి ఫ్రీగా ఇవ్వడం లేదు. ఇప్పుడు నష్టం 2వేల చి ల్లర అని చెప్పారు కాని నాలుగువేల చిల్లర నష్టం ఉన్నది. ఈ డిపార్టుమెంటు వాళ్లు మహారాజులండీ, ఇంద్రభోగాలు అనుభవిస్తున్నారు. నిజంగా ఎంత ఖర్చు అవుతున్నది ఒకసారి ఆఫీసుకు వెళ్లి చూడండి. ఆ వ్యవహారం ప్రభుత్వం పట్టించుకోదు. నల్గొండ జిల్లాలో విద్యుచ్ఛక్తి బోర్డు వారు ఒక మీటింగ్ పెడితే వాళ్ల బ్రేక్‌ఫాస్టు ఖర్చు 13 లక్షల రూపాయాలు అయ్యాయని నేను లెక్కలతో సహా ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదు. కర్నూలులో ఒకచోట హై టెన్షన్ టవర్ నిర్మించారు, తరాలపాటు దృఢంగా నిలవవలసిన ఆ టవర్

కేవలం తీగలు బిగిస్తువుంటేనే కుప్పకూలిపోయిందట, ఇది మన కథ. నిపుణుల అంచనా ప్రకారం 1988-89 ఒక 33కెవి సబ్‌స్టేషన్‌కు అయిన ఖర్చు దాదాపు 60 లక్షల రూపాయలు, ఇప్పుడు కోటి రూపాయలు దాటిందని అంచనా. ఒక్క సంవత్సరంలో ఎట్లా అవుతుందండీ. 1996 - 97 నుంచి 1997 – 98 వరకు 1,083 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే 9, 220 కెవి సబ్ స్టేషన్సు, 8, 132 కెవి సబ్ స్టేషన్సు నిర్మి ంచారు. కాని 1999 – 2000 లో ఒక సంవత్సరం తేడాలోనే 1,099 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒకే ఒక 220 కె.వి.సబ్ స్టేషన్ నిర్మించారు. సుబ్బారాయుడు గారు ఇప్పుడు జవాబు చెప్పవలసిన పనిలేదు, మీరు నోట్ చేసుకోండి, కఠిన చర్యలు తీసుకోండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, మామూలుగా వారు దేని ఆధారంగా చెబుతున్నారనేది ముందు కావాలి, ఎందుకంటే హౌస్‌లో మాట్లాడేటప్పుడు వారు జనరల్‌గా రొటీన్‌గా చేప్పేటపుడు అది నిజం అనుకోవచ్చు, రియల్‌గా వారు ఏ బేస్ పెట్టుకొని మాట్లాడుతున్నారో నాకు చెబితే తప్పనిసరిగా ఖచ్చితమైన సమాధానం మేము ఇస్తాము. నల్గొండ జిల్లాలో మా డిపార్టుమెంటు వాళ్లు మీటింగ్ ఏర్పాటు చేసి బ్రేక్‌ఫాస్టుకు 13 లక్షలరూపాయలు ఖర్చు పెట్టారని చెబుతున్నారు. నల్గొండ జిల్లాలో ఒక మీటింగ్ పెట్టి బ్రేక్‌ఫాస్టుకు 13 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు అంటున్నారు. మా డిపార్టుమెంటు వాళ్లు ఎంతమంది ఉంటారు, ఏ రేంజి ఉంటుంది? మీరు ఎల్డర్సు, రియల్‌గా ఆనర్ చేస్తాము, గౌరవిస్తాం అది వేరే విధంగా వుంటుంది. ఈ హౌస్‌లో చెప్పేటప్పుడు ఈ విధంగా రొటీన్‌గా చెప్పివేస్తే తెలియనటువంటి వాళ్లు నిజం అనుకొని ప్రజానీకానికి అనుమానం రావచ్చు, అది కరక్టు కాదు.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: అధ్యక్షా, సుబ్బారాయుడుగారిని జవాబు చెప్పమని చెప్పలేదు. ఎందుకంటే ఆఫ్ హ్యాండ్‌గా వారు జవాబు ఇవ్వలేరని తెలుసు. వారిని నోట్ చేసుకోమనండి, దానికి కావలసిన సమాచారం అంతా ఇస్తాను. నేను పోయినసారి గవర్నరుగారి అడ్రస్‌లో నేను ఈ విషయం చెప్పాను 13 లక్షల రూపాయలు వుందని పేపరు పంపించాను. వారు మర్చి పోయారు. దానిని పట్టించుకోరు, ఆధారం అంటే ఏమి చెబుతాము.

రేషన్‌కార్డులకు మంగళం, విద్యుత్ సబ్సిడీలకు మంగళం, అంతా మంగళం ఇక చెప్పేది ఏమి వుంది అండీ? మన హక్కులకు భంగం వచ్చింది. అది ఏమిటయ్యా అంటే ఆస్ట్రేలియా టెక్‌నిక్ అట, ఆస్ట్రేలియా టెక్‌నిక్ అని ఆస్ట్రేలియన్స్‌ను తీసుకొచ్చి వాళ్లకు నెలకు జీతాలు ఇచ్చి వాళ్లు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ట్రాన్సుపోర్టు, భార్యాపిల్లలు వచ్చినా సర్వసౌకర్యాలు కల్పించారు.

మా నల్గొండ జిల్లాలో అద్దంకి నుంచి నార్కెటుపల్లి వరకు 200 కిలో మీటర్లు వుంది కేవలం 225 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. కిలో మీటరు రోడ్డుకు కోటి 25 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ఏమిటి అయ్యా లెక్క అంటే, ఇంతవరకు మాకు అర్థం కాలేదు. ఉన్న రోడ్డు తీసివేసి కొత్తగా రోడ్డు వేశారు. మెటల్ రోడ్డా అంటే అది లేదు. మెటల్ రోడ్డు వేస్తే కనీసం 5,6 సంవత్సరాలు ఉండేది కాని ఇది ఆరు మాసాలు లోపలనే గుంతలు పడింది. నేను ఇక్కడ చెబితే మన ముఖ్యమంత్రిగారు సహృదయంతో తీసుకోరు. నల్గొండకు వచ్చిన తరువాత ఆ రోడ్డు చూస్తే స్వర్గంలోకి తేలిపోయినట్లు అనిపిస్తుంది. ఇవాళ ముఖ్యమంత్రిగారు వెళ్లారు ఆ రోడ్డు చూస్తారు. ప్రతిపక్షం వాళ్లు చెబితే మా మాటలు వినకూడదా, ఆయన మొన్నటివరకు మాతోనే ఉన్నారు. మూడు సార్లు మంత్రి పదవి నిర్వహించి వారు, మీరు కలసి ఒకరి చేయి ఒకరు పట్టుకొని లాక్కుపోయేది. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దగ్గర మూడు సార్లు మీ ముఖ్యమంత్రిగారు ఉన్నారు .

మ.3.00

అప్పుడు వారికి కాంగ్రెస్ పార్టీ తల్లి గారిల్లు. అయితే ఇప్పుడు అత్తగారింటికి వచ్చారనుకోండి. దానికి మాకేం అభ్యంతరం లేదు.దాన్ని ఇల్లరికం అంటారో లేదో నాకు తెలియదు. అసలు ఇక్కడే కదా ఆయన రాజకీయంగా ఎదిగింది, ఎమ్మెల్యే అయింది, మంత్రి అయ్యింది. మరి తల్లిని మరిచిపోతే ఎలా? ఇది న్యాయమా చెప్పండి. "మీ పాపం..... మీ పాపం......" అంటారేమిటండీ?...... కాబట్టి ఆర్థిక మంత్రి గారూ ఇప్పటికయినా ఈ ఆస్ట్రేలియన్ టెక్నాలజీ పేరుతో ఎంత దుర్వినియోగం జరిగిందో తెలుసుకోండి. ఏ డిపార్ట్‌మెంటు నుండి ప్రతిపాదనలు వచ్చినా దానికి అడ్డం వేయడమే కదా మరి ఆర్థిక మంత్రి గారి పని. ఇంతకుముందు సుబ్రమణ్యం గారు ఆర్థిక మంత్రి గానూ, చేనేత మంత్రి గానూ ఉన్నప్పుడు చేనేత మంత్రిగా ఒక ప్రతిపాదనను రెకమెండ్ చేశారు. కాని ఆర్థిక మంత్రిగా ఆ ప్రతిపాదన మంచిది కాదనిపించింది. అందువల్ల ఆయన దానిని రిజక్ట్ చేశారట. కాబట్టి అప్పులపాలు కాకుండా ఆర్థిక మంత్రిగా మీరు చూడవలసివుంది. ఆ తరువాత మీకే చెడ్డపేరు వస్తుంది కదండీ? మా నాయకులు రాజశేఖరరెడ్డి గారు పనికి ఆహారం పథకం క్రింద సర్పంచులకు పనుల మంజూరు అధికారం ఇచ్చారు చాలా బాగుందని అన్నారు. కాని మీరు మళ్లీ ఏమి ఆలోచించారో ఏమో జిల్లా మంత్రి గారికి శాంక్షన్ చేసే అధికారం ఇచ్చారని విమర్శించారు. కాని చంద్రశేఖర రావుగారు దానిని సమర్థించడం చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎందుకంటే ఉప్పు-నిప్పు లాగా ఉండేవారు ఇప్పుడు ఒకరిని ఒకరు అభినందించుకోవడం స్టార్ట్ అయ్యింది. బడ్జెట్అంతా అప్పులతో కూడుకున్నదని కాంగ్రెస్, వామపక్షాలు చేస్తున్న విమర్శలు రాజకీయలబ్ధి పొందడం కోసం చేసే యావ తప్ప అందులో వాస్తవాలు లేవని ఆర్థికమంత్రి గారు ధ్వజమెత్తారట. ఈ బడ్జెట్‌ను ప్రజల మధ్య బహిరంగ చర్చకు పెట్టినప్పటికీ ఒక్క టి.ఆర్.ఎస్. తప్ప మిగతా ప్రతిపక్షాలు సూచనలు, సలహాలు ఇవ్వలేదని, కనీసం స్పందించలేదని వారు అన్నారట. చాల సంతోషం. మిమ్మల్ని వారు ప్రశంసించడం, వారు మిమ్మల్ని ప్రశంసించడం చూస్తే చాల సంతోషంగా ఉంది.

మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గెలిచినవాడే ఎమ్మెల్యే. ఓడినవాడు సగం ఎమ్మెల్యే మాత్రమే. కాని మీ హయాములో ఓడినవాడు గెలిచిన వానికంటే పెద్ద ఎమ్మెల్యే. ఎందుకంటే ఆయన చెప్పిన పనులే జరుగుతున్నాయి. మా దగ్గర ఓడిపోయిన ఎమ్మెల్యే గారు లిస్టు ఇస్తే దాని మీద మినిస్టర్ గారు డైరెక్ట్‌గా ఫలానా పనులు మంజూరు చేయమని చెప్పడం ఎంతవరకు సమంజసం. ఆర్థిక మంత్రి గారూ కావాలంటే మీకు పంపిస్తాను మీరే చూడండి. పాపం ఇందులో మంత్రి గారి తప్పులేదనుకోండి. మా జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యే లు, ఒక ఎమ్.పి. గారి వలన అలా జరుగుతున్నాయి. ఇది అన్ని చోట్లా ఇలా జరుగుతుందని నేనను. మా దగ్గర అలా జరుగుతున్నది. కాని ఇది మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఇకపోతే క్రూషియల్ బ్యాలన్సింగ్ గురించి చెప్పవలసివస్తే.....దీనికి రెండు జీవోలు వచ్చాయి. మొదటిది జి.ఒ. నెం.33 దానిలో the District Collectors are authorised to draw the amount and incur expenditured sanctioned under the head mentioned. The Chairperson of the DDRC and the District Collector will jointly undertake the above exercise at the district level and bridge the gap whenever required with the funds available to the district under decentralised planning.అనేది 31వ తేది మే నెలలో ఇచ్చారు. మళ్లీ 15 రోజులకు అంటే 15వ తేది జూన్‌లో ఇంకొక జిఒ. ఇచ్చారు. In partial modification of para (2) of the section stated above, the Government hereby direct that the Chairperson of the DDRC will decide the priorities and sanction the works wherever required for incurring expenditure with the funds released to the district under decentralised plannning. అంటే దీనిలో డిస్ట్రిక్ట్ కలెక్టర్‌కున్న పవర్స్‌ను తీసేశారు.డిస్ట్రిక్ట్ కలెక్టర్‌కు పవర్స్ ఉంటే ఎక్కడ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ వాళ్ల పనులు చేస్తారోనని కలెక్టర్‌కున్న అధికారాన్ని తొలగించి వేశారు. ఇది ఎంతవరకు సమంజసం? పక్షపాత ధోరణిలో వన్‌సైడెడ్‌గా పోతూ పైకి మేము చాలా బాగా పనిచేస్తున్నామని చెప్పుకోవడం అంటే ఇది ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. ఇటువంటివి రాకుండా చూడండి. డి.డి.ఆర్.సి.లో ఎమ్మెల్యేలు, ఎమ్.పి.లు సభ్యులుగా ఉంటారు. కాని మా దగ్గర ఇద్దరు ఇద్దరు ఎమ్మెల్యే లు, ఒక ఎమ్.పి. గారు చెప్పిన పనులన్నీ శాంక్షన్ చేశారు తప్ప మిగతా వారు చెప్పనవి శాంక్షన్ చేయలేదు.

ఇక పోలీసుల వ్యవహారం చాలా హడల్‌గా ఉంది. "పోలీసు లాఠీ దెబ్బకు ఊడిన డ్రైవర్ పళ్లు" "కాకీ వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న వ్యాపారి" ఇక కొత్తూరు, మైసిగండిలలో జరిగిన సంఘటనలు యావన్మంది ప్రజలందరికీ తెలిసిందే.

" శుభకార్యంలో దౌర్జన్యం" ......... ఒకచోట పెళ్లి జరుగుతుంటే అక్కడికి వెళ్లి దౌర్జన్యం చేశారట. ఈవిధంగా రకరకాలుగా ఉన్నాయి పోలీసుల దౌర్జన్యాలు. "సరియైన కంట్రోల్ లేకపోవడం వల్ల ఇలా జరుగుతున్నాయి" అని ఐ.పి.ఎస్.ల అభిప్రాయమట. ఏమి చక్కగా ఉందండీ మీ పోలీసుల ప్రవర్తన. పోనీ విజయరామా రావు గారికైనా ఇవ్వండి హోమ్ మినిస్టర్‌గా ఆయనైనా చక్కబరుస్తారేమో ఈ పోలీసులను.....

"బోరుబావిలో బాలుడు"........ 40 ఫీట్ల బోరు తవ్వి తరువాత అందులో నీరు పడకపోతే మళ్లీ దానిని మూసివేసేయరాండీ?.... అదేవిధంగా ఓపెన్‌గానే ఉంచుతారా.... అలా ఓపెన్‌గానే ఉంచితే దానివల్ల ఏదైనా జరిగితే ఎవరిదండీ బాధ్యత? అక్కడున్న వారు ఏం చేస్తున్నారండీ?.... ఆ జిల్లాకు చెందిన మంత్రి చంద్రశేఖర్ గారు ఏం చెబుతారండీ దీనికి?......
మ. 3.10

శ్రీ పి. చంద్రశేఖర్ః మా జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి. అందరమూ అక్కడ నాలుగైదు రోజులుండి, పెద్ద ప్రొక్లెయినర్లను తెప్పించి, నలభై యాభై అడుగుల వరకు గుంతను తీసి ఆ అబ్బాయిని సేవ్ చేయడానికి ప్రయత్నం చేశాం . **we tried to save that boy. efforts** పెట్టాం, కాని అతను బ్రతకలేదు. ప్రైవేటు ల్యాండులో రైతు బోర్లు వేసుకుంటుంటే, ప్రతి చోటా వెళ్లి మనం చూడలేము కదా. ఆ రైతును త్రవ్విన బోరును సరిగా పూడ్చలేదు. **we tried to save the life of that boy.**

శ్రీ యు. పురుషోత్తము రెడ్డిః డిగ్ చేసి ఓపెన్‌గా పెట్టిన వాళ్ల మీద యాక్షన్ తీసుకోండి, ఇక్కడ కూడా మ్యాన్‌హోల్స్‌లో పడి చస్తున్నారు, దాని గురించి కూడా చర్యలు తీసుకోండి. సెక్టోరల్ రీఫార్మ్స్ తెచ్చామన్నారు. మంచినీటి వసతి గురించి అయిదు జిల్లాలకు డబ్బులు ఇవ్వడం జరిగింది. అందులో మా జిల్లా ఒకటి. మాకు రూ. 40కోట్లు ఇవ్వడం జరిగింది. అయ్యా, దుబారా అంటే ఏమిటి? ఎలా జరుగుతుందో మీరు తెలుసుకోవాలి. వాటర్‌షెడ్స్ గాని, మిగతా వాటి విషయాలు గాని మీరు చూస్తే గదా తెలిసేది? మీకు కూడా ఏమీ రావడం లేదు కానండీ, అబ్బ ఆఫీసర్లకు మాత్రం పండగే. సెక్టోరల్ రీఫార్మ్స్‌లో రూ. 40కోట్లు మంచినీటి గురించి ఇస్తే అందులో రూ. 26కోట్లు పనులను చేపట్టుట కొరకు, రూ. 14కోట్లు ప్రజలకు అవగాహనా సదసుస్సులు ఏర్పాటు చేయడం కోసమన్నారు. ఏమి అవగాహనా సదస్సులు, ఈ రూ. 14కోట్లు తినడానికే . మంచినీరు బాగా తాగాలి, రోజుకి ఆరు గ్యాలన్ల నీరు తాగితేనే ఆరోగ్యం బాటుంటుంది, రోజూ స్నానం చేయాలని చెప్పడం, ఇదేనా అవగాహన కల్పించడం?

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డిః ఆవిధంగా ఖర్చు చేయవలసిన అవసరం లేదు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించింది. మన పంచాయితీ రాజ్ మినిస్టర్‌గారు మాట్లాడి రివైజ్డ్ ఆర్డర్స్ ఇచ్చారు. ఆ రివైజ్డ్ గైడ్‌లైన్స్ ప్రకారం పనులు జరుగుతున్నాయి, మా జిల్లాలో కూడా ఆ ప్రోగ్రాం నడుస్తోంది.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, బేసిక్‌గా ఒక మెంబర్ మాట్లాడుతున్నపుడు, మంత్రులెవరైనా ఇంటర్‌ఫియర్ కావాలనుకుంటే, ఇంటరప్ట్ చేయాలనుకుంటే సదరు మెంబర్‌యొక్క పర్మిషన్ తీసుకొని మాట్లాడాలి. ఈరూల్ అవుతారా లేదా? తెలుసుకొని మాట్లాడండి. అధ్యక్షా, నేను ఒక గమనిస్తున్నాను, మెంబర్స్ మాట్లాడుతున్నపుడు, మంత్రులు లేచి మాట్లాడాలనుకున్నపుడు మెంబర్ మైకు క ట్ అవుతోంది, మినిస్టర్స్ కు మైకు వస్తోంది . ఇదెక్కడి న్యాయం? ఇదేమి సాంప్రదాయం? పార్లమెంటులో గాని, ఏ అసెంబ్లీలోగాని ఈవిధంగా జరుగుతోందా? ఈవిధంగా జరుగకూడదు.

శ్రీ పి. చంద్రశేఖర్ః మాకు సొంత ఇంట్రెస్ట్ ఏమీ లేదు ఇంటర్‌ఫియర్ కావడానికి. వాళ్లు అడుగుతున్నారు, మేము క్లారిఫికేషన్స్ ఇస్తున్నాం .

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మంత్రులు మాట్లాడాలనుకున్నపుడు మెంబర్ ఈల్డ్ అవుతున్నాడా? లేదా తెలుసుకుని మాట్లాడండి.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డిః అధ్యక్షా, వారు కూడా సీనియర్ శాసనసభ్యులు, నాకు తెలుసు . వారు మాట్లాడిన తర్వాత మీ పర్మిషన్ తీసుకుని, మీరు మైకు ఇస్తేనే నేను మాట్లాడాను. ఇది కూడా మాట్లాడకూడదని అపోజిషన్ లీడర్ మాట్లాడడం సబబు కాదు. పురుషోత్తం రెడ్డి గారు మాట్లాడింది ఈ సభను, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వుంది కాబట్టి నేను దానికి నేను క్లారిఫికేషన్ ఇచ్చాను, అది కూడా మీ పర్మిషన్ తీసుకునే మాట్లాడాను .

శ్రీ యు. పురుషోత్తం రెడ్డిః అధ్యక్షా, హైదరాబాదులో జూబ్లీ హిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఒకటి వుంది. శంకరయ్యాజి అనే పెద్ద మనిషి, కాసు బ్రహ్మానంద రెడ్డి గార్లు కలిసి దీన్ని పెట్టడం జరిగింది. అక్కడ ఇప్పుడు వెయ్యి గజాల స్థలం వుంటే కోట్ల రూపాయలు చేస్తోంది. ఆ సొసైటీ తన ఇష్టం వచ్చినట్లు నడుస్తోంది. రూ. 500 కోట్ల విలువైన భూములు అక్రమార్కుల పాలు – ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు అని పత్రికలలో కూడా వచ్చింది. ఈ సొసైటీ మీద ఎవరి అదుపూ లేదు. ఇక్కడ మన కోఆపరేటివ్ శాఖా మంత్రికి మంచి పేరుంది. ఇప్పటికైనా గట్టిగా పట్టించుకుని దానిపైన ఒక హౌస్ కమిటి వేయండి. అక్కడ వున్న వాళ్లను కొందరిని నేను చూశాను, ఎందుకంటే నేను అక్కడే వుంటాను కాబట్టి. కోఆపరేటివ్ సొసైటీ పెట్టినప్పటి నుంచీ దాని చరిత్ర నాకు తెలుసు . నాలుగైదు సంవత్సరాల క్రితం స్కూటర్ మీద తిరిగే శక్తి కూడా లేని వాడు ఈరోజు రెండు మెర్సిడెస్ బెంజ్ కార్లు మెయిన్‌టెయిన్ చేసున్నాడు, నాలుగు బిల్డింగులు కట్టాడు. ఇదంతా ఎలా వచ్చింది? వంద కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాడు ఒక్కొక్కడు. మీకు అధికారం వుంది, మీరు సూపర్‌సీడ్ చేయండి, దీని మీద కచ్చితంగా ఒక హౌస్ కమిటి వేయండి. ఇందులో వున్న పెద్దపెద్ద వాళ్లంతా బయటకు వస్తారు. ఫైనాన్స్ మినిష్టర్‌గారు దీని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రతి సారి చెబుతుంటారు, మేము ఎవ్వరినీ స్పేర్ చేయమని. ఎంత గొప్ప వాడైనా వాని అంతు చూస్తామని అంటారు. దీని అంతు చూడండి. ఇది అంతు లేకుండా వుంది కాబట్టి అందులో మీరు కూడా పడకుండా సొసైటీ సభ్యులను కాపాడవలసిన అవసరం వున్నది. పాత లే అవుట్లను మార్చి కొత్త వాటిని సృష్టించారు. కోఆపరేటివ్ మినిష్టర్ గారూ, నా దగ్గర వున్న సమాచారం పంపిస్తాను, దాన్ని చదివి చర్యలు తీసుకోండి.

ఇక తెలంగాణా విషయానికి వస్తే, ఆంధ్ర స్టేట్‌కు 1956లో రూ. 33 కోట్లు ఇచ్చారు. తెలంగాణాలో నుంచి రూ. 175కోట్లు సర్‌ప్లస్ మనం ఇచ్చాం, అంటే అయిదు రెట్ల డబ్బు సర్‌ప్లస్ ఆంధ్రాకు ఇచ్చాం . అప్పుడు ఎస్.ఆర్.సి . వాళ్లు ఏమన్నారంటే when compared to Andhra State, the per capita income of Telangana was quite high. అటువంటిది ఈనాడు రివర్స్ అయింది. ఎందుకు ఆవిధంగా వచ్చింది? ఆలోచించవలసిన పని లేదా? ఏమన్నా అంటే తెలంగాణా పక్షపాతులమన్నట్లు, మీమీద మాకు కోపం వున్నట్లా? బ్రహ్మానందరెడ్డిగారు వున్నపుడు ఈ విషయ వస్తే, వారు దాన్ని సీరియస్‌గా తీసుకుని దానికి సంబంధించి తెలంగాణా రీజినల్ కమిటీ ఒకదాన్ని ఏర్పాటు చేసి తెలంగాణా డబ్బు ఎంతైతే ఆంధ్రాలో ఖర్చు అయిందో అదంతా రీజినల్ కమిటీకి ఇచ్చి, ఆ రీజినల్ కమిటీయే స్కీములు శాంక్షన్ చేసే విధంగా ఇచ్చారు. మీరెందుకు చేయరు ఆవిధంగా? రోజూ ఎందుకు రానిస్తారు ఈ విషయాన్ని? రోజూ ఎందుకు రాజుకోవాలి? మనలో మనకు స్పర్థలు రావాలా? ఆలోచించవలసిన అవసరం లేదా? దీన్ని పరిష్కారం చేయడానికి సహృదయంతో కేబినెట్ కమిటీ కూర్చోండి. అప్పటి మాదిరిగా వన్స్ ఫర్ ఆల్ తెలంగాణాకు ఇంత రావాలి, ఈ ప్రాజెక్టులు మీకు రావాలి, మీకు నష్టం జరుగుతోందని, చర్యలు తీసుకుని పరిస్థితిని సరిచేయండి.

తెలంగాణా ఆస్తులు ఏవి వుండేవంటే, నేను అప్పుడు కర్నూలు లో కూడా చూశాను. ఉప ప్రధానిగా వున్న సంజీవ రెడ్డి గార్కి అక్కడ రెండు బెడ్‌రూముల హౌస్ ఒకటి వుండేదక్కడ. ప్రభాకర్‌గారూ, మీరు కూడా కర్నూలు వారే కదా, మీదగ్గర ఏమేమి వున్నాయో మీకు కూడా తెలుసు . తెలంగాణాలో ప్రాగటూల్స్, ఆల్విన్, అజంజాహీ మిల్స్, సర్‌సిల్క్, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, సింగరేణి కోల్ మైన్స్, మింట్, సిర్పూర్ కాగజ్ నగర్ పేపర్ మిల్స్, ఆర్‌టిసి, నిజాం స్టేట్ రైల్వేస్, డెక్కన్ ఎయిర్‌వేస్, హైదరాబాద్ హౌస్ యట్ ఢిల్లీ, నిజాం గెస్ట్‌హౌస్ యట్ కలకత్తా, ఇప్పటికి కూడా వుందక్కడ, properties in London, Aurangabad, Mecca, hospitals, good roads, railway tracks, air ports, guest houses, residential buildings for government, Chief minister, ministers and official of irrigation projects. ఈ రకంగా ఆస్తులు కలిగి వున్నటువంటి తెలంగాణాను ఇప్పుడు ఏ పరిస్థితి వుందో చూడకపోతే ఎలా? మాకు మీమీద ఏమైనా కోపమా? అదేమీ లేదే. అందరం కలిసి వుండాలంటే మిగతా వాళ్లను కూడా మీతోబాటు తీసుకెళ్లండి. ఎలాంటి అభిప్రాయ భేదాలు లేకుండా చూడండి. పుండు మీద కారం చల్లినట్లు ఇప్పుడు తెలుగు సినిమాలు చూస్తుంటే నాకు ఒళ్లు మండిపోతుంది.

మ. 3.20

తెలంగాణా భాష హాస్యం కోసం ఉంటుంది. '' నమస్తే అన్నా – గట్ల చెప్పు – ఏంది బే నకరాల్ చేస్తున్నావ్, ఆ పోరిని పట్టుకురా, జల్సా చేసుకుందాం'' ఇదేనా? తెలంగాణా వారం ఇదే మాట్లాడతామా? '' సి.ఎం నెంబర్ వన్ ద్రోహి, సెంట్రల్ హోం మినిస్టర్ ద్రోహి – హీరో కృష్ణ లేదా నాగార్జున ఎస్.ఐగా ఉంటారు. సి.ఎంనో, హోం మినిస్టర్‌నో అరెస్టు చేస్తారు'' ఇది చూపేది. ఒకడు మాట్లాడతాడు '' నా పేరు యాదగిరి, నేను ఉండేది భువనగిరి, చేసేది దందాగిరీ'' ఇదా భాష? 'ఆనందం' అని ఒక పిక్చర్ ఉంది. నేను సినిమాలు చూడను, అడ్వర్టయిజ్‌మెంట్‌లో చూశాను. '' ఏమిరా బలిసిందా'' హీరోయిన్ హీరోతో అంటుంది. ఇంకా వాళ్లకి పెళ్లి కాలేదు. వాడంటాడు '' ఏమిటే మగాడిని పట్టుకుని ఇంత మాట అంటావా'' దానికి హీరోయిన్ అంటుంది, '' నువ్వు మగాడివా? మగాడినని కలలు కంటున్నావా'' మగాడు కాని సంగతి అప్పుడే తెలిసిపోయినట్లు. ఇటువంటివి చూసి మనం సంతోషిస్తున్నాము. గవర్నమెంటు మీద బాధ్యత ఉంది. ఇటువంటివి బ్యాన్ చెయ్యాలి. ముఖ్యమంత్రినో, హోం మినిస్టర్‌నో పట్టుకుని ఇష్టం వచ్చినట్లు అంటే ఏమనాలి? మనం ప్రజా ప్రతినిధులం. జూద గృహాలలోకి, వ్యభిచార గృహాలలోకి పోయినట్లు, ఏమిస్తావు అంటూ అడగడం ఇటువంటివి చూపితే మనకు గౌరవం ఉంటుందా? ఆలోచించండి.

అధ్యక్షా, మరొకటి. ప్రొటోకోల్ పాటించడం లేదు. మంత్రులు వచ్చినా, స్థానిక ఎం.ఎల్.ఎలను, ఎం.పిలను తప్పకుండా పిలవాలి. ఏ పార్టీ వారయినా సరే పిలవాలి. తప్పకుండా దీనిని పాటించాలి. మీరు రూలింగ్ ఇవ్వండి. మొన్న చాలా పెద్దమనిషి, బాలయోగి గారు పోయారు. ఎవరూ అనుకోలేదు. అంత మంది పార్లమెంట్ సభ్యులను ఒక తాటి మీద నడిపే వారు. వారి సమస్యలు తెలుసుకుంటారు. ఎంతో ఎత్తుకు ఎదిగిపోయారు. కారణం, పార్లమెంట్ సభ్యులను ప్రతి విషయంలో కాపాడారు. వారి హక్కులను కాపాడారు. వారి కోరికలను తీర్చారు. అంతకు ముందు తీసివేసిన ఎం.పి ఫండ్‌ను పునరుద్ధరించారు. రు. 2 కోట్లు చేశారు. మరొక కోటి చేస్తామన్నారు. మరి మన సంగతేమిటి? ఉన్న దానిని తీసివేయడమేనా? శాసన సభ్యులకు ఆ 50 లక్షల రూపాయలు కూడా వారి వారి నియోజక వర్గాలలో అవసరమైన చోట ఖర్చు చేసే అర్హత లేదా? ముఖ్యమంత్రిగారు ఎక్కడ పడితే అక్కడ దాన ధర్మాలు చెయ్యవచ్చు. రు. 20 వేలయినా ఒక ఎం.ఎల్.ఎ అవసరమయితే ఖర్చు చేసుకోడానికి లేకపోతే ఎట్లా? ఒక బోర్ వేయించుకోవాలన్నా లేకపోతే ఎందుకు? ఈ విషయంలో సభ్యులంతా తయారు కావాలి. అది మన హక్కులకు సంబంధించిన వ్యవహారం. మనమంతా ముందుకు రావాలి. ఈ విషయంలో పార్టీలు కాదు. కాకపోతే ఒకటి చెయ్యండి. మన బాలయోగిగారి మృతి పట్ల చాలా ఘనంగా నివాళులర్పించాము. అసలైన నివాళి , బాలయోగి నియోజక వర్గ అభివృద్ధి నిధులు అని పేరు పెట్టండి. ఆయన పేరుతో పెడదాము. ఆ రకంగా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అయ్యా, ఒకటి ఆలోచించండి. కొందరు ఎం.ఎల్.ఎల గురించి చెబుతాను. ఈ మధ్యన నేను ఒకసారి ఉస్మానియా హాస్పటల్‌కు వెళ్లాను. సత్యనారాయణ అని

మాజీ ఎం.ఎల్.ఎ. 1962లో సభ్యుడిగా ఉన్నారు. కాలు విరిగి జనరల్ వార్డ్‌లో బయట పడుకున్నారు. నేను వెళ్లగానే పురుషోత్తమ రెడ్డీ అని పిలిచారు. గడ్డం పెరిగి ఉండడం వల్ల ముందు నేను గుర్తు పట్టలేకపోయాను. ఎవరు అని అడిగితే సత్యనారాయణ, ఎం.ఎల్.ఏగా ఉండేవాడిని అన్నారు. ఇక్కడ పడుకున్నావేమంటే, ఎవరూ చూసే వారు లేరు, చేసే వారు లేరు అన్నారు. అదీ పరిస్థితి. అంతా ఉన్నవారే ఉండరు కదా? అటువంటి వారి పరిస్థితి ఏమిటి? నిన్నటి వరకూ సభ్యులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వారు. ఇప్పుడు లేదు. ఉన్నది తీసేస్తే ఏమనాలి? ఐ.ఎ.ఎస్‌లకు, ఐ.పి.ఎస్‌లకు మిగతా వారికి ఇస్తారే. ఇష్టమయిన వారికి ఇస్తారే. గుర్తు చేసుకోండి. ఇటు కూడా ఇవ్వండి. మంచి పేరు తెచ్చుకోండి. మరొక విషయం. కాంగ్రెస్ పని అయిపోయింది, రీజనల్ పార్టీలే ఇక అన్నీ అంటున్నారు. ఎల్లకాలం అదే జరగదు కదా? మొన్న ఎలక్షన్స్‌లో పంజాబ్, ఉత్తరాంచల్, మణిపురిలలో ఏమయింది? ఎటువంటి జవాబిచ్చారు జనం? ఇదంతా అర్థం చేసుకోవాలి కదా? దానికి మాట మాటకీ చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదు. వారి పని అయిపోయింది అని ఎక్కడ చూసినా మమ్మల్ని అనడమే.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

వారొకటే గుర్తు పెట్టుకోవాలి. ఒక రాజు వద్ద ఏనుగు, పిల్లి ఉన్నాయి. ఏనుగును కొట్టంలో పెడతారు. అక్కడకు పిల్లి వెళ్లి అంది. '' నీ ఆకారం ఏమిటి, నువ్వేమిటి, కొట్టంలో ఉన్నావు, నేనయితే ఇటువంటి చోట ఒక్క క్షణం కూడా ఉండడానికి సహించను. నీ ఆకారం అట్లాగే ఉంది. తినేదంతా మోసుకు పోతావు. తెచ్చిందంతా నువ్వే తింటావు. నీ వల్ల ఎవరికి సుఖం? నేను రాజుగారి మంచం మీద పడుకుంటాను. ఆయన సింహాసనం మీద కూర్చుంటే ఆయన తొడ మీద కూర్చుంటాను. ఆయన తిన్న తరువాత, అదే బిర్యానీ తింటాను. రాజుగారు దువ్వుతారు. నా దర్జా ఏమిటి, నీదేమిటి? '' అంటే ఆ ఏనుగు అంది '' నిజమే నువ్వు చెప్పింది వాస్తవమే. రాజుగారి ఎంగిలి తినేది నువ్వే. ఒప్పుకుంటాను. సందేహం లేదు. అయితే ఒకటి గుర్తు పెట్టుకో. శుభకార్యాలు వచ్చినప్పుడు, పెళ్లిళ్లు జరిగినా, రాజుగారి పట్టాభిషేకం జరిగినా, దసరా ఉత్సవాలు జరిగినా అంబారీ కట్టి, చుట్టూ పూలు కట్టి, నా మీద రాజు గారు ఎక్కి కూర్చుంటారు, నేను పోతుంటే ఏమి ఏనుగు భాగ్యం అని సంతోషపడుతూ, అందరూ నాకు మొక్కుతారు. అప్పుడు నీ సంగతేమిటి? శుభకార్యాలకు పిల్లిని రానివ్వరు. పిల్లి ఎక్కడుందని చెప్పి, తీసుకు పోయి గంప క్రింద వెయ్యండి అంటారు. ఆ రకంగా రీజనల్ పార్టీస్ గంప కిందకే. మిడిసిపడరాదు. నేషనల్ పార్టీ నేషనల్ పార్టీనే.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

మ 3.30

ఇంకో విషయం ఏమంటే దాదాపుగా కొత్తగా వచ్చిన వారు కొద్దిమంది ఉన్నారేమో గానీ మిగతా వారు సమితి అధ్యక్షులుగానో లేక ఇంకో రకంగానో మా పార్టీలో ఉండి వెళ్లిన వారే. అయితే ఇటు నుంచి అటు పోయాక మాటిమాటికీ కాంగ్రెస్, కాంగ్రెస్ అంటున్నారు. అయితే ఒకసారి మద్రాసులో కౌన్సిల్‌లో రాజగోపాలాచారి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. సిఆర్ రెడ్డి గారు కౌన్సిల్ మెంబర్. అపోజిషన్‌లో ఉండేవారు. వారు మంచి స్నేహితులుగా ఉండే వారు. మంచిగా ఉన్న రోజులలో ఇద్దరూ ఒక సట్టెక్టు చేస్తే బాగుంటుంది అనుకున్నారు. రాజగోపాలా చారి గారు బిల్ ప్రవేశ పెట్టారు. రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉన్నారు కదా లేచి అభ్యంతరం చెబుతున్నారు. అప్పుడు రాజగోపాలా చారి గారు లేచి ఫలానా రోజులలో మనం అనుకున్నాము కదా ఇది పెడితే బాగుంటుంది అని. ఆ తరువాత మీరు జాబు కూడా రాశారు. దాని ప్రతిపాదన గురించి. ఈ రోజు ఇలా మాట్లాడుతున్నారేమిటీ అన్నారు. సి ఆర్ రెడ్డి గారు వెంటనే రియాక్ట్ అయ్యి ఏమన్నారంటే – ముఖ్యమంత్రి గారూ when lovers spot they exchange their letters. But they do not exhibit. అనేసరికి వెంటనే ఆ లెటరు చూపించారు. అలాగే నాయనా మనం

ఒకనాడు లవర్స్. కాస్త విడిపోగానే కాదు. నాలుగు రోజులలో చాలామంది మళ్లీ దీనిలోకే రావలసి ఉంటుంది అని చెబుతున్నాను. మీరు ఏమీ శతృత్వం పెంచుకోవలసిన పని లేదు.

## (2) ఆర్థిక శాఖామంత్రిచే ప్రత్యుత్తరం

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, చివరకు మాట్లాడిన పురుషోత్తము రెడ్డి గారు బడ్జెటు మీద బాగా ఎక్సర్‌సైజ్ చేసి చాలా విపులంగా ఆయన సీనియారిటీకి తగినట్లుగా సలహాలు ఇస్తారు అనుకున్నాను. నేను లేకపోయినప్పటికీ రెండు, మూడు సార్లు ఫైనాన్స్ మినిస్టర్ గారు రావాలి, రావాలి అంటే తింటూ, తింటూ వదిలేసి వచ్చాను. ఆయన ఏమి చెబుతారో అని ఎదురు చూస్తే కామెడీ సినిమాకు వెళ్లి చూసినట్లుగా ఉంది.

శ్రీ యు. పురుషోత్తము రెడ్డి:- మీరు ఎప్పుడూ ట్రాజడీగా ఉంటారు కదా అందుకని మీకు అలా అనిపించింది.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ కూడా సీరియస్‌గా ఉంటాము. ప్రజలలో సమస్యలు ఎప్పుడూ కూడా అర్థం చేసుకుని అవి పరిష్కారం చేయాలనే ఆలోచనతో ఉంటాము తప్ప రాజకీయ జీవితం చాలా చక్కగా సునాయాసంగా ఆడుతూ, పాడుతూ గడిపే అలవాటు ఈ టిడిపి కి లేదు.

ఈ ప్రవేశ పెట్టిన బడ్జెటు 2002-2003 సంవత్సరానికి ఏదైతే ఉన్నదో దాని మీద చర్చ జరిగింది. ఈ చర్చలో మైసూరా రెడ్డి గారు, హరిబాబు గారు, ఒవైసీ గారు, నర్సింహయ్య గారు, నరేంద్ర గారు, చంద్రశేఖర రావు గారు, జయరాం గారు, పురుషోత్తము రెడ్డి గారు మాట్లాడడం జరిగింది. మాట్లాడుతూ చాలామంది చాలా విషయాలు ప్రస్తావించడం జరిగింది. చాలా రకాలుగా బడ్జెటు యొక్క ప్రతిపాదనలను, విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. చాలా కొద్దిమంది దాని లోతుపాతులను అర్థం చేసుకుని మాట్లాడిన సభ్యులున్నారు. ఏది ఏమైనప్పటికీ కూడా గౌరవ సభ్యులందరూ చెప్పిన విషయాలకు అన్నిటికీ సమధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. మొన్న జరిగిన చర్చలలో మధ్యలో ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు లేచి రెండు క్లారిఫికేషన్స్ అడగడం జరిగింది. అవి కూడా నోట్ చేసుకున్నామని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఒక ప్రధానమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. సంప్రదాయాల నుంచి బయటకు వచ్చాము. ఎప్పుడూ కూడా బడ్జెటును మొట్టమొదటిగా మనం శాసన సభలో ప్రవేశ పెట్టుకుంటాము. అదే విధంగా ఈ సంవత్సరం కూడా ప్రవేశ పెట్టేముందు డ్రాఫ్ట్ బడ్జెట్ ప్రపోజల్స్‌ను ప్రజల ముందు ఉంచాలని, రాజకీయ పార్టీల ముందు ఉంచాలని వారి యొక్క ఆలోచనలు కూడా వీలయినంత వరకు తీసుకోవాలని, వాటిని అన్నిటినీ వీలయినంత వరకు మన డ్రాఫ్ట్ బడ్జెటులో ప్రవేశ పెట్టి వాటిని అన్నిటినీ ఇన్‌కార్పొరేట్ చేయడానికి ప్రయత్నం చేయాలనే ఉద్దేశంతో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ దీని మీద బాగా ఎక్సర్‌సైజ్ చేసి అన్ని రకాలుగా ఆలోచించారు. ముఖ్యంగా మన ప్రపంచంలోనే ఒక్క అమెరికాలో తప్ప మిగతా ఎక్కడా కూడా మొదటిగా బడ్జెట్ ప్రపోజల్స్‌ను ఇచ్చే సంప్రదాయం లేదు. ఎందుకంటే ప్రపంచంలో ఉన్న చాలా దేశాలలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, బ్రిటిష్ సంప్రదాయాలను పాటిస్తున్న సందర్భం. అందుచేత బ్రిటిష్ సంప్రదాయాలను పాటిస్తున్న దేశాలు అన్నీ కూడా ఇంతకు ముందు పురుషోత్తము రెడ్డి గారు చెప్పినట్లు బడ్జెటంటే బాక్స్‌లో తీసుకు వస్తారు. కానీ ఇదంతా యాక్చ్యుయల్‌గా బడ్జెటు అన్నది మన రాజ్యాంగంలో ఎక్కడా లేదు. ఓన్లీ యాన్యుయల్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ అంటాము. కాకపోతే మనకు బ్రిటిష్ వద్ద నుంచి వచ్చిన సంప్రదాయం కాబట్టి దానిని బడ్జెటు గానే పిలుస్తున్నాము. ఏది ఏమైనా ఇటువంటి సంప్రదాయం నుంచి ఒక నూతన విధానాన్ని పాటించాలి అన్న ఆలోచనతో ఉన్నటువంటి పరిస్థితిని

యధాతథంగా, విపులంగా ప్రజలకు, పొలిటికల్ పార్టీస్‌కు, ఎక్స్‌పర్ట్స్‌కు చెప్పాలని ఆలోచన చేయడం అన్నది ఈ ప్రక్రియ చాలా ప్రధానమైనటువంటిది. మన దేశంలోనే మొట్టమొదటిది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అంతే కాకుండా మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము. ప్రజలకు తెలుసుకునే హక్కు ఉన్నది. ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మన మీద ఉంది. అందుకే ఎప్పటి నుంచో ఫైనాన్స్‌లో జరుగుతున్న లెక్కల కార్యక్రమం చాలా సీక్రెట్‌గా ఉంచే ఆనవాయితీ నుంచి దానిని డీమిస్టిఫై చేయడం జరిగింది. అంటే సీక్రెసీ లేకుండా చేయడం జరిగింది. అందుచేత ప్రతి ఒక్కటీ అప్పు, రెవిన్యూ డెఫిసిట్, ఫిస్కల్ డెఫిసిట్ ఎంత ఉందీ, అదే విధంగా ఏ విధంగా ఎలొకేషన్స్ జరుగుతున్నాయి, ఏ విధంగా ఎక్స్‌పెండిచర్ జరుగుతోంది అన్న విషయాలు కూడా చాలా విపులంగా ఈ రెండు పేపర్లు ఇవ్వడం జరిగింది.

మ. 3-40

ఒకటి డ్రాఫ్ట్ బడ్జెట్ ప్రపోజల్ పెట్టాము. దానిని ఆన్యువల్ ఫిసికల్ ఫ్రేమ్ వర్క్ అని అనడం జరిగింది. అదే విధంగా రెండవది మీడియం టర్మ్ ఫిస్కల్ పాలసీ అని ఇవ్వడం జరిగింది. ఒక దానిలో ప్రత్యేకంగా 2002-2003 సంవత్సరములో చేయబోయే ఖర్చు, ఇప్పుడు కరెంట్ ఇయర్‌లో ఖర్చు పెడుతున్నది, అదే విధంగా మిగతా ఫిస్కల్ పారా మీటర్స్ అన్నీ కూడా ఇవ్వడం జరిగింది. దీని తరువాత ఏ రకంగా ఫాలోఅప్ యాక్షన్ చేయబోతున్నామో ఆ విధంగా డిసిప్లిన్ తీసుకరాబోతున్నాము. ఫైనాన్స్ రిఫార్మ్స్ మీడియం టర్మ్ ఫిస్కల్ పాలసీలో ఇవ్వడం జరిగింది. ఈ రెండింటిని దగ్గర పెట్టుకుని చేసినట్లయితే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం వున్న పరిస్థితిని భవిష్యత్తులో ఇంప్రూవ్ చేయగలదు. చేస్తున్నది. చేయబోతుందనేది చాలా సుస్పంగా అర్థం అవుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ బడ్జెట్ రిఫార్మ్స్‌లో మొట్టమొదట జీరో బేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాము. ఆ విధంగా ఈరోజున వున్న విషయాలన్నీ కూడా ఓపన్ చేసి ఒక నూతన విధానం అవలంభించడం జరిగింది. అదే గాకుండా ముఖ్యంగా డిపార్ట్‌మెంట్స్ అన్నిటికి టోటల్ ఫెక్సిబులిటీ ఇవ్వడం జరిగింది. ఎలకేషన్ చేసుకునే విధానం ఉంది ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌తో సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు ఇండికేషన్స్ ఇస్తాము. ఆ ఇండికేషన్స్ అన్నిటిని బేస్ చేసుకుని వాళ్లు ప్రెయారిటీస్ డిసైడ్ చేసుకునే అవకాశం ఇవ్వడమే గాకుండా అలకేషన్ ఫైనల్‌గా ఈ శాసన సభ పాస్ చేసిన బడ్జెట్ ప్రకారంగా 50 శాతం ఫస్ట్ క్వార్టర్, సెకెండ్ క్వార్టర్ ఏప్రిల్ ఫస్ట్ నుంచి ఇవ్వడానికి, అదే విధంగా తరువాత వాళ్లు చేసే ఖర్చు, ఖర్చుకు తగ్గ రిటర్న్స్ ఏ విధంగా ఇస్తున్నారు దానిని కూడా చూసుకుని మిగతా థర్డ్ క్వార్టర్, ఫోర్త్ క్వార్టర్ రిలీజ్ చేయడానికి ట్టోటల్ ఫెక్సిబులిటీ సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు ఇవ్వడం జరిగింది. అది కూడా ఒక ప్రధానమైన విషయం అనేది గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఆ విధంగా బడ్జెట్‌ను ముందుగానే ప్రజలకు తెలియపర్చడం ఒకటి. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో టోటల్ ట్రాన్స్‌పరెన్సీ ఏర్పాటు చేయడం ఒకటి. అదే విధంగా ఖర్చు చేస్తున్న దానికి అకౌంటబులిటీ చూపిచడం అనేది ఒకటి. ఎందుచేతనంటే మనం ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినప్పటికి కూడా అది సరైన రీతిలో కొంచెం ఎఫెక్టివ్‌గా ఖర్చు పెట్టకపోయినట్లయితే దాని వలన రిటర్న్స్ రావు. ఎందుచేతనంటే మన ఎఫెక్టివ్ కాస్ట్ ఎక్స్‌పెండిచర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అది కూడా చేయడం జరిగింది. అక్కడకు వెడుతూ వుంటారు. ఇక్కడకు వెడుతూ వుంటారు, ఎక్కడకు వెళ్లినా దాని గురించే మాట్లాడుతూ వుంటారని ఇందాకే పురుషోత్తమరెడ్డిగారు, ఇంకా చాలా మంది మిత్రులు చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ప్రాక్టీసెస్‌ను అవలంభించాలని భారత దేశంలోనే గాకుండా ఏ రాష్ట్రంలో అవలంభించినప్పటికి, అదే విధంగా ప్రపంచంలో ఎక్కడ అవలంభించినప్పటికి కూడా ఎక్కడైతే బెస్ట్ ప్రాక్టీసెస్ వున్నాయో ఆ బెస్ట్ ప్రాక్టీసెస్ అన్నిటిని కూడా మనం తీసుకువచ్చి వీలైనంత వరకు మనకున్న చట్ట పరిధిలో ఇంప్లిమెంట్ చేస్తే మంచి ఫలితాలు వస్తాయనే ఉద్దేశ్యంతోటి మార్పులు చేస్తున్నామనేది గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. మన బడ్జెట్‌ను పాస్ చేసుకోవడమే కాదు. బడ్జెట్ ప్రిపేర్ చేయడమే కాదు. బడ్జెట్ పాసైన తరువాత మనం ఇచ్చిన శాంక్షన్ ఏ విధంగా ఖర్చు పెడుతున్నామనేది అకౌంటబులిటీ వుండాలి. ఎందుచేతనంటే డ్రాయింగ్ ఆఫీసర్ దగ్గర నుంచి క్రింద ఎక్స్‌పెండ్ చేసే ఆఫీసర్ వరకు, పైన వుండే ప్రిన్సిపల్ సెక్రటరీస్ నుంచి క్రింది వరకుకూడా ప్రతి ఒక్కరు ఈ విధమైన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ డబ్బులు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారనే విధానాన్ని, దానికి తగ్గట్టుగా ప్యార్లర్‌గా ఇండికేటర్స్‌ను ఏర్పాటు చేసి వాళ్లు ఖర్చు

పెడుతున్న ఎక్స్‌పెండిచర్, దానికి సరైన రిటర్న్స్ వస్తున్నాయా లేదా అనే అకౌంటబులిటీ పెట్టాలనే ఉద్దేశ్యంతోటి ప్రత్యేకమైన శ్రద్ధ ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందనేది గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇలాంటి కొన్ని రిఫార్మ్స్‌తోటి బడ్జెట్‌ను ముందుగనే ప్రజలకు అందించడం జరిగింది. అలా అందించడమే గాకుండా విపులంగా చెప్పడం కోసం వర్క్‌షాప్స్ కండక్ట్ చేశాము. ఎందుచేతనంటే నేను అందరికి కూడా కృతజ్ఞతలు చెప్పాలి. దాదాపు ఒక్క ఖమ్మం డిస్ట్రిక్ట్‌లో తప్ప అన్ని డిస్ట్రిక్ట్స్ హెడ్ క్వార్టర్స్‌లో వర్క్ షాప్స్ కండక్ట్ చేశాము. చాలా మంది లోకల్‌గా వున్న వాళ్ల ఎక్స్‌పర్ట్స్ కొన్ని, కొన్ని చోట్ల పొలిటికల్ పార్టీలు కొన్ని చోట్ల స్టూడెంట్స్ వచ్చారు. ఆ విధంగా జిల్లాల్లో వర్క్ షాప్స్ పెట్టడం జరిగింది. అదే విధంగా రాష్ట్రస్థాయిలో 11వ తారీఖున పెద్ద వర్క్ షాప్ పెట్టడం జరిగింది. యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్ కానీ అదే విధంగా మిగతా ఎక్స్‌పర్ట్స్ కానీ చాలా మందిని పిలిచి ఆ వర్క్ షాప్ కండక్ట్ చేయడం జరిగింది. అదే విధంగా అన్ని యూనివర్శిటీలలోను వర్క్‌షాప్స్ కండక్ట్ చేయమని చెప్పాము. ఆ విధంగా ఇంచుమించు చాలా వరకు యూనివర్శిటీలలో వర్క్‌షాప్స్ కండక్ట్ చేయడం జరిగింది. ఇది గాకుండా ఇ-మెయిల్ ద్వారా చాలా మంది సజెషన్స్ పంపించారు. అదే గాకుండా ప్రెస్‌కు కూడా కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుచేతనంటే ప్రెస్ స్పెషల్ కేర్ తీసుకుని కాలమ్స్ పబ్లిష్ చేయడం జరిగింది. కొన్ని, కొన్ని పత్రికలలో అయితే కంటిన్యూయస్‌గా కాలమ్స్‌లో పబ్లిక్ ఒపీనియన్‌ను పబ్లిష్ చేయడానికి వాళ్లకు స్పేస్ ప్రాబ్లం వచ్చినప్పటికి కూడా పబ్లిష్ చేశారు. ఇది ఒక నూతన ప్రయోగంగా చేశామనే ఉద్దేశ్యంతోటి మేము బడ్జెట్ ప్రపోజల్ ముందు రిలీజ్ చేసినప్పుడే దానిలో వున్న సారాంశం అంతా తెలుసు కాబట్టి విమర్శలు కూడా వస్తాయని అనుకోవడం జరిగింది. ఈ వ్యవస్థనుగురించి మేము అది ఎక్స్‌పెక్ట్ చేశాము. ఎందుచేతనంటే విమర్శలు వచ్చినప్పటికి కూడా దానితో బాటు సద్విమర్శలు కూడా వచ్చినట్లయితే దానిని సరైన మార్గంలో పెట్టడానికి ఈ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయాలనే ఆలోచన తోటి ముందుగా ఈ కార్యక్రమం చేయడం జరిగింది. నిజానికి విమర్శలు వస్తాయనే భయం ఈ ప్రభుత్వానికి వున్నట్లయితే ముందుగానే బడ్జెట్‌ను ప్రజలకు అందించవలసిన అవసరం లేదు. మనకు అప్పు వున్నది. అదే విధంగా మనకు డెఫిషీట్స్ వున్నాయి. వీటన్నిటి గురించి నెగిటివ్ పబ్లిసిటీ కూడా వీలైనంతవరకు వస్తుందనేది కూడా తెలుసు. అయితే ఈ ప్రజాస్వామ్యంలో ప్రజలకు చెప్పవలసిన బాధ్యత వున్నది. దానిని రెక్టిఫై చేసుకోవలసిన బాధ్యత వున్నదనే ఉద్దేశ్యంతోటి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందుచేత అన్ని పేపర్లు కూడా సపరేట్ కాలమ్స్ పెట్టి పబ్లిక్ ఒపీనియన్ కానీ, అదే విధంగా ఎక్స్‌పర్ట్ ఒపీనియన్ కానీ పబ్లిష్ చేసినందుకు వారికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ కార్యక్రమం మీద సలహాలు ఇచ్చిన వాళ్లందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అందుచేత వచ్చినవన్నీ కూడా మేము స్టడీ చేయడం జరిగింది. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ ఊరికనే ఏదో ప్రజలకు వదిలివేసి మేము ఎక్కడకో వెళ్లామని అన్నారు. ఒక సిస్టంను డెవలప్ చేశాము. మా సెక్రటరీలు కానీ, ప్రిన్సిపల్ సెక్రటరీలు కానీ, మిగతా సీనియర్ ఆఫీసర్లంతా వాళ్లను ఎప్పటికప్పుడు వాచ్ చేయమని అన్నాము. వచ్చిన సజెషన్స్ అన్నీ తీసుకోమన్నాము. అదే విధంగా పత్రికలలో వచ్చిన సజెషన్స్ తీసుకోమన్నాము. ఒక టాబ్యులర్ ఫారం తయారు చేయమన్నాము. వర్క్‌షాప్స్ కండక్ట్ చేయమన్నాము. ఆ విధంగా వివిధ కోణాల నుంచీ వచ్చిన సలహాలు తీసుకుని ఒక బుక్‌లెట్ తయారు చేయమన్నాము. దానిని వీలైనంతవరకు రెక్టిఫై చేయాలి. లేకపోతే ఈ రోజు చేయలేకపోయినా భవిష్యత్తులో ఏ విధంగా చేయాలి, వున్న పరిస్థితులను ఏ విధంగా అధిగమిస్తూ ముందుకు వెళ్లాలనే ఆలోచన చేద్దామనే ఉద్దేశ్యంతో అందరి సలహాలు తీసుకున్నాము. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ ఏమి సలహాలు తీసుకున్నారు, ఏమి చేశారు, దానికి మీ దగ్గర వున్న సమాచారం అంతా చూపిస్తారా అని అడగడం జరిగింది. మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ చేసినదే గాకుండా అందరు ప్రత్యేకంగా ఈ బ్యాక్‌లాగ్ తయారు చేయడం జరిగింది. మా ఆఫీసర్స్, మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ కో ఆర్డినేట్ చేసుకుని అన్ని యాంగిల్స్‌లో పత్రికలలో వచ్చినవి చూసి తయారు చేసుకుని మేమందరం కూర్చుని చర్చ చేయడం జరిగింది. అందుచేత మేము సిన్సియర్‌గా ఈనాడు వున్న ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచకపోయినట్లయితే ఇబ్బందులు వస్తాయి. అందుచేత వాటిని ఆదుకోవాలని అనుకున్నప్పుడు సిస్టమాటిక్ పద్ధతిలో చేయాలనే ఆలోచనతోటి ఆ కార్యక్రమాన్ని చేసి ఇవన్నీ తీసుకోవడం జరిగింది. ఇకపోతే వచ్చిన సిస్టమ్స్‌ను స్టడీ చేసి, ఏ విధమైన సలహాలు వచ్చాయనేది అనుకున్నప్పుడు అసలు బడ్జెట్ తయారు చేసేటప్పుడు ఇవన్నీ స్టడీ చేశాము. ఎంతవరకు మనం ప్రెయారిటీస్ ఇచ్చినా, సజెషన్స్ మీద మొత్తం విషయాలు ఇవ్వగలం అనుకున్నపుడు రెండు రకాలుగా మేము చూడడం జరిగింది.

ఒకటి, సెక్టోరల్‌గా ఎలోకేషన్స్ పెంచమని సలహాలు వచ్చాయి. అదే విధంగా రెవెన్యూ డెఫిసిట్ తగ్గించుకోవాలి. ఫిస్కల్ డెఫిసిట్ తగ్గించుకోవాలి, ఈవిధంగా రెండు విషయాలకు సంబంధించి సలహాలు వచ్చాయి.

మ.3.50

బడ్జెట్ తయారు చేసేటప్పుడు సెక్టోరల్ ఎలకేషన్స్ ఏవయితే పెంచుతున్నారో, ఆయొక్క సెక్టోరల్ ఎలకేషన్స్‌కు సంబంధించి సూచనలు ప్రధానంగా ప్రజల నుండి, ఎక్స్‌పర్ట్స్ నుంచి వచ్చినవి పరిగణనలోనికి తీసుకోవడం జరిగింది. మన దేశం మాత్రమే కాకుండా మన రాష్ట్రం కూడా ప్రధానంగా ఆగ్రేరియన్ ఎకానమీ కనుక ఎగ్రికల్చర్‌కు ప్రయారిటీ యిస్తే బాగుంటుందనే ఆలోచన చేయడం జరిగింది. మొదట ఎగ్రికల్చర్‌కు తరువాత యిరిగేషన్‌కు, బలహీనవర్గాల వారు ఎక్కువగా వున్నందున పేదరికాన్ని యింకా తగ్గించడం కోసం బలహీనవర్గాలకు ప్రయారిటీ యిస్తే బాగుంటుందని ఆలోచించి ఆవిధంగా ప్రాధాన్యతా క్రమాలను నిర్ణయించడం జరిగింది. అదే విధంగా ఎడ్యుకేషన్, హెల్త్, ఈ రకంగా కొన్ని విషయాలను చెప్పడం జరిగింది. అవన్నీ పర్‌వ్యూలోకి తీసుకున్నాము. వారు యిచ్చిన సలహాలను పరిగణనలోనికి తీసుకోవడమే కాకుండా బడ్జెట్ రిఓరియంటేషన్, రీస్ట్రక్చర్ చేసేటప్పుడు సలహాలను దృష్టిలో వుంచుకొని ఎలకేషన్ చేయడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఆవిధంగా ఏవయితే ఛేంజెస్ మనం తెచ్చామో వాటిని డ్రాఫ్ట్ ప్రపోజల్ బడ్జెట్‌కు, యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్‌కు, తదుపరి శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు మార్పులు తెచ్చాము. వీటన్నింటినీ సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది.

ముఖ్యంగా ఎగ్రికల్చర్‌కు, ఎగ్రికల్చర్ ఎలైడ్ సబ్జెక్ట్స్‌కు రు. 93.34 కోట్లు పెంచడం జరిగింది. దీనిమీద వచ్చిన సజెషన్స్ కూడా పరిశీలించాము. ఎగ్రికల్చర్ ప్రొడక్షన్ క్వాలిటీ, అదేవిధంగా ప్రొడక్టివిటీ మొదలైనవి సరిగా లేనందున, ప్రొడక్టివిటీని యింకా పెంచాలన్నా, ఎగ్రికల్చర్ ప్రొడక్ట్స్ క్వాలిటీ పెంచాలన్నా ఎగ్రికల్చర్‌కు ప్రయారిటీ యివ్వాలనే సూచన వచ్చింది. ప్రభుత్వం ఆలోచిస్తున్న దానికి అనుగుణంగా సూచనలు వచ్చాయి. రు. 92.34 కోట్లు ప్రత్యేకంగా ఎగ్రికల్చర్‌కు ఎలైడ్ సబ్జెక్ట్స్‌కు కేటాయించడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా రైతులకు గిట్టుబాటుధరలు సరిగా రావడం లేదనే వుద్దేశంతో, వారు యిబ్బందిపడుతున్నారనే వుద్దేశంతో మార్కెట్ యింటర్‌వెన్షన్ ఫండ్ మొత్తం రు. 92 కోట్లలో మార్కెట్ టోకెన్ గ్రాంట్‌గా రు. 10 కోట్లు పెట్టాము. ఎక్స్‌టెన్షన్ వర్క్స్‌కు పెట్టాలని, ఎగ్రికల్చర్‌లో మార్పు రావాలని, ప్రొడక్టివిటీ క్వాలిటీ పెంచాలనే వుద్దేశంతో క్యాబినెట్ సబ్ కమిటీని యింతకుముందే వేయడం జరిగింది. ఎగ్రికల్చర్‌తో పరిచయం వున్న సీనియర్ మినిస్టర్‌ను క్యాబినెట్ సబ్ కమిటీలో పెట్టి, ఎగ్రికల్చర్‌లో ఎలా మార్పు తేవాలనేది, రాబోయే రోజుల్లో ఎగ్రికల్చర్ పాలసీ ఎలా వుండాలనేది, ఎగ్రికల్చర్ గ్రోత్ ఎలా వుండాలనేది పరిశీలన చేయడం జరిగింది. అంతే కాకుండా రూరల్ ఏరియాలో ఎగ్రికల్చర్ మీద డిపెండ్ అవుతున్న వారికి పరిపుష్టి, ఆర్థిక స్థోమత కలిగించాలనే వుద్దేశంతో ఎగ్రికల్చర్ అండ్ ఎలైడ్ సబ్జెక్ట్స్ మీద క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. వారు యిచ్చిన కొన్ని రికమండేషన్స్‌ను గవర్నమెంట్ తన పర్‌వ్యూలోకి తీసుకొని తదనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగిందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆవిధంగా మనకుండే ఎగ్రికల్చర్ ఎకానమీని యింప్రూవ్ చేయగలుగుతే, మనం పేదరికాన్ని నిర్మూలించగలమనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. పేదరిక నిర్మూలనను ప్రధాన ధ్యేయంగా ఈ ప్రభుత్వం పెట్టుకోవడం జరిగింది కనుక ఈ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత రాబోయే రోజుల్లో యివ్వబోతున్నామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

వెల్‌ఫేర్‌కు సంబంధించి రు. 92.98 కోట్లు అదనంగా కేటాయించడం జరిగింది. ఎడ్యుకేషన్‌కు రు. 221.48 కోట్లు అదనంగా కేటాయించాము. అందులో స్కూల్ ఎడ్యుకేషన్‌కు ప్రత్యేకంగా కేటాయింపు చేయడం జరిగింది. హైయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్, మెడికల్ ఎడ్యుకేషన్, వీటన్నింటికి ప్రైవేట్ రంగంలో మనము అనుకున్న మేరకు యిన్వెస్ట్‌మెంట్స్ వస్తున్నాయి. అక్కడ ప్రభుత్వం యిన్వెస్ట్ చేయవలసిన అవసరం లేదనే వుద్దేశంతో స్కూల్ ఎడ్యుకేషన్ కొరకు, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు ఎక్కువగా కేటాయించడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బాగా డెవలప్ చేయాలి. 2005 నాటికి మనం అనుకున్న ప్లాన్

ప్రకారం టోటల్ లిటరసీని సాధించవలసి వుంది. మొదట విజన్ 2020 ప్రకారం 2020 నాటికి టోటల్ లిటరసీని సాధించవలసి వుండగా, 2005 సంవత్సరం నాటికి టోటల్ లిటరసీని సాధించాలనే దృక్పథంతో రాష్ట్రప్రభుత్వం వుండడంవల్ల స్కూల్ ఎడ్యుకేషన్‌కు హైయ్యర్ ప్రయారిటీని యివ్వడం జరుగుతోంది. స్కూల్స్‌లో కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్, కావలసిన టీచర్స్, మ్యాన్‌పవర్ వుండాలనే వుద్దేశంతో ఫైనల్ బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కొరకు రు. 221.45 కోట్లు కేటాయించాము. దానిలో రు. 174 కోట్లు స్కూల్ ఎడ్యుకేషన్ కొరకు అదనంగా కేటాయించడం జరిగిందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా హెల్త్‌కు, యిన్‌క్లూడింగ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అండ్ ప్రైమరీ హెల్త్‌రు. 208.42 కోట్లు అదనంగా కేటాయించడం జరిగింది. మనం ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా తీసుకోవడం జరిగింది. దేశం మొత్తంమీదనే పాపులేషన్ కంట్రోల్ విషయంలో మన రాష్ట్రం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోంది. స్టాటిస్టిక్స్ తరువాత చెబుతాను. ప్రివెంటివ్ మెడిసిన్స్ క్రియేట్ చేయడమే కాకుండా , కొత్త కొత్త డిసీజెస్‌ను ప్రివెంట్ చేయాలనే వుద్దేశంతో, అందుకోసం ఎక్కువ డబ్బు కేటాయించి ఖర్చు చేస్తున్నాము. ప్రైమరీ హెల్త్ కొరకు, కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి కావలసిన నిధులను కేటాయించడం జరిగింది. అందుచేత ఎడ్యుకేషన్ తరువాత హెల్త్‌కు ప్రయారిటీ యివ్వడం జరిగింది. మెడికల్ ఎడ్యుకేషన్ విషయానికి వచ్చినప్పుడు టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించి మనం కొంత ఖర్చు చేస్తున్నాము. మెడికల్ ఎడ్యుకేషన్, హైయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ రంగంలో ఎప్పటినుండో పెడుతున్నాము. వాటికి ప్రయారిటీ యివ్వకపోయినా, ప్రైమరీ హెల్త్ యింపార్టెంట్ కనుక , అదే విధంగా ఫ్యామిలీ ప్లానింగ్ కూడా యింపార్టెంట్ కనుక , వాటి నిమిత్తం మొత్తం హెల్త్‌కు రు. 208. 42 కోట్లు అదనంగా మొన్న ఎయఫ్‌యఫ్ క్రింద ఎలకేట్ చేయడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్‌కు సంబంధించి, ఎగ్రికల్చర్ బాగుపడాలంటే దానికి కనెక్టెడ్ యాక్టివిటీ యిరిగేషన్. ఇరిగేషన్ సోర్స్‌ను మనం ప్రొవైడ్ చేయవలసిన అవసరం వుంది. ఇప్పటికే చాలా ప్రాజెక్టులను చేపట్టాము. అండర్ కంప్లీషన్ స్టేజ్‌లో కొన్ని, బిగినింగ్ స్టేజ్‌లో కొన్ని ఈ రకంగా అన్ని ఏరియాస్‌లో వున్నాయి. కొన్ని ప్రాజెక్టులకు మనం యింపార్టెన్స్ యివ్వవలసి వుంది. ఎగ్రికల్చర్ ప్రధానంగా డ్యామ్స్ ద్వారా నీటి సరఫరా మీద, వర్షాధారం మీద, గ్రౌండ్ వాటర్ మీద ఆధారపడి వుంది. అందువల్ల ఎగ్రికల్చర్ తరువాత యిరిగేషన్‌కు ప్రయారిటీ యివ్వడం జరిగింది. ఆ రకంగా ఎయఫ్‌యఫ్ క్రింద ప్రయారిటీ వున్నందున, ఫైనల్ బడ్జెట్ చూసినప్పుడు రు. 228 కోట్లు యిరిగేషన్‌కు అధికంగా కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతే కాకుండా అదర్ కేటగిరీస్‌లో రు. 2.43 కోట్లు కేటాయించాము. ఆవిధంగా మొత్తంమీద వచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకొని ప్రధానరంగాలకు కేటాయింపులు చేయడం జరిగిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఆవిధంగా మొత్తం రు. 838 . 23 కోట్లు అదనంగా ఎగ్రికల్చర్, ఇరిగేషన్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్, హెల్త్, అదర్స్ కొరకు ఎక్కువగా కేటాయించడం జరిగిందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మనం చూసినట్లయితే, సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ గురించి అదనంగా రు. 150 కోట్లు కేటాయించడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఆవిధంగా మొత్తం రు.988.28 కోట్లు ఎయఫ్‌యఫ్‌కు , ఈ బడ్జెట్‌కు తేడావుంది. అంటే యింతమొత్తం అదనంగా తీసుకోవడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఉన్న డబ్బును మెయిన్ సెక్టార్స్‌కు, యింపార్టెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు కేటాయించడం జరిగింది. అందులోను ప్లాన్, నాన్‌ప్లాన్ చూసినట్లయితే రు. 35. 72 లక్షలు నాన్‌ప్లాన్‌కు కేటాయించడం జరిగింది. అదేవిధంగా టోటల్‌గా ప్లాన్‌కు రు. 802.51 లక్షలు కేటాయించడం జరిగింది ఇక్కడ కూడా గమనించినట్లయితే రాష్ట్రప్రభుత్వం నాన్‌ప్లాన్‌కు యింపార్టెన్స్ తగ్గించిన విషయం స్పష్టం అవుతుంది. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకుంటూ, వున్న సేవింగ్స్ నుండి ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెంచాలనే ఆలోచనతో, ప్లాన్‌కు ఎడిషనల్‌గా వచ్చిన ఎమవుంట్ నుండి రు. 802 కోట్ల పైచిలుకు ఎలకేట్ చేయడం జరిగింది. నాన్‌ప్లాన్‌కు కేవలం రు. 35.72 కోట్లు మాత్రమే కేటాయించిన విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా.4.00

ఆ విధంగా ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నది. నెగ్లెక్ట్ చేయబడిన, లేదా నెగ్లెక్ట్ చేయబడుతున్నదని విమర్శించబడుతున్న కొన్ని సెక్టారులు ఏవయితే ఉన్నాయో, వాటిని ప్రయార్టీ క్రింద తీసుకోవడం జరిగింది. దాని ప్రకారం ఎక్స్‌పెండేచర్ కూడ పెరుగుతున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే మనకు ఉన్న రిసోర్సెస్ సరిపోవడం లేదు. మనకు ఇంకా రిసోర్సెస్ కావాలి. ఒకవైపున సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ వస్తున్నప్పటికీ, వాటికి మళ్లీ స్టేట్స్ మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వడానికి కొంత ఇబ్బంది పడుతున్నాయి. దేశ, రాష్ట్ర స్థాయిల్లోని అన్ని ప్రభుత్వాలు కూడ ఈ సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ ను అబాలిష్ చేయాలి, దాంట్లో వస్తున్న అమౌంట్‌ను స్టేట్స్‌కు తరలించాలని డిమాండ్ చేయడం జరిగింది. దేశంలో దాదాపు 245 సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ ఉన్నాయి. బహుశా ఇప్పుడు ఒకటి, రెండు యాడ్ అయి ఉంటాయి. వీటన్నింటికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రు. 24 వేల కోట్ల పై చిలుకు ఖర్చుపెడుతున్నది. అ అమౌంట్‌కి ఈక్విల్‌గా రాష్ట్ర ప్రభుత్వాలు కూడ మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలంటే ఇబ్బందులేర్పడుతున్నాయి. కాబట్టి ఆ స్కీమ్స్ అన్నింటిని అబాలిష్ చేసి, ఆ డబ్బునే రాష్ట్రాలకు ఇచ్చినట్లయితే, రాష్ట్ర ప్రయార్టీస్ చూసుకొని, ప్రజల ప్రయార్టీ వాళ్ల అవసరాలను చూసుకొని ఆ స్కీమ్స్ క్రింద ఖర్చు పెట్లడానికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. రాజ్యాంగంలో పొందుపరచబడినటువంటి యూనియన్ లిస్ట్ కాని కన్‌కరెంట్ లిస్టులో గాని ఉన్న పథకాలను మీ దగ్గరే ఉంచుకొని, మిగతా పథకాలను మాత్రం స్టేట్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేయండని రిక్వెస్టు చేయడమయింది. ప్లానింగ్ కమీషన్ కూడ ఈ రిక్వెస్టును స్టడీ చేయడం జరిగింది. ప్లానింగ్ కమషన్ కుడా ఇంచుమించు అదే లైన్‌లో కేంద్రప్రభుత్వంతోమాట్లాడటం దరిగింది. అయితే కేంద్రంలో ఇప్పుడున్న పరిస్థితుల వల్ల చాల తక్కువ స్కీమ్స్‌ను వారు అబాలిష్ చేయడమయింది. అయితే దాని స్థానే మళ్లీ కొత్త స్కీమ్స్‌ను తీసుకొని రావడం జరిగింది. దానివల్ల రాష్ట్రానికి ఒరిగేదేమి లేదు. దాని వల్ల 30,40 కోట్ల రూ.లు మాత్రమే వస్తుంది. దాని వల్ల ప్రయోజనం లేదు. అందుచేత, దేశంలోని అన్ని రాష్ట్రాల ఫైనాన్స్ మినిస్టర్స్, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడ కేంద్రాన్ని రిక్వెస్టు చేస్తున్నాయి ఈ సిఎస్ఎస్ ను అబాలిష్ చేసినట్లయితే, ఆ అమౌంట్‌ను ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వాల దగ్గరే ఆ అమౌంట్ ఉంటుంది, రాష్ట్ర ప్రయార్టీస్‌కు ఖర్చు పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది, ప్రజల అవసరాలు తీర్చడానికి అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

మరో వైపు గౌ.సభ్యులు కొంత మంది అలొకేషన్స్ గురించి సలహాలిచ్చారు. మరొక వైపు ఫిస్కల్ పొజిషన్ గురించి కూడ సలహాలిచ్చారు. వాటిని కూడ మేము డిటేల్డ్‌గా స్టడీ చేశాం . హరిబాబుగారు, పురుషోత్తమరెడ్డిగారు, మైసూరారెడ్డిగారు అందరూ కూడ మాట్లాడింది మెయిన్‌గా ఫిస్కల్ ప్యారామీటర్స్ చూసుకొన్నట్లయితే ఫిస్కల్ డిసిప్లేన్ ఉండాలి, మన కంట్రోల్‌లో పెట్టుకోవాలి, చక్కగా ఉండాలి అని సూచనలు చేశారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం జీరోబేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, మొదటి నుండి ఎక్స్‌పెండిచర్‌ను కంట్రోల్ చేస్తూ వస్తున్నది. అదే విధంగా రెవెన్యూ డెఫిసిట్ తగ్గించమని సలహా ఇచ్చారు. అదే విధంగా ఫిస్కల్ డెఫిసిట్ తగ్గించమని, డెట్ తగ్గించుకోవాలి, లేదా కంట్రోల్‌లో పెట్టుకోవాలి, ఇంట్రస్టు పేమెంట్స్ తగ్గించుకోవాలి అని చెప్పారు. ఆ విధంగా ఎక్స్‌పెండిచర్ కంట్రోల్‌లో ఉండాలి, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ బాగా పెంచాలి, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ తగ్గించాలి , అదే విధంగా నాన్-ప్లాన్ ఎక్స్‌పెండేచర్ తగ్గించాలి అని సలహాలిచ్చారు. వాటి మీద దృష్టి కేంద్రీకరించడమయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో వాటిని ఏ మేరకు మనం తగ్గించగలమో ఆలోచించడం కూడ జరిగింది. మనకు ఉన్నటువంటి పరిస్థితుల్లో ఒకేసారి అన్ని మార్పులు తీసుకొని రాలేము. అంచేత మనకు ఉన్న రెవెన్యూకు ఈక్విల్‌గా సర్దుకోకపోయినట్లయితే, భవిష్యత్‌లో మనకు ప్రాబ్లమ్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టిగ్రాడ్యుయల్‌గా కంట్రోలు చేసుకొంటూ వెళుతున్నాం . నాలుగైదు సంవత్సరాల టైమ్ పడుతుంది. ఈ రోజు ఖర్చు ఈ రోజుకే చూసుకోకుండా, 2006 సంవత్సరం వరకు సిస్టమ్‌ను అడాప్ట్ చేసుకోవడం జరుగుతున్నది. అంతకు ముందు సంవత్సరం ఎట్లా ఉంది, రేపు వచ్చే సంవత్సరం ఎట్లా ఉండాలి, ఆ విధంగా అయిదు

సంవత్సరాలకు ఉండే పరిస్థితి ఏ విధంగా ఉంటుంది, దానిని ప్రొజెక్టు చేసి, కంట్రోల్‌లో పెట్టుకున్నట్లయితే కొన్నాళ్లకు ఫైనాన్షియల్ పొజిషన్ ఇంప్రూవ్ అవతుందన్నది మా ఉద్దేశ్యం . ఫైనాన్షియల్ డిసిప్లేన్‌ను ఇంపోజ్ చేసినట్లయితే, మనం అనుకున్న రీతిలో రిజల్ట్సు వస్తాయి. ఆ విధంగానే యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్ తయారుచేసుకొని, మరోవైపు మిడ్ టర్మ్ ఫిస్కల్ పాలసీనీ రూపొందించుకున్నాం . నరసింహయ్యగారు మాట్లాడుతూ, వరల్డ్ బ్యాంక్ గురించి చెప్పారు. వాళ్లు చెప్పారు, వీళ్లు చెప్పారు అని అన్నారు. నేను ఇంతకు ముందు మాట్లాడుతూ క్లియర్‌గా చెప్పాను. ఇది సెల్ఫ్ ఇంపోజ్డ్ రిస్ట్రిక్షన్. మాకు మేము తయారుచేసుకోవడం జరిగింది. మా పేపర్ అందరికీ సబ్మిట్ చేయడం జరిగింది. బహుశా వాళ్లకు కూడ సబ్మిట్ చేయడం దరిగింది. వాళ్లు కూడ చూసుకున్నారు. ఏ విధంగా ఈ గవర్నమెంట్ ఫంక్షన్ చేస్తున్నదని. ఏ విధంగా ఫైనాన్షియల్ పొజిషన్ ఉందో తెలుసుకున్నారు. నరసింహయ్యగారు ఎట్లా చూశారో, లేకపోతే ఒక ఎక్స్, జడ్ ఎలా చూశారో, వరల్డ్ బ్యాంక్ కూడ అట్లాగే చూశారన్నది గౌ.సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఫైనాల్‌గా బడ్జెట్ తయారుచేసేటప్పుడు, ఒకటి, రెండు విషయాల మీద కేర్ తీసుకోవడం జరిగింది. ఫిస్కల్ డెఫిసిట్ ఆఫ్ జిఎస్‌డిపి చూసినట్లయితే, 1998-99లో 5 పర్సెంట్ ఉంటే, 1999-2000 లో 4.1 పర్సెంట్ తగ్గింది. ఎలక్షన్ ఇయర్ కావడం వల్ల ఎక్స్‌పెండేచర్ పెరిగి, 2000-01 సం .లో 5.4 పర్సెంట్‌కు పెరిగింది. ఆ సంవత్సరమే మనం జీరోబేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం . ఆ సంవత్సరం ఎక్స్‌పెండెచర్ పెరగడం వల్ల కొన్ని చోట్ల బిల్స్ కూడ చెల్లించలేని పరిస్థితి కల్గింది. దానిని క్యారీ ఫార్వర్డ్ చేశాం . ఇందులోసీక్రెట్ ఏమి లేదు. ఇది గౌ.సభ్యులందరికీ తెలిసిన విషయమే. అన్ని పేపర్లో వచ్చింది. దానిని కొంత వరకు కంట్రోల్ చేయడం వల్ల 2001-02 సంవత్సరం వచ్చేటప్పటికీ 5.4 పర్సెంట్‌ను 4.9 పర్సెంట్‌కు తగ్గించడమయింది. ఈ సంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్‌చూసినట్లయితే, 2002-03 సంవత్సరానికి 4.5 శాతానికి తగ్గించాలని నిరయించుకున్నాం . ఆ విధంగా మనం మిడ్ టర్మ్ ఫిస్కల్ పాలసీని వర్కవుట్ చేశాం . ఆ విధంగా 2002-03 సం .లో 4.5 శాతం, 2003-04 సం .లో 3.9 పర్సెంట్, 2004-05 లో3.2, 2005-06 సం .లో 2.5 పర్సెంట్ వస్తుంది. 2006-07 లో 2 పరెంట్ వస్తుంది. ఈ 2 శాతం అనేది రీజనబుల్ ఫిస్కల్ డెఫిసేట్. రీజనల్ ఫిస్కల్ డెఫిసిట్ కూడ ఉండాలనేది ఎక్స్‌పర్ట్స్ యొక్క ఐడియా. అసలు ఫిస్కల్ డిఫిసిట్ లేకపోయినా ప్రమాదమే. ఫిస్కల్ డెఫిసిట్ లీడ్స్ టు ది ఎకనామిక్ డెవలప్‌మెంట్ అనేది ఒక థీయిరీ ఉంది. అయితే ఫిస్కల్ డెఫిసిట్ మాత్రం కొంత మన లిమిటేషన్‌లో ఉండాలనే ఉద్దేశ్యంతో రాబోయే అయిదారు సంవత్సరాలకు వర్కవుట్ చేసుకోవడం జరిగింది. ఆ విధంగా ఏ సంవత్సరం ఎంత ఫిస్కల్ డెఫిసిట్ ఉండాలనే ఆలోచనతో కొన్ని చేయడం జరిగింది. వాటన్నింటిని మీ ముందు పెట్టడం జరిగింది. అందులో ఎటువంటి అనుమానాలు రావడానికి ఆస్కారం లేదని కూడ ఈ సందర్భంగా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఒకసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఫిస్కల్ డెఫిసిట్ చూసినట్లయితే, 1998-99 లో మనది 5 శాతం ఉంటే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది 5.1 పర్సెంట్ ఉంది. 1999-2000 లో మనది 4.1 పర్సెంట్ ఉంటే, వాళ్లది 5.4 , 2000-01 లో మనది 5.4 , వాళ్లది 5.74, 2001-02 లో మనది 4.9 అయితే వాళ్లది 5.7, 20002-03 సం .లో మనది 4.5 ఉట్రే, వాళ్లది 5.3 శాతం ఉంది. ఆ విధంగా మనం, యూనియన్ ఆఫ్ ఇండియా ఒక సిస్టమ్‌ను అడాప్ట్ చేసుకొంటున్నాం . మన కంట్రోల్‌లో లేకపోయినట్లయితే, భవిష్యత్‌లో బారోయింగ్స్ పెరిగి, ఇబ్బందులేర్పడుతాయనే ఉద్దేశ్యంతో , స్టేట్ గవర్నమెంట్ సెంట్రల్‌తో కొన్ని ఎం .ఓ.యు.లు కుదుర్చుకోవడం కాని, వారు ఇచ్చిన డైరక్షన్స్‌ను అమలు చేసి, ఫిస్కల్ డిసిప్లేన్‌ను మెయిన్‌టేయిన్ చేయడంలో కాని ఒక సిస్టమ్‌ను అడాప్ట్ చేస్తున్నాం . ఆ విధంగా చేస్తున్నాం కాబట్టే ఈ మాత్రం అయినా ఉంది. ఇందులో మీరు ఇంకా ఎటువంటి సలహాలు ఇచ్చినా వాటిని వీలైనంతవరకు తప్పకుండా అడాప్ట్ చేస్తాం . రెవెన్యూ డిఫిసిట్ విషయానికి వస్తే, 1998-99 సం .లో 2.4 పర్సెంట్ ఉంటే, 1999-2000 సం లో 1 పర్సెంట్‌కు తీసుకొని రావడంజరిగింది. అదే విధంగా 2000-01 సం .లో 2.7 శాతం ఉంటే, అక్కడ నుండి 2.1, 1.5 పర్సెంట్‌కు తీసుకొని రావడం జరిగింది. మిడ్ టర్మ్ ఫిస్కల్ ఫ్రేమ్ వర్క్ విషయానికి వస్తే, 2005-06 సం . వచ్చేటప్పటికీ 0.5 ప్లస్ వస్తుంది.

అందుచేత మన రెవెన్యూ రిసీట్స్ అప్పటికీ బాగా పెరుగుతాయి. కొంతవరకు సర్ప్లస్ రెవెన్యూ వస్తుందని ఎస్టిమేట్ వేస్తున్నాం . మేము వేసిన ప్రొజెక్ట్స్ప్రకారం ఎక్స్పెండేచర్ ప్రొజెక్టు చేశాం . అదే విధంగా మనకు వచ్చే రెవెన్యూ కూడ ప్రొజెక్టు చేశాం . ఈ రెండిటిని ట్యాలీ చేసుకున్నట్లయితే, 2005 సం . వచ్చేటప్పటికి కొంత వరకు సంప్లస్ రావచ్చు. ఆ విధంగా వర్కవుట్ చేస్తున్నాం . ఎటువంటి కంటింజెన్సీ లేకుండా, ఎటువంటి ఇబ్బంది లకుండా ఉన్నట్లయితే , ఈ సిస్టమ్ను యదాతథంగా అమలుపరుస్తామని ఈ సభాముఖంగా హామి ఇస్తున్నాను.

ఇక డెట్ విషయానికి వస్తే, జిఎస్డిపి ప్రకారం 28.6 శాతం ఉంది. అది 2004-05 సంవత్సరం వచ్చేటప్పటికి 31.9 శాతం వరకు వెళ్లే అవకాశం ఉంది. మేము ఏమి దాయడం లేదు. డెట్స్ పెరుగుతున్నాయనే చెపుతున్నాం . మనకు వచ్చే రెవెన్యూ మన ఎక్స్పెండేచర్ మీట్ కాలేకపోతున్నాం . అంచేత, ట్యాక్సేషన్కు వెళ్లడమో, ఇంకొక మార్గంలో అప్పు తెచ్చుకోవడం చేయవలసి వస్తుంది. బర్డన్ అయినప్పటికీ, బారోయింగ్సకు వెళ్లి, దానిని ప్రొడక్టివిటీ కి ఖర్చు పెట్టినట్లయితే, దాని వల్ల ఫ్యూచర్లో రిటర్న్స్ వస్తాయనే ఉద్దేశ్యంతో బారోయింగ్స్కు వెళ్లడం దరుగుతున్నది. 2004-05 సంవత్సరం కల్లా 31.9 శాతమవుతుంది జిఎస్డిపిలో . ఎం .టి.ఎఫ్. ఎఫ్. ప్రకారం అది 2005 సం . నుండి డిక్లైన్ అవుతూ వస్తుంది. మన కంట్రోల్లో పెట్టుకొగల్గుతాం . అంచేత వెంటనే దానిని మనం స్టాప్ చేయలేం . ఒకవైపు ప్రజల అవసరాలున్నాయి. మరో వైపు ప్రభుత్వం యొక్క కమిట్మెంట్స్, ఆస్పిరేషన్స్ ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొనిమనం బడ్జెట్ను తయారుచేస్తున్నాం . వీటన్నింటిని ఒకే సంవత్సరం తీర్చలేం . సంవత్సరం, సంవత్సరం తీర్చుకొంటూ వస్తాం . మనకు రెవెన్యూ కూడ కావాలి. రెవెన్యూ తెచ్చుకోవాలంటే మనకు రెండు మార్గాలునాయి. ఒకటి ట్యాక్సేషన్స్కు అయినా వెళ్లాలి, లేదా రెండోవది, బారోయింగ్స్కు అయినా వెళ్లాలి. ఈవేళ సెంట్రల్ గవర్నిమెంట్ డెవల్యూషన్స్ పడిపోతున్నాయి. రాను రాను గ్రోత రేట్సు పడిపోతున్నాయి. ఇటువంటి ప్రాబ్లమ్ ఉన్నాయి. వీటిని ఫేస్ చేస్తూ, ప్రజలకు ఎటువంటి ఇన్కన్వీనియన్స్ లేకుండా, అభివృద్ధి ఆగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో బారోయింగ్స్కు వెళ్లినప్పటికీ, విచ్చలవిడిగా తెచ్చుకొనే విధానానికి స్వస్తి పలకడం జరిగింది. బారోయింగ్స్ ద్వారా తెచ్చిన సొమ్మును ప్రొడక్టివిటీ స్కీమ్స్తో టైఅప్ చేయాలనుకొంటున్నాం . ఈ విధంగా అన్ని విధాలుగా కాలిక్యులేట్ చేసుకొని, వాటి వివరాలన్నింటిని ప్రజల ముందు, మీ ముందు కూడ ఉంచడం జరిగింది. వాటి గురించి మీరందరూ సలహాలివ్వండి. ఫ్యూచర్లో ప్లాన్స్ తయారుచేసేటప్పుడు గాని, రాబోయే బడ్జెట్లను రూపొందించేటప్పుడు గాని పొందుపరచడం జరుగుతుంది.

SRI K.R.SURESH REDDY: What about the break-fast costing Rs.13 lakhs?

SRI Y.RAMAKRISHNUDU: I have already noted that point. We will enquire tomorrow itself what exatly it is. మనకు ఆబ్స్యూల్యూట్ టర్మ్స్ ఆఫ్ మనీలో 100 రూపాయాలది 200 రూ.లు అవుతుంది. అది నేచరల్. ఎందుచేతంటే ఇన్ఫ్లూయన్స్ ఉంటుంది. ఆబ్సల్యూట్ మనీలో చూసినట్లయితే, గ్రోత్ రేట్ చాల ముఖ్యమైనది. అదే విధంగా ప్లాన్ ఎక్స్పెండీచర్ చూసుకొన్నట్లయితే, 2000-01 లో 19.7 శాతం గ్రోత్ రేటు ఉంది. 2001-02 లో 26 శాతం ఉంది. 2002-03 వచ్చేటప్పటికీ అది 17.8 పర్సెంట్గా ఉంటుంది. ఆ విధంగా ప్లాన్ ఎక్స్పెండేచర్ పెరుగుతూ వస్తుంది. అయితే 17.8 పర్సెంట్ తక్కువ అవడానికి కారణం ఒక్కొక్కప్పుడు హై గ్రోత్ రేటు వల్ల నెగిటివ్ రేటు రావడానికి స్కోప్ ఉంటుంది. But we are able to maintain growth at the rate of 17.8%. అదే విధంగా నాన్ ప్లాన్ ఎక్స్పెండేచర్ గురించి ఆర్యూ చేస్తూ మీరు జీరోబేస్డ్ బడ్జెట్ను ఎక్సర్సైజ్ చేయడం వల్ల వచ్చిన ఉపయోగం ఏమిటని చాల మంది ప్రశ్నించారు. నాన్ ప్లాన్ ఎక్స్పెండేచర్ క్రింద 2000-01 లో 22 పర్సెంట్ గ్రోత్ రేటు ఉంది. ఎంచేతంటే అప్పుడు పి.ఆర్.సి. ఎఫెక్ట్ ఉంది. ఎక్స్పెండేచర్ విపరీతంగా వచ్చింది. జీరో బేస్డ్ బడ్జెట్ తీసుకొని వచ్చిన తరువాత దానిని 2001-02 లో 5.4 శాతానికి తగ్గించగలిగాం . రాబోయే

2002-03 సంవత్సరంలో అది కొద్దిగా లైట్‌గా 9.3 శాతానికి పెరుగుతుంది. ఎందుకంటే ఇంటరెస్టు పేమెంట్స్ , బారోయింగ్స్ ఎక్కువయ్యే అవకాశం ఉంది. దానితోపాటు శాలరీస కాంపొనెంట్ రు. 400 కోట్లు పెరుగుతుంది. అదే విధంగా ఇంటరెస్టు పేమెంట్ 1000 కోట్ల రూ.ల వరకు ఉంటుంది. పెన్షన్స్ 270 కోట్ల రూ.లు పెరుగుతాయి. శాలరీస్ కాంపొనెంట్ పెరగడానికి కారణం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 24 వేల మంది టీచర్లను, 34 వేల మంది వాలంటరీ టీచర్లను, పోలీసు డిపార్టుమెంట్‌లో కానిస్టేబుల్స్‌ను రిక్రూట్ చేసుకోవడమే. రెవెన్యూ రిసీట్స్ చూసుకున్నట్లయితే, 2000-01 లో 15.9 శాతం ఉండగా, కరెంట్ ఇయర్‌లో ది 13.7 శాతం రాబోయే సంవత్సరంలో 15.9 ఉంటుంది. ఆ విధంగా యావరేజ్‌గా 13 నుండి 15 శాతం వరకు రెవెన్యూ రిసీట్స్ ఖచ్చితంగా ఉండాలనుకోవడం దరిగింది. ఆ విధంగా మేయిన్‌టేయిన్ చేయగల్గితే, 2005 సంవత్సరం నాటికి మనం సర్‌ప్లస్‌లో పక్కాగా పెట్టుకోవడం జరిగింది. అంచేత ముఖ్యమంత్రిగారు కూడ రెవెన్యూ ఎర్నింగ్ డిపార్టుమెంట్స్‌ను స్ట్రీమ్‌లైన్ చేయడం జరిగింది. క్రింది స్థాయి ఆఫీసర్స్ లెవెల్ నుండి డిస్ట్రిక్ వర్సెస్ డిస్ట్రిక్ట్ కంపెర్ చేస్తున్నాం . ఆఫీసర్స్ వర్సెస్ ఆఫీసర్స్ చేస్తున్నాం . ఆ విధంగా రెవెన్యూరిసీట్స్‌ను విపరీతంగా పెంచగల్గుతునాం . అదే విధంగా ట్యాక్స్ రెవెన్యూ 17.1 శాతానికి పెరిగింది. 2000-01 లో 10.5 శాతం ఉంటే రాబోయే సంవత్సరంలో 15.5 శాతంగా నిర్ణయించడమయింది. ఆంచేత ఈ సంవత్సరం ట్యాక్స్ రెవెన్యూ అన్ని రాష్ట్రాల కంటె కూడ ఎక్కువ అని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

సా.4.20

అదే విధంగా కేంద్ర ప్రభుత్వం యొక్క సెంట్రల్ ట్యాక్సెస్ కలెక్షన్‌తో కంపేర్‌చేసుకుంటే మనం హయ్యస్ట్ పర్సంటేజ్‌లో వున్నాము. మనం దాదాపు 11% ప్లస్ వుంటే, వారు దాదాపు 6% వున్నారు. ఆ విధంగానే మిగతా స్టేట్స్ అయిన కర్ణాటక, తమిళనాడులతో పోల్చి చూసుకున్నపుడు హయ్యస్ట్ గ్రోత్ ఆఫ్ ట్యాక్సెస్ ఇన్ కలెక్షన్స్, మన రాష్ట్రం ముందున్నదని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఒకప్పుడు మనది లో లెవెల్‌లో వుండేది టాక్స్ కలెక్షన్స్‌లో. అందులో ఏ విధమైన అనుమానమూ లేదు. కాని గత సంవత్సరం నుంచి దీనిని పికప్ చేయాలనే ఉద్దేశ్యంతో స్ట్రీమ్‌లైన్ చేసాము. అదే విధంగా టాక్సెస్ పెంచకపోయినప్పుడు కూడా మనం స్ట్రీమ్‌లైన్ చేయడం ద్వారాను, ఎఫిషియన్సీని పెంచడం ద్వారాను టాక్స్ కలెక్షన్స్‌లో గ్రోత్ రేటు పెరిగిందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక నాన్ టాక్సెస్ రెవిన్యూస్‌లో కూడా గ్రోత్ రేట్ పెంచడం జరిగింది. 12.3% లాస్ట్ ఇయర్ వుంటే, ఈ సంవత్సరం 7.9 % వుంటే, రాబోయే రోజులలో 19.5% వుంటుంది. నాన్ ట్యాక్సెస్ రెవిన్యూస్‌ను మీరు సడెన్‌గా రు.250.00 కోట్లకు కొత్తగా పెంచారు, దీని వల్ల ఇక్కడ వున్న ప్రాపర్టీస్‌ను అమ్ముతున్నారు, అక్కడ వున్న ప్రాపర్టీస్‌ను అమ్ముతున్నారు అన్నారు. ఈనాడు కేంద్ర ప్రభుత్వం వారు యు.ఎల్.సి.ను అబాలిష్ చేసారు. మనం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. యు.ఎల్.సి.లో చిక్కుకుపోయిన లాండ్స్ చాలా వున్నాయి. వాటిని ఏమి చేయాలనేది ఆలోచిస్తున్నాము. ఆల్‌రెడీ మేజర్ కన్‌స్ట్రక్షన్స్ వచ్చేశాయి కొన్ని చోట్ల. కొంతమంది కొన్ని చోట్ల పర్మిషన్లు తీసుకున్నారు. మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ కొన్ని చోట్ల వచ్చాయి.

ఇవన్నీ క్యాబినెట్ సబ్ కమిటీ వర్క్ అవుట్ చేస్తుంది. ఈ క్యాబినెట్ సబ్ కమిటీ ఏమి చేయాలి, యు.ఎల్.సి. యాక్ట్ ఏమి చేయాలి అనేదాని మీద డెసిషన్ తీసుకుంటే, అడిషనల్ రెవిన్యూ వస్తుంది. ఆ అడిషనల్ రెవిన్యూ అగ్రికల్చర్‌కు కాని, ఇరిగేషన్‌కు కాని, వీకర్ సెక్షన్స్ ప్రోగ్రామ్సుకు కాని, ఆదరణ పథకం వంటి వాటికి కాని టై అప్ చేసుకోవచ్చును. ఆ విధంగానే షేర్ ఆఫ్ సెంట్రల్ టాక్సెస్ చూస్తే 19 % లాస్ట్ ఇయర్ వుంటే, ఈ సంవత్సరం అది 1.8 %కు దిగిపోయింది. ఒకప్పుడు పాత రోజులలోకి వెళితే ఇంకా ఎక్కువ సెంట్రల్ టాక్సెస్, ట్రాన్స్‌ఫర్స్, డివొల్యూషన్స్ వుండేవి. గ్రోత్ రేటు రాను రాను తగ్గుతూ వుంది.

ఒక వైపు సెంట్రల్ ట్యాక్సెస్ డివొల్యూషన్ తగ్గుతోంది. మరొక వైపు సెంట్రల్ బారోయింగ్స్ పెరుగుతూ వున్నాయి. ఈ రెండింటికీ కొంత కాన్‌ఫ్లిక్ట్ వుంది. దీని గురించి కూడా కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. అందుచేత ఇటువంటి ప్రత్యేక పారామీటర్‌ను కూడా దృష్టిలో వుంచుకుని, ఎక్స్‌పర్ట్ ఐడియా దృష్టిలో వుంచుకుని, ప్రజలు ఇచ్చిన ఐడియాలను దృష్టిలో వుంచుకుని, ప్రభుత్వంలో వుండే డిపార్ట్‌మెంట్స్ ఎక్స్‌పీరియన్స్‌ను దృష్టిలో వుంచుకుని, ఈ కార్యక్రమం ఈ విధంగా వుంటే బాగుంటుంది అనుకుని ఒక ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నాము. ఆ విధంగా సక్సెస్ అవుతామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఈ కార్యక్రమాలు అన్నీ కూడా బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత, ప్రజల దగ్గర నుంచి వచ్చిన ఒపీనియన్స్, మధ్యలో వచ్చిన సలహాలు అన్నిటినీ తీసుకుని చేపట్టడం జరుగుతోంది.

దీని మీద విమర్శలు వచ్చాయి కూడా. కొన్ని కార్నర్స్ నుంచి మంచి విషయాలను కూడా చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఒక ఎక్స్‌పరిమెంట్‌ను చేశాము. ఎక్కడా లేని విధంగా ఒక ఎక్స్‌పరిమెంట్‌ను చేశాము. కొంతమందికి అనుమానాలు వున్నాయి. బడ్జెట్ సీక్రెట్ కదా, ఎందుకు ముందరే పెడుతున్నారని అన్నారు. ఏదీ సీక్రెట్ కాదు ఈ ప్రజాస్వామ్యంలో అనే ఆలోచనతో చేయడం జరిగింది. హిందూ పేపర్‌లో 23-2-2002 నాడు ఒక ఎడిటోరియల్ కూడా వ్రాయడం జరిగింది. ముఖ్యంగా "If the preliminary draft circulated last month represented a fresh exercise in fiscal policy making...." అదే విధంగా "The Finance Minister has done well to acknowledge the importance of inputs from outside the Government machinery based on popular reactions to the Fiscal Reforms Strategy Paper released in January. This will put in a place a system that can be followed by successive Govenemnts and serve as a pattern for other States to follow."

ఈ విధంగా కొన్ని కామెంట్స్ పాజిటివ్‌గా వచ్చాయి, నెగిటివ్ కామెంట్స్ కూడా వచ్చాయి. నెగిటివ్ కామెంట్స్‌ను సీరియస్‌గా తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం దాని మీద వర్క్‌వుట్ చేసి, ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా కొన్ని కార్యక్రమాలను చేపట్టాము. సలహాలు వుంటే చెబితే ఫర్దర్‌గా మోడిఫై చేసుకోవడానికి అవకాశం వుంది. అందుచేత ఫిస్కల్ పాలసీని కూడా రాబోయే 6 సంవత్సరాలకు తయారు చేశాము కాబట్టి వీలైనంత వరకు వాటిని ఇన్‌కార్పొరేట్ చేయడానికి, ఇంప్లిమెంట్ చేయడానికి అవకాశం వుంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఏమైనా ఇచ్చినపుడు దానిని థరోగా చూడవలసిన బాధ్యత వుంది, ఆ విధంగా రెస్పాండ్ కావలసిన అవసరం వుందనేది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈనాడు వున్న పరిస్థితిని ఈ విధంగా అవగాహన చేసుకుని ఈ విధంగా ఎస్టిమేట్ చేసుకుని బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది.

ఇవన్నీ చూసిన తరువాత ఈనాడు మనకు వున్న పరిస్థితిని అవగాహన చేసుకున్నాము. అందుచేత రికూప్ చేయవలసిన అవసరం వుంది. ఎకానమీ విషయానికి నేను తరువాత వస్తాను. ఎకానమీని ఇంప్రూవ్ చేయాలనుకున్నపుడు మనకు రిక్వైర్‌మెంట్స్ చాలా వున్నాయి. అందుచేత స్కీమ్స్ చేపట్టాలి. రికూప్ చేయడానికి ఈ ప్రభుత్వం ఫేజ్డ్ మేనర్‌లో కొన్ని ప్రోగ్రామ్స్‌ను చేసుకోవడం జరిగింది. మనకు వున్న లో గ్రోత్ ఎకానమీని రికూప్ చేసుకుని ఒక లెవెల్‌కు తీసుకు రావలసిన అవసరం వుంది. రికూప్ చేయడమే కాకుండా దానిని సస్టెయిన్ చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానికి వుంది. ఆ విధంగా సస్టెయిన్ చేయగలిగితే, భవిష్యత్‌లో మిగిలిన అన్ని స్టేట్స్ కంటె మనం ముందుకు వెళ్లగలుగుతామనే ప్రధానమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుచేత మనకు రెవిన్యూస్ కావాలి. మనకు రెవిన్యూస్ లేకపోతే ఏ స్కీమ్ ముందుకు నడవదు. డబ్బు కావలసిన అవసరం వుంది కాబట్టి కొన్ని కొన్ని సిస్టమ్స్ ద్వారా ఆ డబ్బును ఏ విధంగా రావాలనేది ఆలోచన చేయడం జరిగింది.

అందుచేత ముఖ్యమంత్రిగారు గవర్నర్స్ అడ్రస్ మీద రిప్లయ్ చెబుతూ స్వామి వివేకానంద కొటేషన్‌ను చెప్పడం జరిగింది. అందులో రెండు విషయాలు మనకు ప్రధానంగా కనిపిస్తాయి. ఈ రోజు వున్న పరిస్థితి, నిన్న తీసుకున్న పాలసీలు కాని, నిన్న వున్న పరిస్థితిని ఈనాడు రిఫ్లెక్ట్ అయ్యే పరిస్థితి That is what he said. "What we are now is the result of our

past actions." అదే విధంగా ఆయన చెప్పిన రెండవ ప్రధానమైన విషయం "Future can be produced by our present actions." మనం ఏమి చెయ్యాలి అనేది ఒకసారి అర్థం చేసుకుని భవిష్యత్‌కు ఏ విధంగా పునాది వేయాలని ఆలోచించినపుడు ముఖ్యంగా రికూప్ చేయాలనే ఆలోచన చేశాము. రెవిన్యూస్ చేశాము, ఇప్పుడు స్టెబిలైజ్ చేయడం జరిగింది.

ఒకసారి చూసినట్లయితే మనకు 'ఓన్ ట్యాక్సెస్ రెవిన్యూస్ టు జి.ఎస్.డి.పి. ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్' – దీనికి సోర్స్ ఎ.పి. ఎకానమీ రెవ్యూ. ఇవన్నీ కూడా తయారు చేయడం జరిగింది. ట్యాక్స్ రెవిన్యూ ఏ విధంగా వుంది, ఏ విధంగా పెరుగుతూ వచ్చింది అనేది ఒక బేస్‌గా తెలుసుకోవలసిన అవసరం వుంది. ఇంతింత కలెక్షన్స్ వచ్చాయి, వీటిని ఏ విధంగా ఖర్చు పెడుతున్నారు అని ప్రశ్న వేయడం జరిగింది. ఇవి ఎట్లా వచ్చాయనేది తెలుసుకోవలసిన అవసరం వుంది. 1990-91 నుంచి 1994-95 వరకు చూసినట్లయితే కేవలం రు.15,150 కోట్లు టాక్స్ రెవిన్యూ వుండేది. అది ఇంచుమించు 1997-98 నుంచి 2001-2002 సంవత్సరానికి ఈ 4 సంవత్సరాలలో చూసినట్లయితే, రు.46,109 కోట్లు అదనంగా టాక్సెస్ వచ్చాయి. అంత వేరియేషన్ వుంది. 1995-96, 1996-97, 1997-98 లో రు.4800 కోట్లు చూపించాము. ప్రొహిబిషన్ ఇయర్ కాబట్టి పెద్దగా లేదు. అది కూడా కలుపుకుంటే ఇంకా ఎక్కువగా వుంటుంది.

1995 నుంచి ఇప్పటి వరకు వున్న ట్యాక్స్ కలెక్షన్, పాత సంవత్సరాలతో పోల్చి చూసుకుంటే ట్యాక్స్ కలెక్షన్స్ విపరీతంగా పెరిగాయి. దానితోపాటు ఎక్స్‌పెండిచర్ కూడా విపరీతంగా పెరిగింది. ఎక్స్‌పెండిచర్ భారీ ఎత్తున పెరుగుతూ వెళుతూ వుంటే, ట్యాక్స్ కలెక్షన్ కూడా భారీ ఎత్తున వెళుతూ వుంటే, మధ్యలో కొంత గ్యాప్ వుండడంవల్ల ఆ గ్యాప్‌ను ఫిలప్ చేసుకోవడం కోసం కావలసిన బారోయింగ్స్‌ను తీసుకోవడం జరిగింది. ఆ విధంగా జి.ఎస్.డి.పి. కూడా యాజ్ పర్సంటేజ్ ఆఫ్ టాక్స్ రెవిన్యూ 6.97% 1990-91 - 1994-95 మధ్య వుంటే, 1997-98 - 2001-02 కి 7.5% వుంది. ఒక వేళ ప్రొహిబిషన్ వున్న పీరియడ్ కూడా చూసుకుంటే, ఆల్‌మోస్ట్ 6.97% వుంది ట్యాక్స్ కలెక్షన్ రెవిన్యూ గ్రోత్ రేట్, యాజ్ పర్సంటేజ్ ఆఫ్ జి.ఎస్.డి.పి.

ఈ విధంగా ప్రతీదీ కూడా కాలిక్యులేట్ చేసుకున్నాము. చేసి, టాక్సెస్ పెంచాలనే ఆలోచన ఈనాడు ప్రభుత్వానికి వుంది కాబట్టి టాక్సెస్ పెంచకుండా రెవిన్యూస్ కలెక్షన్‌ను పెంచుకోవడం జరిగింది. అదే కాకుండా మరొక వైపున యూనిఫామ్ రేట్స్ వచ్చాయి. రేపటి నుండి వ్యాట్ వస్తుంది. దీంట్లో నేషనల్ పాలసీగా కొన్ని మాడిఫికేషన్స్, వేరియేషన్స్ సహజంగా వస్తాయి. కొన్ని చోట్ల ఇబ్బందులు వుండవచ్చు, కొన్ని చోట్ల కంటే పెరిగే పరిస్థితి రావచ్చు.
సా 4 . 30

ఇది యూనిఫాం పాలసీగా దేశమంతా మొత్తం అన్ని స్టేట్స్ అబ్జర్వ్ చేస్తున్నా రు . కాని ప్రతి స్టేట్ ఎవరికి వారు ట్యాక్స్ పెంచుకుంటూ పోతే కాంపిటీషన్ రేటు దెబ్బ తింటాయనే ఉద్దేశ్యంతో గత 2 సంవత్సరాల నుండి యూనిఫాం రేట్లు వచ్చాయి . దానిప్రకారం ట్యాక్సెస్ పెట్టుకున్నాము . మనతోపాటు మిగతా స్టేట్లు కూడా పెట్టుకున్నాయి . రేపు 2003 ఏప్రిల్ నుండి వ్యాట్ రాబోతున్నది . దానికి మనం కమిట్ అయి వున్నాము . దీనవలన ఇనీషియల్‌గా సమస్య వచ్చినా తరువాత ప్రయోజనం ఉంటుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ట్యాక్స్ కలక్షన్స్ ఆ విధంగా ఇంప్రూవ్ చేసుకున్నాము . 2000 నుండి 2003 వరకు చూస్తే ట్యాక్స్ రెవిన్యూ హై గ్రోత్ సంపాదించింది . గ్రోత్ రేటు లో నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకోగలిగాము . నాన్ ప్లాన్‌ను 10 శాతం లోపల ఉంచగలిగాము . క్యాపిటల్ లోన్లు పెంచుకున్నాము . క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచి, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకుని రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ కొంతవరకు కంట్రోల్ చేసుకుని టోటల్ ఎక్స్‌పెండిచర్ కంట్రోల్ చేసుకుంటున్నాము . ఎఫెక్టివ్ ఎక్స్‌పెండిచర్ చేస్తున్నాము ఇది స్పష్టంగా కనిపిస్తున్నదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఇతర రాష్ట్రాల ఓన్ ట్యాక్స్ రెవిన్యూ ఇది కంపేరిజన్ చెప్పాల్సిన అవసరం ఉంది . ఒకప్పుడు మన పరిస్థితి ఒక లో లెవెల్లో ఉండేవారం . ట్యాక్సెస్ రెవిన్యూ డెవలప్‌మెంటు ఏ రకంగా

చూచినా చాలా తక్కువగా ఉండేది . ముఖ్యమంత్రిగారు అనేక కార్యక్రమాలు చేపట్టడం వలన ఒకవిధమయిన ఎకానమీ ఇంప్రూవ్ అయింది . దీనితోపాటు కలక్షన్స్ పెరుగుతున్నాయి . ఆ విధంగా ఎక్స్‌పెండిచర్ పెరుగుతోంది రిటరన్స్ వస్తున్నాయనేది గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఈ నిర్ణయాల వలన మిగతా స్టేట్స్ అంటే డెవలప్డ్ స్టేట్స్ కర్ణాటక గానీ, గుజరాత్ గానీ, మహారాష్ట్ర, తమిళనాడు వంటి స్టేట్స్ పారా మీటర్స్‌తో సమానంగా రాగలిగామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . కొన్నిచోట్ల మొదటిస్థానం, కొన్నిచోట్ల రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ స్థానాలలో కూడా ఉన్నాము . ఒకప్పుడు భారతదేశంలో 20వ స్థానంలో ఉండే ఆంధ్రప్రదేశ్ మొదటి 5 స్థానాలలోకి వచ్చిందా లేదా అనేది గౌరవసభ్యులు గుర్తించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను . వేరియస్ పారా మీటర్స్ చూచి ఓన్ ట్యాక్స్ రెవిన్యూ మిగతా స్టేట్స్ రెవిన్యూతో కంపేర్ చేసుకుంటే ఎస్ ఎస్ డి పి ప్రకారం ఆంధ్రప్రదేశ్ 8 . 2 , బీహార్ 5 . 8, హర్యానా 8 . 5, అస్సాం 5 . 7, మహారాష్ట్ర 8 . 1, కర్ణాటక 9 . 1, ఒరిస్సా 5 . 2, పంజాబ్ 7 . 2, రాజస్థాన్ 7.7, తమిళనాడు 9 . 4, ఉత్తరప్రదేశ్ 5 . 7, వెస్ట్‌బెంగాల్ 4 . 2, మన ఎస్ ఎస్ డి పి ట్యాక్స్ రెవిన్యూ ఎక్కువగా ఉండవలసిన అవసరం ఉంది . దాని పర్సంటేజి కూడా ఎక్కువ ఉండాలి . మనది 8 . 2 ఉంటే మనకంటే ఎక్కువగా కర్ణాటక, తమిళనాడు, వంటి మనకంటే ముందున్న రాష్ట్రాలతో ఇంచుమించు కొద్ది తేడాలున్నాయి . దీంట్లో మనకు 1999-2000 పీరియడ్ మాత్రమే చెప్పడం జరిగింది . దీని తరువాత 2000 - 2001, 2001-2002 ఇంకా రావలసి ఉంది . గత సంవత్సరం గాని సంవత్సరం గానీ చూస్తే కర్ణాటక, తమిళనాడు కంటే మన ట్యాక్స్ కలక్షన్ గ్రోత్ ఎక్కువగా ఉంది . అంటే రాబోయే పబ్లిష్ చేయబోయే లెక్కల్లో మనం మొదటిస్థానంలో ఉంటామని గౌరవసభ్యులకు కాన్ఫిడెంట్‌గా చెప్పగలుగుతాను . పాతసిస్టంలో 20వ స్థానంలో ఉండేవారం ఇప్పుడు ఇంచుమించు మొదటి నుండి మూడు నాలుగు స్థానాల వరకు రాబోతున్నాము అంటే మన నిర్ణయాల వలన, మనం చూపించిన శ్రద్ధ వలన అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఈ సంవత్సరం కరంటు కలక్షన్స్ 11 . 5 వరకు మనం ఉంటే సెంట్రల్ ట్యాక్స్ రేటు 6 శాతం ఉంది . ఆ విధంగా మన గ్రోత్‌రేటు సిస్టం ఎస్టిమేట్ చేస్తే రాబోయే రోజులలో అన్ని స్టేట్స్‌ను అధిగమించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఈ విధంగా చేయడం జరిగింది . ఈ విషయాలు గౌరవసభ్యుల ముందు ఉంచవలసిన బాధ్యత నా మీద ఉంది . కొన్ని అపోహలు ఉన్నాయి, మిగతా రాష్ట్రాలకంటే చాలా వెనుకబడి వున్నామనే భావన ఉంది . ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేస్తే మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్ అభివృద్ధి చెందిన రాష్ట్రాలుగా గుర్తించబడ్డాయి . ఈ సంవత్సరం జనవరి 2002 వరకు కమర్షియల్ ట్యాక్సెస్ కలక్షన్ లో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉంది . మన ట్యాక్సెస్ పెంచలేదు . కలక్షన్ ఎఫెక్టివ్‌గా చేయడం, బాగా మానీటర్ చేయడం ద్వారా ఇంప్రువ్‌మెంట్ చేయడం జరిగిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ముఖ్యమంత్రిగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకుని, వీటిని స్ట్రీమ్‌లైన్‌చేసి ఈవిధంగా చేస్తే బాగుంటుంది ప్రజలమీద భారం పడకుండా రెవిన్యూ పోగుచేయాలనే ఆలోచన చేసిన తరువాత గత రెండు సంవత్సరాల నుండి ఈ విధమైన అభివృద్ధి కనిపించిందని తెలియజేస్తున్నాను . కమర్షియల్ ట్యాక్సెస్ ఆంధ్రప్రదేశ్ 7 . 8 శాతం, కర్ణాటక 7 . 7, తమిళనాడు 2 . 24, గుజరాత్ 0 . 37, మహాంష్ట్ర 2 . 11, కేరళ 4 . 65, ఎక్సయిజ్ 35 శాతం జనవరి 2002 నాటికి మనం మొదటిస్థానంలో ఉన్నాము, కర్ణాటక 7 శాతం, తమిళనాడు 15, మహారాష్ట్ర 7, కేరళ (-) 2 లో ఉంది . ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి మనం మొదటిస్థానంలో 6 . 54 ఉంది ఆర్‌టిసితో కలిపి 25 . 17 ఉన్నాము, గుజరాత్ 10 . 52, మహారాష్ట్ర 17 . 50, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కూడా ఆల్ ఇండియా లెవెల్లో మనం మొదటిస్థానంలో వున్నాము . మనకు 16 . 66 శాతం, కర్ణాటక 15 . 07, తమిళనాడు 15 . 97, మహారాష్ట్ర 6 . 39, కేరళ 5 . 24, మైన్స్ అండ్ జియాలజీకి సంబంధించి 18 . 05 మొదటిస్థానంలో మనం ఉన్నాము . కర్ణాటక 14 . 25, తమిళనాడు5 . 66 , మహారాష్ట్ర (-) 11 . 14 . ఫారెస్ట్ చూస్తే మొదటిస్థానంలో వున్నాము . (-) 35 .02, మిగతా అనిన స్టేట్స్ గ్రోత్ కూడా మైనస్‌లోనే ఉంది . తమిళనాడు (-) 88 1, కర్ణాటక (-) 18 .7, మహారాష్ట్ర (-)81 .2, కేరళ (-) 20 . 80 . ఈ విధంగా మిగతా అన్ని ముఖ్యమైన స్టేట్స్‌తో కంపేర్ చేసుకుంటే ఈ సంవత్సరం అన్ని స్టేట్స్‌కంటే మన రెవిన్యూ కలక్షన్స్ చాలా బ్రహ్మాండంగా ఉండడం జరిగింది . దానివలన గ్రోత్‌రేటు పెరిగింది అందువలన కాంపౌండ్ గ్రోత్‌రేటు కూడా మనది

ఎక్కువగా ఉందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . నేషనల్ యావరేజ్ 6 శాతం కాగా మనది 11 శాతం ఉండడం జరిగింది . ఈ సంవత్సరం మనం యావరేజ్ మీద 11 . 18 పర్సంట్ సేల్స్‌ట్యాక్స్ సాధించాము . ఈ సంవత్సరం చాలా విపరీతమైన పరిస్థితి ఉన్నప్పటికీ 900 మండలాలను డ్రౌట్ మండలాలు ఉన్నాయి . ఖరీఫ్ పూర్తిగా డ్యామేజి అయింది . ల్యాండ్‌రెవిన్యూ కలక్షన్ లేదు . నాలా షార్ట్‌ఫాల్ వచ్చింది . రెవిన్యూ కలక్షన్ 11 . 18 శాతం మెయిన్‌టెయిన్ చేశామంటే, ఇది ప్రభుత్వం చేసిన ఎఫర్ట్, సిస్టంను స్ట్రీమ్‌లైన్ చేయడంద్వారా ఎటువంటి ట్యాక్స్ వేయకుండా మిషనరీని గేరప్ చేయడం ద్వారా సాధించడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .

సా.4.40

ఇది పర్ఫామెన్స్ కాదా అని అడుగుతున్నాను. ట్యాక్స్‌లు పెంచి, రెవెన్యూని పెంచుకోవడమన్నది వేరే సంగతి. ట్యాక్స్ వేయకుండా కలక్షన్ పెంచుకోవడాన్ని అందరూ అప్రీషియేట్ చేయాల్సిన అవసరం వుంది. ఇ.ఎఫ్.ఆర్. గురించి 'వ్యాట్' గురించి చెప్పడం జరిగింది. ఇ.ఎఫ్.ఆర్. ప్రవేశపెట్టినప్పుడు యూనియన్ టెరిటరీలతో, మిగిలిన రాష్ట్రాలతో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. వీలైనంత వరకు సార్టవుట్ చేశాము. పాండిచ్చేరి, కర్నాటక వద్ద కొన్ని కొన్ని కమాడిటీస్ విషయంలో ప్రాబ్లమ్స్ వచ్చాయి. వాటిని సార్టవుట్ చేయడం జరిగింది. దీనివల్ల, లీకేజస్ తగ్గి ట్యాక్ కలక్షన్ ఇంప్రూవైందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ, మన దగ్గర కమాడిటీస్‌పై ట్యాక్సులు చాలా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. యూనీఫామ్ ఫ్లోర్ రేట్లు వచ్చిన తరువాత, రీ స్ట్రక్చర్ చేయడంలో కొన్ని స్టేట్స్‌లో కొన్ని కొన్ని కమాడిటీలు పెరగవచ్చు, కొన్ని కొన్ని కమాడిటీలు తగ్గవచ్చు. దాదాపుగా నాలుగు క్యాటగిరిలలో యూనిఫామ్‌గా ట్యాక్స్ వేయడం జరుగుతోంది. ఆ ప్రకారంగా అందరూ ఫాలో కావాల్సి ఉంది. పెట్రోలియం ప్రొడక్టుల విషయంలో మన దగ్గర రేట్లు ఎక్కువగా ఉండవచ్చు. కానీ కామన్ మ్యాన్ పై పడే ట్యాక్స్ ఏదైతే ఉందో, అది పడకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది తెలియజేస్తున్నాను. యూనిఫామ్ రేట్లు అమలు చేయడంలో కామన్ మ్యాన్ ఎఫెక్ట్ కాకుండా చాలా కేర్ తీసుకొంటున్నాము. ముఖ్యమంత్రి గారు తెచ్చిన ట్యాక్స్ రిఫామ్స్‌లో యూనిఫామ్ రేట్లలో అనుకొన్న మేరకు యింప్లిమెంటేషన్‌లో సక్సెస్ అవుతున్నాము. ఇనీషియల్‌గా పాండిచ్చేరి, కేరళ, కర్నాటక, వెస్ట్‌బెంగాల్ రాష్ట్రాలతో కొన్ని సమస్యలు ఉండేవి. వాటిని సార్టవుట్ చేశాము. ఇప్పటికి కొన్ని సమస్యలు పాండిచ్చేరితో ఉన్నాయి. నేషన్ వైడ్‌గా ట్యాక్సు కలెక్షన్ ఇంప్రూవ్ చేయాలి. అడిషనల్‌గా భారం వేయకుండా, ట్యాక్స్ పాలసీలను మాడిఫై చేసుకొంటే బాగుంటుంది. ముఖ్యమంత్రి గారు ఆనాడు ఫైనాన్స్‌మినిస్టర్‌గా ఉన్నప్పుడు అడ్వాన్స్‌డ్ కంట్రీస్‌కి వెళ్లి 'వ్యాట్' గురించి స్టడీ చేశారు. వారిచ్చిన సలహాలు, దేశంలో ఉండే ఎక్స్‌పర్ట్స్ ఇచ్చిన సలహాలు, సూచనలను తీసుకొని వ్యాట్‌ని ఇంట్రడ్యూస్ చేయాలని నేషనల్ పాలసీగా తీసుకోవడం జరిగింది. గత నెలలో మీటింగ్స్ ఏర్పాటుచేశారు. ఇంకా కొన్ని రాష్ట్రాల్లో ప్రిపరేషన్ లేటౌతోంది. మనం రెడీగా ఉన్నాము. అసలు ఇది ఏప్రియల్2001లో, మొదలు కావాల్సినది, 2002 ఏప్రియల్‌కి వచ్చింది. 2002-03వరకని చాలా స్టేట్స్ టైమ్ అడిగాయి. దానికి అన్ని రాష్ట్రాలవారెట్లా అంటే అంట్లానే అని అన్నాము. వ్యాట్ వస్తే మనకు ఇనీషియల్‌గా కొన్ని సమస్యలు వస్తాయి. అప్పుడు ట్యాక్స్ రైజ్ కాదు. నేషన్ అంతా రీస్ట్రక్చరింగ్ జరుగుతుంది. అప్పుడు ట్యాక్స్ ఏ కమాడిటీలపై ఎట్లా ఉంటాయో తెలుస్తుంది. నేషన్ వైడ్‌గా సిమిలర్ పాలసీ ఉంటుంది. దానికి కట్టుబడి ఉన్నాము. దాని వల్ల పేద వారిపై ట్యాక్స్ వేయకుండా, మనపై అధికంగా బర్డెన్ పడకుండా, మనకు ఎక్కువ ట్యాక్స్ వచ్చే అవకాశం ఉంది. వ్యాట్ వల్ల ఇనీషియల్‌గా వచ్చే ఇబ్బందుల వల్ల, కొంత రెవెన్యూ లాసెస్ వస్తాయని ఆలోచన చేశాము. రెవెన్యూ లాస్‌ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియానే భరించాలని అన్ని రాష్ట్రాల వారం చెప్పాము. దానిపై వారు వర్కౌవుట్ చేస్తున్నారని తెలియజేస్తున్నాను. ఈ సందర్భములో స్టేట్ ఓన్ రెవెన్యూస్ పెంచడానికి విధానాలు అడిగాము. ఈనాడు సర్వీసెస్‌కి సంబంధించినంత వరకు పార్టీలకు అతీతంగా అని రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్టేట్స్ అన్నిటికి ఇవ్వాలని అడిగారు. రాజ్యాంగం తయారు చేసేప్పుడు సర్వీసెస్ గురించి మెన్షన్ చేశారు. ఒక ప్రొవిజన్ పెట్టారు. ఆర్టికల్ 248 ప్రకారంగా ఏవైతే కమాడిటీస్ మెన్షన్ చేయలేదో, ఆ మెన్షన్ చేయనటువంటి లిస్ట్‌లో స్టేట్ యూనియన్ లిస్ట్, కాంకరెంట్ లిస్ట్‌లో లేని ఐటమ్స్ ఏవైతే ఉంటాయో, అవి సెంట్రల్ గవర్నమెంట్ తీసుకు వచ్చి రాజ్యాంగంలో రెసీడ్యువల్ పవర్స్ క్రింద పెట్టడం జరిగింది. ఆర్టికల్ 248లో రెసీడ్యువల్ పవర్స్ ఏవైతే ఉన్నాయో అవి స్టేట్‌కి ఇవ్వాలని మొట్ట మొదట నుండి అడుగుతున్నాము. మన

ముఖ్యమంత్రి గారు, మిగతా రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా అడగడం జరిగింది. దానిని కొంత వరకు చేయడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెటులో దాదాపు వారికి ఆరువేల కొట్ల రూపాయల వస్తాయి. ఆ డీటేల్స్ అన్ని తరువాత చెబుతాను. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సర బడ్జెటుకి ఇంచుమించు 67 శాతం పెరిగింది. నేను సెంట్రల్ గవర్నమెంట్ బడ్జెటు చూశాను. 67శాతం ఈ సర్వీస్ ట్యాక్సెస్ పైన వారికి వస్తుంది. అంటే దాదాపు 6 వేల కోట్ల పైచిలుకు వారికి వస్తుంది. దీంట్లో మన స్టేట్‌కి గాను రూ.138 కోట్లు మాత్రమే వస్తుంది. ఇది చాలా తక్కువ అమౌంటు. ఒక వేళ యూనియన్ లిస్ట్‌కి సంబంధించిన ఐటమ్స్ కొన్ని మేజర్ ఐటమ్స్ పెట్టుకొని స్టేట్ లిస్ట్‌లో కాంకరెంట్ లిస్ట్‌లో రిసిడ్యువల్ పవర్స్ స్టేట్స్ గవర్నమెంట్‌కి ఇస్తే, స్టేట్ రెవెన్యూస్ రీకూప్ అవుతాయని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఫైనాన్స్ మినిస్టర్ గారితో, ప్రధాన మంత్రి గారితో మాట్లాడారు. హై పవర్ కమిటిలో కుడా నేను అనేక పర్యాయాలు మాట్లడానని తెలియజేస్తున్నాను. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ గురించి చెప్పాను మళ్లీ చెప్పాల్సిన అవసరం లేదు. ఆ విధంగా కొన్ని కొన్ని నిర్ణయాలు తీసుకొంటే స్టేట్ రెవెన్యూస్ పెరుగుతాయి. 11వ ఆర్థిక సంఘం గురించి చెప్పారు. 50 శాతం డివొల్యూషన్ రాష్ట్రాలకు ఇవ్వాలని అంటున్నాము. మనం 80 శాతం ఎక్స్‌పెండిచర్ చేస్తున్నాము. సెంట్రల్ గవర్నమెంట్ 20 శాతం ఎక్స్‌పెండ్ చేస్తున్నారు. కలక్షన్ 80 శాతం అక్కడికి వెళుతున్నాయి. 20శాతం మనకు వస్తున్నాయి. ఈ రేషియో దృష్టిలో పెట్టుకొని మనము, సెంట్రల్ గవర్నమెంట్ ట్యాక్సులు వేసుకొంటూ వెళితే హెవీ బర్డెన్ పరిశ్రమల పై పడుతుంది. దీనిని రెక్టిఫై చేయాలి. డివాల్యుషన్ పర్సెంటేజీ ఉంది. 29శాతం నుండి 50 శాతం చేయాలని అంటున్నాము. అది చేస్తే అధికంగా రెవెన్యూ వచ్చే అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం స్మాల్ సేవింగ్స్ విషయంలో రెండు వేల కోట్ల రూపాయలుగా టార్గెట్ పెట్టుకోవడం జరిగింది. అది ఎచీవ్ చేస్తాము. నర్సింహయ్య గారు మాట్లాడుతూ, ఎక్కడి నుండో ఋణాలు తెచ్చుకొనే బదులు స్మాల్ సేవింగ్స్ వారి నుండి లోన్స్ తీసుకొంటే బాగుంటుందని అన్నారు. వరల్డ్ బ్యాంకుతో పోలిస్తే స్మాల్ సేవింగ్స్‌లో ఇంట్రస్ట్ ఎక్కువగా ఉంటుంది. ఒక సంవత్సరంలోనే తిరిగి పే చేయాల్సిన అవసరం ఉంటుంది. వారికి మనం పే చేయాల్సినది చూస్తే ఎక్కువగా ఉంటుంది. అందులో నెగెటీవ్ బ్యాలెన్స్‌లు వచ్చే సందర్భాలు ఉన్నాయి. అలా కొన్ని సమస్యలు వచ్చాయి. అయినప్పటికీ బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాము. రెండువేల కోట్ల రూపాయలు టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది. దాని కంటే ఎక్కువగా ఎచీవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. 2002-03వ సంవత్సరానికి సంబంధించి కేంద్రంలో ఫైనాన్స్ మినిస్టర్ పెట్టిన బడ్జెటులో ఒక డిమాండ్ ఉండేది. 80 శాతం నుండి 90 శాతం చేయమని, ఇంట్రస్ట్‌రేటు 11శాతం ఉండగా, దాన్ని మరో రెండు శాతానికి తగ్గిస్తే బాగుంటుందని అన్నాము. మొన్న బడ్జెటులో 80 శాతం నుండి 90 శాతం టోటల్ నెట్ కలక్షన్ ఉంది. అది స్టేట్ గవర్నమెంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేయడానికి వప్పుకోవడం జరిగింది. దాని వల్ల రెవెన్యూ కొంత వరకు వచ్చే అవకాశం ఉంది. అది సరిగా క్యాలిక్లేట్ చేయాలి. 11శాతం ఇంట్రస్ట్ రేటుని .5 శాతం మాత్రమే తగ్గించడం జరిగింది. మరో రెండు శాతం తగ్గిస్తే బాగుండేది. ఆ విధంగా తగ్గించమని అన్ని రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. స్మాల్ సేవింగ్స్ బారోయింగ్స్‌లో, మనకు వచ్చే కలెక్షన్ నుండి మనకు కొంత అమౌంటు వచ్చే సాంప్రదాయం మొన్నటి వరకు ఉండేది. ఇప్పుడు వంద శాతం వస్తుంది. ఆటోమెటిక్‌గా రెవెన్యూ క్రింద వస్తుందని తెలియజేస్తున్నాను. కాకపోతే మనం హై ఇంట్రస్ట్‌తో రీ పే చేయాలి. అందుచేత బారోయింగ్స్ క్రింద తెచ్చుకోవడం కాదు. ఇది ఆటోమెటిక్ ట్రాన్‌జాక్షన్. మీరన్నట్టు ఇంకో బ్యాంకుకో ఎక్కడికో వెళ్లి బారోయింగ్స్ చేసుకోవడం ఏమీ ఉండదు. ఆటోమెటిక్‌గా చేసిన కలక్షన్స్‌లో మన పర్సంటేజీ మనకు వస్తుంది దానిపై ఇంట్రస్ట్ కట్టాల్సిన అవసరం ఉంది. This is my clarification to the Hon'ble Member. Net Domestic Savings Ratio చూస్తే అన్ని కంపారిజన్స్‌తో నేషనల్ ఆవరేజీగా 13.9 ఉంటే, ఆంధ్ర ప్రదేశ్ ఆవరేజీ 14.4 ఉంది. స్మాల్ సేవింగ్స్ ఇంప్రూవ్ చేయడానికి ఒకప్పుడు ప్రాబ్లం ఉండేది. ఎవరైతే సేవింగ్స్ చేసుకొంటున్నారో వారికి ఇంట్రస్ట్ రేటు ఎక్కువ లేకపోతే, కలెక్షన్స్ దగ్గర సమస్యలు వచ్చేవి. కరంట్ ఇయర్‌లో ఫస్ట్ క్వార్టర్‌లో ఇబ్బంది పడ్డాము. బ్యాంకు ఇంట్రస్టు రేటు తక్కువగా ఉంది. ఎవరైతే సేవింగ్స్ చేసుకోవాలని అనుకొన్నారో వారు బ్యాంకు ఇంట్రస్ట్ రేటు తక్కువగా ఉందని, ఇక్కడికి వచ్చే బదులు అక్కడికి వెళ్లారు. ఆ విధంగా ఒక క్వార్టర్‌లో చేయాలంటే ఇబ్బంది వచ్చింది. తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో చేసినప్పుడు రెండూ ఈక్వల్‌గా చేయడం

జరిగింది. ఇప్పుడు మళ్లీ స్మాల్ సేవింగ్స్ ఇంప్రూవ్ అయ్యాయి. ఆ విధంగా ఆ చర్యలు తీసుకొంటున్నాము. అవేర్‌నెస్ ప్రోగ్రామ్ కూడా చాలా డీటేల్డ్‌గా చేస్తున్నాము.

సా.4 50

అందుచేత మనకు వున్నటువంటి స్మాల్ సేవింగ్స్‌ను బాగా పెంచాలి. ప్రజలలో అవేర్‌నెస్ కలగాలి. ఎక్కువగా మిడిల్, బిలో మిడిల్ క్లాస్ పీపుల్ వున్న చోట వారిలో వున్న సేవింగ్ కెపాసిటీని బట్టి ఈ కార్యక్రమం వచ్చింది. అందువలన మనకు ఇన్వెస్ట్‌మెంట్ రూపంలో వస్తున్నది. అందువల్ల దీనికి మనం ప్రాముఖ్యత యివ్వడం జరిగింది . అదేవిధంగా హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ఈ సేవింగ్స్‌ను కలెక్ట్ చేసుకునేందుకు మొబైల్ యూనిట్ వుంది. అది ఒక కాలనీ నుంచి మరొక కాలనికి స్వయంగా వెళ్లి కలెక్షన్స్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా చేయడం వల్ల రోజుకు రూ. 80 వేల నుండి రూ. 90 వేల వరకూ కలెక్షన్ చేసే పరిస్థితి , అవకాశం మనకు వుంది. దీనిని స్టేట్ వైడ్‌గా ఇంప్లిమెంట్ చేయాలని ఆలోచిస్తున్నాము. నెట్ కలెక్షన్స్ మీద ప్రస్తుతం అర శాతం తగ్గించినప్పటికీ కూడా ఇంకా మిగతా ఒకటిన్నర శాతం కూడా తగ్గించినట్లయితే మనకున్నటువంటి ఇంట్రెస్టు బర్డెన్ తగ్గుతుంది. ఆ విధంగా కొంతవరకు దీనివల్ల మనకు ఎడ్వాంటేజ్ వుంటుందని , గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు విన్నవించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సెంట్రల్ నుంచి వచ్చే , ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చే డీవాల్యూషన్‌ను చూసినట్లయితే 2001లో 19 శాతం వుంటే, 2001-02 కి వచ్చే సరికి టెంటెటివ్‌గా 1.76 శాతం తక్కువకు పడిపోయింది. ఆ విధంగా ప్లానింగ్ కమిషన్ ఇచ్చే నార్మల్ ప్లాన్ అసిస్టెన్స్ కూడా 28.21 శాతం వుండేది, ఇప్పుడు మైనెస్ 10.85 శాతం పడిపోయింది. అలాగే నాన్ ప్లాన్ లోన్స్ అండ్ గ్రాంట్స్‌లో 39.81 శాతం వుండేది ఇప్పుడు మైనెస్ 21.35 శాతం పడిపోయింది. ఒక వైపు డివెల్యూషన్స్ పడుతున్నాయి. అదే విధంగా సెంట్రల్ లోన్స్ పెరుగుతున్నాయి. అదే విధంగా నార్మల్ సెంట్రల్ అసిస్టెన్స్ కుడా తగ్గుతూ వుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. I am trying to say that ఒక వైపు స్టేట్ రెవెన్యూస్‌ని బాగా కాన్‌సెన్‌ట్రేట్ చేయడం వల్ల ముఖ్య మంత్రి గారు ప్రతి వారం ఒక డిపార్ట్‌మెంట్‌ను తీసుకుని స్ట్రీమ్‌లైన్ చేయడం వల్ల అడ్మినిస్ట్రేషన్ మిషనరీస్‌ను వేకప్ చేయడం వల్ల మన రెవెన్యూస్ గ్రోత్ విపరీతంగా పెరుగుతున్నది. We are standing first in the country. అదే విధంగా సైమల్టేనియస్‌గా మనం డెవెల్యూషన్స్ మనకు అనుకున్న విధంగా వచ్చినట్లయితే ఈ రెండూ కలిసినట్లయితే రెవెన్యూస్ ఇంకా బాగా వచ్చే అవకాశం వుంది . దీని వల్ల మనం బారోయింగ్స్ ను తగ్గించుకోవడానికి అవకాశం వుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అందుచేత ఇంటర్ స్టేట్ డివెల్యూషన్స్ ఆఫ్ రెవెన్యూస్ కూడా చూసినట్లయితే, This is R.B.I's publication. ఇది ఫైనాన్స్ కమిషన్స్ ట్రాన్స్‌ఫర్స్ 10వ ఫైనాన్స్ కమిషన్. 11వ ఫైనాన్స్ కమిషన్ కు మొత్తం 71.5 శాతం గ్రోత్ ఉంది. అదే విధంగా బీహార్‌కు 130.1 శాతం, కర్ణాటక 87.2 శాతం, మధ్య ప్రదేశ్ 117.5 శాతం, ఒరిస్సా 113.8 శాతం, రాజస్థాన్ 106.9 శాతం, తమిళనాడు 61.7 శాతం, ఉత్తర ప్రదేశ్ 117.1 శాతం, వెస్ట్ బెంగాల్ 135.1 శాతం . ఈ విధంగా ఇంచుమించు చాలా స్టేట్స్‌కి ఎక్కువ శాతం గ్రోత్ కనపడుతున్నది ఈ ఇం టెన్సిటీ డెవెల్యూషన్స్‌లో మనకు వస్తున్నది . మనది పర్ఫామింగ్ స్టేట్. మన ఎక్స్‌పెండిచర్ ఎక్కువ వుంది . మనం కొన్ని రిఫార్మ్స్ చేపట్టాము. వాటితోబాటు కొంత పర్ఫామెన్స్ చూపించగలిగాము. అందుచేత పర్ఫాం చేసే స్టేట్స్‌కి ఎక్కువ డెవెల్యూషన్స్ రావాలన్న ఆర్గ్యు మెంట్‌ను 11 వ ఫైనాన్స్ కమిషన్ ముందు పెట్టడం జరిగింది . వాళ్లు ఆ ఆర్గ్యుమెంట్‌ను కన్సిడర్ చేయక పోవడం వల్ల కొంచెం నష్టం వస్తే, ముఖ్య మంత్రులు కొందరు కలసి మళ్లీ రెప్రజెంటేషన్ చేశారు. దానివల్ల ఏదో ఒక డెసిషన్ తీసుకున్నారు. కానీ అందువల్ల పెద్ద లాభం రాలేదని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం ఓన్లీ , రఫ్‌లీ రూ. 48 కోట్లు వారు చూపించారు. రాబోయే సంవత్సరంలో కూడా ఇంచుమించు అలాగే వుంది. అంతకంటే ఎక్కువ డెవెల్యూషన్ రావడం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అందుచేత రీసెంట్‌గా ఎకనామిక్ సర్వే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మొన్న 2001-02 లో పార్లమెంట్‌లో పెట్టడం జరిగింది. Resources transferred to the State over the years -- 1998-99 లో 18.91 శాతం ఉంటే, మొత్తం all

States put together  ఇది 2002-03 వచ్చేసరికి 9.79 శాతానికి పడిపోయింది. ఈ విధంగా వస్తున్న ఇబ్బందులు, మనకు వచ్చే ఇన్‌ఫ్లో బాగా తగ్గిపోతున్నదనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. అందువలన బారోయింగ్స్ తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడింది. దానివలన హైకాస్ట్ బారోయింగ్స్ వల్ల ఇంట్రస్ట్ పేమెంట్స్ కూడా పెరుగుతున్నాయి. ఆ విధంగా స్టేట్ బడ్జెట్ మీద ఇంట్రస్ట్ పేమెంట్ భారం పడిందని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుచేత వడ్డీ ఓవరాల్‌గా రెడ్యూస్ చేయమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అదేవిధంగా లా అండ్ ఆర్డర్ లో దాదాపు రూ. 3 వేల కోట్లు వరకు కూడా 11 వ ఫైనాన్స్ కమిషను వరకూ ఖర్చు పెట్టడం జరిగింది 11 వ ఫైనాన్స్ కమిషన్‌లో డిస్కషన్ జరిగేపుడు మా ఆఫీసర్స్ అంతా వెళ్లి రిప్రజెంట్ చేశారు. లా అండ్ ఆర్డర్ కు ఖర్చు పెట్టిన దానిని జమ్మూ , పంజాబ్‌లలో ఏ విధంగా వైవ్ చేశారో అలాగే ఇది కూడా వైవ్ చేయవలసిందిగా అడగడం జరిగింది. కానీ దాని మీద ఏ విధమైన డెసిషన్ తీసుకోబడలేదు. అందుచేత ఇంట్రస్ట్ తగ్గించడం, ఈ ఇంట్రస్ట్ రెడ్యూస్ చేయడం ఒకటి , అదే విధంగా లా అండ్ ఆర్డరుకు సంబంధించి ఎడిషనల్ పేమెంట్స్‌ను శాంక్షన్ చేయడం ఒకటి, లేదా అమౌంటును వైవ్ చేయడం ఒకటి. సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ రద్దు చేయడం అనే కార్యక్రమం ఒకటి. అదే విధంగా మనకు స్మాల్ సేవింగ్స్ మీన వున్న వడ్డీని తగ్గించడం ప్రధానమైనది. అదే విధంగా ఈ 50 శాతం డీవాల్యూషన్ పెంచడంలో కేంద్ర ప్రభుత్వం గానీ పాజిటివ్‌గా నిర్ణయం తీసుకుంటే మనం ఫర్దర్‌గా ఏ విధమైన టాక్సులు వేయకుండా మనకు రెవెన్యూస్‌లో అబ్‌నార్మల్‌గా పెరిగే అవకాశం స్టేట్స్‌కు వుండదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సర్వీసెస్ ట్యాక్సెస్ గురించి ఇందాక చెప్పడం జరిగింది . దానిని తీసుకోవడం గురించి కేంద్ర ప్రభుత్వం కొంత వరకూ సుముఖత చూపుతున్నది . కానీ చేసిన నిర్ణయం అంత హెల్ప్‌ఫుల్‌గా లేదని తెలియజేస్తున్నాను. 2000-01 సంవత్సరానికి బి.ఇ. రూ . 3,006 కోట్లు. ఇది మొన్న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిసీట్స్ డాక్యుమెంట్ బడ్జెటులో ప్రవేశపెట్టింది . దానిలో వాళ్లు యిచ్చిన ఫిగర్స్. సర్వీసెస్ కలెక్షన్స్, ట్యాక్సెస్ కలెక్షన్స్ చూస్తే 2001-02 బి .ఇ . 3,600 కోట్లు . ఇదే విధంగా 2001-02 లో ఆర్.ఇ . 3,600 కోట్లు చూపించారు. అంటే సేమ్ ఫిగర్ చూపించారు. 2002-03 బడ్జెట్ ఎస్టిమేషన్‌లో రూ. 6,026 కోట్లు చూపించడం జరిగింది. అంటే ఇంచుమించు 67.3 శాతం గ్రోత్ రావడం జరిగింది.

అందుచేత ఈ అమౌంట్ అంతా సెంటర్‌కు వెళ్లక పోవడం వల్ల సర్వీసెస్ ట్యాక్స్ దీనిలో మనకు వస్తున్నది . రూ. 138.69 కోట్లను మన స్టేట్‌కు యిచ్చే విధంగా చూపించారు. అందుచేత ఈ విధంగా అన్ని స్టేట్స్‌కు చూపించారు. ఆ విధంగా మొత్తం స్టేట్స్ కలిపి రూ. 1,777.67 కోట్లు చూపించారు. దీనిలో రూ. 6,026 కోట్లు, అందువల్ల దీనిలో డెవలప్‌మెంట్ ఎక్కువ, కమిట్‌మెంట్స్ ఎక్కువ, ఈ నీడ్స్ రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి . కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ రెవెన్యూ తరలిస్తే బాగానే వుంటుందనే ఆలోచన చేయడం ఆపాలని, ఆ విధంగా ఈ నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వాలు ఒక రిక్వెస్ట్ కూడా చేయడం జరిగింది. దాని మీద కొంత వరకు కన్సిడర్ చేశారు. మిగతాది కూడా కన్సిడర్ చేయమని మొన్న హైపవర్ కమిటీ ఫైనాన్స్ కమిటీ మళ్లీ ఒకసారి **reiterate** చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం పక్కా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అలా మనకున్న రెవెన్యూస్‌ని పెంచుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

ఇకపోతే బడ్జెట్. దీనిలో ఇంచుమించు అన్ని విషయాలను నేను చెప్పడం జరిగింది. గౌ. సభ్యులు మైసూరా రెడ్డి గారు మాట్లాడుతూ ఒక బ్లాక్ అండ్ వైట్ బుక్ యిచ్చామన్నారు. కలర్ మరియు బ్లాక్ అండ్ వైట్ బుక్స్‌ను ప్రింట్ చేశాము. కలర్ బుక్ ప్రింటింగ్ చేయడం కొద్దిగా లేటయింది. శాసన సభలో స్పీచ్ కంక్లూడ్ అయ్యేప్పుడు ఈ బుక్ వచ్చింది. ఆల్‌రెడీ అందరికి దీనిని సర్క్యులేట్ చేయడం జరిగింది. అలాగే నా స్పీచ్‌తోబాటు సి.డి.ని కుడా యివ్వడం జరిగింది. అందులో చాలా క్లియర్‌గా మొత్తం వుంది. బహుశా దానిని చూసినట్లయితే గౌరవ సభ్యులు ఆ ప్రశ్న వేసే వారు కాదని తెలియజేస్తున్నాను.

ఇందులో రెండు విషయాలను రెఫర్ చేస్తాను. బడ్జెట్ బ్రీఫ్. 2002-03 . మన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కలెక్షన్స్ ఎలా వున్నాయని చూస్తే రెవెన్యూ రెసీట్స్‌లో రాబోయే సంవత్సరానికి మనది 15.91 % వుంటే గవర్నమెంట్ 15.03% వుంది. అదే ధరగా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మనది 9.27% వుంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది 11.88 % వుంది. అందుచేత ఇది వాళ్ల బడ్జెట్. మన బడ్జెట్ వాళ్ల బడ్జెట్ కంపేర్ చేసినపుడు ఈ విధంగా వచ్చింది. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ లో మనం below 10 % వున్నాము. వారు above 10 % లో వున్నారు. కంపేరిజన్ బై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా . అదే విధంగా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మనది 17.77% వుంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 14.64 % వుంది.

సా.5.00

నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో మనం తక్కువ ఉన్నాము. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఎక్కువ వుంది. ఆ విధంగా ప్లాన్ ఎక్స్‌పెండించర్ వచ్చేటప్పటికి మనం ఎక్కువ ఉన్నాము , గవర్నమెంటు ఆఫ్ ఇండియా తక్కువ వుంది. మనం చేస్తున్నటువంటి రిఫార్మ్స్ ఆ విధంగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా రిఫార్మ్స్, స్ట్రేటజీ వాళ్లు చేస్తున్నారు. వాళ్లకు ఉన్న పరిధిలో వాళ్లు కంట్రోల్ చేస్తున్నారు. మనం కంపేరిజన్‌కు వచ్చినట్లయితే కొంతవరకు బెటర్ అనేది కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. టోటల్ ఎక్స్‌పెండిచర్‌లో మనది మైనస్ 8.7 శాతం గ్రోత్ వుంటే వాళ్లది 12.58 శాతం ఉన్నది. వాళ్లది ఎక్స్‌పెండిచర్‌లో చాలా ఎక్కువ గ్రోత్ రేటు ఉన్నది మనది మైనస్ కంట్రోల్ చేయగల్గిగాము ఈ విధంగా ముందుకు వెళుతున్నాము. ఎడ్మినిస్ట్రేటివ్ చార్జిస్, ట్యాక్సీ కలక్షన్ చార్జెస్, నాన్ ట్యాక్స్, చూసినట్లయితే మనం ఏ విధంగా ఎఫెక్టివ్‌గా చేయగల్గుతున్నాము తక్కువగా ఖర్చు పెట్టి ఎక్కువ కలక్షను చేయగలిగామని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పేజి 12లో అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ పర్సంటేజీ టు టోటల్ 1999 - 2000లో 7.43 వుంటే బడ్జెటు ఎస్టిమేట్సులో 20022003లో 6.12కి తీసుకురావడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ చార్జీస్ కూడా తగ్గుతున్నాయి. ట్యాక్స్ కలెక్షన్సు చార్జెస్ ఈజ్ వెరీ ఇంపార్టెంటు, మనకు ట్యాక్స్ రెవెన్యూ కలెక్షన్సు పెరుగుతూ వుంది. దాని మీద కంటే ఎక్స్‌పెండిచర్ తగ్గుతూవుంది. ఇంత ఎక్స్‌పెండిచర్ తగ్గడానికి కలక్షన్ పెరగ డానికి మెయిన్ స్ట్రీమ్‌లైన్ చేయడంవల్ల గేర్‌అప్ చేయడంవల్ల వచ్చేది ప్రధానమైన లాభం అనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాము. ట్యాక్సెస్ కలక్షన్ చార్జెస్ పర్సంటేజి టు టోటల్ 1999 2000లో 1.59% ఉన్నది బడ్జెటు ఎస్టిమేట్సు ఆఫ్ నెక్స్టు ఇయర్ 1.36 శాతంకు వస్తుంది. కంటిన్యూస్ డౌన్ ఫాల్ ట్యాక్సెస్ కలక్షన్సు చార్జెస్‌లో ఎఫిషియన్సీ పెంచుకోవడం వల్ల ట్యాక్స్ కలెక్షన్సు ఖర్చు పెట్టే ఎమౌంటు తగ్గుతుంది ఆ విధంగా రెస్ట్రిక్ట్ చేశాము, అన్‌ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్ మీద కూడా అని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. రెవెన్యూ ఎక్‌పెండిచర్ వచ్చేటప్పటికి పేజి నెం .18 టేబుల్ 9 , రిసీట్స్ ఎక్స్‌పెండిచర్ ఇక్కడ గ్రోత్‌రేటు వేసుకోవాలి, ఆబ్‌సొల్యూట్ టర్మ్స్‌తోటి వుంది. అందుచేత 1999-2000 17.85 శాతం రిసీట్స్ గ్రోత్ రేట్ వుంటే రానురాను యావరేజి మీద 15.91శాతం కి అట్లా ఎక్స్‌పెండిచర్ చేయగల్గుతాము. మనం 15 శాతం వరకు మెయిన్‌టైన్ చేస్తాము అంతకంటే ఎక్కువ సస్టైన్‌బుల్టి కూడా రాదు. పస్ట్ గ్రోత్ వచ్చినప్పుడు హైగ్రోత్ వచ్చింది. తరువాత సస్టైన్ చేయడం చాలా కష్టం , బిట్వీన్ 13 అండ్ 15 మెయిన్‌టైన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ విధంగా రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కూడాతీస్తే 2000-2001 27.9 శాతం వుంటే ఇప్పుడు 2002-2003 11.98శాతంకు తీసుకురావడం జరిగింది. ఇందాకే డిటేల్సు చెప్పడం జరిగింది. మనం తీసుకున్నటువంటి చర్యలు కొంతవరకు ఉన్నాయి. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ ఇన్‌టర్మ్స్ ఆఫ్ మనీ కొంతవరకు పెరగడం జరిగింది. ఇంటరెస్టు రేట్సు ఇవి అన్నీ పెరగడంవల్ల గ్రోత్ పర్సంటేజ్‌లో కూడా 5.4 శాతం నుంచి 9.5 శాతం వరకు పెరిగింది. ఐడోంట్ వాంట్ రిపీటెడ్ ఎగైన్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ వస్తే పేజి నెం .42 ఎకౌంట్సు 2000-2001 16.4 శాతానికి పెరగడం జరిగింది. ఆ విధంగా కరెంటు ఇయర్ రివైజ్డు ఎస్టిమేట్సు 2001-2002లో 58 శాతం వరకు పెరగడం జరిగింది. ఇంత హైగ్రోత్ వచ్చిన తరువాత బడ్జెటు ఎస్టిమేట్స్ ఫర్ నెక్స్ట్ ఇయర్ 16.80 శాతం ఈ నెక్స్టు ఇయర్ మెయిన్‌టైన్ చేయగల్గుతాము,క రెంటు ఇయర్ హైగ్రోత్ చూపించడం జరిగింది.

క్యాప్టిల్ ఎక్స్‌పెండిచర్  ఏ పీరియడ్‌లో ఎట్లా జరిగింది నేను డి టైల్సుకు వస్తాను. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్  1990- 1991 నుంచి 1994–95 వరకు వారు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చేశారు.   తరువాత పీరియడ్‌లో  5 సంవత్సరాలు కంపారిబుల్ పీరియడ్‌లో ఎంతవరకు చేయాలి అనేది  దాంట్లో చాలా సుస్పష్టంగా మనకు తెలుసు.   ఆ  పర్సంటేజిని గౌరవ సభ్యులకు చెప్పడం జరగుతోంది.  అప్పుడు ఉన్నటువంటి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఇప్పుడు హై గ్రోత్ రేటు తీసుకొని వెళుతున్నాము.  ఆ విధంగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్  ఏమౌంటు ఎక్కువ కేటాయించడం జరుగుతుంది.  భవిష్యత్తులో దీనిని ఇంకా ఎక్కువ కేర్ తీసుకోవడం జరుగుతుంది  అని  నేను గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.   గౌరవ సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు, ప్రభుత్వం మాయచేసి మారేడుకాయ మంత్రం వేస్తుందని నరసింహయ్యగారు,  మాయా జాలం చేస్తుందని ఇంకొకరు,  నేను సోర్సు చెబుతాను కావాలంటే వారు రిఫర్ చేసుకోవచ్చు.   ఉన్నదాంట్లో ఇంప్రూవ్ చేసుకొని ప్రజల మీద భారం పెట్టకుండా  ఎక్కువ డెవలప్‌మెంటు చేయాలి, ఎకానమీ చేయాలి, గ్రోత్‌రేట్   పెంచాలనే ఆలోచనతోటి ఈ ప్రభుత్వం పనిచేస్తుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.  క్యాపిటల్  అవుట్‌లేకు వచ్చినట్లయితే కంపారిజన్ ఆఫ్ టోటల్  ఎక్సిపెండిచర్ క్యాపిటల్  ఔట్‌లే  1985–86 నుంచి 1989–90 వరకు 2115 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది.   అదే విధంగా 1990-1991 నుంచి 1994–95 వరకు 4,972 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది.   అదే విధంగా 1995–96 నుంచి 1999–2000 వరకు 7,016 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం  జరిగింది.   2000-2001, 2002-2003లలో 10,681 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది.   5 సంవత్సరాల కంటే  ఈ యొక్క 3 సంవత్సరాల క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ , క్యాపిటల్ ఔటులేస్ పెరిగాయి.   ఈ విధంగా అవాస్తవం లేదని గౌరవ సభ్యులకు   మనవిచేస్తున్నాను.   మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ   బాగానే వున్నది 6 సంవత్సరాల నుంచి మీరు అధికారంలో ఉన్నారు,  మీరు చేయాలి, మీరే చూడాలి కదా అని మాట్లాడడం జరిగింది.   6 సంవత్సరాలలో ఎక్కువ సమయం అంతా  కూడా వీరు చేసినటువంటి కార్యక్రమాలను రికూప్ చేయడానికే సరిపోతోంది మాకు. వాళ్లు ఎకానమినీ బాగా పాతాళంలోకి దించారు. పాతాళంలోకి దించిన దానిని ఒక లెవెల్లోకి తీసుకురావడానికి  ముఖ్యమంత్రిగారు పడేటటువంటి శ్రమతోటి  ఒక లెవెల్లోకి వచ్చింది.

(INTERRUPTIONS)

This is the fact. If you have patience, I will tell you.  This is the fact.  ఒక లెవెల్లోకి తీసుకొని వచ్చాము.  త్రీ ఫేజెస్ క్రింద చేస్తున్నాము. మన ఎకానమీ లో లెవెల్లో  ఉంది దానిని రికూప్ చేసి ఒక స్టేజికి తీసుకొని వస్తున్నాము.  ఇప్పుడు ఒక స్టేజికి తీసుకురావడం జరిగింది.    ఇప్పుడు   5 రాష్ట్రాలతో  కంపారిటివ్‌గా మనం ఫైట్  చేయగల్గుతాము, మన ఎకానమీలో కాని పారామీటర్సులో కాని  ఇప్పుడు  ఒక స్టేజీకి వచ్చాము.   మనం చేసేటటువంటి ఎఫర్ట్సు ఈ విధంగా కంటిన్యూచేసి ఇంకా మోర్ ఎఫర్ట్సు పెడుతున్నాము.  We are going to be number one in India.  ఈ విధంగా  ఇవాళ స్వర్ణాంధ్రప్రదేశ్  చేస్తారా అన్నారు, దానికి కూడా వస్తున్నాను, ఎట్లా ఖర్చు పెడుతున్నాము అనే దానికి విజన్ 2020కి వస్తున్నాను.    వాళ్లు గత 5 సంవత్సరాలలో  చేసినటువంటి కార్యక్రమాలకు  మళ్లీ రికూప్ చేయడానికి సరిపోతోంది.   తరువాత దానిని కూడా స్టెబలైజ్ చేస్తున్నాము , ఫర్దర్ ఇంప్రూవ్ మెంటుకు రాబోయో రోజుల్లో  చూపిస్తాము.  2000-2001 లో ఎకానమీ 5.67 పెరగడానికి  ఆల్ ఇండియా యావరేజ్ కంటే  2000–2001  ఎకానమీ మనకు  ఎక్కువ గ్రోత్ రేటు వుంది కాబట్టి  మనం ఇంప్రూవ్‌మెంటు చూపిస్తున్నాము అనేది ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాము. That is in another file and I will let you know.  క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఆఫ్ ఇండివిడ్యువల్ స్టేట్సు,  ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్నాటక, కేరళ, పంజాబ్,  మహారాష్ట్ర, వెస్ట్‌బెంగాల్, తమిళనాడు ఈ స్టేట్సుతో  పోల్చుకుంటే ఏ విధంగా క్యాపిటల్  ఎక్స్‌పెండిచర్ ఇంప్రూవ్‌చేసుకుంటూ వచ్చాము అనేది ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

సా.5.10

ఆవిధంగా 1999-2000 సంవత్సరానికి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ అకౌంట్స్ చూసినట్లయితే రు.1992 కోట్లుంది. అది 2000-2001 సంవత్సరానికి రు.3417.73 కోట్లుంది. 2000-2001 సంవత్సరానికిఆర్.ఇ. ఎక్స్‌పెండిచర్ రు.3252.18 కోట్లు కాగా అది 2001-2002 సంవత్సరానికి రు.3,815 కోట్లుందని ఆర్.బి.ఐ. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన స్టాటిస్టిక్స్‌ను తెలుపుతూ పబ్లిష్ చేసింది.2001-2002 సంవత్సరానికి మిగతా రాష్ట్రాలతో కంపేర్ చేసి చూసుకున్నట్లయితే కర్నాటక, గుజరాత్, కేరళ, పంజాబ్, మహారాష్ట్ర, వెస్ట్‌బెంగాల్, తమిల్‌నాడు, రాజస్తాన్ రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రమే హయ్యస్ట్ అని తెలియజేస్తున్నాను. బడ్జెట్ ఎస్టిమేట్స్‌కు సంబంధించిన టాబులర్ ఫామ్‌ను ఆర్.బి.ఐ. తయారు చేసిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ రు.3815 కోట్లు, గుజరాత్ రు. 3,548 కోట్లు, కర్నాటక రు.2179 కోట్లు, కేరళ రు.680 కోట్లు, పంజాబ్ రు.1454 కోట్లు, మహారాష్ట్ర రు.3778 కోట్లు, వెస్ట్‌బెంగాల్ రు. రు.2810 కోట్లు, తమిల్‌నాడు రు.2003.53 కోట్లు ఉంది. రాజస్తాన్ రు.1919 కోట్లు ఉంది. పై రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ బాగా పెరుగుతూ వస్తున్నది. దానికి ముఖ్య కారణం మనం నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గిస్తూ, ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను పెంచుతూ రావడమే. మీ ప్రభుత్వ హయాములో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తక్కువగా ఉండేది. అయితే మేము దానిని క్రమంగా పెంచుతూ పోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఆవిధంగా మేము ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను పెంచుకుంటూ పోవడం వల్ల ప్రొడక్టివ్ యాక్టివిటీస్‌కు ఆ డబ్బును ఖర్చుపెట్టడం వల్ల రేషియో ఆఫ్ కేపిటల్ ఎక్స్‌పెండిచర్ టు గ్రాస్ ఫిస్కల్‌డెఫిసిట్ పై ప్రభావం చూపింది. గ్రాస్ ఫిస్కల్ డెఫిసిట్‌ను చూసినట్లయితే దీనిలో చాలా ఇంప్రూవ్‌మెంటు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి రేషియో కే పిటల్ ఎక్స్‌పెండిచర్ టు జిఎఫ్‌డి 1999-2000లో 75.2శాతం వున్నాం, ఇది దేశంలోనే హైయస్ట్. మన కేపిటల్ ఎక్స్‌పెండిచర్ ఫిస్కల్ డెఫిసిట్ కంపేర్ చేసుకుంటే కర్నాటక, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ మన తర్వాతనే ఉన్నాయి. మన రాష్ట్రం 56.8శాతంతో హైయస్ట్‌లో వున్నాం . 2001-2002లో చూసినట్లయితే జాతీయ స్థాయిలో మనం మూడవ స్థానంలో వున్నాం . మొదటి స్థానంలో 62.6శాతంతో మహారాష్ట్ర మొదటి స్థానంలో వున్నది. తర్వాత ఉత్తర ప్రదేశ్ 60.5శాతం, అటు తర్వాత మనం 56.3శాతం వున్నాం . మనం జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో వున్నా సౌత్‌లో మొదటి స్థానంలో వున్నాం . కేపిటల్ ఎక్స్‌పెండిచర్ విధానంలో మనం ఎంతో కేర్ తీసుకోవడం జరిగింది. దీనిలో ఏవిధమైన దాపరికాలు లేవు. ఆవిధంగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆ రిజల్ట్ ఈనాడు కనిపిస్తున్నది. బడ్జెటు ఎస్టిమేట్స్ విషయానికి వస్తే గవర్నమెంటు ఆఫ్ ఇండియాతోగాని, ఇతర రాష్ట్రాలతోగాని కంపేర్ చేసుకుంటే టోటల్ ప్లాన్ అండ్ నాన్ ఎక్స్‌పెండిచర్ చూసుకుంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియా 73.32శాతం వుండగా, ఆంధ్రప్రదేశ్ 57.34శాతం వుంది. 2002-2003 సంవత్సరానికి ప్లాన్ ఎక్స్‌పెండిచర్ టోటల్ 72.33 శాతం వున్నది. టోటల్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు తగ్గుతూ వుంది. అదే విధంగా మిగతా రాష్ట్రాలలో కూడా తగ్గుతూ వుంది. మనకు క్రమంగా పెరుగుతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణం మన ముఖ్యమంత్రిగారు ఎప్పటికపుడు రెవ్యూ చేసి ఆవిధమైన చర్యలు తీసుకోవడం వల్ల సాధ్యమైంది. బడ్జెటు ప్లాన్ ఆవుట్‌లేస్ అండ్ ఎక్స్‌పెండిచర్ చూసినట్లయితే 1990-91 నుంచి 94-95 వరకు మనం ఎప్పటికపుడు రీక్యూప్ చేసుకోవడం వల్ల 11.68శాతం బడ్జెట్ ఎస్టిమేటు ప్రకారం వున్నది. బడ్జెటు ప్లాన్ అవుట్‌లే ప్రకారం చూసినట్లయితే 10.98 శాతం వుంది. 90-91 నుంచి 94-95 వరకు 11.68 శాతంవుంది కాబట్టి 95-96 నుంచి 99- 2000వరకు 18.62 శాతం వుంది. ఆవిధంగా ప్లాన్ ఎలోకేషన్స్ చేసుకుంటూ రావడం జరిగింది. దానివల్ల ప్లాన్ అవుట్‌లే 10.89 నుంచి 21.61శాతానికి ఇంప్రూవ్ అయింది. గత మూడు సంవత్సరాలలో చూసినట్లయితే 37.8శాతం బడ్జెటు అయితే ప్లాన్ అప్రూవల్ 19.6శాతం వుంది. అదేవిధంగా ఎక్స్‌పెండిచర్ ఇంచుమించు 15.48శాతం ఆ పీరియడ్‌లో వుంది. అది ఈ పీరియడ్‌లో 15.41శాతం వరకు వుందని మనవి చేస్తున్నాను. ఈవిధంగా పాత సంవత్సరాలతో పోల్చినా లేక ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినా, లేక భారత ప్రభుత్వం తో పోల్చినా ఈ గవర్నమెంటు పని తీరు గత అయిదారు సంవత్సరాలలో బాగా వుందని మనవి చేస్తున్నాను. అది ఈ లెక్కల ద్వారా కనిపిస్తున్నది. ప్రతి పక్షాలు ఈ నిజాలను దాచి, వక్రీకరించి మాట్లాడడం ఎంతవరకు సబబని అడుగుతున్నాను. అధ్యక్షా, ఒక శాస్త్రం వుంది.

(అదేమిటో చెప్పాలని ప్రతిపక్షాల వారు కోరారు.)

''గుడ్డివాడికి కళ్లజోడు ఇస్తే కనీసం థ్యాంక్స్ కూడా చెప్పలేదట, ఎందుకంటే గుడ్డివాడికి కళ్లు కనబడవు కాబట్టి కళ్ల జోడు వున్నా ఒకటే లేకపోయినా ఒకటే''. మేము మూడు నెలల నుంచి ఎక్సర్‌సైజ్ చేసి ఎంతో కష్టపడి బడ్జెటు తయారు చేస్తే దాని మీద మంచి సలహాలు ఇచ్చినట్లయితే మేము వాటిని స్వీకరించి, ఇన్‌కార్పోరేట్ చేస్తాం . Best practice in the world, best practice of the Members, best practice of the experts we will follow and we will incorporate. There is no doubt about it.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః గుడ్డివాళ్లకి కళ్ల అద్దాలు ఇస్తే ఏమి ప్రయోజనం? కనీసం కర్ర అయినా ఇస్తే ఉపయోగం వుంటుంది కదా?

శ్రీవై. రామకృష్ణుడుః అంటే మీరు గుడ్డి వాళ్లని ఒప్పుకుంటున్నారు కదా? యాన్యువల్ ప్లాన్ ఫర్ 2002-2003 గౌరవ సభ్యుల ముందుంది. ఇవి ఎలాగూ ఇంపార్టెంటు సెక్టార్లు కాబట్టి మేము ఏవిధంగా పెంచామో అందులో క్లియర్‌గా వుంది. అగ్రికల్చరల్ అండ్ అలైడ్ యాక్టివిటీస్‌కు, రూరల్ డెవలప్‌మెంటుకు 2000-2001 సంవత్సరంలో రూ. 664కోట్ల పైచిలుకు కేటాయించగా, దానిని ఈ సంవత్సరం రూ. 856కోట్ల పైచిలుకుకు పెంచడం జరిగింది.
సా 5.20

అది ఇంపార్టెంట్ సెక్టారు కాబట్టి దానికి ఇంచుమించు రూ. 192కోట్ల పైన పెంచుకోవడం జరిగింది. అదే విధంగా ఇరిగేషన్‌కు రూ. 393.24కోట్లు పెంచడం జరిగింది. అదే విధంగా పవర్‌కు రూ. 316.76కోట్లు పెంచడం జరిగింది. ఇంతకు ముందు సోషల్ సర్వీసెస్ గురించి కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడారు. Budget Annual Plan for the year 2002-2003 brief లో చూసినట్లయితే సోషల్ సెక్టారుకు ఎంత పెంచామనే విషయం అందులో క్లియర్‌గా చెప్పబడింది. ఈ సంవత్సరం కంటె వచ్చే సంవత్సరానికి రూ. 496.34కోట్లు పెంచడం జరిగింది. This is the commitment of the Government towards the social services to the poorer sections and weaker sections. అదే విధంగా ట్రాన్స్‌పోర్టుకు రూ. 52కోట్ల వరకు పెంచుకోవడం జరిగింది. ఎకనామిక్ సర్వీసెస్‌కురూ. 302కోట్లు పెంచడం జరిగింది. ఈవిధంగా పెంచుకుంటూ యాన్యువల్ ప్లాన్‌కు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. నాన్‌ప్లాన్‌లో వుండే కొన్నింటిని ఇక్కడికి తీసుకొచ్చారని కొంతమంది మాట్లాడుతూ అన్నారు. ఈనాడు హ్యూమన్ కేపిటల్ కూడా చాలా ఇంపార్టెంట్. కొత్తగా ఈరోజు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాం, రేపు వాళ్లే పాతవాళ్లు అయితే అది ఆటోమేటిక్ నాన్‌ప్లాన్‌లో రికరింగ్ ఎక్స్‌పెండిచర్ నుంచి వెళ్లిపోతుంది. కొత్తగా వచ్చే స్కాలర్‌షిప్స్, ఆ ఎమౌంట్ ఏదైతే వుందో దాన్ని ప్లాన్ క్రింద చూపించడం జరుగుతోంది. వరల్డ్‌లో ఫైనాన్షియల్ ఎసెట్స్ ఎంత ముఖ్యమో, హ్యూమన్ కేపిటల్ కూడా చాలా ముఖ్యం . ఈనాడు ఇంజినీరింగ్ కాలేజీలను పెడుతున్నాం, టెక్నికల్ కాలేజీలను పెడుతున్నాం, చదువుకుంటున్న పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాం . నాలెడ్జ్ సొసైటీని తయారు చేయాలనే ఉద్దేశ్యంతో న్యూ ఎక్స్‌పెండిచర్ ఇంకర్ అవుతున్నాం, దాన్ని ప్లాన్‌లో పెట్టుకోవడానికి ఎ.జి. పర్మిషన్ తీసుకోవడం, గవర్నమెంటు ఆఫ్ ఇండియాను కన్‌సల్ట్ చేయడం జరిగిందని కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో ఇంట్రెస్ట్ పేమెంటు మెయిన్ పోర్షన్. ఇంట్రెస్ట్ పేమెంట్సు వల్ల బారోయింగ్స్ పెరిగే ప్రమాదం వుంది. ఇక్కడ కొన్ని సంవత్సరాలకు సంబంధించి కంపేరిటివ్ స్టేట్‌మెంట్సు వున్నాయి. ఆర్‌బిఐ రిపోర్టు కూడా వుంది. State of Budget 2001-2002 ఇక్కడ వుంది. ఇంట్రెస్ట్ పేమెంట్సు క్రింద మనం రూ. 3992కోట్లు పే చేస్తున్నాం . గుజరాత్ రూ. 3498కోట్లు , కర్ణాటక రూ. 2477కోట్లు, కేరళ రూ. 2107కోట్లు, పంజాబు రూ. 2445కోట్లు, మహారాష్ట్ర రూ. 5717కోట్లు , వెస్ట్‌బెంగాల్ రూ. 5663కోట్లు, తమిళనాడు రూ. 3000కోట్లు, రాజస్థాన్ రూ. 3378కోట్లు ఇంట్రెస్ట్ పేమెంట్సు చేస్తున్నారు. ఈవిధంగా అందరూ కూడా ఇంచుమించు రూ. 3000 కోట్ల రేంజ్‌లో వున్నారు. అసలు ఇంట్రెస్ట్ పే చేయకుండా

ఎవ్వరూ లేరు.  All State Governments are now  in borrowing system.  Every State is borrowing.  మహారాష్ట్ర, వెస్ట్‌బెంగాల్, పంజాబు, గుజరాతు రాష్ట్రాలన్నీ కూడా ఈనాడు highest borrowing States.  మనకంటే కూడా కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో  ఇంట్రెస్ట్ పేమెంటు గ్రోత్ రేటు పెరుగుతోందని ఈసందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇంట్రెస్ట్ పేమెంటు గ్రోత్ రేటు పెరగకుండా మనం కొంత వరకు బారోయింగ్స్ తగ్గించుకున్నాం .   In Kerala, the Chier Minister Mr.Anthony himself declared  that Kerala Govt. is bankrupt government. అందుచేత సురేష్‌రెడ్డి గారికి అడ్వయిజ్ చేస్తున్నాను, please plead the Govt. of India to impose Financial Emergency in Kerala State because  your C.M. himself declared that the Kerala Govt.is bankrupt govt. కేరళలో మీ చీఫ్ మినిష్టరే ఎనౌన్స్ చేశారు స్టేట్ bankrupt అయిపోయిందని.

Sri K.R.Suresh Reddy:  Our C.M. is ruling the Kerala State since one year only, whereas you have been ruling the A.P. State for the last six years.

శ్రీ వై. రామకృష్ణుడుః  Our financial position is recouping.  టోటల్ ట్యాక్స్ రెవెన్యూ మన దగ్గర 16.3శాతం వుంటే, టోటల్  ఎక్స్‌పెండిచర్ 18.7శాతం వుంది.  ఇందులో రెండు శాతం పైన గ్యాప్ వుండడం వల్ల దాన్ని ఫిలప్ చేయడానికి బారోయింగ్ చేయడం జరుగుతోంది.     బారోయింగ్స్ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తక్కువ చేస్తున్నామని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

Gross Fiscal Deficit Ratio to  NSDP చూస్తే 99-2000 కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో 4.5శాతం వుంది. ఇది ఎంత తక్కువ వుంటే అంత మంచిది.  ఎన్ఎస్‌డిపి కంటె ఫిస్కల్ డెఫిసిట్ తక్కువగా వుండవలసిన అవసరం వుంది. అవైలబుల్‌గా వున్న ఫిగర్స్, రిపోర్టుల ప్రకారం  99- 2000 లో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 4.5శాతం వుంటే, బీహార్-9.7శాతం, హర్యానా-5.1శాతం, కర్ణాటక-5.0శాతం, మహారాష్ట్ర-5.5శాతం, ఒరిస్సా-11.4శాతం, పంజాబు-5.8శాతం, రాజస్థాన్-9.1శాతం, తమిళనాడు-4.7శాతం(second lowest), ఉత్తరప్రదేశ్-6.7శాతం, వెస్ట్‌బెంగాల్-9.5శాతం, ఆల్ ఇండియా 4.7శాతం వుంది.   ఇంతకుముందు మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ రేషియో గురించి అడిగారు.  Revenue Deficit to GSFD కు సంబంధించి ఈమధ్యనే 25.2.2002 నాడు ఎకనామిక్ టైమ్స్‌లో వివరాలను పబ్లిష్ చేయడం జరిగింది. ఇందులో 2000-2001 సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబు, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, వెస్ట్‌బెంగాల్ రాష్ట్రాల వివరాలు ఇచ్చారు.  2000-2001లో ఆంధ్రప్రదేశ్ లోయస్ట్ అంటే 43.2శాతం వుంది.  దీనికంటె అన్ని రాష్ట్రాలలో ఎక్కువగానే వుంది.  కర్ణాటకలో 52.4శాతం వుంది.  ఇది RD-GFD ratio. ఫిస్కల్ డెఫిసిట్‌లో రెవెన్యూ డెఫిసిట్ ఎంత అన్నది  పాయింట్.  This is also very big parametre where every body should be comfortable.  ఆంధ్రప్రదేశ్-43.2శాతం, కర్ణాటక 52.4శాతం,  గుజరాతు-81.4శాతం, కేరళ-74.1శాతం, మహారాష్ట్ర-62.3శాతం, పంజాబు-57.7శాతం, తమిళనాడు-67.9శాతం, ఉత్తరప్రదేశ్-47.4శాతం, వెస్ట్‌బెంగాల్-66శాతం వుంది.

అదేవిధంగా Capital Outlay-GFD ratio చూసుకోవలసిన అవసరం వుంది.  ఈ రేషియోస్ అన్నీ కూడా ఫిస్కల్ పేరామీటర్స్.     ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డెట్ ట్రాప్‌లో వుంది, ఫైనాన్షియల్ డిసిప్లిన్ లేదు,  నాశనం అవుతోందనే భావం కలిగే విధంగా కొంతమంది సభ్యులు మాట్లాడడం జరిగింది.   ఒకసారి ఇబ్బందులున్నప్పటికీ ఇతరులతో పోల్చిచూసుకున్నపుడు,  మన ఫిస్కల్ డెఫిసిట్ తగ్గి కొంతవరకు సిస్టం ఇంప్రూవ్ అయిందని మనవి చేస్తున్నాను.   మిగతా స్టేట్స్ కన్నా మనం బాగానే వున్నామని చెబుతున్నాను.    Capital Outlay-GFD ratio 2000-2001కు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 45.1శాతం వుంది, మనం సెకండ్ ప్లేస్‌లో వున్నాం, ఫస్ట్ ప్లేస్‌లో మహారాష్ట్ర-53.6శాతంతో  వుంది.  కర్ణాటక-43.5శాతం వుంది.  Capital Outlay out of

GFD లో హైయస్ట్ వుండాలి.  మనం సెకండ్ హైయస్ట్ వున్నాం, మహారాష్ట్ర ఫస్ట్ హైయస్ట్‌లో వుంది.  కేరళ–19.0శాతం, ఇక్కడ చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వుంది, అందుకే ఆ ముఖ్యమంత్రిగారు ఆవిధంగా స్టేట్‌మెంటు ఇవ్వడం జరిగింది. పంజాబు–31.2శాతం, తమిళనాడు–29.8శాతం, ఉత్తరప్రదేశ్–35.6శాతం, వెస్ట్‌బెంగాల్–15.4శాతం వుంది.  ఇవన్నీ ఫిస్కల్ పేరామీటర్స్.  RD-GFD ratio, Capital Outlay-GFD ratio అను మొన్ననే Economic Times లో పబ్లిష్ చేయడం జరిగింది.  అంతకు ముందు ఆర్‌బిఐ రిపోర్టులో ఇదే విషయాన్ని పబ్లిష్ చేయడం జరిగింది.  So, this is replica of RBI Report.  సెంట్రల్ గవర్నమెంటు ఫిస్కల్ ఇండికేటర్స్‌ను మనం చూసినట్లయితే చాలా దారుణంగా వున్నాయి.  కొత్తగా ఫిస్కల్ డెఫిసిట్‌ను ఈ గవర్నమెంటులో తెచ్చినట్లు కొంతమంది మాట్లాడుతూ చెబుతున్నారు.
సా. 5.30

అప్పటి నుంచీ కూడా – 1970–71 నుంచీ ఫిగర్స్ ఉంటే ఉండవచ్చు కానీ ఫస్ట్ సెవెంటీస్‌లో 3.82 శాతం ఫిస్కల్ డెఫిసిట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఉంది. తరువాత అది 6.82 శాతం అయింది. తరువాత 5.91 శాతం అయింది. ఆ విధంగా 2000–01లో 5.1 శాతం, 2001–02లో 4.7 శాతం ఈ విధంగా ఫిస్కల్ డెఫిసిట్ కానీ రెవెన్యూ డెఫిసిట్ కానీ ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ కుషన్ ఇయర్స్‌గా తీసుకున్నా, తరువాత సీరియెస్‌గా వర్క్‌వుట్ చేస్తే, ఇనీషియల్‌గా ఎక్కువ గ్రోత్ పెరిగే అవకాశం ఉంటుంది. ఎక్కువ స్కోప్ బేస్ ఉండే అవకాశం ఉంటుంది. ఆ రోజులలో నిర్లక్ష్యం చెయ్యడం వల్ల, ఇబ్బందికరమైన పరిస్థితులలో ఎయిటీస్‌కి వచ్చే సరికి మన ఎకానమీ ఏమీ ఇంప్రూవ్ కాలేదు. కేవలం 2 నుండి 3 శాతం మాత్రమే గ్రోత్ రేట్ ఉండేది. తరువాత న్యూ ఎకనమిక్ రిఫార్మ్స్  వల్ల 1991లో కొంత వరకూ ఇంప్రూవ్ అయింది. అందుచేత ఫిస్కల్ డెఫిసిట్, రెవెన్యూ డెఫిసిట్ కొత్తది కాదు. మొదటి నుంచీ వస్తున్నదే. 44 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. రెండు సంవత్సరాలు జనతా ప్రభుత్వం తప్ప 1996 వరకూ కాంగ్రెస్ పార్టీనే ఉంది. అప్పుడు కూడా ఫిస్కల్ డెఫిసిట్ కానీ రెవెన్యూ డెఫిసిట్ కానీ ఎకానమీ స్లోగా ఉన్న పరిస్థితులున్నాయి. వాటి నుంచి మనం ఇప్పుడిప్పుడే బయట పడుతున్నాము. ఆంధ్ర ప్రదేశ్‌లో 1956 నుంచీ 83 వరకూ కాంగ్రెస్ వారే ఉన్నారు. మధ్యలో 5 సంవత్సరాలు ఉన్నారు. తరువాత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వచ్చింది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెర్‌ఫామెన్స్ చూస్తే ఎకానమీ ఎట్లా ఫ్లక్చ్యుయేషన్‌గా ఉందనేది అర్థం అవుతుంది. తరువాత ఏ పీరియెడ్‌లో ఏ రకంగా  పెర్ క్యాపిటా ఇన్‌కం డెవలప్ అయింది, ఏ పీరియెడ్ జి.ఎస్.డి.పి గ్రోత్ రేట్ పెరిగింది అనేది చాలా స్పష్టంగా ఉంది. డెఫిసిట్ ఫైనాన్స్ గురించి చెప్పారు. బ్రేకప్ ఆఫ్ ఫిస్కల్ డెఫిసిట్ కూడా ఇవ్వాలి. మన బడ్జెట్‌లో రు. 7499. 3 కోట్లు డెఫిసిట్ ఉంది. దీనిపై బారోయింగ్స్ ద్వారా అని చెప్పాము. దీనికి బ్రేకప్ ఇవ్వవలసిన అవసరర ఉంది. పేపర్స్‌లో, మన వారు కూడా బ్రేకప్ ఇవ్వలేదు అంటారు. దానికి ఇన్ఫర్మేషన్ ఇవ్వవలసిన బాధ్యత ఉంది.

రు. 7499.3 కోట్లకు బ్రేకప్.
మార్కెట్ లోన్స్ --  రు. 1198.7కోట్లు
సెంట్రల్ లోన్స్ --  రు. 2866.92 కోట్లు
అదర్ లోన్స్ --  రు. 1002.36 కోట్లు
స్మాల్ సేవింగ్స్ --  రు. 1800 కోట్లు
పి.ఎఫ్ --  రు. 470 కోట్లు
పబ్లిక్ ఎకౌంట్స్ --  రు. 984.02 కోట్లు
ఓవరాల్ గ్యాప్ --  రు. 67.3 కోట్లు

అన్నీ కలిపి రు. 7499.3 కోట్లు అయింది. ఇది ఫిస్కల్ డెఫిసిట్ బ్రేకప్. సెంట్రల్ గవర్నమెంట్ లోన్స్ ఎక్కువగా ఉన్నాయి. స్మాల్ సేవింగ్స్‌లో రు. 1800 కోట్లు ఉంది. లోన్స్ తెచ్చినా, తేకపోయినా కలెక్షన్స్‌లో ఆటోమేటిక్‌గా ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఇంట్రెస్ట్

పే చేసి, ప్రిన్సిపల్ చెల్లించాలి. ఇటువంటివి ఉన్నాయి. ప్రపంచ బ్యాంక్‌కు సంబంధించి రు. 102 కోట్లు ఉంది. లాస్ట్ టైం చెప్పాను. 25 స్కీములను టైఅప్ చేశాము. డెట్ మీద మాట్లాడుతూ చెప్పాను. ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్ క్రింద చెప్పాను. కండిషన్స్ ఉన్నాయి. కొన్ని పూర్తి అయ్యాయి. కొన్ని అవుతున్నాయి. కొన్ని భవిష్యత్తులో కావాలి. ఫర్దర్ లోనింగ్‌కు ఇంకా డిసైడ్ చేసుకోలేదు. బారోయింగ్స్ మీద సెల్ఫ్ ఇంపోజ్డ్ సిస్టమ్‌ను ముఖ్యమంత్రిగారు పెట్టారు. అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బడ్జెట్ ఇన్ బ్రీఫ్ చూస్తే, డెఫిసిట్ ఫైనాన్స్ ఇంచుమించు అదే విధంగా ఉంది. తమిళనాడు గురించి చాలా మంది చెప్పారు. ఒకే లైన్ చదువుతాను. హిందూలో వచ్చింది. 13.12.01న వచ్చింది. ""apart from the uncontrolled growth of revenue expenditure..... There has been a grave deterioration in tax callection This is the position in Tamilnadu. I don't want to explain it further as it is a very big item. అందరి మనసులలో ఉండేది డెట్. దీని గురించి చెప్పవలసిన అవసరం ఉంది. అందరికీ డౌట్. ఈ ప్రభుత్వం ఎక్కువగా అప్పులు చేసింది, అప్పులు తెచ్చి అన్‌ప్రొడక్టివిటీకి ఖర్చు చేస్తున్నారు, ముంచేస్తున్నారు అనే అభిప్రాయం క్రియేట్ చేస్తున్నారు. అదేం కాదు అని చెప్పడానికే ప్రయత్నం చేస్తున్నాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జె.సి. దివాకర రెడ్డి నుండి అంతరాయం )

దివాకర రెడ్డిగారు ఇప్పుడే వచ్చినట్లున్నారు అప్పులు చేసీ చేసీ. దీనిలో తెలుసుకోవలసినవి చాలా ఉన్నాయి. వారి హిస్టరీ కూడా చెబుతాను అప్పుడు ఏం చేశారో చెబుతాను. ఒక శాస్త్రం ఉంది. మైసూరా రెడ్డిగారు వేమన శతకంలో నుంచి చెప్పారు.

(ఇంటరప్షన్)

'' తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు'' అంటారు. వివరాలకు షీట్ వారికి కావాలం టే పంపుతాను. ఈ షీట్ మా రికార్డ్‌లో ఉంది. బుక్స్‌లో ఉంది. వి. హనుమంత రావుగారు మొన్ననేదో ఎకనమిక్ సర్వే అని పబ్లిష్ చేశారు. అంతకంటే ముందు కూడా ఒకటి వచ్చింది. దానిలో అన్ని వివరాలు చెప్పారు. ఏ సమయంలో ఏ ప్రభుత్వంలో ఎంత అప్పు చేశారు అనేది కాలిక్యులేట్ చేసుకుంటే తెలుస్తుంది. ఈ విషయంలో డౌట్ లేదు. సుమారుగా 1956 నుంచీ అప్పు ఉంది. కానీ అభివృద్ధి ఏం లేదు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : లేదు, లేదు, ఇప్పుడే అభివృద్ధి అయింది.

శ్రీ ఎం. మారెప్ప: నాగార్జునసాగర్ మీరే కట్టారు, శ్రీశైలం మీరే కట్టారు.

శ్రీ వై. రామకృష్ణుడు: రాజశేఖర రెడ్డిగారికి తెలుసు. కనుకనే నేను అనక ముందే చెప్పారు. ఆ వివరాలకు పోను. ఇంతకు ముందు కూడా చెప్పాను, డెట్ మీద క్వశ్చన్ వస్తే చెప్పాను. దీనిలో ఉన్నాయి. చూడండి. The difference of GSDP percentage from 1990&91 to 94 వరకూ గ్రోత్ రేట్ 19.75 పర్సంట్ ఉంది. అంటే రు. 6,190 కోట్లు. 1995-96 నుంచీ 1999-00 వరకూ 5 సంవత్సరాలలో మా ప్రభుత్వం టైంలో రు. 13,950 కోట్లకు తెచ్చాము. The average growth rate of GSDP is about, 20.77 శాతం ఉంది. 1.02 పర్సంట్ మాత్రమే డిఫరెన్స్ ఉంది. During the period of Congress rule in the State, the Debt Growth Rate was 17.26% ఉంటే తెలుగు దేశం టైంలో 1995-96 నుంచి 1999-2000 వరకూ 17.53 పర్సంట్ ఉంది. మీ గవర్నమెంట్‌కు మా గవర్నమెంట్‌కు తేడా ప్లస్ 0.27 పర్సంట్ మాత్రమే. ఎకానమీ గ్రోత్ రేట్ ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వంలో 6.2 పర్సంట్ ఉంది.

సా5.40

ఈ ప్రభుత్వం వచ్చేసరికి దానిని 4.9 శాతానికి తీసుకు రావడం జరిగింది. మళ్ళీ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వచ్చేసరికి ఈ 5 సంవత్సరాలలో 5.2 శాతానికి తీసుకురావడం జరిగింది. అదే విధంగా 2000-2001 వచ్చేసరికి ఇది ఎన్ఎస్‌డిపి గ్రోత్ రేట్ less than ours. అదే విధంగా ఎకనామిక్ సర్వే ఆఫ్ 2000-2002 ఈ రెండు సోర్సెస్ వచ్చేసరికి 5.3 శాతం ఎన్ఎస్‌డిపి పెరిగింది. అందుచేత ఎన్ఎస్‌డిపి గ్రోత్ రేటు చూసుకుంటే డెట్ గ్రోత్ రేటు చూసుకున్నా మీ టైమ్‌లో ఎకానమి ఏ విధంగా పడిపోయిందీ అన్నదానికి దీసీజ్ ఎ గుడ్ ఎక్జాంపుల్. ఈ ఎకానమీ పడిపోవడానికి కారణాలు ఏమిటి అన్నది మేము అప్పుడు లేము కాబట్టి మీరు ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. మేము అప్పుడు లేము కదా, అందుచేత 6.2 శాతం ఉన్నది 4.9 శాతానికి పడిపోయింది. 4.9 శాతం ఉన్న దానిని మళ్లీ 5.2 శాతం వచ్చింది. ఇది ఫైవ్ ఇయర్స్ యావరేజ్. ఇది ఎన్‌టి రామారావు గారి ప్రభుత్వం, మీ ప్రభుత్వం, మా ప్రభుత్వం టోటల్ 15 ఇయర్స్‌పిరియడ్. అందుచేత ఇక్కడ ఎకానమీ మేము తెస్తున్నాము. ఒక్క పైసా అప్పు తెచ్చినా, వంద కోట్లు అప్పు తెచ్చినా కూడా స్కీమ్స్‌కు టై అప్ చేశాము. అట్మాస్ఫియర్ క్రియేట్ చేశాము. కావలసిన ఇన్వెస్ట్‌మెంట్ ఇక్కడ జరిగింది. ఇందాక చెప్పినట్లు ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కాని, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కాని పెరిగాయి. ఈ పెరిగిన ఇంప్రూవ్‌మెంట్ మనకు కనిపిస్తున్నది. అదే విధంగా 2000-2001 కూడా ఎన్ఎస్‌డిపి రేటు 5.3 శాతం ఉంది. జిఎస్‌డిపి చూసుకున్నట్లయితే 6 శాతం దగ్గర దగ్గర వచ్చింది. నేషనల్ యావరేజ్ కంటే తక్కువ ఉన్నారని మీరు అంటూ ఉంటారు. ఇప్పుడు మనకు చూడండి. నేషనల్ యావరేజ్ కంటే మనం ఎక్కువ ఉన్నాము. నేషనల్ యావరేజ్ తక్కువ ఉంది.

ఇంతకు ముందు క్రాప్స్ గురించి పురుషోత్తమ రెడ్డి గారు చెప్పడం జరిగింది. ఫుడ్ ప్రొడక్షన్ మనం చూసినట్లయితే ఫుడ్ ప్రొడక్షన్ కూడా మీ ప్రభుత్వ హయాములో 1990-91 లో 1992, 1993, 1994, 1995 ఫైవ్ ఇయర్స్ యావరేజ్ చూస్తే 119 లక్షల టన్నులు ఫుడ్‌ప్రొడక్షన్ వస్తే తెలుగు దేశం పార్టీ హయాములో 128 లక్షల టన్నులు వచ్చింది. ఆ విధంగా ఫుడ్ ప్రొడక్షన్ పెరిగింది. ఎకానమీ పెరిగింది. అగ్రికల్చర్ గ్రోత్ రేట్ పెరిగింది అని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి:- ఆత్మహత్యలు కూడా మీ కాలంలోనే బాగా పెరిగాయి.

శ్రీ వై. రామకృష్ణుడు:- మా కాలంలో ఇంకొకటి కూడా పెరిగింది. మా వారికి పొలిటికల్ రీహాబిలిటేషన్ లేదు. అందుచేత పొలిటికల్ అనెంప్లాయ్‌మెంట్ కూడా పెరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, ఆ విధంగా debt NSDP of different states in the country. ఆంధ్రప్రదేశ్ మిగతా స్టేట్స్ పోల్చి చూసుకుంటే క్రిందటి సారి కూడా ముఖ్యమంత్రి గారు చదివి వినిపించారు. అందుచేత I dont want to read. Already records లోకి వెళ్లింది. అదే విధంగా state wise position outstanding liabilities published by RBI recently.

దానిలో ఏది చూసినా కూడా ఆంధ్రప్రదేశ్ రు.44 వేల కోట్లు అది ఇప్పుడు తగ్గింది. రు.41 వేల కోట్లకు తీసుకువచ్చాము. రు.42 వేల కోట్ల ఎక్స్‌పెండిచర్ తీసుకోవడం జరిగింది. అల్టిమేట్‌గా ఔట్‌స్టాండింగ్ బారోయింగ్స్ 44,994 వేల కోట్లగా మనది ఉంది. మిగతా స్టేట్స్ మహారాష్ట్ర రు.51,554 కోట్లు, థర్డ్ హయ్యస్ట్ బారోయింగ్. యుపి రు.79,439 కోట్లు. ఫస్ట్ హయ్యస్ట్. సెకండ్ హయ్యస్ట్ వెస్ట్ బెంగాల్. రు.57,358 కోట్లు. అన్ని స్టేట్స్ కూడా, ఏ స్టేట్ చూసినా కర్నాటక దీసీజ్ నియరర్ టు రు. 30 వేల కోట్లు. అంటే రు.27,149 కోట్లు. కేరళ రు.26795 కోట్లు. అందుచేత ఆ స్టేట్సుకు మన స్టేట్‌కు కంపేర్ చేసి చూసుకుంటే వారి స్టేట్ రెవిన్యూ కాని, వారి స్టేట్‌లో ఉండే జియోగ్రాఫిక్ ఏరియా కాని తీసుకుంటే కేరళ రు.26,795 కోట్లు అంటే

చాలా ఎక్కువ బారోయింగ్స్. అందుచేత ఆ ఈక్వేషన్స్ కూడా మనం తీసుకున్నట్లయితే కర్నాటక is a small state. అలాగే ప్రతి స్టేట్ కూడా Rs. 32 thousand + crores పంజాబ్ ఉంది. రాజస్థాన్ రు. 35 వేల కోట్లు ప్లస్ ఉంది. ఆ విధంగా అన్ని రాష్ట్రాలు చూసుకుంటే total outstanding liabilities including that of Delhi is of Rs. 5,91,833 crores. అందుచేత ఈ సందర్భంగా మనవి చేసేది ఈ రకమైన విధానంలో ఉన్నాము. అందుచేత మనం కళ్లు తెరుచుకోవలసిన అవసరం ఉంది. గత సంవత్సరం జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టి ఎక్స్‌పెండిచర్ అంతా కంట్రోలు చేస్తున్నాము అన్న దానికి ఇది ఒక ఉదాహరణ అని కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా పర్ క్యాపిటా డెట్ గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. పర్ క్యాపిటా డెట్ గురించి ఒకే ఒక బెస్ట్ ఎగ్జాంపుల్ – that is more than enough. ఎక్కువ రిఫర్ చేయవలసిన అవసరం లేదు. This is the report on currency and finances for the year 2000-2001 published by RBI. Regarding trend growth rate of per capita income of GSDP. నేను రాజశేఖర రెడ్డి గారు చెప్పిన దానితో కొంతవరకు అగ్రీ అవుతాను. ఒకప్పుడు మన పర్ క్యాపిటా ఇన్‌కమ్ తక్కువగా ఉంది. ఈ నాడు ఆ పరిస్థితి కాదు. ఇప్పటికైనా కన్విన్స్ కావాలి. అందుచేత ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అలాటివి. ఒకవైపు జిఎస్‌డిపి రేటు పెరిగింది. స్థూల ఆదాయం పెరిగింది. మరొకవైపు పాప్యులేషన్ కంట్రోలయింది. పాప్యులేషన్ కంట్రోల్ అయ్యి జిఎస్‌డిపి రేటు ఎప్పుడైతే పెరిగిందో ఆటోమ్యాటిక్‌గా పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరుగుతుంది. పేదరికం కూడా తగ్గింది. పేదరికం కూడా మనకు ప్లానింగ్ కమీషన్ ఇచ్చిన రిపోర్టు చూస్తే ఇక్కడ మన రాష్ట్రంలో గణనీయంగా తగ్గింది. అందుచేత ఈ ఇంటర్ లింక్ కనెక్షన్ చూసినట్లయితే పేదరికం నిర్మూలిస్తామని తెలుగు దేశం పార్టీ ఆ రోజు ఏదైతే చెప్పిందో దానికి ఈ రోజూ కట్టుబడి ఉంది కాబట్టి ఈ నాడు భారత దేశంలో మన రాష్ట్రంలో పేదరికం తగ్గింది అని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకే ఎకానమీ పెరిగింది. పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరిగింది. పాప్యులేషన్ కంట్రోల్ అయింది. వీటి వల్ల మనకు వచ్చిన రిజల్ట్స్ ఈ 6 సంవత్సరాలలో చేసిన ప్రగతి అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అందుచేత దీనిలో డిస్‌ప్యూట్ ఉండవలసిన అవసరం లేదు. దివాకర రెడ్డి గారు పొలిటిక్ డిస్‌ప్యూట్‌గా కావాలని, అనాలని తప్ప మరొకటి అక్కరలేదు. If we see the page 2 III (46), trend growth rate of per capita income of GSDP of Karnataka, Gujarat, West Bengal, Kerala, Orissa, Maharastra, Uttar Pradesh, Haryana, Bihar and Rajasthan, ఇండియా ఇవ్వడం జరిగింది. Andhra Pradesh is the second highest in the country. 5.7 శాతం ఉంది. ఫస్ట్ హయ్యస్ట్ ఒరిస్సా. 5.8 ఉంది. మిగతా అన్ని స్టేట్స్ కూడా ఈ trend growth rate అన్నీ కూడా మన కంటే తక్కువ ఉన్నాయి. ఆల్ ఇండియా 4.8 ఉంది. రాజస్థాన్ 2.7, బీహార్ 2 శాతం, హర్యానా 2.3, యు.పి 2.5 , మధ్యప్రదేశ్ 4.6 శాతం, పంజాబ్ 3.7, ఏ.పి 5.7 శాతం, మహారాష్ట్ర 5.1 శాతం, ఒరిస్సా 5.8 శాతం తమిళనాడు 5.1 శాతం, కేరళ 3.5 శాతం , వెస్ట్ బెంగాల్ 5.6 శాతం, గుజరాత్ 2.4 శాతం, కర్నాటక 4.5 శాతం. ఇది 1993-94 టు 1999 టు 2000 పిరియడ్ వరకు. ఇది ట్రెండ్ గ్రోత్ రేట్. ఈ పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఏ విధంగా పెరిగిందీ అన్నది క్లియర్‌కట్‌గా ఆర్‌బిఐ రిపోర్టులో పబ్లిష్ చేయడం జరిగింది. దీనికి కారణం ఇందాక నేను చెప్పాను. ఏదైతే ఉన్నదో ఆ విధానమైన విధానం పాటించబడి ఒకవైపు మనకు కావలసిన ఎకానమీ అదే విధంగా మనకు కావలసిన పాప్యులేషన్ తగ్గించబడి ఆ విధంగా తగ్గింది. విజన్ 2020 డాక్యుమెంట్ ఒక వివరణగా పెట్టడం జరిగింది. విజన్‌తో పెట్టడం జరిగింది. దాని వల్ల మనకు ఉన్న మేజర్ పారా మీటర్స్, సోషల్ పారా మీటర్స్ కాని, ఎకనామిక్ పారా మీటర్స్‌కాని ఇవన్నీ కూడా ఏ విధంగా చేయాలి, ఏ విధంగా మనం ఇంప్రూవ్ చేసుకోవాలి, ఎక్కడెక్కడ తగ్గించుకోవాలి అని చెప్పిందే విజన్ 2020 డాక్యుమెంట్. దాని గురించి చివరకు వస్తాను.

అదే విధంగా ఇన్సిడెంట్స్ ఆఫ్ సూయిసైడ్స్. ర్యాంకింగ్ చూసినా వెస్ట్ బెంగాల్ ఫస్ట్ ప్లేస్. టోటల్ 14075. మహారాష్ట్ర సెకండ్ ప్లేస్. 12,636. కర్నాటక థర్డ్ ప్లేస్. 10225.

సా.5.50

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: సూయిసైడ్స్ గురించి చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: నేను చెప్పేది వినండి. You have patience. You just hear what I am going to say. సూయిసైడ్‌కు సంబంధించిన డెఫినిషన్ తెలియకపోతే ఐపిసి తెస్తాను, చూడండి. అందులో డెఫినిషన్ వుంటుంది. ఇందులో రైతుల ఆత్మహత్యలు కూడా వున్నాయి. సూయిసైడ్స్‌లో తమిళనాడుది నాలుగవ స్థానం, అక్కడ 9197 ఆత్మహత్యలు జరిగాయి. కేరళ ఈ విషయంలో 5 వ స్థానంలో వుంది. అక్కడ 8961 ఆత్మహత్యలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌ది 6వ స్థానం, యిక్కడ 8511 ఆత్మహత్యలు జరిగాయి. మధ్యప్రదేశ్‌లో 7542 (7వ స్థానం), ఉత్తరప్రదేశ్‌లో 8435 (8వ స్థానం),గుజరాత్‌లో 3956 (9వ స్థానం), ఒరిస్సాలో 3216 ( 10వ స్థానం ), రాజస్థాన్‌లో 3186 (11వ స్థానం) , అస్సాంలో 318 (12 వ స్థానం) ఆత్మహత్యలు జరిగాయి. అస్సాం, హర్యానా యివన్నీ చిన్న స్టేట్స్. These are all examples. I do not want to go into these things in detail. అధ్యక్షా, వారు అడుగుతున్నారు కాబట్టి చెబుతున్నాను. మన రాష్ట్రంలో కంటే కర్నాటక, తమిళనాడు, కేరళలలో ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయి. మనది తక్కువ ఫిగర్ వుంది.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేచురల్ డెత్స్, యాక్సిడెంట్స్ కూడా చెప్పమనండి. సూయిసైడ్స్ కూడా చెప్పమనండి.

వై. రామకృష్ణుడు: అధ్యక్షా , I am not yielding. Did he ask me to yield? I am not yielding. He is always rising and asking something else. Unless I yield he cannot rise and ask. The other day he put the same question. I am also putting the same question. He did not request me to yield. Had he requested me I would have obliged.

CHAIRMAN: It complies in all cases.

SRI Y. RAMAKRISHNUDU: You may have different opinion. You tell whatever you think. These are figures and you cannot deny. స్టేట్‌వైడ్ ఇంటరెస్ట్ పేమెంట్స్ – రెవిన్యూ రిసీట్స్ రేషియో ఒకసారి గమనించవలసిందిగా కోరుతున్నాను. 1994-95 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో లోయెస్ట్ వుంది. 1994-95 సంవత్సరంలో 14.3 శాతం వుంటే, మిగతా స్టేట్స్‌లో ఆ పర్సెంటేజ్ ఎక్కువగా వుంది. 2000-01 సంవత్సరంలో ఈ రేషియో18.9 శాతం వుంది.ఇంటరెస్ట్ పేమెంట్– రెవిన్యూ రిసీట్స్ రేషియో మిగతా రాష్ట్రాలతో కంపేర్ చేసినట్లయితే మన రాష్ట్రంలో తక్కువగా వున్న విషయం గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. 2000-01 సంవత్సరంలో కర్నాటక రాష్ట్రంలో ఇంటరెస్ట్ పేమెంట్– రెవిన్యూ రిసీట్స్ రేషియో 15.4 శాతం, కేరళలో 18.9 శాతం, అంటే సేమ్, మనకు వున్నంతే వుంది. వెస్ట్ బెంగాల్‌లో 40.2 శాతం వుంది. నర్సింహయ్యగారూ, మీరు వారితో మాట్లాడితే బెటర్ . ఉత్తరప్రదేశ్‌లో 28.7 శాతం, ఒరిస్సాలో 30 శాతం, పంజాబ్‌లో 27.4 శాతం, రాజస్థాన్‌లో 29 శాతం వుంది. మిగతా పార్టీల ప్రభుత్వాలు వున్న చోట ఎక్కువగానే వుంది. మిగతా స్టేట్స్‌తో కంపేర్ చేస్తే మనది లోయెస్ట్‌గా వుందని మనవిచేస్తున్నాను.

ఇంటరెస్ట్ పేమెంట్– రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ రేషియో మన రాష్ట్రంలో చూసినట్లయితే 1994-95 సంవత్సరంలో 13.29 శాతం కాగా, 2000-01 సంవత్సరంలో అది 16 శాతానికి పెరిగింది. అంటే కొద్దిగా పెరిగింది. మిగతా స్టేట్స్‌తో కంపేర్ చేస్తే అవర్స్ ఈజ్ ది లోయెస్ట్. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు మన రాష్ట్రంతో సమానంగా వున్నాయి. ఈ పారామీటర్స్ అన్నీ చెప్పడానికి కారణం వుంది. మైసూరారెడ్డిగారు ఒకటి, రెండు పుస్తకాలు తెచ్చి రేషియోలు చెప్పారు. రేషియోలు మిస్‌లీడింగ్‌గా వుంటాయనే వుద్దేశంతో మన యాక్చువల్ పొజిషన్ హౌస్‌కు తెలియజేయాలనే వుద్దేశంతో చెబుతున్నాను. ఆయన చెప్పేది చెప్పి వెళ్లిపోయారు, హౌస్‌లో లేరు.

ఫిస్కల్ పాలసీ యిండికేటర్స్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో కంపేర్ చేసినట్లయితే, డెట్ – జిడిపి రేషియో 1994–95 సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది 60.2 కాగా, మన రాష్ట్రానిది 18.8 శాతం . కంపేరబుల్ యియర్ 2000లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది 63.6 శాతం వుంటే ఆంధ్రప్రదేశ్‌ది 24 శాతం వుంది.

టోటల్ ఎక్స్‌పెండిచర్– జిడిపి రేషియో 1994–95 సంవత్సరంలో ఆల్ ఇండియాకు సంబంధించి 28.5 శాతం వుంటే, ఎపిది 17.3 శాతం వుంది. అంతకుమునుపు ఆల్ ఇండియా 27.0 శాతం కాగా, ఆంధ్రప్రదేశ్ 15.2 శాతం . కొన్ని యియర్స్ మాత్రమే యిస్తున్నాను. మిగతావి financial external debt source MSIP Centre-State figures source చెప్పడం జరుగుతోంది. ఆవిధంగా యివన్నీ చేయడం జరుగుతోంది. డెట్ గురించి చెప్పినప్పుడు ఈ ఫిగర్స్ చెప్పాను. మొత్తం 25 స్కీమ్స్ టైఅప్ చేశాము.

మీ ప్రభుత్వ హయాంలో వరల్డ్ బ్యాంక్ నుండి మీరు కూడా అప్పులు తేవడం జరిగింది. వరల్డ్ బ్యాంక్ లోన్స్ మొదలయింది 1971 సంవత్సరంలో. అప్పుడు కొన్ని అప్పులు తేవడం జరిగింది. 1971, 1982, 1976, 1983, 1975, 1990 ఆవిధంగా ఆయా సంవత్సరాలలో ప్రతి చోట స్కీమ్స్ పెట్టి అప్పులు తెచ్చారు. అప్పుడే రు. 850 కోట్లు – చెన్నారెడ్డి గారి హయాంలో – తెచ్చారు. ఆ తెచ్చింది డైరెక్ట్‌గా 250 శాతం, 300 శాతం ఎక్సెస్ తీసుకోవడం జరిగింది. ఏవిధంగా నిధులు దుర్వినియోగం చేయడం జరిగిందో, ఏవిధంగా శాసనసభలో గొడవలు జరిగాయో, ఏవిధంగా ముఖ్యమంత్రులు మారారో హిస్టరీ అంతా బుక్‌లో వుంది. మిగతా స్కీమ్స్‌కు ఇయన్‌పికి తేడా వుంది. ఫుడ్ ప్రొడక్షన్ గురించి ఆల్‌రెడీ చెప్పాను. ఇంటరెస్ట్ పేమెంట్స్ – రెవిన్యూ రిసీట్స్ కు సంబంధించి కూడా ఇయన్‌పి స్కీమ్సుకు, మిగతా వాటికి తేడా వుంది. దీనికి లో యింటరెస్ట్ రేట్ ఎందుకు వస్తుందంటే మామూలుగా మనకు 70 : 30 వుంటుంది కాబట్టి 30 శాతం గ్రాంట్‌గా వస్తుంది కాబట్టి యింటరెస్ట్ 8, 9 శాతం కంటే ఎక్కువ వుండదు. బయటవారు ఎవరూ అంత తక్కువ రేటుకు అప్పు యివ్వరు. Mr. Owaisi told that he recommended to somebody to give loan to the Government at the rate of 6% or 7%. If they are ready we are also ready to take.

(Interruptions)

No? He did not say? Sorry.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: బ్యాంకరప్ట్ గవర్నమెంట్‌కు ఎవరు యిస్తారు?అప్పు యివ్వడమనేది గవర్నమెంట్ క్రెడిబిలిటీపై ఆధారపడి వుంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: గవర్నమెంట్‌కు క్రెడిబిలిటీ వుంది కాబట్టే ఈ స్కీమ్స్ అన్నీ చేయగలుగుతున్నాను. మీ హయాంలో తెచ్చిన అప్పుకు క్రెడిబిలిటీలేక పాడుచేశారు. అధ్యక్షా, బడ్జెట్ యట్ ఎ గ్లాన్స్ 2002–03 ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. రిపేమెంట్ ఆఫ్ డెట్ 1,40,611 కోట్ల రూపాయలు. టోటల్ యింటరెస్ట్ పేమెంట్స్ రు. 1,17,390 కోట్లు. టోటల్ డెట్ రు. 2,58,005 కోట్లు. ఇవన్నీ చెప్పాలి. లాస్ట్ టైమ్ ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ " చాలా అప్పులు తెస్తున్నారు" అని మాట్లాడారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది యినెవిటబుల్ పొజిషన్. అందరికంటే ఎక్కువ అప్పులు తెస్తున్నారు. స్టేట్ గవర్నమెంట్ తెచ్చిన వాటికి సంబంధించిన లెక్కలు కూడా అందులో వుంటాయి. హరిబాబుగారు మాట్లాడుతూ " అప్పులు తేవడంలో తప్పులేదు. ఎట్లా ఖర్చు చేయాలనేది చూడాలి " అని చెప్పారు. నేను వారితో అంగీకరిస్తున్నాను. We have tied every loan component to the scheme. That is why, we are going to get positive results. అనేది గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. External debt crosses 100 billion US

Dollars. అధ్యక్షా, ఇది కేరళ గవర్నమెంట్ గురించి. "The Economic Times" has written. Kerala White Paper points the State in red.The State may be forced to make changes in financial outlook.
రా.6.00

Sir, కేరళ ప్రభుత్వం 5 సంవత్సరాలు ఒకరి చేతులోను, ఇంకొక 5 సంవత్సరాలు ఇంకొక ఫ్రంట్ చేతిలోను వుంటుంది. మొన్నటి వరకు సిపిఎం చేతిలో వున్నది. బాగా అప్పులు చేశారు. మరల కాంగ్రెస్ గవర్నమెంట్ రాగానే బ్యాంక్రప్టసీ డిక్లేర్ చేయడం జరిగింది. ఆ స్టేట్ ఆ విధంగా చేయడంలో ఆ రెండిటికి భాగం వుండవచ్చు. ఎందుచేతనంటే కంటిన్యూయస్‌గా ఇప్పుడు కూడా కేరళలో ఏ పార్టీ అధికారంలో లేదు. సిపిఐఎం పార్టీ నర్శింహయ్యగారు ఆంధ్ర ప్రదేశ్ డెట్ గురించి గొంతు ఎత్తి మాట్లాడుతున్నారు. అక్కడ కేరళలో శుభ్రంగా డెట్ ట్రాప్‌లోకి వెళ్లింది. వెస్ట్ బెంగాల్ ఫిగర్ చూసుకుంటే రేపో, మాపో అదే పరిస్థితి వస్తున్నది. వారి పార్టీ అధికారంలో వున్న రెండు రాష్ట్రాలు వెస్ట్ బెంగాల్, కేరళ మనకంటే హైయస్ట్ డెట్, హైయ్స్ట్ ఇంటరెస్ట్ పేమెంట్, వెరీ పూర్ ఎకనమిక్ పేరామౌంట్స్, ఫైనాన్షియల్ పేరామౌంట్స్ వున్నాయనేది అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. The financial position of the State has reached such a stage that the Government is unable to procure life saving medicines and consumables for Government hospitals. This is what has been stated by the Kerala State Government. Considering that Kerala contribution to the State GSDP has been steadily climbing and is the highest among the Indian States at 25.71%. Tough measures appear in the State. ఇప్పుడు కేరళలో అలజడి జరుగుతున్నది. శాలరీస్ గురించి అప్పు చేశారని యాజిటేషన్ చేస్తున్నారు. విచారకరమేమిటంటే సిపిఎం అధికారంలో వుండి చేసిన కార్యక్రమాల వల్ల ఈనాడు ఆవిధంగా జరుగుతోంది. . అదే విధంగా ఇప్పుడు బైటకు వచ్చి యాజిటేషన్ చేస్తున్నారు. ఆ ముఖ్యమంత్రిగారు ఏమి అంటున్నారో మాకు తెలియదు. ఏది చేసినప్పటికీ కూడా ఈ నాడు అక్కడ వున్న పరిస్థితులను ఆ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతున్నది. ఇప్పుడు ముఖ్యంగా కేరళ స్టేటు చాలా దారుణంగా వున్నది. ఇంచుమించు అదే లైనులో వెస్ట్‌బెంగాల్, యు.పి, మన కంటె హైయస్ట్ డెట్ బారోయింగ్ స్టేట్స్ అని గౌరవ సభ్యులకు తెలియజేసున్నాను. The White Paper proposes measures for Rs.2410 crores. 'Kerala on the brink of bankruptcy'. This is published in 'The Hindu'. This is a statement of the State Government. Kerala Government virtually declared itself bankrupt and discloses the options before it to tide over the situation in the White Paper released here on Monday. In the Cabinet meeting the Chief Minister, A.K. Antony said that the State was in debt trap and was on the brink of collapse. The Government had borrowed from all possible sources and it could find no more lenders. The average monthly deficit faced by the State was now Rs.170 crores. The actual deficit of Rs.165 crores as on 1st April, 1998 had jumped to Rs.2045 crores by 2002. This is the statement given by the Kerala Chief Minister. I demand Mr. K.R. Suresh Reddy because he wanted financial emergency here. కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్‌లో అధికారంలో వున్నపుడు ఆర్టికిల్ 352 వాడింది. దాని ప్రకారం ఎమర్జన్సీ డిక్లేర్ చేసింది. అదేవిధంగా ఆర్టికిల్ 356ను ఉపయోగించారు, ఇంచుమించు 180 ప్రభుత్వాలను పడగొట్టారు. అదేవిధంగా ఇప్పుడు సురేష్‌రెడ్డిగారు ఫైనాన్షియల్ ఎమర్జన్సీ కావాలంటున్నారు. I request Mr. K.R. Suresh Reddy to go to the Centre and request to impose financial emergency in Kerala because your Party Chief Minister has declared that Kerala State is a bankrupt. That is why, we have taken all precautions. The Kerala Chief Minister declared already. You said debt trap is there and bankruptcy is there and that is why, you requested for imposition of financial emergency here. Already, the Kerala Chief Minister, who belongs to your political party has declared that Kerala is a bankrupt State. Therefore, you request the Central Government to impose financial emergency under Article 360. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తీసుకున్న దాని మీద చాలా మంది విమర్శ చేశారు. India slips to rungs of WTO అన్నారు. Economic Times dated 30.11.2001.India is the 7th largest borrower as on the end of the financial year, 2001అని పబ్లిష్ అయింది. Did you know that out of the top 11 shareholders of the World Bank India has also figured in its list. India, China and Russia, each holding 2.85% of the 189.5 billion dollars paid-up-capital of the International Bank for Reconstruction and Development, are also amongst the top ten list of borrowers. India which enjoys 2.85% voting power had borrowed 6.9 billion dollars from the multi-national financial agency. Against that India invests in the paid-up-capital of the World Bank as 5.4 billion dollars. Russia which had also invested a similar

amount in the bank at a lower borrowing of 6.7 billion dollars as on the end of the financial year, 2001. China with an investment of 5.4 billion dollars is the second largest borrower from the Bank. China is also one of the largest borrowers of the World Bank at 11.2 billion dollars as on the end of the financial year, 2001 according to the figures released by the international rating agency, Mude Service Agency, Mude. ఇక్కడ నేను చెప్పదలుచుకున్నది ప్రపంచ బ్యాంకు అంటే ఏదో పైనుంచి వచ్చిన సంస్థలాగా, లేకపోతే వేరే సంస్థలాగా అనే స్వభావం వున్నది. ఆవిధంగా సిపిఎం, ఎంఐఎం నాయకులు ఆర్గ్యూ చేస్తున్నారు. ఇక్కడ చేసిన ప్రయత్నంలో చైనాకు, రష్యాకు షేర్ వున్నది. ఈవిధంగా కొన్ని కంట్రీస్‌లో దీనిలో షేర్స్ వున్నాయి. ఎప్పుడైనా కంట్రీస్‌కు క్రైసిస్ వచ్చినపుడు ఎకనామిక్ డెవలప్‌మెంటు నిమిత్తం అన్ని కంట్రీస్‌ను కంట్రిబ్యూట్ చేసే ఒక పూల్‌గా తయారుచేసి, ఒక బ్యాంకుగా వుండి, మళ్లీ రీఫైనాన్సింగ్ చేసుకునే ఆ కంట్రీస్ ఎకానమీని ఇంప్రూవ్ చేసుకోవడానికి పెట్టిన సంస్థ ఇది. దీనిలో చైనా వారు మెంబర్స్‌గా వున్నారు. China is also highest borrower from the World Bank. వారి థియరీస్, ప్రాక్టీస్ ఎలాగున్నాయని అడుగుతున్నారు, ఇందులో మనం కూడా మెంబర్స్‌గా వున్నాం, మన షేర్ కూడా వున్నది. ఒక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వున్నారు, అందుచేత మనం తెచ్చుకుంటున్నాం . లోయస్ట్ ఇంట్రస్ట్ రేటున్నది. అదేవిధంగా నిపుణుల సలహాలు కూడా వున్నాయి. అదేవిధంగా కావలసిన స్కీమ్సును టైఅప్ చేసే కార్యక్రమం వున్నది. రీసెంటుగా చైనా కూడా డబ్ల్యుటిఓ లో జాయిన్ అయింది. చైనాలో పరిస్థితి ఏవిధంగా వుందో ఆ ప్ర ధాన మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారు. The Chinese Premier Zian Zeming on Thursday read out his priorities at the Annual Session of National Peoples' Congress. This is published yesterday in "The Hindu". The year 2002 is a very important year in the development of our party and country. Mr. Zian was quoted as saying today that China's access to WTO benefits its reforms and opening up and its economic development as well, in the short-term less-competitive industries and enterprise face significant challenges. He maintained. This is the policy. China is also going to revise its policy. Nobody is waiting for some other thing. Everybody wants to reform his own country and by reforming the country or the State everybody wants to get the fruit of the reform. అందుచేత కమ్యూనిస్ట్ కంట్రీలైనా, షేక్స్ అయినా, ఇంకా ఎవరైనా ఇప్పటికి రీఫార్మ్స్ పెడితే లాభం వుంటుందనే ఉద్దేశ్యంతో చేశారు. 1991లో మన్మోహన్‌సింగ్ గారు ఫైనాన్స్ మినిష్టర్‌గా వున్నపుడు సంస్కరణలు మొదలుపెట్టారు. కాస్తోకూస్తో ఇంప్రూవ్‌మెంటు వస్తుందనుకున్నారు. సరే, అప్పటికే అధికారం పోయింది, ఇంకొక పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆయనను ప్రక్కకు కూర్చోబెట్టారు. మళ్లీ ఇంకొక కమిటీ వేశారు. అందుచేత కాంగ్రెస్ పార్టీకి ఒక కాన్‌సిస్టెంట్ పాలసీ లేకపోవడం వల్ల ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మనవి చేస్తున్నాను. అందుచేత మన ఎకానమీ రేట్లలో తేడాలు వస్తున్నాయి. పర్ కేపిటా లో తేడాలు వస్తున్నాయి. ఏవైనా సంస్కరణలు తీసుకరావడానికి ప్రయత్నాలు చేస్తుంటే అడ్డం తగలడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

(ఈదశలో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి తన చెవిలో పూలు పెట్టుకుని వాటిని చూపించడం జరిగింది.)

చెవిలో పూలు పెట్టే కెపాసిటీ మాకు లేదు. మన హౌస్‌లో దివాకర్‌రెడ్డిగారు పూలు పెట్టారు. బహుశా అది జ్ఞాపకం వుంటే చాలు . మేము ఎవ్వరికీ పూలు పెట్టలేము. ఆయన ప్రక్కనే వున్న వాళ్లు పెడతారు. I believe that you are convinced. You say that I am convinced. Maharastra in Red. This is Frontline. This is March 15th, 2002. Latest one, I suppose. Factory employment has remained stagnant here for the last 20 years. Electricity is more expensive than any other State. The Government sector schools are being closed. Health care does not serve if you cannot pay. Farmers deep in debt and committing suicides in increasing numbers. Industrial production is down. With Rs.17,528 crores debt and falling revenue dues the fortunes are down. This is the Congress Government in Maharastra.lop-sided views.

సా . 6 . 10

కేరళ ప్రభుత్వ ఐపోయింది . వెస్ట్‌బెంగాల్ ప్రభుత్వం ఐపోయింది . ముందుగానే మేలుకోవాలనేది ప్రభుత్వ లక్ష్యం . మనం జబ్బు మొదట్లో ఐడెంటిఫై చేయలేము . ట్రీట్‌మెంట్ ఇవ్వడం చాలా ఈజీ . జబ్బు ముదిరిన తరువాత ఐడెంటిఫై చేయడం ఈజీ, ట్రీట్‌మెంట్ ఇవ్వడం కష్టం . ముందుగానే ఫిజీషియన్ మేలుకోవాలి . చంద్రబాబు నాయుడుగారికి దూరదృష్టి ఉంది కాబట్టి విజన్ 2020 తయారుచేసుకుని ఫిజికల్ పారామీటర్స్, సోషల్ పారామీటర్స్, ఎకనామిక్ పారా మీటర్స్ ద్వారా విజన్ 2020 తయారుచేసుకుని ఎటువంటి బ్యాడ్ ఇన్సిడెంట్ లేకుండా తప్పించుకుని పోవాలని చేస్తూ ఇక్కడ ఉండే అభివృద్ధిని ఆపకుండా ఉంచాలని చాలా సిన్సియర్‌గా కృషిచేయడం జరిగిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . పవర్ రెయిడ్ ఇట్లా ఉందని చెప్పాను . ఇంటర్నల్ కంపేరిజన్ ఆఫ్ If we see top 15 countries the external rate is like this: Brajil -245 Billion US Dollars. Russian Federation is 174 Billion US Dollars, Mexico is 164 Billion US Dollars and China is 154 Billion US Dollars. రీజనల్‌వైజ్ చూస్తే , రాజశేఖర రెడ్డిగారు ఎసెట్స్, లైబిలిటీస్ గురించి అడిగారు . 90-91 ల ఎసెట్స్ అండ్ లైబిలిటీస్ 1 . 03, 94-95 లో 0 . 96 వాళ్ల టైంలో తగ్గుతోంది . 99-2000 లో 0 . 78 ఉంది . కాగ్ రిపోర్టులో చెప్పారు . దాని తరువాత ఇంప్రూవ్ చేసుకున్నాము . మాట్లాడితే కాగ్ రిపోర్టు గురించి చెప్పడం జరుగుతోంది . CAG will find certain defects. కొన్ని విషయాలు చెబుతారు . తరువాత గవర్నమెంట్ ను ఎక్స్‌ప్లనేషన్ అడుగుతారు . తరువాత కూడా శాటిస్‌ఫై కాకపోతే కాగ్ రిపోర్టులో పెట్టడం జరుగుతుంది . తరువాత అసెంబ్లీ కమిటీకి వస్తుంది . అప్పుడు గవర్నమెంట్ ప్రాపర్‌గా ఎగ్జామిన్ చేస్తారు . ఎసెట్స్, లైబిలిటీస్ ఈ విధంగా చేస్తారు . దీనిని మేము ఇప్పటికీ ఎజి గారికి రిప్రజెంట్ చేయడం జరిగింది . ఎసెట్స్ వాల్యూ కూడా ప్రజంట్‌గానే తీసుకోవలసిన అవసరం ఉంది . ఆ విధంగా క్యాలిక్యులేట్ చేయడం జరుగుతుంది . 99-2000 వ్యాల్యూ 0 . 73 గా అప్పుడు ఇంప్రూవ్ అయింది . లేటెస్ట్ ఫిగర్స్ అప్రాప్రియేషన్ టైంలో ఇస్తాము .

(Interruptions)

According to the rules I have no time-limit. You are expected to sit and listen. There is one book called Consolidated Picture of Public Debt of Govt. of India. This is written by one fiscal economist, Sankaran. He studied the entire economics of our country. దీంట్లో ఇంటర్నల్ డెట్ స్వాతంత్ర్యం వచ్చేనాటికే ఉందని అర్థం . 1950-51 ప్రారంభంలో రు 2 వేల 22 కోట్ల 30 లక్షలు ఉంది . ఇది 1995 లో చూస్తే వారి టైంలో రు 3 లక్షల 7 వేల 868 కోట్లు ఉంది . ఎక్స్‌టర్నల్ డెట్ 1950-51 లో రు 30 .03 కోట్లు, ఎక్స్‌టర్నల్ అంట్ 95-96 లో వీళ్ల గవర్నమెంట్ పోయేప్పటికి రు 51 వేల 248 కోట్ల 74 లక్షల మొత్తం కాంగ్రెస్ పీరియడ్ అంతా చూస్తే మధ్యలో 1, 2 సంవత్సరాలు మినహాయించి పి వి నరసింహా రావుగారి టైం అయిపోయేప్పటికి రు 3 లక్షల 5917 .34 లక్షల కోట్లు . This is the position of our country.The ratio of internal debt to national income and deficit financing during the First Five year Plan period. During the VIII Five Year Plan it was Rs.20,000 crores.I do not want to waste my time. ఈవిధంగా డెట్‌కు ఎకానమీని కంపేర్ చేశాము . మన స్టేట్ ఎన్ఎస్‌డిపి ఆర్‌బి ఐ రిపోర్టు ప్రకారం – దీనికంటే ముందు ఒకటి చెప్పాలి . ఏ రాష్ట్రమయినా బాగుపడాలంటే లీడర్‌షిప్ ముఖ్యం . వేదాలలో ఒక శ్లోకం ఉంది . The clouds come in their colourful chariot with tremendous speed but of them the brilliant one only sheds the rain. మబ్బులు పైనుండి చాలా వెళుతూ ఉంటాయి, కారు మబ్బులు, లైట్ మబ్బులు వెళుతూ ఉంటే, చాలా మబ్బులు వర్షాలు కురియవు . ఆ వర్షాలు కురిసే మబ్బులు ఈ తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడుగారు, యన్ టి రామారావుగారి ప్రభుత్వం . ఎందుకంటే మనకు రిజల్ట్స్ ఉంది . ఎందుకంటే పర్ క్యాపిటా గానీ, ఎకానమీ గానీ డెవలప్ కాలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . జిఎస్‌డిపి ఈ విధంగా ఇంప్రూవ్ చేశామని చెప్పాము . ఆ కంపేరిజన్‌కు వెళ్లడంలేదు . ఈ విధంగా యావరేజ్ తీసుకుంటే, ఒక మెంబరు మాట్లాడుతూ – నా ఆన్సర్‌లో అన్నింటికీ సమాధానం వస్తుంది . జిఎస్‌డిపి గ్రోత్‌రేటు టిడిపి లో నేషనల్ యావరేజ్ ఎక్కువగా ఉందని చెప్పడం జరిగింది . I do agree. కొన్ని సంవత్సరాల వరకు నేషనల్ యావరేజ్ ఎక్కువగా ఉంటుంది . గత రెండు సంవత్సరాల నుండి దీనిని ఓవర్‌కం చేశాము . ఇక్కడ 6 సంవత్సరాల యావరేజ్ తీసుకుని 95-96 నుండి 2000-2001 వరకు యావరేజ్ తీసుకుంటే గవర్నమెంట్

ఆఫ్ ఇండియా జిడిపి రేటు 6 .1 శాతం ఉంది . ఆంధ్రప్రదేశ్ 5 .7 ఉంది . The difference is very nominal. క్రింద మూడు సంవత్సరాలు తీసుకుంటే ఎ పి , జి ఎస్ డి పి ఆంధ్రప్రదేశ్ గ్రోత్‌రేటు నేషనల్ యావరేజ్ కంటే ఎక్కువ ఉంది . నీళ్లు 5 సంవత్సరాలు ఎందుకు తీసుకో కూడదు, 6 సంవత్సరాలు ఎందుకు తీసుకోకూడదు అన్నారు . అది ఒకటిగానే ఉంది . పర్ క్యాపిటా ఇన్‌కం నేషనల్ యావరేజ్ కంటే, స్టేట్ యావరేజ్ ఎక్కువగా ఉందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఆంధ్రప్రదేశ్ పర్ క్యాపిటా యావరేజ్ గ్రోత్ రేటు 4 . 4 శాతం ఉంది గత 6 సంవత్సరాల నుండీ . అదేవిధంగా ఆల్ ఇండియా గ్రోత్ రేటు పర్ క్యాపిటా 4 శాతం ఉంది . నేషనల్ జి ఎస్ డి పి సిమిలర్ ఉన్నప్పటికీ లేకపోతే తక్కువ ఉన్నప్పటికీ పర్ క్యాపిటా నేషనల్ యావరేజ్ కంటే మన యావరేజ్ ఎక్కువగా ఉన్న విషయం క్లియర్‌గా కనిపిస్తున్నదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

సా. 6.20

మనం పాప్యులేషన్ తగ్గిం చుకున్నాము కాబట్టి పర్ క్యాపిటా ఇన్‌కం పెరిగింది కాబట్టి జిఎస్‌డిపి పెరిగింది . దీనితో పర్చేజింగ్ పవర్ పెరుగుతుంది . ఇది ప్రపంచవ్యాప్తంగా అంగీకరించిన థియరీ . ఫిగర్స్ పర్‌క్యాపిటా పెంచుకుంటే సరిపోతుందా అన్నారు . పేదవాడి పర్ క్యాపిటా పెరిగిందంటే, మన స్టేట్‌లో సెపరేట్ పద్ధతి పెట్టాము . The State average is more than the national average. పేదరికం 6 . 77 శాతం తగ్గింది . పర్ క్యాపిటా పెరిగింది . పాప్యులేషన్ కంట్రోల్ అయింది . ఇవన్నీ క్యుమిలిటివ్ ఎఫెక్ట్ దీనివలన పర్చేజింగ్ కెపాసిటీ పెరిగింది . ఎకనామిక్ గ్రోత్ కావాలని ముఖ్యమంత్రిగారి ఆలోచన . పెద్దవాళ్లు పెద్దవాళ్లుగానే, చిన్నవాళ్లు చిన్నవాళ్లుగానే ఉండకుండా వారి ఇండివిడ్యుయల్ కెపాసిటి పెంచడానికి ఈనాడు సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు పెట్టాము . ఒకవైపు ఎంప్లాయిమెంట్ కొరకు 15 లక్షల మంది మహిళలను ఇందులో చేర్చడానికి ఈరోజు ఎకనామిక్ యాక్టివిటీ చేస్తున్నాను . సిఎంఇవై గాని, సి ఎస్ ఎస్ గానీ, ఎకనామిక్ యాక్టివిటీ క్రియేట్ చేస్తున్నాము . దానివలన వారి సర్వీసు ఇంప్రూవ్ చేసుకుంటే వారికి ఎంప్లాయిమెంటు క్రియేట్ అవుతుంది . ఇండివిడ్యుయల్ ఎకానమీ పెరిగి, మేజర్ స్టేట్ ఎకానమీకి వారి కంట్రిబ్యూషన్ ఉంటుంది . Individual growth should contribute to the State growth. మైసూరా రెడ్డిగారు అడిగారు కానీ ఈ ఫిగర్స్ వరల్డ్‌వైడ్ యాక్సెప్టెడ్ ఫిగర్స్, ఈ సిస్టం కాదని అనడానికి లేదు . Simultaneously, this Government is attempting to take all necessary steps to bring down the down-trodden to the upper limit of the rich. ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఇందులో అనుమానపడవలసిన అవసరం లేదు . అందుకే ఈ సంవత్సరం అగ్రికల్చర్‌కు ప్రాధాన్యత నిస్తున్నానని తెలియజేస్తున్నాను . కర్ణాటక గురించి – కర్ణాటక గురించి చెప్పగానే రాజశేఖర రెడ్డిగారు, దివాకర రెడ్డిగారు పక్కకు తిరిగితే ఎట్లా ? Karnataka lags behind in growth. The statement is not given by others; but only by the Dy. Chairman of Karnataka Planning Board, Jayaraman Ramesh. He has been appointed as Dy. Chairman of Karnataka Planning Board. I am referring to Economic Times dt.29th August, 2001. The statement has been given in the presence of the Chief Minister when the Board meeting was going on and that is what I am stressing. Karnataka may have managed to retain its impressive track record in economic growth, population control and female literacy. But the State has not been able to match the performance of other States, particularly, its Southern neighbours. These bitter facts are stoutly putforward by Mr. Jayaraman Ramesh, Dy. Chairman of Karnataka reconstituted State Planning Board. Mr. Ramesh said the Planning Board intended to adopt the target oriented approach in drawing up plans that can, easily, be implemented. Mr. M.S. Krishna who chaired the meeting announced a high-level committee headed by Karnataka Development Commissioner, N. Viswanadhan to study the

working papers presented by N.K. Tingalayan, former CMD of Syndicate Bank. కర్ణాటక మనకంటే ముందు స్టేబుల్‌గా తయారయింది . ముందు ఎకానమీ ఇంప్రూవ్ చేసుకున్నారు . మన దగ్గర చేయలేకపోయారు . ఈ రోజు పెర్‌ఫామెన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చూస్తే పర్ క్యాపిటా ఇన్‌కం గ్రోత్ చూపించాను . ట్రెండ్స్ చూచి ఎగ్జామిన్ చేస్తే We are far, far better than Karnataka. ఇంప్రెషన్ వారు ఇవ్వడం జరిగింది . ఈ ట్రెండ్ మెయిన్‌టెయిన్ చేయడానికి ముఖ్యమంత్రిగారు ఎన్నోచర్యలు తీసుకోవడం జరుగుతోంది . మెయిన్‌టెయిన్ చేసి విజన్ 2020 పారామీటర్స్ Ultimately, we are going to achieve those parameters. మళ్ళీ చెప్పనవసరం లేదు .

జి డిడిపి డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్స్ కూడా తీసుకుంటాము . ఏది ఫార్వర్డ్ ఏరియా, ఏది బ్యాక్‌వర్డ్ ఏరియా, ఎకానమీ ఎట్లా ఉంది, పర్ క్యాపిటా ఎట్లా ఉంది మెయిన్ పారా మీటర్స్ ఇవి కాబట్టి వాటిపై కాన్‌సన్‌ట్రేట్ చేశాము . 98-99 డిపిపి తీశాము . మిగతా సంవత్సరాలు తీస్తున్నాము . ఇందులో హయ్యెస్ట్ విశాఖపట్టణం, 12 . 06 ఉంది . లోయెస్ట్ ఆదిలాబాద్ 2 . 49 దీనిని అన్ని జిల్లాల్లో తీసిన తరువాత, దీనిపై మొన్ననే ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది . స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్ రెవిన్యూ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉంటారు కాబట్టి దానిని సెగ్రిగేట్ చేయాలన్నప్పుడు వారు సుముఖంగా ఉన్నారు . దీనివలన స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్‌ను స్ట్రెంగ్తెన్ చేసి మండలాల వరకు గ్రోత్‌రేటు ఫిగర్స్ తీసుకోవడం జరుగుతుంది . దీనిని బేస్ చేసుకుని స్టేట్‌లో ఉన్న బ్యాక్‌వర్డ్ ఏరియాలను గుర్తించి దానికి తగినట్లుగా నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవిచేస్తున్నాను .

ఇక సర్వీసులు అనేది చాలా ముఖ్యమైన విషయం . ఐటి గాని టూరిజం గానీ మెయిన్ కంట్రిబ్యూషన్ చేస్తుంది . మిగతా సర్వీసు సెక్టార్లు ప్రపంచవ్యాప్తంగా చూస్తే చైనా, ఇండోనేషియా కూడా పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నారు . మిగతా అని దేశాలు సర్వీస్ సెక్టారు దేశాలే . ఐటికి గానీ , టూరిజం కు గానీ ప్రధానమైన ప్రాధాన్యత రాష్ట్రప్రభుత్వం ఇస్తుందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . చైనా గురించి ఈ మధ్య ఒక ఆర్టికల్ వచ్చింది . The article came in "The Hindu" dated 12.12.01. 'Economy in China is in chaos. అక్కడ కూడా బహుశా వరల్డ్‌వైడ్‌గా ఉన్న సిస్టంను ఎడాప్ట్ చేసుకోకపోతే ఇబ్బంది పడతారు కాబట్టి దానిని ఎడాప్ట్ చేసుకుని ముందుకుపోతున్నారు . అక్కడ కూడా ఇన్‌డైరెక్ట్‌గా ప్రైవేటు ఇన్వెస్టిమెంట్స్ రావడం , ఎఫ్ బి ఏ రావడం, వారు చైనాను డెవలప్ చేసుకోడానికి అన్నివిధాలుగా ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . పాప్యులేషన్ గురించి చెప్పారు . 90-91 సెన్సెస్‌లో 2 . 13 ఉండేది . 2001 సెన్సెస్‌లో 1 . 38 ఉంది . 2020 కి దీనిని 0 .83 కి తగ్గించాలని టార్గెట్‌గా పెట్టుకున్నాము . లిటరసీ చూస్తే ఎ పి లో 17 . 3 శాతం గ్రోత్‌రేటు పెంచాము . ఇండియా లెవెల్లో 13 . 18 పెరిగింది . పావర్టీ 1957-58 లో 03 .84 ఉంటే, వీరి ప్రభుత్వ హయాంలో ఉన్న పేదవాళ్ల కంటే అదనంగా 13 లక్షల 58 వేల మందిని పెంచారు . తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 90-2000 ల మధ్యకాలంలో 45 లక్షల 46 వేల మంది తగ్గడం జరిగింది . అదేవిధంగా హయ్యెస్ట్ రేటు నుండి పాప్యులేషన్ కంట్రోల్ చేయడం, పావర్టీతో బాధపడుతున్న వారి సంఖ్య తగ్గిందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . యాన్యువల్ ఎక్స్‌పోనెన్షియల్ గ్రోత్ రేటు ఎ . పి లో 1 . 3 ఉంది . తమిళనాడు 11 . 06 . పాప్యులేషన్‌ను ఈ విధంగా కంట్రోల్ చేయగలిగాము . డికేడల్ గ్రోత్ రేట్ ఆఫ్ రీజియన్ వైజ్ చూస్తే తెలంగాణాలో గ్రోత్‌రేటు 17 .66 పెరిగింది . దీనిని తగ్గించవలసిన అవసరం ఉంది . రాయలసీమలో 15 . 19 ఉంది . కోస్టల్‌లో 19 .88 ఉంది .

సా.6.30

అందుచేత కొంచం వేరియేషన్ వుంది. దాని మీద కాన్‌సన్‌ట్రేట్ చేసి పాప్యులేషన్ తగ్గిస్తే పెర్ క్యాపిటా ఇన్‌కమ్ బాగా పెరగడానికి అవకాశం వుంది. ఆ విధంగానే లిటరసీ రేటులో ఆంధ్ర ప్రదేశ్ 1991-2001 లో హయ్యస్ట్ గ్రోత్ రేట్ సాధించింది.

మేల్‌లో హయ్యస్ట్ గ్రోత్ రేటు, ఫిమేల్‌లో కూడా హయ్యస్ట్ గ్రోత్ రేట్--ఏ స్టేట్‌లో చూసుకున్నా ఈ 3 క్యాటగిరీలలో హయ్యస్ట్ గ్రోత్ రేట్ మనం సాధించుకోవడం జరిగింది. That is what is the achievement of the Andhra Pradesh Government under the leadership of Sri Nara Chandrababu Naidu Garu. ఇవన్నీ కూడా ప్లానింగ్ కమీషన్ వారు ప్రింట్ చేసారు. ఇవన్నీ చూసుకుంటే అర్థమవుతుంది. అందుచేత మళ్లీ మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు.

డెమాగ్రఫిక్ ఇండికేటర్‌లో, బర్త్ రేట్ మన స్టేట్‌లో 21.7 వుంటే, ఆల్ ఇండియా 26.1 వుంది. This is 1999 comparable period. డెత్ రేటు మన దగ్గర 8.20 వుంటే, ఆల్ ఇండియా 8.7 వుంది. ఇన్‌ఫాంట్ మోర్టాలిటీ రేటు మన దగ్గర 66 వుంటే, ఆల్ ఇండియా 17 వుంది. ఎక్స్‌పెక్టెడ్ లైఫ్ బర్త్ రేటు 1991-95 పీరియడ్‌లో మనది 61.8 ఇయర్స్ వుంటే, ఆల్ ఇండియా 60.3 ఇయర్స్ వుంది. This is an indication of the special care which we have taken up with regard to health issue. అందుచేత హెల్త్‌కు ఎక్కువగా కేటాయించడం జరిగింది. అదే విధంగా ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారు కొత్త కొత్త డిసీజెస్ వచ్చినపుడు ప్రివెన్షన్ తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రివెంటివ్ కేర్ తీసుకోవడం వల్ల, హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగా ప్రొవైడ్ చేయడం వల్ల ఇంచు మించుగా దాదాపు వరల్డ్ బ్యాంక్ నుంచి తెచ్చిన రు.608.00 కోట్లతో మంచి హాస్పిటల్స్ కట్టించి మంచి హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడం జరిగింది. ఆ విధంగానే మంచి మెడిసిన్స్ ప్రొవైడ్ చేయాలని కూడా అలొకేషన్స్‌ను పెంచడం జరిగింది.

రియల్ వేజెస్ ఫర్ అన్‌స్కిల్డ్ అగ్రికల్చర్ లేబర్ అనేది లిస్ట్ ఇవ్వడం జరిగింది. మిగతా స్టేట్స్‌తో కంపేర్ చేసుకుంటే, This is published in Economic Survey, 2000-2001 by Government of India. ఇక్కడ కూడా మనం చూస్తే, రూరల్ అన్‌స్కిల్డ్ అగ్రికల్చర్ లేబర్‌కు మన దగ్గర వేజెస్ కొంతవరకు పెరగడం జరిగింది. ఆవిధంగా మనం చూస్తున్నాము. డెయిలీ రిటెయిల్ ప్రైసెస్ ఆఫ్ సెంట్రల్ ఎసెన్షియల్ కమూడిటీస్ చూస్తే, మీకందరికీ తెలుసు, మనం చేపట్టిన రైతు బజార్ల వల్ల కొంత ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది. రైస్ కాని, రెడ్ గ్రామ్స్ కాని, గ్రౌండ్ నట్ ఆయిల్ కాని, మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం రేట్లు తగ్గినట్లుగా స్టాటిస్టిక్స్ చెబుతున్నాయి. ఆ విధంగా చూసినట్లయితే the consumer price index number for industrial workers... This is Reserve Bank of India Bulletin, December,2001. హైదరాబాదు, హౌరా, కోల్‌కత్తా, ముంబయ్, మిగతా అన్ని చోట్లా తీసుకుంటే, హైదరాబాదులో 399 వుంటే, హౌరా 485 వుంటే, కోల్‌కత్తా 439 వుంటే, ముంబయ్ 474 వుంటే, మిగతావి అన్నీ హయ్యస్ట్ వున్నాయి.

అదే విధంగా 2000-01 సంవత్సరానికి హైదరాబాదు 421 వుంటే, హౌరా 504 వుంది, కోల్‌కత్తా 461 వుంది. ఎక్కడైతే ఇండస్ట్రియల్ వర్కర్స్ వున్నారో, అక్కడ కన్‌జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఎక్కువగా వుంది. మన దగ్గర తక్కువగా వుందనే ఇండికేషన్ వుంది. రిటైల్ గూడ్స్ రేట్స్ ఏవైతే వున్నాయో, అవి తక్కువగా వున్నాయని చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ విధంగా చూస్తే, ఇవన్నీ కూడా చేయడం జరిగింది. అదే విధంగా అలొకేషన్స్ విషయంలో కూడా వీకర్ సెక్షన్స్ అలొకేషన్లను ఇందాక నేను చదివి వినిపించాను.

ఈ ప్రభుత్వం పేదరికాన్ని నిర్మూలించడానికి అన్ని విధాలుగా కట్టుబడి వుంది. ఆ విధంగా సిన్సియర్‌గా ఒక వైపున పెర్ క్యాపిటా ఇన్‌కమ్‌ను పెంచడానికి, జి.ఎస్.డి.పి.ను పెంచడానికి, అదే విధంగా మరో వైపున పాప్యులేషన్‌ను తగ్గించడానికి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా వారి ఎకనామిక్ కండిషన్స్‌ను పెంచడానికి, ఈ ప్రభుత్వం కృషి చేసింది. వారి పర్చేజింగ్ పవర్ పెరగాలి. సేవింగ్స్ రేటు పెరగాలి. వారు ఎక్కువ సేవ్ చేయగలిగినట్లయితే, వారు ఎక్కువ ఇన్‌వెస్ట్ చేయగలరు, వారి సేవింగ్స్ ద్వారా మనం కూడా ఇన్‌వెస్ట్ చేయగలము. ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ చూస్తే, అందులో చాలా మంది విమర్శలు చేసారు. చాలా విధాలుగా మాట్లాడడం జరిగింది. అందుచేత బ్రీఫ్‌గా చెప్పి ముగిస్తాను.

ఇండస్ట్రియల్ రివొల్యూషన్‌ను పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంవల్ల మనం మొట్టమొదట ఎడాప్ట్ చేసుకోలేకపోయాము. ఎడాప్ట్ చేసుకున్న మిగతా కంట్రీస్ అడ్వాన్స్డ్ కంట్రీస్‌గా తయారయ్యాయి, ఈ రోజున మనం ఇంకా వెనుకబడి వున్నాము. అయితే మన బేస్ అగ్రికల్చర్ బేస్ కాబట్టి ఒక వైపున అగ్రికల్చర్ చూసుకుంటూ ఇండస్ట్రియల్‌గా మనకు అవుట్‌సైడ్ నుంచి వచ్చే ఇన్‌వెస్ట్‌మెంట్‌ను, ప్రైవేటు ఇన్‌వెస్ట్‌మెంట్‌గా చేయాలనేది గవర్నమెంట్ ఆలోచన. ప్రభుత్వ పరంగా బిజినెస్ చేసి ఇండస్ట్రీ పెట్టుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఇండస్ట్రియల్ డవలవ్‌మెంట్ అంతా ప్రైవేట్ సెక్టార్‌లోనే జరగాలి, దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా ప్రభుత్వమే చేపట్టాలనే ఉద్దేశ్యంతో లార్జ్ స్కేల్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పోర్ట్స్ డెవలప్‌మెంట్‌కు కాని, ఎయిర్ పోర్ట్‌ల డెవలప్‌మెంట్‌కు కాని, రోడ్స్ డెవలప్‌మెంట్‌కు కాని మనం ప్రొవైడ్ చేస్తున్నాము.

ఆ విధంగా ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ చూసినా, large and medium proposals received from 1990-91.... ఎందుకంటే, వారి పీరియడ్‌లో మొత్తం 327 యూనిట్స్ వస్తే, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 406 యూనిట్స్ పై చిలుకు ఇవచ్చాయి. ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఇన్ క్రోర్స్, అంతకు ముందు ప్రభుత్వ హయాంలో రూ.7730 కోట్లు వస్తే, ఈ ప్రభుత్వ హయాంలో, ఈ 5 సంవత్సరాలలో రు.18206 కోట్లు వచ్చింది. ఆ విధంగానే ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ విషయానికి వస్తే, ఆ టైమ్‌లో 60,516 వుంటే, ఈ ప్రభుత్వ హయాంలో 55,897 మందికి ఉద్యోగాలు లభించడం జరిగింది. ఇంప్లిమెంటేషన్ ఆఫ్ పి.ఎం.ఆర్.వై. చూస్తే, గ్రౌండ్ అయినవి 1, 20,502, అమౌంట్ గ్రౌండ్ అయినవి రు.674.95 కోట్లు.

ఈ విధంగా చిన్న చిన్న బిజినెస్‌లు చేసుకోవడానికి పి.ఎం.ఆర్.వై. క్రింద ముఖ్యమంత్రిగారు పర్సనల్‌గా బ్యాంకర్లతో మీటింగ్‌లు పెట్టి వాటిని మానిటర్ చేయడం జరుగుతోంది. చిన్న ఇన్‌వెస్ట్‌మెంట్స్ నుంచి పెద్ద ఇన్‌వెస్ట్‌మెంట్స్ వరకూ స్పెషల్ కేర్ తీసుకోవడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చాలా మంది ఆంధ్ర ప్రదేశ్ పరిస్థితి ఏమిటని మాట్లాడుతున్నారు. ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ గురించి మేము మొదటి నుంచీ చెబుతూనే వున్నాము. ఒకప్పుడు మన రాష్ట్రం 20వ స్థానంలో వుండేది. ఇప్పుడు 5వ స్థానంలోకి వచ్చింది. మొదటి 4 స్థానాలలో మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలు వుండగా, ఆ లిస్ట్‌లోకి 5వ రాష్ట్రంగా మన రాష్ట్రం 2 సంవత్సరాల క్రిందట చేరింది. ఎప్పుడు ముఖ్యమంత్రిగారు బయటకు వెళ్లినా, ఇక్కడ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ గురించి కూడా మాట్లాడారు. మనం ఇన్‌వెస్ట్ చేయడానికి కొన్ని కార్యక్రమాలను చేపట్టాలి. చేపట్టి, మన దగ్గర వున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వారికి ఎక్స్‌పోజ్ చేయాలి. They have to understand what is the infrastructure available in the State and what is the attitude of the political party which is in power. ఇవన్నీ కూడా అర్థం చేసుకున్న తరువాత how are the leaders working towards their firms? అనేటటువంటివి చేసుకున్న తరువాత మన స్టేట్‌ను పెర్‌స్పెక్షన్‌లో ఫస్ట్ 5 లోకి తీసుకురావడం జరిగింది. స్టేట్‌వైడ్ ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రపోజల్స్ ఆగస్ట్ 1990–91 నుంచి సెప్టెంబర్ 2000 వరకు చూస్తే, ఇది కూడా లోయస్ట్. ఇన్‌వెస్ట్‌మెంట్ ఆగస్ట్ 1991 నుంచి సెప్టెంబర్ 2001 వరకు ర్యాంక్ చూస్తే మహారాష్ట్ర ఫస్ట్ ర్యాంక్‌లో వుంది, గుజరాత్ సెకండ్ ర్యాంక్‌లో వుంది, ఆంధ్ర ప్రదేశ్ థర్డ్ ర్యాంక్‌లో వుంది. మహారాష్ట్రలో రు.2,15,744 కోట్లు ఇన్‌వెస్ట్‌మెంట్ ఆ పీరియడ్‌లో వుంటే, గుజరాత్‌లో రు.1,85,605 కోట్ల ఇన్‌వెస్ట్‌మెంట్‌తో రెండవ స్థానంలో వుంటే, 3వ స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ రు.1,24,727 కోట్లతో వుంది. తమిళనాడు 4వ స్థానం, కర్ణాటక 5వ స్థానం, ఉత్తర ప్రదేశ్ 6వ స్థానంలో వున్నాయి.

ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రపోజల్స్ రిసీవ్డ్ ఫ్రమ్ జనవరి టు సెప్టెంబర్ 2001 గురించి ఆలోచిస్తే, ఎ.పి. ఫస్ట్ ర్యాంక్‌లో వుంది. జనవరి టు సెప్టెంబర్ 2001 ఆంధ్రప్రదేశ్ 45,674 వుంటే, గుజరాత్ 10,000 పైచిలుకుతో సెకండ్ ప్లేస్‌లోను, మహారాష్ట్ర 5,000 పై చిలుకుతో తర్డ్ ప్లేస్‌లోను, కర్ణాటక 2,577 తో 4వ ర్యాంక్‌లోను, తమిళనాడు 1690తో 7వ ర్యాంక్‌లోను, ఈ విధంగా ఒకప్పుడు ఎక్కడా దగ్గరలో లేని వారం ఈనాడు ఫస్ట్ ప్లేస్‌లోకి రావడానికి ఈనాడు ముఖ్యమంత్రి గారు తీసుకున్న చొరవేనని

మనవి చేస్తున్నాను. ఆ విధంగానే ఎఫ్.డి.ఎ.లను తీసుకున్నపుడు ఇండియాకు వచ్చే ఎఫ్.డి.ఎ. తక్కువగా వుంది. ఇండియాకు వచ్చిన ఎఫ్.డి.ఎ.లలో మనకు ఎక్కువ శాతం రావడం జరిగింది.

సా 6 . 40

ఆ విధంగా డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ ప్రకారం తీసుకుంటే , మనకు పెర్ఫామెన్స్ మిగతా పీరియడ్స్‌లో తీసుకుంటే బాగుంటుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . స్టేట్ వైజ్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ యూనిట్స్ తీసుకుంటే ఎ పి 99 నుండి 2001 సెప్టెంబరు వరకు తీసుకుంటే 13 . 69శాతం గ్రోత్ ఉంది . తమిళనాడు 9 .978, 14 . 25 శాతం, ఇందులో తమిళనాడు మొదటిస్థానంలో ఉంటే మనం రెండవస్థానంలో ఉన్నాము . లార్జ్ అండ్ మీడియం సెకండ్‌ప్లేసు, ఇ ఓయు సెకండ్‌ప్లేస్, ఎఫ్‌డివో , సిఎంఇపై ఇందులో మాడవస్థానంలో వున్నాము . జూలై 2001 వరకు రు 17 లక్షల 734 కోట్ల టోటల్ ఇన్వెస్టిమెంట్ ఉంది . మనకంటే ముందు గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు , మన తరువాత కర్ణాటక ఉందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . 90-91 లో ఐ టి వచ్చిన తరువాత 91 నుండి 95 వరకు మన రాష్ట్రంలో ఎవరూ దానిని పట్టించుకోలేదు . దీనిని ఉపయోగించుకోవాలనే ఆలోచన బహుశా రాలేదేమో . చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ టెక్నాలజీని ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఐటి ఉపయోగించాము . ఒక ఐదు సంవత్సరాలు లేటుగా ప్రారంభించినా వరల్డ్‌వైడ్‌గా ఐ టిలో మనకు రికగ్నేషన్ వచ్చింది . దానికి మన ముఖ్యమంత్రిగారి కృషి కారణం అని మరొకసారి తెలియజేస్తున్నాను . 96-97 లో ప్రారంభించాము . 97-98 లో కొంత పికప్ అయింది . 98-99 వరకు మరింత పికప్ అయి, 27 నుండి 73 శాతం పెరిగింది . 99-2000 లో 403/61 గ్రోత్ సడన్‌గా రెయిజ్ అయింది . This is the improvement in the information technology so far as investments are concerned. 403 గ్రోత్ అంటే జోక్ కాదు . ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం వలన ఐటి లో ఈ ఇన్వెస్ట్‌మెంట్ జరిగింది . దీనివలన ఫ్యూచర్‌లో పావర్టీ ఎరాడికేషన్, రూరల్ కనెక్టివిటీ, రూరల్ సమస్యలు పరిష్కరించడానికి , ప్రభుత్వం మెసేజిలు పంపడానికి వివిధ రకాలైన సర్వీసులు వారికి అందించడానికి ఇది ఉపయోగపడుతుంది . దీనిని మరింత ఉపయోగించుకునేందుకు కరప్షన్, డిస్‌క్రిషనరీ పవర్స్‌ను అరికట్టడానికి, వ్యవసాయ రంగంలోనూ ఇని ప్రయారిటీలు దీనిలో ఉన్నాయని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఎఫ్‌డిఏ వారి ప్రభుత్వంలో రు 72 కోట్ల 43 లక్షలు ఉంటే, ఈ ప్రభుత్వంలో 27 వేల 4 లక్షల వరకు ... కాదు, ఫిగర్ రాంగ్, .... ఒన్‌మినిట్.... రు 2303 కోట్ల లక్షలు ఉంటాయి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః ఏదో ఒక ఫిగర్ చెప్పండి .

శ్రీ యనమల రామకృష్ణుడు ః ఆ ఫిగర్ మీదగ్గర కూడా ఉండి ఉంటుంది . మీరు నిజాలు మాట్లాడరు కదా , ఫైల్స్‌కు ఫైల్సే వచ్చేప్పుడు ఇది మాత్రం ఎందుకు ఉండదు ? ఈవిధంగా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు చేయాలనే ఆలోచన, ప్రైవేటు సెక్టారు పెరగాలనీ, హయ్యర్ ఎడ్యుకేషన్, మెడికల్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రైవేటు సెక్టారులో పెరిగితే ప్రైమరీ హెల్త్, ప్రైమరీ ఎడ్యుకేషన్ అంతా ప్రభుత్వం ప్రత్యేకమైన బాధ్యత తీసుకుని పేదవారి సమస్యల పరిష్కారంలో, వారికి కావలసిన రీతిలో అన్ని రకాల సహాయం అందించడానికి, 100 శాతం లిటరసీ సాధించాలనే ఆలోచనతో రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . According to the Economic Times, dated 18.2.2002, Gujarat witnessed a rise of just over one per cent in plan investment during January,2002 over January,2001 level, whereas Maharastra witnessed decline of 0.9%. In January,2001, Maharastra occupied the No.1 position with investment proposals of Rs.1,70,350 crores, while Gujarat was at No.2 positon with outstanding investment of Rs.1,67,158 crores. Among other major States, Andhra Pradesh seems to be with attractive investments at a rapid plan investment and in Andhra Pradesh they moved up by 9% while its southern rivals of Karnataka and Tamil Nadu saw rise of 2% to 3%. In absolute numbers outstanding investment Andhra Pradesh is pegged at Rs.1,66,024 crores, followed by Tamil Nadu, which is Rs.1,65,489 crores, while in Karnataka it is at

Rs.1,29,721 crores. ఈ విధంగా మనం చూస్తే గుజరాత్ 1 శాతం ఉంది . మనం 9 శాతం, తమిళనాడు 2 శాతం, కర్ణాటక 3 శాతం పెరిగింది . This has created a lot of improvement in industrial sector. సిఎంఐపై తీసుకున్నా, ఏ రిపోర్టు తీసుకున్నా Andhra Pradesh is in the limelight of industrial growth అనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . తాత్కాలికంగా ఈ సంవత్సరం కొంత ఇబ్బంది వచ్చి అన్ని డెవలప్డ్ స్టేట్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ పడిపోయింది . మన ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కూడా విపరీతంగా పడిపోయింది . 99-2000 లో 6 . 7 ఉండేది ఈనాడు 2 . 3 కి పడిపోయింది . ఓవరాల్‌గా ఇండస్ట్రియల్ క్లైమేట్ ఎడ్వాంటేజియస్‌గా లేదు . ఇన్వెస్ట్‌మెంట్ ఎక్కువగా జరగడంలేదు . జరిగినదానిపై మన స్టేట్ బాగా వస్తుందని మనవిచేస్తున్నాను . As per the New Indian Express, the C.I.I. study of business climate that was released, Karnataka, Tamil Nadu and Andhra Pradesh were listed as good States to do manufacturing business closely behind the toppers of Maharastra and Gujarat. ఏ రిపోర్టు చూచినా ఆంధ్రప్రదేశ్ is in the limelight for getting investment in the industrial sector అని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఈ సంవత్సరం మానిటరింగ్, బ్యాంకు డెవలప్‌మెంట్, Economic Survey, 2000-01 at page 73 వాళ్లు దీని గురించి రాశారు . ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ స్లోడౌన్ కావడానికి కారణం అడిగారు . I will read it out. "Credit Flow and Industrial Growth." "Credit Flow and higher industrial growth rate are closely related. The Indian experience from 1995-96 suggests that the high nominal PLR do not always indicate sluggish credit offtake. What is of relevance is the real interest rate, the expected real credit in the economy and the industry concerned. During 2001-2 the credit offtake did not pick up. The real interest rate remained high with inflation rates falling faster than interest rates. Deceleration in the demand for credit reflected slow down in the industrial activity and the depressed investment climate. Demand for credit is influenced by several other factors such as Karnataka growth expert demand and the competitive spirit of Indian firms apart from interest rates. The effective demand of credit presupposes effective demand for goods and services while increase in income which reflect the trend in the real activity. ఈ విధంగా ఇంటరెస్ట్ రేటు కొంత ఎక్కువగా ఉండడం, వరల్డ్ మార్కెట్ సరిగా లేకపోవడం అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ చాలాచోట్ల దెబ్బతినడం, క్లైమేట్ దెబ్బతినడం వలన ఈ సంవత్సరం ఇన్వెస్ట్‌మెంట్ మిగతా వాటితో కంపేర్ చేస్తే చాలా తక్కువగా ఉందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఆ విధంగా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు ఉంది . ఫైనల్‌గా ఒక బుక్ ఉంది కానీ అప్రాప్రియేషన్‌లో చదువుతాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, రామకృష్ణుడు గారు త్వరగా పూర్తిచేస్తారనే భయంతో చెబుతున్నాను . ఎందుకంటే వారు ఇంకొక 6, 7 నిముషాలు మాట్లాడితే కనీసం లిమ్కా రికార్డుకు ఎక్కుతారు . మూడు గంటల ముప్ఫయి నిముషాలు మాట్లాడినట్లు అవుతుంది . కనీసం ఇప్పుడయినా కంటిన్యూ చేయండి .

శ్రీ యనమనల రామకృష్ణుడు : నాకు ఏ లిమ్కా రికార్డులోనూ ఎక్కాలని లేదు గానీ I will have great satisfaction if I convince my opposition benches. That is more than enough.

సా.6.50

అధ్యక్షా, మా పార్టీ మ్యానిఫెస్టో రెఫర్ చేయాలి. Our commitment to the people, to the electorate....1999వ సంవత్సరంలో విడుదల చేసిన మ్యానిఫెస్టో చూడండి. '' మానవుడు పట్టుదలతో నిరంతరంగా కష్టపడి పనిచేసి ఏదైనా సాధించవచ్చు. సరైన విధానంలో ఉండి ప్రోత్సాహం, సహకారం నిండుగా ఉండి, విదేశాలలో ఉన్న తెలుగు వారివలె మన రాష్ట్రంలో కూడా ప్రజలు బ్రహ్మాండమైన ప్రగతి సాధించగలరని విశ్వసిస్తున్నాం. ఇందుకోసం స్పష్టమైన, పారదర్శకతతో కూడిన విధి విధానాలు ఉండాలి. పాలనాపరంగా అనవసరమైన అడ్డంకులు లేకుండా, అధికార వికేంద్రీకరణ కొనసాగాలి. తత్ఫలితంగా మన రాష్ట్రం రానున్న సమీప కాలంలో 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' గా రూపుదిద్దుకోగల్గుతుందని, తెలుగుదేశం ధృడంగా నమ్ముతోంది. ప్రజల భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి సక్రమంగా, వేగంగా తక్కువ వ్యయంతో ఉద్దేశించిన లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా

జరుగుతుందని తెలుగుదేశం నమ్ముతుంది. జన్మభూమి, శ్రమదానం, ప్రజల వద్దకు పాలన వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం పరిపాలనలో సామర్థ్యం పెరుగుతుంది. We have committed to the people. దీంట్లో ఉన్న ప్రతి చిన్న పాలసీ వర్డ్ కూడా మేము చెప్పిన కార్యక్రమాలు, మేము చెప్పిన విషయాలన్ని అమలు చేయడం జరుగుతోంది. ప్రజలకు వాగ్దానము చేశాము. అవి దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఏ విధంగా డెవలప్ చేశామో అవి చెప్పడం జరిగింది. విజన్ 2020ని ఒక ఉద్దేశ్యముతో పెట్టుకోవడం జరిగింది. అన్ని పెరామీటర్స్ పెరగాలి. ఈ రోజు ఉన్న పరిస్థితినే 1996లో ఉన్న దానిని ఎస్టిమేట్ చేసుకొవడం జరిగింది. 1999లో సిస్టమ్ అడాప్ట్ చేసుకోడానికి పెద్ద ఎత్తున చేశాము. దానిని గౌరవ సభ్యులకు వివరించాను. ప్రతి ఒక్కరికి విజన్ ఉండాలి. విజన్ లేకపోతే చాలా ప్రమాదం. మహాత్మా గాంధీ గార్కి విజన్ ఉంది. కాబట్టే మనకు స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని చెప్పడం జరిగింది. ఎందుచేతంటే ఆయన వీరు(కాంగ్రెస్) ఈ దేశానికి ఏ విధంగా సేవ చేస్తారో ముందుగానే ఊహించారు. He has got a vision. ఆ విజన్‌తో వీరుంటే ప్రమాదమని, ఈ పార్టీ పేరుతో పరిపాలించకుండా, కావాలంటే వేరే కుంపటి పెట్టుకోండని అన్నారు. కానీ వీరు మేము ఆ గొడుగు క్రిందే ఉంటాము, ఏదైనా ఫలితం దక్కుతుందనే విధంగా చేశారు. నేను విజన్ 2020 గురించి బ్రీఫ్‌గా చెపుతాను. విజన్ డాక్యుమెంట్ తయారు చేసిన దాని ప్రకారంగా 2020వ సంవత్సరంకి వచ్చే సరికి రూ.20 వేల కోట్లు పెట్టుబడి పెట్టాలి. దీంట్లో రూ.14 కోట్లు ప్రభుత్వం పెట్టాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- రూ. 20 వేల కోట్లు కాదు, రూ.30 వేల కోట్లు.

( అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు :- జౌను రూ.30 వేల కోట్లు. కరక్టు చేసినందుకు ధన్యవాదాలు.

( అంతరాయం )

మీకు (కాంగ్రెస్) తెలిసినా చెప్పరు. ఎందుకంటే మిస్‌లీడ్ చేయడం మీకు అలవాటైపోయింది. ఈ 30వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేయాలి. ఎందుకంటే సోషల్, ఎకనమిక్ పెరామీటర్స్ పెట్టాము. ఇవన్నీ ఎచీవ్ చేయాలి. వంద శాతం లిట్రసీ తీసుకురావాలని, మొత్తం పేదరికాన్ని నిర్మూలించాలని పెరా మీటర్స్ అన్ని పెట్టుకొన్నాము. ఇవన్నీ ఎచీవ్ చేయాలంటే రూ.30వేల కోట్ల రూపాయలు అవసరం అని విజన్ 2020 డాక్యుమెంట్‌లో పెట్టుకొన్నాము. దీన్ని splitup చేస్తే ప్రత్యేకంగా 14 లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇన్వెస్ట్ చేయాలని, 16 లక్షల కోట్ల రూపాయలు ప్రయివేటు ఇన్వెస్ట్‌మెంట్ నుండి రావాలనే ఉద్దేశ్యం ఉంది. ఈ డాక్యుమెంట్ తయారుచేస్తున్నప్పటి నుండి చూస్తే ఇప్పటికి రూ.67వేల529 కోట్లు రాష్ట్రంలో ప్రభుత్వం తరపున ఇన్వెస్ట్ చేశాము. ఇది మూడు, నాలుగు సంవత్సరాల్లో ఈ ఇన్వెస్ట్ మెంట్ ఆవరేజీ గ్రోత్‌రేటు చూస్తే14 శాతంగా ఉంది. ఆవరేజీ గ్రోత్‌రేటు రాబోయే సంవత్సరాల్లో 2020 వరకు ఈ గ్రోత్ చొప్పున ఇన్వెస్ట్ చేయాలనే ఆలోచన ఉంది. ఆ విధంగా కమిటై ఉన్నాము. ఆ విధంగా చేస్తే రు.14 లక్షల కోట్ల బదులు రూ.16 లక్షల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్ జరిగింది. ఇంకా ఇన్వెస్ట్‌మెంట్ జరుగుతోంది. రాజశేఖరరెడ్డి గారు గవర్నర్ స్పీచ్‌పై మాట్లాడుతూ ఇన్‌ఫ్లేషన్ వల్ల మరో మూడు, నాలుగు లక్షల కోట్లు పెరగవచ్చని, అవి ఎక్కడ నుండి తెస్తారని అడిగారు. ఇప్పుడున్న ఇన్వెస్ట్‌మెంట్ రేషియో చూస్తే రూ.67520 కోట్లు. గ్రోత్ రేటు 14 శాతం. ఇలా మెయింటేన్ చేయడానికి కట్టుబడి ఉన్నాము. ఈ విధంగానే వెళితే 2020 సంవత్సరానికి ఇన్వెస్ట్‌మెంట్ రూ.16లక్షల కోట్లు as against the requirement of 14 లక్షల కోట్లని గౌరవ సబ్యులకు తెలియజేస్తున్నాను. మిగతా 16 లక్షల కోట్ల రూపాయలు ప్రయివేటు ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా రావాలి. ప్రయివేటు ఇన్వెస్ట్‌మెంట్ పరిశ్రమ ద్వారా కానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ద్వారా కానీ, ఎడ్యుకేషన్, హెల్త్ తదితరాల ద్వారా వస్తాయి. ఆ విధంగా ఇన్వెస్ట్‌మెంట్స్ రావడానికి అవకాశం ఉంది.

ఇప్పుడు కాకినాడలో ఎల్ అండ్ టి వారి యూనిట్ వస్తోంది. L & T unit ఆ ఒకటి వస్తే, ఆటోమేటిక్‌గా జంప్ అవుతుంది. తమిళనాడులో ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ బాగా ఎక్కువ అవడానికి కారణం అక్కడ ఒకటి రెండు ఆటో ఇండస్ట్రీస్ వచ్చాయి. ఈనాడు ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్‌లో డల్‌నెస్‌గా ఉండడం వల్ల కొంతవరకు తగ్గింది. ఫ్యూచర్‌లో మనకున్న క్రెడిబిలిటి పర్‌సెప్షన్, మన రాష్ట్రం పట్ల ఉన్న అట్రాక్షన్ వల్ల చాలా పరిశ్రమలు రావచ్చు. మన ముఖ్యమంత్రి గారు విదేశాలకు వెళ్లినప్పుడు, మీ రాష్ట్రములో మాకు మంచి ఆపర్చునెటీస్ ఉన్నాయని, we will come there and establish indudstries in the field of bio-technology and Information technology. We are going to invest on a large sacle. అందుచేత everybody is waiting. ఈనాడు గ్లోబల్ ఎకానమి స్లోడౌన్ అయింది. ఇన్వెస్ట్‌మెంట్స్ కొద్దిగా తగ్గుతున్నాయి. we are sure, that we can pick-up. అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. విజన్ 2020లో పెట్టాలనుకొన్న ఇన్వెస్ట్‌మెంట్స్‌ని తప్పక పెట్టి తీరుతాము. అంతకంటే ఎక్కువగా పెట్టినా ఆశ్చర్య పోనక్కరలేదు. స్వర్ణాంధ్ర ప్రదేశ్‌ని ఏర్పాటు చేస్తాము. గుప్తుల కాలం స్వర్ణయుగం అని అంటారు. బహుశా చరిత్ర చదివి ఉంటే వారికి తెలిసేది. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం యుగం కూడా స్వర్ణయుగం ఉంటుందని తెలియజేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పెత్తందారి తనం పెరిగింది. ప్రభుత్వాలను డిస్మిస్ చేశారు. ఫైనాన్షియల్ ఎమర్జన్సీ పెట్టారు. రాజ్యాంగాన్ని మిస్‌యూజ్ చేశారు. జుడీషియరీని గబ్బు పట్టించే పరిస్థితికి తెచ్చారు. గవర్నర్ ఇన్‌స్టిట్యూషన్ ఏ విధంగా వారి కాలంలో తయారయ్యాయో మీకు తెలుసు. 40 సంవత్సరాల పాటు ప్రభుత్వాన్ని నడిపారు. It is not a small period. ఆరు సంవత్సరాలుగా మీరేమి చేశారని రాజశేఖరరెడ్డి గారు, సురేష్‌రెడ్డి గారు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. మీరు 40 సంవత్సరాలుగా దేశాన్ని పాలించి ఏమిచేశారని అడుగుతున్నాము. ఎకానమీని బాగుచేశారా? మంచినీరు ఇచ్చారా ? రోడ్లను వేశారా ? ఏమి చేశారు. రాష్ట్రములో నేషనల్ హై వేల బాగు నిమిత్తం 5వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి వెయ్యి కి.మీ. మేము డెవలప్ చేశామని తెలియజేస్తున్నాను. 40 సంవత్సరాలు పరిపాలించి కేవలం పొలిటికల్ ఇంట్రస్ట్, పొలిటికల్ రిహాబిలిటేషన్‌ని మాత్రమే చూసుకొన్నారు. దేశాన్ని గానీ, రాష్ట్రాలను గాని అభివృద్ధి చేయలేదని తెలియజేస్తున్నాను. వేమన శతంలో ఒక పద్యం ఉంది. అది చదివి వినిపిస్తాను.

వంపు కర్ర కాచి వంపు తీర్చగ వచ్చు
కొండల్ని పిండి కొట్టగ వచ్చు
కలుషచిత్త మనస్సు కరిగింపనగునే
విశ్వదాభిరామ వినుర వేమ.

అందుచేత, మన మనస్సుని మార్చుకొవాలి. ఆట్టిచ్ మైండ్ సెట్ గురించి బహుశా అందరికి తెలిసే ఉంటుంది. ఏది చెప్పినా కూడా .... one should not adopt the same attitude. అటువంటిది వద్దు. ఈనాడు మనసు మార్చుకోవాలి. ఈనాడు ఎవరు అధికారములో ఉన్నా చక్కని సలహాలు ఇచ్చే మనస్తత్వం ఏర్పరచుకోవాలి. అభివృద్ధిలో పాలుపంచుకోవాలి. అంతే కానీ రాజకీయాల జోలికి వెళ్లవద్దు. తరువాత ఎన్నికలు వస్తాయి, మీ వాయస్, మా వాయస్ ప్రజలు వింటారు. ప్రజలు ఓట్లు ఎవరికి వేయాలో నిర్ణయించుకొంటారు.

రా. 7.00

ముఖ్యమంత్రి గారు ఒక డెవలప్‌మెంట్ చేయాలని ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా , అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ప్రధానంగా క్రెడిబిలిటీ వున్నటువంటి అపోజిషన్ గా గుర్తింపబడాలని, ఆ విధంగా మీ అందరూ సహాయాన్ని అందించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

( అధికార పక్షం వారి నుండి చప్పట్లు )

డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి :- ట్రెయినింగ్ బాగానే వుంది . నేను బడ్జెట్ స్పీచ్ రిప్లైలో ఆర్థిక శాఖా మంత్రి గారిని అడిగింది ఒక క్లారిఫికేషన్. ఇప్పుడయినా జవాబు చెపుతారా? లేక పోతే జవాబు లేదని అంటారా? ఇరిగేషన్ గురించి అడిగాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను ఇరిగేషన్‌కు ఎంత ప్రయారిటీ యిచ్చామో చెబుతాను. గ్రాండ్ టోటల్ చూసినట్లయితే ప్లాన్, నాన్ ప్లాన్ 2002-03 లో రూ. 1792 కోట్లు పెట్టాము. First, let me tell about irrigation. Then I will come to comparison table. అలాగే గ్రాండ్ టోటల్ వచ్చేప్పటికి రూ. 3,515 కోట్లు ఉంది.

అదే కాకుండా టి. ఆర్. ఎస్. చంద్ర శేఖర్ గారు సభలో ఇప్పుడు లేరు. వారు మాట్లాడారు. ఇరిగేషన్‌కు చేయాలి, ఇన్‌క్లూడ్ చేశారా అని అన్నారు. ఈ సంవత్సరం మేము పెట్టిన దానిలో ప్రత్యేకంగా బ్యాక్ వర్డ్ ఏరియాలకు ఇరిగేషన్‌కు 47 శాతం ఎలాట్‌మెంట్ యివ్వడం జరిగింది. బి.సి. ఏరియాలకు గాను టోటల్ ఇరిగేషన్ బడ్జెటులో 47% allotment was given out of the total irrigation budget.. మేజర్ , మీడియం ఇరిగేషన్. అస్సాం, బీహార్, కర్ణాటక, హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ , ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్, తమిళనాడు టోటల్‌గా చూస్తే ఆంధ్ర ప్రదేశ్ నంబర్ వన్ ర్యాంక్. కర్ణాటక వారు 14 వ ర్యాంకు, గుజరాత్ సెకండ్ ర్యాంక్, మధ్య ప్రదేశ్ 10 వ ర్యాంక్ , తమిళనాడు 8వ ర్యాంక్, వెస్ట్ బెంగాల్ 13 వ ర్యాంక్, ఉత్తర ప్రదేశ్ 6 వ ర్యాంక్. దీనిలో రెవెన్యూ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కలిపి టోటల్ ఆంధ్ర ప్రదేశ్ లో రూ. 2,781.57 కోట్లు. టోటల్ ఔట్ లే రెవెన్యూ క్యాపిటల్ కలిపి. అదే విధంగా కర్ణాటక గురించి అడిగారు. Karnataka' s revenue capial మిగతా ఏదయినా బాండ్స్ తెచ్చుకుని వుంటే జరిగి ఉండవచ్చు. ఖర్చు పెట్టి ఉంటే ఒక వేళ ఎక్కువ ఖర్చు అయి వుండవచ్చు. బాండ్స్ ద్వారా యాడ్ చేసి ఉండవచ్చు. I am quoting from Page-153 dealing with budget estimates. మిగతా స్టేట్స్ గురించి అడిగారు. మహారాష్ట్ర, గుజరాత్‌ల గూర్చి అడిగారు. మహారాష్ట్ర రూ. 563.23 కోట్లు, గుజరాత్ , రూ. 1,755.08 కోట్లు, వెస్ట్ బెంగాల్ రూ . 152.07 కోట్లు, ఉత్తర ప్రదేశ్ రూ. 655.06 కోట్లు .

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, నా దగ్గర వున్న ఫిగర్స్ 1997-98 యాక్చ్యువల్స్, 1998-99 కి యాంటిసిపేటెడ్, 1999-2000 లకు అప్రూవ్డ్ అవుట్ లే . ఈ మూడు సంవత్సరాలకు కలిపి నేను కంపేర్ చేశాను. I am comparing with Maharastra and Karnataka. మహారాష్ట్ర, కర్ణాటక ఈ రెండు రాష్ట్రాలూ మనకు చాలా ఇంటర్ రిలేటెడ్. వాటర్ సేవింగ్‌కి ఎలొకేషన్ వంటి ప్రతి విషయంలోనూ వారితో మనం పోటీ పడవలసిన అవసరం ఉంది. మళ్లీ కృష్ణా నదికి సంబంధించిన రీఎలొకేషన్ విషయంలో మనం ఎంత ఎక్కువగా వాడితే అంత అవసరం వుంది. ఇరిగేషన్ మనకు ప్రాణప్రదమైనది. దీనికి సంబంధించిన ఎలొకేషన్ ఔట్ లే వివరాలు నా వద్ద మూడు సంవత్సరాలవి ఉన్నాయి. ఇంత పెద్ద గవర్నమెంట్ మీ చేతిలో వుంది. కనుక 1997-98 యాక్చ్యు వల్, 1998-99 యాంటిసిపేటెడ్, 1999-2000 ఆప్రూవ్డ్ ఔట్ లే కంపేర్ చేశాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- మిగతావన్నీ తక్కువ వున్నాయి. మీరు చూసినట్లయితే గ్రాస్ ఇరిగేటెడ్ ఏరియా లక్షల ఎకరాలలో ఉంది . ఇంతకు ముందు ప్లాన్, నాన్ ప్లాన్ గురించి చెప్పాను. స్టేట్ గ్రాస్ ఇరిగేటెడ్ ఏరియాలో చూసినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ మొదటి ర్యాంక్‌లో వుంది. We are at the top. అదేకాకుండా ఇంతకు ముందున్న ప్లాన్ ఎక్స్‌పెండిచర్ చూసినట్లయితే 1994-95 వరకూ It was only Rs.28.21 crores. అలాగే 1995 -96 నుంచి 1999-2000 వరకూ రూ. 3,071.52 కోట్లకు పెంచడం జరిగింది. అది యిక్కడున్న ఫిగర్స్‌లో క్లియర్‌గా తెలుస్తుంది. తరువాత మళ్లీ 2000-01, 2002-03 it was again రూ. 2,748.72 కోట్లు. అందుచేత మనం ముందు ప్లాన్ లో ఖర్చు పెట్టింది రూ.

28 కోట్లు. ఇవన్నీ ఈ విధంగా ఖర్చు పెట్టిన దానికి మేము గేరప్ చేసి , ఇరిగేషన్‌కి ప్రయారిటీ యివ్వడం వల్ల ఈ విధంగా వచ్చింది.

నాన్ ప్లాన్‌లో ఏదైనా పెట్టి వుంటే పెట్టి ఉండ వచ్చు. తీసుకుంటే రాజశేఖర రెడ్డి గారూ, ఎవైలబుల్ ఫిగర్స్ ఇవి. వారడిగినట్లు 1996-97. We wrote to the concerned States and we are getting informaion by Monday. అందుచేత అది వచ్చిన తరువాత ఇన్ఫర్మేషన్ తెలియజేస్తానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. వై. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, మొత్తం హైటెక్ గవర్నమెంట్ . ఇన్ఫర్మేషన్ మాత్రం లేదు.
రా.7.10

అధ్యక్షా, ఇవాళ ఆర్థికశాఖా మంత్రిగారు దాదాపు 3 1/2 గంటల సేపు ప్రసంగించడం జరిగింది. మొదటి 98 నిముషాలు అనుకుంటా రాష్ట్రానికి సబంధించిన పన్నుల రూపేణావచ్చే ఆదాయాన్ని పెంచాము అనే దాని పైన చాలా సుదీర్ఘంగా చెప్పారు. ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిఎస్‌డిపి కేవలం 6 శాతం పన్నుల రూపేణ వసూలు చేస్తావుంటే ఇప్పుడు అది 12 శాతం చేశాము అన్నారు. ఇది అందరికి తెలుసు, ఎవరికి తెలియంది కాదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను జలగల్లా రక్తం పీల్చి త్రాగేస్తుంది , ఇందులో తేడా ఏమి లేదు. విపరీతంగా కనీ వినీ ఎరుగని విధంగా జలగల్లా రక్తం పీల్చుకుంటుంది.

(అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు 3 1/2 గంటల మాట్లాడినప్పుడు, మేము ఏమన్నా మాట్లాడామా? ఈజ్ ఇట్ ప్రాపర్, చెప్పండి, కూర్చొమంటే కూర్చొంటాను. (వారు తన స్థానంలో కూర్చొన్నారు) అధ్యక్షా, కొంచెమైన సభా సాంప్రదాయాలు పాటించాలి కదా? 3 1/2 గంటల సేపు మాట్లాడితే ఏమైనా మాట్లాడామా? ఈజ్ ఇట్ ప్రాపర్? వారు చెప్పినవి అన్నీ ఫ్యాక్ట్స్, మేము ఏదైనా మాట్లాడితే అది తప్పులు, మేము ఏదైనా మాట్లాడితే రాజకీయం .మీ లెక్క ప్రకారమే ఇక్కడ నిముషానికి 5 వేల రూపాయలు ఖర్చు అవుతున్నది. మంత్రిగారు దాదాపు 100 నిముషాలు కేవలం రాష్ట్ర ంలో పన్నుల రూపేణ ఆదాయాన్ని ఎట్లా పెంచామని చెప్పడానికి 100 నిముషాలు ఖర్చు పెట్టారు, అంటే 5 లక్షల రూపాయలు ఖర్చు అయినది, కానీయండీ, వీరు అధికారంలోకి వచ్చిన తరువాత 7 సంవత్సరాలు ఆర్థిక పరిస్థితిని రికూప్ చేయడానికే సరిపోయిందట. కొత్తగా ఎవరైనా వింటే ఈ ఉపన్యాసం ఈ మధ్య కాలంలోనో, పోయిన సంవత్సరంలోనో, అంతకుముందు సంవత్సరంలోనే , మహారాష్ట్ర ప్రభుత్వం లాగా, లేకపోతే కేరళ ప్రభుత్వం లాగా ఇప్పుడిప్పుడే అధికారంలోకి వచ్చారని అనుకుంటారు. 7 సంవత్సరాలు అయినా ఇంకా రికూప్ కావడానికి సమయం చాల్లేదు. ఇది డబుల్ టాక్ దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. కేరళ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రిగారు ఆ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా పరిస్థితి చాలా అన్యాయంగా వుంది టోటల్ బ్యాంక్‌రప్టసీ వుంది చెప్పి అంటే అక్కడనేమో ఫైనాన్షియల్ ఎమర్జన్సీ ఏర్పాటు చేయమని చెప్పి మమ్ములను అడగమని ఆయన కోరుతున్నారు. వీరేమో రికూప్ కావడానికి 7 1/2 సంవత్సరాలు అయినా ఇంకా రికూప్ కాలేదు. ఇప్పుడు కూడా వీళ్లు అంటారు. ఇప్పుడు ఉన్న పరిస్థితి నుంచి మేలైన పరిస్థితికి పోవడానికి ప్రయత్నం చేస్తున్నారట ఇప్పుడు. ఈ 5,6 సంవత్సరాల నుంచి ఇంత అన్యాయంగా పరిపాలించింది తమరే అని ఒప్పుకుంటున్నారా? ఇవాళ పరిస్థితి ఇంత భయంకరంగా ఉండడానికి కారణం వారే అని చెప్పి ఒప్పుకుంటారా? గడచిన 7 1/2 సంవత్సరాలుగా వారి నిర్వాకంవల్ల ఈ రోజు రాష్ట్రంలో ఇంత అన్యాయమైన పరిస్థితి వచ్చింది.

అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఫిసికల్ డిఫిసెట్సు ఉన్నాయి, అప్పులు తీసుకురావద్దు అని మేము ఎప్పుడు అనలేదు. కాని తీసుకొనివచ్చిన అప్పులు ప్రాపర్‌గా ఉపయోగపెట్టండి. ప్రాజెక్టులు కట్టండి, మన దగ్గర ఉన్న

వనరులు అంతా ఇంతో దానికి తోడుపేయండి. ఆ విధంగా ఈ రాష్ట్రంలో నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్ట్సు వచ్చాయి. బోలెడు అన్నీ ఫ్యాక్టరీస్ వచ్చాయి. వీళ్లు చేస్తున్నది ఏమిటి? అప్పులు తీసుకొనివచ్చినది అంతా పెట్టుబడులు పెడితే సంతోషమే. అప్పులు ఏమో 40 వేల కోట్ల రూపాయల తీసుకొచ్చారు, అందులో కేవలం 43 శాతం మటుకే లెస్‌ద్యాన్ 18వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టారు. మిగిలిన 22 వేల కోట్ల రూపాయలు రెవెన్యూ ఖాతాలో కి పోయింది. ఇది తప్పు కదా అని కాగ్ అంటే వీళ్లు ఒప్పుకోనే ఒప్పుకోరు. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితి బాగాలేదు ఇట్ యాజ్ రీచ్డ్ బ్యాంక్‌రప్టసీ చెప్పి 2,3 సంవత్సరాలు నుంచి అంటే వీళ్లు ఏమో ఒప్పుకోరు. కేరళలో ఆంథోనీగారు ఉన్న పరిస్థితిని కాగ్ రిపోర్ట్సును యాజ్ ఇటీజీగా కోడ్ చేస్తే ఆయన బ్యాంక్‌రప్టసీ అన్నారు. కాబట్టి ఆయనను డిస్‌మిస్ చేయమంటారు. మరి మిమ్మలను ఏమి చేయాలండీ, మీరు అనలేదు, మీరుఒప్పుకోలేదు. మీకు నిజాన్ని ఒప్పుకొనేది చేతకాదు.

శ్రీ వై. రామకృష్ణుడు:అధ్యక్షా, నేను అనలేదు. We do not want to misuse the Constitution. We have got great respect to it. ఈ రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జన్సీ విధించాలని ఇంతకుముందు మాట్లాడినప్పుడు సురేష్‌రెడ్డిగారు డిమాండ్ చేయడం జరిగింది. ఆయన డిమాండు చేశారు కాబట్టి ఇప్పుడు బ్యాంక్‌రప్టసీ వుంది, మేము చాలా ఇబ్బందులో ఉన్నాము, లేకపోతే ఫైనాన్షియల్ పొజిషన్ తట్టుకోలేని పరిస్థితి వుందని నేను ఎక్కడా చెప్పలేదు. We are set righting all the things. We are very confident to restore the financial capacities to develop the State. దాంట్లో ఏ విధమైన అనుమానం లేదు, మీ సభ్యుడు అడిగారు. ఎమర్జన్సీ పెట్టేటటువంటి, ప్రభుత్వాలు రద్దు చేసేది మీకు అనవాయితీ వున్నది. బ్యాంక్‌రప్టసీ ఉందని మీ ముఖ్యమంత్రిగారే అనౌన్సు చేశారు. That is an indication under Article 360. అందుచేత మీరు అక్కడ డిమాండ్ చేయండి. మమ్మలను డిమాండు చేసినా we are far, far better than any other State.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, వారికి నిజాన్ని ఒప్పుకొనే ధైర్యం ఎప్పుడు లేదండీ, ఏదో విధంగా ప్రజలందరిని ఎంత ఎక్కువ మోసం చేద్దామని ఆలోచన తప్ప మరొక విధంగా వారు ఉండరు. వారు చేసే కార్యక్రమాలు అదే విధమైన పద్ధతిలో ఉన్నాయి మరొకటి కాదు. కనీసం బయట తీసుకొనివచ్చిన అప్పులు మేరకు పెట్టుబడులు పెట్టకపోతే ఇదా పద్ధతా అని అడిగితే దానికి జవాబు లేదు. మిగిలిన రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటారు, ఆ రాష్ట్రంలో అది బాగాలేదు, ఈ రాష్ట్రంలో ఇది బాగాలేదు, ఆ రాష్ట్రం కంటే మేము బాగున్నామని చెబుతారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 5 సంవత్సరాల పరిస్థితికి ఇప్పటికి పోటీ పెట్టమంటే కాదు అంటారు. మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకోండి అక్కడ ఏమైనా మంచి వుంటే గ్రహించండి. అక్కడ పనికి రాని పనులు ఏదైనా వుంటే పనికి మాలిన వ్యవహారాలు ఏదన్నా జరుగుతావుంటే అంతకంటే ఎక్కువ పనికి మాలిన విధంగా మేము లేము చెప్పి అంటే,....పల్లెలో ఒక మాట వుంది మీరు కూడా వినే వుంటారు. ఫలానాది మంచిది కాదు అయ్యా అది తినవద్దు అంటాము లేదు అదే నేను తింటాను అంటే, సరే మీ ఇష్టం తినమంటాము. మేము చేస్తాము, తినదగిందా, కాదా, తెలుసుకోవలసిన అవసరం వారికి వుం ది. ఇవాళ బడ్జెటుకు రామకృష్ణుడుగారు సమాధానం ఇస్తారని అనే విషయం ప్రముఖమైన వార్తా పత్రికలు వ్రాసిన వార్తలు చూడండి. ఆర్థిక మంత్రిగారికి 10 ప్రశ్నలు వేశారు. మొట్టమొదటి క్వొశ్చన్ చదువుతాను 1997-98 నుంచి 2000-2001 వరకు అభివృద్ధి మొత్తం ఖర్చులో 65.73 శాతం నుంచి 61.16 శాతానికి వచ్చే ఆర్థిక సంవత్సరం అంచనా ప్రకారం 58.28 శాతానికి పడిపోతుందా? లేదా? అదే కాలంలో అభివృద్ధియేతర ఖర్చు 34.27 శాతం నుంచి 38.8 శాతానికి వచ్చే సంవత్సరం ఖర్చు 41.72 శాతానికి పెరగనుందా? అప్పులు కూడా తెచ్చి అభివృద్ధి కూడా చేశామని అంటున్నారు. మరి అభివృద్ధి ఖర్చు శాతం తగ్గిపోతావుంది, ఎందుకు? కనీసం ఒక క్వొశ్చన్‌కు అయినా జవాబు చెప్పాలన్నా ఆలోచన రాలేదా అండీ మంత్రిగారికి. క్వొశ్చన్ నెం .6. తెస్తున్న రుణాల మీద వచ్చే వడ్డీలు అసలు చెల్లింపులు 1995-96లో 1729 కోట్ల రూపాయల నుంచి వచ్చే సంవత్సరానికి 6365 కోట్లరూపాయలకు పెరగనున్నది . వచ్చే 10 సంవత్సరాలలో ఈ చెల్లింపులు ఎలా? ఎంతఎంత పెరుగుతాయో కాస్త చెబుతారా?

రాత్రి 7.20

అధ్యక్షా, ఈ రోజు మీరు మాట్లాడిన మూడున్నర గంటల టైమ్‌లో చాలా చక్కగా ఎక్కడ మీకు అనుకూలమైన స్టాటిస్టిక్స్ దొరికితే వాటినన్నిటినీ వాడుకుంటున్నారు. ఎక్కడైతే అనుకూలంగా లేవోఅక్కడ కాకి లెక్కలు చెబుతూ అన్యాయమైన, సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. ఉదాహరణకు ఫారిన్ డైరెక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ భారతదేశంలోని మిగిలిన అన్ని రాష్ట్రాలకంటే మనకే ఎక్కువ వస్తుందని సెలవిచ్చారు. నేను ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడు అడగడం జరిగింది.మొత్తం భారతదేశంలోనే ఫారిన్ డైరెక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ వచ్చిందే తక్కువ. అందులో మనకు ఎక్కువ వచ్చిందంటే అది కేవలం త్రీ పర్సెంట్ మాత్రమే. జనాభా మనకు ఏడున్నర శాతం ఉంటే ఎఫ్.డి.ఐ. వచ్చింది కేవలం మూడు శాతం మాత్రమే అంటే పరిస్థితి ఎంత గొప్పగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీన్ని ఏమనాలో అర్థం కావడం లేదు. ఇక ఐ.టి. గురించి చెబుతారు...... 1991 నుండి 1995 వరకు కాంగ్రెస్ గవర్నమెంటు ఐ.టి.రంగానికి సంబంధించి ఏమీ చేయకుండా పూర్తిగా నిద్రపోయిందట..... 1996లో మెలకువ వచ్చిందట. 1996లో మీకు కర్నాటకు ఐ.టి.రంగానికి సంబంధించిన తేడా వంద కోట్ల రూపాయల తేడా ఉంటే అది ఈ రోజుకు ఎనిమిది వేల కోట్ల రూపాయలకు చేరుకుంది. ఈ విషయం వాస్తవమా కాదా? చెప్పండి. ఆ రోజు నేను ఈ విషయం మాట్లాడిన తరువాత మీరు కర్నాటకకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ పార్కులో ఎంక్వయిరీ చేశారా లేదా? చెప్పండి. ఆ విధంగా మనకు కర్నాటకకుఐ.టి.రంగంలో ఎనిమిది వేల కోట్ల రూపాయల తేడా ఉందని నిర్ధారణ చేసుకున్నారు కదా? మేము చేసిన విమర్శల వల్ల ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఇంకొంచెం మెరుగైన ఫలితాలు కనిపిస్తే అందుకు చాల సంతోషపడతాము. మేము ఎక్కడ తప్పులు జరిగాయో వాటిని ఎత్తి చూపినప్పుడు అవి తప్పులు కావని చెప్పే ప్రయత్నం చేయకుండా ఆ తప్పులను ఒప్పుకొని వాటిలో జరుగుతున్న వాటిని సెట్‌రైట్ చేయడానికి ప్రయత్నం చేయండి. దానివల్ల రాష్ట్ర ప్రజలకు మెరుగైన చర్యలు, మేలైన చర్యలు తీసుకునే ప్రయత్నం చేయండి. అంతే తప్ప మేమేదో ఊరికే విమర్శిస్తున్నామన్న అపవాదు మా పైన వేయకండి. ఆర్థిక శాఖామాత్యులు మన ఆర్థిక పరిస్థితి చాలా మెరుగ్గా ఉందని అంటున్నారు. ఆకలి చావులకు సంబంధించి ఒక చిన్న రిపోర్ట్ కోట్ చేస్తూ మహారాష్ట్రలో ఆర్థిక పరిస్థితి చాలా అన్యాయంగా ఉందని అందువల్ల అక్కడ రైతుల ఆకలి చావులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ఆర్థిక మంత్రి గారు మహారాష్ట్రలో రైతుల ఆకలి చావుల గురించి మాట్లాడుతూ అక్కడ మన రాష్ట్రంలో కన్నా ఎక్కువ ఆకలి చావులు సంభవించాయని సెలవిచ్చారు. పార్లమెంటులో మీ మద్దతుతో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వానికి చెందిన మంత్రి గారు మాట్లాడుతూ గడచిన రెండు సంవత్సరాలలో మొత్తం భారత దేశంలో 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే...... అందులో 385 మంది రైతులు కేవలం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వారేనని అన్న విషయం వాస్తవమా కాదా? చెప్పండి. పార్లమెంటులో మంత్రి గారు ఈ విధంగా చెప్పారా లేదా? చెప్పండి. విషయం అదైతే ఇప్పుడు ఆత్మహత్యల గురించి మాట్లాడుతూ ఒక్కొక్క రాష్ట్రంలో జరిగిన ఆత్మహత్యల గురించి చెబుతూ మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే రైతుల ఆత్మహత్యలు తక్కువగా జరిగాయని చెప్పే ప్రయత్నం చేసున్నారు.ఈ రోజు చర్చ జరిగిన ప్రత్యూష హత్యను కూడా అందులో చేర్చారా? రైతుల ఆకలి చావులు, ఆత్మహత్యలంటే ఈ ప్రభుత్వానికి చులకనగా ఉందా? మొన్న శోభనాద్రీశ్వర రావు గారు రైతుల ఆత్మహత్యల గురించి చర్చ జరిగినప్పుడు ఇన్సిడెంటల్ డెత్‌ల గురించి, యాక్సిడెంటల్ డెత్‌ల గురించి మాట్లాడారు. అసలు ఈ ప్రభుత్వానికి రైతుల ఆకలి చావుల గురించి, ఆత్మహత్యల గురించి పట్టడం లేదు. మేము వాటి గురించి మాట్లాడితే మమల్ని సస్పెండ్ చేస్తారు, క్లోజర్ మోషన్ పెడతారు. ఏమిటిది అధ్యక్షా? The proof of fooding is eating. ఎకానమీ బాగా ఉంటే రైతులు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటారు? పార్లమెంటులో మీరు మద్దతిస్తున్న ప్రభుత్వానికి చెందిన మంత్రి గారే ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో ప్రతి నలుగురిలోనూ ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వారేనని మంత్రి గారు చెప్పిన మాట వాస్తవమేనా కాదా? మేము ఏ విషయంపైన అయినా సరే సజెషన్స్ ఇస్తే వాటిలోని మేళ్లను పొందండి. అంతే తప్ప మేమేదో విమర్శిస్తున్నామని, రాజకీయాలు చేసున్నామని, మేము పనికిమాలిన వాళ్లమని గడచిన 45 సంవత్సరాల నుండి మీరు అధికారంలో ఉండి ఏమీ చేయలేదని.... ఏమాత్రం అభివృద్ధి చేయలేదని... ఈ విధంగా మాట్లాడకండి. మరి మీరు 1983 నుండి అంటే గడచిన 19 సంవత్సరాలుగా, అంటే మధ్యలో ఒక ఐదు సంవత్సరాలు తప్ప దాదాపు 14 సంవత్సరాలు మీరే

అధికారంలో ఉన్నారు. దానికి మీ నాయకత్వమో మీ మామ గారి నాయకత్వమో... ఎవరైనా... మీ పార్టీనే అధికారంలో ఉంది. మరి మీరేం చేశారు? 14 సంవత్సరాలైనా ఇంకా కాంగ్రెస్ పార్టీనే ఆడిపోసుకుంటున్నారు. మీరు ప్రజలను సఫిషియంట్‌గా మోసం చేయగలిగారు కాబట్టి అధికారంలోకి రాగలిగారు. పోయిన సారి ఐదు సంవత్సరాలు మేము ప్రతిపక్షంలో కూర్చున్నాము. మాకేం బాధ లేదు. కాని 26 మంది సభ్యుల నుండి మా సంఖ్యను 91 సభ్యుల వరకు పెంచుకోగలిగాము. కాని ఆ మేరకు మీ సభ్యుల సంఖ్య తగ్గింది. కాబట్టి మీరు ప్రజల మెప్పు పొందే పనులు చేయాలని కోరుతున్నాము. మేము ప్రతిపక్షంలో ఉండి ప్రజల సమస్యల గురించి మాట్లాడుతుంటే మా మైండ్ సెట్ బాగా లేదని దాన్ని మార్చుకొమ్మని మమ్మల్నంటున్నారు. మా మైండ్ సెట్ బాగానే ఉంది. బాగాలేనిదల్లా మీ మైండ్ సెట్. మార్చుకోవలసిందల్లా మీ మైండ్ సెట్ అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ బాగా ఉన్నది మాత్రమే చూడకూడదు. బాగా లేనిది కూడా చూడాలి కాబట్టి అధ్యక్షా, ఈ రెండుమూడు క్లారిఫికేషన్లకు జవాబు చెప్పమనండి.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ సూయ్‌సైడ్స్ గురించి నేను ఇందాకే చెప్పడం జరిగింది..... ఇంకొకసారి కూడా చెబుతాను........

(అంతరాయం)

అధ్యక్షా, సోర్స్ కూడా చెబుతాను. This is also a source given by the Central Government. The Central Statstical Abstract, New Delhi is also a Central Government source.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, రైతుల అత్మహత్యలంటే మామూలు హత్యలు, యాక్సిడెంట్ హత్యల గురించి చెబుతున్నారు. అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తాము....

MADAM SPEAKER: He wants to say some thing.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః అధ్యక్షా, మహారాష్ట్ర గవర్నమెంటు రైతులకు మోనోపలైజ్ ప్రైసెస్ ఇస్తుందని అక్కడ రైతుల పరిస్థితి బ్రహ్మాండగా ఉందని వాళ్లకు అక్కడ మంచి ధరలు లభిస్తున్నాయని అన్నారు. అక్కడ రైతులకు గిట్టుబాటు ధరలు లభించక మన ఆదిలాబాదుకు వచ్చి అమ్ముకుంటున్నారు.... నేను ఆ డీటెయిల్స్ ఇస్తున్నాను. మీరు వెరిఫై చేసుకోవచ్చు. డిసెంబర్, 2001, జనవరి,2002, ఫిబ్రవరి,2002 13 వరకు..... ఆదిలాబాదులో 79,539 క్వింటాల్స్ కాటన్ డిసెంబర్‌లో ప్రొక్యూర్ చేస్తే, 1,19,305 క్వింటాల్స్ కాటన్ సి.సి.ఐ. నుండి మహారాష్ట్ర వారు ప్రొక్యూర్ చేశారు. జనవరి,2002లో 59,318 క్వింటాళ్లు ఆదిలాబాదులో ప్రొక్యూర్ చేస్తే మహారాష్ట్ర వారు 88,975 క్వింటాళ్లు ప్రొక్యూర్ చేశారు. ఫిబ్రవరి,2002లో 13 వరకు 19,653 క్వింటాళ్లు ఆదిలాబాదులో ప్రొక్యూర్ చేస్తే......

(అంతరాయం)

మీకు వినే ఓపిక కూడా లేకుంటే ఎలా? మహారాష్ట్ర ప్రభుత్వం రైతులకు మోనోపలైజ్ ప్రైసెస్ ఇచ్చారని, బ్రహ్మాండమైన ధరలు ఇచ్చార ని అంటున్నారు కదా....

(అంతరాయం)

రా.7.30

మహారాష్ట్రలో కాటన్‌కు బ్రహ్మాండంగా ప్రైస్ ఇస్తున్నారు, మోనోపలీ ప్రైస్ ఇస్తున్నారని ఈ హౌస్‌లో మాట్లాడుతున్నారు. మహారాష్ట్రలో కాటన్‌కు మంచి రేట్లు ఇచ్చే పరిస్థితి లేకుంటే అక్కడి రైతులు కాటన్‌ను ఆదిలాబాదుకు తీసుకొచ్చి అమ్ముకుంటున్న పరిస్థితి వుందని తెలియజేసుకుంటున్నాను. ఫిగర్స్ కావాలంటే కూడా మీకు ఇస్తున్నాను. ఈ ఫిగర్స్ మీకు అవసరం లేదు, మీకు తెలిసిన ఫిగర్సే మీరు మాట్లాడుతున్నారు, మిమ్మల్నే నమ్మాలంటారు. మేము చెప్పేది మీరు వినరు, నమ్మరు, ఇక ఏమి చెప్పాలి. డిసెంబర్ నెలలో 1,19,305 క్వింటాళ్ల ప్రత్తిని మహారాష్ట్ర రైతులు ఆదిలాబాదుకు తీసుకొచ్చి అమ్ముకున్నారు. జనవరిలో 88975 క్వింటాళ్లు, ఫిబ్రవరి 13 వరకు 29480 క్వింటాళ్లు ఇక్కడ అమ్మారు, మొత్తం కలిసి 237760 క్వింటాళ్ల ప్రత్తిని మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చి ఆదిలాబాదులో అమ్ముకున్న పరిస్థితి వుంటే మీరు చెప్పింది కరెక్టా? మేము చెప్పింది కరెక్టా? మీరే ఆలోచించుకోండి. ప్రతిరోజూ మాట్లాడుతూ ఏదో చెబుతున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వినండి, ఆత్మహత్యల గురించి కూడా వినండి. ఆత్మహత్యలు ఎక్కడా కూడా సెపరేట్‌గా వుండవు. మీరు కావాలని, ప్రజలను మభ్యపెట్టడం కోరే ప్రయత్నం చేస్తున్నారు. చెప్పేది వినరు. మేము ఫ్యాక్ట్స్ చెబుతున్నాం, వాస్తవాలను జీర్ణించుకునే పరిస్థితి వుండాలి. మీరు చెప్పేది కరెక్ట్ కాదు. ఇప్పుడు ఈ ఫిగర్స్ చూస్తే అవి సెంట్రల్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌లో వున్నాయి – సోర్స్ న్యూఢిల్లీ –1997–98, డేటాను ఎక్కడ నుంచి తీసుకున్నారంటే బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ , నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ నుంచి. ఎవరు ఏ రికార్డు కావాలన్నా ఒక దగ్గరే దొరుకుతుంది. సెపరేట్ రికార్డులు ఎక్కడా వుండవు . ఎక్కడ ఎవరు చనిపోయినా ఫస్ట్ రిపోర్టు చేసేది పోలీసు స్టేషన్‌లో తప్ప ఎక్కడా కాదని తెలియజేసుకుంటున్నాను. ఈ మాత్రం విషయాన్ని మీరు అర్థం చేసుకోవలసిని అవసరం వుంది. రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన ఫిగర్స్‌ను మీరు చూస్తే వెస్ట్‌బెంగాలులో 14075, మహారాష్ట్రలో 12636, కర్ణాటకలో 10225, తమిళనాడులో 9197, కేరళలో 8961, ఆంధ్రప్రదేశ్‌లో అయితే 8507 అంటే అందరికన్నా మన రాష్ట్రంలోనే తక్కువగా వున్నాయి. మన జనాభా కంటె తక్కువ జనాభా వుండే కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో మన కంటె ఎక్కువగా రైతుల ఆత్మహత్యలు జరిగితే కర్ణాటక చీఫ్ మినిస్టర్ ఒక హౌస్ కమిటీని వేసి మన రాష్ట్రంలో తక్కువగా వున్న విషయాన్ని స్టడీ చేయమని చెప్పడం జరిగింది. ఇరబై నాలుగు గంటలూ దేశంలో 90శాతం రైతులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఆత్మహత్యలు చేసుకున్నారని మాట్లాడితే అది దివాళాకోరుతనం కాదా? అని అడుగుతున్నాను. అనవసరంగా రాజకీయాలు చేయకండి. మనుష్యులు చనిపోతున్నారు, ఆత్మహత్యలు జరిగాయి, దేశమంతటా ఈవిధంగా జరుగుతున్నాయి. కాని కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగిందని వక్రీకరించి మాట్లాడడం కరెక్ట్ కాదు. దయచేసి ఇప్పటికైనా కరెక్ట్ చేసుకోమని ప్రతిపక్షనాయకులను, కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి అంత ఆవేశం ఎందుకో మాకు అర్థం కావడం లేదు. ఎందుకు ఆవేశపడాలి అధ్యక్షా? పరిస్థితులను చూసి నిజంగా వారు బాధ పడాలి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వినండి, ఆత్మహత్యల గురించి కూడా వినండి. ఆత్మహత్యలు ఎక్కడా కూడా సెపరేట్‌గా వుండవు. మీరు కావాలని, ప్రజలను మభ్యపెట్టడం కోరే ప్రయత్నం చేస్తున్నారు. చెప్పేది వినరు. మేము ఫ్యాక్ట్స్ చెబుతున్నాం, వాస్తవాలను జీర్ణించుకునే పరిస్థితి వుండాలి. మీరు చెప్పేది కరెక్ట్ కాదు. ఇప్పుడు ఈ ఫిగర్స్ చూస్తే అవి సెంట్రల్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌లో వున్నాయి – సోర్స్ న్యూఢిల్లీ –1997–98, డేటాను ఎక్కడ నుంచి తీసుకున్నారంటే బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ , నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ నుంచి. ఎవరు ఏ రికార్డు కావాలన్నా ఒక దగ్గరే దొరుకుతుంది. సెపరేట్ రికార్డులు ఎక్కడా వుండవు . ఎక్కడ ఎవరు చనిపోయినా ఫస్ట్ రిపోర్టు చేసేది పోలీసు స్టేషన్‌లో తప్ప ఎక్కడా కాదని తెలియజేసుకుంటున్నాను. ఈ మాత్రం విషయాన్ని మీరు అర్థం చేసుకోవలసిని అవసరం వుంది. రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన ఫిగర్స్‌ను మీరు

చూస్తే వెస్ట్‌బెంగాలులో 14075, మహారాష్ట్రలో 12636, కర్ణాటకలో 10225, తమిళనాడులో 9197, కేరళలో 8961, ఆంధ్రప్రదేశ్‌లో అయితే 8507 అంటే అందరికన్నా మన రాష్ట్రంలోనే తక్కువగా వున్నాయి. మన జనాభా కంటె తక్కువ జనాభా వుండే కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో మన కంటె ఎక్కువగా రైతుల ఆత్మహత్యలు జరిగితే కర్ణాటక చీఫ్ మినిష్టర్ ఒక హౌస్ కమిటీని వేసి మన రాష్ట్రంలో తక్కువగా వున్న విషయాన్ని స్టడీ చేయమని చెప్పడం జరిగింది. ఇరబై నాలుగు గంటలూ దేశంలో 90శాతం రైతులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఆత్మహత్యలు చేసుకున్నారని మాట్లాడితే అది దివాళాకోరుతనం కాదా? అని అడుగుతున్నాను. అనవసరంగా రాజకీయాలు చేయకండి. మనుష్యులు చనిపోతున్నారు, ఆత్మహత్యలు జరిగాయి, దేశమంతటా ఈవిధంగా జరుగుతున్నాయి. కాని కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగిందని వక్రీకరించి మాట్లాడడం కరెక్ట్ కాదు. దయచేసి ఇప్పటికైనా కరెక్ట్ చేసుకోమని ప్రతిపక్షనాయకులను, కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి అంత ఆవేశం ఎందుకో మాకు అర్థం కావడం లేదు. ఎందుకు ఆవేశపడాలి అధ్యక్షా? పరిస్థితులను చూసి నిజంగా వారు బాధ పడాలి.

వినండి, ఆత్మహత్యల గురించి కూడా వినండి. ఆత్మహత్యలు ఎక్కడా కూడా సెపరేట్‌గా వుండవు. మీరు కావాలని, ప్రజలను మభ్యపెట్టడం కోర ప్రయత్నం చేస్తున్నారు. చెప్పేది వినరు. మేము ఫ్యాక్ట్స్ చెబుతున్నాం, వాస్తవాలను జీర్ణించుకునే పరిస్థితి వుండాలి. మీరు చెప్పేది కరెక్ట్ కాదు. ఇప్పుడు ఈ ఫిగర్స్ చూస్తే అవి సెంట్రల్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌లో వున్నాయి – సోర్స్ న్యూఢిల్లీ –1997-98, డేటాను ఎక్కడ నుంచి తీసుకున్నారంటే బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ , నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ నుంచి. ఎవరు ఏ రికార్డు కావాలన్నా ఒక దగ్గరే దొరుకుతుంది. సెపరేట్ రికార్డులు ఎక్కడా వుండవు . ఎక్కడ ఎవరు చనిపోయినా ఫస్ట్ రిపోర్టు చేసేది పోలీసు స్టేషన్‌లో తప్ప ఎక్కడా కాదని తెలియజేసుకుంటున్నాను. ఈ మాత్రం విషయాన్ని మీరు అర్థం చేసుకోవలసిని అవసరం వుంది. రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన ఫిగర్స్‌ను మీరు చూస్తే వెస్ట్‌బెంగాలులో 14075, మహారాష్ట్రలో 12636, కర్ణాటకలో 10225, తమిళనాడులో 9197, కేరళలో 8961, ఆంధ్రప్రదేశ్‌లో అయితే 8507 అంటే అందరికన్నా మన రాష్ట్రంలోనే తక్కువగా వున్నాయి. మన జనాభా కంటె తక్కువ జనాభా వుండే కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో మన కంటె ఎక్కువగా రైతుల ఆత్మహత్యలు జరిగితే కర్ణాటక చీఫ్ మినిష్టర్ ఒక హౌస్ కమిటీని వేసి మన రాష్ట్రంలో తక్కువగా వున్న విషయాన్ని స్టడీ చేయమని చెప్పడం జరిగింది. ఇరబై నాలుగు గంటలూ దేశంలో 90శాతం రైతులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఆత్మహత్యలు చేసుకున్నారని మాట్లాడితే అది దివాళాకోరుతనం కాదా? అని అడుగుతున్నాను. అనవసరంగా రాజకీయాలు చేయకండి. మనుష్యులు చనిపోతున్నారు, ఆత్మహత్యలు జరిగాయి, దేశమంతటా ఈవిధంగా జరుగుతున్నాయి. కాని కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగిందని వక్రీకరించి మాట్లాడడం కరెక్ట్ కాదు. దయచేసి ఇప్పటికైనా కరెక్ట్ చేసుకోమని ప్రతిపక్షనాయకులను, కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి అంత ఆవేశం ఎందుకో మాకు అర్థం కావడం లేదు. ఎందుకు ఆవేశపడాలి అధ్యక్షా? పరిస్థితులను చూసి నిజంగా వారు బాధ పడాలి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి అంత ఆవేశం ఎందుకో మాకు అర్థం కావడం లేదు. ఎందుకు ఆవేశపడాలి అధ్యక్షా? పరిస్థితులను చూసి నిజంగా వారు బాధ పడాలి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి అంత ఆవేశం ఎందుకో మాకు అర్థం కావడం లేదు. ఎందుకు ఆవేశపడాలి అధ్యక్షా? పరిస్థితులను చూసి నిజంగా వారు బాధ పడాలి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఆవేశంకాదు ఆవేదన కాదు అధ్యక్షా, ఒక్క విషయం చెప్పదలుచుకున్నాను. ప్రజలందరూ టి.వి. లను వాచ్ చేస్తున్నారు. ఇక్కడ ఇతర ప్రతిపక్ష నాయకులు నర్సింహులు గారు, ఓవైసీగారు అలాగే ఇంద్రసేనారెడ్డిగారు కూడా వున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన మాటలను మీరు అప్రిషియేట్ చేస్తే, మేము

కూడా అప్రిషియేట్ చేస్తాం . వారు మాట్లాడుతూ సామెత చెప్పారు, ఒక విలేజ్‌లో .. .. . ... నేను దాన్ని చెప్పదలుచుకోలేదు, ఆయనకే వదలిపెడుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఇక్కడ జరుగుతున్న విషయాలను రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. పార్లమెంటులో మీరు మద్దతు ఇస్తున్న ప్రభుత్వానికి సంబంధించిన మంత్రి రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో పోయిన రెండు సంవత్సరాలలో 385మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, మన దేశంలో మొత్తం 480 మంది ఆత్మహత్య చేసుకుంటే, ఆత్మహత్య చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వాళ్లేనని ఆయన చెప్పిన విషయం వాస్తవం కాదా? అని మేము స్పెసిఫిక్‌గా అడిగితే, అది చెప్పడానికి ముఖ్యమంత్రిగారికి అంత ఆవేశం ఎందుకు అధ్యక్షా. గడచిన సంవత్సరంలో కేవలం ఒక్క అనంతపురం జిల్లాలోనే అరభై మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం కాదంటారా? తెలియకపోతే మేము పేర్లు ఇస్తాం, చెక్ చేసుకోండి. వాస్తవాలను మీరు ఒప్పుకోవడం లేదు. ఏదో ఒక విధంగా మసి పూసి మారేడు కాయ చేసి, పబ్లిసిటీకి ఎంతైనా ఖర్చు చేసుకుంటాం, ప్రజలను మోసం చేయడానికి వెనకాడమనే రీతిలో మాట్లాడుతున్నారు. నిజాన్ని ఒప్పుకోవడానికి ఎందుకు బిడియపడుతున్నారు, ఎందుకు ఆవేశపడుతున్నారు? రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మ హత్యలను నివారించడానికి ఏదైనా ప్రయత్నం చేయండని కోరుతున్నాం . పోయిన సంవత్సరంలో మినిమమ్ సపోర్ట్ ప్రైస్ లేక ఒక్క వరి ధాన్యం పండించిన రైతులకు రావలసిన ఆదాయంలో రూ. 900 కోట్లు తక్కువగా రావడం జరిగింది. ఇది వాస్తవమా? కాదా?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నో ఐ యామ్ నాట్ ఈల్డింగ్. ఇప్పుడే ఆయనగారు మాట్లాడుతూ, మహారాష్ట్ర నుంచి ఇక్కడికి కాటన్ వస్తోందని ఏవో ఫిగర్స్ కోట్ చేశారు. వాటిని మేము క్లారిఫై చేసుకుని వుయ్ విల్ కమ్ బ్యాక్, మాకు అభ్యంతరం లేదు. కాటన్‌కు గాని, షుగర్‌కేన్‌కు గాని మహారాష్ట్రలో ఇచ్చే రేటు ఎక్కడా కూడా కంపేర్ చేసుకోలేని విధంగా అక్కడ మన కంటె మేలైన రేట్లు ఇస్తున్న విషయం మొత్తం ప్రపంచానికి తెలుసు . అయితే ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాన్ని చెక్ చేసుకుని వుయ్ విల్ కమ్ బ్యాక్. రాయలసీమ ప్రాంతంలోని కడప, అనంతపూర్, చిత్తూరు జిల్లాలలోని రైతులు తాము పండించిన వేరుశనగను పొరుగున వున్న కర్ణాటకకు తీసుకపోయి అమ్ముకుంటున్న విషయం వాస్తవమా? కాదా? చెప్పండి. వున్న విషయాలను చెబితే వాటిని సవరించుకోకుండా కాదు కూడదని అంటున్నారు, అనవసరమైన ఆవేశాలకు లోను కావలసిన అవసరం లేదు. సభను డీవియేట్ చేయవలసిన పని లేదు, మళ్లీ అడుగుతున్నాం . పార్లమెంటులో మీరు మద్దతు ఇస్తున్న ప్రభుత్వానికి సంబంధించిన మంత్రి మాట్లాడుతూ దేశంలో 480 మంది రైతుల ఆత్మహత్యలు జరిగితే అందులో 385మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతులే నని చెప్పిన విషయం వాస్తవమా? కాదా? చెప్పండి. వాస్తవం కాదని చెప్పండి. గడిచిన సంవత్సరంలో కేవలం ఒక్క అనంతపురం జిల్లాలోనే 60 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం వాస్తవం, అవునా, కాదా? ఈ రెండింటి గురించి మాత్రమే చెప్పండి మిగిలిన విషయాల్లోకి పోకుండా . ఇంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే నివారణ చర్యలు చేపట్టమంటున్నాం, లేదు చేపట్టమని చెప్పండి, మమ్మల్ని బయటకు పొమ్మంటే పోతాం .
రా.7.40

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారిని రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. అయితే వారు ఈరోజు సరిచేసుకోకుండా మరొక రోజు అనే విధంగా కాకుండా ఇప్పుడే చెప్పాలి. ఇంతకుముందు వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన

స్కీము గురించి మాట్లాడుతూ, అది టోటల్‌గా సెంట్రల్ గవర్నమెంట్ స్కీమని చెప్పిన సందర్భంలో, కాదు 50శాతం సబ్సిడీ ఇస్తున్నాం, 50 శాతం లోను అనే మాట మంత్రిగారు అన్నారు.

Sri Y.Ramakrishnudu: I stand corrected. 50% subsidy would be given by the Central Govt. and remaining 50% would be loan. It is no way concerned with the State Govt.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః ఇది టోటల్‌గా సెంట్రల్ గవర్నమెంటు స్కీము. 50శాతం సెంట్రల్ గవర్నమెంటు సబ్సిడీ క్రింద ఇస్తుంది, మిగతా 50శాతం బ్యాంకు లోను క్రింద తీసుకున్న మొత్తాన్ని లబ్ధిదారుడు తిరిగి చెల్లించవలసి వుంటుంది. అధ్యక్షా, ఇంతకుముందు మంత్రిగారు మాట్లాడుతూ, మంచి సలహాలు ఇవ్వాలని అన్నారు. జనరల్‌గా ఈ అసెంబ్లీ సెషన్‌లో బడ్జెట్‌పై మాట్లాడుతున్నపుడు గతంలో మేము చాలా సార్లు విషయాలను చెప్పాం. కాని వారు సరిచేసుకోలేదు, సమయం లేకపోవడం వల్లనో, లేక మరో కారణం వల్లనో. మేము ఇప్పుడు చెబుతున్న విషయాలను కనీసం వచ్చే సంవత్సరానికన్నా సరిచేసుకుంటారని ఆశిస్తున్నాం . గత సంవత్సరం మేము ఇచ్చిన కొన్ని సజెషన్స్‌ను ఈ బడ్జెట్‌లో ఇంప్లిమెంట్ చేశారా? అందులో వాటిని జోడించారా? లేదా? ఎందుకంటే రెవెన్యూ వచ్చే అంశాలపైనే ఎక్కువ ఖర్చు చేయాలని చెప్పాం . ఎలోకేట్ చేసే డబ్బులు పుస్తకాలల్లో మాత్రమే కనబడుతున్నాయి, క్రింది వరకు అవి దిగడం లేదు. ఎలోకేట్ చేసిందే తక్కువ, కనీసం అదైనా క్రింది స్థాయి వరకు ఆటోమేటిక్‌గా చేరేలా ఏదైనా సిస్టం ఏర్పాటు చేస్తారా? డబ్బును తప్పకుండా క్వార్టర్లీ రిలీజ్ చేస్తామని ఫైనాన్స్ మినిష్టర్‌గారు హామీ ఇస్తారా? గత సంవత్సరం ఎలోకేట్ చేసిన నిధులు కేవలం పుస్తకాలల్లో వుండిపోయాయి, క్రింది స్థాయి వరకుచేరలేదు.

వ్యవసాయ రంగంలో ప్రొడక్షన్ పెరిగిందంటున్నారు. కాని గవర్నమెటు ఇంటర్నెట్‌లో పెట్టినసమాచారం వల్ల కాని, సప్లై చేసిన స్టాటిస్టిక్స్ వల్ల గాని తెలిసిందేమంటే ఇరిగేటెడ్ ఏరియా రెండు లక్షల హెక్టార్లు తగ్గిన విషయ వాస్తవమా? కాదా? ఈ రెండు లక్షల హెక్టార్లు అంటే అయిదు లక్షల ఎకరాలను ఇరిగేషన్‌లోకి తీసుకరావాలంటే యావరేజ్‌గా ఎకరానికి రూ. 40వేలు ఖర్చు అవుతుంది, మొత్తం అయిదు లక్షల ఎకరాలకు రూ. 2వేల కోట్లు ఖర్చు చేయాలి. వున్నది తగ్గిపోయింది, కనీసం తగ్గిపోయిన దాన్ని అయినా మళ్లీ సాగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? 47శాతం ఖర్చు చేయబోతున్నామని చెబుతున్నాను, వచ్చే సంవత్సరానికి ఎన్ని ఎకరాలను ఇరిగేషన్‌లోకి తీసుకొస్తున్నారు? ప్రతి సంవత్సరం ఇరిగేటెడ్ ఏరియా తగ్గిపోతోందని మీ స్టాటిస్టిక్స్‌లోనే వుంది. ఈ విషయాలను చెప్పాలని మనవి చేస్తున్నాను. ఇంత చెప్పినా, హైదరాబాదుకు కృష్ణా వాటర్ తీసుకరావడానికి సరిపోయే నిధులు ఈ బడ్జెటులో కేటాయించలేదు. కనీసం ఇప్పటికైనా దాన్ని రివైజ్ చేస్తారా? చేస్తామని హామీ ఇస్తారని ఆశిస్తున్నాం . కనీసం అదైనా చెప్పాలని కోరుతున్నాం .

వ్యవసాయ రంగంలో ప్రొడక్షన్ పెరిగిందంటున్నారు. కాని గవర్నమెటు ఇంటర్నెట్‌లో పెట్టినసమాచారం వల్ల కాని, సప్లై చేసిన స్టాటిస్టిక్స్ వల్ల గాని తెలిసిందేమంటే ఇరిగేటెడ్ ఏరియా రెండు లక్షల హెక్టార్లు తగ్గిన విషయ వాస్తవమా? కాదా? ఈ రెండు లక్షల హెక్టార్లు అంటే అయిదు లక్షల ఎకరాలను ఇరిగేషన్‌లోకి తీసుకరావాలంటే యావరేజ్‌గా ఎకరానికి రూ. 40వేలు ఖర్చు అవుతుంది, మొత్తం అయిదు లక్షల ఎకరాలకు రూ. 2వేల కోట్లు ఖర్చు చేయాలి. వున్నది తగ్గిపోయింది, కనీసం తగ్గిపోయిన దాన్ని అయినా మళ్లీ సాగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? 47శాతం ఖర్చు చేయబోతున్నామని చెబుతున్నాను, వచ్చే సంవత్సరానికి ఎన్ని ఎకరాలను ఇరిగేషన్‌లోకి తీసుకొస్తున్నారు? ప్రతి సంవత్సరం ఇరిగేటెడ్ ఏరియా తగ్గిపోతోందని మీ స్టాటిస్టిక్స్‌లోనే వుంది. ఈ విషయాలను చెప్పాలని మనవి చేస్తున్నాను. ఇంత చెప్పినా, హైదరాబాదుకు కృష్ణా వాటర్ తీసుకరావడానికి సరిపోయే నిధులు ఈ బడ్జెటులో కేటాయించలేదు. కనీసం ఇప్పటికైనా దాన్ని రివైజ్ చేస్తారా? చేస్తామని హామీ ఇస్తారని ఆశిస్తున్నాం . కనీసం అదైనా చెప్పాలని కోరుతున్నాం .

కాటన్ విషయం గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, మహారాష్ట్ర నుంచి ఇక్కడికి కాటన్ వస్తోందన్నారు. మహారాష్ట్రలో ఒక సిస్టం వుంది, అదేమంటే అక్కడి రైతులు పండించిన కాటన్ మొత్తాన్ని కూడా ప్రభుత్వమే కొంటుంది, అయితే

కొన్నికొన్ని సార్లు తమకు సరైన ధర రానపుడు ఇక్కడకు వస్తారు. మన దగ్గర రేటు తక్కువ వున్నపుడు ఇక్కడ నుంచి అక్కడకు పోతుంది. మహారాష్ట్రలో వుండే సిస్టంను ఇక్కడ కూడా ఇంప్లిమెంటు చేస్తే మన రైతులు సంతోషంగా దాన్ని ఆహ్వానిస్తారు. మహారాష్ట్రలో అక్కడ వుండే ప్రభుత్వమే రైతులు పండించిన ప్రత్తిని కొంటుంది, ఆ సిస్టంను ఇక్కడ కూడా ఇంప్లిమెంటు చేయడం వల్ల ప్రైస్ స్టాండర్డైజ్ అవుతుంది, ఫిక్సడ్ రేటు వస్తుంది. దీన్ని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, during the course of his speech the Hon'ble Minister for Finance has mentioned that the State Government is, very soon, going to sign Memorandum Of Understanding with the Central Government regarding the State Fiscal Reforms Policy to avail the incentive fund of Rs. 10,607 crores. I would like to know from the Hon'ble Minister why there is delay on the part of the State Government in signing the MOU with the Central Government? In the case of eight other States the incentive fund to the extent of Rs. 786 crores has been released in 2000-01. The Vision 2020 Document says that for 2000-04 the growth rate for primary, secondary and tertiary sectors should be 6.1%, 9.7% and 9.5% respectively. Whereas, right now, for these three sectors the growth rate is 1.2%, 0.6% and 1.1%. Why is it that your present figures are not matching with your Vision 2020 claims? The Hon'ble Minister for Finance, in his 2001 budget speech, talked that Economic Advisory Council consisting of eminent economists and experts would be set up to advise the Government in resource mobilization and expenditure management. He also mentioned that Cabinet Sub Committee would be set up to find out the performing and non-performing assets of the Government in order to put up them to optimum use. In this context, I would like to know what is the fate of formation of these Economic Advisory Council and the Cabinet Sub Committee. Despite having so many eminent economists what is the fate of your economy? Another point on which I require clarification is what exactly is the State debt. An amount of Rs. 49,912 is shown in the draft budget. In the final budget it is shown as Rs. 41,470. I would further like to know as what are the conditionalities imposed by the World Bank while extending the structural adjustment loan of Rs. 1200 crores. Am I right in saying that one of the conditionalities is increasing the charges for irrigation. The per capita income is Rs. 9,982. Am I also right bin saying that this Government, during the tenure of this Chief Minister the per capita income debt burden has gone upto Rs. 6,605. Then, what is left out? The per capita income is Rs. 9,982 and the per capita debt burden is Rs. 6,605.

Another clarification, which I seek, is the Explanatory Memorandum talks of consumption and sale of electricity. The burden is going to be Rs. 497 crores. How are you going to get this amount of Rs. 497 crores? Please tell us. Please enlighten us. In the Explanatory Memorandum, Volume-IV talks of consumption and sale of electricity.

(Interruptions)

I can quote the page number also. It is page 14. Taxes and Duties on Electricity. This year, it is Rs. 86.07 crores. For the next financial year it is going to be Rs. 497 crores. How could you come to this magic figure? How are you going to get this amount? With regard to sale of land and properties you stated that the realization is going to be Rs. 252 crores. How are you going to get it? What lands you are going to sell?

Regarding ÿMino†rities Welfare last year an amount of Rs. 34 crores has been announced and out of which, still Rs. 12 crores have to be given as of now. The Hon'ble Finance Minister has not earmarked single pie for the development and promotion of Urdu as the Second Official Language in the 17 districts which you have announced. It is ironical to say that no facility is available anywhere to receive even applications in Urdu language. Less money has been given to the A.P. State Minorities Finance Corporation.

As far as supply of Krishna Water to the Twin Cities what, exactly, is your position? The Central Minister from Secunderabad says that HUDCO is ready to take up the project. Now, the Chairman, Gas Authority of India Limited says some other thing. In order to quench the thirst of the people of the Twin Cities what is your policy? Are you really interested in bringing the drinking water to the Twin

.

As far as supply of Krishna Water to the Twin Cities what, exactly, is your position? The Central

Minister from Secunderabad says that HUDCO is ready to take up the project. Now, the Chairman, Gas Authority of India Limited says some other thing. In order to quench the thirst of the people of the Twin Cities what is your policy? Are you really interested in bringing the drinking water to the Twin

As far as supply of Krishna Water to the Twin Cities what, exactly, is your position? The Central Minister from Secunderabad says that HUDCO is ready to take up the project. Now, the Chairman, Gas Authority of India Limited says some other thing. In order to quench the thirst of the people of the Twin Cities what is your policy? Are you really interested in bringing the drinking water to the Twin Cities or not?

The Hon'ble Minister for Finance has praised himself by quoting various Newspapers. Please see "The Statesman" dated 18th February 2002. Editorial is written. It says that Chandrababu Naidu has pushed Andhra Pradesh into debt trap from which it will be hard to exit. While any attempt to do massive budget making process is welcome excepting parties and public. Moreover, suggestions to extricate his Government from the debt trap amount to shirking responsibility. The same Statesman dated 26th February 2002 endorses the debt trap to Argentina. The study has been done recently by Mr. Geoffrey De Sax, Director of Centre for International Development at Harvard University along with Gale L Stone, Professor of International Trade at the Department of Economics at Harvard University. Nirupam Bajpayee is there. Anantha Ramaiah is there. This has been put on Dot Com.

రా 7.50

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this Government speaks very proudly about its gains. Please go and see that the State of Andhra Pradesh is included in Group II. It says that Group II includes four other states i.e. Andhra Pradesh, Uttar Pradesh, Bihar and Madhya Pradesh. Very eminent economists are saying this fact. Who is praising you? They speak about only Karnataka. I request you to kindly clarify all these things in your explanatory memorandum.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఆర్థికమంత్రి గారికి నేను క్యాటగారికల్‌గా మాట్లాడినప్పుడు చెప్పాను. పేరా 145, 146 వచ్చేసరికి ప్రణాళికా వ్యయం తేడా వచ్చింది. 145 నుంచి 146 పేరాకు వచ్చేసరికి ఆ మూడు, నాలుగు లైన్ల లోనే తేడా వస్తే ఇప్పుడు తమరు మూడున్నర గంటలసేపు మాట్లాడారు. 145 పేరా మీద మీ బడ్జెటు స్పీచ్‌లో చెప్పారు. ఈ రెండిటి డిఫరెన్స్ చూస్తే మీ ప్రణాళికా వ్యయం రు.1216.08 కోట్లు తేడా వచ్చింది. ఈ మూడున్నర గంటల సేపు మాట్లాడారు. ఎంత తేడా వచ్చి ఉంటుందో మాకు తెలియదు కదా? ఒక విషయం మనవి చేస్తాను. వారు ప్రజల నుంచి, మేధావుల నుంచి సూచనలు తీసుకున్నాము అన్నారు. నేను డైరెక్టుగా తమరి ద్వారా ఒక క్లారిఫికేషన్‌కు రిప్లయ్ ఇవ్వాలని కోరుతున్నాను. మీకు మేధావులు ఇరిగేషన్‌కు, అగ్రికల్చర్‌కు, బిసి వెల్ఫేర్‌కు ఎక్కువ అడిగారని చెప్పారు. మీరు బిసి వెల్ఫేర్‌కు చూపించింది మొండి చెయ్యి. చేతి వృత్తులకు సంబందంధించి మీరు మోర్ దేన్ 50 పర్సెంట్ ఉన్నారు. ఆదరణ, ముందడుగు, వెనుకడుగు ఏమీ చెప్పలేదు. మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించి పోయినసారి రు.1717 కోట్లు కేటాయిస్తే ఈ సారి రు.1650 కోట్లుకు తగ్గింది. అంటే ప్రజలు ఇచ్చిన సూచనలు తీసుకున్నట్లా? లేనట్లా? మీరు మొత్తం వెల్ఫేర్ మా ధ్యేయం అని చెబుతున్నారు. మందికి ఎవరికీ లేదు ఆంటున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. 1995-96 లో మన రిజిస్ట్రేషన్ ఫీజు కలక్షన్స్ రు.325.62 కోట్లు. వేర్ యాజ్ 1999-2000 వచ్చేసరికి మనం అప్పుడు 6 శాతం ఉన్నాము. ఇప్పుడు 11 శాతం చేశాము. పెరిగింది. తేడా మళ్లీ ఒకసారి రిజిస్ట్రేషన్ ఫీజులు తెలుసుకోండి. రు.591.54 కోట్లకు వచ్చింది. మనకు ఆదాయం పెంచితే వచ్చిందా? పెంచకపోతే వచ్చిందా?

ఇంకో విషయం ఆబ్కారీకి సంబంధించి రు.95-96 లో రు.77.6 కోట్లు. ఇప్పుడు రు.1038.04 కోట్లు. ఇది పెంచితే వచ్చిందా, పెంచకపోతే వచ్చిందా? స్ట్రీమ్‌లైజేషన్‌తో వచ్చారు. ఇంకో విషయం 1995-96 వాణిజ్య పనులకు సంబంధించి రు.2954.51 కోట్లు. ఇప్పుడు రు.6171.63 కోట్లు. మీరు ఏదీ పెంచుకుండానే ఇది పెరిగిందా? దయచేసి అది కూడా చెప్పండి. నేను తమరి ద్వారా కోరుతున్నాను. మంచి మెసేజ్ పోవాలని ఎప్పుడూ, ముఖ్యమంత్రి గారు, ఆర్థిక మంత్రి గారు

చెబుతుంటారు. విద్యుత్తు ఛార్జీలు పెరగబోతున్నాయి. నీటి ఛార్జీలు, మునిసిపాలిటీ పన్నులు, యూజర్ ఛార్జెస్ రకరకాలుగా పెరగ బోతున్నాయి. ప్రజల గోళ్లూడగొట్టి మరీ వసూలు చేయబోతున్నారు. నిజమే కదా? మంత్రిగారు వేమన పద్యం చెప్పారు. వారు ఇది చదవనట్లుంది.

''అల్పుడెప్పుడు బల్కు ఆడంబరముగాను,
సజ్జనుండు బల్కు చల్లగాను,
కంచు మోగినట్లు కనకంబు మ్రోగునా,
విశ్వదాభిరామ వినుర వేమ''.

దయచేసి అది కూడా మీరు చదువుకోవాలి. మూడున్నర గంటలసేపు బెంగాల్ గురించి ఎక్కువ చెప్పారు. నేను ఒక్క మాటతో ముగిస్తాను. బెంగాల్‌కు సంబంధించి స్మాల్ స్కేల్ సేవింగ్స్ తీసుకున్నారు. దాని వల్ల ప్రజలకు ఆదాయం పెరిగింది. ఆదాయం పెరగడం వల్ల అనేక రకాల పర్చేజింగ్ కెపాసిటీ పెరిగింది. 12 వేల ఎకరాలు వారు పంచితే, మనం ఎంత పంచాము? ఒకసారి మీరు కాలిక్యులేట్ చేసుకోండి. మీ ల్యాప్‌ట్యాప్‌లో పెట్టండి. నేను అడుగుతున్నాను. వారు అధికారంలోకి వచ్చిన నాడు రైస్ మనం ఇచ్చాము. ఇవ్వాళ వాళ్లు ఇస్తున్నారు. వాళ్లు అధికారంలోకి వచ్చినప్పుడు కరెంటు మనం ఇచ్చాము. ఇవ్వాళ వాళ్లు మనకు కరెంటు ఇస్తున్నారు. అందుచేత బెంగాల్‌తో పోల్చుకోవద్దు. వారు ఈరోజు కూడా మధ్యతరగతి ప్రజల ఆదాయం పెంచారు. ఇంకో విషయం పార్లమెంట్ లెక్కలు చెప్పారు. బెంగాల్‌కు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీస్ నిల్ అన్నారు. పాపం మనది ఆర్థిక మంత్రి గారు చెప్పలేకపోతున్నారు.

ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితులలో వైద్యానికి మేము చాలా ఖర్చు పెట్టాము అంటున్నారు. తమరే చూశారు. కరీంనగర్ మాజీ దళిత శాసన సభ్యుడు నర్సయ్య గారిని బెడ్‌మీద పండబెట్టి రు.10 వేలు ఉంటే ఆపరేషన్ చేస్తాము, లేకపోతే చేయము అని నిమ్స్ నుంచి వెళ్లగొట్టారు. అదే విషయం పురుషోత్తమ రెడ్డి గారు చెప్పారు. తమరు ఓపెన్ చేసి వచ్చిన నకిరేకల్‌లో ఇప్పటిదాకా డాక్టర్లకు దిక్కు లేదు. నల్గొండలో డాక్టర్లు లేరు. వీటికి క్లారిఫికేషన్ చేయండి. ఔనా, కాదా? స్పష్టంగా చెప్పండి. ఎందుకంటే వడ్డీ రు.4854.50 కోట్లు నుంచి రు.6365.30 కోట్లకు పెరిగిపోయింది. మనం కట్టేది ఏటా ఈ రకంగా పెరిగితే 2007 వచ్చేసరికి జీరో పర్సెంట్ చేస్తాము, ఫిస్కల్ డెఫిసిట్ లేకుండా చేస్తాము అంటే మాటలతో మోసం చేయడమే. పల్లకి మోసేవాడికి తెలుస్తుంది బరువు. మనం దానిలో కూర్చున్నాము. భారం మోసేవారు ప్రజలు. ప్రజలను అడిగితే వారు చెబుతారు. ఈ విషయం మర్చిపోతున్నారు. ఆర్థికమంత్రి గారు సర్వే లెక్కలు అన్నీ కూడా స్ట్రెయిట్‌గా చూసుకుంటున్నారు. రైతు సేద్యం చేసేప్పుడు సశ్యశ్యామల రక్షణ కోసం రెండువైపుల నుంచి చక్కగా ఉండేట్లు చూసుకుంటాడు. కానీ ఒకవైపు నుంచే చేస్తే చేనంతా లేచి పోతుంది. మీరు చేస్తున్న సశ్యశ్యామల రక్షణ కార్నర్ యాంగిల్ నుంచి చేస్తున్నారు. ఆంధ్రదేశాన్ని నాశనం చేస్తున్నారు. మొత్తం లేచిపోతుంది.

నేను మాట్లాడినప్పుడు క్లియర్‌గా చెప్పాను. జోసఫ్ స్టిక్‌లెట్స్ ఏమి చెప్పాడంటే మీ గ్లోబలైజేషన్ వల్ల బ్రైబరైజేషన్ వస్తుంది అని చెప్పారు. మీరు ఇంటర్నెట్ నుంచి తీసుకోండి. మీకు బాగా పరిజ్ఞానం ఉంది దానిలో. రవీతంబులే ఏం చెప్పాడంటే ఈ వరల్డ్ బ్యాంక్ అప్పు మొత్తం పావర్టీని పెంచుతుంది అంటే ఆయనను రిజైన్ చేయమంటే చేశాడు తప్ప ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మీకు అంతా తెలుసు. అమర్త్యసేన్ ఆర్థిక శాస్త్రవేత్త నోబుల్ బహుమతి గ్రహీత వీరంతా చెప్పింది అదే. మీరు

అంకెలను మానిప్యులేట్ చేసి, కాలిక్యులేట్ చేసి సభను కన్విన్స్ చేస్తాము అని చెప్పి ఆస్థాన కవిలాగా చెబుతున్నారు. వారి మాటల మీద మాకు ఏమాత్రం నమ్మకం లేదు. ఒక్కటి మాత్రం నిజం. ఈ అంకెలను కాలిక్యులేట్ చేసి మమ్ములను కన్విన్స్ చేయడంలో నోబుల్ ప్రైజ్ ముఖ్యమంత్రి గారు మన ఆర్థిక మంత్రి గారికి ఇవ్వాలి అని చెప్పి తమరి ద్వారా కోరుకుంటున్నాను. ఆర్థిక భారం గురించి ప్రజలకు చెప్పిన విషయాలు మీరు వివరంగా చెప్పండి. బెంగాల్ అటు పోయింది, బీహార్ అటు పోయింది అంటే ఆ ముచ్చట మనకెందుకు? మీ విషయం అడుగుతున్నాము. క్లియర్‌గా చెప్పండి.
రా. 8.00

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : అధ్యక్షా, హంద్రీ-నీవా ప్రాజెక్టు రూ. 1800 కోట్ల నుంచి ఈరోజు కాస్ట్ ఎస్కలేషన్ వల్ల రూ. 2500కోట్లు అయ్యే పరిస్థితి వున్నది. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వుండి అక్కడ ఫౌండేషన్ వేశారు. మరల ఎన్నికలు వచ్చినపుడు ఈ ముఖ్యమంత్రిగారు ఉర్వకొండలో ఫౌండేషన్ వేశారు. మళ్లీ తర్వాత ఎన్నికలపుడు ఆత్మకూరులో ఫౌండేషన్ వేశారు. ఇప్పుడేమో రూ. 16కోట్లు బడ్జెటులో కేటాయింపులు చేస్తే అది ఎప్పుడు కంప్లీట్ అవుతుంది? దీని పరిస్థితి ఏమిటి? పోయిన వారంలో శ్రీనివాసుల రెడ్డిగారు అనంతపురం జిల్లా అంతా తిరిగి అక్కడ వుండే ప్రజల చెవుల్లో వుండే తుక్కు వదలేలా వంద కోట్ల రూపాయలైనా త్రాగు నీటి కోసం, ఈ జిల్లాను రక్షించడానికి ఖర్చు పెడతామని చెప్పిన సందర్భాలున్నాయి కాబట్టి తమరు ఈ పదహారు కోట్ల నుంచి సంవత్సరానికి అయిదారు కోట్లకు పెంచి, అయిదు సంవత్సరాలలో పూర్తి చేసే కార్యక్రమం ఏదైనా వున్నదా? లేకపోతే మళ్లీ ఎన్నికలు వచ్చిన రోజు ఇంకొక ఫౌండేషన్ వేసే కార్యక్రమం పెట్టుకున్నారా?

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు మూడున్నర గంటలు మాట్లాడారు. వారు చెప్పినవన్నీ కూడా మరలా మేము అప్రోప్రియేషన్ బిల్లు సమయంలో రైట్ ఫార్మ్‌లో వస్తాం . ఇప్పుడు రెండు క్లారిఫికేషన్స్ మాత్రమే వున్నాయి. వారు మాట్లాడుతూ ఎన్ని భేదాలున్నా మీ సపోర్టు కావాలన్నారు. DÆøk I have only two clarifications. We are willing to extend whatever the support this Government needs for the welfare of the people of the State.

దీనితో ఇప్పుడు బడ్జెట్ డీమిస్టిఫై అయిపోయిందనే మాట చెప్పారు. ఈ డిపార్టుమెంటు ఫంక్షనింగులో ఇంకా మేము కోపప్ చేశామనే మాట చెప్పారు. కాబట్టి ఈ డిపార్టుమెంట్లకు గతంలో శాసన సభ్యులతో కన్‌సల్టేటివ్ కమిటీలుండేవి. ఆ కమిటీలను ఇప్పుడు రివైవ్ చేసి మా సహకారాన్ని పొందుతారా? రెండవది, గోదావరి జలాల ఉపయోగం కొరకు ఆ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా డిక్లేర్ చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని చెప్పారు. వాటిని జాతీయ ప్రాజెక్టుగా డిక్లేర్ చేస్తే వచ్చే లాభాలు ఏమిటి? ఒక వేళ కేంద్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఎనౌన్స్ చేయడానికి ఒప్పుకోకపోతే తదుపరి చర్యలు ఏమి తీసుకుంటున్నారు, ఫైనల్‌గా, రీజినల్ ఇంబాలెన్సెస్‌ను తొలగించడానికి మేము అన్ని చర్యలు తీసుకుంటున్నామనే మాట చెప్పారు. మరి రీజినల్ ఇంబాలెన్సెస్ వున్న మాట వారు అంగీకరించినప్పుడు రీజనల్ కమిటీలను మరల రీకానిస్టిట్యూట్ చేసే ఆలోచన ప్రభుత్వం దగ్గర వున్నదా?

శ్రీ జి. జైపాల్ యాదవ్ః భవిష్యత్తులో ప్రగతి సాధించే విధంగా వున్నది ఈ బడ్జెటు . ముఖ్యంగా సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మా మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న పెండింగు ప్రాజెక్టులు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌ను గత రెండు సంవత్సరాల నుంచి నాబార్డు నిధుల్లో పెట్టడం జరిగింది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖామాత్యులు, భారీ నీటిపారుదల శాఖామాత్యులు స్టేట్ ఫండ్స్ నుంచి ఈ సంవత్సరం కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఒక వంద కోట్లు ప్రకటిస్తే ఈ సంవత్సరం మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న రైతాంగానికి నీరు అందించే అవకాశం వుంటుంది. పనులు ప్రారంభమవుతాయి. అదేవిధంగా నెట్టెంపాడు గురించి కూడా ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః     అధ్యక్షా, కొన్ని ఇండివిడ్యువల్ డిపార్టుమెంట్సు గురించి సభలో అడగడం జరిగింది.  అలాగే ఇండివిడ్యువల్ స్కీమ్సు గురించి కూడా అడిగారు.   డిమాండ్స్‌పై చర్చ వచ్చినపుడు సంబంధిత మంత్రిగారు సమాధానం చెబుతారు.   జనరల్‌గా చూసినట్లయితే, రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, కర్ణాటక గురించి అదేవిధంగా ఆంధ్రరాష్ట్రం గురించి చెప్పారు.   ఇక్కడ రెవెన్యూ కలెక్షన్స్ పెరుగుతున్నాయంటే మేము ఇక్కడ ట్యాక్సెస్ వేస్తున్నామని, దాని వల్ల రెవెన్యూ కలెక్షన్స్ పెరిగాయనే లైనులో చెప్పారు.   పేద వాళ్ల మీద భారం మోపారు కాబట్టి కలెక్షన్స్ పెరుగుతున్నాయనే మాట వారు చెప్పారు. కర్ణాటకలో మనకంటె ఎక్కువ పెరిగిందని ఇంకొక విధంగా మాట్లాడుతున్నారు.   అక్కడ పెరిగిందనే విషయానికి సంబంధించి వారు క్రెడిట్ తీసుకుంటున్నారు, ఇక్కడ పెరిగిన దానికి మాత్రం మేము క్రెడిట్ తీసుకోకూడదు.   ఇక్కడ మేము బర్డెన్ మోపుతున్నామనే రీతిలో మాట్లాడుతున్నారు.   అదే ప్రిన్సిపుల్ కర్ణాటకకు కూడా వర్తిసుంది.   మీ పార్టీ అధికారంలో వున్న రాష్ట్రంలోని ప్రజల మీద ఎంత బరువును మోపారో మీరు చెప్పగలరా?  ఎందుచేతనంటే వివరాలు చూసినట్లయితే  స్టేట్ ఓన్డ్ ట్యాక్స్ రెవెన్యూస్ గురించి          ఇందాక నేను చదివి వినిపించినపుడు చెప్పాను.  రెండు రాష్ట్రాలు మనకంటె ఎక్కువగా వున్నాయి.   ఇప్పుడు మనం ఫస్ట్ ప్లేస్‌లో వున్నాం .  అందుచేత మనం మిషనరీని గేరప్ చేశాం .  ముఖ్యమంత్రిగారు పర్సనల్‌గా ఇంట్రస్ట్ తీసుకుని మిషనరీని గేరప్ చేసి, స్ట్రీమ్‌లైన్ చేయడం వల్ల ట్యాక్స్ కలెక్షన్ పెంచుకోవడం జరిగింది.   ట్యాక్స్ బేస్ పెంచడం లేదని మరొకసారి క్లారిఫై చేస్తున్నాం .  కర్ణాటకలో పెరిగితే ఒకటి, ఇక్కడ పెరిగితే ఒకటి కాదు.   ఈనాడు మన సిస్టమ్స్‌ను మార్చుకుని ఇంప్రూవ్ చేస్తున్నాం కాబట్టి ఆవిధంగా వున్నది.     బారోయింగ్ టైఅప్ గురించి ఇంతకుముందు క్వశ్చన్‌లో సమాధానం చెప్పడం జరిగింది.  దాదాపు కోటి రూపాయలు 25 ఇఎపి స్కీములకు టైఅప్ చేయడం జరిగింది.  స్కీమ్సుకైతే ఖర్చు పెడుతున్నాం.

సూసైడ్స్ గురించి ఇంతకుముందే చెప్పాము.  యాక్టిచ్ మెండ్ సెట్ గురించి ముందే నాకు తెలుసు .  ఎన్ని చెప్పినా గాని వారు కన్‌విన్స్ కారు.  ఆ యాటిట్యూడ్ వున్నపుడు ఏదో గవర్నమెంటును తప్పు పట్టాలనేది తప్ప మరొకటి కాదు.  ఇందాక సూసైడ్స్ గురించి ముఖ్యమంత్రిగారు చదివారు. నేను కూడా రెండు సార్లు చదివాను.    అదే విధంగా స్టేట్‌వైడ్ డెట్ అవుట్‌స్టాండింగ్ మనం చూసినట్లయితే, వెస్ట్ బెంగాల్ గురించి నరసింహయ్యగారు చెప్పారు, వెస్ట్ బెంగాలుకు సంబంధించి ఇందాకే కోట్ చేశాను, మళ్లీ అదే ఫిగర్స్ కావాలంటే కాపీ పంపిస్తాను.  కాకపోతే శాస్త్రం ఒకటి చెప్పారు.   వెస్ట్ బెంగాల్ చాలా పొటెన్షియల్ ఏరియా అని, బ్రిటిష్ వాళ్లు అక్కడ మంచి కంపెనీలు పెట్టి బాగు చేయడం జరిగిందని చెప్పారు.   అంత పొటెన్షియాలిటీ వున్న వెస్ట్ బెంగాలు వీరి చేతిలో పడి మొత్తానికే అక్కడ ఒకటొకటి దిగజారి పోతున్నాయి.  బంగారంలాగా వున్న వెస్ట్ బెంగాలును కంచు మాదిరిగా చేసిన ఘనత వారికి దక్కింది.

ఎన్ని ఎకరాలు సాగులోకి తెచ్చారని అడిగారు.  1999-2000, 2000-2001 సంవత్సరాలలో 1.25 లక్షల పైచిలుకు ఎకరాలను సాగులోకి తీసుకరావడం జరిగింది.   అదే విధంగా పన్నెండు సంవత్సరాల అధికారంలో ఏమి చేశారని అడిగారు. ఎకానమీ గురించి, పర్ కేపిటా గురించి, లిటరసీ కాని, పాప్యులేషన్ విషయంలో ఏవిధంగా పెర్‌ఫార్మెన్స్ చూపించమని అడిగారు. ఎన్.టి. ఆర్. పీరియడ్‌లో  6.2శాతం ఎకానమీ గ్రోత్ వుంటే, ఆ తర్వాత  మా పీరియడ్‌లో 4.9శాతానికి వచ్చింది, ఇప్పుడు మరలా 5.5శాతానికి వచ్చింది.  అందుచేత రీకూప్ చేశాం, ఇంకా ఫర్‌దర్ దీనిని ఎక్స్‌ప్లోరేట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నాడు ప్రభుత్వం పని చేస్తోందే తప్ప, రీకూపింగ్‌కు ఇంకొక పది సంవత్సరాలు కావాలని మేము అడగడం లేదు.  రీకూప్ చేసిన దానిని స్టెబిలైజ్ చేసి ఫర్‌దర్‌గా ఎక్స్‌ప్లోరేషన్‌లో తీసుకవెళ్లాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి.  ఎకానమీ గ్రోత్ 4.9శాతం, అలాగే మిగతా ఎకానమీ పేరామీటర్స్ పడిపోవడానికి కారణం 1990-91 నుంచి 1994-95 వరకు ముఖ్యంగా పొలిటికల్ ఇన్‌స్టెబిలిటీ వున్నది. రూల్ చేయమని వాళ్లకు మంచి మెజారిటీ ఇచ్చారు, నేను దాన్ని కాదనడం లేదు.  కాకపోతే ముగ్గురు ముఖ్యమంత్రులు మారడం జరిగింది.  ఎందుచేతంటే అధికారం గురించి కోట్లాడుకోవడంలో, ముఖ్యమంత్రులు, మంత్రులు మార్చుకోవడంలో వున్న పుణ్యా

కాలం అంతా గడిచిపోయింది.  ఈ ఎకానమీ మీద మిగతా వాటి మీద కాన్‌సంట్రేషన్ లేకపోవడం వల్ల జరిగిన ఇబ్బందే తప్ప ఏమీ లేదు.

వార్త రిపోర్టు గురించి చెప్పారు.  నేను ఉదయమే వార్త రిపోర్టు చూశాను.  దానిలో వున్న పాయింట్స్‌ను డీటెయిల్డ్‌గా తయారు చేయమని చెప్పాం .  ఎందుచేతంటే అది పత్రికలలో వచ్చింది కాబట్టి, ఒక వ్యక్తి వ్రాసింది కాబట్టి, మన అసెంబ్లీలో దాన్ని రెఫర్ చేస్తే బాగుండదనే ఉద్దేశ్యంతో దానికి సమాధానం చెప్పలేదు కాని ఆల్‌రెడీ దానికి రిపోర్టు కూడా తయారు చేయించాం . రాజశేఖర్ రెడ్డిగారికి రిపోర్టు కాపీని కూడా పంపిస్తాను.  ఆ రిపోర్టులో కొన్ని వక్రీకరించి చెప్పడం జరిగింది.  అందుచేత డీటెయిల్డ్‌గా పాయింట్‌వైజ్ తయారుచేయడం జరిగింది.  బడ్జెటు ఎస్టిమేషన్‌లో వున్నట్లుగా ఎక్స్‌పెండిచర్‌లో వుండడం లేదని ఇంద్రసేనారెడ్డిగారు అన్నారు.  వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, ప్రతి సంవత్సరం డెవల్యూషన్ దగ్గర చాలా సమస్య వస్తున్నది.  ఈ సంవత్సరం కూడా ఆ సమస్య వచ్చింది.  ట్యాక్స్ కలెక్షన్స్ పడిపోతున్నాయి, కాని ఈ ట్యాక్స్ డెవల్యూషన్‌లో మేము ఎక్స్‌పెక్ట్ చేసినవి కొన్ని రావడం లేదు.  సెంట్రల్ ట్యాక్స్ కలెక్షన్ ఇందాక చెప్పినట్లుగానే బిలో ఆరు శాతం వుండడం, వాళ్ళు ఎక్స్‌పెక్ట్ చేసిన విధంగా గ్రోత్ లేకపోవడం, దాని వల్ల కొంత సెంట్రల్ పూల్‌కు ఇబ్బంది రావడం, అప్పుడు స్టేట్‌కు ఆ మేరకు కటింగ్ వచ్చింది.  దాని వల్ల ఎక్స్‌పెండిచర్‌లో లోపం వున్నది.  అందుచేత ఇంద్రసేనారెడ్డి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.  ఏమైనా వారి ఇన్‌ఫ్ల్యూయన్స్ ఉపయోగించి ఈ డెఫిసిట్ ఎమౌంటును తేగలిగినట్లయితే, ఇంచుమించు ఈ బడ్జెట్ ఎస్టిమేషన్‌లో పెట్టినదంతా ఖర్చు చేయడానికి మేము ప్రయత్నం చేస్తాం .  ఇరిగేషన్‌పై పెట్టిన ఖర్చు, కాటన్ గురించి అడిగారు.  కాటన్ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇరిగేషన్ ఎక్స్‌పెండిచర్ గురించి రేపు ఇరిగేషన్ డిమాండ్సులో చెప్పడం జరుగుతుంది.

ఓవైసీగారు మాట్లాడుతూ ఎంఓయు ల గురించి మాట్లాడారు. Already we discussed with the Govt. of India about ఋ దీంట్లో ఇన్‌సెంటివ్ ఫండ్స్‌కు సంబంధించినంత వరకు ఎంఓయు ఎంటర్ కాలేదు.  దీనికి సంబంధించి రావలసిన ఫైనాన్స్ మొత్తానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎటువంటి ప్రాబ్లం పెట్టలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.  అదే విధంగా విజన్-2020కు సంబంధించి త్రీ సెక్టార్స్‌కు 6.5, 9.5, 9.7 పెట్టారు.  అయితే యాక్చువల్ గ్రోత్ మాత్రం తక్కువగా వుందని చెప్పారు.  అది నిజమే. ఎందుకంటే మనకు సీజనల్ కండీషన్స్ బాగా లేకపోయినా, కొన్ని కొన్ని సంవత్సరాలలో సరైన గ్రోత్ లేకపోయినప్పటికీ ఇండస్ట్రీస్‌లో, సర్వీసు సెక్టారులో బాగా వున్నాం . అదే విధంగా వ్యవసాయంలో ఒక సంవత్సరం బాగుంటున్నాం, మరొక సంవత్సరం కొద్దిగా దెబ్బ తింటున్నాం .  ఈ సంవత్సరం 900 పైచిలుకు మండలాలలో ఖరీఫ్ దెబ్బతినడం వల్ల ఆ మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది.  కొంత అప్ అండ్ డౌన్స్ వున్నాయి.  అయితే మనం విజన్-2020లో అయిదు సంవత్సరాలకు ఒక టార్గెట్ పెట్టుకోవడం జరిగింది.  ఆ అయిదు సంవత్సరాలలో వీలైనంత వరకు సాధించడానికి ప్రయత్నం చేస్తాం .  కాకపోతే ఎక్స్టర్నల్ ఫోర్సెస్ వల్లగాని, ఇంటర్నల్ డిస్టర్బెన్సెస్ వల్ల కొంత వరకు అనుకున్న టార్గెట్లను చేరుకోవడంలో మనకు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి.  అదేవిధంగా హంద్రీ-నీవా ప్రాజెక్టుల గురించి రేపు ఇరిగేషన్ డిమాండ్సులో మాట్లాడితే ఇరిగేషన్ మంత్రగారు చెబుతారని దివాకర్ రెడ్డిగారికి మనవి చేస్తున్నాను.  అదేవిధంగా సురేష్‌రెడ్డిగారు కన్‌సల్టేటివ్ కమిటీల గురించి అడిగారు.  ఇది పాలసీ డెసిషన్.  We will look into this matter.

Sri.ASADUDDIN OWAISI:  What about explanatory Memorandum?

Sri Y.RAMAKRISHNUDU: Yes.

రా. 8.10

ఎకనమిక్ ఎడ్వయిజరీ కౌన్సిల్స్ గురించి చెప్పారు. మేము అప్పాయింట్ చేశాము. కొన్ని కొన్ని రికమండేషన్స్ ఇచ్చారు కానీ అనుకున్నంత మాకు రాలేదు. అయినప్పటికీ మా శాఖ పరిధిలో మేము వర్క్ చేస్తున్నాము. ఎస్సెట్స్ మేనేజిమెంట్ గురించి

చెప్పారు. ఆ కమిటీలో సబ్ కమిటీలను రీఆర్గనైజ్ చేస్తున్నారు. దానిలో ఒక్కొక్క కార్యక్రమాన్ని ఒక్కొక్క సబ్‌కమిటీకి ఇవ్వాలి. అగ్రికల్చర్ సబ్ కమిటీ వెయ్యడం జరిగింది. అది ఎఫెక్టివ్‌గా పని చేస్తోంది. అది రిపోర్ట్ ఇవ్వగానే మిగతా సబ్‌కమిటీలు వెయ్యాలని ఉంది. ఎస్సెట్స్‌కి సంబంధించినంత వరకూ ఇప్పుడు యు.ఎల్.సి మీద క్యాబినెట్ సబ్ కమిటీ ఉంది. వారు రిపోర్టు ఇవ్వబోతున్నారు. త్వరలోనే ఇస్తారు. ఎస్.ఎ.ఎల్ కండిషనాలిటీస్ అన్నారు. ప్రపంచ బ్యాంకుకి అన్నారు. నేను లాస్ట్ టైం చెప్పాను. స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ లోన్స్‌కి సంబంధించినంత వరకూ ఏ విధమైన కండిషన్స్ లేవు. కండిషన్స్ లేవు కనుక ఏ క్వశ్చన్ కూడా ఎరైజ్ కాదు. పెర్ క్యాపిటా ఇన్‌కం రు. 90,958 ఉంది. అదే విధంగా పెర్ క్యాపిటా డెట్ రు. 6 వేలు ఉంది. ఈ రెండిటినీ కంపేర్ చేశారు. ఒకటే నేను క్లారిఫై చేస్తున్నాను. పెర్ క్యాపిటా డెట్ అనేది కేవలం నోషనల్. ఎందుచేతంటే పెర్ క్యాపిటా డెట్ కంటే ఇన్‌కం ఎక్కువగా ఉంది. భవిష్యత్తులో ఎప్పుడయితే పాప్యులేషన్ కంట్రోల్ చేస్తామో, అప్పుడు ఇంకా పెర్ క్యాపిటా ఇన్‌కం పెరుగుతుంది. ఇది పాత ఫిగర్. ఈ సంవత్సరానికి వచ్చేసరికి ఇంకా మార్పు ఉంటుందని మనవి చేస్తున్నాను.

ట్యాక్స్ అండ్ డ్యూటీస్ లో ఎలక్ట్రిసిటీ డ్యూటీ చూడండి. చాలా రాష్ట్రాలలో క్యాప్టివ్ పవర్ ఇవ్వడం జరిగింది. ఇచ్చి, ఎలక్ట్రిసిటీ డ్యూటీ వేస్తున్నారు. అందుచేత మన వద్ద కూడా క్యాప్టివ్ పవర్ ఇచ్చేందుకు ఆలోచిస్తున్నాము. క్యాప్టివ్ పవర్ ఇస్తే, ఎలక్ట్రిసిటీ డ్యూటీ వెయ్యకపోతే ట్రాన్స్‌కో, జెన్‌కోలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది. దాని మీద ఆల్‌రెడీ ఎగ్జిస్టింగ్ క్యాప్టివ్ పవర్ మీద ఎలక్ట్రిసిటీ డ్యూడీ వెయ్యాలనే ఆలోచన ఉందని మనవి చేస్తున్నాము.

ఉర్దూకు అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. తక్కువ డబ్బు ఇచ్చారు. మైనారిటీ కమిషన్ అన్నారు. లాస్ట్ టైం దాదాపు రు. 30 కోట్లు పెట్టాము. దానిలోకొంత ఖర్చు చెయ్యడం జరిగింది. ఈ సంవత్సరం కూడా చేస్తున్నాము. అందుచేత ఏదయినా నెసిసిటీ ఉంటే తప్పకుండా తగిన మేరకు ఆర్థికపరమైన ఎలాట్‌మెంట్ చెయ్యడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

సిటీ డ్రింకింగ్ వాటర్‌కు రు. 20 కోట్లు బడ్జెటులోపెట్టాము. అన్ని చర్యలనూ తీసుకుంటున్నాము. స్కీం లాంచ్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉంది దీని విషయంలో.

స్టేట్స్‌మెన్ నుండి కోట్ చేశారు. ప్రజెంట్ పర్ క్యాపిటా ఇన్‌కం చూస్తే, బాగా పెరిగింది. ఇంకొక వైపు పాప్యులేషన్ తగ్గితే ఇంకా ఇన్‌కం పెరిగే అవకాశం ఉంది. నర్సింహయ్యగారు మాట్లాడుతూ బడ్జెట్ స్పీచ్‌లో పేరా 145లోఇచ్చిన అంశం గురించి చెప్పారు. దానిలో క్లియర్‌గా ఇచ్చాము. యాన్యువల్ ప్లాన్‌లో ట్రాన్స్‌కో, జెన్‌కో, ఆర్‌టిసి వంటి కొన్ని కొన్ని రిసోర్సెస్‌తో కలిపి ఇచ్చాము. అదే విధంగా స్టేట్ ప్లాన్‌లో రు. 9000 కోట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీములు ఉన్నాయి. అవన్నీ ఉండడం వల్ల వేగ్‌గా ఉంటుంది. కానీ ఫిగర్స్‌లో మాత్రం డిఫరెన్స్ లేదు. ట్యాక్సెస్ స్ట్రీంలైన్ చేస్తున్నాము. గవర్నమెంట్ మెషినరీ గేరప్ చేశాము. యూజర్ ఛార్జెస్ ఆల్‌రెడీ ఉన్నాయి. దీనిలో కూడా మిస్‌కన్సెప్షన్ ఉంది. అది ఆ సంబంధిత యూనిట్‌కు పోతుంది. ఉదాహరణకు హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉంటుంది. హాస్పటల్‌లో యూజర్ ఛార్జెస్ కలెక్ట్ చేస్తున్నారు. దానిని ఆ హాస్పటల్‌లోఇంప్రూవ్‌మెంట్‌కు ఖర్చు చేస్తారు. కేటగారికల్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. అంతే కానీ ఆ డబ్బును హెల్త్ డిపార్ట్‌మెంట్ వేరే చోట ఖర్చు చెయ్యడానికి వీలు లేదు. ఏ యూనిట్‌లో కలెక్ట్ చేస్తారో, అక్కడే ఖర్చు చేయాలి.

ప్రపంచ బ్యాంక్ గురించి చెప్పారు. హయ్యస్ట్ ఇంట్రస్ట్ రేట్స్ మీద చెప్పారు. ఇందాక స్మాల్ సేవింగ్స్ గురించి చెబుతూ చెప్పాను. స్మాల్ సేవింగ్స్ ఆటోమేటిక్‌గా వస్తాయి. కలెక్షన్స్ ఎక్కువ ఉంటే దానిని బట్టి వస్తాయి. ఆటోమేటిక్‌గా మనం ఇంట్రస్ట్ కూడా పే చెయ్యాలి. ప్రభుత్వం డెట్‌కి పోవాలి. ప్రపంచ బ్యాంక్‌తో పోలిస్తే, స్మాల్ సేవింగ్స్ మీద ఇంట్రస్ట్ రేట్స్ బాగా ఎక్కువ.. అదంత అడ్వయిజబుల్ కాదు. ఇంతకు ముందే చెప్పాను. కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఒకసారి కట్టవలసిన పరిస్థితి ఉంది.రు. 100 ఇస్తే, రు. 134 పే చేసింది ఉంది. దానిలో ఒక ప్రమాదం ఉంది. ప్రపంచ బ్యాంక్ లోన్స్ చైనా తీసుకుంది. మిగతా దేశాలు

రష్యా వంటివి కూడా తీసుకున్నాయి. కమ్యూనిస్ట్ దేశాలు కూడా తీసుకున్నాయి. దానిలో వారు మెంబర్స్. చైనా డబ్ల్యు.టి.వొలో మెంబర్‌గా చేరింది. వారికీ రిఫార్మ్స్ పాలసీ ఉంది. వారు కూడా కొత్త విధానం పాటిస్తున్నారు. ఆ విధంగా అన్ని కంట్రీస్ ఒక వైపున సంస్కరణలకు పోతున్నారని మనవి చేస్తున్నాను. సురేష్ రెడ్డిగారు చెప్పారు. కల్వకుర్తి, నెట్టెంపాడు లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టుల గురించి చెప్పారు. ఇర్రిగేషన్ డిమాండ్‌లో విపులంగా దాని గురించి సంబంధిత మంత్రిగారు చెబుతారు.

( ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః చాలా స్పెసిఫిక్‌గా నేను అడిగాను. పార్లమెంటులో రైతుల ఆత్మహత్యల గురించి వస్తే 480 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, అందులో 385 మంది కేవలం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వారే అని క్లియర్‌గా చెప్పిన విషయం వాస్తవం కాదా? గడచిన సంవత్సరంలోనే అనంతపూర్‌లోనే 60 మంది ఆత్మహత్యలు చేసుకున్న విషయం వాస్తవం అవునా, కాదా? చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. అవునో కాదో చెప్పమనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటస్టిక్స్‌కి సంబంధించి 2000 వ సంవత్సరంలో స్టాటస్టికల్ ఆబ్‌స్ట్రాక్ట్, వేల్యూం 1994, పేజి 124లో 18.8 లక్షల హెక్టార్లని ఉంటే, అదే వేల్యూం 2000కి వచ్చేసరికి పేజి 109లో 16.34 లక్షల హెక్టార్లకు తగ్గినట్లు చెప్పారు. ఈ బుక్ మీరు పబ్లిష్ చేసిందే. 2 లక్షల హెక్టార్లు తగ్గినట్లు ఉంటే, మీరు పెరిగింది, బాగా ఉందంటే, మంత్రిగారు చెప్పిందయినా తప్పు కావాలి, బుక్‌లో ఉన్నదయినా తప్పు కావాలి. దానిని రెక్టిఫై చెయ్యడానికి ఏం చేస్తారు?
రా.8.20

SRI Y. RAMAKRISHNUDU: I request the Hon'ble Member to send that book to me so that I will cross verify it.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :– నేను చెప్పాను కదా, పుస్తకాలు తెప్పించుకోండి.

శ్రీ . ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పార్లమెంట్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది. మా సెక్రటరీగారు ఇక్కడే ఉన్నారు వారి దగ్గర కూడ ఇన్‌ఫర్మేషన్ లేదు. నేను మళ్లీ కనుక్కొని చెపుతాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర కూడ డైరక్టుగా ఇన్‌ఫర్మేషన్ ఉండదు. ఇక్కడి నుండే పంపించాలి. అల్టిమేట్‌గా ఎక్కడ సోర్స్ జనరేట్ అవుతుందంటే పోలీసు స్టేషన్‌లో. ఒక మనిషి ఆత్మహత్య చేసుకొంటే, అతను రైతా, మరొక వ్యక్తా, ఎందువల్ల ఆత్మహత్య చేసుకున్నాడు మొదలైన వివరాలన్నింటిని పోలీసు స్టేషన్‌లో రికార్డు చేస్తారు కాబట్టి ఆ రికార్డ్సునే చెప్పాను. ఆంధ్రప్రదేశ్‌లో 40 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారని మాట్లాడుతున్నారు. వెస్ట్ బెంగాల్‌లో 14 వేల మంది చేసుకొన్నారు. ఎందుకు చేసుకున్నారంటే, దానికి మాట్లాడటం లేదు. ఇంకొక రాష్ట్రం అంటే, వాళ్లు మనుష్యులు కారా? ఎంతసేపూ రైతులు, రైతులు అని చెప్పి, రైతుల దగ్గర నుండి సింపతీ వస్తుందనుకొంటున్నారు తప్ప ఇంకొకటి కాదు. వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కూడ ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. నోముల నరసింహయ్యగారూ, మరీ ఎగిరి ఎగిరి పడవద్దు. చాల హుషారుగా మీరు ఉన్నారు. వారు చెప్పినట్లుగా, వెస్ట్ బెంగాల్‌లో మంచి ల్యాండ్ ఉంది. నెట్ ఏరియా సోన్ చూసినట్లయితే, 62.82 పర్సెంట్. ఆంధ్రప్రదేశ్ లో 39.45 పర్సెంట్. అంటే అక్కడ బంగారంలాంటి భూమి. 1996-97 సం .లో వెస్ట్ బెంగాల్‌లో 41.35 శాతం అయితే, ఆంధ్రప్రదేశ్‌లో 9.3 పర్సెంట్, కర్ణాటకలో 9.06 శాతం . మన సౌత్ ఇండియాలో వాటర్ లేదు. అందుకనే బ్రిటిష్ వాళ్లు తెలివిగా ముందుగా కలకత్తాలో లాండ్ అయ్యారు. అక్కడ ఉన్న ఫెర్‌టైల్ ల్యాండ్ చూసుకొనే వాళ్లు వస్తే, మీరు వచ్చి అప్పుల పాలు చేశారు తప్ప మీరు ఉద్ధరించింది ఏమీ లేదు. ఆదే విధంగా, పర్ క్యాపిటా పవర్ కంజంప్షన్ చూసినట్లయితే, ఆంధ్ర రాష్ట్రంలో 1998 లో 331 కిలోవాట్లు ఉంటే, వెస్ట్ బెంగాల్‌లో 198 కి.వా. అంటే ఈ రోజున చూస్తే, 5

లక్షల ఎకరాల వరకు వారు పవర్ ఇవ్వవలసిన పని లేదు. ఎటువంటి సమస్యా లేదు. నీళ్లు ఉన్నాయి. బ్రహ్మాండంగా రెండు పంటలు వస్తునాయి. అటువంటి భూమి పెట్టుకొని, మీరు అప్పులు తెచ్చారు. ఇంత అన్యాయం చేసి, ఈ రోజున మళ్లీ మీరు మాట్లాడుతున్నారంటే, చాల దారుణం . నువ్వు అనవసరంగా మాట్లాడాకు. నీ వల్ల ఏమీ జరగదు. ఆ రాష్ట్రాన్ని 25 సంవత్సరాలు మీరు పరిపాలించారు. 20 సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రాప్రదేశ్‌గా తయారవుతుంది. నువ్వు చూస్తూ ఉండూ నీ వల్ల ఏమీ కాదు. ఓవైసీగారు నెత్తి మీద చేతులు పెట్టుకున్నారు. వారు ఎప్పుడూ నెత్తి మీద చేతులు పెట్టుకొంటూ ఉంటూనే ఉంటారు, వారు అక్కడ నుండి చూస్తూనే ఉంటారు, మేము ఇక్కడి నుండి చూస్తూనే ఉంటాం . ఎప్పుడు చూసినా పిల్లి శాపనార్థాలు పెడుతూనే ఉంటారు మీరు ఓడిపోతారు, మీరు ఓడిపోతారని. మీరు చూస్తూ ఉండండి, మీరు అక్కడే ఉంటారు, మేము ఇక్కడే ఉంటాం, మీరు మేము చూసుకొంటూ మాట్లాడుకోవచ్చు . మొన్నటి ఎలక్షన్స్‌ల్లో కూడ తేలిపోయింది. రేపు కూడ అదే జరుగుతుంది. ......

SRI ASADUDDIN OWAISI: You withdraw your support and let the people decide.

SRI N. CHANDRABABU NAIDU: We are very clear. We are a secular party and we proved so many times. Do not bother about all these things.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఓవైసీకి ఎంతసేపు గవర్నమెంట్ పడిపోవాలని తప్ప ఇంకొకటి లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీ మైండ్‌లో ఎప్పుడూ ఒకేటే ఉంటుంది. Telugu Desam Party is a secular party. అధ్యక్షా, వాస్తవాలు ఎప్పుడూ కూడ ఒకే సైడ్ ఉండవు. రెండు సైడ్స్ ఉంటాయి. ప్రజలు అమాయకులు కాదు. అనేక సందర్భాల్లో ప్రజలు వారి యొక్క సిన్సియార్టీని చూపిస్తూనే ఉన్నారు. మీరు చెప్పవలసింది మీరు చెప్పారు. మంత్రిగారు చెప్పవలసింది చాల ఎలబారేట్‌గా చెప్పారు. ఇంకా అవసరమయితే నాలుగైదు గంటలసేపు చెప్పడానికి కూడ సిద్ధంగా ఉన్నారు. మీకే ఓపిక ఉండాలి. మీరయితే ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్‌తో రాలేదు కాని, మంత్రిగారు ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్‌తో చాల డిటేల్డ్ ఇన్‌ఫర్మేషన్‌తో వచ్చారు. ఇక ఇప్పటికి వదలేద్దాం . అప్రాప్రియేషన్ బిల్లులో మాటాడుకోవచ్చు. కాబట్టి ఈ బడ్జెట్‌ను అందరూ యునానిమస్‌గా పాస్ చేయవలసిందిగా కోరుకొంటున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, మీరు చూశారు, The casual way the Government is behaving. ఎంతసేపు రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారని చెప్పినా వారు నవ్వులాటగా బిహేవ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ రైతాంగానికి ఉన్న నష్టం, కష్టం ఏమిటో తెలుసుకొని, దానిని నివృత్తి చేయాలనే ఆలోచన లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. నేను చాల క్లియర్‌గా అడగటం జరుగుతున్నది. ఒకే సంవత్సరంలో అనంతపురం జిల్లాలో 60 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం మన కళ్ల ముందు కనిపించడం లేదా అంటే లేదంటారు. మీరు సపోర్టు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది మీకు తెలియదా అంటే తెలియదంటారు. ఇత హైటెక్ ప్రభుత్వానికి ఇంతవరకు తెలియడం లేదు అంటే, కళ్లకు కట్టినట్లుగా రైతులు ఆత్మహత్యలు చేసుకొంటూ ఉంటే కనిపించడం లేదంటారు. రైతాంగ సమస్యలు మాకు పట్టవు, మాకు లెక్క లేదు అనే పద్ధతికి నిరశనగా, కాంగ్రెస్ పార్టీ చాల తీవ్రంగా బాధపడుతున్నది. ఇరిగేషన్‌కు సంబంధించి బడ్జెట్‌లో నిధులు పెంచండి, పొరుగున ఉన్న రాష్ట్రంలో విపరీతంగా డబ్బులు ఇస్తున్నారు, మనం ఇతర రాష్ట్రాలతో కంపారేటివ్‌గా ఉండాలంటే ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మా దగ్గర ఫిగర్స్ లేవంటారు. ఉత్తరాలు వ్రాశాం తెప్పించుకొంటామంటారు. మీ లెక్కల ప్రకారమే హంద్రీ నీవాకు ఈ సంవత్సరం 15 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించారు. ఇలా సంవత్సరానికి 15 కోట్ల రూ.లు చొప్పున కేటాయించుకొంటూ పోతే , వంద యేళ్లు అయినా పూర్తి కాదు. ఇటువంటి అన్యాయమైన వీరి ఆలోచన విధానానికి నిరశనగా కాంగ్రెస్ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా......

MADAM SPEAKER: Do you want to protest? I want to know. Do you want to protest or do you want to seek clarification?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఎస్...అదే చెపుతున్నాను. ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఏ టైమ్‌కి ఆ టైమ్‌కి వదలేద్దామనే ధోరణిలో మాట్లాడుతున్నారు. నేను ఏ ఇష్యూ అయితే రేయిజ్ చేశానో ఆ ఇష్యూ మీద బుక్స్ ఇవ్వమంటే బుక్స్ ఇస్తాను, అన్ని డిటేల్స్ ఇస్తాను. అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంలో అయినా వారు రెక్టిఫై చేసుకొని, నేను ఆ రోజు చెప్పింది తప్పు, మళ్లీ ఇప్పుడు కరెక్టుగా చెపుతాను అని ఆయన చెపుతారని ఆశిస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Government is not serious in solving the drinking water problem in the Twin Cities. The Finance Minister says that there are no conditions attached to the loan of Rs.1200 crores taken from the World Bank. Unfortunately, the World Bank imposed conditions which are detrimental to the State of Andhra Pradesh. There is no mention about giving rightful place to Urdu and there are no financial allocations. The Hon'ble Chief Minister says he will be in power for long. It is wishful thinking. Please do not think like that. Power is not permanent. Whatever conditionalities are being imposed by the World Bank the Government is accepting. There is every possibility of Andhra Pradesh becoming a huge borrower of the World Bank because the Government is borrowing huge loans from the World Bank. As a result of all these things, we are staging walk-out.

(At this juncture, the Hon'ble Members belonging to AIMIM Party staged walk-out from the House.)

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, వెస్ట్ బెంగాల్‌లొ మేము ఆరుసార్లు అధికారంలోకి వచ్చాం . మొన్నటి వరకు వారు కూడ బెంగాల్ నాకు ఆదర్శం అని చెప్పి, ఈ రోజు బంగారంలాంటి బెంగాల్ కంచు అయిందని మరొకటి అయిందని అన్నారు. మీరు అద్దాల సెట్ మార్చుకున్నారు. మళ్లీ కొత్త అద్దాల సెట్ పెట్టుకోండి. నేను ఇంతకు ముందే క్లియర్‌గా చెప్పారు 145 పేజిలోకి 146 పేజిలోకి 1200 కోట్ల రూ.ల తేడా ఉందంటే, అదేమి పెద్ద లెక్కలోకి రాదు అని మంత్రిగారంటున్నారు. క్రింద పడినా తాను పైనే ఉన్నట్లుగా మాట్లాడుతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను-- ఇరిగేషన్ విషయంలో నువ్వు ప్రజాభిప్రాయాన్ని ఎందుకు గౌరవించలేదు? బడ్జెట్‌ను ఎందుకు ఎన్‌హన్స్ చేయలేదు. పోయినసారి కంటె ఎందుకు తక్కువ చేశావు? చేతి వృత్తుల వారికి ఏ రకమైన రాయితీలు ఇచ్చావు? మాట్లాడితే, దళితులు, దళితులంటారు. దళితులకు ఏమి ఇచ్చావు? ఎంత సేపూ మిగిలిన రాష్ట్రాలతో కంపేర్ చేసుకొంటూ బ్రతకాలనే ఆలోచిస్తున్నది ఈ ప్రభుత్వం . బయట ప్రజలకు అన్నీ తెలుసు. అందుకే సగం జిల్లా పరిషత్‌లు, సగం మండలాలు పోయాయి. ఒక్కటే అధ్యక్షా, ఈ ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెడుతున్నది. మాయాజాలం చేస్తున్నది. అందుకని ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ . అందుకే మేము నిరశనగా వాకౌట్ చేస్తున్నాం .

(శ్రీ నోముల నరసింహయ్య మరియు శ్రీ సున్నం రాజయ్యలు సభ నుండి వాకౌట్ చేశారు )

రా.8.30

**2002 – 2003వ సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

అభ్యర్థన నెం . **LI** - శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
అభ్యర్థన నెం . **VLVIII** _ చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . **XLVI** – పెద్ద తరహా నీటిపారుదల, డ్రైనేజీ మరియు వరద నియంత్రణ
అభ్యర్థన నెం . **XLVII** – మధ్యతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . **XLIX** – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

(ప్రతిపాదించబడినవి)

SRI CH. AYYANNA PATRUDU: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3,09,38,000/- under Demand No.LI (51) - Science, Technology and Environment."

SRI K.E. PRABHAKAR: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.277,20,15,000/ under Demand No.XLVIII (48) - Minor Irrigation."

SRI K. SRIHARI: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3010,44,30,000/- under Demand No.XLVI (46) - Major Irrigation, Drainage and Flood Control."

"That the Government be granted a sum not exceeding Rs.330,11,54,000/- under Demand No.XLVII (47)- Medium Irrigation."

SRI K. SUBBARAYUDU: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2568,39,22,000/- under Demand No.XLIX (49)- Power Development."

MADAM SPEAKER: Demands moved. Cut-Motions from Sl.No.1 to Sl.No.196 are deemed to have been moved.

The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 8.31 P.M to meet again at 8.30 A.M on Friday, the 8th March, 2002)